Language in India www.languageinindia.com ISSN 1930-2940 Vol. 19:2 February 2019

# కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందిన

# తెలుగు సృజనాత్మక రచనలు – అనుశీలన

**(A Critical study of Telugu creative writings Awarded by the Central Sahitya Akademi)**

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

పి.హెచ్.డి., పట్టం కోసం సమర్పించిన పరిశోధన గ్రంథం

(Thesis submitted to the Potti Sreeramulu Telugu University
for the Award of the Degree of Doctor of Philosophy in Telugu)


పరిశోధకురాలు

శ్రీమతి మెర్సి ఫాసీమ శుభాంగిని కరపయ్యన్

(మారిషస్)

పర్యవేక్షకులు

ఆచార్య టి. గౌరీశంకర్

రిజిస్ట్రార్

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

హైదరాబాదు

**సాహిత్య పీఠం**

రాజమండ్రి ప్రాంగణం


**జనవరి, 2008**

## ముందు మాట

నేను మారిషస్ దేశంలోని మహాత్మాగాంధీ ఇన్స్టిట్యూట్లో తెలుగు అధ్యాపకురాలిగా గత ఇరవై ఏళ్ళుగా పనిచేస్తున్నాను. అక్కడి డిపార్ట్మెంట్ ఆఫ్ ల్యాంగ్వేజెస్లోని తెలుగు శాఖలో డిప్లమా, డిగ్రీ విద్యార్థులకు తెలుగు ప్రత్యేక అంశంగా బోధిస్తున్నాను. వారితోపాటు అక్కడి ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే తెలుగు ఉపాధ్యాయులకు మా సంస్థ ద్వారా శిక్షణ ఇచ్చేటప్పుడు వారికి తెలుగు బోధించే సందర్భాలలో నేను కూడా తెలుగు బోధిస్తూ ఉంటాను.

వాస్తవానికి నేను పుట్టింది ఆంధ్రప్రదేశ్లోని చిత్తూరు జిల్లాలో ఉన్న మదనపల్లెలో. పెరిగింది, చదివింది మద్రాసులో. మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో ఎం.ఏ. తెలుగు చేశాను. ఆ తరువాత పెళ్ళయి మెట్టింది మారిషస్లో . అప్పుడే అక్కడి మహాత్మాగాంధీ ఇన్స్టిట్యూట్లో అధ్యాపక వృత్తిలో చేరడంవల్ల నాకు తెలుగు బోధించే అవకాశం కలిగింది.

మారిషస్లో స్థిరపడిన తెలుగువారు దాదాపు రెండు వందల సంవత్సరాల క్రితం బ్రిటిషువారి చేత ఆంధ్రదేశం నుంచి తరలింపబడిన వారు. వీరు ముఖ్యంగా ఆనాటి సముద్రయానానికి అనువైన విశాఖ తీరప్రాంతంలోని విజయనగరం, అనకాపల్లి, శ్రీకాకుళం వంటి ప్రాంతాల నుంచి వెళ్ళినవారు. తొలి రోజులలో వీరంతా అక్కడ ఎన్నో కష్టనష్టాలకు గురి అయినప్పటికీ, అచంచలమైన ఆత్మవిశ్వాసంతో, మొక్కవోని ధైర్యసాహసాలతో, స్వయం కృషితో ఆనాడు పరిశ్రమించి ఈనాడు ఎంతో ఉన్నతమైన స్థితికి చేరుకున్నారు. అంతేకాదు, ఆ దేశ ప్రగతి సౌభాగ్య నిర్మాణంలో తమ వంతు పాత్రను నిర్వహించి సుసంపన్నం చేశారు. ఈ రోజు అక్కడి తెలుగువారంతా గర్వంగా తలెత్తుకొని తిరిగే రీతిలో జీవిస్తున్నారు. ప్రస్తుతం అక్కడ నాల్గోతరం నడుస్తున్నప్పటికీ వారంతా తమ పూర్వీకుల భాష (ancestral language) అయిన తెలుగును మరచిపోకుండా ఇంకా కాపాడుకొంటున్నారు. ఇది నన్ను బాగా కదిలించింది. ఆతరం తెలుగు వారు ఇళ్ళల్లో ఇంకా తెలుగులోనే మాట్లాడుకొంటారు. తమ పిల్లలు కూడా తెలుగులోనే మాట్లాడాలని అభిలషిస్తారు. తెలుగు భాషా సంస్కృతీ సంప్రదాయాల పట్ల వారికున్న గాఢమైన ఆదరాభిమానాలు నన్ను బాగా ఆకట్టుకున్నాయి. తెలుగు పండుగలు సంప్రదాయబద్ధంగా జరుపుకోవడానికి వారెంతో ఆసక్తిని కనబరుస్తారు. ఇక భాషా ప్రచారం కోసం సంఘాలుగా, సమాజాలుగా ఏర్పడి రకరకాల కార్యక్రమాల ద్వారా కృషి చేస్తారు. వారి ఈ మాతృభాషా పరిరక్షణ ఆశయానికి అండగా నిలిచిన అక్కడి ప్రభుత్వం పాఠశాలలలో తెలుగువారి పిల్లలు ఉన్నచోట తెలుగును బోధిస్తుంది. తద్వారా తెలుగు అక్కడ నేటికీ నేర్పబడుతోంది.

అయితే రెండువందల సంవత్సరాల క్రితం ఇక్కడి నుంచి వెళ్ళిన ఆ తరం ఆనాడు మాట్లాడే తెలుగు భాషా స్వరూపమే ఇంకా అక్కడ మిగిలిపోయి నిలిచి ఉంది. అది ఒక తరం నుంచి మరో తరానికి సంక్రమిస్తూ ఉండడం, అది కేవలం ఇళ్ళల్లోనే మాట్లాడుకోవడం, వారంతా తెలుగు భాషా సమాజానికీ, తెలుగు వాతావరణానికి దూరంగా ఉండడంవల్ల వారికి ఈనాడు ఆంధ్రప్రదేశంలోని తెలుగు వారు మాట్లాడే భాషాస్వరూపం, ఇక్కడి ప్రచార, ప్రసార మాధ్యమాలు, పాఠ్యపుస్తకాలు వాడుతున్న శిష్టవ్యావహారికమనే తెలుగు భాషా స్వరూపంపట్ల పరిచయం లేకపోవచ్చు. అందుకే అక్కడి పాఠ్యాంశాల రూపకల్పనలో గానీ, పాఠ్యపుస్తక నిర్మాణంలో గానీ ఎన్నో మార్పులు అనివార్యమయ్యాయి. భాషా శైలీ పరంగా తెలుగు భాష ఆధునికీకరణ అవశ్యకమైంది. ఆ కొరత తీర్చడానికే గత కొంతకాలంగా అక్కడి ప్రభుత్వ పాఠశాలలలోని తెలుగు పాఠ్యపుస్తకాలలో, మహాత్మాగాంధీ ఇన్స్టిట్యూట్లోని  తెలుగు బోధనాంశాలు, పాఠ్యపుస్తకాలలో ఈనాటి శిష్ట వ్యావహారిక తెలుగు భాషా స్వరూపాన్ని ప్రవేశపెట్టి పరిచయం చేయడం జరిగింది. అక్కడ పుట్టి పెరిగి తెలుగులో చదివి, శిక్షణ పొందిన తెలుగు ఉపాధ్యాయులు తామే స్వయంగా ఈ పాఠ్యపుస్తకాలను తయారు చేసుకొనే స్థాయికి రావడం ఎంతో అభినందించదగిన విషయం.

తెలుగుభాష అంటే కేవలం సాహిత్య భాషే కాదు. ఈనాటి ఆధునిక సమాజంలోని సమస్త రంగాలలో వినియోగంలో ఉన్న వ్యావహారిక భాషాస్వరూపం. ఇది భావ వినిమయానికి ఉపయోగపడేది. అందుకే కేవలం కవిత్వం అందునా పద్య కవిత్వం అనిగాక, ఆధునిక, వచనకవిత్వం, గేయ కవిత్వంతోపాటు ఆధునిక వచన రచనా ప్రక్రియలైన కథ, నవల, నాటకం వంటి వాటి ద్వారా అక్కడి తెలుగు విద్యార్థులకు తెలుగు భాషను మరింత శక్తివంతంగా బోధించవచ్చుననే అవగాహనతో అక్కడిపై స్థాయి తెలుగు కోర్సులలో వీటిని ప్రవేశపెట్టడం జరిగింది.

ఇది నాకు స్వతహాగా తెలుగు భాషాసాహిత్యాలపట్ల ఉన్న ఆసక్తిని పెంపొందింప జేసింది. నా అభిరుచిని, అభినివేశాన్ని మరింతగా ఇనుమడింప జేసింది. అప్పుడు మారిషస్లోని  తెలుగు పిల్లలు ఆంధ్రప్రదేశంలోని తెలుగు పిల్లలలాగా మాట్లాడడంలో ఏ మాత్రం తీసిపోని విధంగా తయారు కాగలరనే ఆత్మవిశ్వాసం ఏర్పడింది. ఇదే నన్ను ఈ పరిశోధనకు పురికొల్పింది.

అక్కడి డిప్లమా, డిగ్రీలలో తెలుగు బోధించే విద్యార్థులకు ప్రాచీన సాహిత్యంలోని పురాణ, కావ్య, ప్రబంధ యుగాలకు చెందిన రచనలలోని పాఠ్యాంశాలు, ఆధునిక సాహిత్యంలోని కవిత, కథ, నవల, నాటకం వంటి పలు ప్రక్రియలు బోధించవలసి ఉంటుంది. అందువల్ల నేను పి.హెచ్.డి., పరిశోధనకు ఎంచుకొనే అంశం

ఏ ఒక్క కావ్యానికో, కవికో, ప్రక్రియకో, ఉద్యమానికో పరిమితమైతే నాకు అన్నింటిని పరిశీలించే అవకాశం కలగదు. ఇలా అన్ని ప్రక్రియలను అధ్యయనం చేసే అవకాశం గురించి ఆలోచించినప్పుడు నాకు కేంద్ర సాహిత్య అకాడమీ ప్రతి ఏటా వివిధ ప్రక్రియల్లో అవార్డులు ఇచ్చే అంశం స్ఫురించింది. అకాడమీ అవార్డుకు ఎంపికయిన రచన అంటే అది తప్పకుండా ఒక ఉన్నత స్థాయికి చెందిన ఉత్తమ రచన అయి ఉంటుంది. వీటిని మేధావులు, విద్యావేత్తలతో కూడిన కమిటీ సిఫారసు చేస్తుంది. ఈ ఎంపికకు మించిన గీటురాయి మరొకటి ఉండబోదు. పైగా అన్ని రకాల ప్రక్రియలకు ఈ అవార్డులు విస్తరించబడి ఉన్నాయి. అందువల్ల కేంద్ర సాహిత్య అకాడమీ పొందిన తెలుగు సృజనాత్మక రచనలను నా పరిశోధనాంశంగా స్వీకరించినట్లయితే ఏకకాలంలో ఆటు కవిత అందులో వచన, గేయ, పద్య కవితలను, కథ, నవల, నాటకం వంటి వివిధ వచన రచనా ప్రక్రియలను పరిశీలించే అవకాశం ఏర్పడుతుంది. అందువల్ల నేను నా పరిశోధనాంశంగా 'కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందిన తెలగు సృజనాత్మక రచనలు-అనుశీలన'ను గ్రహించాను.

కేంద్ర సాహిత్య అకాడమీ సృజనాత్మక రచనలతోపాటు వ్యాసం, విమర్శ, జీవిత చరిత్ర, యాత్రాచరిత్ర అనువాద రచన, చారిత్రిక రచన, జానపద విజ్ఞానం వంటి వాటికి కూడా అవార్డుల నిస్తున్నప్పటికీ నేను నా పరిశోధనను కేవలం సృజనాత్మక రచనలైన కవిత, కథ, నవల, నాటకం వరకే పరిమితం చేసుకొన్నాను. నా వృత్తిపరమైన బోధనా రంగానికి ఈ ప్రక్రియలు నిత్యం అవసరమైనందువల్ల మిగతా ప్రక్రియలు కూడా చేరిస్తే పరిశోధనా పరిధి విస్తరణ భీతివల్ల నేను దీనిని సృజనాత్మక రచనల వరకే పరిమితం చేసుకొన్నాను.

దీనిద్వారా రచయిత గురించీ, రచనా ప్రక్రియ గురించీ, రచనలోని ఔచిత్యం, ఔన్నత్యం గురించీ, భాషా శైలుల గురించీ, శిల్ప విన్యాసం గురించీ మొదలైన అంశాల గురించి ఎన్నో కొత్త విషయాలను పరికించి పరిశోధించడం జరిగింది. ఈ నా పరిశోధన సాహిత్య అధ్యయన విద్యార్థులకు ఉపయుక్తమైతే నేను కృతకృత్యురాలినైనట్లుగా భావిస్తాను.

మొదటి రెండు అధ్యాయాలలో సాహిత్య అకాడమీ స్థాపన, లక్ష్యాలు, కార్యక్రమాలు, ఆర్థిక వనర్లు గురించి, నెలకొల్పిన వివిధ రకాల అవార్డుల గురించి ప్రస్తావించడమైంది. తక్కిన మూడు అధ్యాయాలలో ఒకటి కవిత్వానికి, ఒకటి కథకు, ఒకటి నవల-నాటక ప్రక్రియలకు కేటాయిస్తూ, అవార్డుపొందిన ఆయా రచనల గురించి వాటిలో కూలంకషంగా చర్చించడం జరిగింది.

***

# ఒకటో అధ్యాయం

# కేంద్ర సాహిత్య అకాడమి – ఒక పరిచయం

## అ) కేంద్ర సాహిత్య అకాడమీ స్థాపన

భారత ప్రభుత్వం 1954 మార్చి 12 వ తేదీన కేంద్ర సాహిత్య అకాడమీని స్థాపించింది. అంటే అకాడమి ఏర్పడి యాభైమూడు ఏళ్ళు గడిచాయి. అకాడమి యాభై ఏళ్ళు పూర్తయిన సందర్భంగా ఏడాది పొడవునా అకాడమి స్వర్ణోత్సవాలను జరిపింది. ఈ ఉత్సవాలలో భాగంగా అకాడమి పుట్టు పూర్వోత్తరాలను, క్రమ పరిణామ వికాసాలను గురించి తెలిపే ఒక బృహద్గ్రంథాన్ని కూడా అచ్చువేసి, విడుదల చేసింది. దీనిని శ్రీ డి.ఎస్.రావు ఆంగ్లంలో రచించారు.

భారతదేశంలో అనేక భాషా సంస్కృతులున్నాయి. ఇది రంగు రంగుల, రకరకాల పూలతో విరిసిన ఉద్యానవనంలా అగుపిస్తుంది. ఆ పూల నుంచి వీచే పరిమళం మనసును పరవశింప జేస్తుంది. పసివాడని పూలదండలో దాగి ఉన్న దారంలా ఈ భిన్నత్వంలో ఏకత్వం ఇమిడి ఉంది. అదే భారతీయత. ఆ భారతీయాత్మయే ఇంత పెద్ద దేశాన్ని అఖండంగా, అవిభాజ్యంగా ముందుకు నడిపిస్తూ వస్తోంది. ఈ విభిన్న భాషా సంస్కృతుల నడుమ వెలిగే ఏకత్వమే జాతీయ సమైక్యతకు పునాదిగా నిలిచింది.

సాహిత్యం సంస్కృతిని ప్రతిఫలింపజేస్తుంది. అటువంటి సంస్కృతిని గురించి తెలుసుకోవాలంటే సాహిత్య పఠనం అనివార్యం. మన స్వీయ భాషా సంస్కృతులతోపాటు పొరుగువారి భాషా సంస్కృతులను కూడా తెలుసుకొనడానికి ఆ భాషలోని సాహిత్యం దోహదం చేస్తుంది. అందుకే ఆయా భాషా సాహిత్యాల నడుమ ఆదాన ప్రదానాలు అత్యంత అవశ్యకమైనవి. ఈ గురుతరమైన బాధ్యతను నిర్వర్తించడానికి ఒక సంస్థ కావాలి. ఆ దృష్టితోనే భారత ప్రభుత్వం భారతీయ సాహిత్యాభివృద్ధికీ, దానిలో ఉన్నత సాహిత్య ప్రమాణాలు నెలకొల్పడానికి కృషి చేసే ఒక సంస్థను ఏర్పాటు చేయాలని భావించింది. ఆ మేరకు భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వ శాఖ 1952 డిసెంబర్ 15వ తేదీన ఒక తీర్మానం చేసింది. ఆ తీర్మానం మేరకు 'కేంద్ర సాహిత్య అకాడమి'ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ తీర్మానంలో అకాడమిని 'జాతీయ సంస్థ'గా పేర్కొనడం గమనార్హం. దేశ సాంస్కృతిక సమైక్యతను పెంపొందించే విధంగా భారతీయ భాషా సాహిత్య కార్యక్రమాలను సమన్వయించి, ప్రోత్సహించడానికి ఏర్పడిన అకాడమిని సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టం 1860

మేరకు 1956 జనవరి 7వ తేదీన దీనిని సొసైటీగా రిజిస్టర్ చేయడం జరిగింది. ఇది స్వయంప్రతిపత్తి గల సంస్థగా పనిచేస్తూ వస్తున్నది. దీని రాజ్యాంగాన్ని సవరించే అధికారం అకాడమి జనరల్ కౌన్సిల్కు మాత్రమే ఉంటుంది.

ప్రధాన కార్యక్షేత్ర కార్యాలయం దేశరాజధాని న్యూ ఢిల్లీ నగరంలో ఉన్నప్పటికీ ఆయా భాషల కోసం గాను కోల్కత, ముంబయిలలో ప్రాంతీయ కార్యాలయాలున్నాయి. అదే విధంగా దక్షిణాది భాషల కోసంగాను దక్షిణ ప్రాంతీయ కేంద్రంగా బెంగుళూరు నగరంలో, దీనికి అనుబంధంగా చెన్నైలో కూడా ప్రాంతీయ కార్యాలయాలు ఏర్పడి పనిచేస్తున్నాయి.

**ప్రధాన కార్యాలయం :** సాహిత్య అకాడమి ప్రధాన కార్యాలయం రవీంద్రభవన్, 35 ఫిరోజ్షా రోడ్, న్యూఢిల్లీ-110 001 లో ఉంది. ఈ భవనాన్ని 1961 లో విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ శతజయంతి సందర్భంగా నిర్మించారు. ఈ భవన సముదాయంలోనే సంగీత, నాటక అకాడమి; లలిత కళా అకాడమీలు కూడా ఉన్నాయి. డోగ్రి, ఇంగ్లీషు, హిందీ, కాశ్మీరి, నేపాలి, పంజాబి, రాజస్థాని, సింధీ, సంస్కృతం, ఉర్దూ భాషా ప్రచురణల వ్యవహారాలను ఈ కార్యాలయం చూస్తుంది. ఈ భాషలకు ఇది ప్రాంతీయ కార్యాలయంగా కూడా పనిచేస్తుంది.

**ప్రాంతీయ కార్యాలయం, కోల్కత:** దీనిని 1956 లో ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఇది జీవన్తారా బిల్డింగ్, 23-A/44 x డైమండ్ హార్బర్ రోడ్, కోల్కత-700 053లో ఉంది. ఈ కార్యాలయం అస్సామీ, బెంగాలి, మణిపురి, ఒరియా భాషలలో ప్రచురణ వ్యవహారాలను, కార్యక్రమ వ్యవహారాలను చూస్తుంది. ఇంగ్లీషు, టిబెట్ భాషలలో ప్రచురణ వ్యవహారాలను కూడా కొంతవరకు చూస్తుంది. ఈశాన్య భాషలలోని కార్యక్రమాలను కూడా ఇది నిర్వహిస్తుంది.

**ప్రాంతీయ కార్యాలయం, బెంగుళూరు:** దీనిని 1990 లో ఏర్పాటు చేశారు. దక్షిణాది ప్రధాన భాషలైన తమిళం, కన్నడం, తెలుగు, మలయాళం భాషా ప్రచురణ వ్యవహారాలను, కార్యక్రమ నిర్వహణను ఈ కార్యాలయంచూస్తుంది. ఇంగ్లీష్ ప్రచురణలో కొంత భాగాన్ని కూడా ఈ కార్యాలయం నిర్వహిస్తుంది. ఇది సెంట్రల్ కాలేజ్ క్యాంపస్ యూనివర్సిటీలైబ్రరీ బిల్డింగ్, డాక్టర్ టి.ఆర్. అంబేడ్కర్ వీధి, బెంగుళూరు– 560001లో ఉంది. ఈ కార్యాలయంలోని కొంత పనిని చెన్నైలో ఉన్న కార్యాలయం కూడా చూస్తుంది. ఇది గుణ బిల్డింగ్స్, II ఫ్లోర్, నెం. 304-305, అన్నాసలై, తేనాంపేట, చెన్నై - 600 018 లో ఉంది.

**ప్రాంతీయ కార్యాలయం, ముంబయి:** ఈ కార్యాలయాన్ని 1972 లో ఏర్పాటు చేశారు. 172, ముంబయి మరాఠీ గ్రంథ సంగ్రహాలయ మార్గ్, దాదర్, ముంబయి – 400 014 లో ఉంది. గుజరాతి, కొంకణి, మరారి, సింధి ప్రచురణలను, ఆ భాషా కార్యక్రమ వ్యవహారాలను చూస్తుంది. వీటితోపాటుగా కొంత ఇంగ్లీషు, హిందీ భాషల్లోని ప్రచురణ పనిని కూడా ఇది పర్యవేక్షిస్తుంది.

## (ఆ) కేంద్ర సాహిత్య అకాడమి పాలనా వ్యవస్థ – ఆర్థిక వనర్లు

### (i) పాలనా వ్యవస్థ:

అకాడమి సార్వభౌమాధికారం జనరల్ కౌన్సిల్ కలిగి ఉంటుంది. దీనిలో తొంభైనాలుగు మంది సభ్యులుంటారు. అధ్యక్షుడు, ఆర్థిక సలహాదారు, భారత ప్రభుత్వం నామినేట్ చేసిన అయిదుగురు సభ్యులు, భారతదేశంలోని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 32 మంది ప్రతినిధులు, సహిత్య అకాడమి గుర్తించిన 22 భాషల నుంచి ఒక్కో భాషకు ఒక్కో ప్రతినిధి చొప్పున 22 మంది ప్రతినిధులు, భారతదేశంలోని విశ్వవిద్యాలయాల నుంచి 20 మంది ప్రతినిధులు, సాహిత్యానికి ఇతోధిక సేవచేసి జనరల్ కౌన్సిల్ చేత ఎంపికైన 8 మంది ప్రతినిధులు, సంగీత నాటక అకాడమి నుంచి, లలితకళా అకాడమి నుంచి, భారతీయ సంస్కృతీ సంబంధాల మండలి నుంచి, బారతీయ ప్రచురణ కర్తల సమాఖ్య నుంచి, రాజారామమోహన రాయ్ గ్రంథాలయం నుంచి ఒక్కొక్కరు చొప్పన మొత్తం 94 మంది ప్రతినిధులతో ఈ జనరల్ కౌన్సిల్ ఏర్పడుతుంది.

సాహిత్య అకాడమి విధి విధానం, కార్యక్రమ మౌలిక సూత్రాలను ఈ జనరల్ కౌన్సిల్ రూపొందించి నిర్ణయిస్తుంది. వీటని కార్యనిర్వాహక వర్గం ప్రత్యక్ష పర్యవేక్షణలో అమలు చేయడం జరుగుతుంది. ప్రతి భాషకు సంబంధించి ఒక సలహా బోర్డు ఉంటుంది. దీనిలో ప్రముఖ రచయితలు, పండితులు ఉంటారు. వీరి సలహాను అనుసరించి ఆయా భాషలలో నిర్దిష్ట కార్యక్రమాలకు రూపకల్పన చేసి, వాటిని అమలు చేయడమవుతుంది.

జనరల్ కౌన్సిల్ పదవీకాలం అయిదేళ్ళు. అకాడమి స్థాపించిన నాటి నుంచి ఇప్పటి దాకా ప్రస్తుతం ఉన్నది పదో జనరల్ కౌన్సిల్. అధ్యక్షుడిని, ఉపాధ్యక్షుడిని, భాషలకు ప్రతినిధులుగా ఉండే కార్యనిర్వాహక

బోర్డు సభ్యులను, జనరల్ కౌన్సిల్ నుంచి ఆర్థిక కమిటీకి ఒక ప్రతినిధిని జనరల్ కౌన్సిల్ ఎన్నుకొంటుంది. వివిధ భాషల సలహా బోర్డులను కార్యనిర్వాహక బోర్డు నియమిస్తుంది.

సాహిత్య అకాడమి మొదటి అధ్యక్షుడు అప్పటి భారత ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ. 1963లో తిరిగి ఆయనే అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. 1964 లో ఆయన మరణించాక సాహిత్య అకాడమి అధ్యక్షునిగా డా|| సర్వేపల్లి రాధాకృష్ణన్ను జనరల్ కౌన్సిల్ ఎన్నుకొంది. 1968 లో జనరల్ కౌన్సిల్ పునర్ నిర్మాణం తరువాత డా|| జాకీర్ హుస్సేన్ సాహిత్య అకాడమి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఆయన 1969 మేలో మరణించగా, డా|| సునీతి కుమార్ ఛటర్జీని జనరల్ కౌన్సిల్ అధ్యక్షునిగా ఎన్నుకొంది. 1973 లో మళ్ళీ ఆయనే అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. 1977 లో సునీతి కుమార్ ఛటర్జీ మరణించినప్పుడు అప్పటి అకాడమి ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ కె.ఆర్. అయ్యంగార్ యాక్టింగ్ అధ్యక్షునిగా వ్యవహరించారు. 1978 ఫిబ్రవరిలో ప్రొఫెసర్ ఉమాశంకర్ జోషి అధ్యక్షునిగా ఎంపికయ్యారు. 1983 ఫిబ్రవరిలో ప్రొఫెసర్ వి.కె. గోకాక్ ను, 1988 లో డా|| బి.కె.భట్టాచార్యను అధ్యక్షునిగా ఎన్నుకొన్నారు. 1993 లో ప్రొఫెసర్ యు.ఆర్. అనంతమూర్తిని అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది. 1988 – 2002 జనరల్ కౌన్సిల్ మళ్ళీ ఏర్పాటయింది. శ్రీ రమాకాంత రథ్ సాహిత్య అకాడమి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు.

**(ii) ఆర్థిక వనర్లు**

కేంద్ర సాహిత్య అకాడమి ఒక జాతీయ సంస్థగా పేర్కొనబడి ఆ ప్రతిపత్తిని కలిగి ఉన్నందువల్ల దీని నిర్వహణ బాధ్యతను భారతప్రభుత్వం స్వీకరించింది. సాహిత్య అకాడమి నిర్దేశించుకొన్న లక్ష్యాలను సాధించడానికీ ఏర్పరచుకొన్న ఉద్దేశాలను నెరవేర్చడానికీ, చేపట్టే కార్యక్రమం ప్రణాళికలను నిర్వహించడానికీ ఆర్థిక వనర్లు ఎంతో అవసరం కాబట్టి అకాడమి విధుల నిర్వహణకు కావలసిన నిధులను భారత ప్రభుత్వమే సమకూరుస్తుంది. మొదట్లో భారతప్రభుత్వంలోని మానవ వనరుల అభివృద్ధి శాఖ (Human resource development) నుంచి ఏటా ఆరుకోట్ల రూపాయల బడ్జెట్ను కేటాయించేది. ఆ తరువాత కొంతకాలానికి అకాడమి వార్షిక బడ్జెట్ విడుదలను భారత ప్రభుత్వంలోని మానవ వనరుల అభివృద్ధి శాఖ నుంచి సాంస్కృతిక మంత్రిత్వ శాఖకు బదిలీ చేయడం అయింది. అప్పటి నుంచి అకాడమికి నిధులు కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖనుంచి లభిస్తున్నాయి. అంతేగాక మొదట్లో ఉన్న ఆరుకోట్ల రూపాయల వార్షిక బడ్జెట్ మొత్తం కూడా పెరిగింది. అంటే ప్రస్తుతం ఏటా తొమ్మిది కోట్లరూపాయల ఆర్థిక సహాయం ప్రభుత్వం నుంచి అకాడమికి అందుతోంది. కేవలం ప్రభుత్వం నుంచి వచ్చే తొమ్మిది కోట్ల

రూపాయల నిధులే కాకుండా అకాడమికి ప్రచురణల ద్వారా కూడా కొంత ఆర్థిక వనర్లు సమకూరుతున్నాయి. వీటి ద్వారా ఏటా దాదాపు కోటిన్నర రూపాయల ఆదాయం లభిస్తుంది. దీనితో అకాడమి బడ్జెటు మొత్తం ఏడాదికి పదిన్నర లేక పదకొండు కోట్ల దాకా ఉంటుందని అంచనా.

ఈ రకంగా ఏటా అకాడమికి అందే ఆర్థిక వనరులను ఆయా కార్యక్రమాల కోసం తగిన రీతిలో లాభదాయకంగా వినియోగించడానికి గాను ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. దీనిని ఆర్థిక కమిటీ అంటారు. ఈ కమిటీకి ఒక అధ్యక్షుడు ఉంటాడు. ఇతనిని ఆర్థిక సలహాదారు (Financial advisor) అని అంటారు. ఇతనిని భారత ప్రభుత్వం నియమిస్తుంది. ఇతనితో పాటు కమిటీలో భారత ప్రభుత్వం ఎంపిక చేసిన సభ్యుడు ఒకరు ఉంటారు. వీరు అకాడమి జనరల్ కౌన్సిల్ సభ్యుడే అయి ఉండాలి అన్న నియమం లేదు. వీరితోపాటు అకాడమి జనరల్ కౌన్సిల్ ప్రతినిధి ఒకరు సభ్యునిగా ఉంటారు. ఈ సభ్యుడు జనరల్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు కాకుండా ఉండాలి. ఆ తరువాత అకాడమి కార్యనిర్వాహక బోర్డు నామినేట్ చేసినవారు ఒకరు సభ్యులుగా ఉంటారు. వీరు జనరల్ కౌన్సిల్ సభ్యులే అయి ఉండవలసిన అవసరం లేదు. ఇక అకాడమి ఉపాధ్యక్షుడు ఆర్థిక కమిటీకి ఎక్స్ అఫిషియో ఛైర్ పర్సన్గా ఉంటారు.

**ఆర్థిక కమిటీ విధులు**

ఈ కమిటీ అకాడమి బడ్జెట్ అంచనాలను పరిశీలించి, కార్యనిర్వాహక బోర్డుకు సిఫారసు చేస్తుంది. ఒక ఆర్థిక సంవత్సరానికి మొత్తం ఖర్చుకు పరిమితిని విధిస్తుంది.

అకాడమి లెక్కలను భారత ఆడిటర్ జనరల్ తనిఖీ చేస్తారు.

**సాధారణ**

జనరల్ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయం, పెట్టిన నియమం లేదా తన అధికారాలు, విధులకు లోబడి అకాడమిలోని ఇతర అధికారిక విభాగం పనిచేస్తున్నపుడు తప్ప ఈ తీర్మానంలో చెప్పిన అంశాలను జనరల్ కౌన్సిల్ సవరించవచ్చు లేదా పక్కకు పెట్టవచ్చు. హాజరైన వారిలో ¾ వంతు మంది సభ్యుల అనుమతితో ఈ రాజ్యాంగాన్ని జనరల్ కౌన్సిల్ సవరించవచ్చు. అయితే భారత ప్రభుత్వ అనుమతి లేకుండా రాజ్యాంగానికి సవరణలు చేయరాదు. ( ఎక్స్ ఆఫీషియో సభ్యులు కాక) జనరల్ కౌన్సిల్లోని యాదృచ్ఛిక ఖాళీలను లేదా అకాడమిలోని ఇతర విభాగంలోని ఖాళీలను సంబంధిత వ్యక్తి లేదా విభాగం ఖాళీఅయిన వారి స్థానంలో నియమించిన వ్యక్తి, ఎన్నిక కాబడిన వ్యక్తి లేదా కోఆప్ట్ చేసుకున్న వ్యక్తి ఆ

విభాగంలో సభ్యుడిగా ఉంటారు. లేదా ఆ విభాగంలో ఎవరి స్థానంలో అయితే నియమించబడ్డారో ఆ కాలపరిమితిలో సభ్యుడుగా కొనసాగుతారు.

## (ఇ) కేంద్ర సాహిత్య అకాడమీ లక్ష్యాలు

ఇంగ్లీషుతో కలిపి 22 భారతీయ భాషలలో సాహిత్య కార్యకలాపాలను నిర్వహించే ఒకే ఒక జాతీయ సాహిత్య సంస్థ ఈ సాహిత్య అకాడమీ, బహుభాషా సమాజంలోని సవాళ్ళను ఎదుర్కొనడం సాహిత్య అకాడమీ ప్రధాన ఉద్దేశ్యం. మన సాహిత్యం అంతా భారతీయతనే ప్రతిబింబించినా, రచయితలకు, పాఠకులకు వారి మాతృభాషలో తప్ప పొరుగు భాషలలో వస్తున్న సాహిత్యం గురించి చాలా తక్కువగా తెలుస్తుంది. అందువల్ల భాష, లిపి వంటి అడ్డుగోడలను ఛేదించి దేశంలోని సాహిత్య వారసత్వ సంపదను, వైవిధ్యాన్ని తెలుసుకొని చదివి ఆనందించటానికి మార్గాలను ఏర్పరచటమే దీని ముఖ్య ఉద్దేశం.

పాఠకులలో మంచి అభిరుచిని, ఆరోగ్యకరమైన చదివే అలవాట్లను పెంపొందించటానికి కృషి చేయటం, వివిధ భాషాసాహిత్య ప్రాంతాల మధ్య సన్నిహిత సంభాషణ జరిగేలా సదస్సులు, ప్రసంగాలు, సింపోజియాలు, చర్చలు, పఠనాలు, ప్రదర్శనలు నిర్వహించటం, పరస్పర అనువాదాలను పెంపొందించటానికి శిక్షణ శిబిరాలు, వ్యక్తిగతంగా అనువాదపు పనులను ఏర్పాటు చేయటం, సాహిత్యసంస్కృతిని ప్రోత్సహించడానికి సాహిత్య పత్రికలను, మోనోగ్రాఫులను ప్రతి ప్రక్రియకు సంబంధించిన సృజనాత్మక రచనలను, సంకలనాలను, విజ్ఞాన సర్వస్వాలను, నిఘంటువులను, గ్రంథ సూచికలను, ప్రాచీన, అర్వాచీన గ్రంథాలను ఒక భారతీయభాష నుంచి మరో భారతీయ భాషలోకి అనువాదం చేసి, సర్వ నిఘంటువులను, రచయితల వివరాలను, సాహిత్య చరిత్రలను ప్రచురించడం మొదలైనవి ఈ జాతీయ సంస్థ లక్ష్యాలు.

## ఈ) కేంద్ర సాహిత్య అకాడమీ కార్యక్రమాలు

ప్రతి సంవత్సరం అకాడమీ దాదాపు 200 శిక్షణ శిబిరాలు, సాహిత్య సమావేశాలు నిర్వహిస్తుంది. వాటిలో కొన్ని ముఖ్యమైనవి వార్షిక ప్రసంగాలు, రచయితతో భేటీ, వ్యక్తులు గ్రంథాలు, నా గవాక్షం నుంచి, సంవాద్, ములాఖాత్, కవిసంధి, కథాసంధి, అస్మిత, ఆవిష్కార్, అంతరాళ్, సదస్సులు, సాహిత్యానువాద శిక్షణ శిబిరాలు మొదలైనవి.

### (i) వార్షిక ప్రసంగాలు : Samvutsar Lectures

సాహిత్య అకాడమి వార్షిక ప్రసంగాలను 'సంవత్సర్ లెక్చర్స్' అంటారు. వీటిని పేరొందిన రచయిత, భారతీయ భాషల పై పూర్తి అవగాహన ఉన్న సృజనాత్మక మేధావి చేత ఇప్పిస్తారు. ఈ ప్రసంగాలు విలువలను పెంచేవిగాను, సాహిత్య ఉద్యమాల పట్ల నూతన ఆలోచనా విధానాలను పెంచెవిగాను, కొత్త సాహిత్య ధోరణిగల గొప్ప రచయితను గురించి గాని, గొప్ప కావ్యాన్ని గురించి గాని మౌలికమైన ఆలోచనను కలిగించేవిగా, సాహిత్య విమర్శలో గాని, సాహిత్య సృష్టిలో గాని నూతన మార్గనిర్దేశం చేసేవిగా అయి ఉంటాయి.

ఉదా: ప్రొఫెసర్ ఉమాశంకర్ జోషి 'భారతీయ సాహిత్య భావన' వంటివి.

### (ii) రచయితతో భేటీ: Meet the Author

రచయితతో భేటీ పేరుతో 1987 నుంచి సాహిత్య అకాడమి ప్రముఖ రచయితను ఆహ్వానించి వారి జీవితం, రచనలను గురించి 40 నిమిషాలు ప్రసంగాన్ని ఇప్పిస్తుంది. దీనివల్ల మిగిలిన రచయితలకు, పండితులకు, ఆ రచయిత పట్ల, అతడి రచనల పట్ల లోతైన అవగాహన కలుగుతుంది. ఆ ప్రసంగం తరువాత మరో 30-40 నిమిషాలు చర్చ ఉంటుంది.

ఉదా: డాక్టర్ సి. నారాయణరెడ్డి
శ్రీ గుంటూరు శేషేంద్రశర్మ

### (iii) వ్యక్తులు, గ్రంథాలు : Men and Books

రచయితతో భేటీ కార్యక్రమానికి పోషకంగా 1989 లో సాహిత్య అకాడమీ వ్యక్తులు, గ్రంథాలు అనే కార్యక్రమాన్ని ఆరంభించింది. దీనిలో వివిధ విషయాలలో నిపుణులైన వారిని ప్రసంగాల నివ్వటానికి ఆహ్వానించేవారు. ఉదా: అణుశాస్త్రవేత్త, సర్జన్, సంగీత విద్వాంసుడు, చిత్రకారుడు, నృత్య కళాకారుడు గణిత శాస్త్రవేత్త, న్యాయ నిపుణుడు మొదలైవవారిని ఆహ్వానించి వారికి నచ్చిన పుస్తకాన్ని గురించి 40 నిమిషాలు మాట్లాడమంటారు. తరువాత శ్రోతలు వక్తతో తమ అభిప్రాయాలు పంచుకుంటారు.

ఉదా: మృణాళిని సారభాయి: Distinguished Dancer
అటల్ బిహారివాజ్‌పేయ్: Eminent Politician

### (iv) నా గవాక్షం నుంచి: Through my window

ఈ కార్యక్రమంలో ఒక ప్రముఖ రచయిత సమకాలీనమైన మరో రచయతను గురించి, అతని జీవితం, రచనలను గురించి తన అభిప్రాయాలను వెల్లడిస్తాడు.

ఉదా : జావేద్ అఖ్తర్ - Jan Nissar Akhtar

పేరాల భరత శర్మ – విశ్వనాథ సత్యనారాయణ.

### (v) సంవాద్ : Sambad

కేంద్ర సాహిత్య అకాడమి విశిష్ట సభ్యులను సత్కరించటానికి చేపట్టిన కార్యక్రమం ఇది. రచయిత తన స్వీయ గ్రంథపఠనం చేసినపుడు పాఠకులు, సాహిత్య ప్రేమికులు విని ఆనందించే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా లభిస్తుంది. ఈ కార్యక్రమంలోనే కొందరు విమర్శకులు, రచయితలు ఆ రచయిత రచనలలోని వివిధ కోణాలను చర్చిస్తే, రచయితవారికి సమాధానం చెబుతాడు.

ఉదా: కె.యస్. నరసింహ స్వామి

గుంటూరు శేషేంద్ర శర్మ

### (vi) ములాఖత్: Mulakat

తమ సాహిత్య సామర్థ్యాన్ని నిరూపించుకొనే అవకాశం రాని యువరచయితల వేదిక ఇది. ఈ కార్యక్రమంలో సృజనాత్మక రచనల నుంచి పఠనం, మాట్లాడడం, అభిప్రాయాలను పంచుకొనడం ఉంటాయి.

ఉదా : శ్రీ ఉదయ ప్రకాశ్

శ్రీ యన్. యస్. మాధవన్ –

### (vii) కవి సంధి: Kavi Sandhi

ఈ కవి సంధి కార్యక్రమం కవితా ప్రియులకు కవియే స్వయంగా తన కవితలను చదివి వినిపించే అవకాశాన్ని కల్పిస్తుంది.

ఉదా: సిర్పి. బాలసుబ్రమణ్యం

డా|| యన్. గోపి

**(viii) కథా సంధి : Kathasandhi**

ఈ కార్యక్రమంలో నవలా రచయితలు తమ నూతన నవల నుంచి గాని ఇటీవలే రాసిన కథనుంచి కాని కొంత భాగాన్ని చదివి వినిపిస్తారు. తరువాత దాన్ని గురించి చర్చిస్తారు.

ఉదా: యశ్వంత్ చిట్టల్

అల్లం రాజయ్య

**(ix) లోక్ : Lok**

దీనికింద జానపద విజ్ఞానానికి సంబంధించిన ఉపన్యాసాలు, ప్రదర్శనాత్మక ప్రసంగాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. 1996 సెప్టెంబర్లో డాక్టర్ డి.ఎన్. దేవి ఉపన్యాసంతోపాటు జానపద సంప్రదాయాచారాల ప్రదర్శన; 1997 మార్చి 12వ శ్రీమతి మహాశ్వేతాదేవి ప్రసంగం, 1997 ఏప్రిల్ 21న డా|| జవహర్లాల్ హండూ ఉపన్యాసం, 1998 సెప్టెంబర్ 12 న సింధి జానపద గేయాలపై శ్రీనారాయణ్ భారతి ప్రదర్శనా ప్రసంగం 1999 నవంబర్ 25న శ్రీ పఖన్ డోగ్రి జానపద సంగీత కార్యక్రమాలు కొన్ని ఈ 'లోక్' శీర్షిక కింద జరిగాయి.

**(x) అస్మిత : Asmita**

ఇది సామూహిక గుర్తింపు కోరే రచయితలకు ఉద్దేశించిన కార్యక్రమం. మొదటి కార్యక్రమంలో ముగ్గురు కవయిత్రులు పాల్గొన్నారు. ఇది 1996 డిశెంబరు 3న న్యూ ఢిల్లీలో జరిగాయి.

ఉదా: 1) కవిత ఆత్మారాం

2) విశ్రాం వాల్వి

(xi) **ఆవిష్కార్: Avishkar**

భారతీయ సాహిత్య ముఖ్యులను గురించి నూతన అభిప్రాయాలను కనుగొనడంలో పాఠకులకు అవకాశం కలిగించే సాహిత్య కార్యక్రమం ఇది.

ఉదా: రాం గోపాల్ బజాజ్ –

యస్. హెచ్. వాత్స్యాయన్ 1998 మే 218520

### (xi) అంతరాళ్ : Antaral

వివిధ విషయాలకు సంబంధించి గతించిన శతాబ్దంలో పొందిన అనుభవం. జ్ఞానాలతో రాబోయే శతాబ్దంలో పొందబోయే అనుభవాలను, జ్ఞానాన్ని మూల్యాంకనం చేసుకొనే కార్యక్రమం ఇది.

ఉదా: ప్రొ. వగిశుక్ల – The Death of language. An after word

### (xii) సెమినార్లు: Seminars

సదస్సులు నిర్వహించడం అకాడమి ప్రధాన కార్యకలాపాల్లో ఒకటి. స్థానిక, ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయసదస్సులనునిర్వహిస్తూ రచయితలకు పండితులకుఒక వేదికను కల్పించడందీని ఉద్దేశ్యం.

ఉదా: 1) జాతీయ సదస్సు – విశ్వనాథ సత్యనారాయణ 1996

2) స్వాతంత్ర్య పోరాటం – TheEchoes and Images in Telugu Literature 1998

### (xiv) సాహిత్య అనువాద కార్యగోష్ఠులు : Workshops on literary Translations

దేశంలోని వివిధ ప్రదేశాలకు చెందిన అనువాదకులను ఒకే చోట చేర్చి, అనువాద సిద్ధాంతాలు, వాస్తవానువాద దృకోణాలను గురించి సమాచారాన్ని వారికందించి, బహుభాషా సాహిత్యాలున్న భారత దేశంలో అనువాదకులు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించే మార్గాలను సూచించే ఉద్దేశ్యంతో జాతీయ, ప్రాంతీయ అనువాద శిక్షణ గోష్ఠులను ఏర్పాటు చేయడం సాహిత్య అకాడమి కార్యకలాపాలలో ఒక ప్రధాన కార్యక్రమం. మొదటి జాతీయ కార్యగోష్ఠిని శ్రీ పి.వి. నరసింహారావు 1986, డిశెంబరు 15 న న్యూఢిల్లీలో ప్రారంభించారు.

### (xv) భారతీయ సాహిత్య ప్రాచీన సంగ్రహాలయం (Achieves of Indian Literature):

ప్రాచీన సాహిత్యాన్ని భద్రపరచవలసిన అవసరాన్ని గుర్తించిన సాహిత్య అకాడమీ 1997 మార్చి నుంచి ఒక సంగ్రహాలయాన్ని (Archives) ఏర్పాటు చేసే ప్రాజెక్టును ప్రారంభించింది. రచయితల స్వదస్తూరితో ఉన్న రాతప్రతులు, ఫోటోగ్రాఫులు, దృశ్యశ్రవణ రికార్డింగులు, చిత్రపటాలు మొదలైనవి భద్రపరచడం ఈ గ్రంథాలయం చేసేపని. ఇంకా అందుబాటులో ఉన్న వీడియో ఫిల్ములు, భారతదేశంలోని సంస్థలు, వ్యక్తుల నుంచి సేకరించిన రచయితల స్వదస్తూరీ రాతప్రతులు, రచయితల మధ్య నడచిన కుతూహలం కలిగించే ఉత్తర ప్రత్యుత్తరాలు, ఇంటర్వ్యూలు, పఠనాలు, ఆడియో రికార్డింగులు మొదలైనవి ఈ

భారతీయ సాహిత్య ప్రదర్శనశాలలో భద్రపరచవలసిన సాధన సామగ్రి. ఇంకా రచయితలపై తీసిన డాక్యుమెంటరీ చిత్రాలు, వాళ్ళ స్వరాలు రికార్డు చేయడం మొదలైనవి కూడా ఈ సంగ్రహాలయంలో ఉంచడం దీని ఉద్దేశం.

### xvi) ప్రపంచం పటం (Imaging the world: Festival of films) :

ప్రపంచపటం-చలన చిత్రోత్సవం కార్యక్రమం కింద కొందరు ప్రముఖ భారతీయ రచయితలపై నిర్మించిన చలనచిత్రాలను Imaging to world : Festival of films అనే పేరిట న్యూఢిల్లీ, కొల్కత్త, గువాహటి, బెంగుళూరు, ముంబై, భోపాల్లలో ఈ చలన చిత్రోత్సవాలను నిర్వహించింది.

### xvii) గిరిజన, మౌఖిక సాహిత్యం (Project for Tribal and Oral Literature):

అకాడమిలోని భాషాభివృద్ధి సంఘం వారు 1996 లో ఈ ప్రాజెక్టును ప్రారంభించారు. దీనికింద అకాడమీ తన కార్యకలాపాల నిర్వహణకు 22 భాషలను మాత్రమే గుర్తించినప్పటికీ, ఇంకా మరెన్నో భాషలను గుర్తించమని ఆయా భాషల వారి నుంచి అకాడమీకి అభ్యర్థనలు అందుతూనే ఉన్నాయి. ఈ అభ్యర్థనలను పరిశీలించి అకాడమీ ప్రత్యేకంగా ఒక భాషాభివృద్ధి సంఘాన్ని ఏర్పాటు చేసింది. దీనికి డాక్టర్ జి.ఎన్.డెవీ డైరక్టర్గా ఉన్నారు. ఈ కార్యాలయం వడోదరలో ఏర్పాటయింది. ఈ ప్రాజెక్టు కింద ప్రధానంగా గిరిజన భాషల్లో వచ్చిన సాహిత్యాన్ని ఒక జాతీయోద్యమంగా భావించి దాన్ని సంరక్షించి, ప్రోత్సహించడం, ఇందుకుగాను ప్రచురణ, దృశ్య, శ్రవణ మాధ్యమాలను వినియోగించుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమాలన్నింటి కోసం జానపద విజ్ఞానులు, భాషా శాస్త్రవేత్తలు, నాటకరంగ నిపుణులు, సంగీతజ్ఞులు, రచయితలతో కూడిన ఒక సలహా సంఘం కూడా ఏర్పాటయింది. ఈ ప్రాజెక్టు కింద ఆయా భాషలకు సంబంధించిన స్థానిక స్థాయి కార్యకర్తలకు శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుంది.

### xviii) అనువాద కేంద్రాలు (Centres for translation):

బెంగుళూరు, కోల్కతాలోని శాంతినికేతన్, న్యూఢిల్లీ, అహ్మదాబాదులలో సాహిత్య అకాడమి నాలుగు అనువాద కేంద్రాలను నెలకొల్పింది. ఈ కేంద్రాల ద్వారా ప్రాచీన, పూర్వాధునిక, ఆధునిక భారతీయ భాషలలో వచ్చిన మహాకావ్యాల అనువాదం పని జరుగుతుంది. ఉదాహరణకు అగణ్ణసుత్త (Aganna Sutta) అనే పాళీమహాకావ్యం, నలచరితం (నాటక రంగానికి సంబంధించిన గ్రంథం) మొదలైనవి ఆంగ్లంలోకి అనువాదం చేయించి ప్రచురిస్తోంది.

### xix) రచయితలకు ప్రయాణ భృతి (Travel grants to writers):

రచయితలు తమ భాషకు సంబంధించిన ఇతర భారతీయ భాషాప్రాంతాలను సందర్శించి, అక్కడి రచయితలను కలుసుకొని భావ వినిమయం చేసుకోవడానికీ, తద్వారా తమ సృజనాత్మక శక్తిని మరింత పదును పెట్టుకునేందుకు దోహదపడే రీతిలో రచయితలకు ప్రయాణ భృతిని అకాడమీ మంజూరు చేస్తుంది. అకాడమీ రచయితల జాబితాలో ఉన్న రచయితలు తమకు చెందని భాషా ప్రాంతంలో సాహిత్య అకాడమీ నిర్వహించే ఉత్సవాలకు హాజరయ్యేందుకు కూడా ఈ పథకం కింద కొంత ఆర్థిక సహాయం అందజేయడమవుతుంది. అయితే అకాడమీ ఇందుకు కొన్ని నియమనిబంధనల నేర్పరచింది. ఆ మేరకు వీటిని ఈ పథకం కింద మంజూరు చేయడమవుతుంది.

### xx) సాంస్కృతిక వినిమయ కార్యక్రమం (Cultural exchange programme) :

సాహిత్య అకాడమీ భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తోంది. దీనికింద అకాడమీ రచయితలను నామినేట్ చేస్తుంది. విదేశీ ప్రతినిధులకు, రచయితలకు సాహిత్య కార్యక్రమాలను ఏర్పాటు చేస్తుంది. దీని ద్వారా వివిధ దేశ, భాషా సంస్కృతుల మధ్య ఒక సదవగాహనను పెంపొందింప జేయాలన్నది అకాడమీ లక్ష్యం. ఇంకా ఇందుకు దోహదపడే రీతిలో అకాడమీ సంకలనాలను, వ్యక్తిగత రచనలను ప్రచురింప జేయడం, విదేశీ భాషల నుంచి భారతీయ భాషలలోనికి, భారతీయ భాషల నుంచి విదేశీ భాషలలోనికి అనువాద రచనలను ప్రోత్సహిస్తుంది.

### (ఉ) కేంద్ర సాహిత్య అకాడమి ప్రచురణలు – పత్రికలు

### ప్రచురణ లక్ష్యాలు :

సాహిత్య అకాడమీ జనరల్ కౌన్సిల్ 1967 సెప్టెంబరు 10న జరిగిన సమావేశంలో ఈ కింది ప్రచురణ విధానాన్ని నిర్దేశించింది.

1. భారతీయ భాషలలో సాహిత్య కార్యకలాపాలను సమన్వయించడానికీ, ప్రోత్సహించడానికీ ఏర్పడిన భారతీయ రచయితల సంఘం సాహిత్య అకాడమి.
2. సాధారణంగా ప్రయివేటు ప్రచురణకర్తలు ప్రచురించని పుస్తకాల ప్రచురణను, పంపిణీని జాతీయ ప్రయోజనం దృష్ట్యా అకాడమి తన కార్యకలాపాలలో ఆవశ్యకంగా చేర్చుకొంది.

3. పుస్తకాల ప్రచురణ అకాడమి స్థాపన లక్ష్యాల దృష్ట్యా మాత్రమే జరుగుతుంది. వాణిజ్య ప్రయోజనాలను పరిగణించడం జరగదు.
4. అకాడమి చేపట్టిన పుస్తకాల తయారీకి, ప్రచురణకు అయిన ఖర్చును రాబట్టడానికి వీలైనంతగా ప్రయత్నించడం జరుగుతుంది. అయితే అకాడమి ప్రచురణల ఉద్దేశంలోనే జాతీయ ప్రయోజనం దృష్ట్యా సబ్సిడీ కూడా ఉంటుంది.

## కొన్ని ముఖ్య ప్రచురణలు

**అశోకవదన (Asokavadana) :** ప్రాచీన సంస్కృత గ్రంథం అశోకవదనను 1971లో సాహిత్య అకాడమి ప్రచురించింది. దీనిని చైనా ప్రతితో సరిచూసి నోట్సుతో కలిపి ప్రచురించడమైంది. దీనిలో కొన్ని భాగాలను సుజిత్ కుమార్ ముఖ్యోపాధ్యాయ ఆంగ్లంలోనికి అనువదించారు.

**బంకించంద్ర ఛటర్జీ: ఎస్సేస్ ఇన్ పర్స్పెక్టివ్ (Bankimchandra Chatterjee: Essays in Perspective):** ఈ వ్యాస సంకలనంలో ప్రముఖ భారతీయ, పాశ్చాత్య విమర్శకులు, పండితులు బంకించంద్రుని వ్యక్తిత్వాన్ని, మేదస్సును గురించి పలు కోణాల నుంచి పరిశీలించి రాసిన వ్యాసాలున్నాయి. అంతేకాక బంకించంద్రుని సమకాలికులు, శిష్యులు, అభిమానులు వెలిబుచ్చిన అభిప్రాయాలు, స్మృతులు కూడా ఈ గ్రంథంలో చోటుచేసుకున్నాయి. బంకించంద్రుని కళ, ఆలోచనా దృక్పథాలేకాక, ఈ సంపుటంలోని అనుబంధంలో వరుసక్రమంలో ఆయన జీవిత విశేషాలు, ఆంగ్లంలో, బెంగాలీలో, ఇతర భారతీయ భాషలలో వచ్చిన ఆయన గ్రంథాల వివరాలు, 'ఆనందమఠా'నికి శ్రీ అరవిందులు ఆంగ్లంలో రాసిన ముందుమాట (prologue), నవల మొదటి అధ్యాయం, రచయిత అభిప్రాయాలు ( ఆంగ్లమూలం) రంగులలో ఉన్న రచయిత ఫోటోగ్రాఫులు, చిత్రాలు ఈ ప్రచురణను మరింత విలువైనదిగా తీర్చిదిద్దాయి.

**క్రిటికల్ ఇన్వెంటరీ ఆఫ్ ది రామాయణ (Critical Inventory of the Ramayana) :** యూనియన్ అకడమిక్ ఇంటర్నేషనల్ బ్రసెల్స్తో కలిసి చేసిన సంయుక్త ప్రాజెక్టు ఇది. దీనిని రెండు సంపుటాలుగా తెచ్చారు. నృత్యం, నాటకం, పాటలు, చిత్రకళ, శిల్పం, సినిమా, జానపద, గిరిజన, మౌఖిక సంప్రదాయాలలో రామాయణ ఇతివృత్తాలను గురించి, ప్రస్తుతం లభిస్తున్న రామాయణ గ్రంథాలను గురించిన సమాచారం మొదటి సంపుటంలో ఉంది.

రెండో సంపుటంలో ఆరు విదేశీ భాషలలో రామాయణంపై వచ్చిన గ్రంథాలకు సంబంధించిన సమాచారం ఉంది. సంస్కృతంలో పండితుడు, రామాయణంపై విశేషంగా అధ్యయనం చేసిన ప్రొఫెసర్ కె. కృష్ణమూర్తి ఈ రెండు సంపుటాలకు సంపాదకత్వం వహించారు.

**క్రిటికల్ ఎడిషన్ ఆఫ్ కాళిదాసాస్ వర్క్స్ (Critical Edition of Kalidasa's works):** కాళిదాసు రచనల విమర్శనాత్మక ప్రచురణలకై సంస్కృత పండితులతో ఒక సంపాదక మండలిని నియమించడం సాహిత్య అకాడమి చేపట్టిన మొదటి ప్రాజెక్టులలో ఒకటి. ఈ మండలి ఎస్. రాధాకృష్ణన్ అధ్యక్షులు. వి. రాఘవన్ సమావేశకర్త. ఈ సంఘం సూచించిన విధంగా విమర్శనాత్మక ప్రచురణలు తయారుచేశారు. ఈ క్రమంలో ఆరు సంపుటాలు ప్రచురించడం జరిగింది. ఎస్.కె.జె. సంపాదకత్వంలో 'మేఘదూత', కె.ఎ.ఎస్. అయ్యర్ సంపాదకత్వంలో 'మాళవికాగ్నిమిత్ర' హెచ్.డి. వేలంకర్ సంపాదకత్వంలో 'విక్రమోర్వశీయ', సూర్యకాంత సంపాదకత్వంలో 'కుమార సంభవ', గౌరీనాథశాస్త్రి సంపాదకత్వంలో 'అభిజ్ఞాన శాకుంతల', రేవాప్రసాద్ ద్వివేది సంపాదకత్వంలో 'ఋతుసంహార' వచ్చాయి. 1993 లో రేవాప్రసాద్ ద్వివేది సంపాదకత్వంలో 'రఘువంశ' ప్రచురించడం జరిగింది. ఎస్.కె.బెల్వాకర్ ఎంపిక చేసిన 'అభిజ్ఞాన శాకుంతల' గ్రంథాన్ని విడిగా ప్రచురించారు. 'మేఘదూత'ను 1971, 1982 ల్లో పునర్ముద్రించారు. 'విక్రమోర్వశీయా'న్ని 1981 లోను, 'కుమారసంభవా'న్ని 1982లోను పునర్ముద్రించారు.

**మౌలానా అజాద్ రచనల సంకలనం (Collected works of Moulana Azad) :** ఆధునిక భారతీయ నాయకుడు, రచయిత మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ రచనలను ఉర్దూలో పరిష్కరించి ప్రకటించాలని సాహిత్య అకాడమి సంకల్పించింది. రాష్ట్రపతి జాకీర్హుసేన్ అధ్యక్షులుగా పరిష్కరణ, పర్యవేక్షణల కొరకు ఒక సంపాదకమండలిని నియమించారు. మొదటి పరిష్కరణ బాధ్యతను అజ్మల్ఖాన్కు అప్పగించారు. తరువాత మాలిక్రామ్కు పరిష్కరణ, సంకలన బాధ్యతల నప్పగించారు. మౌలానా ఆజాద్ రచించిన తర్జుమనుల్ ఖురాన్ ( Tarjumanul Quran) ను పరిష్కరించి నాలుగు సంపుటాలుగా ఘుబర్ – ఇ – ఖతిర్ (Ghabur-e-Khatir) మూడు ప్రతులు, తజ్కిరా (Tazkira) నాలుగు ప్రతులు, ఖుత్బత్ -ఇ-ఆజాద్ (Khubat-e-Azad) మూడు ప్రతులు ప్రచురించారు దేవనాగరిలో రెండు ప్రతులు లిప్యంతరీకరణతోకూడా అకాడమిప్రచురించింది. ఘుబర్-ఇ-ఖతిర్కు తెలుగు అనువాదంరెండు ప్రతులను కూడా

ప్రచురించింది. మౌలానా ఆజాద్ లేఖలున్న ఖుత్బత్ -ఇ-ఆజాద్ మొదటి సంపుటం పరిష్కరణ బాధ్యతను మాలిక్రాం చేపట్టారు.

**సమకాలీన భారతీయ సాహిత్యం (Contemporary Indian Literature):** దీనిని 1959లో ప్రచురించారు. 16 ప్రధాన భారతీయ భాషల చారిత్రక నేపథ్యాన్ని పరిశీలించి సమకాలీన స్థితిని తెలియజెప్పిన ఈ గ్రంథం నాలుగుసార్లు ముద్రించబడింది. ఆంగ్లంలో రచించిన ఈ గ్రంథాన్ని డోగ్రీ, హిందీ, గుజరాత్, కన్నడం, మలయాళం, మరాఠీ, పంజాబీ, తమిళం, తెలుగులలో ప్రచురించారు. హిందీ అనువాదం ఆరుసార్లు ప్రచురణ పొందింది.

**స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచి భారతీయ సాహిత్యం (Indian Literature Since Independence) :** 1972లో 25వ స్వాతంత్ర్యం దినోత్సవ వేడుకలలో భాగంగా 'ఇండియన్ లిటరేచర్ సిన్స్ ఇండిపెండెన్స్' సంపుటాన్ని తీసుకురావాలని సాహిత్య అకాడమి సంకల్పించింది. దీనిలో సాహిత్య అకాడమి గుర్తించిన భాషలలోని సాహిత్యధోరణుల అధ్యయనం ఉంది. ఈ సంపుటానికి ప్రొఫెసర్ కె.ఆర్. శ్రీనివాస అయ్యంగార్ సంపాదకత్వం వహించి, ముందుమాట రాశారు. ఈ గ్రంథం (Contemporary Indian Literature) కు తరువాయి భాగం.

**మేకింగ్ ఆఫ్ ఇండియన్ లిటరేచర్ : (Making of Indian Literature)**

1986 – 88 మధ్య సాహిత్య అకాడమి నిర్వహించిన సాహిత్యానువాద శిక్షణ శిబిరాల నివేదిక ఈ గ్రంథం. కార్యక్రమంలో వాస్తవంగా జరిగిన అంశాలతోపాటు, కార్యవ్యవహారాలు దీనిలో ఉన్నాయి. ఇవేకాక వీటికి హాజరైన నిపుణులు సాహిత్యానువాదం పైన, కొన్ని భాషలలో జరిగిన అనువాదాల చారిత్రిక అధ్యయనాలపైన, అనువాదంలో వచ్చే సైద్ధాంతిక, వాస్తవ సమస్యలపై చర్చ, ప్రముఖ సృజనాత్మక రచయితల అభిప్రాయాలు, దేశవ్యాప్తంగా ఉన్న అనువాదకుల తీర్మానాలు ఈ గ్రంథంలో ఉన్నాయి.

## టాగూర్ సంపుటాలు (Volumes on and of Tagore)

**రవీంద్రనాథ్ టాగూర్ (Rabindranath Tagore) :**

టాగూర్ 125 వ జయంతి సందర్భంగా రవీంద్రనాథ్ టాగూర్ పై శిశిర కుమార్ ఘోష్ రాసిన మోనోగ్రాఫ్ను అప్పటి ప్రధానమంత్రి 1986లో విడుదల చేశారు.

**రవీంద్ర రచన సంచయన (Rabindra Rachana Sanchayana) :** హిందీలో అనువాదమైన రవీంద్రనాథ్ టాగూర్ ఎంపిక చేసిన రచనలను అసిత్కుమార్ బందోపాధ్యాయ సంపాదకత్వంలో ఒక సంకలనంగా వేశారు. దీనిని అప్పటి భారత ఉపరాష్ట్రపతి 1987 లో విడుదల చేశారు.

**రవీంద్రనాథ్ టాగూర్ శతజయంతి సంపుటం (Rabindranath Tagore: A Centenary Volume) (1861-1961) :** రవీంద్రుడి నూరవ జయంతి కానుక ఇది. టాగూర్ వ్యక్తిత్వానికి సంబంధించిన ఎంతో విలువైన అధ్యయనాలు, ప్రపంచవ్యాప్తంగా ఎందరో మేధావులు రచించిన వ్యాసాలు దీనిలో ఉన్నాయి. కవి జీవితం కాలక్రమంలో వివరంగా ఉంది. ఆయన రచనల గ్రంథసూచిక బెంగాలీ, ఆంగ్ల భాషలో ఇచ్చారు. రవీంద్రుడి రంగుల ఫోటోలు, సుప్రసిద్ధ కళాకారులు వేసిన ఆయన చిత్రాలు ఈ పుస్తకానికి మరింత వన్నె తెచ్చాయి.

**రవీంద్రనాథ్ టాగూర్ ఆంగ్ల రచనలు (The English writings of Rabindranath Tagore) (3 సంపుటాలు):** సంపాదకుడు శిశిర్కుమార్దాస్ , రవీంద్రనాథ్ టాగూర్ ఆంగ్ల రచనలను సాహిత్య అకాడమి 3 సంపుటాలుగా ముద్రించింది. మొదటి సంపుటంలో ఆయన కవితలు, రెండో సంపుటంలో నాటకాలు, కథలు, వ్యాసాలు, మూడు సంపుటంలో ఆయన ఇతర రచనలు – ప్రసంగాలు, నివాళులు, సందేశాలు, బహిరంగ లేఖలు, ఉపన్యాసాలు, సంభాషణలు, ఇంటర్వ్యూలు మొదలైనవి ఉన్నాయి. మొదటి సంపుటం 1994 లో వచ్చింది. 1997 లో పునర్ముద్రణ పొందింది. రెండు, మూడు సంపుటాలు 1996లో వచ్చాయి.

టాగూర్ రచించిన ప్రసిద్ధ నవల గోరాను సుర్జిత్ ముఖర్జీ కొత్తగా అనువాదం చేశారు.

## ఇతర ప్రాచీన గ్రంథాలు (Other classics)

**రాజతరంగిణి (Rajatarangini):** కాశ్మీరు రాజుల చరిత్రపై వచ్చిన సంస్కృత గ్రంథం కల్హణుని రాజతరంగిణి. దీనిని ఆంగ్లంలోనికి ఆర్.ఎస్. పండిట్ అనువాదం చేశారు. దీనిని మూడుసార్లు అకాడమి ముద్రించింది.

**ఆసియాలో రామాయణ సంప్రదాయం (The Ramayana Tradition in Asia) :** 1975లో రామాయణం పై జరిగిన అంతర్జాతీయ సదస్సులో సమర్పించిన 40 పైగా వ్యాసాల సంకలనం ఇది. సంపాదకుడు కీ.శే. వి. రాఘవన్; పరిచయం రాసినవారు ఉమాశంకర్జోషి . దీనిని 1981 లో ప్రచురించడం జరిగింది.

**శ్రీ జ్ఞానదేవుని అనుభవామృత (Shri Jnanadev's Anubhavamrut) Marathi Classic :** దీనిని దిలీప్ చిత్రె 'ది ఇమ్మోర్టల్ ఎక్స్పీరియన్స్ ఆఫ్ బీయింగ్' (The immortal experience of Being) గా ఆంగ్లంలోని కనువదించారు. మరాఠీ మహాగ్రంథం, విశిష్టమైన కవిత్వరచన – సత్త (Being) లేదా ఆత్మను గురించిన ధ్యానం. కాశ్మీరు శైవాగమ పద్ధతిలో రచింపబడింది. భారతీయ మహాగ్రంథాల క్రమంలో 1996 లో ఆంగ్లానువాదాన్ని ప్రచురించడం జరిగింది.

## సంప్రదింపు లేదా పరామర్శ గ్రంథాలు (Reference Books)

### నిఘంటువులు (Dictionaries):

1. **టిబెటన్ – హిందీ డిక్షనరీ** (మొదటిభాగం)

   (టిబెట్టు – హిందీ నిఘంటువు) తయారుచేసినవారు మహా పండిట్ రాహుల్ సాంకృత్యాయన్.
2. **ఎ రష్యన్ – హిందీ డిక్షనరీ** (రూసి – హిందీ శబ్దకోశ్)

   (రష్యా – హిందీ నిఘంటువు)

   తయారు చేసినవారు డబ్ల్యు. ఆర్.రిసీ, దీనిని పరమానంద్ మేవారామ్స్ వారు రెండుసార్లు పునర్ముద్రించారు.
3. **ఇంగ్లీష్ – సింధీ డిక్షనరీ**

4. **బంగీయ శబ్దకోశ్** – బెంగాలీ – బెంగాలీ నిఘంటువు. తయారుచేసి, సరిచూసినవారు శాంతినికేతన్కు చెందిన హరిచరణ్ బందోపాధ్యాయ.

## అనువాదకుల జాతీయ పట్టిక (The National Register of Translators) :

ఇది ఫ్రెంచి, స్పానిష్, జపాను, జర్మను మొ. విదేశీ భాషలతో సహా 25 భారతీయ భాషలలో గల అనువాదకుల పేర్లు, చిరునామాలు ఉన్న పుస్తకం. మొత్తం దీనిలో 1766 పేర్లు, చిరునామాలు ఉన్నాయి. ప్రచురణకర్తలకు, పండితులకు పనికివచ్చే డైరెక్టరీ ఇది. ఈ రిజిస్టరును నిరంతర కార్యక్రమంగా చేపట్టి అనుబంధ సంపుటాలను ప్రచురించాలని అకాడమి తలపెట్టింది.

**భారతీయ సాహిత్య గ్రంథ సూచిక (20 వ శతాబ్దం) (Bibliographing of Indian Literature):** దురదృష్టవశాత్తు భారతీయ భాషలలో ప్రచురితమైన పుస్తకాల సూచి సమగ్రంగా లేదు. 1954 నుంచి భారతీయ భాషలలో ప్రచురింపబడిన పుస్తకాల సూచికలను కలకత్తాలోని కేంద్ర సంప్రదింపు గ్రంథాలయం ఎప్పటికప్పుడు ప్రచురిస్తూ ఉంది. అంతకుముందు వచ్చిన పుస్తకాల సూచికను తయారు చేయాలని 1901 – 1953 వరకు వచ్చిన గ్రంథసూచిని అకాడమి తయారుచెయ్యాలని నిశ్చయించింది. లిపులు, భాషలు ఎక్కువగా ఉండడం, తగినన్ని సౌకర్యాలున్న గ్రంథాలయాలు లేకపోవడం, ప్రాజెక్టుకున్న పరిధి, సంక్లిష్టతల దృష్ట్యా ఒక్కో భాషలోను గ్రంథపట్టికల తయారీ ఒక్కో నిపుణుడికి అప్పగించారు. అన్నిటికి సంపాదక బాధ్యతను ఆనాటి కలకత్తాలోని జాతీయ గ్రంథాలయాధికారి శ్రీ బి.ఎస్. కేశవన్కు అప్పగించారు. మొదటి సంపుటంగా అస్సామీ, బెంగాలి, ఇంగ్లీషు, గుజరాతి గ్రంథసూచిక 1962 లో వెలువడింది. రెండో సంపుటం హిందీ, కన్నడం, కాశ్మీరీ, మలయాళం గ్రంథసూచిక 1966 లో వెలువడింది. మూడో సంపుటం మరాఠీ, ఒరియా, పంజాబి, సంస్కృతం గ్రంథసూచికతో 1971 లో వెలువడింది. నాలుగో సంపుటం సింధీ, తమిళం, తెలుగు ఉర్దూ గ్రంథసూచిక 1974 లో వెలువడింది. అయిదో సంపుటం డోగ్రీ, కొంకణి, మైథిలి, మణిపురి, నేపాలి, రాజస్థాని గ్రంథసూచిక 1990 లో వెలువడింది. దీనిలో 1901 – 1980 వరకు వచ్చిన గ్రంథాలున్నాయి. ఈ సంపుటాన్ని శ్రీ కె.సి.దత్ పరిష్కరించారు. కొత్త గ్రంథసూచికలను అంతకుముందు వచ్చిన సంపుటంలో అనుసరించిన నియమాలనే ఉపయోగిస్తూ, 1954 నుంచి శతాబ్దాంతం వరకు వచ్చిన గ్రంథాలకు తయారు చెయ్యాలని అకాడమి సంకల్పించింది.

**భారతీయ రచయితల వివరాలు (Who's who of Indian writers) (సంవరించిన ప్రతి) :**

సాహిత్య అకాడమి చేపట్టిన మొదటి ప్రాజెక్టులలో జీవించి ఉన్న భారతీయ రచయితల జీవితచరిత్రలను గ్రంథరూపంలో తేవడం ఒకటి. 5,000 మంది రచయితల జీవితచరిత్రలు, గ్రంథసూచితో మొదటి ప్రతి 1961లో వెలువడింది. ఈ ప్రచురణకు మనదేశంలోనే గాక విదేశాలలో కూడా మంచి పేరు వచ్చింది. సాహిత్య అకాడమితో ఒప్పందం కుదుర్చుకొని హొనోలూలూలోని ఈస్ట్ వెస్ట్ సెంటర్ ప్రెస్ అమెరికాలో కూడా దీనిని ప్రచురించింది. తరువాత 6000 మంది భారతీయ రచయితలు, వారి గ్రంథసూచికతో శ్రీ ఎస్. బాలురావుగారి సంపాదకత్వంలో సవరించిన ప్రతి 1983 లో వచ్చింది. దీనికి అప్పటి అధ్యక్షుడు ప్రొఫెసర్ వి.కె. గోకాక్ ముందుమాట రాశారు. తరువాత అనుబంధ సంపుటం (1990 వరకు) 1993 లో వచ్చింది. భారతీయ రచయితల జీవితచరిత్రలు 9000 ఆరోపాలతో ఈ శతాబ్ది who's who ప్రతి కె.సి.దత్ సంపాదకత్వంలో 2000 సం||. నాటికి సిద్ధమైంది.

**భారతదేశంలోని సంస్కృత పండితులు (Who's who of Sanskrit scholars in India) :**

ఈ సంప్రదింపు గ్రంథం మొదటిభాగం సంస్కృతంలోను, రెండోభాగం ఇంగ్లీషులోను ఉంది. భారతదేశంలో ఉన్న సంస్కృత పండితులను రాష్ట్రాలవారిగాను, విషయపరంగాను తయారుచేసిన పదసూచికలు దీనిలో ఉన్నాయి. ఇది భారతదేశంలోని సంస్కృత పండితులను గురించి తెలుసుకోవడానికి ఉపకరించే అమూల్యమైన మార్గదర్శి. కె.సి.పంత్ సంపాదకత్వంలో భారతీయ, తాత్త్విక పరిశోధనామండలి, రాష్ట్రీయ సంస్థాన్, సాహిత్య అకాడమి దీనిని 1994లో సంయుక్తంగా ప్రచురించాయి.

**అనువాద గ్రంథసూచి (Bibliography of Translation):** ఈ సంపుటాన్ని ప్రొఫెసర్ గణేశ్ డే తయారు చేశారు. భారతీయ భాషల నుంచి జరిగిన, భారతీయ భాషలలోనికి జరిగిన అనువాద గ్రంథాల సూచి సమగ్రంగా తయారయింది.

**సాహిత్య చరిత్రలు (Histories of Literature Series):** వివిధ భారతీయ భాషలలో ప్రామాణిక సాహిత్య చరిత్రలను సామాన్య పాఠకులకు, సాహిత్య విద్యార్థులకు అందించాలని ఉద్దేశించినవి ఇవి. ప్రతిభాషకు ఇంగ్లీషులోను లేదా ఆ భారతీయ భాషలోను సుప్రసిద్ధ పండితులచే వీనిని రచింపజేశారు వాటిని ఇతరభారతీయభాషలలోనికిఅనువాదంచేశారు. ఈ క్రమంలో ఇప్పటివరకు18సాహిత్యచరిత్రలు వచ్చాయి.

## భారతీయ సాహిత్య నిర్మాతలు (Makers of Indian Literature Series)

భారతీయ భాషలలో సాహిత్యాభివృద్ధికి కృషిచేసిన ప్రముఖ భారతీయ రచయితలపై మోనోగ్రాఫ్ లను ఈ శీర్షిక క్రింద తయారు చేయించారు. రచయిత రచనను నేరుగా చదువుకోలేని పాఠకుల కోసం ప్రచురించిన ప్రచురణలు ఇవి.

## సంకలనాలు, ఎంపిక చేసిన రచనలు (Anthologies and selections)

**సమకాలీన భారతీయ కథానికలు 'Contemporary Indian short stories':** పేరుతో ఆధునిక భారతీయ భాషలలోని ప్రాతినిధ్య కథలను ఆంగ్లంలోనికి అనువాదం చేయించి అకాడమి ప్రచురించింది. ఈ క్రమంలో వచ్చిన మొదటి సంపుటం 1959లో ప్రచురింపబడి ఆరుముద్రణలు పొందింది. రెండో సంపుటంలో 1930-50 వరకు వచ్చిన కథలున్నాయి, ఇది 1968 లో ప్రచురణ పొందింది. 1977, 1982, 1988 లలో పునర్ముద్రింపబడింది. మూడో సంపుటం 1988 లో ప్రచురింపబడింది. నాలుగో సంపుటానికి శాంతినాథ్ కె. దేశాయ్ సంపాదకులు. ఇది 1996లో ప్రచురింపబడింది. వివిధభాషలలోనికి ఈ సంపుటాల అనువాదం జరుగుతోంది. మలయాళ అనువాదం 1994 లో ప్రచురింపబడింది.

**సంస్కృత సాహిత్య సంకలనాలు (Anthologies of Sanskrit literature):** సాహిత్య అకాడమి సంస్కృత సాహిత్య సమగ్ర సంకలనాలను ప్రచురించింది.

**భారతీయ కవిత్వ సంకలనాలు (Anthologies of Indian poetry):** అస్సామీ, హిందీ, కన్నడం, కాశ్మీరి, కొంకణి, మలయాళం, ఒరియా, పంజాబీ, రాజస్థానీ (ప్రాచీన), సింధీ, తమిళం, తెలుగు, ఉర్దూ కవితా సంకలనాల ముద్రణ జరిగింది. వీటిలో అస్సామీ కవితాసంకలనం తొమ్మిది ముద్రణలు, తమిళ కవితాసంకలనం నాలుగు ముద్రణలు పొందింది. కొంకణి, పంజాబీ, తెలుగు కవితా సంకలనాలు రెండేసి ముద్రణలు పొందాయి. పంజాబీ కవితా సంకలనం హిందీలోనికి అనువాదం చేసి ప్రచురించారు.

1968 లో పాళీకవితా సంకలనాన్ని 'పాళీసంగ్రహ' అనే పేరుతో పి.వి. బాపట్ సంపాదకత్వంలో ప్రచురించారు. భారతకవులు ఆంగ్లంలో రాసిన కవితా సంకలనాన్ని 'The Golden Treasury of Indo-Anglian poetry' (1823-1965) పేరుతో 1970 లో ప్రచురించారు. దీనికి వి.కె. గోకాక్ సంపాదకులు. ఇది

అయిదు ముద్రణలు పొందింది. ఈ పుస్తకం నుంచి ఎంపికచేసిన కొన్ని కవితలను 'Twenty one Indo-Anglian poems' పేరుతో విద్యార్థుల కోసం 1975లో వెలువరించారు. ఇది 1979లో పునర్ముద్రణ పొందింది.

సార్క్ దేశాల కవితా సంకలనాన్ని 'Gestures' పేరుతో కె. సచ్చిదానందన్ సంపాదకత్వంలో 1996లో ప్రచురించింది. 20వ శతాబ్ది కథాసంకలనాలకు ఇ.వి. రామకృష్ణన్, ఆధునిక భారతీయ నాటకానికి జి.వి. దేశ్పాండే సంపాదకులు. ఇవి రెండూ 2000లో ముద్రించారు.

**భారతీయకవిత ( Bharatiya Kavita):** ప్రధాన భారతీయ భాషలలో ఒక నిర్దిష్టకాలంలో వచ్చిన కవిత్వానికి ప్రాతినిధ్యం వహించేవిగా ప్రచురింపబడిన కవితలను మూలాన్ని దేవనాగరి లిపిలోను, ప్రక్కవుటలో హిందీ అనువాదంలోను ముద్రించారు. 1953 లో రాసినవి మొదటి సంపుటంగా 1957 లోను, 1954-55లో రాసినవి రెండవ సంపుటంగా 1961 లోను, 1956-57 లో రాసినవి మూడవ సంపుటంగా 1967లోను, 1958-1959లో రాసినవి నాలుగో సంపుటంగా 1972లోను ప్రచురించడం జరిగింది.

**జానపద కవిత్వ సంకలనాలు (Anthologies of Folk poetry):** అస్సామీ జానపద కవిత్వం సంకలనాల్ని 'బారా మహర్ తేరాగీత్' (Bara mahar Tera Geet) పేరుతో, పంజాబీ జానపద కవిత్వాన్ని పంజాబీ లోక్గీత్ పేరుతో ప్రచురించింది. మొదటిది రెండోసారి, రెండవది నాలుగోసారి ముద్రణలు పొందింది. పంజాబులోని కాంగ్రా ప్రాంత జానపద గేయాలను, ఆ ప్రాంత ప్రజలను, వారి ఆచారాలకు సంబంధించిన మోనోగ్రాఫ్తో సహా అకాడమి పంజాబీలో ప్రచురించింది. దీన్ని ఎం.ఎస్. రణధవా రాశారు. దీని హిందీ అనువాదం కూడా ప్రచురింపబడింది. డోగ్రీ జానపదగేయాలను 'డోగ్రీ లోక్గీత్ ' పేరుతో, కన్నడ జానపద గేయాలను జానపద గీతాంజలి పేరుతో, గుజరాతీ జానపద గేయాలను 'జగరత్న లోక్గీత్ ' పేరుతో అకాడమి ప్రచురించింది. తమిళ జానపదగేయాల సంకలనం, కన్నడ జానపద గిరిజన గేయాల సంకలనాలు కూడా తయారయ్యాయి.

**జానపద కథా సంకలనాలు (Anthologies of Folk tales):** డోగ్రీ లోక్కథా అనే పేరుతో అకాడమి డోగ్రీ జానపద కథల సంకలనం ప్రచురించింది. బీహారు జానపద కథలను రెండుసార్లు ఇంగ్లీషులో ప్రచురించింది. దీని బెంగాలి, తమిళం, తెలుగు అనువాదాలు కూడా వచ్చాయి. గుజరాతి లోక్కథా పేరుతో గుజరాతి జానపద కథలను, కర్ణాటక ఉత్తర, దక్షిణ ప్రాంత జానపద కథలను రెండు భాగాలుగాను, వీటి

హిందీ అనువాదాన్ని కన్నడ లోక్కథాయే అనే పేరుతోను, కర్ణాటకలోని జానపద గిరిజన కథల సంకలనాన్ని 'జానపద మట్టు గిరిజన కథెగళు' పేరుతోను మరాఠీ జానపద కథలను 'మరాఠీ లోక్కవిత' పేరుతోను, పంజాబీ జానపద కథలను 'లోక్ కహానీ', పేరుతోను, సింధీ జానపద కథలను 'సింధీ లోక్ కహానియా' పేరుతోను అకాడమి ప్రచురించింది.

**భక్తి తాత్త్విక కవిత్వ సంపుటాలు (Volumes of Devotional and Saint poetry):** ఈ సంపుటాలలో అస్సామిలో భక్తిగీత, పద సంచయన, బెంగాలీలో బైష్ణవపదావళి, చైతన్యచరితామృత, చైతన్యభాగవత్, కవి కంకణ్, చండీమంగళ్, మానసమంగళ్ ( మూడు ముద్రణలు), కన్నడంలో సర్వజన వచనసంగ్రహ, మైథిలిలో విద్యాపతి గీతశతి (రెండు ముద్రణలు), సింధీనుంచి బేవాన్, షా, సచల్, సామిల అకాడమి ప్రచురించింది. ప్రచురించిన అనువాదాలలో మరాఠీ మహాకావ్యాలైన జ్ఞానేశ్వరి, అమృతానుభావ, ఛంగదేవ, ప్రశస్తిలను బెంగాలీలోనికి, కన్నడం నుంచి వాసవన్నార్ వక్కముడును తమిళంలోనికి, సింధీనుంచి గుజరాతీలోనికి (మూడు ముద్రణలు) ఉర్దూలోనికి అనువాదం చేయించి ప్రచురించింది.

**స్వాతంత్ర్యోద్యమ గేయాలు – కవితలు (Songs and poems of Freedom struggle) :** మైథిలి, మలయాళ భాషలలో స్వాతంత్రోద్యమ గేయాలు, కవితలను సంకలనంగా అకాడమి ప్రచురించింది.

## యునెస్కోతో సహకరించడం (Co-operation with UNESCO)

అకాడమి పెట్టినప్పటినుంచి పారిస్లోని  యునెస్కోతో సహకరిస్తోంది.

యునెస్కో ప్రధాన ప్రాజెక్టు 'ప్రాచ్య, పాశ్చాత్య సంస్కృతీ విలువల పరస్పర గుణగ్రహణం'. అమలులోను, విదేశాలలో భారతీయ సాహిత్యగుణగ్రహణాన్ని మరింతగా ప్రోత్సహించటానికి విదేశాలలోని వివిధ సాహిత్య, సాంస్కృతిక సంస్థలతో సంబంధాలను కొనసాగించడంలోను అకాడమి చురుగ్గా పనిచేస్తోంది. రెండు సంస్థలకూ ఆసక్తి వున్న విషయాలపై సలహాలివ్వడమే కాకుండా, అకాడమి యునెస్కోకు కింది ప్రచురణలను తయారుచేసింది.

**ఆది గ్రంథ్ నుంచి కొన్ని ఎంపిక చేసిన రచనలు (Selections from the Adi Granth):** ఆదిగ్రంథం నుంచి ప్రముఖ సిక్కు పండితుల కమిటీ కొన్ని మంత్రాలను ఎంపికచేసి ఆంగ్లంలోకి

అనువదించింది. వీటిని 'సేక్రెడ్ రైటింగ్స్ ఆఫ్ ది సిఖ్స్' (Sacred writing of the Sikhs) అనే పేరుతో లండన్ లోని జార్జ్ అలెన్ అండ్ అన్విన్ ఈ పుస్తకాన్ని ప్రచురించింది. ఈ గ్రంథానికి ఎస్. రాధాకృష్ణన్ పరిచయం రాశారు.

**కంబరామాయణంలోని అయోధ్యకాండ (The Ayodhya Canto of the Ramayana as told by Kamban):** దీనిని సి. రాజగోపాలాచారి ఆంగ్లంలోనికి అనువదించారు. లండన్లోని జార్జ్ అలెన్ అండ్ అన్విన్ ఈ పుస్తకాన్ని ప్రచురించింది. 1970లో సాహిత్య అకాడమి దీనిని యునెస్కో తరఫున రెండోసారి ముద్రించింది. మళ్ళీ 1981లో పునర్ముద్రించింది.

**మానవులంతా సహోదరులే (All men are brothers):** గాంధీమహాత్ముని రచనల నుంచి కృష్ణకృపలాని కొన్ని రచనలను ఎంపిక చేశారు. ఎస్. రాధాకృష్ణన్ గారి పరిచయంతో ఈ పుస్తకాన్ని యునెస్కో ప్రచురించింది. తరువాత అమెరికాలో కూడా ప్రచురింపబడింది. అహ్మదాబాదులోని నవజీవన్ ట్రస్టు కూడా భారతదేశంలో దీనిని ప్రచురించింది. అస్సామి, బెంగాలీ, కన్నడం, కొంకణి, ఒరియా, తమిళం, తెలుగు, ఉర్దూలలో దీనిని అనువాదం చేయించి అకాడమి ప్రచురించింది. మహాత్మాగాంధీ శతజయంతి ఉత్సవాలలో భాగంగా పశ్చిమబెంగాల్ ప్రభుత్వం బెంగాలీలో దీని సాదాప్రతిని తక్కువ ధరతో రెండోసారి ముద్రించింది.

**చెమ్మీన్ (Chemmeen) :** ఈ మలయాళం నవలను తకాజి శివశంకర పిళ్ళై రచించారు. 1957లో దీనికి అకాడమి అవార్డు వచ్చింది. దీనిని అనువాదం చేయవలసిందిగా యునెస్కోకు సిఫారసు చేశారు. వి.కె. నారాయణ మీనన్ చేసిన ఆంగ్లానువాదాన్ని అమెరికాలోని హార్పర్స్, లండన్లోని గోలాంజ్ లిమిటెడ్ ప్రచురించాయి. పలు విదేశీభాషలలో కూడా అనువాదాలు ప్రచురింపబడ్డాయి.

**తోలుబొమ్మల కథ (The Puppet's Tale):** బెంగాలిలో మాణిక్ బంధోపాధ్యాయ రచించిన పుతుల్ నచేర్ ఇతికథ (Putul Nacher Itikatha) ను సాహిత్య అకాడమి రెండుసార్లు ప్రచురించింది. ఈ నవలను ది పప్పెట్స్ టేల్ శీర్షికతో ఎస్.ఎల్. ఘోష్ ఆంగ్లంలో అనువదించారు. దీనిని యునెస్కో ప్రాయోజితం చేసింది.

**రౌద్రమూర్తి గరంబి బాపు (Wild Bapu of Garambi):** మరాఠీ ప్రసిద్ధ నవల ఎస్.ఎన్. పాండ్సే రాసిన గరంబి బాపును ఆంగ్లంలోనికి ఇయాన్ రేసైడ్ (Ian Raecide) తో అనువాదం చేయించి సాహిత్య అకాడమి ప్రచురించింది. దీని రెండో ముద్రణ 1981లో వచ్చింది.

**సుబ్రహ్మణ్య భారతి కవితలు (Poems of Subramania Bharati):** ప్రముఖ తమిళకవి సుబ్రహ్మణ్య భారతి రచించిన కవితలలో కొన్నింటిని ఎంపికచేసి ఆంగ్లంలోకి అనువాదం చేయించి ప్రేమానంద కుమార్ పరిచయం, నోట్సులతో యునెస్కో కోసం అకాడమి ప్రచురించింది. భారతి శతజయంతి సందర్భంగా పరిష్కృత ప్రతిని 1982లో ముద్రించారు. కింద పేర్కొన్న భారతీయ ప్రాచీన గ్రంథాలకు అకాడమి సంప్రదింపుతో యునెస్కో ప్రచురణను ప్రాయోజితం చేసింది.

## ప్రాచీన గ్రంథాలకు ఆంగ్లానువాదం (Classics in English Translation)

**ఇంగ్లీషులో సంస్కృత ప్రాచీన గ్రంథాలు (Sanskrit classics in English):** బిల్హణుడు రచించాడని చెబుతున్న 'చౌర పంచాశిఖ' (Chaura panchasikha), భాసుడి 'అవిమారక' నాటకం.

**బెంగాలీ ప్రాచీన గ్రంథాలు (Bengali classics) :** బెంగాలీ బాల్ (Baul) గీతాలు ది మిర్రర్ ఆఫ్ ది స్కై, బంకిం చంద్రుని కృష్ణకాంటెర్విల్ (నవల), ఎంపికచేసిన టాగూర్ రచనలు టాగూర్ రీడర్, సతీనాథ్ భాదురి రచించిన జాగరి (Jagari) నవల, బిభూతి భూషణ్ బంధోపాధ్యాయ రచించిన పథేర్ పాంచాలి ( నవల) మాణిక్ బంధోపాధ్యాయ రచించిన పద్మనదీర్ మాఝు (Padma nadir Majhu) నవల ఆంగ్లంలోనికి అనువదించి ప్రచురించారు.

**హిందీ ప్రాచీన గ్రంథాలు (Hindi classics):** తులసీదాస్ రచించిన కవితావళి, వినయపత్రిక, ప్రేమ్ చంద్ నవల 'గోదాన్', చిన్న కథల సంపుటం.

**మైథిలి ప్రాచీన గ్రంథం (Maithili classic) :** లవ్ సాంగ్స్ ఆఫ్ విద్యాపతి

**మరాఠి ప్రాచీన గ్రంథం (Marathi Classic) :** జ్ఞానేశ్వరి 1, 2 సంపుటాలు

**ఉర్దూ ప్రాచీన గ్రంథాలు (Urdu classic) :** త్రీ మొఘల్ పొయట్స్, మీర్సేదా , మీర్హసన్ , గాలిబ్, లైఫ్ అండ్ లెటర్స్ రెంటినీ రాల్ఫ్ రసెల్ రచించారు. రుస్వా రచించిన ఖుర్షిద్ – ఉల్ – ఇస్లాం, ఉమ్రాన్ జాన్ అదా.

**ఫ్రెంచిలో (In French)**

**బెంగాలీ ప్రాచీన గ్రంథాలు (Bengali classics):** బాలక ( కవితలు), రవీంద్రుడి గోరా ( నవల), బిభారిణి ఇంకా ఇతర కథలు, బిభూటి భూషణ్ బందోపాధ్యాయ రచించిన పథేర్ పాంచాలి (నవల).

**మరాఠీ ప్రాచీన గ్రంథం (Marathi classic)** : సెలక్షన్స్ ఫ్రం తుకారామ్

**తమిళ ప్రాచీన గ్రంథం (Tamil classic):** శిలప్పదిగారం.

**బాలసాహిత్యం (Children's literature):**

వివిధ భారతీయ భాషలలో బాలసాహిత్యాన్ని ప్రచురించడం సాహిత్య అకాడమి ప్రచురణ కార్యక్రమంలో ఒక పథకం. భారతీయ భాషల నుంచి బాలసాహిత్యానికి చెందిన ప్రాచీన గ్రంథానువాదంతో దీనిని ఆరంభించాలని భావించారు. 1990 తరువాత నుంచి ఆకర్షణీయమైన బొమ్మలతో ప్రచురణలు వస్తున్నాయి. ఇప్పటివరకూ వచ్చిన వాటిలో 'గోత్యా (Gotya) సునో కహానీ' మొ. ఉన్నాయి.

ప్రసిద్ధి పొందిన బాలాసాహిత్యాన్ని ప్రముఖ రచయితల చేత అనువాదం చేయించి ప్రచురించే పని కొనసాగుతున్నది.

**భారతీయ సాహిత్య సంకలనాలు (Anthologies of Indian Literature) :** 22 భారతీయ భాషలకు సంబంధించిన, సాహిత్యంలోని వివిధ ప్రక్రియ సమగ్ర సంకలనాలను 3 సంపుటాలుగా తెచ్చే పథకాన్ని అకాడమి చేపట్టింది. ఈ ప్రాజెక్టులో ప్రాచీన, మధ్యయుగ, ఆధునిక యుగాలకు చెందిన సాహిత్యం, అధ్యయనాలు, సమీక్షలు, ప్రాచీన సాహిత్యానికి ఆంగ్లానువాదాలు ఉంటాయి.

**ఆధునిక భారతీయ సాహిత్యం (3 సంపుటాలు) (Modern Indian Literature):** క్రీ.శ. 1800-1975 వరకు గల ఆధునిక భారతీయ సాహిత్యానికి సంబంధించిన 3 సంపుటాలను డా|| కె.ఎం. ముఖ్య సంపాదకులుగా వెలువరించింది. మొదటి సంపుటంలో కవితల అధ్యయనాలు, రెండో సంపుటంలో నవల, మూడవ సంపుటంలో నాటకాలు, గద్య సాహిత్యం ఉన్నాయి.

**మధ్యయుగ భారతీయ సాహిత్యం (4 సంపుటాలు) (Medieval Indian Literature):** క్రీ.శ. 1100 – 1800 వరకు గల మధ్యయుగ భారతీయ సాహిత్యాన్ని 4 సంపుటాలుగా ప్రచురించింది. మొదటి సంపుటంలో రెండు భాగాలున్నాయి. అన్ని భాషలపై అధ్యయనాలు (సర్వేలు), అస్సామీ, బెంగాలీ, డోగ్రీ భాషలనుంచి ఎంపిక చేసిన సాహిత్యం, మిగిలిన రెండు సంపుటాలలో 21 భారతీయ భాషలనుంచి ఎంపిక చేసిన సాహిత్యం ఉన్నాయి. ఈ ప్రాజెక్టును ప్రొఫెసర్ కె. అయ్యప్ప ఫణిక్కర్ సంపాదకత్వంలో విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది. రెండో సంపుటంలో గుజరాతి, హిందీ, కన్నడం, కాశ్మీరీ, కొంకణి సాహిత్యాల నుంచి ఎంపిక చేసినవి ఉన్నాయి. 3వ సంపుటంలో మైథిలి, మలయాళం, మణిపురి, మరాఠి, నేపాలి, ఒరియా, పంజాబి సాహిత్యాలనుంచి, నాలుగో సంపుటంలో రాజస్థాని, సంస్కృతం, సింధీ, తమిళం, తెలుగు, తెలుగు, ఉర్దూ సాహిత్యాల నుంచి ఎంపిక చేసినవి ఉన్నాయి.

**ప్రాచీన భారతీయ సాహిత్యం (3 సంపుటాలు) (Ancient Indian Literature):** క్రీ.శ. 1100 వరకు గల ప్రాచీన భారతీయ సాహిత్యానికి సంబంధించిన 3 సంపుటాలను టి.ర్.ఎస్. శర్మగారి సంపాదకత్వంలో తయారు చేశారు. ప్రస్తుతం అవి ప్రచురణలో ఉన్నాయి. 3 సంపుటాలలోను దాదాపు 3000 ఏళ్ళ సాహిత్యాన్ని పరిచయం చేస్తున్నారు. వీటిలో వేద, ప్రాచీన సంస్కృత, పాళి, ప్రాకృత అపభ్రంశ, తమిళ, కన్నడ సాహిత్యాలకు చెందిన చారిత్రక అధ్యయనాలుంటాయి. 2000 సం||నాటికి ఈ సంకలనాలు వెలువడినాయి.

**ఎన్సైక్లోపిడియా ఆఫ్ ఇండియన్ లిటరేచర్ (Encyclopaedia of Indian Literature) :** సాహిత్య అకాడమీ చేపట్టిన ప్రధాన కార్యకలాపం ఎన్సైక్లోపీడియా ఆఫ్ ఇండియన్ లిటరేచర్ ( భారతీయ సాహిత్య విజ్ఞాన సర్వస్వం) ను తయారు చేయడం. 22 భాషలకు సంబంధించిన సమాచారం లభించే మొట్టమొదటి గ్రంథమిది. ఆంగ్లంలో రచించిన ఈ గ్రంథం భారతీయ సాహిత్య వికాసాన్ని గురించి సమగ్రమైన దృక్పథాన్ని అందిస్తుంది. సంబంధిత సలహా సంఘాలు కలిసి రచయితలు, పుస్తకాలు, సామాన్యాంశాల ఆరోపాలను నిర్ణయించాయి. స్టీరింగ్ కమిటీ వీటిని నిర్ధారించింది. వివిధ విషయాలపై దేశ వ్యాప్తంగా వందలాది మంది వ్యాసాలు రాశారు. 6 సంపుటాల విజ్ఞాన సర్వస్వం ప్రచురణ జరిగింది. ప్రతి సంపుటంలో సుమారు 1000 పుటలు, సైజు డెమీక్వార్టో. 1994లో సాహిత్య అకాడమి ఈ ప్రాజెక్టును చేపట్టింది. అత్యంత నిపుణులైన సంపాదకవర్గం కృషి ఫలించి 1987 లో మొదటి సంపుటం వెలువడింది. రెండో సంపుటం

1988లోను, మూడో సంపుటం 1989లోను, నాలుగో సంపుటం 1991లోను, అయిదో సంపుటం 1992లోను, ఆరో సంపుటం 1994లోను వచ్చాయి. ఆరో సంపుటాలలోను కలిసి 7500 ఆరోపాలున్నాయి. వీటిలో వివిధ అంశాలు, సాహిత్య ధోరణుల, ఉద్యమాలు, ప్రముఖ రచయితలు, ప్రముఖ రచయితలకు సంబంధించిన ఆరోపాలున్నాయి. మొదటి మూడు సంపుటాలకు ప్రొఫెసర్ అమరేశ్దత్త సంపాదకులు, నాలుగు, అయిదు సంపుటాలకు ప్రొఫెసర్ మొహన్లాల్ , ఆరవ సంపుటానికి శ్రీపరమ్ అభిచందాని, శ్రీ కె.సి.దత్తు సంపాదకులు.

ప్రస్తుతం ప్రొఫెసర్ కె. అయ్యప్ప ఫణిక్కర్ సంపాదకత్వంలో దీనిని పరిష్కరించి ప్రచురణకు సిద్ధం చేశారు.

**భారతీయ సాహిత్య చరిత్ర (History of Indian Literature):** భారతీయ సాహిత్య చరిత్రను బహుళ సంపుటాలలో తయారు చేయాలని సాహిత్య అకాడమి ఒక ప్రాజెక్టును చేపట్టింది. ప్రతియుగంలోను, ప్రతి సమాజంలోను ప్రసిద్ధ సాహిత్య ధోరణులను, సృష్టి, సామాజిక, రాజకీయ కారణాలను అవగాహన చేసకొనడానికి, మన ప్రాంతీయ సాహిత్యంలోని విశిష్టతను వివిధ ప్రాంతీయ సాహిత్యాల అంతః సంబంధాలను అవగాహన చేసుకొనడానికి ఇది ఉద్దేశింపబడింది.

ఋగ్వేద కాలంనుంచి నేటి వరకు భారతీయ సాహిత్య కార్యకలాపాలను తెలియజేయటం ఈ ప్రాజెక్టు ఉద్దేశ్యం. క్రీ.శ. 1800-1910, క్రీ.శ. 1911-1956ల మధ్య వచ్చిన భారతీయ సాహిత్య చరిత్రను ప్రొఫెసర్ శిశిర్ కుమార్ దాస్ నేతృత్వంలో పండిత బృందం సంకలనం చేసి రెండు భాగాలుగా ప్రచురించింది. తులనాత్మక సాహిత్య అధ్యయన పీఠం కింద దీనిని పరిచయం చేశారు.

## అకాడమీ పత్రికలు (Akademi Journals)

**ఇండియన్ లిటరేచర్ (Indian Literature):** సాహిత్య అకాడమి ఆంగ్లంలో ఇండియన్ లిటరేచర్ అనే పేరుతో ద్వైమాసిక పత్రికను ప్రచురిస్తున్నది. దీనిని 1957లో అర్ధ సంవత్సర పత్రికగా ప్రారంభించారు. ఇప్పటికి 40 ఏళ్ళుగా దీనిని ప్రచురిస్తున్నారు. ఈ పత్రికలో 21 భారతీయ భాషల నుంచి సృజనాత్మక రచనల అనువాదాలు, విమర్శనాత్మక రచనలు, ప్రాంతీయ భాషలలో వచ్చిన రచనలు, పుస్తక సమీక్షలు, ఇంటర్వ్యూలు ఆంగ్లంలో ప్రచురించారు. ఇటీవల ప్రత్యేక అంశాలు ( Themes), భాషలు, ప్రక్రియలు, ఉద్యమాలకు సంబంధించిన ప్రత్యేక సంచికలను పత్రిక తేవడం ఆరంభించింది. వర్తమాన భారతీయ సాహిత్య

ధోరణులు సాధికారికంగా ప్రతిబింబించే ఏకైక భారతీయ ఆంగ్ల పత్రికగా దీనికి గుర్తింపు ఉంది. గతానికి చెందిన భారతీయసాహిత్య సంపదనుమూల్యాంకనంచేసే మాధ్యమంగాకూడా ఈ పత్రిక గుర్తింపు పొందింది.

**సంస్కృత ప్రతిభ (Samskritha Pratibha) :** సంస్కృతంలో సమకాలీనంగా వచ్చిన రచనలను ప్రచురించే అర్ధ సంవత్సర పత్రిక 1959 లో వి. రాఘవన్ గారి సంపాదకత్వంలో మొదలైంది. ఇప్పటివరకు XXII సంపుటాలు ప్రచురించారు. ప్రొఫెసర్ ఎస్.బి. రఘునాథాచార్యగారు ఈ పత్రికకు సంపాదకులు.

**సమకాలీన భారతీయ సాహిత్యం (Samakaleen Bharatiya Sahitya):** 1980లో ప్రారంభించబడిన ఈ పత్రిక ద్వైమాసిక పత్రిక, హిందీ రచనలు, 21 భారతీయ భాషల నుంచి సృజనాత్మక, విమర్శనాత్మక రచనల అనువాదాలు దీనిలో ప్రచురింప బడతాయి. పంజాబీ, కాశ్మీరి, ఉర్దూ, కన్నడ, మలయాళం వంటి భాషలకు మాత్రమే ప్రత్యేకించిన సంపుటాలు కూడా వచ్చాయి. ఈ పత్రికకు సంపాదకుడు శ్రీ గిరిధర్ రాఠి.

# రెండో అధ్యాయం

# కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డులు

## అ) కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుల వివరాలు

కేంద్ర సాహిత్య అకాడమి అవార్డులు మూడు రకాలు : సృజనాత్మక సాహిత్య రచనలు, అనువాదాలు, భాషా సమ్మాన్లు .

భారతీయ సాహిత్యాభివృద్ధికి కృషి చేసే సంస్థగా కేంద్ర సాహిత్య అకాడమీని 1954 లో భారత ప్రభుత్వం స్థాపించిందని తెలుసుకొన్నాం. ఈ సంస్థ 1955 నుంచి 14 ప్రధాన భారతీయ భాషలతోపాటు అంతర్జాతీయ భాష అయిన ఇంగ్లీషులో కూడా అత్యుత్తమ సాహిత్య రచనకు ప్రతి సంవత్సరం అవార్డులు ఇస్తుంది. అయితే కాలక్రమేణ భారత రాజ్యాంగం గుర్తిస్తూ వచ్చిన మరికొన్ని భారతీయ భాషలలోని సాహిత్యాన్ని కూడా అకాడమి పరిగణనలోకి తీసుకొని వాటిల్లో ఉత్తమమైన రచనలకు కూడా అకాడమీ అవార్డులు ఇస్తూ వస్తోంది. ఆ విధంగా 1959లో సింధి, 1966లో మైథిలి, 1970లో డోగ్రి, 1973లో మణిపురి, 1974లో రాజస్థాని 1977 లో కొంకణి, నేపాలి భాషలను కూడా చేర్చుకొని అకాడమి మొత్తం 22 భాషాసాహిత్యాలలోని ఉత్తమ రచనలకు అవార్డులు ప్రకటిస్తోంది.

1989 నుంచి ఈ 22 భాషలలో వచ్చిన ఉత్తమ అనువాదాలకు కూడా ప్రతి సంవత్సరం ఒక అవార్డు ఇవ్వాలని నిర్ణయించింది. కానీ ఒక్కొక్క సారి ఆ సంవత్సరంలో ఏ భాషలోనైనా ఏ పుస్తకమూ అవార్డుకు అర్హం కాని సందర్భాలున్నాయి.

భారతదేశం వంటి బహు భాషాదేశంలో రాజ్యాంగం గుర్తింపు పొందిన భాషలలోనే కాక, మిగిలిన భాషలలో కూడా సాహిత్య సృజనాత్మకతను, విద్యాత్మక పరిశోధనను పెంచవలసిన అగత్యాన్ని అకాడమి గుర్తించి తన కార్యకలాపాలను ఈ భాషలకు కూడా విస్తరింపజేసింది. అందుకే 1996 లో కేంద్ర సాహిత్య అకాడమీ 'భాషా సమ్మాన్' అనే అవార్డును ప్రవేశపెట్టింది. రచయితలు, పండితులు, సంపాదకులు, సేకరణ కర్తలు, ప్రదర్శకులు లేదా అనువాదకులకు, ఆయా భాషలలో ఆధునీకరణకు, భాషా ప్రచారానికి చేసిన సేవలకు గుర్తింపుగా ఈ భాషా సమ్మాన్ను ప్రదానం చేస్తారు. ఉదాహరణకు భోజ్పురి , పహాడి, తుళు, కొక్ బొరొక్, ఖాసీ, మిజో, సంతాలి, భిలీ, కుయి, లడాఖి వంటి మాండలిక భేదాలు, గిరిజన భాషల అభివృద్ధికి

కృషి చేస్తూ వచ్చిన వారికి ఈ 'భాషాసమ్మాన్' అవార్డులు ఇవ్వడమైంది. అయితే 1999 నుంచి ఈ నాలుగు 'భాషా సమ్మాన్' అవార్డులలో రెంటిని ప్రాచీన, ఆధునిక భాషా సాహిత్యాలకు చేసిన కృషికిగాను ఆయా రచయితలకు ఇవ్వాలని తీర్మానించింది. ఈ అవార్డు ప్రతి సంవత్సరం ముగ్గురు లేక నలుగురికి ఇస్తారు. వివిధ భాషలలో వీరిని సూచించడానికి నిపుణుల కమిటీని వేసి, వారి సూచనల ప్రకారం వీరిని ఎంపిక చేస్తారు.

**విశిష్ట సభ్యులు (Fellows), గౌరవ విశిష్ట సభ్యులు (Honorary Fellows):** కేంద్ర సాహిత్య అకాడమీ ఆయా భాషలలో లబ్ధప్రతిష్టులైన రచయితలను కొందరిని ఎంపిక చేసి వారిని విశిష్ట సభ్యులు (Fellows) గా, గౌరవ విశిష్ట సభ్యులుగా (Honorary Fellows) గా గుర్తించి గౌరవిస్తుంది, ఇది అత్యుత్తమమైన పురస్కారంగా భావించబడుతోంది. అకాడమీ ఇచ్చే అవార్డులోకెల్లా ఇది ఎంతో ఉన్నతమైనదిగా చెప్పకొంటారు. ఈ గౌరవం సాహిత్యంలో అమరులు (The Immortals of Literature) అని భావించిన వారికే దక్కుతుంది. అయితే ఇది ఎప్పుడూ ఏకకాలంలో 21 మందికి మించి ఉండకూడదన్నది నియమం. ఇంతవరకు ఈ కిందివారు విశిష్ట సభ్యుల గౌరవాన్ని పొందారు. వీరంతా భారతీయులే.

### (ఎ) విశిష్ట సభ్యులు (Fellows) :

1. Dr. S. Radhakrishnan
2. Sri C. Rajagopalachari
3. Sri Tarashankar Bandyopadhyaya
4. Sri. Sri Sumitranandan Pant
5. Sri D.R. Bendre
6. Dr. Vishwanadha Satyanarayana
7. Sri Raghipati Sahay 'Firaq Gorakpuri'
8. Sri Vaikom Muhammad Basheer
9. Sri V.S. Khandekar
10. Mm. Gopinath Kaviraj
11. Sri D.B. Kakasaheb Kalekar
12. Sri Gurbaksh Singh
13. Sri Kalindi Charan Panigrahi
14. Prof. M.U. Malkani
15. Sri Nilamani Phukan
16. Prof. V.V. Mirashi
17. Prof. V.R. Trivedi
18. Dr. Sukumar Sen
19. Dr. Masti Venkatesa Iyengar
20. Prof. T.P. Meenakshisundaran
21. Shri A.R. Deshpande 'Anil'

22. Sri Jainendra Kumar
23. Dr. K.V. Puttappa ‘Kuvempu’
24. Dr. V. Raghavan
25. Smt. Mahadevi Varma
26. Prof. K.R. Srinivasa Iyengar
27. Prof. Umashankar Joshi
28. Dr. K. Shivarama Karanth
29. Sri Tarkateertha Laxmanshastri Joshi
30. Sri Ananda Shankar Ray
31. Dr. Mulk Raj Anand
32. Prof. Vinayak Krishna Gokak
33. Sri Thakazhi Sivasankara Pillai
34. Sri Amritlal Nagar
35. Smt. Ashapurna Devi
36. Sri R.K. Narayan
37. Dr. P.T. Narasimhachar
38. Smt. N. Balamani Amma
39. Dr. V.B. Kolte
40. Ms. Qurratulain Hyder
41. Sri kanhu Charan Mohanty
42. Dr. Harbhajan Singh
43. Sri Nagarjun
44. Sri Sachidananda Raut-Roy
45. Ms. Krishna Sobti
46. Prof. Vidya Niwas Mishra
47. Sri Vinda Karandikar
48. Sri Subhas Mukhopadhyay
49. Sri D. Jayakanthan
50. Sri Raja Rao
51. Sri Syed Abdul Malik
52. Dr. Ram Vilas Sharma
53. Sri K.S. Narasimhaswamy
54. Sri Guntur Seshendra Sharma
55. Sri Rajendra Keshavlal Shah
56. Pt. N. Khelchandra Singh
57. Sri Abdul Rahman Rahi
58. Prof. R.N. Dandekar

**(బి) ఈ కిందివారు గౌరవ విశిష్ట సభ్యులుగా గౌరవాన్ని పొందారు. వీరు విదేశీయులు (Honorary Fellows) :**

1. Sri Lepold Sedar Senghor
2. Prof. Edward C. Dimock, Jr.

3. Prof. Daniel H.H. Ingalls
4. Prof. Kamil V. Zvelebil
5. Prof. Ji Xian Lin

**(సి) ఆనంద కుమారస్వామి ఫెలోషిప్ (Anand Kumaraswamy Fellowship):** కేంద్ర సాహిత్య అకాడమీ పైన పేర్కొన్న Fellowsతో పాటు ఆనందకుమార స్వామి ఫెలోషిప్ అన్న దానిని ఒకటి నెలకొల్పింది. మహాపండితుడు, కావ్య సౌందర్య మీమాంసకుడు, లాక్షణికుడు అయిన డాక్టర్ ఆనందకుమార స్వామి పేరిట 1969 లో ఏర్పడిన ఈ Fellowship కింద ఆసియా దేశాలకు చెందిన పండితులకు మూడు నుంచి పన్నెండు నెలల కాలం వరకు భారత దేశంలో ఉండి తమకు నచ్చిన భాషా సాహిత్యానికి సంబంధించి ఒక ప్రాజెక్టును చేపట్టి నిర్వహించే అవకాశాన్ని అకాడమీ కల్పిస్తుంది. ఇంతవరకు ఈ కింది ముగ్గురు ఈ ఫెలోషిప్ కింద కృషి చేశారు. 1) తాష్కెంట్లోని తాష్కెంట్ సైట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్లో ఉన్న దక్షిణాసియా భాషలు (సౌత్ ఏషియన్ ల్యాగ్వేజెస్) శాఖాధిపతి డాక్టర్ ఆజాద్, ఎన్. షమంతోవ్ శ్రీలంక కొలొంబోలోని పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆర్కియాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ సెన్కె బండార నాయకె, జపాన్లోని ప్రముఖ పండితుడు ప్రొఫెసర్ చి. నక్నె. వీరిలో ప్రొఫెసర్ బండారనాయకె భారత దేశంలో పరిశోధన చేస్తూ పలు వారాలు గడిపారు.

కేంద్ర సాహిత్య అకాడమి భారతదేశంలోని విభిన్న భాషాసాహిత్యాల మధ్య ఒక స్నేహసౌహార్ద్ర వారధిని నిర్మించడానికి ఏర్పడిన సంస్థ. అందువల్ల అన్ని భాషాసాహిత్యాలను సమదృష్టిలో చూసి ప్రోత్సహించవలసిన బాధ్యత దీనిపై ఉంది. అందువల్ల భారత రాజ్యాంగంలో గుర్తించిన భాషలతోపాటు జనబాహుళ్యంలో ఆదరణ ఉన్న భాషాసాహిత్యాలకు కూడా తన సేవలను విస్తరింపజేసింది. అందువల్లే ఈ కింది భాషా సాహిత్యాలను ప్రోత్సహించడానికి ఏటా వివిధ రకాలుగా అవార్డులు అందిస్తూ వాటి అభివృద్ధికి కృషి చేస్తోంది.

## (అ) అవార్డులు ప్రకటించే భారతీయ భాషలు-రచనా ప్రక్రియలు

**(i) భారతీయ భాషలు :**

1. అస్సామీ 12. మణిపురి
2. బెంగాలీ 13. మరాఠీ
3. డోగ్రి 14. నేపాలి

4. ఇంగ్లీషు 15. ఒరియా

5. గుజరాతీ 16. పంజాబీ

6. హిందీ 17. రాజస్థానీ

7. కన్నడ 18. సంస్కృతం

8. కాశ్మీరీ 19. సింధి

9. కొంకణి 20. తమిళం

10. మైథిలి 21. తెలుగు

11. మలయాళం 22. ఉర్దూ

**(ii) రచనా ప్రక్రియలు**

1) కవిత్వం

అ) పద్య కవిత్వం

ఆ) గేయ కవిత్వం

ఇ) వచన కవిత్వం

2) కథ, కథానిక

3) నవల

4) నాటకం

5) వ్యాసం

6) జీవిత చరిత్ర/ స్వీయ చరిత్ర

7) విమర్శ

8) జానపద విజ్ఞానం /సంస్కృతి/ సాహిత్యం

9) అనువాదం

10) చారిత్రిక రచనలు

11) యాత్రా చరిత్రలు

12) ఇతర రచనలు

**(ఇ) అకాడమి అవార్డుల నిర్ణాయక సంఘాలు – ఎంపిక విధివిధానాలు :**

**(i) అవార్డుల నిర్ణాయక సంఘాలు :**

**మౌలిక జాబితాను తయారు చేయడం, భాషా సలహా బోర్డుల సిఫారసులను పొందడం:**

అకాడమీ ప్రతి ఏడాది గుర్తింపు పొందిన భాషలలో అర్హమైన పుస్తకాల ప్రాథమిక జాబితాను తయారు చేస్తుంది. ఈ జాబితాను తయారు చేయమని ఒక నిపుణుడికి లేదా అధ్యక్షుడి ఇష్టానుసారం ఇద్దరు నిపుణులకు పనిని అప్పగిస్తారు. సంస్కృతం విషయంలో నిపుణులు ఇద్దరికి తగ్గకూడదు. లేదా ముగ్గురు కన్నా ఎక్కువమంది ఉండాలి. నిపుణులకిచ్చే పారితోషికాన్ని ఎప్పటికప్పుడు అకాడమి నిర్ణయిస్తుంది.

ప్రతి భాషాసలహా బోర్డులోని సభ్యుడు అయిదు పేర్లకు మించని జాబితాను అకాడమి అధ్యక్షుడికి పంపాలి. అధ్యక్షుడు ఈ జాబితా నుంచి నిపుణుడు లేదా నిపుణులను ఎంపిక చేస్తాడు.

ప్రాథమిక జాబితా తయారీకి నిపుణుడు లేదా నిపుణులు ఈ నియమాలలోని అర్హతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలి.

ఈ విధంగా తయారు చేసిన ప్రాథమిక జాబితాను అంతకుముందు సంవత్సరపు ప్రాథమిక జాబితాతో కలిపి సంబంధిత భాషాసలహా బోర్డులోని సభ్యులందరికీ పంపి, వాటిలో రెండు గ్రంథాలను ఎంపిక చేసి, ఫలానా తేదీ లోపు అకాడమికి పంపవలసిందిగా కోరతారు. ఒక సభ్యుడు

అ) రెండు పేర్లను ప్రాథమిక జాబితానుంచి

లేదా

ఆ) ఒక పేరును ప్రాథమిక జాబితా నుంచి మరో పేరును స్వంతంగాను

లేదా

ఇ) రెండు పేర్లను తన స్వంతంగా ఎంపిక చేసి పంపవచ్చు.

## ప్రాథమిక మండలి విధులు

ప్రాథమిక మండలిలో 10 మంది రిఫరీలు ఉంటారు. సంబంధిత భాషా సలహా బోర్డును సంప్రదించి వారి సూచనల మేరకు ఈ రిఫరీలను అకాడమి అధ్యక్షుడు నామినేట్ చేస్తారు.

సంబంధిత భాషా సలహా బోర్డు పంపిన సిఫారసులను క్రోడీకరించి రిఫరీలందరికి పంపుతారు.

ప్రతి రిఫరీ రండు పుస్తకాలను సిఫారసు చెయ్యాలి. ఈ పుస్తకాలను ఇంతకు ముందు చెప్పినట్లు కాని లేదా రిఫరీ తన స్వంత నిర్ణయానుసారం కాని పంపవచ్చు.

అకాడమి నిర్ణయించిన విధంగా రిఫరీకి పారితోషికం ఉంటుంది.

## జ్యూరీ విధులు

ప్రాథమిక జాబితాలో రిఫరీల సిఫారసులను ముగ్గురు సభ్యులున్న జ్యూరీ పరిశీలిస్తుంది. సంబంధిత భాషా సలహా బోర్డు సిఫారసుల మేరకు అధ్యక్షుడు జ్యూరీ సభ్యులను ఎంపిక చేస్తారు.

ప్రాథమిక జాబితాలో రిఫరీలు సిఫారసు చేసిన గ్రంథాలను అకాడమి కొనుగోలుచేసి జ్యూరీ సభ్యులకు, కన్వీనరుకు పంపుతుంది.

జ్యూరీకి అకాడెమికి కన్వీనరు అనుసంధాన కర్తగా వ్యవహరిస్తాడు. ఈ కన్వీనరు జ్యూరీ సమావేశం తగిన విధంగా, సంతృప్తికరంగా నిర్వహించబడేలా చూడాలి.

జ్యూరీ సభ్యులు అంతరాత్మ ప్రబోధం ద్వారా కానీ, మెజారిటీ అభిప్రాయానుసారం కాని ఒక పుస్తకాన్ని అవార్డుకు సిఫారసు చేస్తారు. ఆ సంవత్సరంలో ఏ పుస్తకమూ అవార్డుకు అర్హం కాదని కూడా వారు సిఫారసు చేయవచ్చు. ఒక సభ్యుడు / సభ్యురాలు సమావేశానికి హాజరు కాలేని పక్షంలో లిఖిత పూర్వకంగా తన అభిప్రాయాన్ని తెలుపవచ్చు.

జ్యూరీ సభ్యులు, కన్వీనరుకు ప్రయాణభత్యాలు, దినసరి భత్యాలు, సిట్టింగ్ ఫీజులను కార్యనిర్వాహక బోర్డు సభ్యులకు నిబంధనల మేరకు నిర్ణీత రీతిలో చెల్లిస్తారు.

### అవార్డు ప్రకటన

అవార్డును ప్రకటించడానికి జ్యూరీ సిఫారసును అనుమతికోసం కార్యనిర్వాహక బోర్డు ముందుంచుతారు. అవార్డును ప్రకటించగానే, జ్యూరీ సభ్యులుగా ఉన్న వారి పేర్లను బయటకు చెబుతారు.

సంబంధిత భాషాసలహాబోర్డు సభ్యుడు లేదా రిఫరీ నిర్దేశించిన తేదీలోపు తన సిఫారసును పంపకపోతే వారు సిఫారసు చేయడం లేదని అకాడెమి భావించి తదుపరి చర్యలు తీసుకుంటుంది. కొన్ని నిర్దిష్ట కేసుల్లో కాలపరిమితి పెంచగలిగి ఉంటే పెంచుతుంది.

కార్యనిర్వాహక బోర్డు సూచించిన తేదీ, ప్రదేశాలలో అవార్డును బహుకరిస్తారు.

**(ii) అవార్డుకు గ్రంథాన్ని ఎంపిక చేసే విధానం**

రచయిత భారతీయుడై ఉండాలి. అకాడెమి గుర్తించిన భారతీయ భాషలలో రచింపబడిన అత్యుత్తమ గ్రంథాన్ని అవార్డుకు ఎంపిక చేయడమవుతుంది. అవార్డు ఇచ్చే సంవత్సరానికన్న ముందున్న సంవత్సరానికి పూర్వపు అయిదేళ్ళలో ప్రచురింపబడిన గ్రంథం మాత్రమే అవార్డు పరిశీలనకు అర్హమవుతుంది. ఉదా: 1999లోని అవార్డుకోసం పుస్తకం 1993నుంచి 1997లోపుగా ప్రచురింపబడినదై ఉండాలి.

జ్యూరీ దృష్టిలో ఏ భాషలోనైనా అవార్డు నివ్వదగిన, అర్హత కలిగిన గ్రంథం రాలేదని భావిస్తే, అవార్డునిచ్చే సంవత్సరంకన్న ముందున్న సంవత్సరానికి పూర్వపు అయిదేళ్ళలో ప్రచురించిన పుస్తకాలకు అవార్డు నివ్వరు.

ఎప్పటికప్పుడు అకాడమి నిర్ణయించిన విధంగా అవార్డు మొత్తం ఉంటుంది. దీనితోపాటు ఆయా భాషాసాహిత్యాలకు రచయిత చేసిన కృషిని కొనియాడే ప్రశంసాపత్రాన్ని కూడా బహుకరిస్తారు.

రెండు లేదా అంతకన్న ఎక్కువ పుస్తకాలు సమానస్థయిలో ఉన్నట్లనిపిస్తే ఆ రచయిత మొత్తం సేవలకు పరిగణనలోనికి తీసుకొని అవార్డును నిర్ణయిస్తారు.

## (iii) అవార్డును అర్హత పొందడానికి యోగ్యతలు :

అవార్డుకు అర్హత కావడానికి ఆ గ్రంథం ఏ భాషకు చెందిందో ఆ భాషకు అది అత్యుత్తమంగా దోహదం చేసిన గ్రంథం అయి ఉండాలి. గ్రంథం సృజనాత్మక రచన లేదా విమర్శనాత్మక రచన అయి ఉండవచ్చు. కాని అనువాదం, సంకలనం, సంక్షిప్త పరచిన రచన లేదా సంకలనం చేసిన రచన, అంతకు ముందు పుస్తకరూపంలో వచ్చిన రచన – సంకలనం లేదా అంతకు ముందు ప్రచురణకు పరిష్కృత ప్రతి, అసంపూర్ణ రచన, యూనివర్సిటీ డిగ్రీ కోసం, లేదా ఏదైనా పరీక్ష కోసం తయారు చేసిన వ్యాఖ్యానం, పరిశోధన, అంతకు ముందు అవార్డు పొందిన రచయిత గ్రంథం, అకాడమి కార్యనిర్వాహక బోర్డులో సభ్యుడైన రచయిత గ్రంథం అవార్డుకు అర్హం కాదు.

రచయిత చనిపోయిన తరువాత ప్రచురించిన గ్రంథం కూడా అర్హమైనదే. అయితే అతడు/ఆమె చనిపోయిన 3 సం.లు లోపు ఈ గ్రంథం ప్రచురింపబడి ఉండాలి.

రచయిత అవార్డు కోసం ప్రయత్నించినట్లుగా కార్యనిర్వాహక బోర్డు విశ్వసిస్తే ఆ గ్రంథం అవార్డుకు అనర్హమైనదిగా ప్రకటిస్తారు.

(iv) అవార్డుల ప్రధానోత్సవాల తీరు తెన్నులు :

(v) అవార్డుల కోసం జ్యూరీ సిఫారసు చేసిన పేర్లను కార్యనిర్వాహక బోర్డు ప్రకటిస్తుంది. కార్య నిర్వాహక బోర్డు ఈ అవార్డును ఏ తేదీన, ఏ స్థలంలో బహుకరించాలన్నది నిర్ణయిస్తుంది. 1955 లో మొట్ట మొదట అవార్డులను ఇవ్వడమైంది. అప్పట్లో అవార్డు గ్రహీతలకు ఐదు వేల రూపాయలు ఇచ్చేవారు. తరువాత 1983 నుంచి పదివేల రూపాయలకు పెంచారు. అటుపిమ్మట 1988 నుండి ఇప్పటిదాకా ఇరవైఐదు వేల రూపాయలు ఇస్తున్నారు. దానితో పాటు ఒక ప్రశంసా పత్రాన్ని, జ్ఞాపికను కూడా ఇస్తారు.

1989 నుంచి ప్రతి సంవత్సరం కేంద్ర సాహిత్య అకాడమి గుర్తించిన 22 భాషలలో అత్యుత్తమ అనువాద గ్రంథానికి కూడ అవార్డును ఇస్తున్నారు. ఈ అవార్డు కూడా ఎగ్జిక్యూటివ్ బోర్డు నిర్ణయించిన తరువాత ఆ అవార్డు గ్రహీతల పేర్లు, వారి గ్రంథాలను ప్రకటిస్తుంది. ఈ అవార్డును బహుకరించే ఉత్సవం తేదీ, స్థలాన్ని, ఆ బోర్డే నిర్ణయిస్తుంది. ఈ అవార్డు గ్రహీతలకు ఇరవై ఐదు వేల రూపాయలు, ఒక ప్రశంసాపత్రం జ్ఞాపికను బహుకరిస్తారు.

ప్రతి ఏటా ఇస్తున్న పై రెండు అవార్డులతో పాటు 'భాషా సమ్మాన్' అవార్డును 1996 నుంచి ఇస్తున్నారు. దీనికింద అవార్డు గ్రహీతకు ఇరవైఐదు వేల రూపాయల నగదు, ఒక జ్ఞాపిక బహుకరిస్తారు. బహుమతి ప్రదానోత్సవం ఎప్పుడు, ఎక్కడ అనేది ఎగ్జిక్యూటివ్ బోర్డు నిర్ణయిస్తుంది.

## (ఈ) అకాడమి అవార్డులు పొందిన భారతీయ భాషా రచనలు :

కేంద్రసాహిత్య అకాడమి ఏర్పడిన నాటి నుంచి అంటే 1955 నుంచి 2004 దాకా ఏటా ప్రకటించే ఆయా భాషా సాహిత్య ప్రక్రియలకు ఈ కింది విధంగా అవార్డులు అందజేసింది. వీటికి సంబంధించిన రచనల వివరాల పట్టికను తరువాతి పుటలోని అనుబంధంలో చూపడమైంది.

| క్రమ సంఖ్య | క్ర.సం. భాషలు | కవిత్వం | కథానిక | నవల | నాటకం | వ్యాసం | విమర్శ | జీవిత/స్వీయ చరిత్ర | అనువాదం రచనలు | చారిత్రక సాహిత్యం | జానపద రచనలు | ఇతర రచనలు | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | అస్సామిస్ | 13 | 7 | 12 | - | - | 4 | 1 | - | - | 1 | 3 | 47 |
| 2 | బెంగాలి | 14 | 2 | 22 | 1 | 2 | 1 | 1 | - | - | - | 4 | 47 |
| 3 | డోగ్రి | 15 | 6 | 5 | 3 | 1 | - | - | - | - | - | 2 | 32 |
| 4 | ఇంగ్లీషు | 7 | 1 | 17 | 1 | 1 | 1 | 6 | - | - | - | - | 34 |
| 5 | గుజరాతి | 9 | 1 | 11 | 1 | 5 | 8 | 3 | - | - | - | 8 | 46 |
| 6 | హిందీ | 24 | 1 | 14 | - | 1 | 1 | 2 | - | 1 | - | 5 | 49 |
| 7 | కన్నడ | 8 | 3 | 11 | 3 | 2 | 5 | - | - | 2 | - | 14 | 48 |
| 8 | కాశ్మీరి | 17 | 3 | 2 | 4 | 4 | 2 | - | - | - | - | 1 | 33 |
| 9 | కొంకణి | 13 | 7 | 2 | 1 | 2 | - | - | - | - | - | 3 | 28 |
| 10 | మైథిలి | 11 | 7 | 5 | 1 | 1 | 1 | - | - | 1 | - | 9 | 36 |
| 11 | మలయాళం | 15 | 4 | 14 | - | 2 | 3 | 2 | - | 1 | - | 5 | 46 |
| 12 | మణిపురి | 9 | 13 | 5 | 3 | - | - | - | - | - | - | - | 30 |
| 13 | మరాఠీ | 7 | 1 | 11 | 3 | 1 | 7 | 10 | - | 2 | - | 6 | 48 |
| 14 | నేపాలీ | 6 | 5 | 7 | - | 6 | 1 | 1 | - | - | - | 2 | 28 |
| 15 | ఒరియా | 15 | 9 | 4 | 2 | 2 | 3 | 6 | - | 1 | - | 2 | 44 |
| 16 | పంజాబీ | 17 | 10 | 7 | 5 | - | 1 | 2 | - | - | - | 2 | 44 |
| 17 | రాజస్థానీ | 17 | 7 | 4 | 1 | - | - | - | - | - | - | 2 | 31 |
| 18 | సంస్కృతం | 16 | 1 | 2 | - | 1 | - | 1 | - | - | - | 16 | 37 |
| 19 | సింధి | 15 | 5 | 6 | 1 | 1 | 3 | 2 | - | - | - | 4 | 37 |
| 20 | తమిళం | 4 | 4 | 19 | 1 | 2 | 10 | 2 | - | 1 | - | 2 | 45 |
| 21 | తెలుగు | 17 | 8 | 3 | 1 | 4 | 4 | 1 | 1 | 3 | - | 1 | 43 |
| 22 | ఉర్దూ | 15 | 7 | 6 | 1 | - | 10 | 2 | - | - | - | 3 | 44 |

## (ఉ) అకాడమి అవార్డులు పొందిన తెలుగు రచనలు

తెలుగుకు సంబంధించి కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు ప్రకటించిన గ్రంథాలు, వాటి రచయితలు, అవి ఏ ప్రక్రియకు చెందినవి, ఏ సంవత్సరంలో అవార్డు పొందినవి అనే వివరాలు కింద పొందుపరచడమైనది:

కవిత్వానికి సంబంధించి 17, కథలకు సంబంధించి 8, నవలకు సంబంధించి 3, నాటకానికి సంబంధించి 1, వ్యాసానికి సంబంధించి 4, జీవితచరిత్రకు సంబంధించి 1, విమర్శకు సంబంధించి 4, అనువాదానికి సంబంధించి 1, చారిత్రిక రచనకు సంబంధించి 3, ఇతర రచనలకు సంబంధించి 1.

### కవిత్వం

| సంవత్సరం | పుస్తకం పేరు | రచయిత పేరు |
|---|---|---|
| 1962 | విశ్వనాథ మధ్యాక్కఱలు (పద్యకవిత) | విశ్వనాథ సత్యనారాయణ |
| 1964 | క్రీస్తుచరిత్ర (పద్యకవిత) | గుర్రం జాషువా |
| 1965 | మిశ్రమంజరి (పద్యకవిత) | రాయప్రోలు సుబ్బారావు |
| 1969 | మహాత్ముని కథ (పద్యకవిత) | తుమ్మల సీతారామమూర్తి |
| 1970 | అమృతం కురిసిన రాత్రి (వచన కవిత) | బాలగంగాధర తిలక్ (మరణానంతరం) |
| 1972 | శ్రీశ్రీ సాహిత్యం (కవిత్వం) | శ్రీరంగం శ్రీనివాసరావు |
| 1973 | మంటలూ-మానవుడు (వచనకవిత) | సి. నారాయణరెడ్డి |
| 1974 | తిమిరంతో సమరం (వచనకవిత) | దాశరథి |
| 1975 | గుడిసెలు కాలిపోతున్నై (వచనకవిత) | బోయి భీమన్న |
| 1977 | కుందుర్తి కృతులు (వచన కవిత) | కుందుర్తి ఆంజనేయులు |
| 1978 | కలెక్టెడ్ వర్క్స్ ఆఫ్ కృష్ణశాస్త్రి 6 సంపుటాలు (గేయకవిత, నాటికలు) | దేవులపల్లి కృష్ణశాస్త్రి |
| 1979 | జనప్రియ రామాయణం (గేయకవిత) | పుట్టపర్తి నారాయణాచార్యులు |
| 1984 | ఆగమగీతి (వచనకవిత) | ఆలూరి బైరాగి (మరణానంతరం) |
| 1990 | మోహనా! ఓ మోహనా! (వచనకవిత) | కె. శివారెడ్డి |
| 1997 | స్వప్న లిపి (వచనకవిత) | పి.వి. శాస్త్రి (అజంతా) |
| 2000 | కాలాన్ని నిద్రపోనివ్వను (వచనకవిత) | యన్. గోపి |
| 2003 | శ్రీ కృష్ణ చంద్రోదయము | ఉత్పల సత్యనారాయణాచార్య |

**కథానికలు**

| | | |
|---|---|---|
| 1982 | స్వర్ణకమలాలు | అల్లిందుల సరస్వతీదేవి |
| 1983 | జీవన సమరం | రావూరి భరద్వాజ |
| 1985 | గాలివాన | పాలగుమ్మి పద్మరాజు (మరణానంతరం |
| 1991 | ఇట్లు మీ విధేయుడు | భమిడిపాటి రామగోపాలం |
| 1993 | మధురాంతకం రాజారాం కథలు | మధురాంతకం రాజారాం |
| 1995 | యజ్ఞంతో తొమ్మిది | కాళీపట్నం రామారావు |
| 1996 | కేతు విశ్వనాథ రెడ్డి కథలు | కేతు విశ్వనాథ రెడ్డి |
| 1998 | బలివాడ కాంతారావు కథలు | బలివాడ కాంతారావు |

**నవలలు**

| | | |
|---|---|---|
| 1963 | పండిత పరమేశ్వరశాస్త్రి వీలునామా | త్రిపురనేని గోపీచంద్ |
| 1992 | హృదయనేత్రి | మాలతీచందూర్ |
| 2004 | కాలరేఖలు | నవీన్ |

నాటకం

| | | |
|---|---|---|
| 1981 | సీతజోస్యం | వి.ఆర్. నార్ల |

**వ్యాసం**

| | | |
|---|---|---|
| 1987 | గురజాడ గురుపీఠం | ఆరుద్ర |
| 1989 | మణిప్రవాళం | యస్వీ జోగారావు |
| 1999 | కథాశిల్పం | వల్లంపాటి వెంకటసుబ్బయ్య |
| 2001 | హంపీ నుంచి హరప్పా దాకా | తిరుమల రామచంద్ర |

**జీవితచరిత్ర**

| | | |
|---|---|---|
| 1957 | శ్రీ రామకృష్ణుని జీవితచరిత్ర | చిరంతానందస్వామి |

**విమర్శ**

| | | |
|---|---|---|
| 1986 | ఆంధ్రసాహిత్య విమర్శ ఆంగ్ల ప్రభావం | జి.వి. సుబ్రహ్మణ్యం |
| 1988 | అనువాద సమస్యలు | రాచమల్లు రామచంద్రారెడ్డి |
| 1994 | కాలరేఖ | గుంటూరు శేషేంద్ర శర్మ |
| 2002 | స్మృతి కిణాంకం | చేకూరి రామారావు |

**అనువాదం**

| | | |
|---|---|---|
| 1956 | భారతీయ తత్వశాస్త్రం | బులుసు వేంకటేశ్వర్లు |

**చారిత్రిక రచనలు**

1955 ఆంధ్రుల సాంఘిక చరిత్రము సురవరం ప్రతాపరెడ్డి

1960 నాట్యశాస్త్రము పోణంగి శ్రీరామ అప్పారావు

1961 ఆంధ్ర వాగ్గేయకార చరిత్రము బాలాంత్రపు రజనీకాంతరావు

ఇతర రచనలు

1971 విజయవిలాసముహృదయోల్లాసవ్యాఖ్య తాపీ ధర్మారావు

**(ఉ) అకాడమీ అవార్డు పొందిన అనువాద రచనలు**

**(ఇతర భాషల నుంచి తెలుగులోకి అనువాదమైనవి)**

| **సం.** | **పుస్తకం పేరు** | **అనువాద రచయిత** | **మూలభాష, పుస్తకం పేరు ప్రక్రియ** | **మూలరచయిత** |
|---|---|---|---|---|
| 1989 | రవీంద్రుని నాటికలు | బెజవాడ గోపాలరెడ్డి | బెంగాలీ నాటకాలు: బిదయార్ధ్ అభిశాప్ చిత్రాంగద | రవీంద్రనాథ్ టాగూర్ |
| 1990 | గణపతి రామాయణ సుధా | చర్ల గణపతిశాస్త్రి | సంస్కృతం ఇతిహాసం: శ్రీ మద్రామాయణం | వాల్మీకి |
| 1991 | తిరుక్కురళ్ | సి.ఆర్. శర్మ ( చల్లా రాధాకృష్ణ శర్మ) | తమిళం లక్షణగ్రంథం : తిరుక్కురళ్ | తిరువళ్వర్ |
| 1992 | తమస్ | యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ | హిందీ నవల : తమస్ | భీష్మసహానీ |
| 1993 | సమయంకాని సమయం | మద్దిపట్ల సూరి | బెంగాలీనవల: అస్మయ | బిమల్కార్ |
| 1994 | అమృతం-విషం | పి. ఆదేశ్వరరావు | హిందీ నవల : అమృత్ ఔర్ విష్ | అమ్రుల్ నగర్ |
| 1995 | తలదండం | భార్గవి.పి. రావు | కన్నడం నాటకం: తలెడండ | గిరీష్ కర్నాడ్ |
| 1996 | కావ్యప్రకాశము | పుల్లెల శ్రీరామచంద్రుడు | సంస్కృతం లక్షణగ్రంథం: కావ్యప్రకాశం | మమ్మట |
| 1997 | గడచిన కాలం | బి.కే. ఈశ్వర్ | మలయాళం కళింజ కాలం నవల | కె.పి. కేశవ మీనన్ |

| | | | | |
|---|---|---|---|---|
| 1998 | మెట్టుకుపై మెట్టు | ఇలపావులూరి పాండురంగారావు | మలయాళం ఏణిప్పడిగల్ నవల | తక్కళి శివశంకర పిళ్ళై |
| 1999 | సంగం వెన్నెలరాత్రి | వేమరాజు భానుమూర్తి | పంజాబీ ఆద్చాననిరాత్ నవల | గుర్దియాళ్ సింగ్ |
| 2000 | ఛాయారేఖలు | ఆర్.ఏ. పద్మారావు | ఆంగ్లం శాడోలైన్ నవల | అమిటల్ ఘోష్ |
| 2001 | ఆత్మసాక్షాత్కారమై | పింగళి సూర్యసుందరం | ఆంగ్లం సెల్ఫ్ రియలైజేషన్ జివితచరిత్ర | బి.వి. నరసింహ స్వామి |
| 2002 | మాటన్నది జ్యోతిర్లింగం | దీవి సుబ్బారావు | కన్నడం కన్నడ కవిత్వ వచనాలు | రచయితల సంకలనం |
| 2003 | దేవీ భాగవతం | ఆచార్య బేతవోలు రామబ్రహ్మం | సంస్కృతం దేవిభాగవతం పురాణం | వ్యాసమహర్షి |
| 2004 | పర్వ | ఆచార్య జి. లక్ష్మి నారాయణ | కన్నడం పర్వ నవల | భైరప్ప |

తెలుగు భాషా సాహిత్యాలకు సంబంధించి కేంద్ర సాహిత్య అకాడమి తొలి నుంచి వివిధ సాహిత్య ప్రక్రియలకు అవార్డులు అందజేస్తున్నది. అయినప్పటికీ నా పరిశోధనను కేవలం అవార్డు పొందిన తెలుగులోని సృజనాత్మక రచనలకే పరిమితం చేసుకున్నందువల్ల రాబోయే మూడు అధ్యాయాలలో సృజనాత్మక ప్రక్రియలైన కవిత, కథ, నవల, నాటకం వరకే అనుశీలించడం జరిగింది. అందువల్ల అవార్డు పొందిన తెలుగులోని మిగతా ప్రక్రియలు అంటే వ్యాసం, విమర్శ, జీవిత చరిత్ర, చారిత్రిక రచన, ఇతరాలు, అనువాదాలు ఈ పరిశోధనా పరిశీలన పరిధిలోకి గ్రహించలేదని మనవి చేయడమైంది.

***

# మూడో అధ్యాయం

# కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు పొందిన

# తెలుగు కవిత

కావ్యం : **విశ్వనాథ మధ్యాక్కఱలు** (పద్య కవిత)

కవి : **విశ్వనాథ సత్యనారాయణ**

అవార్డు పొందిన సంవత్సరం : **1962**

**కవి జీవిత విశేషాలు:**

తెలుగువారు గర్వించదగ్గ సాహిత్య మూర్తులలో విశ్వనాథసత్యనారాయణ ప్రముఖులు. ఆయన తెలుగును, తెలుగుదనాన్ని ప్రేమించారు. భారతీయతను ఆరాధించారు. తెలుగుభాషనూ, సాహిత్యాన్నీ తమ రచనల ద్వారా ప్రభావితం చేశారు.

విశ్వనాథ సత్యనారాయణ 1895 సెప్టెంబరు 10 వ తేదీన కృష్ణాజిల్లాలోని నందమూరులో జన్మించారు. ఇతని తల్లిదండ్రులు పార్వతీశోభనాద్రులు. ఇరవయ్యో శతాబ్దిలో తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన ప్రముఖులలో విశ్వనాథ సత్యనారాయణగారి స్థానం ప్రత్యేకమైంది. ఆయన కావ్యాలు రాశారు. కథలు, నవలలు, నాటకాలు, విమర్శలు, అనువాదాలు, వ్యాసాలు, కవితలు, పీఠికలు ఇలా ఎన్నో రచించారు. ప్రతి రచనలో ఆయన తనదంటూ ఒక ప్రత్యేకతను నిలుపుకున్నారు. 1920 నాటికే ప్రముఖకవిగా తెలుగునాట సుస్థిరస్థానం ఏర్పరచుకున్నారాయన. తిరుపతి వేంకటకవుల వద్ద శిష్యరికం చేశారు. తాను శిష్యుడు అయినందువల్లే తిరుపతి వేంకటకవులకు గొప్ప ఖ్యాతి వచ్చిందనగలిగారు విశ్వనాథ. అది ఆయన ఆత్మవిశ్వాసం. 1916 లో ఇంటర్మీడియట్లో చేరారు. బి.ఏ. అయిన తర్వాత మద్రాసు యూనివర్శిటీలో ఎం.ఏ. సంస్కృతం పూర్తిచేశారు.

విశ్వనాథ 1916 లో రాసిన 'ఆంధ్ర పౌరుషం'లో ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పారు. 25 కావ్యాలు, 15 నాటకాలు, 88 నవలలు, 9 విమర్శనా గ్రంథాలు, ఎన్నో కథలు, దాదాపు 200 ఖండికలు, 100కు పైగా పీఠికలు ఆయన రాశారు. తెలుగులోను, ఆంగ్లంలోనూ వ్యాసాలు రాశారు. సంస్కృతంలో 8 రచనలు చేశారు.

రేడియో కోసం నాటికలు, ప్రసంగాలు రూపొందించారు. ఆయన రచనలు చాలా భాషలలోకి అనువదింపబడినాయి. ఆధునిక ఆంధ్ర రచయితలలో విశ్వనాథసాహిత్యం మీద జరిగినంత పరిశీలన ఇంక ఎవరి రచనలమీద జరగలేదని చెప్పవచ్చు. తెలుగుభాష అన్నా, తెలుగుదనమన్నా ఆయనకు చాలా అభిమానం. ఆయన మొదటి రచనలలో ప్రధానమైన 'ఆంధ్రపౌరుషం' 'ఆంధ్రప్రశస్తి' ఆయనకు తెలుగుదనం మీద వున్న అభిమానాన్ని తెలియజేస్తాయి.

జాతీయభావం తీవ్రంగా ఉండటానికి ఆరోగ్యకరంగా ఉండే ప్రాంతీయభావం కూడా ఎంతోకొంత అవసరం అని అనేవారు. విశ్వనాథ శిల్పంకానీ, సాహిత్యంకానీ జాతీయమై ఉండాలనేవారు. విజాతీయమై ఉండరాదనేవారు. సముద్రంపై ఎంత ఎగిరినా పక్షి రాత్రికెలా గూటికి చేరుతుందో – అదే విధంగా మన జాతీయత, సంప్రదాయాలను కాపాడుకోవాలని ఆయన అభిప్రాయపడేవారు. ఆయన రచనలు ఒకసారి పరిశీలిస్తే అవి ఒక ఆంధ్రప్రాంతానికే పరిమితం కాలేదని తెలుస్తాయి. ఆయనకు గొప్ప పేరు తెచ్చిన 'ఏకవీర' నవల, తమిళనాడులోని మధురై ప్రాంతానికి సంబంధించినది. ఈ నవల శ్రీపుట్టపర్తి నారాయణచార్యులుగారు మళయాళంలోకి, శ్రీ అంబటిపూడి హనుమయ్యగారు హిందీలోకి అనువదించారు. శ్రీ విశ్వనాథ వ్యావహారికంలో రాసిన 'కోకిలమ్మ పెళ్ళి,' 'కిన్నెరసాని పాటలు' యువతరాన్ని ఉర్రూతలూగించుతాయి. సాంఘిక నవలలోనైనా, చారిత్రక నవలలోనైనా ఆయన భారతీయ సంప్రదాయ వైభవాన్ని చాటిచెప్పే ప్రయత్నం చేశారు.

'వేయిపడగలు' ఆయన రాసిన గొప్ప నవలల్లో ఒకటి. మాజీ ప్రధాని శ్రీ పి.వి. నరసింహారావుగారు ఈ నవలను 'సహస్రఫణ్' పేరిట హిందీలో సంక్షిప్తానువాదం చేశారు. భారతీయ సంస్కృతి, విశేషాల్ని ఈ నవలలో వివరించడంతోపాటు మధ్యతరగతి కుటుంబాల జీవితాన్ని ఈ నవలలో ఆయన వ్యక్తీకరించారు. అలాగే, ఆయన మూడు దశాబ్దాలు పరిశ్రమించి రాసిన 'శ్రీమద్రామాయణ కల్పవృక్షం' ఆయన రాసిన కావ్యాల్లోకెల్లా ఘనమైంది. ఎందరో కవులు ఎంతో రమ్యంగా రామాయణం రాసినా, తనకు వ్యక్తిగతంగా రామాయణ కల్పవృక్ష రచన ఎంతో తృప్తినిచ్చిందని తన అభిప్రాయాన్ని ఖచ్చితంగా చెప్పారు. విశ్వనాథవారిది విలక్షణమైన స్వభావం, తన అభిప్రాయాలను, ఇష్టాయిష్టాలను, తరచు నిక్కచ్చిగా తెలపడం ఆయన అలవాటు. ఇలాంటి సందర్భాల్లోనే ఆయన వివాదాస్పదుడైనాడు. దీంతో తనకంటూ కొందరు అభిమానులు, వ్యతిరేకులూ ఏర్పడ్డారు. శ్రీవిశ్వనాథ ఎన్నో సన్మానాలు – పురస్కారాలు

అందుకున్నారు. గుడివాడలో 'గజారోహణ సన్మానం', కేంద్ర, రాష్ట్ర సాహిత్య అకాడమీల అవార్డులు అందుకున్నారు. రాష్ట్ర సాహిత్య అకాడమీకి ఉపాధ్యక్షులుగా వ్యవహరించారు. అంతేకాదు, 1970 లో జ్ఞానపీఠం పురస్కారం అందుకున్న తొలి ఆంధ్రుడు విశ్వనాథ. ఆంధ్రాయూనివర్శిటీ 'కళాప్రపూర్ణ', శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం 'గౌరవడాక్టరేట్' పట్టాలతో సన్మానించాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశ్వనాథవారిని ఆస్థాన కవిగా నియమించి, శాసనమండలి సభ్యత్వం కూడా ఇచ్చింది. భారతప్రభుత్వం 'పద్మభూషణ్' పురస్కారాన్ని బహుకరించింది.

ఎన్నో పదవులు, పురస్కారాలు అందుకున్నా- ఆ పదవులకు, బిరుదులకు వన్నె తెచ్చారు విశ్వనాథ సత్యనారాయణ. ప్రముఖ బెంగాలీ కవి రవీంద్రనాథ్ ఠాగూర్లా ఆయన రచనలు కొన్నింటినైనా ఆంగ్లంలో తర్జుమా చేసుకోగల్గి ఉంటే, శ్రీ విశ్వనాథ కూడా అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించేవారని, ఆయన అభిమానులు అంటుంటారు. అయితే, విశ్వనాథవారి రచనలు విశ్లేషించే విమర్శకుడు ఆయన తాత్త్వికస్థాయిని అందుకుంటే తప్ప – సాధ్యంకాని విషయం.

ఆంగ్లసాహిత్యంపై ఎంతో గౌరవం ఉన్న విశ్వనాథ, షేక్స్పియర్, మిల్టన్, కీట్స్ కవిత్వాలను ఆసాంతం పరిశీలించారాయన. అయితే, ఆంగ్లేయుల సంస్కృతి, ఆచారాలు ఆయనకు గిట్టవన్న ప్రచారం అధికంగా ఉండేది. ప్రాచీన విధానాలు, ఆచారాలకు కట్టుబడ్డ వ్యక్తిత్వం ఆయనది. ఆయన జీవితంలో చాలాకాలం విజయవాడ నగరంలోనే గడిపారు. ఆయన జీవితంతోను, ఆయన రచనావ్యాసంగంతోనూ సన్నిహితమైన సంబంధం వున్న ఈ నగరంలోనే ఆయన 1976 అక్టోబరు 18న తుదిశ్వాస వదిలారు. ఆయన శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన కీర్తిని గుర్తుచేసే విధంగా శ్రీ విశ్వనాథవారి శిలావిగ్రహాన్ని అప్పటి రాష్ట్రపతి డా|| శంకర్దయాళ్శర్మ విజయవాడలో ఆవిష్కరించారు. 'ఏకవీర', 'మాబాబు', 'రామాయణ కల్పవృక్షం', 'కోకిలమ్మ పెళ్ళి', 'భ్రమరగీతాలు', 'వేయిపడగలు' వంటి రనచల ద్వారా విశ్వనాథ తెలుగువారికి ఎప్పుడూ దగ్గరగానే ఉంటారు. ఆయన రాసిన రచనలన్నీ కలిపితే లక్షపుటలు దాటవచ్చు. భారతజాతి గౌరవించిన, ప్రేమించిన మంచి భారతీయునిగా, మంచి భారతీయ రచయితగా విశ్వనాథ సత్యనారాయణ ఆదర్శప్రాయులు.

మహాకవి 'శ్రీశ్రీ' విశ్వనాథను 'మాట్లాడే వెన్నెముక' అని అభివర్ణించేవారు. ఈ మాటలు విశ్వనాథ ధైర్యసాహసాలను ఇనుమడింప జేస్తాయి. మహారచయిత, సాహిత్యమూర్తి, విద్వత్కవి విశ్వనాథకు తెలుగువారందరూ ఎంతో రుణపడి ఉంటారంటే అతిశయోక్తికాదు.

**రచనలు :**

**నవలలు :**

1. ఏకవీర
2. కుణాలుని శాపము
3. గంగూలీ ప్రేమకథ
4. చెలియలికట్ట
5. జేబుదొంగలు
6. తెఱచిరాజు
7. దయమంతీ స్వయంవరం
8. నందిగామ రాజ్యము
9. ప్రళయనాయుడు
10. పులుల సత్యాగ్రహము
11. వీరవల్లుడు
12. వేయిపడగలు
13. శార్వరి నుండి శార్వరి దాక
14. సముద్రపు దిబ్బ
15. స్వర్గానికి నిచ్చెనలు - మొదలైన 88 నవలలు రాశారు.

**నాటకాలు (తెలుగు) :**

1. ధన్యకైలాసము
2. అవతార పరివర్తనము
3. సౌప్తిక ప్రళయము
4. నర్తనశాల
5. అనార్కలి

6. వేనరాజు
7. తల్లిలేని పిల్ల
8. త్రిశూలము
9. అంతానాటకమే
10. ఆకాశరాజు
11. ప్రవాహము
12. భస్మాసుర చయనము
13. లోపల – బయట
14. సత్యాగ్రహము
15. కావ్య - వేద హరిశ్చంద్రములు

**నాటకాలు (సంస్కృతం) :**

1. అమృత శర్మిష్టము
2. గుప్తపాశుపతము
3. అతని నిరాసము (నాటిక)

**కథలు :**

1. ఏవి సంబంధం
2. పుణ్యప్రేమము
3. జీవుడి ఇష్టం
4. ద్విజాతకం వర్ధి
5. భావనా సిద్ధి
6. చామరగ్రాహిణి
7. మార్కోదుర్గంలో కుక్క
8. నీ ఋణం తీర్చుకొన్న – మొదలైన దాదాపు 300 కథలు రాశారు.

**ఖండకావ్యాలు :**

1. ఆంధ్రవిష్ణువు
2. శాతవాహనుడు

3. గౌతమీపుత్ర శాతకర్ణి
4. మాధవవర్మ
5. వేగిక్షేత్రము
6. ముఖలింగం
7. నన్నయభట్టు
8. ప్రోలరాజు
9. ప్రోలరాజు కథ
10. కొండవీటి పొగమబ్బులు
11. చంద్రవంక యుద్ధము
12. వామదంష్ట్రిక

**శతకాలు:**

1. విశ్వనాథ మధ్యాక్కఱలు (10 శతకాలు)

**విమర్శగ్రంథాలు :**

1. నన్నయగారి ప్రసన్న కథాకలితార్థయుక్తి
2. అల్లసానివాని అల్లిక జిగిబిగి
3. శాంకుతలము యొక్క అభిజ్ఞానత
4. ఒక్కడు నాచన సోమన
5. కావ్యపరిమాణం
6. కావ్యానందం – మొదలైనవి అనేకం రాశారు.

**పీఠికలు :**

1. వందకు పైగా పీఠికలు రాశారు.

**కావ్యాలు :**

1. శ్రీమద్రామాయణ కల్పవృక్షము
2. ఆంధ్ర పౌరుషము
3. ఆంధ్ర ప్రశస్తి

4. కిన్నెరసాని పాటలు
5. గిరికుమారుని ప్రేమగీతాలు
6. ఋతు సంహారము
7. ఝాన్సీరాణి
8. శశిదూతము – మొదలైన కావ్యాలు దాదాపు 25 రాశారు.

**విశ్వనాథ మధ్యాక్కఱలు – 'మా స్వామి' – అనుశీలన :**

తెలుగుభాషలో ప్రాథమిక దశలో ఛందో రూపంలో వెలువడ్డవి మధ్యాక్కఱలు. దానితోపాటు తరువోజ కూడా శాసనాల్లో చోటుచేసుకుంది. ఆ తర్వాత కాలంలో అంటే నన్నయ నుండి కావ్యాల్లో అన్ని ఛందస్సులతో పాటు దీనికి కూడా ప్రాధాన్యం లభించింది. దేశీయ ఛందస్సులో ఒకటిగా పేరు గాంచింది.

శతక లక్షణాలు నన్నయ భారతం నుండి కనిపిస్తున్నాయి. ఆ తర్వాత శివకవులు శతక ప్రక్రియను అభివృద్ధి చేశారు. అప్పటినుండి శతకం ప్రతియుగంలోను స్థానాన్ని సంపాదించింది. ఈ శతకాలు ప్రారంభ దశలో భక్తి శతకాలుగానే వెలువడ్డాయి. తదనంతర కాలంలో కవులు సాంఘిక సమస్యలను కూడా వెలువరించారు. ఆ కోవలో వేమన శతకం తెలుగు వాఙ్మయంలోనే ప్రముఖమైనదిగా నిలిచింది. 20 వ శతాబ్దంలో కవులుగా రాణించాలనే తలంపు గల వారెందరో ప్రారంభంగా శతకాలే రచించారు, రచిస్తున్నారు. ఇలా వెలువడ్డవి ఎన్నో వందలున్నాయి. వానిలో వారి ఇష్టదైవాన్ని వస్తువులుగా చేసి రచించినవే ఎక్కువ.

ఆ కోవలోనే విశ్వనాథసత్యనారాయణగారు 1958 – 61 సంవత్సరాల మధ్యకాలంలో రాసిన శతకాలు, 1962 వ సంవత్సరంలో 'విశ్వనాథ మధ్యాక్కఱలు' అను పేరుతో వెలువరించారు. అయితే ఇందులో విశ్వనాథవారు 1962 లో 'మాస్వామి ( విశ్వేశ్వర) శతకం' పూర్తిచేశారు. దానిని కూడా దీనిలో చేర్చి 'విశ్వనాథ మధ్యాక్కఱలు' పేరుతో వెలువరించడం జరిగింది. శ్రీగిరి శతకం, శ్రీకాళహస్తి శతకం, భద్రగిరి శతకం, కులస్వామి శతకం, శేషాద్రి శతకం, ద్రాక్షారామ శతకం, మున్నంగి శతకం, నెకరకల్లు శతకం, నందమూరు శతకం, వేములవాడ శతకం, మాస్వామి (విశ్వేశ్వర) శతకాలు ఇందులో వున్నాయి. వీటిలో మున్నంగి, శేషగిరి, నందమూరు, కులస్వామి శతకాలు 'నవభారతి' మాసపత్రికలోను, శ్రీగిరి, వేములవాడ శతకాలు 'భారతి' మాసపత్రికలోను ధారావాహికంగా ప్రచురింపబడ్డాయి. ఇంకా నాలుగు శతకాలను కలిపి మొత్తం పదిశతకాలు ప్రచురించారు. దీనికి 1962 వ సంవత్సరంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది.

విశ్వనాథవారి మొదటి శతకం 'శ్రీ గిరిశతకం'. ఇది శ్రీశైల మల్లికార్జున స్వామి గూర్చి రాయబడింది. ఈ శతకంలో విశ్వనాథవారు వేదోపనిషత్తుల సిద్ధాంతాలకు సారభూతమైన వ్యాఖ్యానం చేశారు. ఆధ్యాత్మిక అంశాలను పద్యాలుగా కూర్చినారు. అయితే భక్తి, తత్వజ్ఞానం ఈ శతకంలోని ప్రధానవస్తువు. దీనిలో విశ్వనాథవారు తమ భక్తిభావనను, ధ్యానంచేసిన విధానాన్ని, తమకనుభూతమైన భగవత్తత్వాన్ని మనోహరంగా వివరించారు. 'శ్రీశైల మల్లికార్జున మహాలింగ' అను మకుటంతో రాయబడింది.

విశ్వనాథవారు సాకార నిరాకార ఉపాసనా విధమైన భక్తిమార్గాన్ని ఆశ్రయించి పరమేశ్వరుని అర్చించినారు భక్తి జ్ఞానాలకుసమానప్రాధాన్యతమిచ్చివాటినిఈ శతకంలోతెలియజేశారు

"ఆవిలజాగ్రదవస్థ యందు స్వప్నావస్థయందు
జీవుని యనుభవ భేదమింతగాఁ జెందియు నొకఁడె
జీవాత్మ పరమాత్మ యట్లె భేదమ్ము చెందియు నొకఁడె
ప్రోవైన తెల్వి శ్రీశైల మల్లికార్జున మహాలింగ!"

దీనిలో శ్రీశైల మల్లికార్జునుని అనిర్వాచ్యమైన పరబ్రహ్మంగా "ప్రోవైన తెల్వి" అను విశేషణం వలన సూచించారు. తెల్వి అంటే జ్ఞానం. ప్రోవైన తెల్వి అంటే అఖండజ్ఞానం. అనగా పరబ్రహ్మం, ఆత్మ – అనాత్మ వివేకాల్ని తెలియజేసే ఉపనిషత్తుల విషయాన్ని విశ్వనాథవారీ పద్యంలో పొందుపరిచారు. శ్రీశైల స్వామియందు పరమాత్మ తత్త్వాన్ని ఆరోపించారు. ఈ విధంగా విశ్వనాథ ఈ శతకంలో తాత్త్వికవిషయం ద్వారా భక్తిని అనేక పద్ధతుల వలన తెలియజేశారు.

శ్రీకాళహస్తీశ్వర శతకం, ధూర్జటి శతకం తర్వాత అంతటి రచనా వైశిష్ట్యం, ప్రాపంచిక విషయాలతో కూడి అనన్య సామాన్య భక్తిభావాలతో వెలువడింది. దీనిలో విశ్వనాథవారి అద్వైత తత్త్వం శివకేశవాభేద భక్తి ప్రధానంగా ప్రకటించబడింది. శ్రీకాళహస్తీశ్వరునిపై ధూర్జటి శతకం ప్రసిద్ధి చెందింది. తర్వాత మరొక శతకం వెలువడితే అది అన్ని విషయాల్లో ప్రత్యేకతలను కలిగి ఉండి, కవి ప్రతిభావంతుడైనపుడే అది ధూర్జటి శతకం చెంతన నిలవగలుగుతుంది.

"కొన్ని జన్మములు దాటితిని మనోమయ కోశంబునందు
నున్న జన్మమిది యింకెన్ని జన్మలకో మరి రెండు
మున్నున్న కోశముల్ దాటి నీవైన మూర్తితో నొక్క
డన్నది యగుట శ్రీకాళహస్తీశ్వరా! మహాదేవ!"[2]

దీనిలో విశ్వనాథవారు పంచకోశాల పరిశీలన చేశారు. శ్రీకాళహస్తీశ్వరుని స్తుతిస్తూ కవి బ్రహ్మైక్యాన్ని పొందాలనే వారి కోరికను వెల్లడిస్తున్నారు. ఇప్పటి వరకు రెండు జన్మలు గడిచాయనీ, ఇది మనోమయ కోశంలోని జన్మమనీ, ఇంకా కొన్ని జన్మలకు ముందున్న రెండు కోశాలు దాటి పరబ్రహ్మాను చేరాలని దీనిలో చెప్పబడింది.

విశ్వనాథవారి శైవేతర శతకాల్లో మొదటిది 'భద్రగిరి శతకం'. దీనిలో పరబ్రహ్మ తత్వమే శ్రీరాముని రూపంగా విశ్వనాథవారు ప్రతిపాదించి తమ అద్వైత భక్తిని ప్రకటించారు. దీనిలో ఎన్నో పద్యాలు ఉపనిషత్తులు, యోగశాస్త్రం, భగవద్గీత, ఇలా అనేక అద్వైత గ్రంథాల్లోని ముఖ్యాంశాలకు వ్యాఖ్యాప్రాయాలుగా వున్నాయి. అనేక పద్యాల్లో శివకేశవా భేదాన్ని ప్రకటించారు. అంతేగాక నుడికారాలకు, లోకోక్తులకు అవకాశం కల్పించారు. చమత్కారం గాని, లోకపరిశీలనం గాని లేని పద్యం లేదిందులో.

రాముడు బ్రహ్మం, కాంతి ప్రవాహం, ఆనందమయం. ఈ ఆనందమయ కాంతి ప్రవాహంలో మునిగి ముముక్షులు తరిస్తారు. రామమయమైన తన్మయత్వాన్ని శతకంలో అనేకచోట్ల ప్రకటించారు.

"వెసఁదెల్గు తెల్గంచు జనము వెట్టిగంతులు వేయుచున్న
దెసమాలు మాజాతికీ వొకండవు తెలుఁగు దైవమవు
కసితీర నుతియింతు నిన్నుఁదెలుగు వక్కణములతోడ
నిసిపోవఁబగలురా భద్రగిరిపుణ్య నిలయ! శ్రీరామ!"[3]

ఈ పద్యంలో అధిక్షేపం, పరిహాసం వున్నాయి. భద్రాద్రి రాముడు తెలుగువారి దేవుడు. ఇది ప్రసిద్ధమైన విషయం. ఇలవేల్పు సాధారణంగా ఒక కుటుంబానికో, ఒక వంశానికో ఉంటుంది. కాని 'దిక్కుమాలిన తెలుగుజాతికి ఒకేఒక దిక్కు రాముడు'. ఒక క్షేత్ర దైవానికి ఒక జాతికి ఇలాంటి సంబంధముండటం అరుదైన విషయం. రామకవిత్వ రసానందం సాక్షాత్తు బ్రహ్మానందమే. ఇది విశ్వనాథవారి రామతత్త్వంతో కూడిన హృదయం.

నందమూర్నిలయ!విశ్వేశ్వరా! మకుటంలో చెప్పిన శతకానికి విశ్వనాథవారు 'కులస్వామి శతకం' అని పేరిడినారు. మిగిలిన శతకాలకంటె దీనికొక విశిష్టత ఉంది. విశ్వనాథవారి స్వగ్రామమైన నందమూరులోని శివుని గూర్చి చెప్పినారు. అంతేగాక ఆ దేవాలయాన్ని తన తండ్రి ప్రతిష్ఠించిందనడమే

కారణం. వారి స్వగ్రామంలోని విశ్వేశ్వరస్వామి కులదైవమగుటచే దీనికి కులస్వామి శతకమని పేరు పెట్టారు.

యోగశాస్త్రాన్ని బట్టి శరీరంలో 72వేల నాడులున్నాయి. వాటిలో ముఖ్యమైంది సుషుమ్ననాడి. ఆ నాడినే సావిత్రి అనీ, సరస్వతి అని కూడా అంటారు. దానిలోనే కుండలినీ శక్తి ఉంది. ఇదే పరాశక్తి. సర్పాకారాన్ని బట్టి దీనికి కుండలినీ శక్తి అని పేరు వచ్చింది. ఈ కుండలినీ శక్తిని జాగృతం చేసినవాడే పునర్జన్మ రహితుడై పరబ్రహ్మాన్ని పొందుతాడు. ఇదంతా యోగశాస్త్రానికి సంబంధించింది. విశ్వనాథవారు కుండలినీశక్తిని శివునికి సమన్వయిస్తూ చెప్పిన పద్యమిది.

"క్రిందినుంచియును బైదాక శ్వాస దీర్ఘికరించి తర
ణేందుచూడామణి! పాముతోకపై నిల్చు చందమునఁ
బొందు వెన్నెముక వెంబడి బినాకంబు పూని యుంటివని
యందు నానందమూర్నిలయ! విశ్వేశ్వరా! కులస్వామి!"[4]

ఉచ్ఛ్వాస నిశ్వాసరూపమైన మంత్రాక్షరాలను ఉచ్చరిస్తూ, వాటికి నియమింపబడ్డ చక్రస్థానాల్లో మనస్సును ఉంచి మంత్రాన్ని జపించడం యోగసాధనలోని ఒక అంశం. ఆ అభ్యాసమే పాము తోకపై నిలబడే రీతి కుండలినీశక్తి ఏర్పడుతుంది. ఇది మోక్షానికి కారణమవుతుంది. కాబట్టి ఆ విధమైన కుండలినీ శక్తి పినాకాన్ని ధరించిన పరమేశ్వరుడని విశ్వనాథవారు వెల్లడించారు.

ఈ విధంగా ఈ శతకాలన్నీ వారి అధ్యాత్మిక ప్రవృత్తికి ఆలవాలాలుగా వున్నాయి. సాహిత్యపరంగాను ఇవి ఔన్నత్యాన్ని కలగజేశాయి. ఈ శతకాల్లో నుడికారం సమృద్ధిగా రాయబడింది. దానితోపాటు విశ్వనాథవారి లోక పరిశీలనం ఈ శతకాల్లో విశేషంగా కనిపిస్తుంది. ఈ శతకాల్లో కొన్ని ఆధ్యాత్మిక విషయాలతో కూడుకొని వున్నాయి.

## పాదసూచికలు

1. శ్రీగిరి శతకం – పద్య సంఖ్య – 16
2. శ్రీకాళహస్తీశ్వర శతకం – పద్యసంఖ్య – 68
3. భద్రగిరి శతకం – పద్య సంఖ్య – 10
4. కులస్వామి శతకం – పద్య సంఖ్య - 21

కావ్యం : **క్రీస్తు చరిత్ర** (పద్య కవిత)

కవి : **గుర్రం జాషువా**

అవార్డు పొందిన సంవత్సరం : **1964**

**కవి జీవిత విశేషాలు :**

పుట్టుకతో దళితుడై
కృషితో కవిశేఖరుడై,
నవయుగ కవి చక్రవర్తియై
తన కవితాయాత్ర విజయ కేతనాన్ని
తెలుగు సాహితీ గగనంలో
ఉవ్వెత్తున ఎగరేసిన విశ్వమానవుడు శ్రీ గుర్రం జాషువా.

1895 సెప్టెంబరు 28 వ తేదీన గుంటూరు జిల్లా వినుకొండలో లింగమ్మ, వీరయ్య దంపతులకు శ్రీజాషువా జన్మించారు. ఆయన తల్లిదండ్రులది వర్ణాంతర వివాహం. ఒక పక్క దారిద్ర్యం, మరోవంక కుల, మత పోరుతో ఆయన బాల్యం, యౌవనం గడిచిపోయింది.

గుంటూరులో 1951 లో శ్రీ జాషువాకు కనకాభిషేకం జరిగినప్పుడు, ఆ సందర్భంగా మాట్లాడుతూ చెప్పిన ఓ విషయం ఆయన ఎంతటి దారిద్ర్యాన్ని అనుభవించారో తెలియజేస్తుంది. తాను బాపట్లలో ట్రైనింగు స్కూలులో చదువుకొనే రోజుల్లో, సెలవులకు ఇంటికి బయల్దేరవలసివచ్చింది. కానీ, బస్సు ఛార్జీలకు డబ్బులేదు. ఎవ్వరినీ చెయ్యిచాపి అడగలేని పరిస్థితి, ఆత్మాభిమానంతో, తనకున్న రెండు జతల బట్టలు, సత్తుకంచం, ఇతరత్రా అన్నీ చెక్కపెట్టెలో సర్దుకుని, కాలినడకన బాపట్ల నుండి వినుకొండకు బయల్దేరారట. నరసరావుపేట చేరేసరికి, పాదాలకు బొబ్బలు ఎక్కి, నడవలేని స్థితిలో ఉంటే తోటివారు కొందరు, చిల్లర పోగుచేసి బస్సు టికెట్కొని వినుకొండ పంపారని, జాషువా ఆ సభలో స్వయంగా చెప్పారు.

తనకు జీవితం ఎన్నో పాఠాలు నేర్పింది అంటూ, తనకు ఇద్దరు గురువులు ఉన్నారని, ఒకరు పేదరికం, మరొకరు కుల మత భేదమని – శ్రీజాషువా అనేవారు. కుల, మత విషయంలో ఎదిరించే శక్తిని తనలో పెంచిందే కానీ, బానిసగా మాత్రం మార్చలేదని ఆయన అంటారు. తాను కవిగా నిలబడటానికి ఎన్ని అవమానాలను, నైరాశ్యాలను ఎదుర్కోవల్సి వచ్చిందో, జాషువా తన ఆత్మకథలో వివరంగా రాశారు.

తన స్వగ్రామం వినుకొండలో ఆనాటి ప్రసిద్ధ కవులతో ఒకసభ జరుగుతోంది. జాషువా కూడా కొన్ని పద్యాలు రాసుకొని, ఒక మిత్రుని సహాయంతో వేదిక మీదకు వెడితే, ఈ అస్పృశ్యుడు సభలో ఎలా జొరబడ్డాడని, అసంతృప్తితో కొందరు కవులు సభ నుండి వెళ్లిపోయారట. నలుగురూ జాషువాను నాలుగు మాటలూ అన్నారట. ఆ సమయంలో జాషువా వ్యధాభరిత హృదయం ఎలా ఉండి ఉంటుందో – మనసున్న వారికెవరికైనా అర్థమౌతుంది.

మరోసారి వెంకటగిరి రాజావారి ఆహ్వానంపై రైలుబండిలో నెల్లూరు వెడుతుంటే, తోటి ప్రయాణికుడైన మరో కవితో పరిచయమై, ఆయన కోరిక మేరకు తన స్వీయ కవితాగానం చేయగా, ముగ్ధుడైన ఆ కవి – జాషువా కవిత్వం అద్భుతంగా ఉందని అంటూ, ఆయన కులం గురించి అడిగి తెలుసుకుని, చివుక్కున అక్కడ్నుంచి లేచి వెళ్లిపోయాడట. ఆ కవిశేఖరుడు.

కళకు కులమతాలున్నాయా? అని జాషువా ప్రశ్నిస్తే –

“నా కవితావధూటి వదనంబు నెగాదిగ జూచి, రూపురే
ఖా కమనీయ వైఖరులు గాంచి భళీభళి, యన్నవాడే”-మీ
దేకుల మన్న ప్రశ్న వెలయించి, చివుక్కున లేచిపోవుచో
బాకున క్రుమ్మినట్లగును పార్థివచంద్ర! వచింప సిగ్గగున్!”

అంటూ వెంకటగిరి రాజా వారికి జాషువా తన ఆవేదన చెప్పుకొన్నాడు.

తన స్వగ్రామంలో టీచర్గా నెలకు మూడు రూపాయల జీతంతో చేరినప్పుడు, హిందూ మతగ్రంథాలు రాస్తున్నాడని తెలిసి, క్రైస్తవపెద్దలు ఆ ఉద్యోగం నుండి తొలగించారని, జాషువా తన ఆత్మకథలో అంటారు.

ఆ తర్వాత టూరింగు మూకీ సినిమాల్లో కథావాచకునిగా, రాజమండ్రి – గౌతమీ తీరాన కోటిలింగాల వద్ద ప్రాథమిక పాఠశాల టీచరుగా, ఆ పిదప స్వచ్ఛంద నిరుద్యోగిగా కులవ్యవస్థ పైనా, దారిద్ర్యం పైనా జాషువా తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. సంఘం గీచిన స్వార్థపు కట్టుబాట్లను అధిగమించడానికి, ఆత్మవిశ్వాసంతో తనకు తానుగా కవిగా, స్వయం ప్రతిభతో, చైతన్య స్ఫూర్తితో నిలిచాడు.

"గవ్వకు సాటిరాని పలుగాకుల మూక లసూయచేతన
న్నె వ్విధి దూరినన్ నను వరించిన శారద లేచి పోవునే?
ఇవ్వసుధాస్థలిం బొడమరే రసలుబ్ధులు? గంట మూనెదన్
రవ్వలు రాల్చెదన్ గరగరల్ పచరించెద నాంధ్ర వాణికిన్"

అని గర్వంగా తన గురించి స్వయంగా చెప్పుకున్నాడు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం 'కళాప్రపూర్ణ', భారత ప్రభుత్వం 'పద్మభూషణ్', 'కేంద్ర సాహిత్య అకాడమీ' వంటి అత్యుత్తమ అవార్డులు ఎన్నో జాషువా అందుకున్నారు. రాష్ట్రమంతటా ఎందరో కవితాభిమానులు ఆయన్ని ఘనంగా సన్మానించారు. ఆయన కాలికి గండపెండేరం తొడిగారు. కనకాభిషేకం చేశారు. తనను తాను విశ్వమానవుడిగా వర్ణిస్తూ 'నిఖిలలోక మెట్లు నిర్ణయించిన నాకు తిరుగులేదు. విశ్వనరుడను నేను' అని జాషువా చాటారు. నవ్వుతూ, ఛలోక్తులు విసురుతూ తన మీద ఎవ్వరైనా ఛలోక్తులు విసిరినా ఆయనెంతో ఆనందించేవారు.

కవిగా నిలబడడానికి ఎన్నో అడ్డంకులు ఎదుర్కోవల్సి వచ్చింది. ఆ సందర్భంగా, తన స్నేహితుడైన శ్రీ దీపాల పిచ్చయ్య శాస్త్రితో కల్సి జంట కవిత్వం రాయాలనుకున్నారు. అయితే, జంటకవులను పేర్లు చక్కగా కలవాలి కదా! ఈయన జాషువా.... ఆయనేమో పిచ్చయ్య.... జాషువా పేరు ముందు పెడితే 'జాషువాపిచ్చి' అవుతుంది. పోనీ, పిచ్చయ్యగారి పేరు ముందు పెడితే 'పిచ్చిజాషువా' అవుతుందని, ఛలోక్తి విసిరి నవ్వించే వారాయన. నిరాశ, నిస్పృహలను చీల్చుకుని నిర్మలమైన మనస్సు నుండే నవ్వు వస్తుందని జాషువా అనేవారు.

మహాకవి విశ్వనాథ సత్యనారాయణ – జాషువా గురించి ప్రస్తావిస్తూ, శ్రీ జాషువా – మధురకవి అనేవారు. ఒకానొక మాధుర్యం ఆయన కవిత్వంలో సరస్వతీదేవి అనుగ్రహం చేత లభించిందని, శ్రీ విశ్వనాథ పేర్కొన్నారు. అయితే, జాషువాకు విశ్వనాథకు బద్ధవైరం ఉందన్న ప్రచారాన్ని కొట్టివేస్తూ, "మేమిద్దరం కలుసుకుంటే ఎప్పుడూ సరగాలాడుకునే వాళ్ళం. మేం మంచి స్నేహితులం"- అని విశ్వనాథ అన్నారు. "అందరు బ్రాహ్మణులు నీలాంటి వాళ్ళయితే, నాకు బ్రాహ్మణులతో విరోధం లేదని" జాషువా అనే వారని, శ్రీ విశ్వనాథ 'జాషువా స్మృత్యంజలి' సందేశంలో పేర్కొన్నారు.

జాషువా కవితా కంఠం విలక్షణమైంది. యావన్మంది ప్రజల సుఖసంతోషాల కోసం, ఎవరూ అవమానాలపాలు కాకూడదన్న లక్ష్యం కోసం జాషువా కవితా హృదయం అహరహం ఆక్రోశించేది. ఆయన కవిత్వం సంస్కరణ భరితంగా ముందుకు సాగింది. ఆయన రచనలు ఫిరదౌసి, గబ్బిలం, ముంతాజ్మహల్ , శ్మశానవాటిక వంటి ఖండకావ్యాలు – ఆ కోవకు చెందినవే.

1910–15 మధ్యకాలంలో బతకలేక బడిపంతులుగా శ్రీజాషువా గడిపారు. ఎన్నో కష్టాలు అనుభవించి సమాజానికి ఎదిరీది ఉభయభాషా ప్రవీణ పట్టాపొందారు. 1915-16 లలో రాజమండ్రి చేరి, మూకీచిత్ర కథావాచకుడిగా, సత్యవోలు గున్నేశ్వరరావుగారి 'చింతామణి' నాటకమండలిలో నాటకకర్తగా, ఆ తర్వాత గుంటూరులోని లూథరన్ చర్చివారి పాఠశాలలో, గుంటూరు జిల్లా బోర్డువారి పాఠశాలలో తెలుగు పండితునిగా పనిచేశారు. 1957-59 లో ఆకాశవాణి మద్రాసు కేంద్రంలో 'spoken word producer' గా, ఆ పిదప శాసనమండలి సభ్యునిగా పనిచేశారు.

1970లో ఆంధ్ర విశ్వకళాపరిషత్తు 'కళాప్రపూర్ణ' బిరుదు ప్రధానం చేసింది. భారత ప్రభుత్వం విద్యభూషణ్తో గౌరవించింది. ఇలా ఆయనకు లభించిన బిరుదులు అనేకం. అందులో ముఖ్యంగా 'కవికోకిల, కవితా విశారద, కవిదిగ్గజ, నవయుగ కవిచక్రవర్తి, విశ్వకవి సామ్రాట్, మధురశ్రీనాథ' అలా ఎన్నో బిరుదులు శ్రీజాషువా అందుకున్నారు.

అంతేకాదు, ఆనాటి ఆస్థానకవి శ్రీచెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి స్వయంగా శ్రీజాషువాకు గండపెండేరం తొడిగి సత్కరించారు. సమకాలీన సారస్వత జగత్తులో సహనశీలిగా, శాంతమూర్తిగా ప్రఖ్యాతిచెందిన శ్రీ జాషువా 1971 జులై 24న మరణించారు. జాషువా విశ్వమానవ సందేశాన్ని, సమతా దృక్పథాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళే ఉద్దేశంతో 'జాషువా ఫౌండేషన్' స్థాపించారు. 1994 సెప్టెంబరు 28 నుండి ఏడాది కాలంపాటు జాషువా శతజయంతి ఉత్సవాలను నిర్వహించారు.

అలాగే, భారతీయ సాహిత్యంలో మానవీయ విలువలు పెంపొందించే లక్ష్యంతో లక్ష రూపాయల నగదు పురస్కారాన్ని, ఆ సంస్థ నెలకొల్పింది. తొలిపురస్కారాన్ని 1995 లో ప్రముఖ మళయాళకవి డా|| ఓ.ఎన్.వి. పకురుప్కు, భారతరాష్ట్రపతి డా|| శంకర్ దయాళ్ శర్మ అందజేశారు. 1996 సెప్టెంబర్ 28న ప్రముఖ బెంగాలీ కవి శ్రీ శంకర్ ఘోష్కు ఈ పురస్కారాన్ని అందజేశారు. 1997 నవంబరులో భారతరాష్ట్రపతి శ్రీ. కె. ఆర్ నారాయణన్, ఉత్తరప్రదేశ్కు చెందిన ప్రముఖ హిందీ కవి శ్రీ కేదార్నాథ్కు అందజేశారు. ఇలా ప్రతి

సంవత్సరం భాషాభేదం లేకుండా ప్రముఖ జాతీయ భాషాకవులలో ఒకరికి జాషువా పురస్కారం అందజేస్తుండడం ముదావహం.

ఈనాటి సంఘుసంస్కర్తలకు జాషువా ఆదర్శపురుషుడు. జాషువా ప్రజాకవి. తెలుగు ప్రజలకవి. ఆయన కవితా కంఠం విలక్షణమైంది. శ్రీ జాషువా అభ్యుదయ కవి. భాషా ఛందస్సులో భావకవి. శ్రీ జాషువా అన్నట్లు 'వడగాల్పు-నాజీవితమైతే, వెన్నెల – నా కవిత్వం' ఇది అక్షరసత్యం. 'సుకవి జీవించు ప్రజల నాల్కలయందు' అనేవారాయన.

నిత్యజీవితంలో కానీ, సాహితీ జీవితంలో కానీ, ఎన్ని కష్టాలు ఎదురైనా ఓటమి ఆయన దరిచేరలేదు. ధీరత్వంతో నిబ్బరంగా ఆయన నిల్చాడు. అదే ఆయన విజయసంకేతం. జాషువా కవితాభిమానులు, ఆయన కవితా పటిమను, ధీరోదాత్తతను ఆదర్శంగా తీసుకుని, ఆయన అడుగుజాడలలో నడుచుకోవడానికి కృషిచేయాలి. అదే ఆ మహనీయునికి నిజమైన కవితా నీరాంజనం.

**రచనలు:**

**ఖండ కావ్యాలు :**

1. ఖండకావ్యం మొదటి భాగం (1930)
2. ఖండకావ్యం రెండో భాగం (1934)
3. ఖండకావ్యం మూడో భాగం
4. ఖండకావ్యం నాలుగో భాగం
5. ఖండకావ్యం ఐదో భాగం
6. ఖండకావ్యం ఆరో భాగం (1962)
7. ఖండకావ్యం ఏడో భాగం (1965)
8. ఫిరదౌసి
9. గబ్బిలము – 2 భాగాలు
10. స్వప్నకథ
11. అనాథ
12. కాందిశీకుడు (1943)

13. బాపూజీ (1948)

14. నేతాజి (1948)

15. స్వయంవరం (1950)

16. ముసాఫరులు (1963)

17. క్రీస్తు చరిత్ర (1963)

18. నా కథ మొదటి భాగం (1953)

    రెండో భాగం (1965)

    మూడో భాగం (1966)

19. ముంతాజ్ మహల్

20. శ్మశానవాటి

21. కొత్త లోకం

22. రాష్ట్రపూజ (1953)

23. నాగార్జున సాగర్ (1966)

**నవల:**

చిన్న నాయకుడు (1948)

**ప్రబంధం:**

శివాజీ (1926)

**వచన రచన :**

కుశలవోపాఖ్యానము

**నాటకాలు :**

1. చిదానంద ప్రభాతము
2. రుక్మిణీ కళ్యాణము
3. ధ్రువ విజయము (1925)
4. వీరబాయి (1926)

5 దావీదు చరిత్ర

6 తెరచాటు (1938)

జాషువా 'ఫిరదౌసి', 'గబ్బిలం', 'శ్మశానవాటి', 'ముంతాజ్మహల్ ', 'కొత్తలోకము', 'కాందిశీకుడు', 'స్వప్నకథ', 'బాపూజీ', 'నేతాజీ, ''స్వయంవరం', 'ముసాఫర్లు', 'క్రీస్తు చరిత్రము' వంటి లఘు కావ్యాలు, ఏడు ఖండకావ్య సంపుటాలు, మూడు 'నా కథ' లూ రచించారు.

ఆధునికాంధ్ర కవిత్వంలో ఖండకావ్య ప్రక్రియ రాయప్రోలుతో పాటుమరించినా, పుష్పించింది మాత్రం జాషువా కవితలోనే! ఖండకావ్య రాసి అఖండ కావ్య స్ఫూర్తిని అందించిన కీర్తి జాషువాకే దక్కింది.

## క్రీస్తు చరిత్ర – అనుశీలన

జాషువాగారి అసంఖ్యాకమైన ఖండకావ్యాల్లో ఇదొకటి. జాషువా అన్ని రకాల వస్తువుల్ని కావ్యాలుగా మలిచాడు. క్రీస్తుచరిత్ర తాను రాయడానికి గల కారణాన్ని వివరిస్తూ –

"క్రీస్తు చరిత్ర కావ్యంగా వ్రాయాలన్న నా చిరకాల వాంఛితం తీరింది. మత గ్రంథాలను అందులో బైబుల్ని ఛందోబద్ధం చేయడం కత్తిమీద సామువంటిది. 'నిరంకుశా: కవయ:' అన్న ఆర్యోక్తి యిక్కడ పొసగదు. తీగమీది నడక, ప్రత్యక్షర ప్రాధాన్యాన్ని పాటించే క్రైస్తవ మిత్రులు, కథకు తప్ప కవనానికట్టే చోటీయరు.... .... .... .... రచనా సౌలభ్యం కోసం అద్భుతాలు, ఉపమానాలు కొన్ని మాత్రమభివర్ణించగలిగాను. తెలుగు బైబిలు భాష నీసడించు హైందవ మిత్రులకు, కళాభిరుచిగల ఆధునిక యువ క్రైస్తవ లోకానికీ కావ్యం రుచిస్తుందనే ధైర్యం నాకుంది"[1] అన్న జాషువాగారి మాటల్నిబట్టి చూస్తే 'క్రీస్తు చరిత్ర' రాయాలన్న కోరిక తనకు చాలా కాలం నుండి ఉందనీ, అయితే మత గ్రంథాలు ఛందోబద్ధంగా చేయడం ఒక విధంగా అలవికాని పనిగా అభిప్రాయపడ్డారు. కావ్యంగా మలచాలంటే కొన్ని కల్పనలు తప్పవనీ అందుకే మత పెద్దలు సహృదయంతో ఆదరిస్తారని వెల్లడించారు.

ఆధునిక కవుల్లో జాషువాకు ప్రత్యేకమైన స్థానముంది. గురజాడ వారికంటె ఒక అడుగు ముందుకు వెళ్ళి నిమ్నజాతుల హృదయవేదనల్ని వెలుగెత్తి చాటాడు. అనితర సాధ్యమైన సామాజిక చైతన్యంకోసం జాషువా కలం ఆరాటపడింది. ఉద్వేగంతో కవితలల్లాడు. ఈనాడు బాగా ప్రచారంలో ఉన్న దళిత కవిత్వానికి ఆనాడే శ్రీకారం చుట్టాడు. కథాకథనంలో, భావ వ్యక్తీకరణలో, జాషువా తనదైన ఒరవడిని సృష్టించాడు. ఆ మహాకవి కలం నుండి జాలువారని అభ్యుదయ భావాలు లేవంటే అతిశయోక్తికాదు.

'క్రీస్తు చరిత్ర' ప్రపంచ ప్రఖ్యాతి చెందిన గాథయే. దాదాపు అన్ని మతాల వారికి ఈ గాథ సుపరిచితమే. ఎంతోమంది సర్వభాషల్లో క్రీస్తు చరిత్రను గ్రంథస్తమొనరించారు. తెలుగులో కూడా ఆ విధంగా

ఎంతోమంది రాశారు. వారిలో 20 వ శతాబ్దిలో జాషువగారు తన పాండితీ వైభవంతో ఖండకావ్యంగా కూర్చినారు. దీనిలో మొత్తం 53 అధ్యాయాలున్నాయి. 'సృష్టి'తో మొదటి అధ్యాయం ప్రారంభమై 'ఆరోహణము' అనే అధ్యాయంతో ముగిసింది.

సృష్టి ఎలా ప్రారంభమయిందో ఈ విధంగా తెలియజేసినాడు.

"మన్ను ముద్దజేసి మనుజుని సృష్టించి
వాని కంఠమందు ప్రాణమూది
వాని ప్రక్కటెమ్ముకతో నారిగల్పించి
నిలిపె వానితోడ నీడ గాగ"

సృష్టికి స్త్రీ పురుషుల జననం కారణంగా, వారిని మొదట సృష్టించడంతో మానవ సృష్టి ప్రారంభమయిందంటున్నాడు. మగవాని పక్కటెముకలో స్త్రీ సృష్టి జరిగిందనడంవలన, పురుషునిలోని సగభాగమే స్త్రీ అని వెల్లడించారు.

సత్యం, అహింస, సహనం, ప్రేమ మొదలైన మహనీయుల భావాలు జాషువాను ఆకర్షించాయి. ఈ భావాలు క్రీస్తువు నందుండటంవల్ల ఈయన చరిత్రను కావ్యంగా మలచదలచుకున్నాడు: "అహింస, క్షమ, ప్రేమ మొదలైన ఉదాత్త భావాల్ని బోధించిన ఏసుక్రీస్తును ప్రేమ తత్త్వంబు రూపించి విశ్వంబులను కౌగిలించిన నిన్ను నే కౌగలింతు" అని క్రీస్తువునందు అత్యంతాభిమానాన్ని వెలిబుచ్చాడు.

జాషువా తన రచనల్లో ఏ మతాన్నీ, ఏ ప్రవక్తనూ నిరసించలేదు. పాక్షిక దృష్టితో గొప్పచేసి పొగడనూలేదు. ఈ దృష్టితోనే ఆయన బుద్ధుని బోధనల్ని, క్రీస్తుతత్త్వాన్ని, బాపూజీ ఆలోచనల్ని సమీక్షించాడు. మతం పేరిట వెర్రితలలు వేసిన ధోరణుల్ని, భగవంతునికి, భక్తునికి మధ్య వెలసిన 'ఏజెంటు'లను వారి దుర్వ్యాఖ్యానాల్ని, పెత్తనాన్ని మాత్రమే ఆయన తీవ్రంగా గర్హించాడు[3]. 'క్రీస్తు చరిత్ర' కావ్యంలో కూడా ఆయన ఈ దృక్పథం వెల్లడి అవుతుంది.

సనాతన ధర్మ శాస్త్రాలకు వక్రభాష్యం చెప్పే శాస్త్రులను, పరిసయులను ఏసుక్రీస్తు అనే సందర్భాల్లో గర్హించాడు. మూలంలో లేకున్నా ఆయా సందర్భాల్లో దుర్వ్యాఖ్యాతలైన వారిని పరుషాలైన విశేషాలను

ఉపయోగించి జాషువా తీవ్రంగా నిరసించాడు. ఏసుక్రీస్తు తమ ఊరిబాలుడని, వడ్లవాడని మర్యాద చూపని పరిసయులను గూర్చి జాషువ చేసిన వ్యాఖ్య ఆయన దృష్టిని తెలియజేస్తుంది.

"దైవంబెవ్వడో! దయ్యమెవ్వడో! వినిర్ధారింపగా లేక నా
నావేదాంత విచిత్ర వాఙ్మయ మనంతంబై జగంబెన్నియో
త్రోవల్ ద్రొక్క గురుబ్రువుల్ బ్రజల యందున్ బిచ్చి సిద్ధాంత వీ
రావేశంబు సృజింప సాగిరి స్వలాభాయత్త చేతస్కులై"[4]

ఏసుక్రీస్తు ప్రజాహిత కార్యాల్ని చేయకున్నా మానవ జన్మకు ఏది అవసరమో తెలియజేస్తున్నాడు. అవసరమైనపుడు అనాథలకు, రోగగ్రస్తులకు స్వస్థత చేకూరుస్తున్నాడు. దీని వలన ప్రభువులకు క్రీస్తువుయెడ కంటగింపు. అధికారుల కుటుంబ సభ్యులకే ఆపదలు వస్తే అపుడు క్రీస్తు విలువ ఏపాటిదో తెలుస్తుంది. అతడెంతటి మహాత్ముడో గుర్తిస్తారు. ప్రధాని కుమారునికి జబ్బుచేసినప్పుడు, దయయుంచి తన కుమారుని బ్రతికింపుమని క్రీస్తు పాదాల మీద పడి వేడుకున్నాడు.

"బ్రతికి యున్నాడు పొమ్ము నీ సుతుడటంచు
ప్రభువు వచియించె నాతండు ప్రముదిత మది
తరలి చనుచుండ మార్గమధ్యంబు నంద
విన్నవించిరి దాసులు ప్రియసుతుండు
స్వస్థత వహించెనంచు నేసమయమందు
వ్యాధి మరలినదని వేళ పరిగణింప
ప్రభువు పల్కిన ఘడియగా వ్యక్తమయ్యె"[5]

ప్రధాని కుమారుని తక్షణమే బ్రతికించినట్లు ఏసుక్రీస్తు దాసులు చెప్పగా విన్నాడు. ఆ విధంగా గలిలయలో అనేక వ్యాధిగ్రస్తుల్ని, కుష్ఠుబాధితుల్ని అనేకమందిని స్వస్థపరిచి, ఈ విషయాన్ని దేశమంతా ప్రకటింప జేశాడు.

మహానుభావులు లోక రక్షకులైనవారు తమ ప్రచారం కోసంగాని, ఇతరుల మెప్పుపొందడానికిగాని తాపత్రయ పడరు. బుద్ధుడు, జైనుడు, ఏసుక్రీస్తు మొదలైన వారాచరించినదిదే. అయితే అనారోగ్యపరమైన

ఆపదలు వస్తే, వాటి నుండి రక్షించే వారు. అదే పద్ధతిలో ఏసుక్రీస్తుకు లోకంలో వచ్చే ప్రచారం, అతీత శక్తులున్నట్లు జనులంతా వేనోళ్ళ కొనియాడుతూ, అందరు అతని భక్తులుగా మారుతున్నారు. ఆ సమయంలో అతని వద్ద మానవాతీత శక్తులేమైనా ఉన్నాయేమోనని తెలుసుకొని రమ్మని యోహాను తన అనుచరుల్ని పంపించాడు. వారు వచ్చినప్పుడు ఏసుక్రీస్తు దీనజనుల్ని చేరదీసి ఆప్యాయతతో స్వస్థత చేకూర్చే విధానం గమనించిన తీరు జాషువా సీస పద్యంలో భావయుక్తంగా చెప్పిన శైలి రమ్యంగా ఉంది.

"బధిరులు వినుచున్నవారు జాత్యంబులు
కన్నార వీక్షించుచున్నవారు
నడయాడుచున్నారు గడుపిచ్చుకుంటులు
సమయుచున్నవి పిశాచము లగములు
రాజయక్ష్మామయగ్రస్తులు శుద్ధులై
పోవుచున్నారు సమ్మోదమంది
ప్రకటింపబడుచున్న దకలంకమగునట్టి
దేవుని వాక్యంబు దీన తతికి"[6]

క్రీస్తుని గనినంతనే చెవిటివాళ్ళు వింటున్నారు. పుట్టు గుడ్డివాళ్ళు చూడగలుగుతున్నారు. కాళ్ళు లేనివాళ్ళు నడుస్తున్నారు. పిశాచాలు కనుమరుగవుతున్నాయి. క్షయవ్యాధిగ్రస్తులు వ్యాధి నయమైపోతున్నది. ఈ విధంగా ఇది అది అనకుండా ఎలాంటి అస్వస్థత ఉన్నా పూర్తి ఆరోగ్యవంతులుగా చేయడం విశేషం. 'వైద్యోనారాయణో హరి:' అనే నానుడి ఉందిగదా! అంటే రోగం నుండి విముక్తుల్ని చేసేవాడు దేవునితో సమానమన్నారు. మనిషికి ముఖ్యమైంది ఆరోగ్యంతో ఉండడం. దీనిని మించింది మరొకటి లేదు. అందుకే శత్రువులను కూడా సహృదయంతో మంచి మార్గంలో పెట్టడానికింతకు మించి మరొకటి లేదని తెలియజేస్తున్నాడు.

రాజులు రాజవంశీయులు అష్టైశ్వర్యాలతో తులతూగుతుంటారు అందుకే రాజభోగ మనుభవిస్తున్నాడంటారు బాగా సంపదలు గలవాణ్ణి దానికి భిన్నంగా సింహాసనం అధిష్టించవలసినవాడు పశువుల కొట్టంలో పవ్వళించాడు ఏసుక్రీస్తు. ఆ సమయంలో మూగజీవుడైన పశువులు కూడా వాటి ఆనందాతిరేకాన్ని వ్యక్తం చేస్తున్నాయట.

"వాలములకుచ్చులూపి యబ్బాలకునకు
స్వాగతం బిచ్చి పశులుత్సాహ పడియె
కోడె దూడలు గజ్జెలల్లాడ పొదుగు
పాలు ద్రావక నొగి చెంగనాలు దీసె"[7]

నిజంగా క్రీస్తు జన్మించిన ప్రదేశంలో పశువులెలా వున్నాయో తెలియదుగాని, జాషువావారి స్వస్థలంలో గల పశువుల విధానాన్ని సహజత్వంతో వర్ణించారు. ఇది పల్లెవాసులకు నిత్యం చూసే సన్నివేశమే. అందుకే తాను దర్శించిన దృశ్యాల్ని పద్యబద్ధం గావించారు జాషువా. అందులో ఈ వర్ణనను అచ్చతెలుగు పదాల పోహళింపుతో కనువిందు చేశారు.

బైబిలు కొత్త నిబంధనములోని ముత్తయి, మార్కులూకా, యోహాను సువార్తల్ని ఆధారం చేసుకుని జాషువా ఏసుక్రీస్తు జీవితానికి, ప్రవచనాలకు సంబంధించిన అంశాల్ని జాషువా పరిపక్వమైన సరళశైలిలో అనువాదం చేశాడు. 'పర్వతము మీది ప్రసంగం'లోని క్రీస్తు ప్రేమతత్వాన్ని ఆవిష్కరించే ఆపద్యం చక్కని తార్కాణం.

"కనికరము నెనరు గల మె
త్తని చిత్తము గల్గువారు దారులు ధరణీ
జన వినుతు లగుచు కనికర
మునకుం గురి యగుదు రఖిల భూచక్రమునన్"[8]

దయ, ప్రేమ గలవారంతా జనులకు మార్గదర్శకులులాంటివారు. కలకాలం ప్రజలచే నుతింపబడతారు అనడం వలన ప్రజలలో అలాంటి భావాల్ని కలగజేయడానికేనని జాషువా అభిప్రాయం.

లోకంలో పిల్లలకు ఆపదలు సంభవిస్తే తల్లడిల్లే వాళ్ళలో ప్రథమ వ్యక్తి తల్లి అని చెప్పవచ్చు. కన్నకడుపు తీపి అందుకు కారణం. అందరి తల్లుల్లాగానే ఏసుక్రీస్తు తల్లి తన కుమారునికి శిలువ వేసినప్పుడు పడిన వేదన స్త్రీ హృదయాన్ని కలచివేసే సన్నివేశమే.

“ముండ్ల కిరీటంబు ముద్దాడె నే తండ్రి
మణికిరీటోజ్జ్వల స్మస్తకమున
కరకు బల్లెపు మొనల్ జరబారెనే తండ్రి
ప్రేమ నిండారు నీ హృదయ కుహరి
కుటిలంపు టుక్కు మేకులు చొచ్చెనే తండ్రి!
చక్కని పాదాంబుజముల యందు
మోయజాలని శిల్వ మోయించిరే తండ్రి!
దివి నేలు నీదు బాహువులచేత
జీవ జల సంతత స్నాన పావనమగు
వదనమున నుమ్మివైచిరే సదయ హృదయ
చావునుం బుట్టువులు లేని దేవునయయొ
చావు పుట్టువుల్ గల నరుల్ జంపినారె”[9]

ప్రభువుల రాజసాన్ని చాటే కిరీటం స్థానంలో ముండ్ల కిరీటం, ప్రేమమయ హృదయంలో బల్లెంగుచ్చడం మొదలైనవి రాక్షస ప్రవృత్తితో చేశారు. అన్నిటికంటే బాధాకరమైంది చావు పుట్టువులు లేని దేవున్ని – చావు పుట్టువులు గల నరులు చంపడం. ఈ పద్యంలోని ప్రతిపాదంలో మాతృమూర్తి అమృత హృదయం ఎలా బాధపడుతుందో జాషువా చక్కగా వర్ణించారు.

ఈ విధంగా క్రీస్తు చరిత్రను కేవలం మత గ్రంథంగా కాక ఒక చక్కని కావ్యంగా మలచినారు. ఆయా సందర్భాల్లో వర్ణించిన విశేషాలు కమనీయ కవితాతత్వంతో కూడి వున్నాయి. వర్ణనలు, పదజాలం తెలుగుదనంతో నిండి వున్నాయి. అందుకే ఇది 1964 లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందింది. తెలుగు సాహిత్యంలో శిల్పవైవిధ్యంలో ప్రత్యేకతను సంతరించుకున్న జాషువా సాహిత్యం కలకాలం తెలుగువారి హృదయాలలో పదిలంగా నిలిచి ఉంటుందని చెప్పవచ్చు.

## పాదసూచికలు

1. క్రీస్తు చరిత్ర – జాషువా – పుట : V
2. క్రీస్తు చరిత్ర – జాషువా – పుట : 1
3. క్రీస్తు ఖండకావ్యం – పుట : 1.
4. క్రీస్తు చరిత్ర – బాల్యము – పుట : 20
5. క్రీస్తు చరిత్ర – జాషువా – ప్రధాని కుమారుని స్వస్థపరచుట – పుట : 36.
6. క్రీస్తు చరిత్ర – జాషువా – యోహాను శిష్యులు – పుట : 46, 47.
7. క్రీస్తు చరిత్ర – జాషువా – క్రీస్తు జననం – పుట : 12
8. క్రీస్తు చరిత్ర – జాషువా – పుట : 39
9. క్రీస్తు చరిత్ర – జాషువా – తల్లిశోకము – పుటలు : 115, 116.

కావ్యం : **మిశ్రమంజరి** (పద్య, గేయ కవిత)

కవి : **రాయప్రోలు సుబ్బారావు**

అవార్డు పొందిన సంవత్సరం : **1965**

**కవి జీవిత విశేషాలు :**

నవ్యకవితా యుగకర్తగా, భావకవితా పితామహులుగా కొనియాడబడిన వారు రాయప్రోలు. ఒకవైపు దేశస్వాతంత్ర్యం కోసం ఉద్యమాలు, మరోవైపు ఆంధ్రులు ప్రత్యేకరాష్ట్రం కోసం ముమ్మరంగా ఉద్యమం కొనసాగిస్తున్న రోజుల్లో దేశభక్తిగీతాలు, రాష్ట్రభిమానం ప్రబోధించే అనేక గీతాలు రచించి రాయప్రోలువారు ఆంధ్రకవితా లోకంలో తనకంటూ ప్రత్యేక ఉనికిని ఏర్పాటు చేసుకున్నారు.

రాయప్రోలు వారి –

"ఏ దేశమేగినా ఎందు కాలిడిన
ఏ పీఠమెక్కినా, ఎవ్వరేమనిన (ఎవ్వరెదురైనా)
పొగడరా నీ తల్లి భూమి భారతిని
నిలుపరా నీ జాతి నిండు గౌరవము"

అనే గేయం నేటికీ అందరినోటా ప్రతిధ్వనిస్తూనే ఉంది. అలాగే –

"సిరులు పొంగిన జీవగడ్డయి
పాలువాఱిన భాగ్యసీమయి
వ్రాలినది యీ భరతఖండము"

అనే జాతీయగీతం ఎంతో ఉద్వేగం కలిగించాయి. ఆంధ్రోద్యమ సమయంలో ఈ గేయాలను దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారు గంభీర ధోరణిలో పఠిస్తూ, సామాన్య ప్రజలను కూడా చైతన్య పూరితుల్ని చేశారు.

ఇలాంటి రాయప్రోలు 1892 మార్చి 17న గుంటూరు జిల్లాలోని గార్లపాడు గ్రామంలో జన్మించారు. 1908లో విద్యార్థిగా ఉండే రోజుల్లోనే అనేక కవితలు, పద్యాలు రాయడం ప్రారంభించారు. కాకినాడలో రఘుపతి వెంకటరత్నం నాయుడుగారి ప్రోత్సాహంతో హైస్కూలు విద్య మెట్రిక్యులేషన్ పూర్తి అయ్యాక, ఉన్నత చదువులకు పోకుండానే, హైద్రాబాద్లో కొమర్రాజు లక్ష్మణరావుగారు ప్రారంభించిన 'ఆంధ్ర విజ్ఞాన

సర్వస్వం' రూపొందించడంలో సహాయ సంపాదకులుగా చేరారు. ఆ తర్వాత విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన 'గీతాంజలి' పలుమార్లు చదివి, స్పందించి, శాంతినికేతనంలో కొంతకాలం ఉండటానికి ముందుగా రవీంద్రుని అనుమతి తీసుకున్నారు. 1915 నుండి 1918 వరకు శాంతినికేతనంలో అనేక మంది పండితుల సాహిత్యాన్ని అధ్యయనం చేశారు.

శాంతినికేతనం నుండి కాశీ వెళ్ళి సుమారు ఏడాది పాటు సంస్కృత పండితుల వద్ద వివిధ శాస్త్రాల అధ్యయనం చేసి విజయవాడ చేరారు. కొంతకాలం తన మేనమామ అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రిగారితో కలిసి ఆశుకవిత్వం, అవధాన ప్రదర్శనల్లో పాల్గొన్నారు. ఆ తర్వాత రాయప్రోలు 38 సంవత్సరాలపాటు రాష్ట్రంలోని వివిధ విద్యాసంస్థల్లోని తెలుగు శాఖల్లో అనేక పదవులు చేపట్టి తెలుగు సాహిత్య వికాసానికి కృషిచేశారు. రాయప్రోలు 1921లో ఉస్మానియాయూనివర్సిటీలోనితెలుగుశాఖలోఅధ్యాపకులుగా, రీడరుగా, ప్రొఫెసరుగా పని చేశారు. వరంగల్లులోని కళాశాలలో ప్రిన్సిపాలుగా, 1956 లో తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో తెలుగు శాఖాధిపతిగా మూడు సంవత్సరాలుపనిచేశారు ఆ తర్వాత 1959లో సికింద్రాబాద్లోని మారేడుపల్లిలో స్థిరపడ్డారు

20వ శతాబ్దిలో వచ్చిన నూతన కవిత్వ పోకడలలో భావకవితాశాఖ ప్రముఖమైంది. వారి భావకవిత్వంలో ప్రధానంగా ప్రకృతి, ప్రణయం, దేశభక్తి, సంఘుసంస్కరణ, స్మృతి వంటి విషయాలు చోటుచేసుకున్నాయి. ఈ శాఖలకు సంబంధించిన కావ్యనిర్మాణంలో భావ కవిత్వానికి ఆద్యుడుగా రాయప్రోలు వారు కీర్తి గడించారు. కనుకనే వీరిని నవ్యకవిత్వానికి యుగరక్తలుగా పేర్కొన్నారు. అయితే కొంతమంది గురజాడను, మరికొంతమంది రాయప్రోలును యుగకర్తలుగా భావిస్తున్నారు. ముఖ్యంగా వీరి అమలిన శృంగార సిద్ధాంతం ఒక నూతనోత్తేజాన్ని, సంచలనాన్ని కల్గించింది.

సాధు, సాత్విక రమణీయ దంపతీ శృంగారమే మానవుణ్ణి ఉదాత్తునిగా చేస్తుందనే తమ కావ్యఖండికల ద్వారా తెలియజేశారు. దీనినే వీరు 'అమలిన శృంగార' తత్త్వంగా తమకావ్యాల్లో ప్రతిపాదించారు. దీనిని శారీరక సంభోగ సంబంధిగా గాక మానసిక సంయోగ సంబంధిగా, స్నేహ సంబంధిగా వారు సంభావించారు. నవ్య సాహిత్య పరిషత్ అధ్యక్షునిగా, ఆంధ్ర పండిత పరిషత్ అధ్యక్షునిగా, రేడియో సలహాసమితి, ఫిలిం సెన్సార్బోర్డు , రాష్ట్ర – కేంద్ర సాహిత్య అకాడమీ సలహాసంఘు సభ్యునిగా రాయప్రోలువారు విశేషసాహితీ సేవలు అందించారు.

తెలుగు సాహితీలోకంలో భావకవిత్వ యుగకర్తగా కీర్తించబడ్డ శ్రీ రాయప్రోలు 1984 జూన్ 30 న తుదిశ్వాస విడిచారు.

## రచనలు :

రాయప్రోలు 'తృణకంకణం', 'స్నేహలతాదేవి', 'మాధురీదర్శనం' మొదలైనఅనేకకావ్యరచనలతో పాటు శంకరాచార్యులవారి'భజగోవిందం', 'సౌందర్యలహరి శ్లోకాన్ని ఆంధ్రీకరించారు వాల్మీకి రామాయణం సుందరకాండనుగేయరూపంలోరమణీయంగారూపొందించారు

ప్రముఖ ఆంగ్లకవి గోల్డ్స్మిత్ రచించిన 'హెర్మిట్' కావ్యాన్ని 'లలిత'గా, టెన్నిసన్ రచించిన 'డోరా' ను 'అనుమతి'గా తెలుగులో పద్యకావ్యాలుగా అనువదించారు. ఉమర్ఖయ్యాం రూబాయిలను పారశీక మూలం నుండి కాకుండా, ఫిట్ జెరాల్డ్ ఆంగ్లానువాదం నుండి ' మధుకలశం' పేరుతో అనువదించారు. ఇంకా 'మిశ్రమంజరి', 'ఆంధ్రావళి', 'జడకుచ్చులు' మొదలైన ఖండకావ్యాలు మనోహరంగా రూపొందించారు. 'మిశ్రమంజరి' ఖండకావ్యానికి 1965 లో కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు లభించింది.

1. లలిత
2. తృణకంకణము
3. కష్టకమల
4. స్నేహలత
5. తెనుగుతోట
6. అనుమతి, 1910
7. స్వప్నకుమారం (ఆరవముద్రణ), 1956
8. ఆంధ్రావళి (ఎమ్. శేషాచలం అండ్ కో), 1972
9. జడకుచ్చులు (ఎమ్. శేషాచలం అండ్ కో). 1972
10. రమ్యాలోకం
11. వనమాల
12. మాధురీ దర్శనం (ద్వితీయ ముద్రణ), 1956
13. కన్నెపాటలు
14. రూప నవనీతం, 1953

15. మిశ్రమంజరి, 1963

16. భజగోవిందం

17. సౌందర్యలహరి

18. సుందరకాండ

## మిశ్రమంజరి-అనుశీలన

రాయప్రోలు వారి సాహితీ సృష్టిలో 'మిశ్రమంజరి' ఒక అపూర్వ కళాఖండం. దీనిలో దాదాపు 53 ఖండికలున్నాయి. ఈ ఖండికల్లో ఆంధ్రరాష్ట్రం, క్షేత్రయ్య, త్యాగయ్య, పోతన, కట్టమంచి మొదలైన కవుల గూర్చియేగాక ఉగాది, నవరాత్రి, సంక్రాంతి మొదలైన పండుగలను గూర్చి కూడా పేర్కొన్నారు. స్త్రీ చిత్రణ, రవీంద్రుడు, తెలుగుతల్లి ఇలా ఎన్నెన్నో విషయాలను గూర్చి రాసిన కవితలున్నాయి. ఈ ఖండికల్లో తెలుగుదనం, తత్త్వచింతన, భగవత్తత్త్వం, స్త్రీతత్త్వ దర్శనం, అమలిన శృంగారం మొదలైన ఎన్నో విషయాలను సమయానుకూలంగా వర్ణించారు.

"కామానికి అతీతమైన ప్రేమకు ప్రాధాన్యమిస్తుంది అమలిన శృంగార సిద్ధాంతం. వైష్ణవ సంప్రదాయంలోని భక్తితత్వంలో ప్రధానమైంది ప్రేమ. వారి దృష్టిలో భక్తికి మూలం ప్రేమ. ప్రేమ లేకపోతే భక్తుడు భగవంతునికి దూరంగానే ఉండిపోతాడనీ, ప్రేమే భక్తునికి, భగవంతునికి మధ్య సాహిత్యాన్ని పెంపొందింపజేస్తుందని వీరి విశ్వాసం"[1].

రాయప్రోలు వారి దృష్టిలో శృంగారం అనేది చాలా విశిష్టమైంది. కేవలం దాంపత్య శృంగారమే కాదనీ, ఏ ఇద్దరు వ్యక్తుల మధ్య ఉన్న అనురాగమయినా శృంగారమేనని వీరి అభిప్రాయం. మనసును వెన్నవలె కరిగించగలిగే ప్రేమభాగ్యాన్ని పొందినవారు ధన్యులని తలంచారు. వీరి అభిప్రాయంలో ప్రేమే బ్రహ్మం.

"కర్మమే బ్రహ్మమని
జ్ఞానమే బ్రహ్మమని
నారు-బ్రహ్మము ప్రేమ
కాదో"[2]

అని చెప్పారు. వేదాధ్యయనంలో 'పూర్ణ' శబ్దాన్ని ప్రేమగా గ్రహించి –

'పూర్ణమద: పూర్ణమిదమ్ పూర్ణాత్ పూర్ణ మధుచ్యతే
పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావశిష్యతే'

అనే శ్లోకాన్ని ఆంధ్రీకరించారు.

"ప్రేమంబది ప్రేమంబది
ప్రేమయందె దీపించెను ప్రేమము
ప్రేమము నుండియె ప్రేమ తెచ్చితిమి
తరుగదు విరుగదు తత్ప్రేమార్థం"[3]

రాయప్రోలు వారు ప్రేమ శబ్దాన్ని గ్రహించిన విధం గమనిస్తే, కేవలం వాచ్యంగా ప్రేమను బ్రహ్మం అనడం కాకుండా దానిని పవిత్రంగా గ్రహించినట్లు తెలుస్తుంది. ప్రేమను భగవద్దత్తమైన సంపదగా, పురాకృత సుకృత ఫలంగా వీరు భావించారు. చరాచర వస్తుజాలంలో వీరు ప్రేమనే దర్శించారు. కనుకనే 'నిజము నేను ప్రేమోన్మాదిని' అని తెలిపారు. ప్రేమ సృష్టి సహజమైందని, ప్రేమ సాధనకు గురువులు అవసరం లేదని వీరంటారు.

ప్రేయసీ ప్రియులుగా భావించబడ్డ పద్మభ్రమరాల సంబంధాన్ని తల్లీబిడ్డల అనుబంధంగా అపూర్వసృష్టి చేసి వారి వాత్సల్యం దృష్టిని మహోన్నతంగా నిరూపించారు.

"తల్లి తామరపూల పాలను
త్రాగుచున్న స్తనంధయాళి కు
లంబు లేచరణించుచున్"[4]

పద్మం చేరదీసిన మమకారంతో, స్తనంధయాళికులాన్ని దగ్గరకు తీస్తే, చెట్లు వాటిని కొట్టడానికి వచ్చిన వారికి సహితం ఆశ్రయ వాత్సల్యం వల్ల నీడనిస్తున్నాయంటారు. తన పొదుగును బాధించినదయినా దూడను ఆవు వాత్సల్యంతో వాకుతుంది. ఈ విధంగా సృష్టి అంతటా వాత్సల్యం గోచరిస్తుందని వీరి ఉద్దేశం.

రాయప్రోలు సామాజిక సమస్యలను అవగాహన చేసుకుని తమ కవిత్వంలో తెలియజేశారు. ఆనాటి రాజకీయ పరిస్థితుల్ని రచించి, సమకాలికుల్లో ఉత్తేజాన్ని కలిగించారు. కుల మతాలను గూర్చి విశాల దృష్టి కనిపిస్తుంది. ఏ కులమైనా, ఏ మతమైనా విద్వేషాన్ని పెంచుకోక సాటి కులాలను, మతాలను గౌరవించడం మంచిదని రాయప్రోలు అభిప్రాయపడ్డారు.

"జ్ఞాతులును జ్ఞాతులను – మతములు
మతములును-రాజులును రాజులు
అసహనముతో అలిగిపెనగిరి
స్నేహదీపము లాఱగన్
కుచ్చితంబో-మచ్చరంబో
అంకురముగా అల్లుకొనె పగ
దాలివలె సుడిగాలి కెపుడో
మండి గృహమును కాల్చదే"[5]

రాజకీయ కుట్రలు, మతాంతర మాత్సర్యాలు విశ్వమానవ ప్రేమను క్షీణింపజేస్తాయి. ఏ మతాన్ని ఆచరించే వారైనా పరమత సహనంతో తోటి మానవుల పట్ల ప్రేమాదరాలను పెంపొందించుకోవాలనేది రాయప్రోలు వారి ఆశయం.

జాతి విద్వేషాలు, కులమత కలహాలు సమాజశ్రేయస్సుకు భంగకరాలు, వాటిని ఆదిలోనే అణచివేయాలి. సమాజ ప్రగతికి ప్రతిబంధకమై మానవత్వాన్ని మంటగలిపే కులమత భేదాలు సంఘాన్ని దహిస్తాయని వారి దృఢాభిప్రాయం.

"కులభేదము – మత విరోధము
పొటమరించెను స్ఫోటకము వలె
ఇరుగు పొరుగుల యిష్టబంధము
తెగెను పురొడి కటకన్"[6]

ఏ కులం అనే ప్రశ్నమాని అందరూ ఏకమై సాగాలన్నదే వారి తపన. ఏ దేశమైనా అభివృద్ధి మార్గంలో వెళ్ళాలంటే జనులంతా ఏకతాటిపై నడవాలి. ఇది అందరి అభిప్రాయం.

రాయప్రోలు వారికి తెలుగు భాష, తెలుగు ప్రజలన్నా ఎంతో అభిమానం. ఆ విషయం ప్రస్తావనకు వచ్చినప్పుడల్లా పరవశంతో పులకించిపోతారు. తెలుగుతల్లి వీరి ఆరాధ్యం. తెలుగు కవులు వీరి అభిమానులు.

ఇంటికి వచ్చిన అతిథికి మర్యాదలు చేసే పద్ధతిలో ఆంధ్రులకు ప్రత్యేకత వుంది. సూర్యోదయాన పొలానికి వెళ్ళి కాయకష్టం చేసి వచ్చిన రామన్నకు కడవతో నీళ్ళుతోడి, ముక్కాలిపీట వేసి చాకింటి ధోవతి తీసి అందించి భార్యగా పరిచర్య చేస్తుంది 'భూదేవి'. పెళ్ళి మాటలకు ఊరి పెద్దలు వచ్చిన సందర్భంలో గృహిణిగా ఆదరించి తగిన మర్యాద చేస్తుంది.

"నిలువు చెంబులతో వేడినీళ్ళు తెచ్చె
అనువు గనిపెట్టి భూదేవి అంతలోనే
కిఱ్ఱు చెప్పులు విడిచి.... కాల్సేలు కడిగి
కూరు చుండిరి వారును కుశల మడిగి
.... .... ....
ఇంట కాచిన కపురము వంటి నెయ్యి
జిడ్డు మీగడ గట్టిన గడ్డ పెరుగు
చవులు తెలిసిన భూదేవి స్వాధుపాక
మే పదార్థమింపితముగా దెవరికేని"[7]

ఇంటికి వచ్చిన వారికి కాళ్ళు కడుక్కోవడానికి నీళ్ళు అందించడం తెలుగువారి మర్యాద. కాళ్ళు కడుక్కొని కూర్చోవడం అలవాటు. కంబళి పరిచి కూర్చోబెట్టడం, స్నానాలకు నీళ్ళు తోడి భోజనాలు ఏర్పాటు చేయడం, అంచు దుప్పట్లు పరిచిన మంచాలు పంచలో కొన్ని, ఆరుబయట వెన్నెల్లో కొన్ని వేసి విశ్రమింప చేయడం వంటి వర్ణనలన్నీ తెలుగువారి గ్రామాలలోని ప్రజల మర్యాదలు.

కొత్తబియ్యం, కొత్త బెల్లం, ముఱ్ఱుపాలు పోసి పొంగలి చేసుకుని పండుగ జరుపుకుంటారు. ఈ మకర సంక్రాంతికి సూర్యుడు ఉత్తరాయణంలో ప్రవేశిస్తాడని, ఆనాడు స్వర్గ ద్వారాలు తెరుస్తారని, విష్ణువు వైకుంఠంలో నిద్రలేస్తాడని ఒక నమ్మకం మన సమాజంలో ప్రచారంలో వుంది. దీన్ని సూచిస్తూ సంక్రాంతికి పెట్టే ముగ్గులలో సహితం మన సంప్రదాయాలు కనిపిస్తాయి. మాఘ మాసాన్ని ఉద్దేశించి ఇటువంటి భావాన్ని ధ్వనింపచేశారు రాయప్రోలు.

"భోగినోములు నోచి నెలతలు
పాల పొంగలి పంచి పెళ్ళిరి
పసుపు కోకల పమిటలాడగ
పడకటిండ్లకు భ్రమయుచున్

..... ..... .....
బంతి మొక్కల చాళ్ళు గొబ్బికి
పసుపు ముద్దలు పెట్టగానే
ఎండలకు తపియించి, వానకు
తడిసి నిలిచిన తరుల కొమ్మల
శీత శుక్ల నిశీధ మందున
శౌరి నిద్దుర లేవగా, పై
కుంఠమున వాకిండ్లు తీయగ
వచ్చినావే మాఘమా"[8]

ఆశ్వయుజ కృష్ణ ద్వితీయ దినాన తలంట్లు, రాత్రి భోజనాల తర్వాత గోరంటాకు చేతులకు పెట్టుకోవడం, సూర్యోదయానికి పూర్వమే వినవచ్చే 'ముదురు, లేత'లనే గోరంట ముచ్చట్లు, వేకువ జామునే లేచి స్నానాదికాలు చేసి, భోజనాలు అయ్యాక తాంబూల సేవనం, తెల్లవారక పూర్వమే ఉయ్యాలలూగే సందడి మొదలైన వర్ణనలు తెలుగు స్త్రీలు జరుపుకునే పండుగలు గుర్తుకు వస్తాయి.

ఈ విధంగా రాయప్రోలు వారు తమ కవితా తేజంతో నవ్యాంధ్ర సాహిత్య వీధుల్ని తేజోవంతం చేశారు. నవకవుల కెందరికో మార్గదర్శకులయ్యారు. తమ కవిత్వ విధానంతో భావ కవిత్వానికి ఒక రూపాన్నిచ్చారు.

## పాదసూచికలు

1. రాయప్రోలు రచనల పరిశీలన – తత్త్వవివేచన; ఎం. లావణ్య సరస్వతి, పుట: 297.
2. మిశ్రమంజరి, పుట : 51
3. ఆముద్రితం.
4. మిశ్రమంజరి, పుట : 92
5. మిశ్రమంజరి, పుటలు : 93, 94
6. మిశ్రమంజరి, పుట : 96
7. మిశ్రమంజరి, పుట : 61
8. మిశ్రమంజరి, పుటలు : 48, 49

కావ్యం : **మహాత్మ కథ (పద్య కవిత)**

కవి : **తుమ్మల సీతారామమూర్తి**

అవార్డు పొందిన సంవత్సరం : **1969**

## కవి జీవిత విశేషాలు :

తుమ్మలసీతారామమూర్తిగారు గుంటూరు జిల్లా కావూరులో 25-12-1901 వ తేదీన జన్మించారు. తల్లిదండ్రులు చెంచమాంబ, నారయ్య. వీరి ద్వితీయ పుత్రుడితడు. ఇతడేకాక ఇంకా నలుగురు సంతానం వారికి. వారిలో మొదటివాడు అంకినీడు. తర్వాత శేషమ్మ. ఆమె తర్వాత ఈ కవిగారు. ఆ తర్వాత మంగమ్మ – వరమ్మలు. ఏసుక్రీస్తు జన్మించిన పవిత్రదినాన మన కవిగారు కూడా పుట్టినారు.

విజయనగర సామ్రాజ్యంలో 'గండికోట'ను పాలించిన పెమ్మసాని తిమ్మభూపాలుని కొలువులో మంత్రిగా, దండనాథుడిగా పేరెన్నిక గన్న 'టీకన్న'గా ప్రసిద్ధుడైన వీరన్న తుమ్మల వారి వంశానికి మూలపురుషుడు. విజయనగర సామ్రాజ్యపతనానంతరం 'టీకన్న' వంశీయులు రాయలసీమను వదిలిపెట్టి కృష్ణా గుంటూరు సీమలకు వలసవచ్చారు. వారు మొదట వ్యాపారంలోనూ, ఆ తర్వాత వ్యవసాయ వృత్తిలోను స్థిరపడ్డారు. టీకన్న వంశంలో మన కవిగారిది --------

రైతు కుటుంబీకుడైన నారయ్యకు చదువులేకపోయినా కొడుకుని చదివించాలన్న అభిప్రాయముంది. అందుకే కొడుకుని ఐదవ సంవత్సరంలో అంటే 1906 లో కావూరిలోని ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు. కావూరు శ్రీరాములుగారు ఇతని మొదటి గురువు. ఆయన దగ్గర ఓనమాల నుండి ఆంధ్ర – గీర్వాణ కోశాలు కొంతవరకు చదువుకున్నాడు. ఆయన దగ్గరే, భారత, భాగవతాలు, అనేక శతకాలు, అమరకోశం, ఆంధ్రనామ సంగ్రహం కొంతవరకు నేర్చుకున్నాడు. వారివద్ద 1906 నుండి 1911 వరకు చదువుసాగింది.

ఆ తర్వాత తండ్రి సలహాపై పెదపూడిలో తన బావగారైన శ్రీజాస్తి సుబ్బయ్య దగ్గర మను-వసు చరిత్రలు, అమరం పూర్తిచేశాడు. పెదపూడి నుండి కావూరు తిరిగి వచ్చాడు. అక్కడ తండ్రికి వ్యవసాయపు పనుల్లో సహకరించాడు. కావూరులో సంస్కృతం చెప్పే పండితులు లేకపోవడంచేత, తండ్రి వద్దన్నా కృష్ణాజిల్లా అంగలూరు వెళ్ళి సంస్కృత పండితులైన దుగ్గిరాల పురుషోత్తం గారి దగ్గర చదివాడు.

దురదృష్టవశాత్తు 1917 లో తండ్రి చనిపోయారు. గృహభారం, వ్యవసాయం కవిగారి మీద పడింది. అప్పటికి ఆయన వయస్సు పదహారు సంవత్సరాలు.

కావూరికి నాలుగైదు మైళ్ళ దూరంలో వున్న చందవోలులో సంస్కృత పండితుడు, 'రామకథామృత కావ్యకర్త' అయిన తాడేపల్లి వేంకటప్పయ్యశాస్త్రిగారి వద్ద కాళిదాసు కావ్యాల్ని బాగా చదువుకున్నాడు.

1924 లో కావూరులో తిలక్ జాతీయ నికేతనం (పాఠశాల) స్థాపించబడింది. వీరు దానిలో 1924 నుండి 1929 వరకూ తెలుగు భాషోపాధ్యాయునిగా పనిచేశారు. 1929 లో కృష్ణాజిల్లా మచిలీపట్నం సమీపంలోని చిట్టిగూడూరులో శ్రీ గుదిమెళ్ళ వరదాచార్యుల అధ్వర్యంలో నడిచే సంస్కృత కళాశాలలో చేరి దువ్వూరి వెంకటరమణశాస్త్రిగారి వద్ద వ్యాకరణాలంకార శాస్త్రాల్ని చదివాడు. 1930లో దుగ్గిరాల హైస్కూల్లో మూడేళ్ళు పనిచేశారు. ఆ పిమ్మట బాపట్లలోని బోర్డు హైస్కూలులో 1930 నుండి 1941 వరకు పనిచేశారు. ఆ తర్వాత నిడుబ్రోలు హైస్కూలులో నాలుగు సంవత్సరాలు పనిచేసి, పదవీవిరమణ చేసేవరకు అంటే 1957 వరకు అప్పికట్ల హైస్కూలులో తెలుగు పండితునిగా పనిచేశారు.

తుమ్మలకు 1927 లో అక్కశేషమ్మ కుమార్తె రాఘవమ్మతో పెళ్ళి అయింది. పెదపూడిలో చిన్నప్పుడు చదువు చెప్పిన జాస్తి సుబ్బయ్యగారి కుమార్తె ఈమె. దురదృష్టవశాత్తు 1930 ఫిబ్రవరిలో భార్య చనిపోయింది. ఈమె వలన సంతానం కలగలేదు. తర్వాత తోటపాలెం వాస్తవ్యులైన అన్నపూర్ణమ్మతో పెళ్ళి జరిగింది. ఈమెకు నలుగురు కుమారులు. ఒక కుమార్తె కలిగారు. శ్రీనివాసమూర్తి, నారాయణ, శ్రీపతి, రాయలు, కల్యాణి. వీరిలో శ్రీనివాసమూర్తి సాహిత్యాభిమానిగా సాహితీ కృషిచేసి తండ్రిగారి సాహిత్యాన్ని వర్గీకరించి 'యుగకవిత'ను, తుమ్మలవారి జీవితం – సాహిత్యం మీద విశ్లేషణాత్మకంగా 'యుగకవి' అనే గ్రంథం రాసి వెలువరించారు.

కవిగారి పదవీ విరమణ తర్వాత కవితా వ్యాసంగంతో గడుపుతూ 21-3-1990 లో తుదిశ్వాస విడిచారు.

**రచనలు:**

**గాంధీ కావ్యాలు :**

ఆత్మకథ, మహాత్మకథ, అమరజ్యోతి, సర్వోదయగానము, గాంధీగానము, మహాత్మాగాంధీ తారావళి.

**రాష్ట్ర కావ్యాలు :**

రాష్ట్రగానము, ఉదయగానము

**ఖండ కావ్యాలు :**

పఙటిగపంట, పెద్దకాపు, శబల, పైరుపంట, సమదర్శి, కదంబకైత, బక్కట్లు, దివ్యజ్యోతి.

**కథా కావ్యాలు :**

ఆత్మార్పణము, ధర్మజ్యోతి

**సామాజిక కావ్యాలు :**

ఎక్కట్లు, సందేశ సప్తశతి.

**స్వీయచరిత్ర కావ్యాలు :**

నేను, నా కథలు, తపస్సిద్ధి.

**వేదాంత కావ్యాలు :**

గీతాదర్శనము, భజగోవిందం, లక్ష్మీనృసింహస్తోత్రము, హనుమాన్ చాలీసా

**నీతి కావ్యాలు :**

తెనుఁగు నీతి, నీతి కుసుమము.

**స్మృతి కావ్యాలు :**

రామకృష్ణ స్మృతి.

శతకాలు:

పురాంతక శతకం, రామశతకం, రామలింగేశ్వర శతకం.

**జంగం కథలు:**

బిల్హాణీయము.

**నాటకాలు:**

గిరిజా పరిణయము, హనుమద్విజయము, మహేంద్ర జననము.

**హరికథలు:**

అన్నదాన మహాత్మ్యము, సాత్రాజితీ పరిణయము, నామదేవ చరిత్రము.

**సన్మానాలు:**

1949 లో నిడుబ్రోలులో-గజరోహణము, గండపెండేరము, కనకాభిషేకం, సువర్ణ కంకణం.

1960 లో అఖిలభారత తెలుగు రచయితల మహాసభ సత్కారం.

1967 లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ విశిష్ట సభ్యత్వ ప్రదానం.

1969 లో కేంద్ర సాహిత్య అకాడమీ బహుమానం.

ఆంధ్ర విశ్వవిద్యాలయం 'కళాప్రపూర్ణ' బిరుదు ప్రదానం 1985 లో నాగార్జున విశ్వవిద్యాలయం 'డి.లిట్' బిరుదుతో సత్కారం

విశాఖపట్నంలో సహస్ర చంద్రదర్శన మహోత్సవం.

నెల్లూరు, అప్పికట్ల, ముక్త్యాల, తెనాలి, గుడివాడ, మద్రాసు, గుంటూరు, విజయవాడ మొదలైన ప్రదేశాల్లో సత్కారం.

1987లో గుంటూరు, విజయవాడ పట్టణాల్లో భారత ఉత్సవాల సందర్భంగా ఘనసన్మానం.

**జయంతి మహోత్సవాలు:**

1952 నుండి పెక్కుచోట్ల

**బిరుదులు:**

ఇతరుల దృష్టిలో 'అభినవ తిక్కన', తన దృష్టిలో 'తెనుఁగు లెంక'.

## మహాత్మ కథ – అనుశీలన:

తుమ్మలవారు సుమారు ముప్పై కృతులు రాసినా దొరికినవి మాత్రం ఇరవైనాలుగు కావ్యాలు. 1930కి పూర్వం ఈయన దాదాపు ఐదు శతకాలు, నాల్గు హరికథలు, రెండు నాటకాలు, ఒక జంగంకథ, ఒక లఘు ప్రబంధం రాసినట్లు తెలుస్తుంది. వాటిలో రాఘవశతకం, రామలింగేశ్వర శతకం, పురాంతక శతకం, నామదేవ చరిత్ర (హరికథ), మహేంద్ర జననం-నాటకం (మేదర కులస్థుల జన్మగాథ), బిల్హణీయం జంగం కథ, అన్నదాన ప్రభావము, గాంధీ తారావళి, చీరాల-పేరాల సత్యాగ్రహ ఘట్టం, రామకృష్ణ స్మృతి (కవిగారి మిత్రుడు గాంధేయవాది) జాతీయ స్ఫూర్తినిచ్చే మరికొన్ని కవితాఖండికలు రాసినట్లు తెలుస్తుంది. అయితే

అవన్నీ రాతప్రతులుగానే వుండిపోయాయి. అందులో కొన్ని చెదల పాలైనట్లు, మరికొన్ని పోయినట్లు చెబుతున్నారు.

తుమ్మలవారి 'మహాత్మకథ' పద్యగద్యాత్మక కావ్యం. దీనికి 1969 లో కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు లభించింది. ఇది స్వతంత్ర కావ్యం. 1919 నుండి 1948 వరకు గాంధీ నాయకత్వంలో జరిగిన జాతీయోద్యమ చరిత్ర ఇది. 1915 కి పూర్వం జాతీయోద్యమానికి పునాదులు వేసిన గోపాలకృష్ణగోఖలే, బాలగంగాధరతిలక్, మోతిలాల్నెహ్రూ, బిపిన్చంద్రపాల్, చిత్తరంజన్దాస్ మొదలగు ప్రముఖుల ప్రస్తావన సూచనప్రాయంగా వుంది. కాని వారు చేపట్టిన కార్యక్రమాలీ కావ్యంలో చెప్పబడలేదు. జాతీయోద్యమానికి గాంధీ నాయకత్వం వహించడం వల్లను, గాంధీ అంటే కవిగారికున్న భక్తిభావం వల్లను 'మహాత్మకథ' అని పేరు పెట్టినారు.

"పలికెడిది గాంధి కథయట
పలికించెడు వారు తెలుగు ప్రజలట"[1]

అంటూ జాతీయోద్యమ నాయకుడైన మహాత్ముని మహత్తర చరిత్రను ఉత్తమ కావ్యంగా తీర్చిదిద్దారు తుమ్మల.

దీనిలో రౌలటు చట్టం, జలియన్వాలాబాగ్ దురంతాలు (1919-20). ఆలీ సోదరుల ఖిలాఫత్ ఉద్యమం (1920), గాంధీ ఆంధ్రదేశ పర్యటన, విదేశీవస్త్రదహనం, పన్నుల నిరాకరణోద్యమం, కోర్టుల బహిష్కరణ, శాసనోల్లంఘనం, చౌరీచౌరా దుండగాలు, సైమన్ కమీషన్ను దేశ ప్రజలు బహిష్కరించటం (1927), బొరోలీరైతు సత్యాగ్రహం (1928), ఉప్పు సత్యాగ్రహం (1930), గాంధీ – ఇర్విన్, లండన్లో రౌండుటేబుల్ సమావేశాలు (1931 – 32), హరిజన సేవ, గ్రామ పరిశ్రమల కార్యక్రమం, గాంధి వ్యష్టి – సమష్టి సత్యాగ్రహం, గాంధీజీ – కాంగ్రెస్ నాయకుల నిర్బంధం, జైళ్ళపాలు, బీహారు భూకంప బాధితులను గాంధీ ఓదార్చటం, క్రిప్సు రాయబారం నేతాజీ పాత్ర, క్విట్ ఇండియా ఉద్యమం (1942), గాంధీజీతోపాటు దేశనాయకుల నిర్బంధం, దేశంలో పెద్దయెత్తున అల్లర్లు, హింసాకాండ చెలరేగుట, క్షామపీడిత వంగదేశం, గాంధీజీ పర్యటన, దేశ విభజన కోసం జిన్నా నాయకత్వాన ముస్లింలు ఉద్యమం తీవ్రతరం చేయటం, నౌకాళీ-బీహారులలో అల్లర్లు – గాంధీజీ పర్యటన, దేశస్వాతంత్ర్య సిద్ధి (1947), దేశవిభజన పాకిస్తాన్ అవతరణ, ఢిల్లీ – కలకత్తాలలో అల్లర్లు, బాపూపర్యటన, బాపూజీహత్య (1948) మొదలైన ముఖ్య ఘట్టాలన్నీ ఈ కావ్యంలో చేర్చబడ్డాయి.

అనేకచోట్ల, వివిధ సమయాల్లో జాతీయ కాంగ్రెస్ సభల్లో చేసిన తీర్మానాలు, నెహ్రూ, పటేలు, రాజేంద్రప్రసాద్, రాజాజీ, ఆచార్య రంగా, ఆంధ్రకేసరి టంగుటూరి, పట్టాభి, సరోజినీనాయుడు, మదనమోహన మాలవ్యా, అబ్దుల్ కలాం, ఆజాద్ వంటి దేశనాయకులు గాంధీజీతోపాటు సత్యాగ్రహంలో పాల్గొనటం – అరెస్టవడం – జైళ్ళపాలు కావడం మొదలైనవి వున్నాయి.

ఆంధ్రాభిమానం గల తుమ్మలవారు పల్నాటి పుల్లరి, చీరాల, పెదనందిపాడు పన్నుల నిరాకరణ, అల్లూరి సీతారామరాజు, పల్నాటి హనుమంత, పర్వతనేని వీరయ్యల త్యాగనిరతి, రాజమండ్రి జెండా ప్లీడరు మొదలైన ఘట్టాలు ప్రత్యేకంగా పేర్కొన్నారు.

ఈ గ్రంథాన్ని గాంధీజీ అనుయాయి – నిస్వార్థ స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ భారత ప్రధాని లాల్బహదూర్ శాస్త్రి గారికి ఆయన మరణానంతరం స్మృతిగా అంకితమిచ్చారు.

ఈ గ్రంథానికి తుమ్మలవారి గురువులు దువ్వూరి వేంకటరమణ శాస్త్రిగారు అవతారిక రాస్తూ "ఇది వీర రసోల్బణము, కరుణ రసాలవాలము ...... మహాత్మకథ రసవంతమయిన రమణీయ కావ్యమ"[2] ని అన్నారు.

ఇది ప్రబంధశైలిలో రచింపబడింది. కృత్యాదిలో ఇష్టదైవాన్ని, ఆంధ్రభారతమాతలను, వాణిని, మాతాపితలను, గురువులను స్తుతిస్తూ, ప్రాచీన – అర్వాచీన కవుల్ని స్మరించుకున్నాడు. ఈ గ్రంథం ఎక్కువగా దేశీయ ఛందస్సులైన కందం, ఆటవెలది, తేటగీతి, సీసం, ద్విపద, మంజరి, మధ్యాక్కఱలలో రచింపబడింది.

ఈ గ్రంథంలో కథాగతి చదివేవాళ్ళకు ఉత్సాహాన్ని కలిగిస్తుంది. ప్రారంభిస్తే మధ్యలో ఆగనీయదు. తర్వాతి కథను తెలుసుకోవాలనే కోరికను కలిగిస్తుంది. వీరరసం ఉరకలెత్తిస్తుంది.

జలియన్ వాలాబాగ్ దురంతం ఆంగ్లేయుల రాక్షస ప్రవృత్తికి నిదర్శనం. ఇది దేశభక్తి గలవారి గుండెల్లో చిచ్చు రగిల్చింది. డయ్యరు క్రౌర్యం చాటేటట్లు వాడిపేడి పదాలతో రచించిన విధం చూస్తే తెలుస్తుంది.

"నిప్పుల్ క్రక్కుచు దూఁకి డయ్యరుచమూనేతృత్వమే పారనే
తప్పన్గానని బాలవృద్ధ శిశుకాంతా రంగమౌ రచ్చపైఁ
గుప్పించెన్ గృపమాలి మృత్యుసఖముల్ ఘోరాగ్ని గోళచ్ఛటల్

తెప్పల్ తెప్పలుగా శవంబుల స్రుగబ్ధిందేలి పర్వెత్తఁగన్"3

వీరి కవిత్వంలో తెలుగుదనం గ్రంథమంతా పరివ్యాప్తమయింది. శైలి గంభీరంగా వున్నా రమణీయంగా వుంది. కవిత్వంలో ప్రసాద గుణంతోపాటు పటుత్వం వుంది. గీతపద్యాలు, కందపద్యాలు వీరికి వెన్నతో పెట్టిన విద్యగా వున్నాయి. ఈ విధంగా మహాత్మకథ సచ్చరిత్ర, సజ్జన గాథలతో నిండింది.

## పాదసూచికలు

1. మహాత్మకథ : తుమ్మల – కృత్యాది – పద్యం 51-8.
2. అవతారిక : మహాత్మకథ – తుమ్మల సీతారామమూర్తి
3. మహాత్మకథ – తుమ్మల సీతారామమూర్తి – పుట : 9

కవితా సంపుటి : **అమృతం కురిసిన రాత్రి** (వచన కవిత)

కవి : **బాలగంగాధర తిలక్**

అవార్డు పొందిన సంవత్సరం : **1970** (మరణానంతరం)

**కవి జీవిత విశేషాలు :**

పశ్చిమగోదావరి జిల్లాలోని తణుకు తాలూకాలో 1921 ఆగష్టు నెలలో మండపాక గ్రామంలో తిలక్ జన్మించారు. ఇతని తండ్రి దేవరకొండ సత్యనారాయణ, తల్లి రామసోదమ్మ. ఇతని తల్లిదండ్రులు సారస్వతాభిలాష కలవారు. రామసోదమ్మ విద్యావంతురాలు కాకపోయినా మహాభారతం, రామాయణం మొదలైన పురాణాలను చదువుతూ కాలం గడిపేది. సత్యనారాయణగారు పాండితీ ప్రకర్ష, దేశభక్తి కలవారు. రాజకీయాల్లో కూడా ప్రవేశం ఉండేది. భారత స్వాతంత్ర్య సమరం పట్ల మిక్కిలి అభిమానం. అందుకే లోకమాన్య బాలగంగాధర తిలక్ పేరు తన ఆరవ సంతానానికి పెట్టుకున్నారు. తిలక్కి తండ్రి అంటే ఎక్కువ గౌరవం, ప్రేమ. తండ్రిగారితో చాలా సన్నిహితంగా మెలిగేవారు. హఠాత్తుగా అతను మరణించడం వల్ల తిలక్ మానసికంగాను, శారీరకంగాను కుంగిపోయారు.

తిలక్కి చిన్నతనం నుంచే విద్యాభ్యాసం అంటే అంత ఎక్కువ శ్రద్ధ ఉన్నట్లు కనిపించదు. స్కూల్ ఫైనల్ వరకు తణుకులోనే చదువుకున్నారు. తరువాత మద్రాసులో ఉన్న లయోలా కాలేజిలో ఇంటర్మీడియేట్లో చేరారు. అక్కడ పూర్తి చేయక విశాఖపట్నంలోని మిసెస్ ఎ.వి.ఎన్. కళాశాలలో తిరిగి చేరారు. అక్కడ కూడా దాన్ని పూర్తి చేయలేదు. సారస్వతాభిలాష, తండ్రిపై గల అతిప్రీతి, అనారోగ్యం కూడా తిలక్గారి విద్యాభ్యాసానికి ఆటంకం కలగజేశాయి. ఇంటర్లోనే విద్యాభ్యాసానికి స్వస్తి చెప్పినా తెలుగులోనూ, ఆంగ్లంలోనూ మంచి పాండిత్యాన్ని సంపాదించారు. వీరు ఆంధ్రదేశంలో చాలా సాహితీ సభల్లో ఉపన్యాసాలిచ్చారు. కవితా పఠనమూ చేశారు.

ఇతను స్నేహశీలి. ఎప్పుడూ స్నేహితులను చిరునవ్వులతో పలకరిస్తూ ఉండేవారు. ఇతని కవిమిత్రులలో పాలగుమ్మి పద్మరాజు, పిలకా గణపతిశాస్త్రి, మల్లవరపు విశ్వేశ్వరరావు, అడవి బాపిరాజు, దేవులపల్లి కృష్ణశాస్త్రి, తాపీ ధర్మారావు, రాయప్రోలు మొదలైనవారున్నారు.

తిలక్ సాహితీ సభల్లో కవిత్వాన్ని గూర్చి ఉపన్యాసాలిస్తూ కవులతో చర్చలు జరుపుతూ ఆధునికాంధ్ర సాహిత్య వికాసానికి ఎంతగానో కృషిచేశారు. 1946 నుండి 1954 వరకు నెర్వస్ బ్రేక్ డౌన్ వచ్చి అనారోగ్యంతో భాధపడ్డారు. చివరకు 1966 జులై ఒకటవ తేదీన వారి 45 సంవత్సరాల వయస్సులోనే మరణించారు.

**రచనలు :**

తిలక్ తన మొట్టమొదటి కథను తనకు 11 సంవత్సరాలు ఉన్నప్పుడు రాశారు. అది 'మాధురి' అనే పత్రికలో ప్రచురింపబడినట్లు చెప్పుకుంటారు. 15 సంవత్సరాలకే పద్యాలను విరివిగా రాశారు. ఇతను కథలు, నాటకాలు, వ్యాసాలు, ఛందోబద్ధ ఖండికలు, గేయాలు మీదనే వచన కవితలు రాసి, వివిధ సాహితీ ప్రక్రియల్లో తనకున్న ప్రవేశాన్ని వ్యక్తం చేశారు.

1961 లో ఏలూరులోని ప్రజా ప్రచురణల సంస్థ వారు తిలక్గారి రెండు కథా సంపుటాల్ని ప్రచురించారు. మొదటిది 'సుందరీ సుబ్బారావు', రెండోది 'ఊరి చివరి ఇల్లు'.

1972 లో విశాలాంధ్ర వారు తిలక్ కథల్ని, కథానికల్ని సేకరించి 'తిలక్ కథలు'గా సంకలనం చేశారు. అందులో 21 కథలున్నాయి. ఇతని ఇతివృత్తాల్లో కడుపేదలు, మధ్య తరగతివాళ్లే మనకు కనిపిస్తారు. తిలక్ 1961 లో 'సుశీల పెళ్లి', 'సుప్తశిల' నాటకాలు రచించారు. 'సుశీల పెళ్ళి' నాటకాన్ని ప్రజాప్రచురణల సంస్థవారు 'సుప్తశిల' విశాలాంధ్రవారు ప్రచురించారు. అతనిలో 'సాలెపురుగు' అనే నాటకాన్ని ప్రజాప్రచురణల సంస్థవారు 'సుప్తశిల'ను విశాలాంధ్రవారు ప్రచురించారు. 1967 లో 'సాలెపురుగు' అనే నాటకాన్ని రాశారు. కాని ఇది అముద్రితం. వీరు నాటికల్ని కూడా రాశారు. 1958 అక్టోబరులో 'సుచిత్ర ప్రణయం', 1960 జనవరిలో 'ఇరుగు పొరుగు' అనే నాటికలు భారతిలో అచ్చయ్యాయి. వీటిని తిరిగి 1967, 1976లలో ప్రథమ, ద్వితీయ ముద్రణలు వేశారు.

1944 జూన్ భారతిలో 'కావ్యసృష్టి', 1963 సాహితిలో 'యుద్ధము - రచయితలు', 1973 ఆంధ్రపత్రికలో 'హేమంత హసంతిక' అనే వ్యాసాల్ని కూడా రచించారు. చివరిది అసంపూర్ణంగానే ప్రచరించబడింది. 1938 లో 45 ఖండికలు ఉన్న కవితల్ని 'ప్రభాతము - సంధ్య'గా ప్రచురించారు. దీనితో అతను 'కవి'గా ఆంధ్ర సాహిత్య లోకానికి పరిచయమైనారు. ఇందులోని ఖండికలు ఎక్కువగా తేటగీతిల్లోను, ఆటవెలదుల్లోను, గేయ రూపంలోను వున్నాయి. 1968 లో విశాలాంధ్రవారు 64 కవితా

ఖండికలు ఉన్న 'అమృతం కురిసిన రాత్రి' అనే సంకలనాన్ని ప్రచురించారు. ఇవి భావాభ్యుదయ భావాలతో కూడుకున్నవి. ఈ సంకలనానికి 1966లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి అవార్డు 1970లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డులు లభించాయి.

## అమృతం కురిసిన రాత్రి-అనుశీలన:

'అమృతం కురిసిన రాత్రి' కవితా సంపుటిలో మొత్తం అసంపూర్తి, అముద్రిత కవితలతో ఇది కలిపి 93 కవితలున్నాయి. ఈ కవితా సంపుటిని మొదట 1968 లో విశాలాంధ్రవారు ప్రచురించారు. మొదట ప్రచురింపబడ్డ దానిలో 64 కవితలున్నాయి. వీటిలో చాలావరకు పత్రికల్లో ప్రచురించబడినవే.

వచన కవితా ప్రక్రియను పరిపుష్టం చేసిన కొద్దిమందిలో తిలక్కు ప్రత్యేక స్థానముంది. ఆనాడు చాలా వరకు పరిపక్వమైన వచనగేయపు శైలికి అతను ఎంతో దోహదం చేశాడు. వచన గేయపు శైలిలో తిలక్ చూపిన కొత్తదనం వల్ల ఆ ప్రక్రియ సంప్రదాయ పద్య కవితాభిమానులను కూడా చాలావరకు వశపరచుకుంది.

కుందుర్తి- ''ఆధునికాంధ్ర కవితా రంగంలో –అంటే శ్రీశ్రీ యుగంలో –తమ రచనలు గ్రంథ రూపంలో రాకపూర్వమే యావదాంధ్రదేశంలో ఉత్తమ కవులుగా లబ్ద ప్రతిష్ఠులైన వారు ముగ్గురున్నారు. వారిలో తిలక్ ఒకడు''[1] అని అన్నారు. ''ఆధునికాంధ్ర కవిత్వ చరిత్రలో శ్రీ తిలక్ ఆగమనమే వసంతాగమనం''[2] అని సోమసుందర్ కితాబు.

వీరందరి అభిప్రాయాల ప్రకారం ఆధునికాంధ్ర సాహిత్యంలో తిలక్ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని తన కవితా విన్యాసాలతో స్థాపించుకున్నాడని తెలుస్తుంది. అంతేకాక భావకవిత్వం చివరి దశలో ఉత్తమమైన భావకవిత్వం రాసిన వారిలో తిలక్ మొదటివాడు గానూ, అభ్యుదయ కవిత్వంలో శ్రీశ్రీ తర్వాత తన విశేష ప్రతిభచే వెలుగొందిన వాడుగానూ కనిపిస్తాడు.

సైనికుడి ఉత్తరం అనే కవితలో –

''ఇక్కడ నేను క్షేమం – అక్కడ నువ్వు కూడా
ముసలి అమ్మా, పాత మంచంకోడూ
మన చిన్నబ్బాయి, చెరువులో కొంగా

.... .... .... ....
దూరంగా ఆల్ప్స్ మీద మంచు దు:ఖంలా కరుగుతోంది
ప్రభాతం సముద్రం మీద వెండి నౌకలా ఊగుతోంది
తిరిగి ఎప్పుడు మన ఊరు వస్తానో"[3]

ఇవి దినదిన గండంగా సాగే బ్రతుకు సైనికులది కనుక, ప్రతి ఉత్తరంలో తన ఆత్మీయుల్ని పలకరించుకోవడంలో ఎంతో అభిమానముంటుంది. తిలక్ రమణీయ దృశ్యాల్ని వర్ణించేటప్పుడు అందమైన భాష ఉపయోగిస్తాడు. ఇది అతని మనోనేత్రం దర్శించిన సుందరమైన భావన. ఆల్ప్స్ పర్వతంపై మంచు దు:ఖంలా కరుగుతోంది. ప్రభాతం సముద్రంపై వెండి నౌకలా ఊగుతోంది" అని చెప్పడంలో కవి పొందిన అనుభూతి సమగ్రమైన ఆకృతిని సంతరించుకొంది. మంచు కరుగుతున్నప్పుడు, దుఖం కలుగుతున్నప్పుడు నీటి బొట్టు జారడం పరిపాటి. వీటి సామ్యంతో తిలక్ మంచుకొండని మనోశిఖరంగా భావించి వాటి రెంటికి, సామ్యాన్నీ తెలియజేశాడు.

'అమృతం కురిసిన రాత్రి' లో మొదటి కవితే, కవిత్వం పట్ల ఆయనకున్న స్పష్టమైన దృక్పథాన్ని తెలుపుతుంది.

"నా కవిత్వం కాదొక తత్వం
మరికాదు మీరనే మనస్తత్వం
..... ..... .....
గాజు కెరటాల వెన్నెల సముద్రాలూ
జాజిపువ్వులు అత్తరు దీపాలూ
.... .... ....
నా అక్షరాలు కన్నీటి జడులలో తడిసే దయాపారావతాలు
నా అక్షరాలు ప్రజాశక్తుల వహించే విజయ ఐరావతాలు
నా అక్షరాలు వెన్నెలలో ఆడుకునే అందమైన ఆడపిల్లలు"[4]

దీనిలో అభ్యుదయ కవిత్వ ఉద్యమ ప్రభావం వచన కవిత్వానికో పట్టం కట్టింది. సమకాలీన కవుల్లాగానే తిలక్ కూడా వచన కవిత్వాన్ని తన అనుభూతులకు సాధనంగా ఎంచుకున్నాడు.

కవిత్వాన్ని లోకం ముందు వుంచేటప్పుడు కవిత్వం పైన మంచిపట్టు, స్పష్టమైన అవగాహన కవికి వుండాలి. తిలక్ అమృతం కురిసిన రాత్రిలో చాలాచోట్ల కవిత్వాన్ని గురించి, కవులను గురించి తన అభిప్రాయాల్ని దాపరికం లేకుండా వెల్లడించాడు. కవిత్వం ఎలా వుండాలో అని చెప్పే ముందు ఎలా వుండరాదో అనే విషయాన్ని కూడా తిలక్ బాగా వివరించాడు. తిలక్ కవితా శైలి ఒక చందనశాల. దానిలో ఎన్నో సుందరమైన చిత్రవిచిత్రాలు. ''గాజు కెరటాల వెన్నెల సముద్రాలూ, జాజిపువ్వుల అత్తరు దిపాలూ, మంత్రలోకపు మణిస్తంభాలూ''[5] వుంటాయి. తిలక్ కవితాశైలి అయిన చెప్పుకున్నట్లే అందమైన ఆడపిల్లలకుండే రూపలావణ్యాలు, నవజవ్వనాలు అతని కవితా శిల్పంలో వున్నాయన్న మాట.

తిలక్ తన అభ్యుదయ దృక్పథంలో భూమ్మీద స్వర్గలోకాన్ని సృష్టించాలనుకోలేదు. దైవాంశ గలవారు సామాన్య మానవుల బాధల్ని గుర్తించి వారిని ఆదరిస్తే చాలనుకున్నాడు. వారి రక్తాన్ని పీల్చి పిప్పి చేయకుంటే మంచిదనుకున్నాడు. అందుకే దైవ 'ప్రార్థన'లో ఈ విధంగా కోరాడు.

''దేవుడా
రక్షించు నా దేశాన్ని
పవిత్రుల నుండి పతివ్రతల నుండి
పెద్దమనుషుల నుండి పెద్ద పులుల నుండి
.... .... ....
ఆకలీ బాధలూ ఆందోళనలూ సమస్యలూ
విరివిగా వున్న విచిత్ర సౌధం మాది
కడుపు నిండుగా ఆహారం గుండెనిండుగా ఆశ్లేషం
బ్రతుకు పొడుగునా స్వతంత్రం
కొంచెం పుణ్యం కించిత్పాపం
కాస్త కన్నీరూ మరికాస్త సంతోషపు తేనీరూ
చాలు మాకు తండ్రీ''[6]

ఇందులో చెప్పినవి వుంటే జీవితాన్ని ప్రాణాలతో కాపాడుకుంటామన్నాడు. సమాజం ఉన్నత స్థితిలో వుండాలని కోరకపోయినా తిండి, బట్టలు మాత్రం తక్కువ లేకుండా వుండే నవ సమాజాన్ని ఆశించాడు. ఇందులో సమసమాజ నిర్మాణంలో అభ్యుదయ భావం కనిపిస్తుంది. దేశం ఎంత గొప్పదైనా, దేశంలోని

బాధామయ జీవుల గాథలు కవి హృదయాన్ని కలచివేశాయి. అందుకే తనలోని చేతనా రాహిత్యాన్ని ఇలా చెప్పాడు 'ఆర్తగీతం'లో –

"నేను చూశాను నిజంగా ఆకలితో అల్లాడి మర్రిచెట్టు
కింద మరణించిన ముసలివాణ్ణి
నేను చూశాను నిజంగా నీరంధ్ర వర్షాన వంతెన క్రింద
నిండు చూలాలు ప్రసవించి మూర్ఛిల్లిన దృశ్యాన్ని
నేను చూశాను నిజంగా తల్లిలేక తండ్రిలేక తిండిలేక
ఏడుస్తూ, ఏడుస్తూ ముంజేతుల కన్నులు తుడుచుకుంటూ
మురికి కాల్వ ప్రక్కన నిద్రించే మూడేళ్ల పసి బాలుణ్ణి
నేను చూశాను నిజంగా క్షయగ్రస్త భార్య యిక బ్రతకదని
డాక్టర్ చెప్పినప్పుడు ప్రచండ వాతూల హతనీపశాఖవలె
గజగజ వణికిపోయిన అరిక్త-అశక్త గుమాస్తని
అయిదారుగురు పిల్లలు గలవాణ్ణి"[7]

బాధాసర్పదష్టుల దయనీయ స్థితిగతుల దృశ్యాల్ని ఈ కవితలో రూపు కట్టించాడు తిలక్. ఆధునిక వచన కవిత్వంలో ఇదొక గొప్ప ఖండిక. సాంస్కృతికపరమైన వైభవంకానీ, శాస్త్రీయ ప్రగతికానీ, మహాప్రవక్తల బోధలుకానీ, రాజ్య వ్యవస్థగానీ ఇవేవీకూడా ఈ విషయంలో సరైన సమాధానాన్ని అందివ్వలేకపోయాయి.

'ముసలివాడు' అనేక కవితలో కరుణరసంతో కూడిన మానవత్వాన్ని ప్రదర్శించాడు. తిలక్ తాను చూసిన ఒక వృద్ధుణ్ణి, జీర్ణదేహుణ్ణి, ఆకలితో అరుస్తున్న వాణ్ణి, మానసిక సంచలనంతో కరుణరసభరితంగా వర్ణించాడు.

"కనుగూడులు నల్లనయి
పెనుమ్రోడులు చల్లనయి
కీలు కీలుగా బాధగా
నాడు నాడులు లాగగా
.... .... ....
పెదవి సందుల వెగటు నవ్వును బిగబట్టి

కర్రనానుకు సాగిపోయే

ఎముకల గూడుని అరిగిపోయిన జోడుని

ముసలివాణ్ణి నాయనలారా ముసలివాణ్ణి"[8]

ఇందులో ముసలివాడి ఆర్తనాదంతో పాటు తిలక్ ఆర్ద్ర హృదయం కూడా తెలుస్తుంది. దానిని చదివిన హృదయమున్న మనిషి కళ్ళుచెమ్మగిల్లక మానవు. ముసలివాడి దీనావస్థను వివరిస్తూ భవిష్యత్తు ఈ నాడు అతనికి గుండెలో మెదిలే పీడకల అన్నాడు. అతని ఒయ్యారపు భార్య విధి రాసిన వెర్రిచిత్రంలాగా, ఎండిపోయిన ఏటి గట్టులాగా నడుము నొప్పి తనకు మిగిలిన శక్తిగా పక్షవాతంతో కూడుకున్న భయమే భవిష్యత్తులో ఆశకాగా కదలలేక చావుని వెతుక్కుంటూ మెతుకులు సైతం తినలేకుండా వుందంటాడు. అతని మనసులోని బాధనంతా ఒకచోట పోగుచేసి మనకీ గేయంలో కవి అందించాడు. దీనిలో తిలక్ హృదయం ఎలా కరిగిందో వారి బాధలకు ఎలా స్పందించిందో తెలుసుకోవచ్చు.

## పాదసూచికలు

1. మావాడు మహాగట్టివాడు : అమృతం కురిసిన రాత్రి – పుట : 1.
2. తిలక్ కవితా దర్శనం – స్రవంతి – జూన్ 1973, పుట : 24.
3. అమృతం కురిసిన రాత్రి – పుట : 21.
4. – పైది – పుట : 1.
5. – పైది –
6. – పైది – పుట : 92.
7. – పైది – పుట : 44.
8. – పైది – పుట : 18.

కవి సంపుటి : **ఖడ్గ సృష్టి** (వచన కవిత)

కవి : **శ్రీశ్రీ**

అవార్డు పొందిన సంవత్సరం : **1972**

## కవి జీవిత విశేషాలు :

ఆధునిక ఆంధ్ర సాహిత్యంలో అభ్యుదయ యుగానికి నాంది ప్రస్తావన చేసిన మహాకవి శ్రీశ్రీ. శ్రీరంగం శ్రీనివాసరావు ఇతని పూర్తి పేరు. కవిత్వంలో నూతన శకానికి ఆయన ఆద్యుడు. 1910 జనవరి 2 న విశాఖపట్నంలో ఆయన జన్మించారు. తల్లి శ్రీమతి అప్పనకొండ, తండ్రి శ్రీ శ్రీరంగం వేంకట రమణయ్య. తండ్రిగారిది అధ్యాపక వృత్తి. శ్రీశ్రీకి ఒకటిన్నర సంవత్సరాల వయస్సులోనే తల్లి మరణించింది. బాల్యంలో తాను ఒంటరిగా గడిపానని శ్రీశ్రీ పేర్కొన్నారు. అందుకే ప్రేమంటే ఒక అపనమ్మకం తన మనస్సులో చోటు చేసుకుందని ఆయన అన్నారు. అతి చిన్న వయస్సు నుంచే శ్రీశ్రీ పద్యాలు రాస్తుండేవారు. చిన్నతనంలో 'జగన్మిత్ర' అనే నాటక సమాజం వారి ప్రదర్శనలలో బాలనటుడిగా వేషాలు వేశారాయన.

చిన్నతనంలోనే 'స్వశక్తి' అనే పత్రికకు తాను రాసిన పద్యాలు పంపితే ప్రచురితమయ్యాయి. 'గోకులాయి', 'వీరసింహం', 'విజయసింహం' లాంటి రచనలు 17 సంవత్సరాలైనా నిండక మునుపే రాశారు. 1929 నాటికి శ్రీమతి వేంకట రమణమ్మతో వివాహం జరిగింది. ఆనాటి రోజుల్లో తనపై ప్రభావం చూపిన ఆంధ్రకవులు శ్రీ రాయప్రోలు. శ్రీ విశ్వనాథ, శ్రీ దేవులపల్లి అని శ్రీశ్రీ పేర్కొన్నారు. 1926 లో కవితా సమితిని స్థాపించి, సాహితీ ప్రసంగాలు నిర్వహించారాయన. శ్రీశ్రీ రచించిన కవితా ఖండిక 'ప్రభవ' 1928లో ముద్రితమైంది.

మద్రాసు క్రిష్టియన్ కళాశాలలో 1931 లో బి.ఏ. డిగ్రీ పూర్తిచేసి నిరుద్యోగ పట్టభద్రుడిగా రోజులు గడపక బీదరికం అనుభవించానని, జీవితాన్ని కవిత్వంలోనే వడబోస్తూ, తెగిన గాలిపటంలా గడిపానని శ్రీశ్రీ అనేవారు. 1936 లో 'వీణ' పత్రిక సంపాదకవర్గంలో కొంతకాలం పనిచేశారు. అయితే 1938 లో 'ఆంధ్రప్రదేశ్'లో సహాయ సంపాదకునిగా పనిచేశారు. 'శ్రీశ్రీ' తన జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా, కవితా వ్యాసంగం మాత్రం వదలలేదు. ఆనాటి రోజుల్లో అధికంగా వాడుకలో ఉన్న సాంప్రదాయ, భావకవితా ధోరణులు ఆకర్షించిన వాడైనా, కొన్ని కొత్త ధోరణులు తన కవితల్లో శ్రీశ్రీ ప్రదర్శించేవారని, ప్రముఖ కవులు మల్లంపల్లి సోమశేఖరశర్మ తదితరులు పేర్కొన్నారు.

శ్రీశ్రీ రాసిన 'మహాప్రస్థానం' అఖిలాంధ్ర కీర్తి తెచ్చి పెట్టింది. ఆంధ్ర సాహిత్య చరిత్రలో ఒక కొత్త మలుపును సృష్టించిన నవ్య సాహిత్య పరిషత్తును 1936 లో ప్రారంభించడంలో శ్రీశ్రీ కూడా ప్రముఖ పాత్ర వహించారు. అయితే, 1937 లో తన ఆప్తమిత్రుడు కొంపెల్లి జనార్దనరావు మరణించడంతో తీవ్ర విచారాన్ని, దు:ఖాన్ని అనుభవించానని శ్రీశ్రీ రాశారు. చిన్నతనంలోనే తల్లి, సవతి తల్లి, ఆప్తమిత్రుడు, ఆ పిదప భార్య ఇలా అందరూ ఒకరి తర్వాత ఒకరు మరణించడంతో జీవితంలో ఏదో తీర్చలేని వెలితిలో బాధకు గురైనారాయన.

1942 లో ఆకాశవాణిలో, 1943 ప్రాంతంలో సైన్యంలో, ఆ తర్వాత నాటక సమాజంలో పనిచేశారు. అభ్యుదయ రచయితల సంఘం స్థాపనలో, విప్లవ రచయితల సంఘంలో శ్రీశ్రీ ప్రముఖ పాత్ర వహించారు.

1948 లో సినీరంగంలో ప్రవేశించారు. దీంతో ఆర్థికంగా కొంత నిలదొక్కుకున్నారాయన. 'చెవిలో పువ్వు' లాంటి చలన చిత్రాల నిర్మాణం చేపట్టారు కూడా. 1953లో మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా, 1957లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సభ్యునిగా పనిచేశారు. రాజ్యలక్ష్మి ఫౌండేషన్ వారి తొలి సాహితీ పురస్కారం శ్రీశ్రీకే దక్కింది. 1966 లో సోవియట్ లాండ్ నెహ్రూ అవార్డు పొందారు. ధనిక స్వామ్య దురాశా పిశాచికి బలియై అల్లాడుతున్న పేదల వాణిని వినిపింపజేసిన విప్లవ కవి శ్రీశ్రీ.

శ్రీశ్రీ తెలుగులో వినూత్న కవితా ప్రయోగశీలిగా, అభ్యుదయ కవితా మార్గ ప్రవర్తకుడిగా, భావకవితా యుగంలో, భాషలో, వస్తువులో, ఛందస్సులో, కొత్తపోకడలను సృష్టించిన సత్కవిగా, తెలుగు సాహితీ చిత్రపటంలో విశేష ఖ్యాతి నార్జించారు. 'మహాప్రస్థానం', 'మరో ప్రపంచం', 'చరమరాత్రి' 'ఖడ్గసృష్టి', 'అనంతం' లాంటి రచనలు శ్రీశ్రీ ప్రతిభకు, పాండిత్యానికి ప్రతీకలుగా నిలుస్తాయి. సమత్వం, మానవత్వం, స్వాతంత్ర్యం ఆయన కవితా ఉద్యమ లక్ష్యాలు. 1970 లో కాకినాడలో నిర్వహించిన శ్రీశ్రీ షష్ఠిపూర్తి సందర్భంగా, ఆయన రచనలన్నీ ఆరు సంపుటాలుగా ప్రచురించారు. సమ సమాజ సంస్థాపన ప్రవక్తగా కీర్తి సాధించిన శ్రీశ్రీ అనారోగ్యంతో జూన్ 15, 1983 లో మృతిచెందినా, సాహితీ జగత్తులో ఆయన రచనలు అజరామరంగా దర్శనమిస్తున్నాయి.

**రచనలు:**

1. ప్రభవ, 1928
2. వారం వారం, 1946
3. సంపెంగ తోట (ఛెహోవ్ రాసిన చెర్రీ ఆర్చర్డ్కు అనువాదం), 1947
4. మహాప్రస్థానం, 1950
5. అమ్మ (కారల్ చెపెక్ రాసిన మదర్ అనే నాటకానికి అనువాదం), 1952
6. మేమే, 1954
7. మరో ప్రపంచం (రేడియో నాటికలు), 1956
8. త్రీ ఛీర్స్ ఫర్ మ్యాన్, 1956
9. చరమరాత్రి (కథలు), 1957
10. మానవుడి పాట్లు (మైఖేల్ షాలకోవ్ నవలకు అనువాదం), 1958
11. సౌదామిని (పురిపండా అప్పలస్వామి కవితలకు ఆంగ్లానువాదం), 1958
12. గురజాడ, 1959
13. మూడు యాభైలు, 1966
14. ఖడ్గసృష్టి, 1966
15. వ్యూలు రివ్యూలు, 1969
16. శ్రీశ్రీ సాహిత్యం (5 సంపుటాలు, షష్టిపూర్తి సన్మానసంఘం), 1970
17. శ్రీశ్రీస్ మిసెలనీ (ఇంగ్లీషు రచనలు), 1970
18. రెక్క విప్పిన రివల్యూషన్ (ద బిగినింగ్ ఆఫ్ ద ఎన్డ్కు అనువాదం), 1971
19. వ్యాసక్రీడలు, 1973
20. మరో మూడు యాభైలు, 1974
21. చైనాయానం, 1980
22. మరో ప్రస్థానం, 1980
23. మహాప్రస్థానం (శ్రీశ్రీ సొంత దస్తూరిలో, గొంతులో), 1981
24. పాడవోయి భారతీయుడా!, 1983
25. న్యూ ఫ్రాంటియర్? 1983

26. ప్ర.జ., 1980

శ్రీశ్రీ రచనా సర్వస్వాన్ని విరసం 20 సంపుటాలుగా ప్రచురించింది.

## ఖడ్గసృష్టి – అనుశీలన:

తెలుగు సాహిత్యంలో భావ కవిత్వోద్యమం తర్వాత అభ్యుదయం కవిత్వం మహోద్యమంగా వచ్చింది. అభ్యుదయ కవిత్వోద్యమం భావకవిత్వం లాగా కాకుండా ప్రత్యేకంగా ఒక అంశానికి పరిమితమై కొనసాగింది. మార్క్స్ సిద్ధాంతాల్ని ప్రతిపాదిస్తూ, కమ్యూనిస్టు దృక్పథంతో నవసమాజ పునర్నిర్మాణమే ప్రధాన ధ్యేయంగా అభ్యుదయ కవిత్వం వెలువడింది. కనుకనే భావ కవిత్వంలో లాగా అభ్యుదయ కవిత్వంలో కవికి స్వేచ్ఛ లేకపోయింది. ఆకలీ, బాధలూ, పీడిత – తాడిత ప్రజానీకం యొక్క శ్రేయస్సు కోసం ఉద్యమించింది. వారి చుట్టూ ఉన్న సామాజిక పరిస్థితుల్ని, కులమత వైషమ్యాల్ని, మానవ జీవితాల్ని వివరించి, ఊరట కలిగించడానికి తమ కవిత్వాన్ని సాధనంగా వాడుకున్నారు అభ్యుదయ కవులు.

“అభ్యుదయ కవిత్వం ముఖ్యంగా పెట్టుబడిదారీ వ్యవస్థపైనా, బూర్జువా విధానంపైనా, పాలకులు ప్రజల్ని పీడించే పద్ధతిపైనా ధ్వజమెత్తిన కవిత్వోద్యమం. అంతేకాక వర్గ సంఘర్షణని, విప్లవ ప్రబోధాన్ని, వీరగాథా కథనాన్ని, సమసమాజ నిర్మాణాన్ని, మానవతావాదాన్ని ఇతివృత్తాలుగా స్వీకరించి వాటినన్నిటిని దృష్టిలో ఉంచుకుని వాటి సాధనకై పాటుపడింది”[1] అని అభ్యుదయ కవిత్వ దృక్పథాన్ని గురించి యస్వీ.డి చంద్రశేఖర్గారు  వివరించారు.

అభ్యుదయ కవిత్వంలో ప్రయోగవాదులుగా పేర్కొనదగినవారు శ్రీశ్రీ, శిష్ట్లా, పురిపండా, వతాభి మొదలైనవారు. శ్రీశ్రీ ఆ ప్రయోగానికి ఒక నిర్దిష్టక్రమాన్ని, కొన్ని మౌలిక సూత్రాల్ని నిబంధించి అభ్యుదయ కవిత్వం ఉద్యమానికి మూలవిరాట్టయ్యాడు. శైలీ విషయంలో కూడా అభ్యుదయ కవిత్వానికి ఒక ప్రత్యేకత సమకూర్చాడు. మానవతావాద దృక్పథంతో, మార్క్స్ ప్రభావంతో శ్రీశ్రీ అభ్యుదయ కవిత్వానికి గట్టి పునాదు లేర్పరిచాడు. అభ్యుదయ కవిత్వం ఆవేశంతో, విప్లవ పంథాతో కొనసాగడానికి మార్గదర్శకుడయ్యాడు.

పూర్తి అభ్యుదయ దృక్పథంతో శ్రీశ్రీ రచనలుగా ‘మహాప్రస్థానం’, ‘ఖడ్గసృష్టి,’ ‘లిమరిక్కులు’, ‘మరోప్రస్థానం’, అనే వాటిని చెప్పవచ్చు.

1940 – 1945 మధ్యకాలంలో రాసిన కవితలన్నీ 1966 లో ముద్రించారు. ఆ కవితా సంపుటియే 'ఖడ్గసృష్టి'. దీనిలో 51 కవితలున్నాయి, అందులో 29 సొంత కవితలు కాగా, మిగతాది వివిధ దేశ-విదేశి భాషల అనువాద కవితలున్నాయి. దీనికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుతో పాటు, సోవియట్ లాండ్ నెహ్రూ అవార్డు కూడా లభించింది.

దీన్ని గురించి బూదరాజు రాధాకృష్ణగారు –

"సంపుటిని సరిగ్గా సంకలనం చేయలేదు, రచనలు కాలక్రమానుసారంగా లేవు. ఇది శ్రీశ్రీకి కమ్యూనిజంలో ఉన్న నిబద్ధతకు అద్దం పడ్తుందేగాని, అక్కడక్కడ తప్ప మహాప్రస్థాన గీతాలతో పోలిస్తే దీని కవితా స్థాయి చాలా తక్కువ. ఈ రచనల నాటికి అతడి భాష సులభీకృతమయింది. చందోధికారం పరాకాష్ఠకు చేరుకొంది. అతడనేక భావాలు బండగా వ్యక్తీకరించాడు"[2] అని చెప్పడాన్ని బట్టి చూస్తే అన్ని విధాలా మహాప్రస్థానంతో తక్కువస్థాయి గలదని తెలుస్తుంది.

కమ్యూనిజం భావాలకు విప్లవ విధానాలకు ప్రతీకయైన శ్రీశ్రీ తన కావ్యాల్లో వాటికే ప్రాధాన్యమిచ్చాడు. ఈ కవితల్ని కమ్యూనిస్టు విప్లవ కార్యకర్తలు వారికవసరమైన అనేక సందర్భాలో ఉదాహరిస్తుంటారు. మొదటి కవిత ఖడ్గసృష్టిలో ఈ ఛాయలు కనిపిస్తాయి.

"అహింస ఒక ఆశయమే కాని
ఆయుధం ఎప్పుడూ కాదు
ఆశయం సాధించాలంటే
ఆయుధం అవసరమే మరి
    ఆశయం ఉండడం మంచిదేకాని
    అన్ని ఆశయాలు మంచివికావు
    ఆశయాలు సంఘర్షించే వేళ
    ఆయుధం అలీనం కాదు
అందుకే అంటున్నాను నేను
అందుకో ఆయుధం అని
... ..... ..... ..... .....

దీనిలో అవినీతి, అన్యాయం నశించాలంటే ఆయుధమే సరియైన సమాధానమని, కుళ్ళిపోతున్న సమాజ వృక్షాన్ని సమూలచ్ఛేదం చెయ్యడానికి ఖడ్గం అవసరమని తెలియజేశాడు. అంతేగాక ఆ ఖడ్గాన్ని

నల్లబజారు గుండెల్లో దించాలని, అదే సమాన ధర్మాన్ని స్థాపిస్తుందనీ, నవీన మార్గాన్ని చూపిస్తుందని ఎలుగెత్తి చాటాడు.

ప్రాచీన కవులు చంద్రుణ్ణి అనేక విధాలుగా వర్ణించారు. అందులో ఎక్కువ భాగం నాయికా నాయకుల శృంగారానికి సంబంధించి వర్ణించారు. అదే చంద్రుణ్ణి సామాన్య మానవుల స్థితిగతులు, అసమానతలు, సమాజంలోని ఆరాచకాలు, అన్యాయాలు ఎలుగెత్తి చాటుతూ ప్రారంభంలోనే 'కరచ్చంద్రిక' గేయంలో ప్రశ్నించడం ఎంతో వైవిధ్యం భరితంగా వుంది.

నవీన విశ్వవిద్యాలయాల్లో
పురాణ కవిత్వంలాగా
... ... ... ... .... ... .... ....
ఇలా వచ్చేవేం వెన్నెలా?
ఎలా వర్ణించను నిన్ను?
మహా కవులు లోగడ చెప్పిందే
మళ్ళీ మళ్ళీ చెప్పాలా"[3]

అని చెప్పిన దానిలో, ప్రాచీన ఆధునిక కాలాల్లో వున్న భావాలకు పూర్తి వైరుధ్యముంది. కనుక ఏ విషయంలోనూ సామ్యం పొసగదని వెల్లడిస్తున్నాడు.

చంద్రునిలో కూడా సమానత్వాన్ని చూపుతూ –

"సముద్రం మీద అరణ్యం మీదా
సమానంగా ప్రకాశించే సౌందర్యాభిరామా"[4]

అని జనసంచారంలేని అరణ్యం – సముద్రం మీద ఒకేరకంగా తన వెలుగును ప్రసరించడం వెనుక, దారి తప్పిన జనాలకు దారి చూపించి తమ గమ్యాన్ని చేరేటట్లు చేస్తున్నాడు. అంధకారం నుండి వెలుగులోకి వెళ్ళడం బాధల నుండి సుఖసంతోషాలను పొందేటట్లు చేయడమవుతుంది.

మన పురాణగాథలను బట్టి చంద్రుడు లక్ష్మీదేవి సహోదరులు కనుక, భూమిని తల్లిగాను, భూమి సోదరుడైన చంద్రుణ్ణి మామగాను తలుస్తున్నారు. కనుకనే చందమామగా వ్యవహారం రూఢి అయింది. అందుకే –

"ఎలాగైనా నువ్వు మాకు

ఏక రక్తం బంధువుడిని

నీతో కాకపోతే ఎవరితో

మా ఘోషలు చెప్పకోవాలి?

..... ..... ..... ..... ..... .....

ఇదిగో మాట ఈ ప్రపంచంలో

ఇంకా ఎందరో అభాగ్యులున్నారు

పలకరించు వాళ్ళను చల్లగా

..... ..... ..... ..... ..... .....

వ్యాధిగ్రస్తుల పాలిపోయిన కపోలాలను

జాలిగా స్పృశించడం మరచిపోకు

జైళ్ళలో వున్నారు కొందరు

వాళ్ళని ఓదార్చక తప్పదు సుమా

..... ..... ..... ..... ..... .....

మురికి గుడిసెల్లో నివసించె

పరమ దరిద్రుల నుదుటి మీద

ఏ కన్నంలోంచో జాగా చేసుకొని

ఎలాగైనా పరామర్శ చేస్తావు కదూ? "[5]

చంద్రుడు చల్లని కిరణాల్ని ప్రసరింపచేస్తాడు కనుక, అది అందరికి ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. అంటే అన్ని వర్గాలవారికి మంచి చేసే హృదయం గలవానిగా వర్ణిస్తున్నాడు. కనుకనే అభాగ్యులు, వ్యాధిగ్రస్తులు, జైలు జీవితం గడిపేవాళ్ళు. కటిక దరిద్ర్యాన్ని అనుభవించే గుడిసెవాసులు మొదలైనవారిని వారి బాధలు తీరేటట్లు, సంతోషాన్ని పొందేటట్లు చేయమని వేడుకొంటున్నాడు. సాంప్రదాయ కవులు వర్ణించిన రీతిని ఊసెత్తక, శ్రీశ్రీ తనదైన శైలిలో తాను ఎవరి గురించి అయితే పరితపిస్తుంటాడో అలాంటివాళ్ళనే పేర్కొనడం సముచితంగా ఉంది. అభ్యుదయ కవుల్లో నాటి నుండి నేటివరకు ఏ ఒక్కరు ఈవిధమైన వర్ణన చేయలేదు. అది ఒక్క శ్రీశ్రీకే తగింది అనిపించే విధంగా వర్ణించినాడు.

ఈ కవితా సంపుటిలో 'సదసత్సంశయం' ఒక ప్రత్యేక ఖండకావ్యంగా రచించదలుచుకున్నాడు. అయితే అది అసంపూర్తిగా మిగిలిపోయింది. ఇది మొత్తం 12 భాగాలుగా చెప్పి చివరిగా 'సశేషం' అన్నాడు. అంటే ఇంకా దీనిని రాయాలనుకొని అనివార్య కారణాల వల్ల రాయలేకపోయి ఉంటాడు.

"ఈ విశాల జగతినుంచి
ఏమిటి నే కోరినాను
ఒక జానెడు సానుభూతి
ఒక దెసెడు తీరుబాటు"[6]

అని తన మనసులోని భావాల్ని కోరికల రూపంలో వెల్లడించాడు. దీనివలన అల్ప సంతోషియైన మానవుడు కోరేవి – వాడి మానసిక ప్రవృత్తికి తగినట్లే వుంటాయి.

"జడిగొల్పే దు:ఖంలో
తడియకుండ గొడుగులేదు
ఆనందాలన్నీ తుద
కంత మొందు నొక సమాధి
మనుజునిలో మరణభీతి
మదిలో దు:ఖానుభూతి
ఆలోచనలన్నిటికీ
ఆంతర్యంలో పునాది"[7]

ప్రకృతిపరంగా వచ్చే వాననుండి రక్షణకోసం గొడుగు ధరిస్తారు. బాధామయతప్తుడైన మానవుని దు:ఖమనే నీటి ధార నుండి రక్షించడానికి గొడుగులేదు. అంటే దానికి కావలసింది సమస్యల పరిష్కారమే గాని పైపై మాటలు చాలవని వివరిస్తున్నాడు.

'మంచి ముత్యాల సరాలు' అనే కవితలో తాను రంగప్రవేశం చేసినప్పటి నుంచీ భావకవిత్వం మాటుమణిగిందనీ, విప్లవకవిత పుట్టిందనీ సూచిండానికి కొన్ని పదచిత్రాలు వాడినాడు.

"నేను వెళ్ళిన నాటి నుంచీ
నీడ లోపలి మేడ దిగదట
కోడిగుడ్డు ప్రమాణకంగా
కృష్ణశాస్త్రిని చదవలేదట"

"నన్ను తిట్టిన తిట్లతోనే
మల్లెపూవుల మాలకట్టెను
నాకు వ్రాసిన ప్రేమలేఖలు
పోస్టు చేయుట మానివేసెను

. ... .... .... .... .... ....

ఇదే నా కడసారి సలహా
ఇలా తే నీ మనీపర్సుని
ఆంధ్రపత్రిక కప్పుకొని కా
రడవి కేగిందా రివాల్వర్"

అని మొదట తన భావాలను వెల్లడించాడు. తర్వాత విప్లవకారుల అంతరంగాన్ని సూచించాడు. వారి అరణ్యవాస జీవితాన్ని సూచన ప్రాయంగా చెప్పాడు.

'కొంటెకోణాలు' అనేది ఒక విచిత్రమైన గేయంగా సాగింది.

"ఛందో బందోబస్తులన్నీ
ఛట్ ఫట్ ఫట్మని త్రెంచి
Damn it!? Pray it's poetry అందాం
అర్థాన్ని అధ్వాన్నపు అడవిలో వదలి
గద్యాన్ని పద్యానికి పెళ్ళి చేదాం
కాదన్న మాదన్న యెవడన్నా ఉంటే
వేమన్న యేమన్నాడో చూడమందాం
పులికి పిలక లేదనడం
చలికి తెలుగు రాదనడం
శ్రీనివాసరావు వ్రాస్తున్నది
మానిషాద గీతంలో ఉన్నది"[9]

అభ్యుదయ కవిత్వ ప్రభంజనంతో ప్రాచీన సాంప్రదాయ కవిత్వం కొంత వేగం తగ్గింది. ముఖ్యంగా శ్రీశ్రీ కవిత్వమే కారణమని చెప్పవచ్చు. భావాన్ని వెల్లడించడానికి ఛందస్సు వగైరా నియమ నిబంధనలు అవసరం లేదని తలంచి, దానిని తనదైన శైలిలో పేర్కొన్నాడు.

'ఖడ్గసృష్టి' కవితా సంపుటిలో దేశ – విదేశీభాషల నుండి అనువాదం కోసం కొన్ని గ్రహించబడ్డాయి. అందులో ముఖ్యంగా గురజాడ, పాల్ ఎలువర్డ్, గువలామీ అపోలినయిర్, సాల్వార్ దాలీ, లూయిస్

మనీస్, జేమ్స్ జాయిస్, ఆంద్రీబ్రెటన్, హెన్రీమిఛా, క్రిస్టోఫర్లోగ్ , డైలాన్ థామస్, ఒడిపెన్స్, ఎలిటిస్, అలెగ్జాండర్ పుష్కిన్, నికలాయ్ సెక్రసోన్, వి. మయకోవిస్కీ అను వారి కవితలున్నాయి. కవితా స్రవంతిలో వచ్చిన ధోరణులనూ, ప్రయోగాలనూ చాలావరకు అనువాదంగానో, అనుకరణగానో, అనుసరణగానో పాఠకులకు పరిచయం చేసిన వారిలో ముఖ్యులు శ్రీశ్రీ. ఈ అనువాద విధానం మీద చాలా విమర్శలు వచ్చాయి.

"1908 మద్రాసు కాంగ్రెస్ మీద గురజాడ అప్పారావుగారు ఇంగ్లీషులో వ్రాసిన పేరడీకి అనువాదం" అని "స్సామవేదం గురజాడ అప్పారావు" అనే గేయంలో తెలిపినారు.

"పాడవోయ్ కవీ! కాంగ్రెస్ ఒక
భజన సమాజం మాత్రమే అనీ
ప్రతినిధులంతా నిద్రపోయినా
భవనం క్రిక్కిరిసిన సత్రమే సుమీ!
కాంగ్రెస్ నిత్యం, కాంగ్రెస్ సత్యం
స్వపరిపాలనం కాంగ్రెస్ గమ్యం
.... .... .... .... .... .... .... ....

మితవాదులు నేర్పే గుణపాఠం
ఏయే యెండల కాయా గొడుగులు
కాదన బరిదిగి తిరగబడేవో
ద్వీపాంతరమే! లేదిక తిరుగుడు"[10]

కాంగ్రెస్ వాదుల నీతి నియమాల్ని, ఆచరణను హేళన చేస్తూ విమర్శించారు. ఆ రోజుల్లోనే రాజకీయ నాయకులు కాంగ్రెస్ పార్టీని నాశనం చేస్తున్నారని, అది ఒక భజన సమాజంగా మారిందని తెలియజేశాడు. ఏ ఎండ కా గొడుగు పడుతూ స్వార్థపూరితులకే రోజులుగాని, నీతినియమాలతో బ్రతికే వారికి రోజులు కావంటున్నాడు. గురజాడ వ్యక్తిగతంగా మంచివాడేగాని, పార్టి అభిప్రాయంతో మాత్రం విభేదించాడు. అందుకే కొంత శాతం మంచి వాళ్ళున్నా అది ఉత్తమమైంది కాదని చెబుతున్నాడు.

'లూయీ మేక్నీస్ గీతానికి ముక్కస్య ముక్కానువాదం' అని తాను వివరించాడు. 'పుట్టని పాప ప్రార్థన'లో శ్రీశ్రీ –

"నేనింకా పుట్టలేదు : నా ప్రార్థన వినండి
.... .... ... .... ..... .... .... .... ....

అబద్ధాల కుతంత్రాలు కురిసి కురిసి
బైళ్ళలో చిత్రవధ
రైళ్లలో దోపిడి
మీ యుద్ధాలకు నన్నొక బలిపశువును
చేస్తారని భయం. దాన్ని పోకార్చకండి.
.... .... ... .... ..... .... .... .... ....
వానలు కురిపించండి
పంటలు పండించండి
ఆడుకొనే చెట్లూ
పాడుకొనే ఆకాశం పక్షులతో స్నేహం
నా దారికి వెలుగిచ్చే తెల్లని దీపం
నా మనస్సు వెనకాతల వెలిగించండి"[11]

ప్రపంచ యుద్ధాల వలన లక్షలాది మంది అసువులు బాశారు. దాని వలన మానవులకు స్వేచ్ఛలేదు. యుద్ధం వలన కొన్ని తరాల వరకు అనేక రకాల నష్టాలు సంభవిస్తాయి. అందుకే పుట్టి బ్రతుకీడుస్తున్న వారేగాక, పుట్టబోయే పిల్లలు తమకు భవిష్యత్తులో యుద్ధం వలన జరగబోయే అరిష్టాన్ని వెల్లడిస్తున్నారు. దీని వలన యుద్ధం ఎంత భయంకరమైందో తెలుస్తుంది. ఆ యుద్ధం వలన పుట్టేవాళ్ళు కూడా అంగవికలురుగా పుట్టి బ్రతుకీడ్చాలి. కనుకనే పుట్టబోయే శిశువులు వేడుకొంటున్నారు. ఇది హృదయాన్ని కలచివేసే వర్ణన. తినేతిండి కూడా విషమయమవుతుంది. చెట్లు చేమలూ నాశనమవుతాయి. వానలు లేక అల్లాడతారు. పశుపక్ష్యాదులు కనుమరుగవుతాయి. ఈ ఆలోచన ఫలితమే పుట్టబోయే శిశువు కూడా వేడుకొనేటట్లు చేసింది. అనువాద గేయాల్లో అగ్రస్థానంలో నిలిచేదిది.

మొత్తం మీద ఖడ్గసృష్టి కవితా సంపుటి సమసమాజ నిర్మాణానికి అవరోధాల్ని తొలగించి ప్రతి మనిషి అవసరాలు తీరడానికి ఎలుగెత్తి చాటిన గేయాలిందులో వున్నాయి. కనుకనే 1972లో దీనికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది.

## పాదసూచికలు

1. ఆధునికాంధ్ర కవిత్వంలో ఆత్మాశ్రయత్వం – పుట : 157.
2. మహాకవి శ్రీశ్రీ – పుట : 53.
3. ఖడ్గసృష్టి – శ్రీశ్రీ – పుటలు : 1, 2.
4. ఖడ్గసృష్టి – శరశ్చంద్రిక – పుట : 9.
5. ఖడ్గసృష్టి – శరశ్చంద్రిక – పుట : 11.
6. ఖడ్గసృష్టి – శరశ్చంద్రిక – పుట : 16.
7. ఖడ్గసృష్టి– పుట : 27.
8. ఖడ్గసృష్టి– పుట : 26.
9. ఖడ్గసృష్టి– మంచి ముత్యాలసరాలు - పుటలు : 39, 40.
10. ఖడ్గసృష్టి– పుట : 56.
11. ఖడ్గసృష్టి– పుట : 83.

కవితా సంపుటి : **మంటలూ-మానవుడు (వచన కవిత)**

కవి : **డా. సి. నారాయణ రెడ్డి**

అవార్డు పొందిన సంవత్సరం : **1973**

## కవి జీవిత విశేషాలు:

నారాయణరెడ్డి కరీంనగర్ జిల్లా సిరిసిల్లా తాలూకాలోని హనుమాజీపేట గ్రామంలో జూలై 29, 1931లో జన్మించారు. ఆ రోజు పౌర్ణమి ఆట. సాధారణంగా పున్నమినాడు పుట్టినవారు భావుకులవుతారని లోకంలో ప్రతీతి. అందుకే వీరు గొప్ప కవిగా రూపొందారంటారు. ఎదిగినవాళ్ళు, తల్లిదండ్రులు సింగిరెడ్డి మల్లారెడ్డి, బుచ్చమ్మలు. తల్లిగారు 1952లోను, తండ్రిగారు 1978లోనూ చనిపోయారు. వీరికి సినారె రెండవ సంతానం. ఈయన అన్న వెంకటరెడ్డి. నాలుగేళ్ళ వయస్సులో చలి కాచుకుంటూన్న సమయంలో మంటలోపడి దుర్మరణం పొందారు. తరువాత మూడేళ్ళకు సత్యనారాయణ వ్రతం చేసి సినారెని కన్నారట. ఆ కారణంగా ఇతనికి సత్యనారాయణరెడ్డి అని పేరు పెట్టారు. కాని అక్షరాభ్యాసం చేసేరోజు ఉపాధ్యాయుడు, 'నారాయణరెడ్డి' అని రాశారట. ఆ పేరే స్థిరంగా ఉండిపోయింది. ఇంటి పేరు 'సింగిరెడ్డి' కనుక ఎస్. నారాయణరెడ్డి అని వుండాలి. కాని సిరిసిల్లాలో నాల్గో తరగతిలో చేరినప్పుడు సింగిరెడ్డిలోని 'సి' ని-రాయడం వల్ల ఎ.బి.సి.డి. ల్లోని సి. లా మిగిలిపోయింది.

హనుమాజీపేటలో 3 వ తరగతి వరకు, సిరిసిల్లాలో 4 నుండి 7 వ తరగతి వరకు కరీంనగర్లో 8 నుండి 10వ తరగతి వరకు వీరి విద్యాభ్యాసం సాగింది. 15 సంవత్సరాల వయసు నుండి సినారెగారు తమ ఊళ్ళో వేసే నాటకాల్లో వేషాలు వేసేవారట. కరీంనగర్ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేసేటప్పుడు అక్కడ తెలుగు పండితునిగా వున్న 'దూపాటి వెంకట రమణాచార్యుల' వద్ద ఛందస్సు, పద్యరచనా విధానం నేర్చుకున్నారు. ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం ముగిశాక హైదరాబాద్లోని చాదర్ఘాట్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివారు. తర్వాత ఉస్మానియా యూనివర్శిటీలో బి.ఏ., 1954లో ఎం.ఏ. తెలుగు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు.

సినారె కళాశాలలో చదివే రోజుల్లో తెలంగాణాలో సాహిత్య చైతన్యం కల్గించడం కోసం కాళోజీ, బి. రామరాజు, దాశరథి, వానమామలై వరదాచార్యులు వంటి వారితో కలిసి తెలంగాణా రచయితల సంఘాన్ని స్థాపించారు. బి.ఏ. వరకు ఈయన విద్య ఉర్దూ మీడియంలో జరిగింది. కాని తెలుగు ఐచ్ఛికంగా తీసుకుని అధ్యయనం చేశారు. ఆ కాలంలోనే బి. రామరాజు, దాశరథి అకెళ్ళ సుబ్రహ్మణ్యం, చిల్లర భావనారాయణలతో కలిసి ఈయన 'పూలపూటలు' వెలయించారు. దాశరథిగారితో కలిసి 'తేనెపాటలు' వెలయించడమేగాక 'ఉదయ ఘంటలు' అనే పేరుతో యావదాంధ్ర కవుల కవితలను సంకలనం చేసి దానికి సంపాదకత్వ బాధ్యతను కూడా నిర్వహించారు. 1955లో సికింద్రాబాద్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో తెలుగు లెక్చరర్గా చేరారు. 1962 లో 'ఆధునికాంధ్ర కవిత్వము – సంప్రదాయములు, ప్రయోగములు' అనే విషయంపై పిహెచ్.డి చేశారు. 1956 నుండి ఉస్మానియా యూనివర్సిటీలో అధ్యాపకుడుగా చేరి, 1974 నుండి ప్రొఫెసర్ గా ఉన్నారు.

ఆ తరువాత ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం ఛైర్మన్గా , డా|| బి.ఆర్. అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్గా , పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్గా పనిచేశారు. రాజ్యసభ సభ్యులుగా 1997 నుంచి 2003 వరకు ఆరేళ్ళపాటు ఉన్నారు. భారత ప్రభుత్వం 'పద్మశ్రీ', 'పద్మభూషణ్' బిరుదులిచ్చి సత్కరించింది. మొన్నటి వరకు ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక మండలి ఛైర్మన్గా ఉన్నారు. ప్రస్తుతం ఆంధ్రసారస్వత పరిషత్ అధ్యక్షులుగా ఉన్నారు. సి.నా.రె.గారు కవిగా సాహితీ లోకంలో ఎంత ప్రసిద్ధులో సినిమా పాటల రచయితగా సామాన్యులలో అంతగా ప్రఖ్యాతులు. ఎన్.టి.రామారావుగారు తమ ' గులేబకావళి కథ' సినిమాలో సి.నా.రె.గారికి అన్ని పాటలు రాసే అవకాశం ఇవ్వడంతో సినీకవిగా సి.నా.రె. రంగప్రవేశం చేశారు. తదాదిగా నిన్నమొన్నటి వరకు కొన్నివేల పాటలు రాశారు. వాటిలో అత్యంత జనాదరణ పొందిన పాటలు అనేకం. ఆ పాటలలో కొన్నింటిని 'పగలే వెన్నెల' పేరుతో సంకలన పరచడమైంది. ఆ తరువాత ఆ పాటల గురించి విపులంగా 'పాటలో ఏముంది' అనే పేరిట బృహత్ సంపుటాలు రెండు వెలువరించడమైంది.

**రచనలు:**

1. నవ్వని పువ్వు (గేయ నాటికల సంపుటి) 1953
2. జలపాతం (ఖండకావ్య సంపుటి), 1953
3. అజంతా సుందరి (గేయనాటికల సంపుటి), 1955
4. సినీ కవి మనస్సినీవాలి, 1953

5. విశ్వగీతి (దీర్ఘగీతి కావ్యం) 1954
6. నాగార్జున సాగరం (గేయ కావ్యం) 1955
7. నారాయణరెడ్డి గేయాలు (కవితా సంపుటి), 1955
8. కర్పూర వసంతరాయలు (గేయకావ్యం), 1957
9. తేనెపాటలు – 1957
10. స్వప్న భంగం (దీర్ఘగీతి కావ్యం), 1957
11. వెన్నెలవాడ (గేయనాటికల సంపుటి), 1959
12. గేయనాటికలు, 1959
13. దివ్వెల మువ్వలు (ఖండకావ్య సంపుటి), 1959
14. విశ్వనాథ నాయడు (గేయకావ్యం), 1959
15. రామప్ప (సంగీత రూపకం), 1960
16. సమదర్శనం (ముక్తక కావ్యం), 1960
17. ఋతుచక్రం (కావ్యం), 1964
18. అక్షరాల గవాక్షాలు (కవితా సంపుటి), 1965
19. వ్యాస వాహిని (సాహిత్య వ్యాస సంపుటి), 1965
20. జాతిరత్నం (జీవిత చరిత్ర గేయకావ్యం), 1967
21. ఆధునికాంధ్ర సాహిత్యం – సంప్రదాయాలు, ప్రయోగాలు (సిద్ధాంత గ్రంథం) 1967
22. మధ్యతరగతి మందహాసం (కవితా సంపుటి), 1968
23. మరో హరివిల్లు (కవితా సంపుటి), 1969
24. గాంధీయం (గాంధీ సూక్తులకు గేయానుసరణం), 1969
25. మీరాబాయి (అనుసృజనం), 1969
26. మంటలూ – మానవుడూ (కవితా సంపుటి) 1970
27. ముఖాముఖి (కవితా సంపుటి), 1971
28. మనిషీ – చిలక (కవితా సంపుటి) 1972
29. మందార మకరందాలు (వ్యాఖ్యాన గ్రంథం), 1973
30. ఉదయం నా హృదయం (కవితా సంపుటి) 1973

31. మార్పు నా తీర్పు (కవితా సంపుటి), 1974

32. శిఖరాలు – లోయలు (ఖలీల్ జిబ్రాన్ కవితోక్తులకు స్వచ్ఛందానుసరణం), 1974

33. తరతరాల తెలుగు వెలుగు (నృత్య గేయ నాటిక) 1975

34. తేజస్సు నా తపస్సు (కవితా సంపుటి), 1975

35. పగలే వెన్నెల (సినీ గీతాల సంకలనం), 1976

36. ఇంటి పేరు చైతన్యం (కవితా సంపుటి), 1976

37. భూమిక (దీర్ఘ గీతికావ్యం), 1977

38. నారాయణరెడ్డి నాటికలు (రేడియో నాటికలు), 1978

39. మథనం (కవితా సంపుటి), 1978

40. ముత్యాల కోకిల (కవితాసంపుటి), 1979

41. మృత్యువు నుంచి (దీర్ఘ కవిత), 1979

42. మా ఊరు మాట్లాడింది (వ్యాస సంపుటి), 1980

43. విశ్వంభర (భారతీయ జ్ఞానపీఠ పురస్కారం పొందిన కావ్యం), 1980

44. సోవియట్ రష్యాలో పదిరోజులు (యాత్ర చరిత్ర), 1980

45. సమీక్షణం (వ్యాస సంపుటి), 1981

46. రెక్కలు (కవితా సంపుటి), 1982

47. అమరవీరుడు భగత్సింగ్ (బుర్రకథ), 1982

48. నడక నాతల్లి (కవితా సంపుటి), 1983

49. కాలం అంచుమీద (కవితా సంపుటి), 1985

50. తెలుగు గజళ్లు, 1986

51. కవిత నా చిరునామా (కవితా సంపుటి),1988

52. ఆరోపణ (కవితా సంపుటి), 1991

53. ‘ప్ర’పంచ పదులు (కవితలు) 1981

54. తెలుగు కవిత – లయాత్మకత (ఉపన్యాస వ్యాసలహరి) 1982

55. జాతికి ఊపిరి స్వాతంత్ర్యం (జాతీయ రూపకం) 1993

56. దృక్పథం (కవితా సంపుటి),1994

57. సి.నా.రె. గజళ్ళు, 1995

58. కలం సాక్షిగా (ద్విపదలు), 1995

59. భూగోళమంతా మనిషి బొమ్మ (కవితా సంపుటి), 1996

60. మట్టి-మనిషి-ఆకాశం (దీర్ఘ కావ్యం), 1997

61. గదిలో సముద్రం (కవితా సంపుటి), 1998

62. వ్యక్తిత్వం (కవితా సంపుటి), 1999

63. సి.నా.రె. గీతాలు (లలిత గీతాలు), 1999

64. దూరాలను దూసుకొచ్చి (కవితా సంపుటి), **2000**

65. ముచ్చటగా మూడు వారాలు (యాత్రాచరిత్ర), 2001

66. పాశ్చాత్య దేశాల్లో యాభై రోజులు (యాత్రాచరిత్ర), 2001

## మంటలూ-మానవుడూ-అనుశీలన

'మంటలూ-మానవుడూ' కావ్యంలో సి.నారాయణరెడ్డి ప్రజా చైతన్యాన్ని ప్రబోధించారు. చైతన్యం కోసం జ్వలించే మానవతను మనకు చూపిస్తున్నారు. విశ్వవ్యాప్తంగా ఈ మంటలు మానవతకొక మనుగడ సంపాదించి పెట్టాలని ఆకాంక్షిస్తున్నారు. మానవుడెన్నడూ చల్లారబోడని ఆయన విశ్వాసం. చల్లారని మానవునిలో ఎల్లకాలం నిలిచేది చైతన్యం. అది ప్రళయాగ్నిలా ప్రజ్వలింపదు కాని, విద్యుల్లతలా ప్రకాశిస్తుంది. వీరు కోరేది వెలుగు. ఈ కావ్యంలో '30' ఖండికలున్నాయి. సామాన్య మానవుని జీవితాన్ని వస్తువుగా తీసుకొని, అతని చుట్టూవున్న సమాజాన్ని గ్రహించి అందులో సమస్యలను ఎత్తిచూపారు. దానితోపాటు ఆ సమస్యలు మానవుని గుండెల్లో ఎలాంటి మంటలను రేపుతాయో తెలియజేశారు.

'మంటలూ - మానవుడూ' అనే తొలి ఖండిక కవి మనస్సును అద్దంలో ప్రతిబింబంలా చూపిస్తుంది. ఈ ఖండికలో మనిషి ఆలోచనా విధానాన్ని చక్కగా వర్ణించారు.

> 'పెర్రి మంటలు
>
> ఎర్రని మంటలు
>
> ఎంతకూ చల్లారడం లేదు
>
> ఎవరికేమి అంతు పట్టడంలేదు'[1]

అలాంటప్పుడు మనుషులు పరస్పరం సంప్రదించుకున్నారు. ఆ చల్లారకపోవటానికి కారణం వారి సమస్యలు అంత తీవ్రంగా వున్నాయని అర్థం. విడిగా ఆలోచన తెగని మనుషులు కలిసి ఆలోచిస్తే ఏదో ఒక విధంగా బంధవిముక్తులు కాగలరు.

ఈ కావ్యంలో విశ్వజనీనత వెయ్యిరేకులతో విప్పారింది. కనుకనే వీరి కవితలు శాశ్వత సత్యాలుగా నిలుస్తాయి. వాటికి కాలం, దేశం అడ్డు చెప్పదు. వాటిని చదివిన వాడు కళ్ళు తెరవక తప్పదు.

అనుదినం పెంచుకున్న తెలివే తెలివి
అందరూ పంచుకున్న కలిమే కలిమి [2]

.... .... .... ....

అధరానికి లేని ఆలోచన హృదయానికి ఉంటుంది
మధువుకు లేని ఆలాపన మధుపానికి ఉంటుంది [3]

ఇలాంటి సందేశాలు చదివిన పాఠకుని హృదయాన్ని తట్టి లేపుతుంది. ఆణిముత్యాల్లాంటి కవితా భరణాలు ఆధునాతన చేతనంతో, గాఢావేశంతో, సమన్వయ దృక్పథంతో వెల్లడించడం రచయిత అనుభూతులకు సాక్షిభూతాలు.

నారాయణరెడ్డిగారు అగ్నిలాంటి ఆవేదనను కూడా అమృతంలాంటి మాటలతో ఆవిష్కరించే ప్రత్యేక ప్రతిభ కలవారు. 'విప్లవాక్షి రెప్పల్లో' అన్న కవితలో –

"పువ్వుల భాషకాదు
నవ్వుల భాష విను
నవ్వుల భాష కాదు
ముసలి ఆటవెలది
విసుగు లేని పదాల
మువ్వల భాష విను
అప్పుడు గానీ అలసిన గుండెల
డప్పుల చప్పుడు తెలియదు
అప్పుడు గానీ వాడిన దండల
ఆవిరి తాపులు తెలియవు" [4]

అని ఇందులో చెప్పదలచుకున్న వస్తువు వేదనకు సంబంధించిందే. కానీ ఉధృతంగా, ఆవేశంగా కాదు. గతంలోంచి వర్తమానంలోకి మార్పు చెందే కవితారీతిని దృష్టిలో పెట్టుకుని ఆత్మనివేదనంలో, సామాజిక వేదనంలా తెలియజేశారు. పువ్వుల్లాంటి మృదుల పదాలు కావు నేటి కవితకు కావలసింది. నవ్వుల్లాంటి చమత్కారాలు కావు నేటి కవితకు అలంకరించవలసింది. అలసిన గుండెల డప్పుల చప్పుడు, సమాజంలో సానుభూతిని కోరే సామాన్య మానవుని జీవుని వేదన కవి కవిత్వంలో వినిపించాలని వారి భావన.

ఈ కావ్యంలోని మంటలు పెట్టుబడిదారీ విధానం మీద శ్రామికులు చేసే సమ్మెలకూ, ఆందోళనలకూ పత్రీకలు. ఈ విషయాన్ని కవి ఎక్కడా వాచ్యం చేయడు. కాని ఆ విషయాలు మనకు స్ఫురిస్తాయి. శ్రామికులెన్ని మంటలు లేపినా, పాలకవర్గం న్యాయాన్ని చేయదు.

"ఫైరింజన్లు గావుకేకలు పెడుతూ పరుగు తీస్తున్నాయి
తోకలు రిక్కించి ఘీంకరిస్తున్నాయి
తొండాలతో పుక్కిలిస్తున్నాయి"[5]

ఈ విధంగా కవి అంతరాత్మ అనేక చిత్రాలు గీస్తుంది. పాలకవర్గపు పశుత్వం తోకల్లో తొండాల్లో తొంగి చూస్తుంది. అయినా మంటలు చల్లారవు అని 'కట్టుకున్న అంతస్తుల్లో చుట్టుకున్న దుస్తు'ల్లో వ్యాపిస్తాయి.

చాలిచాలని, అరకొర బతుకులు బతికే ఎన్.జి.వో. అంటే వీరికి ఎంతో అభిమానం, ఆదరణ, చాలీచాలని జీతంతో, బ్లాకుమార్కెట్ల, కల్తీ వ్యాపారాల, కుళ్ళు రాజకీయాల బారినుంచి ఎలా బయటపడుతున్నాడు.

పండుగ చేసుకుంటున్నారా
పరమహంసలారా
చేసుకోండి! చేసుకోండి[6]

అని పరమహంసల్లాగా కాలం వెళ్ళబుచ్చుతూ, తమహక్కుల్ని సాధించుకోలేని దైన్యంతో తప్పనిసరిగా పండగలు చేసుకుంటున్న ఎన్జీవోలకు కర్తవ్యబోధ, చైతన్యస్ఫూర్తి కలిగించడం కోసం కవి తపిస్తున్నాడు.

ప్రతీ కవి తన దేశ సార్వభౌమత్వాన్ని జాతీయతనుఎల్లవేళలా ఎలుగెత్తి చాటుతూ, దేశ విదేశీయులు దానిని గుర్తించేటట్లు చేయాలి. పురాణ పురుషుల్ని నేటి సమాజానికి పోల్చి చెప్పడం ఆధునిక కవుల్లో

ఎక్కువగా కనిపించేదే. అభ్యుదయ కవుల్లో ఇది అధికంగా వుంది. నారాయణరెడ్డిగారు కూడా ఆ ఛాయలు వాడుకున్నారు.

"మీకు తెలియదు మీలో
రాకాసులను తరిమికొట్టే
రామభద్రులున్నారని
అంధకాసురులను మట్టు పెట్టే
అపర రుద్రులున్నారని
ఐనా మీకు అడుగడుగునా
సానుభూతి అడ్డొస్తుంది
బోలేడంత పౌరుషం ఉన్నా
బోలాతనం ఎదురొస్తుంది
పర్ణశాలలో కోదండం దాచిపెట్టి
ఫాలంలో అగ్నినేత్రం పాతిపెట్టి
వలసపోతున్నారు మీరు"[7]

భారతీయులకు రామాయణం ఎంత పరిచయమో అంత భక్తి. సాధారణ సంభాషణల్లో, సమాజంలోని పోలికలకు కూడా దాని నుండి ఎన్నో ఉదాహరణలను వాడుకుంటారు. కారణం అది, అందులోని పాత్రలు, ఘట్టాలు బాగా వారి మనస్సుల్లో పాతుకుపోయాయి కనుక, ఎన్జీవోలు చూడటానికి అల్పులుగానే వున్నా, వారి మేధోశక్తి, బలపరాక్రమాలు ద్విగుణీకృతంగా వుంటాయి. రాముడు రుద్రుడు లాంటి వారు వున్నారనడం వల్ల వారు చేయదలచుకుంటే తప్పక సాధిస్తారని తెలియజేస్తున్నారు. రసావేశం, భావనాశక్తి, కవితామాధుర్యం కలగలిపి చూపించారిందులో.

ఏ దేశంలోనైనా, ఎలాంటి సమాజంలోనైనా రాచరికం, భూస్వామ్యవాదం ఎల్లకాలం శాశ్వతంకాదు. ఇది చరిత్రలో అన్ని దేశాల్లో మనం చూసిందే. పెరుగుట విరుగుట కొరకే అన్నట్లు ప్రతి ఆరాచక వ్యవస్థ ఏదో ఒకరోజు శాశ్వత సమాధిగతం కాక తప్పదు. అయితే అవి ఊరికే కాదని, మానవుల పోరాట ఫలితంగానే ఏర్పడతాయని తెలియజేస్తున్నారు. 'చైతన్య ప్రగతి'లో-

"సముద్రమే పొంగినప్పుడు
సమాజం పొంగకేం చేస్తుంది

జలమే ఉప్పొంగినప్పుడు
జనం ఉప్పొంగకేం చేస్తుంది
గాలిగా తిరిగే మబ్బే
కల్లోలాలను కలిగిస్తుంటే
వెర్రిగా పారే నీరే
విలయాలను కల్పిస్తుంటే
చైతన్యమున్న మనీషి
స్పందించక ఏమవుతాడు?
హృదయమున్న మనిషి
ఎదురు తిరగక ఏం చేస్తాడు?''[8]

మనిషికి ప్రకృతే గురువు. ప్రకృతి నుండి అనేక విషయాల్ని నేర్చుకున్నాడు. ఆ విషయాలనే అన్యాపదేశంగా తెలియజేస్తున్నాడిక్కడ. సముద్రం ప్రళయకాలంలో విజృంభించిందంటే సర్వనాశనం కాక తప్పదు. ఆహ్లాదం కలిగించే మేఘాలు ఆగ్రహించి కల్లోలాల్ని ఏర్పరచగలవు. దానివలన కూడ సమస్తం వినాశనమవుతుంది. ఆ ప్రళయాల్ని చూసిన మనిషి కూడా దౌర్జన్యం, దుర్మార్గం మితిమీరినపుడు ఆగ్రహించి ఎదురు తిరిగితే ఆపడం ఎవరితరం కాదని తెలపబడింది.

సృష్టిలో సముద్రం, గాలివంటి వాటికి చైతన్యమున్నప్పుడు మానవుని కెందుకుండదని వివరించబడిందిక్కడ.

ప్రతి మనిషి జీవితంలో నవ్వు ఎంతో అమూల్యమైంది. అది సర్వరోగ నివారిణిగా పని చేస్తుంది. ఆ నవ్వులేని జీవితాలు కూడా వున్నాయి. నవ్వులేని వారిని తెలియజేస్తూ –

''ముడుచుకున్న ముఖంలో
మొసళ్లు పొడుచుకొస్తాయి
చీదరించుకునే పెదవిలో
చీకట్లు పుట్టుకొస్తాయి''[9]

అంటున్నాడు. అలాంటి నవ్వులేని జీవితాలు ప్రమాదమని, అజ్ఞానానికి, కోపానికి నిలయంగా ఉంటుందని చెప్పాడు. అయితే అన్ని రకాల చిరునవ్వులు ఆరోగ్యకరం కావని చెబుతున్నాడు.

అంతుపట్టని చిరునవ్వులుంటాయని
అసలు చిరునవ్వుకే ఎసరు పెట్టరాదు
ఎలుకల మీది కోపంతో తమ్ముడూ
ఇల్లు తగలబెట్టడం సబబుకాదు[10]

జీవితంలో అన్ని పోగొట్టుకున్న వాడికి చిరునవ్వు రాదుగదా! ఒకవేళ వచ్చిన ఆపుకోరాదు. దేనికేది చేయాలో గుర్తించి నడిస్తే మంచి జరుగుతుంది. ఎలుకలుంటే ఇల్లు కాల్చక, వాటిని మాత్రమే పోగొట్టే ఉపాయం ఆలోచించాలి. అలాగే హాయిగా నవ్వు వస్తే దానిని నిరోధించకూడదు. అన్యాపదేశంగా మానవత్వపు విలువల ప్రాధాన్యాన్ని గుర్తించమంటున్నాడు.

ఈ విధంగా ఈ గ్రంథంలోని ఖండికల్లో సమాజపు సమకాలీన స్థితిని చూసి స్పందించిన తీరు అనేక చోట్ల రసవంతమైన కవితల రూపంలో సాక్షాత్కరిస్తుంది. అనేకమైన సమస్యల మంటల్లో చిక్కుకుని సతమతమయ్యే ఆధునిక మానవుని జీవిత చిత్రణమే దీనిలో వర్ణింపబడింది. ఈ కవితా సంకలనానికి 1970లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు రావడం నారాయణరెడ్డిగారి కవితకు ఉచితమైన గౌరవమని చెప్పవచ్చు.

## పాద సూచికలు

1. డా. సి. నారాయణరెడ్డి సమగ్ర సాహిత్యం 9 వ సంపుటం, మంటలూ మానవుడూ – పుట : 26
2. ” పైది ” పుట : 75.
3. ” పైది ” పుట : 85.
4. ” పైది ” పుట : 82.
5. ” పైది ” పుట : 25, 26
6. ” పైది ” పుట : 29.
7. ” పైది ” పుట : 30.
8. ” పైది ” పుట : 55.
9. ” పైది ” పుట : 63.
10. ” పైది ” పుట : 64.

కవితా సంపుటి : **తిమిరంతో సమరం** (వచన కవిత)

కవి : **దాశరథి**

అవార్డు పొందిన సంవత్సరం : **1974**

## కవి జీవిత విశేషాలు:

దాశరథిగారి పూర్తి పేరు దాశరథి కృష్ణమాచార్యులు. ఆయన 1925, ఆగస్టు 22 న వరంగల్లు జిల్లాలోని 'చెన్నగూడూరు'లో జన్మించారు. దాశరథి వెంకటాచార్యులు, వెంకటమ్మ వీరి తల్లిదండ్రులు. వీరి ప్రాథమిక విద్య తండ్రిగారి సమక్షంలోనే సాగింది. వెంకటాచార్యులు గారు సంస్కృతాంధ్ర ద్రావిడ భాషల్లో పండితులు. దాశరథి మెట్రిక్యులేషన్ వరకు ఖమ్మం ఉస్మానియా హైస్కూల్లో చదివారు. మెట్రిక్యులేషన్ పూర్తిచేసి తెలంగాణా ఉద్యమంలో పాల్గొన్నారు. ఉద్యమం సమాప్తమయిన తరువాత హైదరాబాదులోనే స్థిరపడ్డారు. ఆ తరువాత ఇంటర్మీడియేట్ పూర్తిచేసి, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సాయం కళాశాలలో ఆంగ్లం ప్రధాన విషయంగా బి.ఏ. చేశారు.

1943 లో నైజాం జాగీరులో రైతుల అలజడి ప్రారంభమయింది. సమయంచూచి దాశరథిగారు ఆ ఉద్యమంలోకి దిగారు. వీరికన్నా గొప్పగా పోరాడినవారు, శిక్షలు అనుభవించిన వారు ఉన్నా ప్రభుత్వానికి దాశరథిగారి వాక్కు వింటేనే దడ పుట్టేది. ఆ మాటలు చురకత్తులు. కవితలల్లడమే కాకుండా పోరాడుతూ, ప్రజల్ని ప్రేరేపిస్తూ సాగుతున్న దాశరథి పోలీసుల దృష్టిలో పడ్డారు. వారు పట్టుకోడానికి ప్రయత్నిస్తే పోలీసుల బారినుంచి తప్పించుకుంటూ, మారువేషంలో తిరుగుతూ తన కర్తవ్యాన్ని నెరవేర్చుకుంటూ, చివరికి విప్లవకరమైన వాతావరణంలో దాశరథిగారి కవిత్వ జీవితం ప్రారంభమయింది.

కాంగ్రెసువారు జరిపే సత్యాగ్రహానికి పిలుపు వచ్చింది. దాశరథిగారు కూడా పాల్గొన్నారు. ఇతనిని పోలీసులు పట్టుకొని కొరడాలతో కొట్టి 16 నెలలు జైలు శిక్ష వేశారు. ఇటువంటి ఖైదీలను ఒకే స్థలంలో చాలా కాలంపాటు ఉంచితే ప్రమాదమని తలంచి కొందరు ఖైదీలను వరంగల్లు జైలు నించి నిజామాబాదు జైలుకు పంపారు. ఆ ఖైదీలలో దాశరథిగారు ఒకరు. జైలు గోడల పైన పద్యాలు రాశారు. అధికారులు వాటిని చెరిపేసేవారు. కాని మళ్లీ "ఓ నిజాము పిశాచమా" అనే పద్యం కనబడింది. ఇది దాశరథి, వట్టికోట ఆళ్వారుస్వామి పని అని తెలుసుకొని దాశరథిని చంచల్గూడా జైలుకి, ఆళ్వారు స్వామిని గుల్బర్గా జైలుకి మార్చారు. 1948 జనవరి 11 న మత దురహంకారంతో రజాకార్లు ఖైదీలను కొట్టారు. ఆ రోజు దాశరథిగారి

జీవితంలో మరుపురాని రోజు. ఇతడు శారీరకంగా బలహీనుడు. పొట్టిగా ఉండేవాడు కాబట్టి బాగా దెబ్బలు తగిలాయి. ఒకటి రెండు ఎముకలు కూడా విరిగాయి. స్పృహ తప్పింది. అతని మిత్రులు చాలా బాధ పడ్డారు. వైద్యం ఇప్పించినా చాలా రోజుల వరకు అనారోగ్యంగానే ఉండేవారు.

1948 సెప్టెంబరు 18న ఇతర రాజకీయ ఖైదీలతో పాటు దాశరథిగారికి కూడా జైలు నుంచి ముక్తి కలిగింది. జైలు నుంచి విడుదలైన తరువాత 1950 లో ఇతనికి పెళ్లయింది. స్థానిక స్వపరిపాలన శాఖలో గ్రామ పంచాయతీలను తనిఖీ చేసే ఉద్యోగంలో చేరారు. ఆ రోజుల్లోనే కష్టపడి చదివి బి.ఏ. డిగ్రీ పూర్తిచేశారు. ఈ ఉద్యోగరీత్యా తెలంగాణా పల్లె ప్రాంతాలెన్నో సందర్శించారు.

1956 నుంచి 1971 వరకు 'పరిమిత కాలపద్ధతి'లో ఆకాశవాణిలో 'ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్'గా చేరారు. తెలుగు సినీ చలనచిత్రసీమలో పలు చిత్రాలకు మాటలు-పాటలు రాసే సినీరంగంలో సాహితీ గుబాళింపులు వెదజల్లారు. ఈ ఉద్యోగ కాలంలో ఇతని కవితా వ్యాసంగం చురుగ్గా కొనసాగింది. జీవితాంతం అణగారిన ప్రజలకోసమే పోరాడిన దాశరథిగారు 1987 నవంబరు 5వ తేదీన కన్నుమూశారు.

కాళోజీ నారాయణరావు, బిరుదురాజు రామరాజు, సి. నారాయణరెడ్డి వంటి మిత్రులతో దాశరథి కలిసి 1952 లో తెలంగాణా రచయితల సంఘాన్ని స్థాపించారు. దానికి తొలి అధ్యక్షుడు దాశరథిగారే. 1965లో ఇతర భారతీయ భాషల నుండి అనువదింపబడిన ఉత్తమ గ్రంథంగా 'మా గాలిబ్ గీతాలు'రచనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బహుమతి లభించింది. 1966 లో 'కవితా పుష్పకం' సంపుటికి ఉత్తమ కవితా సంపుటిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బహుమతి లభించింది. 1966 లో 'కవితా పుష్పకం ' సంపుటికి ఉత్తమ కవితా సంపుటిగా ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ బహుమతి లభించింది. 1972 దేశంలోని స్వాతంత్ర్య సమరయోధులకు భారత ప్రభుత్వం 'తామ్రపత్రా'లిచ్చి గౌరవించిన వారిలో దాశరథిగారొకరు. 1974 లో 'తిమిరంతో సమరం' కవితా సంపుటికి కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి లభించింది. 1975 లో ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు తెలుగు భాషా సాహిత్యాలకు దాశరథిగారు చేసిన సేవకు చిహ్నంగా వారిని 'కళాప్రపూర్ణ' బిరుదుతో సత్కరించారు. 1976 లో ఆగ్రా విశ్వవిద్యాలయంవారు 'డాక్టర్ ఆఫ్ లెటర్స్'తో గౌరవించి సత్కరించారు. 1981 శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంవారు 'డాక్టర్ ఆఫ్ లెటర్స్' ఇచ్చి గౌరవించారు. 1977 ఆగస్టు 15వ తేదీన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దాశరథిని ఆస్థాన కవిగా ఎన్నిక చేశారు. ఇది తెలుగు సాహిత్యలోకానికే గర్వకారణం.

**రచనలు:**

1. అగ్నిధార (కవితా సంపుటి) – 1949
2. రుద్రవీణ (కవి సంపుటి) – 1950
3. మహాంధ్రోదయం (కవితా సంపుటి) - 1956
4. పునర్నవం (గేయ ఖండికలు) – 1956
5. మహాబోధి (లఘు కావ్యం) – 1959
6. నవ మంజరి (లలిత గీతాలు) – 1959
7. నవమి (తొమ్మిది నాటికల సంపుటి) – 1959
8. అమృతాభిషేకం (కవితా ఖండికలు) – 1960
9. గాలిబ్ గీతాలు (అనువాదం) – 1961
10. దాశరథి శతకం – 1962
11. కవితా పుష్పకం (కవితా సంపుటి) – 1966
12. తిమిరంతో సమరం (కవితా సంపుటి) – 1973
13. ఆలోచనాలోచనాలు (కవితా సంపుటి) – 1979
14. ద్వజమెత్తిన ప్రజ (కవితా సంపుటి) – 1981
15. దాశరథి కవిత (అగ్నిధార, రుద్రవీణ, మహాంధ్రోదయం, పునర్నవం, అమృతాభిషేకం, కవితా పుష్పకం అనే గ్రంథాలు ఒక సంపుటిగా ముద్రించబడింది) – 1978.
16. జ్వాలాలేఖిని – 1984
17. నేత్రపర్వం – 1988

**తిమిరంతో సమరం – అనుశీలన :**

దాశరథిగారికృతుల్లో 'తిమిరంతోసమరం' ఒక అద్భుతకావ్యం. ఇందులో మొత్తం 47 ఖండికలున్నాయి ఈ కవి ప్రాథమిక దశలో రాసిన కవిత్వం కొంత ఆవేశపూరితంగాను అభ్యుదయంతో నూకూడి వుంది. తదనంతర దశలోని కవిత్వం దేశక్షేమం *కోసం*, శాంతి సందేశంతో కూడి వుంది.

తిమిరం అన్యాయానికి, అజ్ఞానానికి, మౌఢ్యానికి ప్రతీక. వాటిని శాంతియుతంగా పరిష్కరించటమే సమరం. ఈ కవితా సంపుటి అంతా వీరరసంతో నిండలేదు.

"రావమ్మా శాంతమ్మా!" గేయంలో 'శాంతమ్మ' శాంతికి ప్రతీక. శాంతం నరరూప రాక్షసులకు శత్రువుగా సమరానికి సమాధిగా, ఆశల పునాదిగా రసాలన్నిటికి నాయక రసంగా రమ్మని ఆహ్వానిస్తున్నారు దాశరథి.

"ఇరువదవ శతాబ్దంలో
ఇంచుమించు ముప్పాతిక గడిచిపోతున్నా
పుచ్చిపోయిన మతాల పేరుతో
తన్నుకు చచ్చే మమ్ములను చూచి
ఖిన్నమై యెన్నడూ రాననబోకు"[1]

అని శాంతిని కోరుకుంటున్నారు. ఇంతకాలం దేశంలో శాంతిలేకపోవడం వలన అందరి బతుకులు మోడుబారాయి. అవి మళ్ళీ చిగురించాలంటే నీవు తప్పక రావాలని అందరి కోరిక. ఇప్పటి వరకు ఊళ్ళన్నీ ఎడారులుగా మారాయి. సూర్యోదయం వలననే చీకటి పోతుంది. కళ్ళు తెరిచి చూస్తూనే ఉషస్సు కనిపిస్తుందని ప్రజలంతా శాంతిని ఆహ్వానిస్తున్నారు. కులాలు అంతరించాయి. మతాలు రూపు మాసిపోతున్నాయి. అయినా అశాంతికి కారకులైన వారిని పారద్రోలి శాంతిని ఏర్పాటు చేస్తేనే దేశం సుభిక్షంగా వుంటుందని సర్వజన సమ్మతంగా దీనిలో తెలియజేస్తున్నారు.

"బంతి వంటి చిన్న భూగోళాన్ని
పంచుకోడానికి యుద్ధాలు చేసే
మూర్ఖుల దుశ్చర్యలకు అలిగి
మూతి ముడుచుకొని కూర్చోకు"

అనటం వలన శాంతి అనేది ప్రాంతీయంగా, దేశీయంగా ఎంత అవసరమో అంతర్జాతీయంగా అంతే ముఖ్యమని, వసుధైక కుటుంబకంగా వుండాలంటే శాంతి ఒక్కటే తగిన వస్తువని వెల్లడిస్తున్నారు.

దాశరథి నాగార్జున సాగరాన్ని ఒక రసమయ ప్రవాహంలా వర్ణించారు. దాన్నొక 'క్షీరసాగర'మని పేర్కొన్నారు.

"క్షీరసాగరం చూచిన
వారు కలరొ లేరో గాని
నాగార్జున సాగరమ్ము
నయనానందకరమ్ము

... .... ....
తెలుగువారి కన్నులలో

వెలుగు వెలసె నీనాడు

నలుగురిలో తలయెత్తుక

నిలువగలము ఈరోజు

జలబిందువులో విద్యుత్

కలశమ్ములు కలవు

హలము జాడలో తీయని

ఫలములెన్నో కలవు

... ... ... ... ...
రాళ్ళలోకి బీళ్ళలోకి

నీళ్ళు చేర్చు సాగరం

కడుపు కింత తిండి పెట్టి

కరుణ చూపు సాగరం"[3]

క్షీరసాగరం పురాణాల్లో చదవడమే, కాని క్షీరసాగరం లాంటి నాగార్జున సాగరం ఆంధ్రుల పాలిట కల్పతరువుగా అవతరించి, అందరి బాధలు ఈడేర్చే కన్నతల్లిలాంటిదని అభివర్ణిస్తున్నారు. ప్రకృతిని మానవుడు వశపర్చుకేలేడంటారు. అది తప్పు, మానవ వశమేనని రుజువైంది దీనివలన. చిన్న జలబిందువులో కూడా విద్యుత్ కలశాలెన్నో వుంటాయని దాశరథిగారి కవితా నిరూపణ, విద్యుత్తు జలం నుండి పుడుతుందని చిన్న జలబిందువులో మహా విద్యుత్ దాగి వుంటుందని, అది ప్రపంచానికి కాంతినిస్తుందని, ఇదంతా మానవ విజ్ఞానానికి సంకేతమని వారి భావన.

జలంతోనే వ్యవసాయం సాధ్యమవుతుంది. దాని వలన మానవుల కష్టాలు తొలగిపోతాయి. వన్య సంపదతో భూమి కళకళలాడుతుంది. ఇక నుండి తిండిలేనివాడు, చదువు రానివాడు ఉండడని భవిష్యవాణిని వినిపిస్తున్నారు. ఇది కేవలం సాగరం కాదు. తెలుగు సీమను స్వర్గమయం చేయడానికి భూమికి దిగిన ఆ క్షీరసాగరం ఈ నాగార్జున సాగరమని వర్ణించారు.

ఎందరో మహానుభావులు ప్రాణత్యాగాలు చేసి సంపాదించిన రాష్ట్రాన్ని తిరిగి ముక్కలు చేయకూడదని తెలియజేస్తున్నారు సమైక్యాంధ్రము ఖండికలో –

"రెండు శతాబ్దాల పిదప
నిండుగ ఒకటైన నేల
రెండు దశాబ్దాలలోనె
రెండౌనని భయపడుటా?
రణం పెంచు మతంలాగ
.... .... ..... ....
కమ్మని నా తెలంగాణ
తొమ్మిది జిల్లాలేనా?
బహుళాంధ్రకు తెలంగాణ
పర్యాయ పదం కదా?
ఇప్పటికైనా అంతా
తప్ప తెలుసుకున్నారు
తెలుగుజాతి నొక్కటిగా
నిలుపదలచుకున్నారు"
"విడిపోవుట చెడిపోవుట
విడిపోవుట పడిపోవుట
కలిసియుంట గెలుచుకొనుట
.... .... .... ....
ఆంధ్ర మొక్కటనిపింతా"[4]

రాజకీయ నాయకుల ప్రలోభాలకు రాష్ట్ర విభజన సమస్యగా వుంది. ఇది చాలా అనాచారమని అలాంటి వారిని మతరక్కసి లాగానే, రాజకీయ రాక్షసి కూడా కక్షకట్టి అప్పుడప్పుడు ప్రజలపై విరుచుకుపడుతుందంటున్నారు.

దేశాన్ని విభజించి పాలించే తత్త్వాన్ని బ్రిటీషువాళ్ళు నారుపోసి పెంచిందే. ఆ సాంప్రదాయాన్ని మన నాయకులు కూడా సమయానుకూలంగా పెంచి పోషిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజలు మేల్కొని జాగ్రత్త వహిస్తే తెలుగుజాతి యావత్తు ఒక్కటిగా వుంటుందని సూచిస్తున్నారు.

అభ్యుదయాన్ని కాంక్షిస్తూ 'నైలునదీ బాలులతో' ఖండికలో –

"ప్రతి ఇసుక కణం నుండి
ద్రాక్షాలత పొటమరించు
ప్రతి చీకటి రేయి నుండి
భానుబింబమవతరించు"[5]
"బొగ్గు గనుల – వజ్రాలు
మొగ్గలు తొడిగే రీతిని
పాతాళం నుండి – గంగ
పైకెగిసే రీతిని
వెనుకబడిన మీ నుండి
విజృంభించు ప్రగతి చండి"[6]

అట్టడుగు వర్గాల అభ్యున్నతిని ఆశించారు. సహజంగా బొగ్గుగనుల్లో వజ్రాలు దొరుకుతాయి. పాతాళంలోనున్న గంగ పైకి వస్తుంది. అలాగే అట్టడుగు వర్గం నుంచి ప్రగతి అనే చండి విజృంభిస్తుంది. ఆ వర్గమే మీ వర్గమంటారు. చారిత్రక సత్యం కూడా ఇదే. రాజుల విజయాలకు తోడయింది అట్టడుగు వర్గాలే. దాశరథి ఆ దృక్పథాన్ని నైలునదీ బాలురకు అన్వయింపజేశారు.

"తిమిరంతో సమరం" ఖండికలో యుద్ధాలు కల్పించి వాటికి బలయ్యేటట్టు చేసేది రాజకీయ నాయకులని, వాటిలో ప్రాణాలు కోల్పోయేది సామాన్యులేననే బాధను వ్యక్తపరుస్తున్నారు. ఆకలితో అల్లాడే ప్రజలు కోట్లానుకోట్లుంటే, ఆయుధాలకోసం విపరీతమైన ధనం వెచ్చిస్తున్నారని తెలియజేశారు.

"పిచ్చుకపై బ్రహ్మాస్త్రం
వేసే వారున్న నాడు
అవనిపైన శాంతి లేదు
అని సేయుట ఆగిపోదు

... ... ...

కూడులేని కోట్ల జనులు
గోడు గోడు మంటుంటే
కోట్ల ధనం ఆయుధాల
కొఱకు ఖర్చు చేసేరు

... ... ...

తిమిరంతో ఘన సమరం
జరిపిన బ్రతుకే అమరం
కవితా తేజోవలయం
అవని శాంతికది నిలయం"[7]

బలహీనుల మీద బలవంతులెపుడూ కాలుదువ్వుతూనే వుంటారు. అది ప్రకృతి సిద్ధం తింటానికి తిండిలేకున్నా, ఆయుధాలకు మాత్రం అదుపులేదు.

ప్రపంచంలో ఒకవైపు రాక్షస ప్రవృత్తి భీకర స్వరూపం పెరుగుతున్నా, మానవత గల మేధావులు కవులు శాంతి అవశ్యకతను గుర్తించి దానికోసం పాటుపడ్డారు. ఈ విధమైన అనేక మానవతా దృక్పథాలు గల ఖండికలు ఈ సంపుటిలో ఎన్నో వున్నాయి. మానవత కోసం పాటుపడ్డ వారిలో దాశరథి ఒకరుగా పేర్కొనదగినవారు.

## పాదసూచికలు

1. తిమిరంతో సమరం, దాశరథి, పుట : 22.
2. తిమిరంతో సమరం, దాశరథి, పుట : 22.
3. తిమిరంతో సమరం, దాశరథి, పుటలు : 26, 27.
4. తిమిరంతో సమరం, దాశరథి, పుటలు : 67, 68.
5. తిమిరంతో సమరం, దాశరథి, పుట : 50.
6. తిమిరంతో సమరం, దాశరథి, పుట : 51.
7. తిమిరంతో సమరం, దాశరథి, పుటలు : 51.

కవితా సంపుటి : **గుడిసెలు కాలిపోతున్నై** (వచన కవిత)

కవి : **బోయి భీమన్న**

అవార్డు పొందిన సంవత్సరం : **1975**

## కవి జీవిత విశేషాలు :

బోయి భీమన్న 1911 లో తూర్పు గోదావరి జిల్లా మామిడికుదురు గ్రామంలో జన్మించారు. తల్లిదండ్రులైన నాగమ్మ-పల్లయ్యగార్లకు రెండో సంతానం వీరు. తండ్రి తాత్త్విక చింతన గలవాడు. నిరుపేద కుటుంబం. కాబట్టి 11వ సంవత్సరం వరకు అక్షరభ్యాసం జరగలేదు. 1935లో కాకినాడ, పి.ఆర్. కాలేజీలో బి.ఏ. పూర్తి చేశారు.

1936 లో తాపీ ధర్మారావు సంపాదకత్వంలో వెలువడిన 'జనవాణి' తెలుగు దినపత్రికలో సహాయ సంపాదకులుగా చేశారు. 1937 లో రాజమండ్రిలో బి.ఇడి. చదువుతూ ప్రముఖ హరిజన నాయకులు కుసుమ ధర్మన్నగారి సంపాదకత్వంలో వెలువడ్డ 'జయభేరి' వారపత్రికలో సహాయ సంపాదకులుగా చేశారు. 1938-39 సంవత్సరాల్లో గూడవల్లి రామబ్రహ్మంగారి 'ప్రజామిత్ర' పత్రికలో సహాయ సంపాదకులుగా చేశారు. 1940 నుండి 1945 వరకు ఉపాధ్యాయ వృత్తిలో వున్నారు.

1946 నుండి రాజకీయ రంగంలో ప్రవేశించారు. ప్రదేశ్ కాంగ్రెస్ ఆర్గనైజర్గా , హరిజన సేవక్ సంఘ్ సంయుక్త కార్యదర్శిగా, ఆ తర్వాత మద్రాసు రాష్ట్రంలో అసిస్టెంట్ పబ్లిసిటీ ఆఫీసర్గా ఉద్యోగం చేశారు. 1950లో నార్ల వెంకటేశ్వరరావు సంపాదకత్వంలో మద్రాసు నుండి వెలువడే 'ఆంధ్రప్రభ'లో సహాయ సంపాదకులుగా ఉన్నారు. 1955 లో జర్నలిజానికి స్వస్తి చెప్పి ఆంధ్ర రాష్ట్రంలో అనువాదశాఖ మరియు పుస్తకాల నమోదు అధిపతిగా తిరిగి ఉద్యోగంలో చేరారు.

1960 లో నవ్య సాహితి సమితి అధ్యక్షుడుగా అఖిలభారత ప్రథమ తెలుగు రచయితల మహాసభలకు సారథ్యం వహించారు. 1974 లో కేంద్ర సాహిత్య అకాడమి తెలుగు సలహా సంఘం సభ్యులుగాను, అదే సంవత్సరం ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సంయుక్త కార్యదర్శిగాను ఎన్నుకోబడ్డారు. 1976లో 'గుడిసెలు కాలిపోతున్నై' కవితా సంపుటికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. అదే సంవత్సరంలో వారణాసిలోని కాశీ విద్యాపీఠంవారిచే గౌరవ డాక్టరేట్ ( డి.లిట్.) ప్రధానం చేయబడింది. 1978లో ఆంధ్రప్రదేశ్ విధానపరిషత్తు సభ్యులుగా నియమింపబడ్డారు. ఇంకను అనేక సంస్థలచే గౌరవింపబడ్డారు. ఆంధ్రప్రదేశ్లోని వివిధ విశ్వవిద్యాలయాల సెనేట్లలో సభ్యత్వం పొందారు.

**బోయి భీమన్నగారి రచనలు :**

| | | |
|---|---|---|
| 1. దీపసభ | – | పద్యకావ్యం |
| 2. మధుబాల | – | గీతకావ్యం |
| 3. రాగోదయం | – | గేయ సంపుట |
| 4. భీమన్న కావ్యకుసుమాలు | – | లఘుకృతుల సంపుటి |
| 5. పాలేరు | – | నాటకం |
| 6. కూలిరాజు | – | నాటకం |
| 7. రాగవాసిష్ఠం | – | నాటకం |
| 8. అసూయ | – | నాటిక |
| 9. పడిపోతున్న అడ్డుగోడలు | – | నాటిక |
| 10. మధుగీత | – | ముక్తకాల సంపుటి |
| 11. పైరుపాట | – | గేయ నాటిక |
| 12. మానవుని మరొక మజిలీ | – | గేయ నాటకం |
| 13. బాలయోగి | – | నాటకం |
| 14. అనాది కొస నుంచి అనంతత్వంలోకి | – | వచన కవితల సంపుటి |
| 15. త్రిపదలు | – | ముక్తకాల సంపుటి |
| 16. సెవెంత్ సీజన్ | – | ఆంగ్ల కవితల సంపుటి |
| 17. చిత్ర కళాప్రదర్శన | – | పది నాటికల సంపుటి |
| 18. జానపదుని జాబులు | – | లేఖా సంపుటి |
| 19. ప్రకృతిలో మానవ ప్రకృతి | – | కావ్య సంపుటి |
| 20. రాగవైశాఖి | - | లేఖాకావ్యం (వచనం) |
| 21. అకాండ తాండవం | - | నృత్యగేయకావ్యం |
| 22. పిల్లీ శతకం | - | వ్యంగ్య రచన |
| 23. రాజకీయ వీరుడు – డాక్టరుభాను | – | జీవిత చరిత్ర |
| 24. ధర్మంకోసం పోరాటం | - | సాంఘిక, రాజకీయ సిద్ధాంత గ్రంథం |
| 25. ఏక పద్యోపాఖ్యానం – సవ్యాఖ్యానం | – | వ్యంగ్య రచన |
| 26. అశోకవనిలో రాముడు | - | పద్యకావ్యం |
| 27. రాభీలు | - | గేయాల సంపుటి (352) |

| | | |
|---|---|---|
| 28. ఆదికవి వాల్మీకి | - | నాటకం |
| 29. మణిమానసం | - | పద్యకావ్యం |
| 30. గుడిసెలు కాలిపోతున్నై | - | గద్య కవితల సంపుటి |
| 31. కేదారీశ్వరి | - | తెలుగు నేల పాటలు |
| 32. బొమ్మ | - | గేయకావ్యం |
| 33. ప్రగతి | - | నాటకం |
| 34. జన్మాంతర వైరం | - | కర్మసిద్ధాంత కావ్యం |
| 35. శివాలికలు | - | సాంస్కృతిక విప్లవ కవితల సంపుటి |
| 36. రాధతో ఎగ్జిబిషనుకు | - | |
| 37. ఓయి ! కవీ! కవిత్వం రాయి | - | |
| 38. భీమన్న ఉగాదులు | - | ఉగాది కవితల సంపుటి. |

**అముద్రితాలు :**

1. గోరువంకలు (నఖక్షత్రాలు, టుమ్రీలు) – రాజకీయ, సాంఘిక వ్యంగ్య విమర్శల మినీకవితలు
2. అతికిన ముక్కలు - గేయ పద్యకావ్యం
3. సినీమని – మనీసిని - గేయ నాటికలు
4. వేదవ్యాసుడు - నాటకం
5. ధర్మవ్యాధుడు - నాటకం
6. క్షీరసాగరం - నవల

**సత్కారాలు :**

1. 1968లో 'మహాకవి' బిరుదు ప్రదానం
2. 1971లో 'సాహితి వతంస' బిరుదు ప్రదానం
3. 1971లోనే ఆంధ్ర విశ్వ కళా పరిషత్ వారిచే 'కళాప్రపూర్ణ' సత్కారం
4. 1973 లో భారత ప్రభుత్వంచే 'పద్మశ్రీ' బిరుదు ప్రదానం
5. 1975లో మొదటి ప్రపంచ తెలుగు మహాసభల్లో సత్కారం.

## గుడిసెలు కాలిపోతున్నై – అనుశీలన

మత, రాజకీయ, సాంఘిక విమర్శతోపాటు, అనేక సమస్యలపై అనేక సందర్భాల్లో రాసిన 57 వచన కవితల సంపుటి ఇది. భీమన్నగారి కావ్య కుసుమావళిలో ఇది అగ్రస్థానాన్ని పొందింది. వీరి ప్రాపంచిక అవగాహనకు, నవ్యభావాల వ్యక్తీకరణకు, స్థిరమైన అభిప్రాయాల్ని అరమరికలు లేకుండా సూటిగా చెప్పే తత్వానికి ఈ గ్రంథం ప్రబల నిదర్శనంగా నిలుస్తుంది.

భారతదేశంలో గుడిసెలు ఎప్పుడూ తగలబడుతూనే వుంటాయి. మళ్ళీ వెలుస్తూనే వుంటాయి. దీనికి కారణం ఈ దేశంలోని దోపిడీ విధానమే. వేదకాలం నుంచి నేటి వరకు రాజ్యపాలన చేసిన అనేకమంది రాజుల స్వార్థంవల్ల, వారికి సహకారంగా నిల్చిన వారి వ్యవస్థ వల్ల ఈ సమాజానికి అన్ని రకాల అవస్థలు వచ్చాయని వాపోతారు.

బానిసత్వాన్ని పెంచి పోషించిన భారతదేశంలోని పేదవారి గుడిసెలు లాగే వారి బతుకులు కూడా అల్పాయుష్షు కలిగి వుంటాయి. ఉన్నవాడు మరీ ఉన్నవాడు అయిపోతుంటాడు. ఈ స్థితిని హృద్యంగా తెలిపారు.

"ఒకసారి కాలిపోయిన గుడిసెలు
మళ్ళీ కాలిపోవడానికి
ఎక్కడినుండి వస్తుంటై?
అదే మన ధర్మంలోని రహస్యం
ధర్మసంస్థాపనార్థం
ఈ గుడిసెలు
మళ్ళీ మళ్ళీ అవతరిస్తుంటై
పోతుంటై, పుట్టుకొస్తుంటై
ఈ విషయం సాగడం ఎంతవరకు?
రహస్యం గుడిసెవాళ్ళకు తెలిసేవరకు"[1]

దీనిలో పాలకుల అసమర్థతల్ని, గుడిసెవాసుల అమాయకత్వాన్ని చక్కగా చిత్రించారు.

మతాన్ని స్వార్థపరుల తమ ఇష్టం వచ్చినట్లు స్వప్రయోజనాలకు వాడుకుంటున్నారని, దేశంలో అవినీతిని, లంచగొండితనాన్ని గూర్చి 'ప్రపంచ పోటీలు' అనే కవితలో ఇలా చెప్పారు.

"లంచగొండితనం
మన జాతీయ క్రీడ కదా!
దానికి నోబెల్ ప్రైజ్ ఇస్తే
ప్రతి ఏడాదీ అది మనకే రాదా!! "[2]

ఇది ఎవరు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా, ముమ్మాటికి మంచి మనిషన్న వాడు అంగీకరించవలసిందే.

తెలుగు సినిమాల్లోని శృంగార సన్నివేశాల్ని గూర్చి, బూతుపాటల్ని గూర్చి, గీత రచయితలు పాత కవిత్వాన్ని కాపీకొట్టే తీరుని వ్యంగ్యంగా, ఎత్తి పొడుపుగా చక్కగా చెప్పారు. నిరంకుశా: ప్రొడ్యూసరా: అనే కవితలో

"స్పాంజిని నీళ్లతో ముంచి పిండినట్లుగా
పాటలో ప్రతి మాటనూ
సెక్సులో ముంచి పిండాలి మరి
ఎన్ని దారిద్రాలకైనా తట్టుకోవచ్చు
సెక్సు దరిద్రం మహా దుర్భర మండి
పిండండి వండండి వడ్డించండి
ఎంత సెక్సునైనా తాగేయగలరు
మన ఆధునిక ప్రేక్షక మహాజనులు"[3]

ప్రొడ్యూసర్లు మానవ బలహీనతల్ని సొమ్ము చేసుకోవడంకోసం విచ్చలవిడగా సినిమాల్లో పచ్చి బూతుల్ని చూపిస్తూ డబ్బుతో బాక్సులు నింపుకుంటున్నారనే ఆవేదన దీనిలో వెల్లడించారు. ఇన్ని రకాల రుగ్మతల్ని, అసమానతల్ని, అక్రమాల్ని, అన్యాయాల్ని సృష్టించిన భగవంతుణ్ణి మార్చాలని అంటారు. 'సృష్టికర్తనే మార్చాలి' అనే గేయంలో పూరిగుడిసెల్ని సృష్టించింది మేడలైతే, మేడల్ని సృష్టించింది పూరిగుడిసెలేనని పేదల దీనస్థితిని స్పృశించారు.

"మేడ కూలినా
ప్రమాదం గుడిసెకేనా
తప్పు యజమానిదైనా
శిక్ష బానిసకేనా
మార్చవలసింది సృష్టిని కదా!
అసలు సృష్టికర్తనే మార్చవలసి వున్నదా"[4]

అని ప్రశ్నిస్తున్నారు భీమన్న. అరిటాకు వచ్చి ముల్లమీద పడ్డా, ముల్లు వచ్చి అరిటాకు మీద పడ్డా అరిటాకే నష్టపోయేది. అలాగే ధనవంతుల దృష్టిలోను తప్పు ఎలా జరిగినా పేదలే నష్టపోతున్నారని, పేదల పక్షాన మానవ దృక్పథం మారాలని ఆవేదన వెలిబుచ్చారు లేకుంటే సృష్టి ధర్మమే మారాల్సిన అవసరమొస్తుందని తెలియజేస్తున్నారు

ఈ విధంగా భీమన్నగారి 'గుడిసెలు కాలిపోతున్నై' కవితా సంపుటి హేతువాద దృక్పథంతో అట్టడుగు ప్రజల అభ్యుదయాన్ని కాంక్షించే విధంగా వుంది. అంబేద్కరిజానికి అక్షర రూపం ఈ సంపుటి. ఆధునిక కవిత్వంలో దీనికి ప్రత్యేకమైన గుర్తింపు, యశస్సు చిరకాలం ఉంటుంది.

## పాదసూచికలు

1. గుడిసెలుకాలిపోతున్నై – పుట: 1
2. ” పైది ” –పుట: 46
3. ” పైది ” –పుట: 82
4. ” పైది ” - పుట: 117

కవితా సంపుటి : **కుందుర్తి కృతులు** (వచన కవిత)

కవి : **కుందుర్తి**

అవార్డు పొందిన సంవత్సరం : **1977**

## కవి జీవిత విశేషాలు :

ఆధునికాంధ్ర కవిత్వంలో అత్యంత ఆధునికుడూ, వచన కవితా పితామహుడూ, అభ్యుదయ కవి అయిన కుందుర్తిగారి పూర్తిపేరు కుందుర్తి ఆంజనేయులు. ఈయన 1922వ సంవత్సరం డిసెంబర్ నెల 16వ తేదీన గుంటూరు జిల్లాలోని నర్సరావుపేట తాలూకాలోని కోటవారి పాలెంలో పుట్టారు. ఇతని తల్లిదండ్రులు నరసమ్మ కామయ్యలు. ఇతని పూర్వీకులు కుందుర్తి వాస్తవ్యులు కావటం వల్ల ఆయన ఇంటి పేరు కుందుర్తి అయ్యింది. సాహితీ లోకంలో ఈయన పేరు కుందుర్తిగా ప్రసిద్ధి పొందింది. బాల్యంలోనే తండ్రిని పోగొట్టుకున్నారు. ఇతని అక్షరాభ్యాసం వీరి తాతగారి ఊరైన వినుకొండలోనే ప్రారంభమయింది. కుందుర్తిగారికి సాహితీ పరిజ్ఞానం తాతగారైన జొగ్గరవు వేంకట కృష్ణయ్య దగ్గర నుంచి భారత, భాగవత, రామాయణాల శ్రవణం వలన కలిగింది. వీరి తాతగారి మిత్రులు పలువుల వేంకట శివయ్య వలన కమ్యూనిష్టు సిద్ధాంతాలు వంటబట్టినాయి. శివయ్య పరిచయం వల్లే కుందుర్తి అభ్యుదయ కవి కాగలిగాడేమో.

వీరు ఎనిమిదవ తరగతి వరకు వినుకొండలోను, ఎస్.ఎస్.ఎల్.సి. వరకు బెజవాడలోను చదివారు. తరువాత విజయవాడలోని ఎస్.ఆర్.ఆర్. కాలేజీలో 1941 లో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. 1943 లో గుంటూరులోని ఆంధ్ర క్రిష్టియన్ కాలేజిలో బి.ఏ. పూర్తి చేశారు. ఇతనికి 1942లో సుందరమ్మతో వివాహం జరిగింది. వీరికి ఆరుగురు సంతానం.

తెనాలి తాలూకాలోని రేపేంద్రపాడు నేషనల్ కాలేజిలో ఆంగ్లభాషా బోధకునిగా చేరారు. 1944లో ఆ కాలేజికి ప్రిన్సిపాల్ అయ్యారు. 1944-45 మధ్య కోటవారి పాలెం గ్రామ మునసబుగాను, 1946 లో గుంటూరు 'టొబాకో మార్కెటింగ్ కమిటీ' ఇన్స్పెక్టర్గానూ , 1956 లో కర్నూలు నుంచి అదే వృత్తితో హైదరాబాదుకు బదిలీ అయ్యారు. 1965లో మహబూబ్నగర్కు తరువాత 1966లో హైదరాబాదుకు 'డిస్ట్రిక్ట్ పబ్లిక్ రిలేషన్స్' ఆఫీసర్గా బదిలీ అయ్యారు. 1977లో ఆంధ్రప్రదేశ్ తెలుగు మాస పత్రికకు సంపాదకుడుగా ఉంటూ ఉద్యోగ విరమణ కావించారు.

వినుకొండలో చదివే రోజుల్లో తెలుగు పండితులుగా ఉన్న గుర్రం జాషువాతో పరిచయం అయింది. జాషువాగారు రచించిన 'ఫిరదౌసి' కావ్యానికి కుందుర్తిగారు ప్రథమ శ్రోత కాగలిగారు. జాషువాగారి వద్ద శిష్యరికం లభించటంతో కుందుర్తిగారిలో సాహిత్యాభిరుచి రేకెత్తింది. ప్రాచీన ఆధునికాంధ్ర కవిత్వంలో

మహాకవి అయిన విశ్వనాథ సత్యనారాయణగారు కుందుర్తిగారికి తెలుగు పండితునిగా ఉండటం అతను మహాభాగ్యంగా భావించారు. చదువుకునే రోజుల్లో వీరికి బెల్లంకొండ రామదాసు, ఏల్చూరి సుబ్రహ్మణ్యంతో పరిచయం కలిగింది. వీరిద్దరితో కలిసిమెలిసి తిరుగుతూ స్నేహంగా ఉంటూ కవిత్వ విషయాల్ని చర్చించుకుంటూ ఉండేవారు. గుంటూరులో ముదిగొండ వీరభద్రమూర్తి, కోట వీరాంజనేయ శర్మ, ధనకుధరం అబ్బరాజు శర్మ, కొంపెల్ల శ్రీరామ మూర్తి వంటి సాహితీ మిత్రుల పరిచయంతో కుందుర్తికి అష్టావధానం, ఆశుకవిత్వం వంటి కవిత్వ గారడీలతో సాన్నిహిత్యం అలవడింది. అతని కాలంలో ఉన్న కవులలో శ్రీశ్రీ నుంచి, ఎన్. గోపి వరకు అందరితో సన్నిహిత సంబంధం కలిగి ఉండేవారు. యువకవి మిత్రులు వీరి దగ్గరకు వస్తే వీపు తట్టి కవిత్వం వైపు ప్రోత్సహించడం కుందుర్తిగారి దినచర్య.

నర్సారావుపేటలో నవ్యకళాపరిషత్తు స్థాపన విషయంలో కుందుర్తిగారు కూడా కృషి చేశారు. ఈ పరిషత్తు ముఖ్య వ్యవహర్తగా పని చేస్తూ ఉండేవారు. 1944 లో సంస్థ ద్వారానే కుందుర్తిగారు బెల్లంకొండ, ఏల్చూరిలతో కలిసి 'నయాగరా' కవితా సంపుటి వెలువరించారు. ఇది అభ్యుదయ, వచన కవిత్వంలో ఒక మైలురాయి వంటిది. 1936 లో అభ్యుదయ రచయితల సంఘం ఏర్పడింది. శ్రీశ్రీ నాయకత్వం వహించగా కుందుర్తి అందులో సభ్యునిగా చేరి ఆ సంఘ పురోగతికి ఎంతగానో శ్రమించారు.

1966 లో 'ఫ్రీవర్స్ ఫ్రంట్' సంస్థను స్థాపించారు. ఈ సంస్థ ద్వారా కుందుర్తి 'నగరంలో వాన' (67)) 'నాలోని నాదాలు' (67), సి.వి. కృష్ణారావు 'వైతరిణి' (67) అనే కవితా సంపుటాలు, 'వచన కవిత' (67) అనే వ్యాస సంకలనం, 'తరంతరం' (76) అనే వివిధ కవుల సంపుటి ప్రచురితం అయ్యాయి. కుందుర్తి ఈ సంస్థను అకాడమీ సభ్యత్వం సంపాదించుకోవటం కొరకు స్థాపించాడనే దుష్ప్రచారం చేశారు. కుందుర్తిగారు వాటిని పట్టించుకోకుండా కృషి చేశారు. ప్రతి సంవత్సరం ఉత్తమ వచన కవితా సంపుటికి బహుమతినిస్తూ వచన కవిత మహోద్యమాన్ని ప్రోత్సహిస్తుండేవారు.

ఆధునికాంధ్ర కవిత్వంలో, అందులోను అభ్యుదయ కవిత్వంలో తన అవిరళ కృషితో, పట్టుదలతో, కార్యదీక్షతో వచన కవితా మహోద్యమానికి మూల విరాట్టయి వచనకవితా పితామహునిగా వెలుగొందిన కుందుర్తి ఆంజనేయులు సెరిబ్రల్ హెమరేజ్తో బాధపడి 1982, అక్టోబర్ 25న తుదిశ్వాస విడిచారు.

కుందుర్తి సంస్మరణార్థం ఫ్రీవర్స్ ఫ్రంట్ ప్రతి సంవత్సరం ఒక ఉత్తమ వచన కవితా సంపుటికి బహుమతినిస్తూ వచన కవితను ప్రోత్సహిస్తూ ఉంది.

**రచనలు:**

1. ఆపదుద్ధారక శతకం - 1937
2. రసధుని (పద్యకావ్యం) - 1940

3. అమావాస్య (పద్యకావ్యం) - 1940
4. నా ప్రేయసి (ఖండకావ్యం) - 1940
5. సౌప్తికం (దీర్ఘకవిత) - 1942
6. నయాగరా (కవితా సంపుటి) - 1944
7. తెలంగాణ (కవితా సంపుటి) - 1956
8. ఆశ (వచన కవితా నాటకం) - 1958
9. యుగేయుగే (కవితల సంపుటి) - 1958
10. నగరంలో వాన (కవితల సంపుటి) - 1967
11. కుందుర్తి కృతులు (కవితల సంపుటి) - 1975
12. హంస ఎగిరిపోయింది (కవితల సంపుటి) - 1982
13. తీరా నేను కాస్తా ఎగిరిపోయాక (కవితల సంపుటి) -
14. కుందుర్తి పీఠికలు (స్పందన సాహితీ సమితి) - 1977

**వ్యాసాలు :**

1. రేడియో ఉపన్యాసాల కోసం రాసినవి – 6 వ్యాసాలు
2. వివిధ పత్రికల కోసం రచించినవి - 46 వ్యాసాలు

వీరి 'నగరంలో వాన', 'నాలోని నాదాలు' కవితా సంపుటాలకు సోవియట్ లాండ్ నెహ్రూ అవార్డు, 1969లో. 'నగరంలో వాన' కవితా సంకలనానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు, 1970లో వచ్చింది. 'కుందుర్తి కృతులు' సంకలనానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, 1977లో లభించింది.

## కుందుర్తి కృతులు – అనుశీలన:

కుందుర్తి తన రచనకు కావ్యవస్తువులుగా సామాన్య మానవుని దగ్గర నుంచి దండియాత్రదాకా, నగరంలో వాన దగ్గర నుంచి తెలంగాణా దాకా, ఆకలి నుంచి అవినీతి దాకా గ్రహించి వస్తు వైవిధ్యాన్ని ప్రదర్శించారు. మానవ శ్రేయస్సును కాంక్షించే అభ్యుదయ కవి అయిన కుందుర్తి సంఘంలో ఉండే మానవుల్ని వారి జీవిత స్థితిగతుల్ని, వారిలో ఉండే ఆర్థిక అసమానతల్ని, యుద్ధాల్ని, బాధల్ని, నిరాశని, నిస్పృహల్ని మొదలైన వాటిని వచన కవితకు ఇతివృత్తాలుగా గ్రహించి రచనలు చేశారు. కనుకనే –

"పసలేని పాతకథల జోలికి పోకుండా వీరకథలను
పూలుగా తెచ్చి తెలుగు భారతి కొప్పున ముడవమన్న
ఆ దేశం చరిత్ర తమ వేపు చూసిన చూపులో గమ

నించారు కుందుర్తి"[1] అని అన్నారు ముదిగొండ వీరభద్ర శాస్త్రిగారు.

'నయాగరా', 'తెలంగాణ', 'ఆశ', 'యుగేయుగే', 'నగరంలో వాన', 'నాలోని నాదాలు', 'మాతృగీతం', 'ఇది నా దేశం', 'సాహసయాత్ర', 'భగవంతునికి బహిరంగ లేఖ', 'అనువాద మాల' 'పేకువ వెలుగులు', 'దండియాత్ర', 'శిక్ష ఏమిటి'- కృతులన్నింటి సమాహారమే కుందుర్తి కృతులు.

దీనిలోని 'దండియాత్ర'లో కానిస్టేబుల్ చంద్రయ్య ఒక పాత్ర. ఇతనికి దేశభక్తి చాలా ఎక్కువే. అందుకే 'దెబ్బకు దెబ్బ మందు' అనే భావం గలవాడు. అలాంటివాడు దండియాత్రకు పరిగెత్తాడు. 'నేను వెళ్తాను, గాంధీజీని ఒప్పిస్తాను, అహింస అనే ఒక్క షరతు తీసెయ్యమని కోర్తాను' అనుకుంటూ వెళ్ళాడు. 'భక్తిమీద వలవు, బ్రహ్మాంబుతో పొత్తు' వీటిల్లో ఏదీ విడుచుకోలేనన్న అభిప్రాయం గలవాడు. దీనిలో కథానాయకుడైన గాంధీ మహాత్ముని నిజరూపం అలాంటిది. ఆయనొక చిత్రమైనవాడు, ఆయన ఎవరికీ అర్థంకాడు. అయినా అంతా ఆయన్ని అనుకరిస్తూనే ఉంటారు. కుందుర్తి మాటల్లో –

"అందరినీ నిద్రలేపి ఆ పోరుబందరు తగాదాల తపస్వి
భారత ప్రజల ఉత్సాహపు మంటల మీద
అప్పుడప్పుడు చన్నీళ్ళు చల్లుతాడు!
… … … … … … …
ఆయన్ను ఎవరూ ఏమనలేరు
ఆయన ఒక మహా నియంత
అయినా అందరూ సమ్మోహితులై ఆయన్ను అనుసరిస్తారు"[2]

కవి కూడా సమ్మోహంలో పడ్డాడు. వ్యాజస్తుతులూ, నిందలూ పూలమాలగా గాంధీగారి మెళ్ళో వేశారు.

దీనిలో ఏడు ఖండాలున్నాయి. 1. స్వేచ్ఛాగీతి నా మార్గం, 2. సముద్రం త్రాగబోయినవాడు, 3. 'ఉప్పంటే నిప్పు', 4. రాజద్రోహమే నా మతం, 5. కానిస్టేటుల్ చంద్రయ్య కథ. 6. సాహస సంకేతయాత్ర, 7. పునాదులు కదిలాయి.

'సముద్రం త్రాగబోయినవాడు' ఖండికలో గాంధీజీ తాను సముద్రం తాగబోతే అది పవిత్రం కాదు. తాను అగస్త్యుడైతే ఆశ్చర్యం లేదు. దేవనూరులో 'పెద్దేరు' తప్ప బయటి ప్రపంచం ఎరగని పెరుమాళ్ళును సముద్రం ఆపోశనం పట్టడానికి సిద్ధపడి పరుగులెత్తే అగస్త్యునిగా మార్చాడు.

'ఉప్పంటే నిప్పు' ఖండికలో ఆనాడు దేశంలో ఉన్నపరిస్థితి వర్ణన, ప్రజల మనోలక్షణం వర్ణింపబడింది.

“హఠాత్తుగా ఒకరోజున ఆయనకు (గాంధీజికి)
ఆలోచనల రోడ్డు మీద నడచివెళ్తోంటే
తళతళా మెరుస్తున్న ఆయుధం ఒకటి దొరికింది
ఉప్పు చేస్తానని గొప్పగా ప్రకటించాడు
ఉప్పంటే నిప్పని అప్పుడే ఎవరికి తెలుస్తుంది”[3]

ఉప్పులేని కూరలా చప్పగా ఉన్న భారతీయ దాస్య జీవనంలో సంచలనం బయలుదేరింది. ఈ సంచలనాన్ని ఎంతో కల్పనా రమణీయంగా వర్ణించారు కుందుర్తి.

చాలా ప్రౌఢంగా, మనోజ్ఞంగా, కవితాత్మకంగా, భక్తియుక్తంగా గాంధీజీని, గాంధీతత్త్వాన్ని వర్ణించిన ఘట్టాలెన్నో ఉన్నాయి. మొత్తం మీద దండియాత్ర ఒక చక్కని లఘుకావ్యం.

**సాహసయాత్ర:**

ఇది కుందుర్తి వచన కవితా కథా కావ్యాల్లో అనువాద కావ్యంగా రూపుదిద్దుకుంది. ఇది మిర్జో తూర్సున జాడె కావ్యాన్ని ఇ. ఫెల్లెస్ హెూవర్ ఆంగ్లంలోకి అనువదించగా దాన్ని కుందుర్తి తెలుగు చేశారు. దానిలో ప్రవేశిక, ప్రజలు లేచారు, దేశమాత వేదనారోదనం. మార్గమధ్యంలో, ప్రతాపుని ప్రభుత్వం, విప్లవవీరుల సన్నిధిలో, క్రెమ్లిన్ సమావేశం, ముగింపు అనే ఖండికలున్నాయి. దీనికంతటికీ రష్యా గొప్పతనాన్ని చాటటమే ఫలితాంశం. అభ్యుదయ భావాలు గల కుందుర్తి కమ్యూనిష్టు సిద్ధాంతాల్ని, కమ్యూనిష్టు ప్రభుత్వం దయాగుణాల్ని చాటి చెప్పటం కోసం ఈ కావ్య రచనను చేపట్టాడు. దానికోసం ప్రతాపుని కావ్య నాయకునిగా ఎన్నుకొన్నాడు, భారతమాత దైన్యస్థితిని తెలియజేస్తూ కుందుర్తి –

“రేపంటే భయంతో బ్రతుకంతా వ్యయంతో
ఎన్నాళ్ళు నాకీ దు:ఖావేశం
ఎన్నాళ్ళు నాకీ పరాయి దాస్యం?
లేవండి మనుషుల్లారా, లేవండి సింహాల్లారా
.... .... .... .... ... ....
అంటున్న భారతాంబ”[4]

గూర్చి కళ్ళ ముందుంచారు. ఇలాంటి దయనీయమైన స్థితి నుంచి భారతమాతకు విముక్తిని అందజేయాలనే ప్రతాపుని దృఢ సంకల్పం ఎటువంటిదో కుందుర్తి ఈ కావ్యంలో పేర్కొన్నాడు.

దౌత్య మర్యాదల్ని తిరస్కరించి రాయబారుల్నే చంపబూనడం వలన అతని కిరాతక మనస్తత్వం తెలుస్తుంది.

ఈ విధంగా దీనిలో కుందుర్తి గుండెల్లోని విశ్వమానవతా వాదం వెల్లడి అవుతుంది. ఈ కవితా కథాకావ్యంలో ఇతివృత్త నిర్మాణ దృష్టి కంటే సిద్ధాంత ప్రతిపాదన దృక్పథం ప్రాబల్యం వహించింది.

**అనువాద మూల:**

ఈ కోవలోనిదే అనువాదమాల ఖండిక. దానిలో మా గురువు. ఓనం పండుగ, సరిగ్గా జ్ఞాపకం లేదు గాని, ఒకరినొకరు చూసుకుంటూ, మిత్రుడికి లేఖ, శబరిమల, మూడు గీతాలు. అడవిలో చీకటి పడింది. స్వాతంత్ర్యం సంగీతం అనే శీర్షికలున్నాయి. మలయాళం, బెంగాలీ, పంజాబీ, అస్సామీ కవితల అనువాదాలివి. వీటిలో ఐదు ఖండికలు మలయాళం నుంచి, రెండు బెంగాలీ నుంచి, ఒకటి పంజాబీ, మరొకటి అస్సామీ నుంచి అనువాదాలకు గ్రహించబడ్డాయి. కాని ఇవి చదివేటప్పుడు కుందుర్తి సొంత కవితలనిపించేటట్లున్నాయి.

వల్లథోల్ గురువు గారిని గురించి చెబుతున్న, ఇమ్రుల్ చౌదరి జ్ఞాపకాలను గుర్తి చేసుకుంటున్నా, కుందుర్తి కవితాత్మ కనిపిస్తూనే ఉంటుంది. ఈ అనువాద మాలలో నవరత్నాలున్నాయి. నవనవలాడే పుష్పాల లాగున్నాయి. అవి,

“నక్షత్రాల మణిమాల మెడలో వేసినా
నల్లని మేఘాలు శరీరం మీద బురద పూసినా
నిర్లిప్తంగా ఉండే గగనంలా
నిశ్చలుడు, నిర్మలుడు, యోగీశ్వరుడు నా గురువు”

అన్నాడు వల్లథోల్ గాంధీజిని వర్ణిస్తూ, ఇది వల్లథోల్ కూడా ఆనందించేలా ఉంది. ఈ అనువాదం ‘మా గురువు’ కవితలో.

అలాగే శిక్ష ఏమిటి అనేది వచన కవితా నాటకం. ఇందులో నాలుగు రంగాలున్నాయి. గురవయ్య, రాంబాబు, గోపయ్య, సూత్రధారుడు, ముసలివాడు, ధర్మన్న, పరంధామయ్య, రామయ్య, కవి, ప్రేక్షకుడు, కార్మికులు, వ్యవసాయ కూలీలు పాత్రలుగా రూపకల్పన చేశారు. మధ్యతరగతి ప్రజలకు, ప్రభుత్వ అధికార్లకు మధ్య జరిగిన సంఘర్షణ చిత్రీకరణ ప్రాతినిధ్యంతో ఈ నాటకాన్ని రచించారు.

కుందుర్తి వచన కవిత్వంలో కథా కావ్యాల్ని నిర్మించినా, వచన కవితా నాటకాల్ని రచించినా, వచన కవితా ఖండికల్లో ప్రతిపాదించిన సిద్ధాంతాలకు, పేర్కొన్న విషయాలకు భిన్నంగా మాత్రం వాటిని రచించలేదని తెలుస్తుంది.

## పాదసూచికలు

1. అడుగుజాడలు : కుందుర్తి కృతులపై సమీక్షా వ్యాస సంకలనం – శ్రీనివాస సాహితీ సమితి, హైదరాబాదు, 1976, పుట : 51.
2. దండియాత్ర : కుందుర్తి – 1975, కుందుర్తి సన్మాన సంఘం.
3. – పైది –
4. కుందుర్తి: కుందుర్తి కృతులు – పుట : 661
5. – పైది - పుట : 662

కవితా సంపుటి : **కృష్ణశాస్త్రి కృతులు** (గేయ కవిత)

( Collected works of Krishna Sastry)

కవి : **దేవులపల్లి కృష్ణశాస్త్రి**

అవార్డు పొందిన సంవత్సరం : **1978**

### కవి జీవిత విశేషాలు:

'ఆంధ్రా షెల్లీ'గా శ్రీ దేవులపల్లి ప్రసిద్ధులు. తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం దగ్గరలోని రామచంద్రంపాలంలో 1897 నవంబరు 1 న జన్మించారు. పండిత వంశం వారిది. ఇంట్లో ఏదో రీతిన నిత్యం పండిత గోష్టులు జరుగుతుండటంతో కృష్ణశాస్త్రికి చిన్నతనం నుండే సాహిత్యాభిలాష అలవడింది. శ్రీ దేవులపల్లి తన ఏడేళ్ళ వయస్సులోనే సామర్లకోటలో జరిగిన ఒక సాహిత్య సభలో ఆశువుగా కవిత్వం విన్పించారట. ఆయన తండ్రి, పెదనాయనలు గొప్ప పండితులు అవడంతో, వారి ప్రోత్సాహం యీయనకు ఎంతగానో లభించింది. కానీ, దురదృష్టవశాత్తు దేవులపల్లికి 14 సంవత్సరాలైనా నిండకుండానే పెద్దతండ్రి, తండ్రి కూడా మరణించారు. కానీ వారి ద్వారా సహజంగా లభించిన వారసత్వపు సాహిత్యపు గుబాళింపులు ఎక్కడకు పోతాయి!

స్వగ్రామం పిఠాపురం హైస్కూలులో విద్యాభ్యాసం పూర్తిచేశారు. ఆ పాఠశాలలోని తన గురువులు శ్రీ కూచి నరసింహారావుగారు, శ్రీ రఘుపతి వెంకటరత్నంగార్లు ఆంగ్ల సాహిత్యంలో తనకు అభిరుచి కల్గించారని శ్రీ దేవులపల్లి స్వయంగా పేర్కొన్నారు. శ్రీ రఘుపతి 'ఆధునిక యుగ ధర్మానికి అనుగుణంగా కిటికీలు తెరచి కొత్త చూపు ప్రసాదించారని' శ్రీ దేవులపల్లి అంటారు. బ్రహ్మసమాజం అధ్యక్షుడు కూడా అయిన శ్రీ రఘుపతిగారి ప్రభావం, శ్రీ దేవులపల్లి పై ప్రగాఢంగా పడింది.

ఆ రోజుల్లో పిఠాపురంలో కానీ, దగ్గర్లోని కాకినాడలో గానీ బి.ఏ. కోర్సు లేనందున 1918 లో విజయనగరం వెళ్ళి బి.ఏ. డిగ్రీ పూర్తిచేసి, తిరిగి కాకినాడ పట్టణం చేరారు. అనంతరం పెద్దాపురంలోగల మిషన్ హైస్కూలులో ఉపాధ్యాయ వృత్తి చేపట్టారు. వ్యవహార భాషావాదం, బ్రహ్మసమాజ ఉద్యమం ఉధృతంగా ఉన్న రోజులవి. దాంతో మిషన్ స్కూలులో అధ్యాపక వృత్తిని వదలి, శ్రీ దేవులపల్లి బ్రహ్మసమాజ ఉద్యమంలో పాల్గొన్నారు. బ్రహ్మసమాజంలో చురుకుగా పాల్గొంటూనే మరోవైపు సాహిత్యసేవనూ కొనసాగించారు. సాహిత్యరంగంలో కొత్త చైతన్యానికి, నూతన కవిత్వోద్యమానికి దారిని చూపిన కావ్యం 'కృష్ణపక్షం'.

1920 లో వైద్యం కోసం బళ్ళారి వెళ్తూ, మార్గమధ్యంలో నల్లమల అడవుల ప్రకృతి శోభను తిలకించి, రాసిన భావోద్వేగ తరంగమే-కృష్ణపక్షం కావ్యం. 'కృష్ణపక్షం' వెలువడ్డాక తెలుగు సాహిత్యంలో

సాంప్రదాయపు కవిత్వ శృంఖలాలతో విసిగిపోయిన యువకవులకు నూతనోత్తేజం కల్గిందని తెలుగుసాహితీ పరిశోధకులు అంటారు.

కృష్ణశాస్త్రిలా కవిత్వం రాయాలని ఆనాటి యువకవులు చాలామంది ఉర్రూతలూగారు. ఆ రోజులు నిజంగా కృష్ణశాస్త్రిగారి యుగం. శ్రీశ్రీ వంటి కవులు కూడా శ్రీ దేవులపల్లి వారి కవిత్వం తమపై ప్రభావం చూపిందని అంటారు.

1922 లో భార్యా వియోగం కల్గి, 'కన్నీరు' అనే ఖండ కావ్యాన్ని రచించారు. ఆ తర్వాత తిరిగి వివాహం చేసుకొని పిఠాపురం హైస్కూలులో అధ్యాపకులుగా చేరారు. కానీ, పిఠాపురం రాజుగారికి, దేవులపల్లి వారి భావాలు నచ్చకపోవడంతో ఉద్యోగం వదలి, బ్రహ్మసమాజం, నవ్యసాహితీ సమితి సభ్యుడిగా, భావ కవిత్వోద్యమ ప్రవర్తకుడిగా దేశమంతటా తిరిగి ప్రచారం సాగించారు. ఈ కాలంలో ఎందరో కవీశ్వరులతో పరిచయం కల్గి, ప్రాచ్య, పాశ్చాత్య కవుల వేదనలను క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. పిఠాపురంలోని హరిజన వసతి గృహంతో సంబంధం ఏర్పరచుకుని హరిజనోద్ధరణ కార్యక్రమం చేపట్టడంతో బంధువులు, తోటి బ్రాహ్మణుల రాకపోకలు కూడా లేకుండా పోయాయి. దాదాపు వెలివేశారు. అంతేకాదు, వేశ్య వివాహ సంస్థను ఏర్పాటు చేసి ఎందరో కళావంతులకు వివాహాలు నిర్వహించారు. సంఘ సంస్కరణ కార్యక్రమాలు చేస్తూ 'ఊర్వశి' (1928) ఖండ కావ్య రచన చేశారు.

1929 లో విశ్వకవి రవీంద్రునితో పరిచయం కలిగింది. వారిద్దరి మధ్య సాహితీ సంబంధాలు ఏర్పడ్డాయి. 1933-41 మధ్యకాలంలో కాకినాడ కాలేజీలో తిరిగి అధ్యాపక వృత్తి చేపట్టారు. ఆ తర్వాత 1942లో ప్రముఖ చిత్ర నిర్మాత శ్రీ బి.ఎన్. రెడ్డి ప్రోత్సాహంతో, శ్రీ దేవులపల్లి చలనచిత్ర రంగంలో అడుగుపెట్టి 'మల్లీశ్వరి' చిత్రానికి మాటలు-పాటలు రాశారు. చలనచిత్ర గీతాల్లో ప్రతి ఒక్క పాటలో దేవులపల్లి వారి భావసౌకుమార్యం, పదలాలిత్యం స్పష్టంగా కన్పడుతుంది. మల్లీశ్వరిలో 'ఆకాశవీధిలో హాయిగా, ఎగిరేవు', 'మనసున మల్లెల మాలలూగెనే', 'కోతిబావకు పెళ్ళంట', భాగ్యరేఖ చిత్రంలో 'నీవుండేదా కొండపై' ఇలా అనేక చలనచిత్ర గీతాలలో దేవులపల్లివారి సుకుమార, సుమధుర, సుందర. లలిత. మనోహర భావాలు శ్రోతలు మనస్సులపై ఒక ప్రత్యేక ముద్రను వేశాయి. దాదాపు 35 సంవత్సరాలపాటు ఆయన అనేక సినీగీతాలు రాశారు.

'విప్రనారాయణ చరిత్ర', 'మాళవికాగ్నిమిత్ర', 'క్షీరసాగర మథనం' లాంటి యక్షగానాలు, భక్తినాటికలు, అనేక గేయనాటికలు రాశారు.

1957 నుండి ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంలో తెలుగు సాహిత్య ప్రయోక్తగా అనేక గేయ నాటికలు, బాలగేయాలు, శ్రామిక, భక్తిగీతాలు ప్రసారం చేశారు. 'రిక్షావాలా', 'బూట్ పాలిష్', 'బహుకాల దర్శనం' లాంటి రేడియో ప్రసంగాలు సాహితీ రసగుళికలతో శ్రోతల మనస్సులు దోచుకున్నాయి.

గొప్పవ్యక్తిగా, రచయితగా, భావకవుల ప్రతినిధిగా కీర్తిప్రతిష్ఠలు పొందుతున్న సమయంలో 1963లో అర్థంతరంగా, అనారోగ్యానికి గురై, ఆయన గొంతు మూగవోయింది. కానీ, ఆయన కలం మూలపడలేదు. తెలుగులో శ్రీ దేవులపల్లి విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ అంతటి వాడని విశ్వనాథ సత్యనారాయణ ప్రశంసించారు. మధుర, మంజుల, మనోజ్ఞమైన వారి కవితలను రుచిచూడని తెలుగువారుండరు అంటే అతిశయోక్తి ఏ మాత్రం లేదు.

ఎందరో ప్రముఖ పండితులు ముఖ్యంగా శ్రీ బాలాంత్రపు, శ్రీ కొమరవోలు, శ్రీ ఆవంత్సలాంటివారు తమ కావ్యాలను దేవులపల్లికి అంకితమిచ్చారు. ఎన్నో సాహితీ సంస్థలు దేవులపల్లిని సన్మానించాయి. శ్రీ దేవులపల్లిని సత్కరించని తెలుగు సాహితీ సంస్థ మనదేశంలోనే లేదు. భావకవి చక్రవర్తి (1940), ఆంధ్ర విశ్వవిద్యాలయం కళాప్రపూర్ణ (1975), కేంద్ర ప్రభుత్వం 'పద్మభూషణ్' బిరుదులతో శ్రీ దేవులపల్లిని సత్కరించాయి. తెలుగులో తిరిగి పోతన కవిత్వాన్ని స్ఫురణకు తెచ్చిన భావకవి చక్రవర్తిగా, వక్తగా, భక్తునిగా, గాయకునిగా, మానవతావాదిగా, సరసునిగా, సహృదయునిగా శ్రీ దేవులపల్లి ఒక విశిష్ఠ స్థానం పొందారు.

కవిత్వంలో భాషా, భావ శిల్పాలలో పరాకాష్ఠనందుకున్న మహాకవిగా శ్రీ దేవులపల్లి పేరెన్నికనన్నాడు. తెలుగు వెలుగులు ప్రసాదించిన భావకవి 1980 ఫిబ్రవరి 24న తెలుగు వారందర్నీ వదలి 'దేవులపల్లె'కు శాశ్వతంగా వెళ్ళిపోయారు.

**రచనలు :**

1. కృష్ణపక్షం (కవితల సంపుటి) 1925
    i. ప్రవాసం (కవితా సంపుటి) 1929
    ii. ఊర్వశి (కవితా సంపుటి) 1929.
2. అమృతవీణ (కావ్యసంపుటి) 1982
    i. కృష్ణరజిని
    ii. కన్నీరు (మొదటి 20 గేయాలు), 1918-23
    iii. మహతి, 1949
    iv. మధుమురళి (శ్రవ్యనాటికలు)
    v. గుడిగంటలు (శ్రవ్యనాటికలు)

vi. ఋతుఖేలి (శ్రవ్యనాటికలు)
vii. విరితూపు (శ్రవ్యనాటికలు)

3. మంగళకాహళి (కావ్య సంపుటి) 1988
    i. విజయభారతి (శ్రవ్య నాటికలు)
    ii. ఆంధ్రగేహళి (శ్రవ్యనాటికలు)
4. పల్లకి (గేయ సంపుటి) 1975
5. ఋగ్వీథి, 1967
6. మేఘమాల (సినిమా పాటల సంపుటి) 1975
7. తిరుప్పావు, 1975
    i. తిరుప్పావు
    ii. శ్రీ ఆండాళ్ళు (శ్రవ్యనాటిక)
8. శర్మిష్ఠ (శ్రవ్యనాటికల సంపుటి), 1975
    i. శర్మిష్ట
    ii. కృష్ణాష్టమి
    iii. యమునా విహారి
    iv. ఏడాది పొడుగునా
    v. గౌతమి
    vi. వేణుకుంజం
9. ధనుర్దాసు (శ్రవ్యనాటికల సంపుటి) 1975
    i. ధనుర్ధాసు
    ii. సాయుజ్యం
    iii. గుహుడు
    iv. శివక్షేత్ర యాత్ర
10. అప్పుడు పుట్టి ఉంటే (వ్యాస సంపుటి)
    i. ఏకాంత సేవ, 1922
    ii. పాతిక సంవత్సరాల తెలుగు కవిత్వం, 1948
    iii. అప్పుడుపుట్టి ఉంటే
    iv. బసవరాజు అప్పారావు గీతాల పీఠిక, 1955
    v. అన్నమాచార్య

11. పుష్పలావికలు (వ్యాస సంపుటి) 1965
    i. పుష్పలావికలు
    ii. కోవెల-కొలను
    iii. సువాసన ద్రవ్యాలు
    iv. మా ఊరు పోయింది
    v. మా ఊళ్ళో వీధి అరుగు
    vi. శ్రీ కృష్ణావతార తత్త్వం
    vii. గుహుడు
    viii. మలుపు తిరిగితే
12. బహుకాల దర్శనం (వ్యాస సంపుటి) 1965
    i. బహుకాల దర్శనం
    ii. అవ్వ తిరునాళ్లలో తప్పిపోయింది
    iii. రిక్షావాలా
    iv. మైలురాయి
    v. బూట్పాలిష్
    vi. అవ్వ బస్సు ప్రయాణం
    vii. ఇద్దరు సత్యవాదులు
13. కవిపరంపర (కృష్ణశాస్త్రి వ్యాసావళి – 1) 1982
    i. నన్నయ భట్టారకుని అమరవాణి
    ii. తిక్కన ప్రతిభ
    iii. శ్రీనాథుని కవిత
    iv. పెద్దన
    v. వేమన
    vi. తిరుపతి వేంకటకవులు
    vii. ఆస్థానకవి పట్టభద్రులు వేంకటశాస్త్రి
    viii. పానుగంటి
    ix. కావ్యకుసుమావళి, 1943
    x. మధుకీల, 1937
    xi. రవీంద్రుని కవితా శిల్పం
    xii. బరేన్స్ ఎలన్సో

14. కృష్ణశాస్త్రి వ్యాసావళి – 2
    i. సాహిత్యంలో శబ్దం
    ii. కాలజ్ఞానం : కావ్యదృష్టి
    iii. కరుణ
    iv. కవీ-ప్రజా
    v. ప్రాక్పశ్చిమ సమ్మేళనం
    vi. మా ప్రణయ లేఖల కథ
    vii. ఊర్వశి
    viii. నా గొప్ప రచనా?
    ix. మహాకావ్యాలు ఎందుకు రావడం లేదంటే?
    x. లిరిక్ శిల్పం, 1976
    xi. అవతారిక, 1947
    xii. కళ-జీవితం 1942
    xiii. అభ్యుదయ రచనోద్యమం, 1946
    xiv. ప్రపంచ యుద్ధానంతర ప్రపంచ సాహిత్యం

15. మహావ్యక్తులు : కృష్ణశాస్త్రి వ్యాసావళి – 3
    i. మానవతామూర్తి వీరేశలింగం-వీరేశలింగం జన్మదిన సంస్మరణ సంచిక
    ii. ఆంధ్రదేశం : రాజ్యలక్ష్మమ్మగారు
    iii. చిలకమర్తి లక్ష్మినరసింహం
    iv. బ్రహ్మర్షి గురుదేవులు
    v. రవీంద్ర స్మృతి
    vi. బ్రహ్మసమాజ జ్యోతులు-ధర్మసాధని
    vii. ఉమర్ ఖయ్యామ్
    viii. చిత్తరంజన్దాస్
    ix. ప్రకాశం – నా జీవిత చరిత్ర సమీక్ష, 1946
    x. కోపల్లె – ముట్నూరి – భోగరాజు – గొట్టిపాటి బ్రహ్మయ్య – జాతి వెలుగు, 1966

16. కృష్ణశాస్త్రి వ్యాసావళి – 4
    i. అమూల్యాభిప్రాయాలు
    ii. కంఠరవాలూ – ప్రతిధ్వనులూ, 1960

iii. వక్తశ్రోతలు, 1950

iv. చిత్రకళలో రచన

v. ఆకలి, 1938

vi. మా ఊళ్లో రావిచెట్టు

vii. మన ఆటలు, 1952

viii. ఆటల పాటలు

ix. జోల పాటలు

x. పండుగ పాటలు

xi. దీపావళి

17. లభ్యమవుతున్న విడి వ్యాసాలు (పుస్తక రూపంలో రానివి)

i. వేమన పద్యాలు

ii. కృష్ణతాత పిల్లల పాటలు – అముద్రితం

iii. అతిథిశాల (శ్రవ్యనాటిక) – అముద్రితం

iv. కొత్త కోవెల (శ్రవ్యనాటిక) – అముద్రితం

v. స్వాతంత్ర్యరథం (శ్రవ్యనాటిక) – అముద్రితం

vi. విప్రనారాయణ – యక్షగానం అముద్రితం

vii. చాటువులు (తెలుగు చాటువులు)

viii. మునిమాపు 1928

ix. కవితాతత్వం 1936

x. నా తొలి రచనలో నేను, 1990

xi. నా స్మృతి పథంలో 1971

xii. మల్లీశ్వరి – సినిమా స్క్రిప్టు, 1947

కృష్ణశాస్త్రి రచనలలో పరిశీలనకు దొరకనివి ( ఇవన్నీ కృష్ణశాస్త్రి కుమారుడు సుబ్బరాయ శాస్త్రి బుజ్జాయి) దగ్గర ఉన్నాయి)

**I. శ్రవ్యనాటికలు**

1. మహామేళనం 2. రాజఘట్టం
3. భువన విజయం 4. కామయ మేష్టారు
5. దక్షయజ్ఞం 6. అరుణరథం

7. శ్రీముఖలింగం 8. జమదగ్ని
9. సుప్రియ 10. ప్రసన్న పారిజాతం
11. చైతన్యలీల 12. శ్రీవిద్యావతి
13. ఊర్వశి 14. మదనసాయకం

7. యక్షగానాలు

1. మాళవికాగ్నిమిత్రం 2. కుమార సంభవం

48. వ్యాసాలు: సొంత గొడవలు – పాత కథలు

1. ఆకరిపల్లి దేవులపల్లి వారం, 1928-29
2. నా తండ్రులు
3. విద్వత్కవి సంప్రదాయం, 1972
4. మా అమ్మ
5. చదువూ – ఉద్యోగమూ
6. పెలిరోజులలో
7. సాంస్కృతిక నగరం కాకినాడ, 1961
8. స్వరపేటిక తీసేసారు, 1964
9. ఆంధ్ర మహిళాసభ, 1964
10. నా రచనలు, 1966
11. మా మహారాజు, 1966
12. మూగనయాక, 1967
13. స్థానాన్ని గూర్చి రెండు మాటలు, 1966
14. నా కాలేజీలో, 1969
15. మల్లీశ్వరికి కొక మాటలు రాసిన ఇతర సినిమా స్క్రిప్టులు
16. మేఘమాల సంకలనం
17. లేఖలు
18. డైరీలు

**కృష్ణశాస్త్రి కృతులు – అనుశీలన :**

1. కృష్ణపక్షము, ప్రవాసము, ఊర్వశి (కవితా సంపుటాలు)
2. పల్లకి (గేయ సంపుటి)

3. యక్షగానాలు (1) మాళవికాగ్ని మిత్రం; (2) కుమార సంభవం
   (3) విప్రనారాయణ; (4) క్షీరసాగర మథనం;
4. శర్మిష్ఠ, ధనుర్దాను (శ్రవ్య నాటికల సంపుటాలు)
5. మేఘమాల (సినిమా పాటల సంపుటి)
6. కృష్ణశాస్త్రి అనువాదాలు – తిరుప్పావు

అనే గ్రంథాల సంపుటికి 1978లో కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు వచ్చింది.

**కృష్ణపక్షం:** 1920వ సంవత్సరంలో అనారోగ్యం వలన, వైద్యం కోసమై బళ్ళారి వెళ్తుంటే మధ్యంలో నల్లమల అడవుల ప్రకృతి సౌందర్యానికి ముగ్ధుడై, వారి హృదయం నుంచి ఉప్పొంగిన భావతరంగమే 'ఆకులో ఆకునై' అనే గేయం. ఇది కృష్ణపక్షం కావ్యంలో మొదటి గేయంగా చెప్పబడింది. తరువాత బళ్ళారి, కొవ్వూరులో 'కృష్ణపక్షం' కావ్యాన్ని పూర్తిచేశారు.

"ఆంధ్రసాహిత్యంలో నవ్య కవితోద్యమానికి నూతన చైతన్యాన్నిచ్చి, కొత్త ఊపిరులూదిన కావ్యం కృష్ణపక్షం"[1]. కృష్ణపక్షం విషాదానికి సంకేతం. కృష్ణపక్షం రచనల్లో అంతటా విషాదచ్ఛాయ నిండి వుంది. ఈ విషాద ఛాయయే వారి కవిత్వానికి ప్రాణభూతమైంది. కనుకనే విషాదానికి ఆలవాలమైన ఈ కావ్యానికి పేరు సార్థకమైంది. ఆ తర్వాత కాలంలో చాలా మంది యువకులు కృష్ణశాస్త్రిలా కవిత్వం రాయడానికి ప్రయత్నించారు.

దీనిలోని మొదటిగేయం కవికిగల ప్రకృతి రసాస్వాదనా ప్రియత్వం తెలుపుతుంది. ఇది సూత్రాఛందస్సులో సాగింది.

"ఆకులో ఆకునై పూవులో పూవునై
కొమ్మలో కొమ్మనై నునులేత రెమ్మనై
ఈ యడవి దాటిపోనా
ఎట్లైన నిచటనే యాగిపోనా"[2]

అన్న గేయంలో కవి ప్రకృతిలో లీనమై దాని అనుభూతిని పొందటానికి ఉవ్విళ్లూరుతున్నాడు. 'ఆశలా దాహమా చింతలా వంతలా' అంటూ తన్మయత్వంతో పరవశించాడు. కవులకు సహజంగా వుండే ప్రేరణ వీరిలో మరింత ఎక్కువగా కనిపిస్తుంది. తర్వాత ఎందరికో ప్రకృతి కవిత్వ వచనకు ప్రేరకుడయ్యాడు.

గురజాడ వారిని గూర్చి 'మహాకవి' అనే కవిత రాశాడు. దీనిని స్మృతికావ్యంగా చెప్పవచ్చు. గురజాడ కూర్చిన ముత్యాల సరాలలోనే ఈ ఖండిక కూర్చడం ఔచిత్యంగా వుంది, ఇది కూడా 'గుత్తునా ముత్యాల సరములు' అని గురజాడ వారి ముత్యాలసరాలు అన్న గీతం ప్రారంభమవుతుంది. దానిని

అనుకరిస్తూ ‘గుత్తు రాయిని జాతి ముత్యాల్ గుచ్చినాడే మేలి సరముల’ అంటూ గేయం ప్రారంభమవుతుంది.

“యుగయుగంబుల నుండి మ్రోగెడు
విశ్వగాన వియత్తరంగిణి
భంగముల నుప్పొంగు నాతని
గీతశీకరములో”[3]

దీనిలో గురజాడను విశ్వచైతన్యంలో ఆత్మచైతన్యాన్ని లయింపజేసిన మహాకవిగా చిత్రించారు. ‘ఏల ప్రేమింతును’ ఖండిక ప్రేమ ప్రతిఫలాపేక్ష రహితమైనదనే ఉపదేశాన్నిస్తుంది. ప్రకృతి అంతా ప్రేమమయంగా కవికి గోచరిస్తుంది. అలాగే ‘దివ్యభఆగము’ అనే కవిత కూడ ప్రేమ ఔన్నత్యాన్ని చాటుతుంది. ‘నా ప్రేమ’ అనే కవిత ప్రణయం ఎలా హృదయ కాలుష్యాన్ని ప్రక్షాళన మొనరిస్తుందో, ఎలా పవిత్రంగాను, పరమకోమలంగానూ తీరుస్తుందో వెల్లడిస్తుంది.

‘విరిసీ విరియని’ అన్న ఖండికలో యౌవనపు సౌందర్య లాలిత్యాన్ని ‘విరిసీ విరియని క్రొవ్విరి’ తో కవి పోల్చాడు. క్రొవ్విరిని స్పృశించడానికి బుద్ధి పుట్టకపోవడం సంయోగావధికమైన శృంగారం పట్ల విముఖతను ధ్వనిస్తుంది. దీనిలో అమలిన శృంగార భావన ప్రతిపాదించబడింది.

‘ప్రాణకాంత’ ఖండికలో ప్రణయోద్దీపకాలైన వానిని విరహంలో ఉపాలంబించడం విస్తృతంగా గోచరిస్తుంది ‘సౌరభాన్ని, గానాన్ని, హిమకణాన్ని, తేనె చినుకును, నీరదాన్ని, నీలాన్ని, తేటిమ్రోతను, కోయిల కూతను’ శాంతి నిమ్మని అర్థిస్తాడు. ‘దు:ఖము’ ఖండికలో కవి తన దు:ఖానుభూతిని ప్రకటించి దు:ఖం దుర్భరత్వాన్ని వ్యక్తం చేస్తాడు. ఈ దు:ఖం –

“స్వప్నమటు లోలోన కలచి,
చీకటి ముసుంగు నొత్తిగిలద్రోసి
వదలని పొత్తుగోరి తొంగితొంగి
చూస్తుంది. దు:ఖానికి, కవి హృదయానికి”[4]

ఉన్న నిరంతర సంబంధం దీనిలో చూపబడింది. కాని ఇంత దు:ఖ భారాన్ని భరింపలేనంటాడు కవి.

**ప్రవాసము:** దీనిలో ‘ఓ మానవోత్తమా’ ‘ఇది నితాంత తమ: క్రాంత’ ‘నా క్షుగాదులు లేవు’, ‘ప్రేయసీ ప్రేయసీ’, ‘వినరాపే విభావరి’ మొదలైన ఖండికలున్నాయి.

‘ఓ మానవోత్తమా’ అనేది కృతిపతి మొక్కపాటి రామమూర్తిగారిని ఉద్దేశించి చెప్పబడింది. జీవితమంతా సంఘర్షణకు లోనై ఆ సంఘర్షణలోనే ఆత్మార్పణం చేసుకున్న మహానుభావుడీయన. ఇది

అంకిత పద్యమే అయినా స్మృతి కావ్యచ్ఛాయలిందులో గోచరిస్తాయి. ప్రేయసి విరహంలో భావుకిని చుట్టూ చీకటి ముసురుకుంటుంది. అతనిలో విషాదం పొంగులు వారుతుంది.

'ఇపుడు' ఖండికలో చీకటుల కలకలం వలన మహానంత విశ్వమే ఇరుకై తన చిరుత పాటకు నిలవ నీడ కూడా దొరకలేదనిపిస్తుంది. ప్రకృతి అంతా విషాదమేఘాలు, బాష్పాంబు విధులు కనిపిస్తాయి. ఏడ్పు సందడులు లోకేశునెడదులో కూడా వెడలి ఎగసినట్లు భావించడంలో తనకు లోకేశునకు కూడా అభిన్న భావాన్ని ఆపాదిస్తాడు.

'ఇది నితాంత తమఃక్రాంత' మనే ఖండికలో కూడా ఆశనిరాశల సంఘర్షణమే కనిపిస్తుంది. నితాంత తమఃక్రాంతము, దరిద్రము, నిశాంతము, అనేపదాలు విషాద భావనను ఉద్దీపం చేస్తాయి.

"ఉన్మిషిత జీవనాగ మనోత్సవమ్ము
ఉదిత గీతా ప్రవేశ ముహూర్తవేళ"[5]

అంటూ ఒక కొత్త ఆశను, ఆశయ సాఫల్యాన్ని కవి స్ఫురింపజేస్తాడు. ఇందులో మళ్ళీ వాడిన మోములు, నిర్జీవ నిశ్శబ్దం తిరిగి నిరాశను విషాదాన్ని ధ్వనిస్తాయి.

**ఊర్వశి:** ఒక పక్క సంఘసేవ చేస్తూనే మరోపక్క 1928 లో 'ఊర్వశి' ఖండకావ్య రచనను పూర్తిచేశారు. దీనిలో 'నా కఠిన పాద శిలల క్రింద', 'ఇది విభాత మహోత్సవమ్మేమో!', 'ఇన్ని కల్పాలు ' 'కాలమే పసిపాప కనువిచ్చిన యుషన్సు', 'ఆమె కన్నులలో', 'ఎద లోపలి యెదలో', 'తమిబిగిసిపోవు', 'తుదిమొదలు', 'నవరస వసంత', 'నా హృదయమందు', 'మఘువ మస్తక' మొదలైన ఖండికలున్నాయి.

కవి తనకు లభించిన ప్రేయసి సాక్షాత్కారాన్ని 'నా కఠిన పాదశిలల క్రింద' అనే శీర్షికలో వర్ణించిన తీరింది.

'నా కఠిన పాదశిలల, క్రింద బడి నలిగి
పోయె నెన్నెన్నియో మల్లెపూలు మున్ను '[6]

ఈ పాదాల్లో కవి సౌందర్యదాహం తనకు కలగక ముందు తన కఠినత్వాని సూచిస్తున్నాడు. మల్లెపూలు స్వచ్ఛమైన ప్రణయానికి, సౌందర్యానికి సంకేతాలు.

'కాలమే పసిపాప కనువిచ్చిన యుషన్సు' అనే ఖండికలో ప్రేయసి పలుకు కవిలో స్ఫురిస్తుంది. ఊర్వశి అమృత మథన సమయంలో జన్మించినట్లుగా పౌరాణిక గాథ. వైదిక వాఙ్మయం నుండి నేటిదాకా వివిధ రూపాల్లో భారతీయ వాఙ్మయంలో ఊర్వశి సాక్షాత్కరిస్తుంది. యుగయుగాల నాటి తొలి వియోగినిగా,

తొలి ప్రేయసిగా ఆమెను భావిస్తాడు కవి. ఈ గీతంలో ఊర్వశిని యుగ యుగాల సౌందర్యసారంగా, మానవునికి అనంతకాలం నుండి బాగా పరిచయమైన ప్రణయమూర్తిగా చిత్రించి కవి తానే యుగయుగాల మానవుడవుతాడు. ఇక్కడ విశ్వమానవతకు ప్రతిరూపం కాగా ఊర్వశి సమగ్ర సౌందర్యానికి మూర్తికల్పన.

'తమి బిగిసిపోవు' అనే ఖండికలో కవి తన హృదయంలోని ఆర్ద్రతను వ్యక్తం చేస్తాడు. సౌందర్యాన్ని పాశవికానుభవంతోను, క్రూరత్వంతోనూ నాశనం చేయటాన్ని ఖండిస్తూ లోకంలోని సౌందర్య విధ్వంసన తత్త్వానికి తన దు:ఖాన్ని వెల్లడిస్తాడు.

ఈ విధంగా ఊర్వశిలోని అనేక ఖండికల్లో అమలిన ప్రేమ, ప్రణయం వర్ణింపబడింది. దీనివలన కవియొక్క ప్రేమతత్త్వం తెలుసుకోవచ్చు.

**పల్లకి:** దీనిల కృష్ణశాస్త్రి భక్తి, సాంఘిక దృక్పథం, కొందరు విశిష్ట వ్యక్తులపై ఆయనకున్న ఆరాధన మొదలైన భావాలు అనేక విధాలుగా గోచరిస్తాయి. కృష్ణపక్షం, ప్రవాసం, ఊర్వశి ప్రధానంగా ఆయనలోని ప్రణయతత్త్వాన్ని, వియోగవ్యథను వెల్లడిస్తే, ఈ పల్లకిలోని పద్యాలు విభిన్న భావాల్లో వ్యక్తమయ్యే ఆయన కవితా దృక్పథాలు తెలియజేస్తాయి. కృష్ణపక్షంలోని కవిత్వంలాగా ప్రధానంగా ఒక భావానికి సంబధించినవి కావు. రకరకాల విషయాలపై ఆయన హృదయస్పందన వ్యక్తం చేసే కవి భావాలివి.

దీనిలో 'మా అమ్మ', 'హాఫీజ్', 'నీలిదారాలు', 'సంక్రాంతి', 'అయ్యోమనిషి', 'ఉమర్ ఖయామ్', 'విజయవాడ గగనవాణి', 'స్నేహక్షీరము', 'గురుదేవుడు', 'బ్రతుకంత పర్వంగా', 'మహాత్ముడు' మొదలైన శీర్షికలతో కూర్చినదే ఈ పల్లకి ఖండకావ్యం.

'మా అమ్మ' ఖండిక కవిలోని అభ్యుదయధోరణి ప్రతిబింబించేది. బూజు పట్టిన దివాణం అంధ విశ్వాసాలకు ఆలవాలమైన సంప్రదాయాలకు ప్రతీక, దివాణం ప్రాచీనమైంది. అలాగే కొన్ని సంప్రదాయాలు చాలా ప్రాచీనమైనవి. అవి మారుతున్న కాలంతోపాటు మారలేక బూజుపట్టిపోయాయి. ఇందులో సాక్షాత్కరించిన అమ్మ చీకట్లను పారద్రోలే కాంతిమూర్తి. ఆమె నిశాంతాన అవతరిస్తుంది. కొత్త చైతన్యాన్ని, వెలుగును ప్రసాదిస్తుంది. ఈ అమ్మ విశ్వమానవ కల్యాణానికి ప్రతీక.

'నీలిదారాలు' ఖండిక భావకవితానందనంలో విరిసిన పారిజాతం. కవికి ప్రియురాలికి మధ్య అనంతమైన దూరం భయంకర వియోగం. ఆమె సుదూర స్వర్గంలోనే ఉండి కవి కోసం ఎదురు చూస్తుంటుంది.

"నీలి నీలి దారాల తారాలతాంత
మాలలల్లును నాప్రియురాలు రేలు
పువు పువుగ విడదీసి మబ్బుల చెరంగు
కొసల ముడిపైచి యొడి దాచుకొను పవళ్ళు"[7]

అతడు కూడా రాగానే కంఠాన్ని అలంకరిద్దామని రాత్రుళ్ళు నీలినీలి దారాలతో నక్షత్రాల్నే పువ్వులదండగా కూరస్తుంటుంది. పగలు ఒక్కొక్క పువ్వే తీసి తన మబ్బు చెరగులో వాటిని ముడిపేసి దాచుకుంటుంది. ఇలా రోజూ జరుగుతుంటుంది.

'స్నేహక్షీరము' అనే ఖండిక కవిలోని విశ్వమానవ ప్రేమను ప్రకటించేది.

"కర్కశ హృదయ జాంగలముల శీతల
స్నేహ దుగ్ధమ్ము వర్షింపగలను
విరచింపగలను విద్వేషపైతరిణికి
అడ్డుగా గాఢ సౌహార్ధసేతువు"[8]

అంటూ కవిగా తన ఆశనూ, ఆశయాన్ని వెల్లడిస్తాడు.

'ఏమి మిగిలె' అను ఖండికలో గాంధీ నిర్యాణం గురించి చెప్పబడింది. 'నేటి బాధ నన్ను మాటాడుగానీని ప్రళయమట్లు వచ్చి పడియెపైని' అనుటలో గాంధీ నిర్యాణం కవిని ఎంతగా కూడా తప్తుణ్ణి చేసిందో తెలుస్తుంది.

"నన్ను గన్న తండ్రి నాకంటె వెల్గు – నా
యూత, జీవనంపు టూట – బాట
నాయెడంద యోర్పు – నాయూర్పు- నను వీడి
చన్న – ఏమి మిగిలెనన్న యింక"[9]

దీనిలో కవి హృదయంలో ఏర్పడ్డ శూన్యం, శోకానుభూతి ధ్వనిగర్భితంగా వెల్లడించాడు.

'పల్లకి' ఒకనాటి కలవారి వాహనం. ఈ శీర్షికనే ఈ సంపుటానికి పెట్టినాడు. రాజులు, సంపన్నులు పయనించేది కావచ్చు. దేవుడు పురవీధుల్లో ఊరేగేది కావచ్చు. నవవధువును ప్రియుని చెంతకు చేర్చేదికావచ్చు. కృష్ణశాస్త్రికి మాత్రం పల్లకి పెళ్ళి పల్లకిగానే దర్శనమిస్తుంది. ఈ పల్లకి నవవధువు కలలకు దర్పణం. పల్లకి నడిగితే అది నవవధువు కమ్మని కలలూ, ఆమె ఆశలూ, ఊహలు తెలుపుతుంది.

"ప్రణయ పల్లకి పల్లకి ప్రసనభర వ
సంతవల్లిక పల్లకీ శక్రచాప
వక్రరేఖ పల్లకీ మధుస్వప్న శాఖ
పల్లకీ"[10]

ఆ పల్లకీ ఆమెను ప్రియుని సన్నిధికి చేరుస్తుంది. ఆమెకు మోహనరాగలు వినిపిస్తాయి. ప్రణయగానం ఆమె గుండెల్లో మోగుతుంది. అందుకే ఆ పల్లకీ ప్రణయ పల్లకి. ఆమె జీవితంలో వసంత గమనానికి సంకేతం. ఆ పల్లకీ రాక, ఈవిధంగా పల్లకిని కవి ప్రణయభావ ప్రతీకగా చిత్రించాడు.

## యక్షగాన రచనలు:

ఆంధ్రుల దేశికళల్లో ప్రముఖమైంది యక్షగాన ప్రక్రియ. ప్రాచీన కాలం నుండి మనకు యక్షగానాలున్నట్లు అనేక ఆధారాలతో మన పరిశోధకులు తెలిపినారు. కావ్యాలలో కందుకూరి రుద్రకవి - 'సుగ్రీవ విజయము' మొట్టమొదటి యక్షగాన కావ్యంగా గుర్తించబడింది. దక్షిణాంధ్ర యుగ సాహిత్యంలో యక్షగాన ప్రక్రియకు అగ్రస్థానం లభించింది. అనేక కావ్యాలు వెలిశాయి.

ఆధునికుల్లో యక్షగాన ప్రక్రియలో రచనలు చేసిన వారిలో కృష్ణశాస్త్రిగారు ఒకరు. వీరు కేవలం ఆకాశవాణిలో ప్రయోగించటం కోసమే యక్షగానాలను రచించినట్లు తెలుస్తుంది. ఆ విధంగా వీరు యక్షగాన రచయిత కావడానికి కారకులు బాలాంత్రపు రజనీకాంతారావుగారు. కృష్ణశాస్త్రిగారు యక్షగాన పాటలన్నిటికి సంగీతపరమైన బాణీలను కూర్చి ఆహ్లాదకరమైన పాటలుగా మలిచారు. వీరు క్షీరసాగరమథనం, మాళవికాగ్నిమిత్రం, శ్రీవిప్రనారాయణ మొదలైన యక్షగానాల్ని రచించినట్లు తెలుస్తుంది. అయితే వాటిలో ఒక్క 'విప్రనారాయణ' తప్ప మిగిలినవేమి దొరకడంలేదు. అది కూడా బాలాంత్రపు రజనీకాంతారావుగారి వలన లభించింది. కృష్ణశాస్త్రిగారి యక్షగానాలేవీ ముద్రింపబడలేదు.

విప్రనారాయణ చరిత్ర వైష్ణవ మత సాహిత్యానికి చెందింది. సారంగు తమ్మయ్య వైజయంతీ విలాసమనే శృంగార ప్రబంధంగా విప్రనారాయణ చరిత్రను కూర్చినారు. ఇంకా అనేకమంది భిన్నరూపాల్లో దీనిని రచించారు. కృష్ణశాస్త్రిగారు 'శ్రీకృష్ణదాన చకోర పూర్ణిమా రజనీకాంతోదయా' అనుదానిలో తన పేరును, దీనికి సంగీతసారధి అయిన రజనీకాంతారావుగారి పేరు సూచించారు.

దేవదేవి, మధురవాణిలు విప్రనారాయణుని పూదోటకు బయలుదేరడం వరకు ఒక రంగంగాను, తర్వాతి కథ రెండవ రంగంగాను చేయబడింది. సూత్రధారుని మాటల్లోనే దాదాపు సగం కథ నడుస్తుంది. మిగిలిన పాత్రల సంభాషణలు దాదాపు పాటలు – పద్యాల్లోనే నడిపింపబడింది.

దీనిలో దరువులకు ఆనందభైరవి, రామప్రియ మొదలైన రాగాలు కూర్చబడ్డాయి. మూడు సీసపద్యాలు. నాలుగు కందపద్యాలు, ఒక లయగ్రాహి, ఒక చంపకమాల, ఒక మత్తేభం కూర్చబడ్డాయి. కథా సందర్భంలో విప్రనారాయణ పాత్రపరంగా ఒక తమిళ పాశురం రచించబడింది. శ్రీనివాసుని పాత్ర ద్వారా హాస్యం కూడా పోషింపబడింది. అంతేగాక పిల్లిశీలం, పింగళాజపం పరధ్యానం, ఆజగరోపవానం మొదలైన భాషకు సహజాలంకారాలైన నానుడులు, లోకోక్తులు కూడా చెప్పబడ్డాయి.

పద్యరచనలో కృష్ణశాస్త్రిగారి ముద్ర స్పష్టంగా కనిపిస్తుంది. పదలాలిత్యంలోను, భావ సుకుమార్యంలోను వీరిరచనా విధానం ఉంది.

కురిసిన తేట తేనియలకున్ చిరుకాల్వలు వేసి నేల పై
తొరసిన పూపరాగమును దోసిట కుప్పలు పోసి పల్లవో
త్కరములతో ప్రసూనములు తొరిచి దామములల్లి చంద్రపు
ష్కరిణి జలము వానిపై జల్లి ఇటన్ గొనితెత్తు పేకువన్[11]

దీనిలో తేటతేనియలు, చిరుకాల్వలు, పూపరాగము మొదలైనవి కృష్ణశాస్త్రిగారు తమ రచనల్లో విరివిగా వాడే పదాలు. కూచిపూడి సంప్రదాయానుగుణంగా సర్వాంగసుందరమైన ఈ యక్షగానం కేలవం ఆకాశవాణి ప్రసారానికే పరిమితంకాదని, రంగస్థలం మీద ప్రయోగించడానికి కూడా యోగ్యమైందని దీనిలోని అభినయానుగుణమైన గేయాలు నిరూపిస్తాయి.

## శర్మిష్ఠ, ధనుర్దాసు:

కేవలం ఆకాశవాణిలో ప్రసారానికే కొన్ని నాటికలు కృష్ణశాస్త్రిగారు రచించారు. ఆ నాటికలన్నీ రెండు సంపుటాలుగా ముద్రింపబడ్డాయి. మొదటి సంపుటిలో 'శర్మిష్ఠ', 'కృష్ణాష్టమి', 'యమునా విహారి', 'ఏడాది పొడుగునా', 'గౌతమి', 'వేణుకుంజం' ఉన్నాయి. 'ధనుర్దాసు' 'సాయుజ్యము','గుహుడు', 'శివక్షేత్ర యాత్ర' రెండో సంపుటిలో ఉన్నాయి. మొదటి సంపుటి గేయ ప్రధాననాటికలు. రెండో సంపుటి భక్తి ప్రధానమైనవి. ఈ నాటికల్లో ఉదాత్తమైన అనుభూతులు, ఉన్నతమైన కవితా వైభవం, గేయ పద్యాల కూర్పు ఉత్తమమైన సంభాషణలున్నాయి.

**శర్మిష్ఠ :** ఇది బెజవాడ గోపాలరెడ్డి గారికి అంకితమీయబడింది. ఈనాటిక ఆకాశవాణి కోసం రాయబడింది. దీనిలో కవి, యయాతి, శర్మిష్ఠ, దేవయాని ప్రధానపాత్రలు. కవి తప్ప మిగిలిన మూడు పౌరాణిక పాత్రలు. అంతేకాక హేమంతుడు, వసంతం కవి అనేవి కృష్ణశాస్త్రిగారి కల్పన.

హేమంతం పోయి, వసంతం రావడం నాటికలో ప్రకృతికి సంబంధించిన మార్పు, దేవయాని నిష్క్రమణ, శర్మిష్ఠ ఆగమనం కథలో దీనికి ప్రతిబింబంగా నడుస్తుంది.

ఇది మొత్తం ఐదురంగాలుగా కూర్చబడింది. మొదటి రంగంలో ఉత్తరువు గవను తెరుచుకుని దేవయాని నిష్క్రమిస్తే, రెండవ రంగంలో శర్మిష్ఠ ప్రవేశించి దక్షిణద్వారం తెరిపిస్తుంది. మూడవ రంగంలో ఫలితకేశం చూచి బాధపడే యయాతికి మంత్రి భిషగ్వరుడు, గురుదేవుడు ఇచ్చిన మార్పులు నచ్చవు. వార్ధక్యాన్ని జయించడానికి సౌందర్యానుభవం కన్నా వేరొక ఔషధం లేదని కవి బోధిస్తాడు. బాధ్యతలను, నియమాలను దూరం చేయమంటాడు.

నాల్గవరంగంలో యువతీ యువకులు వసంతోత్సవం జరుపుకుంటారు. ముసలితాత వేదాంతాన్ని హేళన చేస్తారు. యయాతి వసంతవేషంలో వస్తాడు. శర్మిష్ఠ జీవితంలో వసంతం ప్రవేశిస్తుంది. ఐదవరంగంలో యయాతికి శర్మిష్ఠ వసంత వనలక్ష్మిగా సాక్షాత్కరిస్తుంది.

నాటిక చివరిగా యయాతి దేవదేవుడిని ప్రార్థించడంతో ముగుస్తుంది. యయాతికి లోకమంతా ప్రేమమయంగా కనిపిస్తుంది.

“సౌందర్యాన్ని, తాత్త్విక దృక్పథాన్ని కలిపి భావగర్భితంగా తీర్చబడ్డ గొప్ప నాటిక ఇది. వార్ధక్యం వయస్సు చేత కలిగినా, మనస్సును నిత్యనూతనంగా నిలుపుకుని జయించవచ్చని ఈ నాటికలో చెప్పబడింది.” [12]

చివరి గీతంలో యయాతి –

“ఇక హిమర్తువువలదు, ఇక నిశీధము వలదు
నీ సన్నిధియె దేవ దేవా
ఒక వసంతముపైన, ఒక ప్రభాతములోన
వికసింపజేయవా దేవా”[13]

అనడంలో అవి యయాతి మాటలుగా కాక, కృష్ణశాస్త్రిగారి మాటలుగా కనిపిస్తాయి. ఈ నాటికలో హేమంతానికి, వసంతానికి కృష్ణశాస్త్రిగారు చక్కని రూపకల్పన చేశారు.

దీనిలో కవి పాత్ర అమూలకం. మూలకథలో శుక్రాచార్యునికి బదులు కవి కల్పింపబడ్డాడు. యయాతికి నవయవ్వనాన్ని కల్పించే మంత్రోపదేశాన్ని చేయడానికి కవిగా కృష్ణశాస్త్రి కనిపిస్తాడు. సౌందర్యానుభవాన్ని వార్ధక్యానికి విరుగుడుగా యయాతికి ఉపదేశించిన కవి.

“మోయలేనింక లోకాల తియ్యదనము
ఆలపింతు ఆనంద తేజోంబు నిధుల”[14]

అంటూ వసంతాన్ని ఆహ్వానిస్తాడు.

పౌరాణిక పాత్రలను నామమాత్రంగా గ్రహించి ఒక సౌందర్య తత్త్వాన్ని, యవ్వన రహస్యాన్ని బోధిస్తుందీ నాటిక, నూతన దృక్పథంతో, మనోజ్ఞ కల్పనతో రూపుదాల్చిన ఈ నాటికకు తెలుగు సాహిత్యంలో ప్రత్యేక స్థానముంది.

**ధనుర్దాసు:** ఒరయూరు మల్లుడు ధనుర్దాసు. అతని ప్రియురాలు హేమాంగి. కామియైన ధనుర్దాసు మోక్షగామిగా మారిన కమనీయగాథయే ఇది. దీనిలో మూడు రంగాలున్నాయి.

ఈ నాటికలో కవి తానే ధనుర్దాసు అవుతాడు. ఆ సౌందర్య ప్రియత్వం కూడా ధనుర్దాసుకు బాగానే కవికీ ఉంది. భౌతిక సౌందర్యారాధన నుండి ఏకాగ్రతను దివ్యసౌందర్యారాధన వైపు మరలించడమే ఇందులోని ప్రధానాంశం. సౌందర్యారాధనలోని ఏకాగ్రత కొంత ఆలస్యంగానైనా భగవంతుడివైపు మరలక తప్పదనే ప్రతిపాదన కనిపిస్తుంది.

మొదటిరంగంలో హేమాంగి ‘‘ఈ మల్లు లందరితో మనవాళ్ళు పోట్లాడగలరా?’’ అని ప్రశ్నించగా ధనుర్దాసు, ‘‘ఆ, ఆంధ్రదేశంలో మాత్రం ఒకడున్నాడు. వాడు వస్తే నేనే చేయి కలపాలి’’[15] అంటాడు. దీనిలో కూడా ఆంధ్రులకు ఒక విశిష్టతను కల్పించి ఆంధ్రాభిమానం చాటుకుంటాడు కవి.

రెండవ రంగంలో వచ్చిన భజనల్లో మొదటిది పిఠాపురం భజన కావడం కూడ కృష్ణశాస్త్రిగారి స్వస్థానాభిమానాన్ని తెలియజేస్తుంది. గుడ్డి ముష్టివాడు పాడే తత్త్వం వేదాంత గర్భితంగా సాగుతుంది. జీవుణ్ణి చిలుకగా సంబోధించి ఈ జీవితం పంజరపు బతుకని, ఈ సంబంధాల నుండి విడివడి వైకుంఠవాసుని చేరుకోవాలని ప్రబోధిస్తుందీ గేయం.[16]

మూడవ రంగంలో ధనుర్దాసులో సంచలనాన్ని కలిగించిన ఆలయ ఘంటానాదం సుప్తావస్థలోనున్న అతని ఆత్మజాగృతం కావడాన్ని, ధూపవాసనలు అతని పూర్వజన్మ లబ్ధమైన వాసనలను, దీపకాంతులు అతని అంతరాల్లో దాగి ఉన్న జ్ఞానజ్యోతి ప్రదీప్తం కావడాన్ని తెలియజేస్తుంది.

‘‘మోసాలన్ బదిరాంధ భిక్షువులు ‘రావో ప్రోవవో ఓ కృపా
ఘూసామీ’’ యని మోరలెత్తి పిలువన్ లోలోన నేదోభయ
మ్మో సంకోచమొత్తోసె వెన్క కపుడే మ్రోసెన్ ఓహో హో ధను
ర్దాసూ రానగదయ్యారా’ యను నుదాత్తహ్వాన నిక్వాణముల్’’[17]

దీనిలో చెప్పబడ్డ ధనుర్దాసు మాటల్లో ఇంతకాలం స్వామిసేవకు దూరమైనందుకు భయసంకోచాలు, స్వామిపిలుపు ఘంటానాదంగా అతణ్ణి సేవకై ఆహ్వానించడం అతనిలో అప్పటికే కలుగుతున్న మార్పును సూచిస్తాయి.

నాటకంగానే కాక, కావ్యంగా కూడా సాహిత్యంలో విలువైందీ గ్రంథం. ప్రాచీన దృశ్యకావ్య లక్షణాలిందులో కొన్ని పొందుపరచబడ్డాయి.

**మేఘమాల: సినీగేయాలు**

కృష్ణశాస్త్రి బి.ఎన్. రెడ్డిగారి ప్రోత్సాహంతో సినీరంగంలో ప్రవేశించారు. 'మల్లీశ్వరి' చిత్రానికి మాటలు, పాటలు రాశారు. ఆ తర్వాత దాదాపు 40 సంవత్సరాలు సినిమాలకు పాటలు రాశారు. వీరి 175 సినిమా పాటలను కూర్చి 'మేఘమాల' పేరుతో ముద్రించారు. వీరి కవిత్వం లాగానే పాటలు కూడా ఒక ప్రత్యేకతను కలిగి ఉంటాయి.

మల్లీశ్వరి చిత్రంలో నాయికా నాయకులు ''ఆకాశవీధిలో హాయిగా ఎగిరేవు'' అన్న పాటను మేఘాలను సంబోధిస్తూ పాడుకుంటారు. మేఘాలకున్న లక్షణాలన్నీ శ్రోతలకు తెలియజేశాడు. అంతేకాక మేఘమాల అత్యున్నత కవితా విహాయస వీధిలో విహరించే కవి భావుకతకు సంకేతంగా కూడా స్ఫురిస్తుంది. దీనిని బట్టి ఆయన పాటల సంకలనానికి 'మేఘమాల' అని పేరు పెట్టడం సముచితంగా ఉంది.

సమాజంలోని వివిధ వర్గాల శ్రోతల సంస్కారస్థాయికి అనుగుణంగా, తనగీతాలను రచించాడు. 'ఆకాశవీధిలో హాయిగా ఎగిరేవు', 'మనసున మల్లెల మాలలూగెనే' వంటి ఉదాత్తమైన గీతాలు మొదలు, 'ఎంత బాగా అన్నావు ఎవ్వరు నేర్పిన మాటరా' వంటి అతి సామాన్యునికి అర్థమయ్యే పాటలు రచించాడు. ఆయన సినిమా గీతాల్లో సంయోగ శృంగార మాధుర్యం, మనోవేదన, విషాదం, కరుణ, లలితమైన పరిహాసం, సుందర ప్రకృతి చిత్రణ, భక్తి, మధురభక్తి భావన, సామాజిక స్పృహ, జాతీయభావన మొదలైన వివిధ భావాలు స్ఫురిస్తాయి.

> 'గాలుల తేలెను గాటపు మమతలు
> నీలపు మబ్బుల నీడలు కదలెను'

అంటూ ప్రకృతిలోని సౌందర్యాన్ని ప్రణయపరంగా అన్వయిస్తాడు. కృష్ణశాస్త్రిగారి మధుర శృంగార గీతాల్లో మకుటాయ మానమైనవి రెండు గీతాలు. ''మల్లీశ్వరి''లోని ''మనసున మల్లెలు మాటలుగేనె''అనే పాట. బాహ్యమైన శృంగారానికి కాకుండా ప్రణయ భావనల వల్ల కలిగిన అనుభూతిని మధుర మనోజ్ఞంగా పరమోదాత్తంగా కూర్చడం ఈ గీతంలోని ప్రత్యేకత.

> ''మనసున మల్లెల మాలలూగెనే
> కన్నుల వెన్నెల డోలలూగెనే
> కొమ్మల గువ్వలు గుసగుసమనినా
> రెమ్మల గాలులు ఊసురుసురనినా
> అలలు కొలనులో గలగలమనినా
> దవ్వుల వేణువు సవ్వడి వినినా''[18]

ఈ పాదాల్లో నిరీక్షణలోని మాధుర్యం గూడుకట్టుకుని ఉంది. ముగ్ధమోహనమైన ప్రణయమాధుర్యాన్ని చవి చూపించే మరో గీతం 'రాజమకుటం' లోని 'సడిసేయకే గాలి'.

"సడిసేయకేగాలి సడిసేయబోకే
బడలి ఒడిలో రాజు పవ్వళించేనే
ఏటి గలగలలకే ఎగసిపడి లేచేనే
ఆకు కదలికలకే అదిరిపడి చూసేనే
నిదుర చెదరిందంటే నేనూరుకోనే
పండు వెన్నెల నడిగి పాన్పువేరాదే
నీలి మబ్బుల దాగు నిదుర తేరాదే
విరుల వీవన బూని విసిరిపోరాదె"[19]

ఈ పాదాల్లో ముగ్ధ ప్రణయం పాఠకుణ్ణి పరవశింపజేస్తుంది. పరమోదాత్తమైన శృంగార మాధుర్యాన్ని చూపిస్తాయి. ఈ పాట విన్న సహృదయుడు తానే బడలి ప్రియురాలి ఒడిలో పవ్వళించిన మధురానుభూతిని పొందుతాడు.

ఈ విధంగా కృష్ణశాస్త్రి పాటల్లోని సాహిత్య మాధుర్యం అన్ని రకాల మనుషులకు చక్కని అనుభూతిని కలిగిస్తాయి, పదికాలాలపాటు శ్రోతల హృదయాల్లో పదిల పరచుకోతగ్గ గేయాలనందించి చిరస్మరణీయులయ్యారు దేవులపల్లి.

**తిరుప్పావు:** దేవులపల్లి వారి గ్రంథాల్లో స్వతంత్ర రచనలతో పాటు అనువాదాలు కొన్ని ఉన్నాయి. ఠాగూర్, బ్లేక్, రఘుపతి వెంకటరత్నంనాయుడిగారి ఆంగ్లసూక్తుల్ని ఆంధ్రీకరించారు. ఇవన్నీ ఒక ఎత్తు, తమిళ భాషలోని గోదాదేవి రచించిన 'తిరుప్పావు' ఆంధ్రీకరణ ఒక ఎత్తు.

వైష్ణవ సాహిత్యంలో అత్యంత ప్రాచుర్యం పొందింది గోదాదేవి రచించిన తిరుప్పావు. ఇవి మొత్తం ముప్పైగీతాలు. ఒక్కొక్కదినం ఒక్కొక్క గీతాన్ని ధనుర్మాసంలో వ్రతాన్ని పూని గోపికలు తాము చేసినట్లుగా కల్పించబడింది.

ఇందులో మొదటి గీతం శ్రీకృష్ణుని గూర్చి గానం చేస్తూ వేకువనే స్నానం చేయడానికి ప్రధాన గోపిక మిత్రురాండ్రను మేల్కొలుపుతూ పాడుతుంది. రెండవ గీతంలో వ్రతనియమాలు సూచన గీతంలో వ్రతఫలం చెప్పబడ్డాయి.

నాల్గవ గీతంలో వర్షదేవతను వర్షం కోసం ప్రార్థించడం వుంది. ఐదవ గీతంలో ఒక గోపిక కృష్ణుని చూసి గానం చేస్తూ శ్రీనామాలను చెప్పమని చెలికత్తెల్ని ప్రేరేపించడం. ఆరవగీతం నుండి పదిహేనవ గీతం

దాకా గోపికలు సరసోక్తులతో చెలులను నీరాడ పిలవడం. పదహారవ గీతంలో తలుపు తీయమని గోపికలు నందగోపుని మందిర రక్షకుని ప్రార్థించడం.

పదిహేడవ గీతంలో యశోదకు, నందబలరామకృష్ణులకు, పద్దెనిమిదవ గీతంలో కృష్ణుని అర్ధాంగి నీలకు మేలుకొలుపులు పాడతారు. పందొమ్మిది, ఇరవై గీతాల్లో కృష్ణునితో నీలాదేవిని బయలు పలకమని ప్రార్థిస్తారు. ఇరవైఒకటి నుంచి ఇరవై తొమ్మిది వరకు గోపికలు కృష్ణుణ్ణి స్తుతిస్తూ తమ కోరికలను తెలుపుకుంటారు.

ముప్పైయవ గీతంలో ఇవి విల్లిపుత్తూరులో వెలసిన విష్ణుచిత్తుల వారి కుమార్తె గోదాదేవి ఆనతిచ్చిన ఈ తిరుప్పావై అంతరార్థాన్ని గ్రహించిన వారికి, పఠించిన వారికి శుభం చేకూరుతుందనీ మంగళాశాసనంతో ముగుస్తుంది. తమిళంలో ఈ ముప్పైగీతాల్ని పాశురాలంటారు. కృష్ణశాస్త్రిగారికి తిరుప్పావు కీర్తనలకు పరవస్తు వెంకటాచార్యులుగారి వ్యాఖ్యానం బాగా ఉపకరించినట్లు ఆయనే చెప్పుకున్నారు.

ఈ గ్రంథాన్ని తన కుమార్తె 'చిన్నసీత' స్మృతి చిహ్నంగా రాసి, దేశ్ముఖ్  దంపతుల కందించారు. దీనిలోని ప్రతి కీర్తనకు అమృతవల్లీ సుందరంగారు రాగాల్ని కూర్చారు. ఈ కీర్తనలన్నీ సూత్రాఛందస్సులో రచింపబడ్డాయి. తమిళంలో ప్రతిపాశురం ఎనిమిది పాదాల సంపుటి, అనువాదంలో పాదసంఖ్యానియమం లేదు. నాలుగు-ఐదు గణాల కూర్పుతో కూడిన నాలుగేసి పాదాలు ఒక చరణంగా ఉన్నాయి. మూలంలో ఈ పాశురాలు పాడే ప్రత్యేక సంప్రదాయముంది. కృష్ణశాస్త్రి కీర్తనలకు వివిధరాగాలు కూర్చబడ్డాయి. పదాల కూర్పు లలిత సుందరంగా సాగింది. ఏడవ కీర్తనలో –

''వినలేదటే వెర్రి జవరాలా
వినియె హాయిగ పవ్వళించేవటే
లలిత శయనా, చలిత
హరిణ నయనా లెమ్మ
తెలవారు చున్నదమ్మా
అలరు కొమ్మా తళుకు
పసిడి బొమ్మా లెమ్మ
తెలవారు చున్నదమ్మా''[20]

ఈ గ్రంథంలోని అనువాద రీతిని పరిశీలిస్తే చాలావరకు మూలానుగుణంగానే సాగిందని చెప్పవచ్చు. అక్కడక్కడ కొన్ని సంక్షిప్తీకరణలు, కొన్ని వ్యాఖ్యాన ప్రాయమైన విపులీకరణలు, కొన్ని భావాల పునరావృత్తి గోచరిస్తుంది.

మూలంలోని కొన్ని భావాలు, విశేషణాలు అక్కడక్కడ లోపించినా, కొన్ని తెలుగు నుడికారాల సొంపులు, మూలంలోని విశేషణాలు యథాతథంగా ఆంధ్రీకరిస్తే, తెలుగు పలుకుబడిలో స్ఫురించే అనర్థదోషాల్ని గమనించి మార్చడం కనిపిస్తుంది.

## పాదసూచికలు

1. దేవులపల్లి కృష్ణశాస్త్రి – సాహిత్యావలోకనం: డా|| ఎన్. నిర్మలాదేవి – పుట : 99.
2. కృష్ణపక్షం – దేవులపల్లి కృష్ణశాస్త్రి.
3. మహాకవి – కృష్ణపక్షము.
4. ప్రాణకాంత – కృష్ణపక్షము.
5. దు:ఖము కృష్ణపక్షము.
6. వెదకి వేసారి – ప్రవాసము, కృష్ణపక్ష సంపుటి.
7. పల్లకి – కృష్ణశాస్త్రి
8. స్నేహక్షీరము – పల్లవి – కృష్ణశాస్త్రి
9. ఏమి మిగిలె – పల్లకి – కృష్ణశాస్త్రి
10. పల్లకి – కృష్ణశాస్త్రి
11. విప్రనారాయణ – యక్షగానం – దేవులపల్లి కృష్ణశాస్త్రి
12. దేవులపల్లి కృష్ణశాస్త్రి – సాహిత్యావలోకనం : డా|| ఎన్. నిర్మలాదేవి - పుట :315
13. శర్మిష్ఠ – పుట : 39.
14. శర్మిష్ఠ – పుట : 17.
15. ధనుర్దాసు – పుట :7
16. ధనుర్దాసు – పుట :7
17. ధనుర్దాసు – పుట : 22.
18. మల్లీశ్వరి – పుట :12.
19. రాజమకుటం పాట.
20. 13వ కీర్తన - తిరుప్పావు

కావ్యం : **జనప్రియ రామాయణము** (గేయ కవిత)

కవి : **పుట్టపర్తి నారాయణాచార్యులు**

అవార్డు పొందిన సంవత్సరం : **1979**

**కవి జీవిత విశేషాలు** :

పుట్టపర్తి నారాయణాచార్యులు 1914 మార్చి 28 న అనంతపురం జిల్లా చియ్యేడు గ్రామంలో జన్మించారు. తల్లి కొండలమ్మ సంస్కృతాంధ్ర భాషల్లో, సంగీతంలో నిష్ణాతులు. తండ్రి శ్రీనివాసాచార్యులు మహాపండితులు. సంగీతం, నృత్యం, సాహిత్యరంగాలపై తండ్రివల్ల చిన్నతనంలోనే ఆసక్తి కల్గింది. స్వయం కృషితో సంస్కృతాంధ్ర, కన్నడ, మలయాళ, తమిళ భాషలతో పాటు హిందీ, మరాఠీ, ఆంగ్ల భాషల్లో ప్రవీణుడయ్యారు. వారి ఇంట్లో ఎల్లప్పుడూ పండిత చర్చలు, గోష్ఠులు జరగడంవల్ల వీరిలో చిన్న వయస్సులోనే సాహిత్యాభిలాష అలవడింది.

తిరుపతిలోని ఓరియంటల్ కళాశాలలో పుట్టపర్తి వారికి ప్రవేశం లభించలేదు. దాంతో ఆ కళాశాల ప్రిన్సిపాల్ సమక్షంలో సంస్కృతంలో ఆశుకవితాధారణ చేయడంతో, ఆశ్చర్యపడ్డ ప్రిన్సిపాల్ పుట్టపర్తివారు కోరిన తరగతి కంటే పై తరగతిలో చేర్చుకున్నారట.

పుట్టపర్తివారు 1940 ప్రాంతంలో ప్రొద్దుటూరు మున్సిపల్ హైస్కూలులో తెలుగు పండితునిగా, తర్వాత అనంతపురం ప్రభుత్వం కళాశాలలో అధ్యాపకునిగా, కడప రామకృష్ణ హైస్కూలులో తెలుగుపండితునిగా పనిచేశారు. కొంతకాలం కేరళ విశ్వవిద్యాలయంలో మలయాళ నిఘంటు నిర్మాణంలోను, ఢిల్లీలో కేంద్ర సాహిత్య అకాడమీ వారి బహుభాషా గ్రంథాలయానికి లైబ్రేరియన్గా పనిచేశారు. అయితే ఎక్కువకాలం కడపలో రామకృష్ణ హైస్కూలులో తెలుగు పండితునిగా పనిచేసి అక్కడే పదవి విరమణ చేశారు.

1974 లో భారత ప్రభుత్వం 'పద్మశ్రీ' బిరుదుతో సత్కరించింది. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ విశిష్ట సభ్యులుగా వున్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్తో సన్మానించింది. పుట్టపర్తివారు 1990లో సెప్టెంబరు ఒకటో తేదీన కన్నుమూశారు.

కవిగా, విమర్శకుడిగా, వాగ్గేయకారుడిగా, అనువాదకుడిగా, వ్యాఖ్యాతగా, అవధానిగా తెలుగు సాహితీ క్షేత్రంలోనేగాక – అనేక భారతీయ భాషల్లో విశేష ప్రజ్ఞాపాటవాలు ప్రదర్శించిన శ్రీ పుట్టపర్తి నారాయణచార్యులు సరస్వతీపుత్రులు, తెలుగు సాహిత్యంలో ఆయన కీర్తి అజరామరం.

**రచనలు :**

పెనుగొండ లక్ష్మి (కావ్యం)

షాజీ (కావ్యం)

అశ్రు తర్పణము (స్మృతి కావ్యం)

అగ్నివీణ (కావ్యం)

పురోగమనము (కావ్యం)

మేఘదూతము (కావ్యం)

పండరీ భాగవతము (కావ్యం)

జనప్రియ రామాయణము (కావ్యం)

శ్రీ శ్రీనివాస ప్రబంధము (కావ్యం)

శివతాండవం (కావ్యం)

ఏకవీర (మళయాళ అనువాదం) (నవల)

చారుదత్త (ఆంధ్రానువాదం) (నవల)

సిపాయి పితూరి (కావ్యం)

భామ పాద్యము (కావ్యం)

విభూతి శతకము (కావ్యం)

బేదన శతకము (కావ్యం)

అన్త సామ్రాజ్యము (కావ్యం)

అరవిందుల రచనల తెలుగు అనువాదం

పుట్టపర్తివారు చిన్నతనంలోనే తెలుగు, సంస్కృత భాషల్లో అవధానాలు చేశారు. తమ 18 వ ఏటనే 'పెనుగొండ లక్ష్మి' అనే మొదటి కావ్యాన్ని రాశారు. ఈ కావ్యమే వీరికి విశేష ఖ్యాతినార్జించి పెట్టింది. వీరు 1938లో విద్వాన్ పరీక్షకు వెళ్ళగా, వీరి 'పెనుగొండ లక్ష్మి' కావ్యం పాఠ్యగ్రంథంగా ఉందట. ఇది సాధారణంగా

ఆశ్చర్యపరిచే విషయం. ఇలాంటి అనుభవం ఏ సాహిత్యవేత్తకు ఎదురుకాదని పుట్టపర్తివారే స్వయంగా పేర్కొన్నారు. అలాగే భావకవుల ప్రభావంతో రాయప్రోలు, విశ్వనాథ కావ్యాల ఆదర్శంతో వీరు తమ తొమ్మిదవ ఏటనే 'షాజీ' అనే కావ్యాన్ని వ్రాశారు.

వివాహానంతరం పుట్టపర్తివారు 'ఆశ్రుతర్పణము' అనే స్మృతి కావ్యాన్ని రాశారు. వీరికి సాహితీ లోకంలో దీనివలన శాశ్వత స్థానం ఏర్పడింది. కారల్మార్క్స్ ప్రభావంతో 'అగ్నివీణ', 'పురోగమనము', 'మేఘదూతము' అను కావ్యాలను సామ్యవాద సిద్ధాంతాలతో రాశారు. మరాఠీ, హిందీ సాహిత్యాల్లోని భక్తి భావం ఆయనను బాగా ఆకర్షించింది. తుకారాం, మీరాబాయి, వామ్దేవ్ వంటి భక్తుల చరిత్రలను 'పండరీ భాగం' అనే పేరుతో కావ్యంగా రాశారు.

తులసీ రామాయణం వలె గానానుకూలంగా కంబ తులసీ రామాయణంలోని అంశాల్ని పొందుపరిచి 'జనప్రియ రామాయణం' అను కావ్యాన్ని రాశారు. ఇది అసంపూర్ణం. దీనిలో కిష్కింధ, బాలకాండలు మాత్రమే వెలువడ్డాయి. దీనికి 1979 లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. బ్రహ్మాండపురాణంలో చెప్పబడ్డ వేంకటేశ్వర స్వామి కథను "శ్రీనివాస ప్రబంధము" పేరుతో కావ్యంగా రాశారు.

వీరి రచనల్లో ప్రముఖమైంది 'శివతాండవం'. గంభీరస్వరంతో, భావోద్వేగంతో ఆయన శివతాండవాన్ని పఠిస్తుంటే అది ప్రత్యక్షంగా చూచి అనుభూతి పొందాలే తప్ప పరోక్షంగా విధించవలవి కానిది. వీరు తెలుగు కావ్య నిర్మాణమేగాక, అనేక ఇతర భాషల్లోకి అనువాదాలను కూడా చేశారు. వాటిలో అరవిందుల రచనలు, "ఏకవీర" మలయాళ అనువాదం, 'చారుదత్త' ఆంధ్రానువాదం పేరెన్నిక గన్నవి. దాదాపు నూరుకుపైగా రచనలు చేశారు.

## జనప్రియ రామాయణము – కిష్కింధాకాండము

పుట్టపర్తి నారాయణాచార్యుల వారి లేఖిని నుండి జాలువారిన మధుర కావ్యాలలో ఉత్తమ కావ్యంగా ఎంచదగింది జనప్రియ రామాయణం.

కిష్కింధాకాండం యొక్క ప్రాధాన్యాన్ని గూర్చి ప్రముఖమైన శ్లోకమొకటుంది.

"న జన్మనూనం మహతోనసౌభగం నవాక్ న బుద్ధి: నాకృతిస్తోషహేతు:

తై: యద్విశిష్టానపినో వనౌక నోచకార సఖ్యేబత లక్ష్మణాగ్రజ:

ఇది భాగవతం పంచమ స్కంధం లోనిది. ఆంజనేయుడు పలికింది.

ఉత్తమ కులం కాకపోయినా, చక్కటి వాక్కు లేకున్నా, దృఢమైన – నిశితమైన బుద్ధి లేకున్నా, వికారమైన ఆకారం ఉన్నా, మాతో రాముడు సఖ్యాన్ని ఆచరించాడు. మమ్మల్ని అనుగ్రహించడానికే రాముడు దివ్య భవనాల్ని విడిచి అడవికి వచ్చినాడని వానరులమైన మేము భావిస్తాం'' అని చెప్పిన దానిలో రాముడంటే వానరులకు, మీదు మిక్కిలి హనుమతునికి మెంతటి భక్తిభావముందో గమనించవచ్చు.

ఈ కిష్కింధాకాండం మైత్రీ ధర్మానికి ప్రసిద్ధమైంది. ఆంజనేయుడు రామభక్తుడుగా ఈ కాండలోనే ప్రసిద్ధుడవుతాడు.

తెలుగులోని రామాయణాల్లో మొదటిది రంగనాథ రామాయణం. భారతీయ భాషల్లో సాధారణంగా గ్రంథ కర్తల పేర్లతోనే రామాయణాలు వెలిసినాయి. వాల్మీకి రామాయణం, భాస్కర రామాయణం, మొల్ల రామాయణం, తులసీ రామాయణం మొదలైనవి.

ఆధునిక కాలంలో కవులు వారి అభిరుచుల కనుగుణంగా తమ గ్రంథాలకు పేర్లు పెట్టినారు. విశ్వనాథ సత్యనారాయణ రామాయణ కల్పవృక్షం, పుట్టపర్తి నారాయణచార్యులు జనప్రియ రామాయణం మొదలైనవి.

పుట్టపర్తి నారాయణాచార్యులు గారు శతాధిక గ్రంథకర్త. ఆయన తడవని ప్రక్రియలేదు. స్పృశించని మొదట రామాయణం బాలకాండం, తర్వాత కిష్కింధా కాండం మాత్రమే రాశారు. మిగిలిన కాండలు రాయకపోవడానికి వారి మాటల్లోనే –

''నారాయణ రచనలో మొట్టమొదట నేను కిష్కింధాకాండమే వ్రాసినాను. ఇందులో వాల్మీకి కవితా శక్తి పరాకాష్ఠనందుకొన్నదనే నా భావం. మొదట కిష్కింధమును వ్రాయడానికి కొంత భయపడినాను కూడా. తరువాత ఒకసారి అకాడమి సమావేశాలలో పెద్దలు – రసికులు రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు, బెజవాడ గోపాలరెడ్డిగారు-దేవులపల్లి రామానుజరావుగారు తక్కిన పండితులు – వారి యెదుట కొంతభాగం చదవటం తటస్థపడింది. వారు రచన చాలా బాగుందన్నారు. దానితో – ధైర్యం తెచ్చుకుని రామాయణ రచనకు ఉపక్రమించినాను. ............ బాలకాండ ప్రతులన్నీ యింట్లో మూలల్లో మూల్గుతున్నాయి. వాని జతకు యీ కిష్కింధాకాండ కూడా చేరుతుంది. పుస్తకాలు అమ్ముకోవడంలో కావలసిన మనస్తత్వం-నాలో సుతరామూ లేదని అనుభవం వల్ల చాలా బాగా తెలుసుకున్నాను. ఇక – తక్కిన కాండలు వ్రాయడానికి యేమాత్రమూ మనస్సు పూనుకోవడంలేదు''[1] అని వారు వెలిబుచ్చిన దయనీయ పరిస్థితులేనని

తెలుసుకోవచ్చు. లేకుంటే వారి లేఖిని నుండి మిగిలిన కాండలు కూడా వెలువడి, తెలుగు పాఠకులకు రసాస్వాదన యోగ్యమయ్యేవి.

పుట్టపర్తి వారు తమ "జనప్రియ రామాయణాన్ని మొత్తం ఐదు భాగాలుగా రాశారు. మొదటి భాగాన్ని మొదటి పుట నుండి 93వ పుటవరకు, రెండవ భాగాన్ని 94వ పుటనుండి 182 పుటవరకు, 3వ భాగాన్ని 183వ పుట నుండి 297 వ పుట వరకు, 4వ భాగాన్ని 298వ పుటనుండి 399వ పుటవరకు, 5 భాగం 400 పుట నుండి చివరి పుట 548వ పుట వరకు రచించారు.

ఈ జనప్రియ రామాయణాన్ని నిర్వచనోత్తరంగా రాశారు. అది కూడా సులభ శైలిలో ఉంది. సామాన్యులు కూడా చదవగలిగే పద్ధతిలో రాశారు. అందుకే సర్వజనాలకు ప్రియమయ్యే రామాయణం కాబట్టి దీనికి 'జనప్రియ రామాయణము'నే పేరు పెట్టినారు.

రామలక్ష్మణులు రావణునిచే హరింపబడ్డ సీతను గూర్చి వెదుకుతూ అరణ్య మార్గంలో అణువణువూ శోధిస్తున్నారు. ఆ సమయంలో బద్ధ శత్రువులైన వాలి సుగ్రీవులు కలహించుకొంటూ ఒకరి నొకరు అంతమొందించుకోవాలనుకుంటున్నారు. రామలక్ష్మణులు అదే మార్గంలో వస్తున్నారు. అంతకు పూర్వం రామలక్ష్మణులను గురించి వినడంకాని, చూడటంకాని జరగలేదు. అందుకే వాలి మనల్ని అంతమొందించడానికే వారినిక్కడికి పంపిస్తున్నాడని, మనం వేరొక రహస్య ప్రదేశానికి వెళ్ళడం మంచిదని హనుమంతునితో చెబుతున్నాడిలా సుగ్రీవుడు.

"సంతతమును నను సాధించుటకే
పంతము పట్టిన పాము వంటి యా
వాలి వీరినిటుఁబంచె గావలయు
నాపై రోషము లెసకొల్పి-"
మనమిట నుండుట మంచిది గాదని
మనమున దట్టెడు మునుమున గనుఁడా
ధనువులు మహాంసతలముల యందున
వ్రేలాడు వాసుకిఁ బోలినవీ -"[2]

పాము పగ శత్రువును అంతమొందించే వరకు చల్లారదనీ, అలాంటి వాడే వాలికూడా-మన మీదికి వీరిని పంపించాడు. వారి ధనువులు వాసుకి వలె ఉన్నాయి. వాసుకి సర్పరాజులలో ఒకటి. అలాంటి ధనుస్సులు కూడా శత్రువుల్ని నాశనం చేయడానికి వెనుకాడవనీ తెలియజేయబడింది. ఈ విధంగా కొన్ని వందల పద్యాల్లో రాసిన ఈ 'కిష్కింధాకాండము' అచ్చ తెలుగు పదాలతో అలరారుతూ, సామాన్యుల దరిచేర్చారు పుట్టపర్తివారు.

లక్ష్మణుడు తన అన్నను గూర్చి హృదయం ద్రవించి పోయేటట్లు జరిగిన సంఘటనల్ని హనుమంతునితో వివరించాడు. అది అంతా విన్న హనుమంతుడు-

"మా విభుఁడగు సుగ్రీవుడు నిటులే
పడతిని గోల్పడి – పుడమిని గోల్పడి
చెట్టుల పుట్టల జీవించుచు ను
న్నాఁడొక యనాథుడై నేడూ"[3]

బాధితులిద్దరూ తారసపడ్డారు. ఇరువురూ భార్యను పోగొట్టుకున్నవారే. రాముని విషయాన్ని లక్ష్మణుడు, సుగ్రీవుని విషయాన్ని హనుమంతుడు పరస్పరం తెలియజేసుకున్నారు. ఇరువురూ ఒకే రకమైన బాధలతో ఉన్నారు కనుకనే ఒకటయ్యారు. రాబోవు రామ రావణ యుద్ధంలో ప్రముఖ పాత్ర పోషించారు. ఇది మొదలు హనుమంతుడు రామభక్తుడవుతాడు. అదే విధంగా సుగ్రీవుడు కూడా.

రామ లక్ష్మణులను చూచి సుగ్రీవుడు వారి శరీర సౌష్టవాన్ని, వేషధారణను వర్ణించిన తీరులో క్షత్రియ కుమారులను మునుపెన్నడూ చూడని విధం తెలియజేయబడింది.

"దీర్ఘ దీర్ఘ భుజసారులు కార్ముక
ధారులు శరతూణీరులు శత్రువి
దారి ఖడ్గసంచారులు వీరులు
వారలఁ గని భయమవదటే!"[4]

పొడవైన భుజకీర్తులు కలిగి, ధనుర్బాణాలతో శత్రువుల్ని తుదముట్టించుటలో గొప్ప వీరులైనవారిని చూస్తే ఎవరికైనా భయం కలగకుండా వుంటుందా అని సుగ్రీవుని అనుమానం. అది నిజమే. కపివరులకు ధనుర్బాణాల ప్రయోగం అంతవరకు తెలిసి ఉండకపోవచ్చు. అందుకే అంత విశేషంగా వర్ణించాడు.

ఏ చిన్న సంఘటనకైనా భయపడే సుగ్రీవుని చేష్టలకు హనుమంతునికి కొంత చికాకు, విసుగు కలిగింది. అందుకే-

"అదిగో పులియన! నిదిగో తోక యని
యదురునఁ బారెద వౌరా! బాగా
యెనులే! చపలులు వనచరులను పలు
కింతకు సార్థక మయ్యెనులే!-"[5]

అని హనుమంతుడు వానరుల గూర్చి పలికిన మాటలు సత్య సన్నిహితాలు. వనచరులు కనుకనే చపల స్వభావంగల వారయ్యారు. "అదిగో పులియన, నిదిగో తోక" అనేది లోకోక్తి. భార్యను పోగొట్టుకొని, సుగ్రీవుడు వాలి అంటేనే సింహస్వప్న మయింది కాబట్టి ఏది చూసినా వాలి తనను చంపడానికి ఏర్పాటు చేసినదిగా తలుస్తున్నాడు. లోకంలో అమితంగా ఆరాధించే భార్యను పోగొట్టుకున్న వాడెంతటి బలశాలి, వీరుడైనా కొంత మానసికంగా, శారీరకంగా బలహీనుడవటం సహజం. ఆ భావాలే సుగ్రీవునిలోను ప్రతిబింబింప చేశాడు కవి.

వాలి రామబాణ నిహతుడైనపుడు పలికిన పలుకులు వజ్రపుతునకలే. వాలి నిజానికి దయాళువే. అందుకే యుద్ధానికి వెళ్లే ముందు భార్యతో అన్న మాటల్లో వాలి ఎలాంటివాడో తెలుస్తుంది.

"తమ్ముడు ప్రియుడే! తమ్మునిలోఁ గల
గరువ మభీష్టము గాదు గదా! యా
గర్వమడంతును గాని సూర్యజుని
జంపను మానుము సంభ్రమమూ"[6]

లోకంలో సోదరులంతా కొంత స్వార్థపూరిత మనుస్కులై, దానికి తగ్గట్టే చేష్టలు కూడా కలిగి ఉంటాం. వాలిపైకి ఎంత దుర్మార్గుడుగా ఉన్నా, సోదరుడంటే ఒకింత అభిమానమున్న మనిషిగనే చిత్రించబడినాడు.

అలాంటి వాలి రామబాణంతో నిహతుడైనపుడు రామునితో పలికిన పలుకులు వాలి గుణగణాల్ని, తన అంతరంగాన్ని తెలియజేసేవిగా ఉన్నాయి.

"సానుక్రోశుడు సరసుండని యిం
కేమేమో ప్రజలెన్నిన గుణములు
ఆ పొగడింతల కర్థమిదేనా?"

"అంగిట బెల్లం బాత్మ విషమ్మును
గలిగి పాపముల కలుకక పులుగ
ప్పిన కూపము రఘువిభుడని దెలియక
వచ్చింతి"-

పెద్ద వంశమట! విద్దెలు నేర్చితి
వట! పెద్దలకడ నధ్యయనం బట!
నీ యంటంటలు నిజమయ్యెనులే!
చేసిన పనితో శ్రీరామా!

"రాజకులంబని తేజుగలుగు ధ
ర్మంబని కపటవు మదితో వేసము
గట్టి తిరిగెదవు కాంక్షించిన ఫల
మేమో! తెలుపుము నెఱకాడా!"[7]

ఈ ఘట్టంలో రచయిత తన్మయుడై వర్ణించిన తీరు కడు రమ్యంగా ఉంది. అంతిమ ఘడియల్లో ప్రతి వ్యక్తి సత్య సన్నిహితాలే మాట్లాడతాడనడానికిని నిదర్శనాలు. ఆ సమయంలో పలికిన పలుకులు ప్రతి ఒక్కరిని కదిలింప జేస్తాయి. అప్పటి వరకు లోకం దృష్టిలో వాలి దుర్మార్గుడైనా, ఈ సమయంలో ఒక ఆప్తుడుగా కనబడతాడు. ఇది కవి నేర్పునకు మచ్చుతునక.

ఈ విధమైన కమనీయ ఘట్టాలతో కూడి, రసరమ్య సన్నివేశాలతో చిత్రింపబడ్డ ఈ కిష్కింధాకాండము ఒక మధుర కావ్యంగా తెలుగువారి హృదయాల్లో ఎల్లకాలం నిలిచి ఉంటుందనడంలో అతిశయోక్తి లేదు. అందుకే ఇది కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందగలిగింది.

## పాద సూచికలు

1. జనప్రియ రామాయణం – తొలిమాట : పుట : iii
2. జనప్రియ రామాయణం పుట : 21
3. జనప్రియ రామాయణం పుట : 35
4. జనప్రియ రామాయణం పుట : 22
5. జనప్రియ రామాయణం పుట : 22
6. జనప్రియ రామాయణం పుట : 113
7. జనప్రియ రామాయణం పుట : 124

కవితా సంపుటి : **ఆగమగీతి (వచన కవిత)**

కవి : **ఆలూరి బైరాగి**

అవార్డు పొందిన సంవత్సరం : **1984 (మరణానంతరం)**

## కవి జీవిత విశేషాలు :

బైరాగి పూర్తి పేరు ఆలూరి బైరాగి చౌదరి. 1925, సెప్టెంబర్ 5వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా తెనాలిలోని అయితా నగరంలో ఒక రైతు కుటుంబంలో జన్మించాడు. తండ్రి వెంకట్రాయుడు. తల్లి సరస్వతి. బైరాగి పేరు గురించి ఆయన బాల్యమిత్రుడు శ్రీ నన్నపనేని సుబ్బారావు ఒక చిత్రమైన విషయం చెప్పారు. తల్లిదండ్రులకు బైరాగికి ముందు ఇద్దరు మగపిల్లలు తన రెండు మూడేండ్లు నిండకుండానే గతించారు. మూడవ మగబిడ్డ కలిగిన తరవాత బిడ్డను చూచి తాత 'బైరాగిలా తెల్లగా ఉన్నావురా!' అన్నాడట. అదీకాక ఒకరిద్దరు బిడ్డలు పోయిన తరువాత కలిగిన వాళ్ళకు వింతపేర్లు పెట్టే అలవాటు కూడా ఉంది కదా! ఈ విధంగా పెద్దలు ఆ బిడ్డకు 'బైరాగి' పేరు ఖాయం చేశారు.[1]

బైరాగికి ముగ్గురు తమ్ముళ్ళు, ఇద్దరు చెల్లెళ్ళు ఉన్నారు. బైరాగి సోదరులలో చిన్నవాడు సత్యం లబ్ద ప్రతిష్టుడైన వ్యంగ్య చిత్రకారుడు. బైరాగి ఒకటి రెండు తరగతులు మాత్రమే వీధిబడిలో చదివాడు. అంతటితో కారణాంతరాల వల్ల చదువుకు బ్రేకు పడింది. ఆధునిక తెలుగు సాహిత్యంలో అనర్ఘరత్నంగా వెలుగొందిన బైరాగికి తెలుగు పాండిత్యమంతా స్వాధ్యయనమే.

బైరాగి, తండ్రి వెంకట్రాయుడు గొప్ప దేశభక్తుడు, జాతీయాభిమాని. వెంకట్రాయుడికి గాంధీజి రచనాత్మక కార్యక్రమాలలో ఒకటయిన హిందీ ప్రచారం పట్ల ఆసక్తి ఎక్కువగా ఉండేది. దేశస్వాతంత్ర్య సముపార్జనకోసం ప్రతి భారతీయుడూ తనదయిన పంథాలో ఉద్యమించే రోజులవి. స్వతహాగా దేశభక్తుడయిన వెంకట్రాయుడు జాతీయభిమానంతో కుమారుడికి హిందీ అక్షరాభ్యాసం చేశారు. 1935 ప్రాంతంలో సుప్రసిద్ధ హిందీ ప్రచారకులు. గాంధేయవాది యలమంచిలి వెంకటప్పయ్యగారు అయితానగరంలో హిందీ పాఠశాల ప్రారంభించగా వందన శర్మగారి దగ్గర రాష్ట్ర భాషా విశారద వరకు చదివాడు. బైరాగిది కుశాగ్రబుద్ధి. ఒక విధంగా చెప్పాలంటే ఏకసంధాగ్రాహి. పాఠం వినడం తప్ప తరువాత పాఠ్యపుస్తకాలు ముట్టుకున్న పాపాన పోయోవాడు కారు. అయితే జనరల్ నాలెడ్జికి సంబంధించిన అనేక పుస్తకాలు చదివే అలవాటు చిన్నప్పటి నుంచి చాలా ఎక్కువ.

బైరాగి చిన్నప్పటి అలవాట్లు గురించి శ్రీ నన్నపనేని సుబ్బారావు – "ఆనాటి నుంచే బైరాగిలో కొన్ని విచిత్రమైన లక్షణాలు ఉండేవి. తలగడ ఉంటేచాలు. తల్పం అక్కరలేదు, విశ్రమించేవాడు. ఎందుకనో మజ్జిగ ముట్టుకునేవాడు కాదు. ఎక్కువ మందితో పరిచయంగాని, స్నేహంగాని అతనికి గిట్టదు. లౌక్యం అనేది చిన్ననాటి నుంచీ తెలియదు. మాట కటువు. మనస్సు వెన్నలాంటిది. మనసులో ఒకటి, పైకి ఒకటి ఎన్నడూ లేదు. మనిషికి ఆవేశం జాస్తి. చర్చల్లోకి, వివాదాల్లోకి సాధారణంగా దిగడు. దిగాడా చాలా నిర్మొహమాటంగా మాట్లాడేవాడు. ఇతరుల విషయాలు పట్టించుకునే స్వభావం ఆది నుంచీ లేదు."[2]

తండ్రి ప్రోత్సాహంతో బైరాగి తన 13వ ఏట హిందీలో ఉన్నత విద్యనభ్యసించటానికి ఉత్తర భారతదేశం వెళ్ళి బీహార్లోని ఒక ఆశ్రమంలో మూడున్నర సంవత్సరాలకు పైగా ఉన్నాడు. అక్కడ తన 15 వ ఏట ప్రప్రథమంగా హిందీలో కవిత్వం రాసి, కవి సమ్మేళనంలో పాల్గొని అక్కడి వారి ప్రశంసలు పొందాడు. పిన్న వయస్సులో ఒక దక్షిణ భారతీయుడు ఆశ్చర్యం గొలిపే విధంగా అంత చక్కటి కవిత్వం వినిపించినందుకు సాహిత్యాభిమానులు మెచ్చుకొని ప్రోత్సహించారు. ఆ తరువాత కొన్ని హిందీ పత్రికలు బైరాగి కవితలను ప్రచురించాయి.

బైరాగి తన హిందీ అధ్యయనం ముగించుకుని ఉత్తర భారతం నుంచి 1941 వ సంవత్సరంలో తన స్వగ్రామానికి తిరిగి వచ్చాడు. తిరిగి వచ్చిన కొద్ది కాలానికి మాతృవియోగం కలిగింది. ఈ వియోగం బైరాగి మనస్సును విచలితం చేసి అన్ని విధాలా ఆయననుకుంగదీసింది. బైరాగికి తల్లి పట్ల ఎంతో ప్రేమానురాగలేగాక ఎంతో చనువు, చెప్పలేనంత అనుభంధం ఉండేది. మాతృవియోగం బైరాగిని కొంతకాలంపాటు ఒక లక్ష్యమంటూ లేకుండా గడిపేటట్టు చేసింది. ఆ సమయంలోనే బైరాగి యువహృదయాన్ని క్విట్ ఇండియా ఉద్యమం ఆకర్షించింది. రహస్య సమావేశాలు ఏర్పాటు చేయడం, కరపత్రాలు రహస్యంగా పంచటం మొదలయిన కార్యక్రమాలలో బైరాగి పాలుపంచుకునేవాడు. నాయకులు జైళ్ళలో మగ్గటం, ఉద్యమం విఫలం కావడంతో నిరాశా నిస్పృహలకు లోనయిన బైరాగికి యాదృచ్ఛికంగా ఎం.ఎన్.రాయ్ నెలకొల్పిన రాడికల్ డెమోక్రాటిక్ పార్టీ నాయకులతో పరిచయమై దినదినాభివృద్ధి చెందింది. అది బైరాగి జీవితంలో అతిముఖ్యమైన మలుపు. రాయ్ సిద్ధాంతాల పట్ల బైరాగికి గాఢ విశ్వాసం ఏర్పడింది. బైరాగి ఆ పార్టీలో సభ్యుడిగా చేరాడు. ఎం.ఎన్.రాయ్ పట్ల బైరాగికున్న గౌరవమే తదుపరి బైరాగి చేత 'కామ్రేడ్ రాయ్ స్మృత్యర్థం' అన్న కవిత రాయించింది. బైరాగి ఇంగ్లిషు కూడా ఎవరి వద్దా చదువుకోలేదు. తనంతట తానుగా చదువుకుని ఆంగ్లబాషా జ్ఞానం సముపార్జించుకున్నాడు. బైరాగి రాజకీయ, వేదాంత శాస్త్ర గ్రంథాలు కూడా

ఎడతెరిపి లేకుండా చదువుతూ ఉండేవాడు. పుస్తకం చదవడం మొదలుపెడితే పూర్తిచేసే వరకు లేచేవాడు కాదు. ఆకలిదప్పులు ప్రశ్నే ఉదయించేది కాదు. 1946వ సంవత్సరంలో బైరాగి గుంటూరు జిల్లా ప్రత్తిపాడు గ్రామంలోని హైస్కూలులో హిందీ ఉపాధ్యాయుడుగా ప్రవేశించాడు. అప్పుడే మిత్రులు గింజుపల్లి పరమేశ్వరరావు ప్రభృతుల సహకారంతో 'గ్లోబ్ ట్రేడర్స్, గుంటూరు' పేరుతో బైరాగి తొలి కవితా సంచయనం 'చీకటి నీడలు' వెలువరించాడు. 'చీకటినీడలు'లోని కవితలు ఆనాటి సాహిత్య జగత్తులో గొప్ప అలజడిని రేకెత్తించాయి.

ఈలోగా మద్రాసు నుంచి వెలువడే 'చందమామ' పిల్లల కథల మాసపత్రిక హిందీ సంచికకు సంపాదకత్వం వహించమని పినతండ్రి, సుప్రసిద్ధ సాహితీవేత్త చక్రపాణి నుంచి పిలుపు వచ్చింది. బైరాగి మకాం మద్రాసుకు మారింది. బైరాగి హిందీ చందమామకు తొలి సంపాదకుడయ్యాడు. తెలుగు, హిందీ చందమామలలో పిల్లలకు ఆసక్తి కలిగించే విధంగా నీతికథలు గేయరూపంలో అందిస్తూ ఉండేవాడు. ఆ సమయంలోనే తన హిందీ కవితా సంకలనం 'పలాయన్'ను వెలువరించాడు. 'పలాయన్' దేశవ్యాప్తంగా హిందీ సాహిత్యాభిలాషుల అభిమానానికి పాత్రమయ్యింది. ఇదే కాకుండా ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ 'తెలుగుకీ ఆధునిక కవిత' అనే పేరుతో ప్రసిద్ధ తెలుగు కవుల కవితలను హిందీలోనికి బైరాగి చేత అనువదింపచేసింది. ఈ అనువాదాలు స్వతంత్ర రచనలను మరిపిస్తాయి.

ఆ రోజులలో బైరాగికి చందమామలో 300 రూపాయల నెల జీతం లభిస్తూ ఉండేది. ఆయన నెలరోజుల పత్రిక పనిని మూడురోజులలో ముగించి, మిగతా దినాలు గ్రంథపఠనంలోనో, రచనా వ్యాసంగంలోనో గడిపేవాడు. స్వేచ్ఛా ప్రియుడయిన బైరాగి, తన పినతండ్రితో వచ్చిన మనస్పర్థల కారణంగా చందమామకు వీడ్కోలు చెప్పి, దక్షిణ భారత హిందీ ప్రచారసభ, మద్రాసు సాహిత్య విభాగంలో పని ప్రారంభించాడు. అయితే అక్కడ కూడా సంవత్సరం ఆరు మాసాల కంటే ఎక్కువ పనిచేయలేకపోయాడు. ఆ తరువాత మరణ పర్యంతం 22 సంవత్సరాలు ఎక్కడా ఏ విధమయిన బంధనంలోనూ చిక్కుకోకుండా హైదారాబాద్లో సోదరుడు సత్యం ఇంటిలో దాదాపు అజ్ఞాత జీవితమే గడిపాడు.

1950 తరువాత బైరాగి కవితలు ఆనాడు బహుళ ప్రజాదరణ కలిగిన 'తెలుగు స్వతంత్ర' పత్రికలో క్రమం తప్పకుండా వస్తూ ఉండేవి. బైరాగి సంచలనాత్మక సంశయం కావ్యం'నూతిలో మెతుకులు' తొలుత 'తెలుగు స్వతంత్ర' లో ధారావాహికంగా వెలువడింది.

బైరాగి స్వతంత్ర భావాలు కల వ్యక్తి. స్నేహితులు ఏమయినా సలహాలు ఇస్తే నవ్వి ఊరుకునేవాడు. తన పంథా మార్చుకునేవాడు కాదు. బాగా తెలియని వారు బైరాగిని పలుకరించడానికి జంకేవారు. బైరాగికి వివాహం చేసుకోవాలనే సంకల్పం ఏనాడూ ఉండేది కాదు. వివాహ బంధం కూడా తన స్వేచ్ఛకు ఆటంకంగా భావించేవాడు. ఎవరయినా సన్నిహిత మిత్రులు వివాహ ప్రస్తావన తీసుకువస్తే - ''వివాహం చేసుకుని మీరు పడుతున్న అవస్థలు చూస్తున్నాను కదా'' అనేవాడట. బైరాగి చాలా నిరాడంబరంగా ఉండేవాడు. పరిస్థితులను బట్టి అవసరాలను తగ్గించుకునేవాడు తన కవిత్వం, కథలు, వ్యాసాల వలన వచ్చే స్వల్ప ఆదాయంతోనే కాలయాపనచేస్తూ ఉండేవాడు. తమ్ముళ్ళు ముగ్గురూ ఎంతో అభిమానం చూపినా, బైరాగి కోసం ఎటువంటి త్యాగానికయినా సిద్ధపడినా, బైరాగి మాత్రం వారిని ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నించేవాడు కాదు.

జీవితకాలంలో ఎవరికీ తలవంచని బైరాగి జీవిత చరమాంకంలో హితుల, ఆత్మీయుల అభ్యర్ధనలకు సయితం తలవంచక, వైద్యం చేయించుకోవటానికి నిరాకరించి మృత్యు కౌగలిని ఆనందంగా స్వీకరించాడు. బైరాగి 1978, సెప్టెంబర్ 9 వ తేదీన హైదరాబాద్లో చిన్న సోదరుడు సత్యం ఇంటిలో కన్నుమూశాడు. ఆయన మరణించిన తరవాత, ఆయన పెట్టెలో అముద్రితంగా 300 పేజీలకు పైగా ఉన్న తెలుగు కవితలు, 200 పేజీలు హిందీ కవితలు, మరో 200 పేజీల ఆంగ్ల కవితలు కనిపించాయి. 'పాప పోయింది' అనే ఒక తెలుగు నవల, పిల్లల కోసం రాసిన ఎన్నో అముద్రిత రచనలు ఉన్నాయి. తెలుగు కవితలను ఆయన సోదరుడు సత్యం 'ఆగమగీతి' పేరుతో వెలువరించగా, హిందీ కవితలలో కొన్ని ఆంధ్రప్రదేశ్ హిందీ అకాడమీ వారు 'పూటాదర్పణ్' అనే పేరుతో ప్రచురించారు. 'పాప పోయింది' నవల ఆంధ్రప్రభ సచిత్రవార పత్రికలో ధారావాహికంగా ప్రచురణ అయింది. తదుపరి 'తెలుగు విద్యార్థి' ప్రచురణల వారు పుస్తక రూపంలోకి తెచ్చారు.

సామాజిక బంధనాల పట్ల, జీవితం పట్ల బైరాగి నిరాసక్తతను, వైరాగ్యాన్ని గురించి సుప్రసిద్ధ సాహితీవేత్త, తెలుగు నేల గర్వించదగ్గ కథకులు పాలగుమ్మి పద్మరాజు చక్కగా వివరించారు.

''తల్లిదండ్రులు ఆ పేరు ఏ ముహూర్తాన పెట్టారో, తదనంతర జీవితంలో అది సార్థకమయ్యింది. అతను నిజమైన బైరాగి. పరిసర వాతావరణం నుంచి రవంత తొలిగి నిలిచి, లోకాన్ని ఆత్మీయతతో, జాలితో, ఆవేశంతో చూడగలిగిన కవితాత్మ అతనిది. విరక్తితో ఏ హిమాలయాలకో తొలగిపోయే వైరాగ్యం కాదు. సాటి మనిషి కష్టసుఖాలను పంచుకోకపోయినా, సొంతం చేసుకుని వాటికి తన కవితలలో విశ్వజనీనత కలిగించగల వైరాగ్యం బైరాగి సొత్తు''[3]

**రచనలు:**

1. చీకటి నీడలు (కవితా సంకలనం)
2. నూతిలో గొంతుకలు (కవితా సంకలనం)
3. ఆగమగీతి (కవితా సంకలనం)
4. ఘాటాదర్పణ్ (హిందీ కవితా సంకలనం)
5. పాప పోయింది (నవల)
6. ఆంగ్ల కవితలు

## 'ఆగమగీతి' -అనుశీలన:

బైరాగి మరణించిన మూడు సంవత్సరాలకు, అముద్రితంగా ఉన్న కొన్ని కవితలను, వివిధ పత్రికలలో ప్రచురితమై గ్రంథ రూపంలో లేని మరికొన్ని కవితలను ఏర్చికూర్చి 'ఆగమ గీతి' పేరుతో 1981 మే నెలలో ఆలూరి బైరాగి సంస్మరణ సంచిక కమిటీ, మద్రాసు వారు ఒక కవితా సంచయనాన్ని వెలువరించారు. దీనికి 1984 లో కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు లభించింది. ఇందులో బైరాగి రాసిన కవితలలో 'చీకటి నీడలు', 'నూతిలో గొంతుకలు' లో సంకలనం కాని 38 మౌలిక కవితలు, 31 కవితానువాదాలు సంకలనం చేయడం జరిగింది. ఇందులోని ప్రతి కవితలోనూ, బైరాగి కవిగా మనకు విరాట్ స్వరూపాన్ని ప్రదర్శిస్తాడు. ''ఆధునికాంధ్ర కవులెవరూ చెప్పనిదీ, చెప్పలేనిదీ చెప్పగలిగాడు బైరాగి. కాలం గడిచిన కొద్దీ అతడి కవిత్వపు విలువ ఇనుమడిస్తుంది. కాల పరీక్షకు నిలుస్తుంది. భావితరాలవారికి స్ఫూర్తినిస్తుంది''[4].

1979వ సంవత్సరంలో 'పూర్ణకవి బైరాగి' అనే వ్యాసంలో గోరాశాస్త్రిగారి మాటలివి. మరణించిన మూడు సంవత్సరాల తరవాత ఆముద్రిత కవితలు 'ఆగమగీతి' పేరుతో ప్రచురించడం, ఆ తరువాత 2 సంవత్సరాలకు ఆ గ్రంథానికి ఉత్తమ సాహిత్య కృతిగా కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి లభించడం గమనిస్తే గోరాశాస్త్రిగారు పైన చెప్పిన మాటలు అక్షర సత్యాలుగా గోచరిస్తాయి. అయితే బైరాగి మాత్రం మెప్పు కోసం, అభినందన కోసం, అవార్డుల కోసం, బహుమతుల కోసం, కవితలల్లలేదు. బైరాగి స్వయంగా చెప్పాడు.

''ఏదో రాస్తున్నానని
కీర్తి కనక సౌధపు తలవాకిట పడిగాపులు కాస్తున్నానని ఎంచకు

బ్రహ్మాండపు గోదాలో, మిత్రుల నెత్తుట తడిసిన జేగురు మంటలోన,
కాలునిపై కలబడి కుస్తీ పడుతున్నాను
కాళీయుని ఫణాల పైన స్వేచ్ఛానృత్యం చేస్తున్నాను”[5].

బైరాగి నెత్తురుని చమురుగా మార్చి, కవితాదీపం ద్వారా ప్రపంచానికి వెలుగును పంచాడు. ఆయనకు కవిత్వం హాబీ కాదు. విలాసమూ కాదు. జీవితోపార్జనకు సాధనం అసలే కాదు. కవిత్వం ఆయన జీవన మథనసారం. బైరాగి దృష్టిలో కవిత –

“బ్రతుకుల నీలిమంటలో ద్రవమై పారే లోహం
విషకన్యల అధరసుధల తీరని మోహం
అందని ఊపిరిలో యక్ష్మాక్రిముల అప్సరసల
- అద్భుతలాసం
చల్లని మలాము కాదు కవిత,
నాగుబాము, నాగుబాము
కాటేస్తుంది జాగ్రత్త
దీని కాటుకు విరుగుడు లేదు జాగ్రత్త”[6]

ఇచ్చకాలకు, మొహమాటాలకు, సన్మానాలకు, సత్కారాలకు, జరీ అంచు శాలువలకు, చందన తాంబూలాలకు, పూలగుత్తులకు, హారాలకు, తాను కవితలల్లలేనని, తాను వలచిన ఈ కవితా మృణాళదేహానికి చేజేతులా నిప్పు పెట్టలేనని, తన చుట్టూ కవిత కోసం మూగవద్దని, జనం వేదికే కవి తాను కానని సవినయంగా చెపుతాడు –

“- సమరంలోన
పినాకాన్ని తృణం లాగ త్రుంచిన నేను
మైనాకుని రెక్కలు ఉత్తరించి,
గర్వోన్నత సర్వ పర్వత శీర్ష శృంగాలను
-వంచిన నేను
విరస్త్ర నిరస్తుడనై, లజ్జావనత మస్తుడనై
దీనంగా, మౌనంగా నేడు వేడుకుంటున్నాను
నేను మీ కవిని కాను, దయచేసి వెడలిపొండి”[7]

అంటాడు. అయితే తాను రాసిన కవితల కన్నా, తాను రాయదలచి రాయనివే అందమయినవంటాడు –

“త్రావే శిశువు లేని స్థన్యం లాగ
నిశీధ సమాధి గర్భ కుహరంలో, జాగృత
- జ్యోతశ్చైతన్యంలాగున,
మిక్కిలి మక్కువతో వలచి కూడ
అక్కున చేర్చని చుక్కలాగు
నీలాల నింగిలోన తేలిపోయే
అందని అందాల రిక్కలాగు
నేను వ్రాసిన కవితలకన్నా వ్రాయదలచి వ్రాయ-
-నివే అందమైనవి-
మత్ హృదయం మందిరాంతరత సుందర ప్రతిమలలో
విరుల నీలిమేలి ముసుగు తీయనివే అందమైనవి”[8]

సాహితీ విమర్శకులకు, సమీక్షకులకు బైరాగి అర్థమైన దానికంటే అపార్థానికి గురయినదే ఎక్కువ. మొదట బైరాగి ఆరాచకవాది, నిరాశావాది అనే ప్రచారం జరిగింది. బైరాగి పట్ల ఈ అభిప్రాయం ఉన్నవారికి ‘ఆగమగీతి’ సరైన సమాధానం. నానాటికి దిగజారిపోతున్న మానవతా విలువల్ని, పరస్పర విశ్వాసాలను, నిరాశాంధకారంలో మునిగిపోతున్న వర్తమాన మానవ జీవితాలను బైరాగి అవలోకించినాడు. మృగ్యమై పోతున్న సుఖసంతోషాలను, నమ్మకాలను, ప్రేమానురాగాలను, సంస్థాపించే అపర అజేయ మానవేయుని కోపం ‘ఆగమగీతి’ నాలపించాడు. ఆ అవరాజేయమానవేయుని ఆగమనం తథ్యమని, ఆ మృత్యుంజయుని కన్నుల నుంచి కురిసిన కరుణా కణాలు, జనుల మనో సంతాపాన్ని రూపుమాపుతాయని ఎలుగెత్తి చాటాడు –

“మనుజుని ప్రేమ పద్మపత్ర మివాంభసా జారిపోయే
- ఈ క్షణాన
మనుజుని అస్త మధ్యాహ్నపు మంచులాగు కరిగి
- నీళ్ళు కారిపోయే ఈ క్షణాన
హారతి వెలిగించేదెవ్వరు?
కుష్ఠురోగి కౌగిలి నాదన గల వారెవ్వరు?

ఆమ్రపాలి ప్రేమికులెవ్వరు?

చుంబించిన హస్తానికి ద్రోహులు కాని వారెవ్వరు?

శిలువ మోయగల వారెవ్వరు?

.... .... .... .... .... ....

హిమచలం వంటి దీక్ష, నయాగరావంటి కరుణ

శారదా, కాశసారళ్యం, జాహ్నవీ జలం లాంటి పవిత్రత

- వహ్ని వంటి నైర్మల్యం

పిల్ల వంటి తెల్లని మనసు కలిగినవాడు.

ఏడీ ఆ అపరాజేయ మానవేయుడు?

జితేంద్రియుడు, వీతభయుడు

మృత్యుంజయుడు, ఏడీ, ఆ మహనీయుడు?

వస్తున్నాడొస్తున్నాడరుదెంచక తప్పదతడు

జగతీ విష సారాపాయి, సంతత శూలాగ్రశాయి,

కరుణా జలనిధులు కంట, ఎదలో కార్చిచ్చుల మంట.

వస్తున్నాడొస్తున్నాడురుదెంచక తప్పదతడు,

.... .... .... .... .... ....

ఉదయిస్తాడనల సంభవుడాత్మభవుడు,

-నవ మానవుడు

అతని కొరకే వేచి ఉంది యుగయుగాల నుంచి ధరణి”[9].

మానవుడు సృష్టిలో సర్వశ్రేష్టుడు. సృష్టికి సైతం ప్రతి సృష్టి చేయగల సమర్థుడు. శక్తి సంపన్నుడు. అయినా పశుపక్ష్యాదులు, బతుకుతున్నట్టు స్వేచ్ఛగా సుఖంగా బతకలేకపోతున్నాడు. మానవునికి తోటి మానవునిపై విశ్వాసం సన్నగిల్లింది. ఆ విశ్వాసమే ఉంటే మానవునికి ఎదురులేదంటాడు బైరాగి. నమ్మకం లేని బొంది ఖాళి సిగరెట్ టిన్ వంటిదని, నమ్మకంలేని ఆత్మ- పుల్లలు లేని అగ్గిపెట్టె వంటిదని, మానవునికి తోటి మానవునిపై నమ్మకం అవసరమని చెపుతూ, ‘నాక్కొంచెం నమ్మకమివ్వు’ అనే కవితలో నమ్మకం ఉంటే ఏదయినా చేసేస్తానంటాడు బైరాగి-

"నాక్కొంచెం నమ్మకం ఇవ్వు
నిస్సహాయ మానవేయుని నొసటి వ్రాలు
ఒక్క కరింపోటు తోడి కొట్టేస్తాను
.... .... .... .... .... ....
కాలునితో కలబడి, కుస్తీ పడతాను
పరమశివుని శూలాగ్రాన తలక్రిందుగ
- నిలబడతాను.
ఇంకా ఎన్నెన్నో చేసేస్తాను
కాని ఒక్కటి –
నాక్కొంచెం నమ్మకమివ్వు"[10]

బైరాగి సన్మానాలను, స్వోత్కర్షలను, కృత్రిమ సానుభూతి సందేశాలను నిరసించాడు. అవకాశవాదాలను, ఆర్భాటపు అభినందనలను తన కవితలలో తూర్పారబట్టాడు. బైరాగి తన 'అమాత్యుని అకాల మరణం' కవితలో కుటుంబాన్ని, దేశాన్ని, దు:ఖాంబుధిలో ముంచి మరణించిన అమాత్యునికి సానుభూతిగా ఎన్నో శోకసభలు, సానుభూతి సందేశాలు, దినపత్రికల సంతాప సంపాదకీయాలు, అశేష ప్రజానీకపు విశేష జోహారులు, మరణానంతర సన్మాన ప్రదర్శనాలు, ఎన్నో జరుగుతూ ఉంటాయి. అయితే పాపం చూసి ఆనందించనివాడు అమాత్యుడొక్కడే అని వ్యంగ్యంగా చెపుతాడు.

"అమాత్యుడు చనిపోయాడు
రాజకీయపుటెత్తు గడలు
ప్రజాక్షేమ పంచవర్ష ప్రణాళికలు
కుర్చీలు, మేజాలు, ముఖ్యమైన కాగితాలు, పత్రాలు
పత్రికా విలేకరుల సమయోచిత దర్శనాలు
ఎముక పిండి ఫ్యాక్టరీ తెరువ వలసిన అగత్యాలు
పందుల పెంపకానికి ప్రత్యేక పథకాలు
అన్నీ మరచిపోయి .... .... .... ....
కొడుకు చదువు, మేనల్లుడి ఉద్యోగం
బంధుమిత్ర ప్రముఖులకు లైసెన్సులు, పర్మిట్లు
ఎందుకో తలపు కొచ్చే సుందర వదనారవిందాలు

కార్యదర్శిని వక్షోజ కందుక క్రీడలోని ఆనందాలు
అన్నీ మరచిపోయి, చటక్కున చనిపోయాడు"[11]

బైరాగి సాహిత్యవాదాలకు, వివాదాలకు, నినాదాలకు అతీతంగా వ్యవహరించాడు. ఏ సాహితి సంఘంతో సన్నిహితంగా లేడు. అసలు ఏ సామాజిక బంధనానికి తలవంచలేదు. అయినా సమాజంలోని మార్పులను అవలోకిస్తూ సమయం వచ్చినప్పుడల్లా సామాజిక అన్యాయాలకు, అత్యాచారాలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పాడు. 1965వ సంవత్సరంలో తమ రాజకీయ ప్రత్యర్థులను, సాహిత్యకారులను వేల సంఖ్యలో కారాగారాల పాలుచేసింది అప్పటి రాష్ట్ర ప్రభుత్వం. ఆ అన్యాయానికి వ్యతిరేకంగా బైరాగి ప్రతిస్పందించాడు -

"వీరులు నీలకంఠులు, మృత్యుంజయులు
వేదనల విషం త్రాగి జనతకు
మహితకు సమతామృతం పంచుతారు.
మృత్యువు వారికి వంగి చేస్తుంది జోహారు
వగపు వలదు
ప్రతి చెర ఒక తిరుపతిగా
ప్రతి శిల ఒక తిరుమలగా
పూజించే రోజులు ముందున్నాయి".

'సూతాశ్రమం' తెనాలిలోని కవిరాజు త్రిపులనేని రామస్వామి చౌదరి గారి నివాస స్థానం. కవిరాజు హేతువాద భావాలను అభిమానించే బైరాగి సూతాశ్రమ వాతావరణం అందరికీ అలవి కాదంటాడు. ఆ భావాలను అందుకోవడం అంత తేలిక కాదంటాడు తన 'సూతాశ్రమం' కవితలో

"సామాన్య కుసుమ కన్యల నెలవు కాదు
శూలాగ్రాల శయనించే అశరీర దివ్యాప్సరలు
అసిధారా ప్రఖర తీక్ష మేధాగంధ వీచికలపై
- నర్తిస్తారు
కాని వారి ఆ అందం కొరకు కాదు.
.... .... .... .... .... ....
త్రోవ తేలిక కౌగిలి నుంచి మంచం వరకు

ఆకలి నుంచి కంచం వరకు

సూతాశ్రమ సశ్రమాధ్వం అందరి కొరకు కాదు.

శుభ్రవిద్యుత్ కాంతిలో శస్త్రకారుని

- శస్త్రం నవ్విన అందం"[12].

సృష్టిలో మనోహరమైంది ప్రకృతి. ఆ ప్రకృతికే మనోహరత్వాన్ని కూర్చేవి పూలు. పూలు పలు రకాలు. పూలపై మనుష్యుల ఇష్టాలు కూడా పలురకాలే. పూలను మనం రోజు చూస్తూఉన్నా వాటి సొబగులను సౌరభాలను అనుభవిస్తున్నా, ఆస్వాదిస్తున్నా మన అనుభవాలు వేరు వేరుగా ఉంటాయి. పూల పట్ల బైరాగి అనుభవం విలక్షణం. ఆ విలక్షణ అనుభవమే ఆయనతో 'మల్లెపూలు' కవిత రాయించింది.

"పూలు పలురకాలు

దివంగత మాతృస్మృతులు కొనివచ్చే పారిజాతం

మాగిన సాఫల్యాన్ని సూచించే సంపెంగలు

చక్కని కళాకృతిగా చక్కిలిగిలిగా సన్నజాజులు,

విరజాజులు, మందారాలు, చామంతులు, బంతులు

జూకామల్లె, రేరాణి, ఇంకా ఎన్నో పూలు,

అన్నిటినీ మించి జీవం రుధిరం లాంటి రోజాలు.

అలౌకికానుభూతుల కలువలు, తామరపూలు.

పూలు పలురకాలు

కాని మానవ జీవితాల మధుర మృణ్మయ

- గంధంలో మరిపించే

మల్లెలను మించినది ఏదీ లేదు వాటిలో

మట్టిలోంచి పుట్టుకొచ్చిన మల్లెపూలు

మనుష్యుల్లా మాట్లాడే మల్లెపూలు

నీ హృదయపు కథ విప్పి చెప్పడానికి

ఒంటరితనాన్ని ఒంటరిని చెయ్యడానికి

మల్లెలను మించినది ఏదీ లేదు"[13] .

ఎందరో వీరుల కవోష్ణ రుధిర తర్పణలతో, ఎందరో దేశభక్తుల అమేయ త్యాగాలతో ఆత్మార్పణలతో సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని గురించి కన్న కలలు కల్లలయినప్పుడు, పండించిన వారికి తినడానికి తిండి లేనప్పుడు, దేశంలో కృత్రిమ కరువును ఏర్పరిచి తమ బొజ్జలు పెంచుకుంటున్న స్వార్థపరులు రాజ్యమేలుతున్నప్పుడు, సామాన్యునికి బతుకే భారమయినప్పుడు, ఈ స్వరాజ్యం స్వాహా రాజ్యానికి రాచబాట అయినప్పుడు, గూడాలలో దీపాలారి, మేడల్లో దీపావళి వెలుగులు నిండినప్పుడు, ఆక్రోశించి శపించే వ్యాసుడేడి? ఈ ప్రజలకు మోక్షమేది? ఈ అన్యాయాలకు అంతమేదంటూ 'పాంచజన్యం' పూరించాడు బైరాగి-

"ముసలిముండ ఢిల్లీకి పడుచుమిండడు దొరికాడు.
పేదసాదలను చూస్తే చూలకన దానికీనాడు,
దిక్కులేని రాజ్ఘాట్ , యమున విలపిస్తోంది,
గురువుకు నామం పెట్టిన శిష్యుల తలపోస్తుంది.
తలలు లేని టోపీల రాజ్యంలో, తల ఉంటే తల తీస్తారు,
రైతులకు, కూలీలకు టోపీ వేస్తారు.
తేనె పూసిన కత్తులు, తడిగుడ్డలు అక్కరలేదు
శుద్ధ ఖద్దరుతో గొంతులు కోయవచ్చు
తెల్లని టోపీ చాటున ఏమైనా చేయవచ్చు
గొర్రెదాటు ప్రజాస్వామ్యం, జేబుదొంగల సోషలిజం
గొబెల్సు చెప్పిందే నిజం నిజం ....
మహాత్ముని శిష్యుల రాజ్యంలో రెండే రెండు
జాతీయ పరిశ్రమలు
వ్యభిచార గృహాలు, దొంగసారాబట్టీలు
పనిచేసే వారికి పనులు లేవు, పనులున్న వారికి వంగదు వారు
కంచే చేను మేస్తున్నది, దొంగలు తాము ఊళ్ళుపంచు
-కుంటున్నారు.
రామరాజ్యంలో నేస్తం క్షామం తప్ప క్షేమం లేదు.
నవభారత సంగ్రామం జరగని గ్రామం అంటూ లేదు"[14].

బైరాగి కవితావేశం గురించి ఆయన తొలినాటి మిత్రుడు రెంటాల గోపాలకృష్ణ.

"ఊహించలేనంత పొంగు. బైరాగిలోనూ పొంగు ఉంది. కానీ, ఆ పొంగు పొంగిపొర్లేది కాదు. అది అతని అంతరాంతరాల్లో కుతకుత ఉడుకుతున్న ఉద్వేగం. కోరలు చాచిన క్రూర సమాజాన్ని మసి మసి చేయాలన్నంత కసి, పగపట్టిన కోడెత్రాచులా నిరంతరం లోపల బుసల భుగభుగలు. ఈ ఉద్వేగాన్ని కవితా స్రవంతిగా ప్రవహింప చేసాడు బైరాగి"[15] అంటాడు.

గోరాశాస్త్రి గారన్నట్లు ఆధునిక కవులలో బైరాగి 'కవులకు కవి'. అడుగు ముందుకు వేయడానికి ఆలంబనం దొరకక అవస్థపడుతున్న విశ్వజనావళి వేదనకు సమస్యను తన వేదనగా, తన సమస్యగా భావించి, కేవలం అందుకు పరిష్కారాన్ని వెదకాలనే తపన కాక 'లోకమే తాను, తానే లోకమా' అన్న అద్వైత భావాన్ని స్థిరీకరించడం బైరాగికే చెల్లింది.

## పాదసూచికలు

1. బైరాగి సంస్మరణ సంచిక, 1979 – శ్రీ నన్నపనేని సుబ్బారావు వ్యాసం.
2. బైరాగి సంస్మరణ సంచిక, 1979 – శ్రీ నన్నపనేని సుబ్బారావు వ్యాసం.
3. బైరాగి సంస్మరణ సంచిక, 1979 – పాలగుమ్మి పద్మరాజు వ్యాసం.
4. బైరాగి సంస్మరణ సంచిక, 1979 – గోరాశాస్త్రి వ్యాసం.
5. ఆగమగీతి – బైరాగి – వినతి, పుట : 159.
6. ఆగమగీతి – బైరాగి – వినతి, పుట : 124.
7. నేను మీ కవినికాదు ; ఆగమగీతి – బైరాగి – వినతి, పుట : 104.
8. ఆగమగీతి – బైరాగి.
9. ఆగమగీతి – బైరాగి – వినతి, పుట : 2.
10. నాకొంచెం నమ్మకమివ్వు ; ఆగమగీతి – బైరాగి – వినతి, పుట : 51.
11. అమాత్యుని అకాల మరణం ; ఆగమగీతి – బైరాగి – వినతి, పుట : 23.
12. నూతాశ్రమం ; ఆగమగీతి – బైరాగి – వినతి, పుట : 70.
13. మల్లెపూలు ; ఆగమగీతి – బైరాగి – వినతి, పుట : 15.
14. పాంచజన్యం; ఆగమగీతి – బైరాగి – వినతి, పుట : 164.
15. సమాజాన్ని వేలెత్తి చూపిన కవి – రెంటాల గోపాలకృష్ణ ; బైరాగి సంస్మరణ సంచిక – 1979.

కవితా సంపుటి : **మోహనా! ఓ మోహనా! (వచన కవిత)**

కవి : **కె. శివారెడ్డి**

అవార్డు పొందిన సంవత్సరం : **1990**

## కవి జీవిత విశేషాలు :

శివారెడ్డి 1943 ఆగస్టు ఆరవతేదీన గుంటూరు జిల్లా తెనాలి తాలూకాలోని కారుమూరువారి పాలెంలో జన్మించారు. తన సోదరుడు వెంకట రామిరెడ్డిగారి దగ్గర ఉండి హైస్కూల్ విద్యను కూచిపూడిలో పూర్తి చేశారు. బాల్యంలోనే తల్లి చనిపోవడంతో ఆదరాభిమానాలు కరువై చాలా కష్టనిష్ఠూరాలతో సాగింది బాల్యం. తెనాలిలోని వి.యస్.ఆర్. డిగ్రీ కళాశాలలో బి.ఏ. పూర్తి చేశారు. ఆ తరువాత ఆంధ్ర యూనివర్సిటీలో యం.ఏ. ఇంగ్లీషు చేశారు. డిగ్రీ కాలేజిలో ఉన్నప్పుడే అక్కడ పనిచేసే కొండూరు వీర రాఘవాచార్యులు మొదలైన గొప్ప పండితుల సమక్షంలో సాంగత్యంలో శివారెడ్డి సాహిత్య అధ్యయనం కొనసాగింది. అప్పుడే వీరిలో రచనా శక్తి మొలకెత్తింది. కళాశాలలో చదివేటప్పుడే అనేక విషయాల మీద పద్యాలు రాసేవారట. అవి కళాశాల మేగజైన్లో అచ్చయ్యాయి. 1967లో హైదరాబాదు వచ్చి 'వివేకవర్ధిని' కళాశాలలో ఆంగ్లోపన్యాకులుగా తమ ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు.

బాల్యంలో ఆయన పొందిన వియోగవిషాదాలనుంచి బయటపడటానికి మానసికమైన వెలతిని పూరించుకోవటానికి తనను తాను ఓదార్చుకోటానికి ఆత్మస్థైర్యాన్ని కూడ కట్టుకోవడానికీ కవిత్వం ఆయనకు ఒక మాధ్యమమైంది. తొలిదశలో ఆయనను స్వాతంత్ర ఫలాలు దక్కని దేశ దుస్థితి. సామాజిక, సాహిత్య రంగాలలోని సంచలనాల నేపథ్యం అతనిని బాగా కలవరపెట్టాయి. తీవ్ర అశాంతికి గురిచేశాయి. అప్పుడే ఆయనలోని కవి కన్ను తెరిచాడు. చుట్టూ సమాజంలో చెలరేగుతున్న సమస్యలకు ఆయనలో అనేక ప్రశ్నలు సందేహాలు, ఉత్పన్నమౌతుంటే వాటికి కార్యకారణ సంబంధాలను విశ్లేషించుకోసాగారు.

ఉద్యోగంలో చేరాక ఒకవైపు కవితా రచనలు కొనసాగిస్తూనే మరోపక్క 1970లో తానే సంపాదకుడిగా 'పేకువ' అనే పేరుతో ఒక సాహిత్య మాసపత్రికను ప్రారంభించారు. ఇది 1972 వరకు కొనసాగి ఆరు సంచికల వరకు మాత్రమే వచ్చింది. అయితే తాను కేవలం సంపాదకునిగా మిగలకూడదని, పూర్తి సమయాన్ని కవితారచనకే వినియోగించాలనే ఉద్దేశంతో ఆ పత్రికను ఆపివేసినట్లు ఆయనే ఒకచోట చెప్పుకున్నారు. ఈ పత్రికా నిర్వహణ సాహిత్య రంగంలో ఆయనకు గాఢమైన అనుబంధాన్ని సమకూర్చింది. ప్రగతిశీల భావాలు బలపడేటట్లు చేసింది. తన అధ్యయనం అందించిన సామాజిక విశ్లేషణ పద్ధతులు విరసం సిద్ధాంతాలు, మార్క్సిస్టు సిద్ధాంత అధ్యయనం, ప్రపంచ కవుల కవిత్వ అధ్యయనం ఆయన కవితా యాత్రకు ఒక మార్గాన్ని, ఒక లక్ష్యాన్ని నిర్దేశించాయి. "విరసం పుట్టుక, క్రమాభివృద్ధికి, నా కవిత్వాభివృద్ధికి ఒక

అవినాభావ సంబంధం ఉంద''ని ఆయనే ఒక చోట పేర్కొన్నారు. తాను విరసంలో సభ్యుడు కాకపోయిన తనపై ఉన్న విరసం ప్రభావాన్ని, దానితో తనకున్న మమేకాన్ని నిర్ద్వంద్వంగా ప్రకటించుకున్నారు.

1973 వరకు పుంఖానుపుంఖంగా పత్రికలలో ప్రచురితమైన ఆయన కవితలు విమర్శకుల దృష్టిని బాగా ఆకర్షించాయి. ఏ సీనియర్ కవి ప్రభావానికి లోనుకాక పోవడం శివారెడ్డి కవితా వ్యక్తిత్వంలోని విలోణత, శివారెడ్డి కవిత్వం చదువుతున్నంతసేపు పొరపాటున కూడ మరో కవి ఎవరు గుర్తుకు రాకపోవడం శివారెడ్డి ప్రత్యేకత అని విమర్శకులు పేర్కొంటారు.

వివిధ సాహితి సంస్థల సమావేశాలకు, కళాశాలల వార్షికోత్సవాలకు, విద్యార్థి సంఘసమావేశాలకు ముఖ్య అతిథిగా, ఉపన్యాసకునిగా ఇతనికి రాష్ట్రవ్యాప్తంగా పర్యటించే అవకాశం కలిగింది. తద్వారా విప్లవోద్యమానికి పునాదులైన విద్యార్థి సంఘాలతో, ఉద్యమాలతో ఏర్పడ్డ సాన్నిహిత్యం ఆయనను నిరంతరం చైతన్యవంతునిగా ఉంచడానికి దోహదపడింది. ఈ పర్యటనలు, ఉపన్యాసాలు విద్యార్థులలో చైతన్యం కలిగించడానికే కాక తాను ఎప్పటికప్పుడు సామాజిక పరిణామాలను విశ్లేషించుకోవడానికి తోడ్పడినాయి. వీటిని తన కవిత్వానికి పోషక ద్రవ్యాలుగా ఉపయోగించుకోవడంలో, నిత్య నూతనమైన జవసత్వాలను సమకూర్చడంలో ఆయన కృతకృత్యుడైనాడు.

తన వ్యావసాయిక కుటుంబ జీవనం, బాల్య స్మృతులు, తనను ప్రభావితం చేసిన వ్యక్తులు ఇప్పటికి తనలో ఇంకా పచ్చి పచ్చిగా ఉన్న ఆ గ్రామీణ నేపథ్యం తన కవిత్వంలో సజీవంగా సాక్షాత్కరిస్తాయి అని అంటారు. శివారెడ్డి కవిత్వ దశల్లో మొదటి రెండు దశలు వ్యవసాయ సంబంధితాంశాలు కనిపించినా మూడవ దశలో వివిధ ఋతువులలోని తెలుగు దేశపు గ్రామీణ వాతావరణం, సాంస్కృతికాంశాలు, వ్యావసాయిక నాగరికత, నిష్కల్మషమైన మానవ సంబంధాలు ప్రతిఫలిస్తాయి.

హైదరాబాదుకు వచ్చిన తొలి రోజుల్లో సాహితీ మిత్రులకోసం, సాహిత్య వాతావరణం కోసం ఆయన ఎంతగానో పరితపించారు. తాను ఏం కోల్పోయానో అదే మరొకరు కోల్పోకూడదనే తపనతో లకిడికాపూల్ లోని 'ద్వారకా హొటల్'లో ఒక మీటింగ్ ప్రెస్ ఏర్పాటు చేశారు. ఇతర ప్రాంతాల నుండి హైదరాబాదుకు వచ్చేవారికి కూడా సాహితీ మిత్రులతో పరిచయాలు పెంచుకోవడానికీ, భావ వినిమయానికీ ఇది బాగా తోడ్పడింది. ఈ క్రమంలో యువ కవులలో అధ్యయన శీలతను పెంచడానికీ, వారు కవులుగా ఎదగడానికీ శివారెడ్డిగారు ప్రముఖ పాత్ర నిర్వహించారు. ఆ రకంగా ద్వారకా హొటల్ ఒక 'కవిత్వ కర్మశాల'గా పనిచేసినట్లు ఈ నాటికీ అందరు గుర్తిస్తారు.

శివారెడ్డి స్వప్నం సోషలిజం. అది ఆయనకు ఆచరణలో నుంచి తొంగిచూసే భవిష్యత్తు. సామ్యవాద వాస్తవికతకు కళాత్మక రూపం ఆయన కవిత్వం.

**రచనలు:**

1. రక్తం సూర్యుడు 1973
2. చర్య 1975
3. ఆసుపత్రి గీతం 1976
4. నేత్ర ధనస్సు 1978
5. భారమితి 1983
6. మోహనా! ఓ! మోహనా 1988
7. శివారెడ్డి కవిత 1991
8. అజేయం 1994
9. నా కలం నది అంచున 1997
10. వర్షం వర్షం 1999
11. అంతర్జనం 2002
12. వృత్తలేఖిని 2003
13. అతను చరిత్ర 2005

ప్రత్యేక తెలంగాణా ఉద్యమానికి ప్రతిస్పందనగా సమైక్యాంధ్రప్రదేశ్ ఆవశ్యకను ప్రబోధిస్తూ 'వెలుగుబావుటా' పేరుతో 'సమైక్యతా సూచిక గేయ కావ్యం' అనే ఉపశీర్షికతో 18 పేజీల దీర్ఘ కవితను శివారెడ్డి 1969 లో ప్రచురించారు. 'క్రాంతి సాహిత్య సమితి' హైదరాబాదు వారు దీనిని పుస్తకరూపంలో తీసుకొనివచ్చారు. శివారెడ్డిగారి రచనలలో అదే మొదటిది.

శివారెడ్డిగారి తొలికవితా సంపుటి 'రక్తం సూర్యుడు' 1973లో అచ్చయింది. ఇది 1974లో 'ఫ్రీడర్స్ ఫ్రంట్' బహుమతి పొందింది. 1985లో అచ్చయిన 'మోహనా! ఓ మోహనా!' కవితా సంపుటానికి 1990లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది.

## **'మోహనా! ఓ మోహనా!' – అనుశీలన:**

కె.శివారెడ్డి గారు 1984 నుంచి 1988 సంవత్సరాల మధ్య రాసిన కవితల సంపుటి ఇది. అందులో దాదాపు 44 కవితలున్నాయి. ఆధునిక కాలంలో వచ్చిన కవిత్వోద్యమాల్లో విప్లవ కవిత్వోద్యమం ప్రధానమైంది. ఈ ప్రక్రియలో శిల్పచాతుర్యాన్ని, శైలీ విన్యాసాల్ని ప్రదర్శించిన కవులెందరో ఉన్నారు. విప్లవ కవితా రంగంలోను, వచన కవిత్వ ప్రక్రియలోనూ, ప్రమాణాలలోను, పరిమాణాలలోను శివారెడ్డి కవిత్వం ఉన్నత స్థానాన్ని ఆక్రమిస్తుంది.

ఈ తరం కవుల్లో ఈయన గుండెల్లో గుచ్చుకునేలాగ తీవ్రమైన పదజాలాన్ని కవితగా మలచగల నేర్పరి. వస్తువులోని అనుకూల, ప్రతికూల పార్శ్వాలను ఏక కాలంలో ప్రదర్శిస్తారు. అలా ప్రదర్శించడంలో భీభత్సాన్ని, సౌందర్యాన్ని ఒకదాని తరవాత ఒకటిగా చిత్రించి వస్తువును సమగ్రంగా దర్శింపచేస్తారు.

" నా జ్ఞాపకాల్లో బతుకుతున్న మోహనా!
హేమంతగాన చిరులేత ఎండల కళ్ళమోహనా!
నా స్మృతి పేటికలో పదిలంగా ఉన్న వరిమొవ్వులోని మంచు బిందువా
తొలగించే కొలది మిగిలిపోయే తెరల్లో మరిగిపోతున్న మోహనా!
.... ... .... .... .... .... ....
బతకటాన్ని ఓ పెద్ద పాపకార్యం చేసిన
బతకటాన్ని ఓ పెద్ద బండ బరువు చేసిన
బతకటాన్ని ఓ బడా వ్యాపారం చేసిన
ఈ సుందరమయ వ్యవస్థలో బతుకు మోహనా! బతుకు!"[1]

మొదటి నాలుగు పాదాల్లోని భావుకత్వం, భాషా సౌకుమార్యం, చివరి నాలుగు పాదాల్లోని క్రోధాని కనుగుణమైన పద కాఠిన్యం గమనించదగ్గవి. వస్తు ప్రదర్శనలో ఈ గ్రంథం విమర్శకుల ప్రశంసల్ని పొందింది. యువకవుల్ని బాగా ప్రభావితం చేసింది.

శివారెడ్డి కవితలో స్వేచ్ఛ, వాక్ స్వాతంత్ర్యం ఉంటాయి. 'నిఘా' అనే కవితలో ప్రభుత్వం ప్రజలపై వేసే నిఘా గురించి-

“నేడు నిఘాల లావాల కింద, ప్రజాస్వామ్య నియంతృత్వ పాదాల కింద
జన క్షేమం కోసమన్నట్టు జనం ఎన్నుకున్న వాళ్ళే జనం మీద
విషపుష్పాల నిర్బంధాల మాల; మన చేయి పామై కరుస్తుంది
మన ఓటు అధికార కేంద్రీకృత హిట్లరవుతుంది”[2]

శివారెడ్డి ప్రతిభ కేవలం నిరసన కవిత్వం రాయడంలోనే లేదు. అది బాగా రాశారు. కానీ వస్తు వైవిధ్యం అతని కవిత్వానికి శక్తినిచ్చింది. అతన్ని కవిగా నాలుగు కాలాలు నిలబెట్టింది.

మోహనా! ఓ మోహనా! కవితలో అందమైన విద్యావంతురాలు తన బతుకుతెరువు కోసం అధ్వాన్నమైన జీవితం ఎలా గడపాల్సి వచ్చిందో హృదయానికి హత్తుకునేటట్లు వర్ణించాడు.

“నా కింద పక్కలానో నావ కింద నీళ్ళలానో
కళ్ళ కింద నీడలానో ఆకాశం కింద పక్షిలానో
పక్షి రెక్కల కింద గాలిలానో ఆకు సందుల్లో నర్తించే కిరణ పుంజంలానో ఎండకాలం గాలి మండి పైకి లేచినప్పుడు నువ్వు కనబడతావు”[3]

అని రకరకాల దృశ్య ప్రతీకల ద్వారా ఆమె రూపు కట్టింది –
“చేతులెత్తి ఎవ్వరికీ నమస్కరించ లేక
దేహాన్నిచ్చి జీవితాన్ని కొనుక్కున్నావు”[4]

అనే ఒక్క వాక్యంలో ఆమె దైన్యస్థితిని స్పష్టం చేస్తారు. ఆమెను గురించి చేసిన వర్ణనలో చాలా కొత్తదనం చూపించారు.

శివారెడ్డి పల్లె జీవితం నుంచి పట్నవాసం వచ్చిన కవి. అమాయకంగా అసంకల్పితంగా ఒక్కోసారి పల్లెల్లో వాడే బూతుమాటలు అతని మాటల్లో దొర్లుతాయి. ఇది లోపంగా చూడకూడదు. అవి అతని కవిత్వంలో కూడా ప్రవేశించి అతిసాధారణ జీవితాన్ని, పల్లె జీవితాన్ని సమకూర్చింది.‘వృద్ధాప్యం’లో పల్లె వాతావరణం చూస్తే, అతను వాడే పోలికల్లోను, భాషలోను ఈ ప్రభావం కనిపిస్తుంది.

“వృద్ధాప్యం కుడితిలో ఈగ
వృద్ధాప్యం సంతానం సాలెగూట్లో పురుగు
వెచ్చదనం ఎటో ఎగిరిపోతే

.... .... .... .... .... ....
వృద్ధాప్యం మృత వృక్షం – కొడుకులూ కూతుళ్ళూ

.... .... .... .... .... ....
వృద్ధాప్యం నరకకూపం మంచం

వృద్ధాప్యం సర్వ ప్రపంచం మంచం"[5]

నేటి సమాజంలో వృద్ధులైన తల్లిదండ్రులను తమ పిల్లలు ఎంత అనాదరంగా చూస్తున్నారో అనునిత్యం కనిపించే దృశ్యాలే. మనుషులకు వృద్ధులను గౌరవించి, మమకారాన్ని చూపేటట్లు తీర్చిదిద్దాలని, అప్పుడే సమాజంలో వృద్ధుల స్థితిగతులు బాగుపడతాయని గుర్తు చేస్తున్నారు.

లోకంలో ప్రాణి, అప్రాణి అయినవన్నీ వస్తువులే. వాటిలో ఉపయోగపడేవి కొన్ని, ఉపయోగపడనివి కొన్ని ఉంటాయి. అలాంటి వాటిలో మనిషి కూడా ఒక వస్తువేనని తెలియజేస్తున్నారు.

"మనిషి గొప్పవస్తువు – బతుకుతాడు

మొలిచి శాఖోపశాఖలుగా విస్తరిస్తాడు

అన్ని చచ్చినా ఆశ చావని మనిషి గొప్ప వస్తువు

.... .... .... .... .... ....
మనిషి స్వేచ్ఛా వాంఛ చాలా గొప్పది

మరణం లేనిది – మహోద్రిక్తమయింది

మనిషి సృజనాత్మక శక్తంతా భావనా బలమంతా

పోరాట పటిమంతా అక్కడ్నుంచే పుట్టింది

చరిత్రలో చాలామంది నియంతలు పుట్టారు

.... .... .... .... .... ....
మనిషి మట్టిని ప్రేమిస్తాడు"[5]

మనిషి తన అవసరాన్ని తెలుసుకోవడమే స్వేచ్ఛ అంటాడు హెగెల్. కేవలం తెలుసుకోవడం మాత్రమే సరిపోదని, తెలుసుకన్న అవసరాన్ని సాధించుకోడానికి, ఆచరణకు పూనుకోగల్గడమే స్వేచ్ఛ అంటాడు మార్క్స్. ప్రకృతిని అర్థం చేసుకుంటూ తన అవసరాల కనుగుణంగా ప్రకృతి మీద అదుపు సంపాదించే క్రమంలోనే మనిషి పోరాటం మొదలైంది. ఈ పోరాటంలో మానవుడు ఏర్పాటు చేసుకున్న సృజనాత్మకతే జీవన వికాసానికి దోహదకారి అయింది. బూర్జువా ఉత్పత్తి వ్యవస్థలో స్వేచ్ఛ అంటే

వ్యాపారానికి స్వేచ్ఛ, క్రయవిక్రయాలకు స్వేచ్ఛ, వివిధ సాహిత్య, రాజకీయ ముసుగులతో విప్లవాభినయం చేసే వారిని, విప్లవ భావాలను ఆత్మరక్షణ కవచాలుగా, ఫాషన్గా  భావించే వారిని, మధ్యే మార్గపు కృత్రిమ సిద్ధాంతానుయాయులను జనులున్నారు, జనకంటకులున్నారు. ఎటు నిలబడతావో తేల్చుకోమని చాలా స్పష్టంగా హెచ్చరిస్తున్నారు శివారెడ్డిగారు.

## పాదసూచికలు

1. మోహనా! ఓ మోహనా – కె. శివారెడ్డి – పుట : 7
2. - పైది- పుట : 56.
3. - పైది- పుట : 5.
4. - పైది- పుట : 27
5. - పైది- పుట : 49, 50.

కవితా సంపుటి : **స్వప్న లిపి (వచన కవిత)**

కవి : **అజంతా**

అవార్డు పొందిన సంవత్సరం : **1997**

## కవి జీవిత విశేషాలు :

పత్రికా విలేకరిగా, కవిగా పేరు పొందిన ప్రముఖుడు శ్రీ అజంతా, అజంతా అసలు పేరు పెనుమర్తి విశ్వనాథశాస్త్రి.

తూర్పు గోదావరి జిల్లా కేశనకుర్రులో 1929 మే, 25 వ తేదీన మాతామహుల ఇంట్లో అజంతా జన్మించారు. తల్లిదండ్రులు పెనుమర్తి కామేశ్వరీ-శ్రీ రామమూర్తి దంపతులు. వీరిది సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబం. నివాసం మానేపల్లి గ్రామం. రామమూర్తిగారు సంస్కృత పండితులు. వృత్తిరీత్యా ఎలిమెంటరీ స్కూలు హెడ్మాస్టరు . తల్లి కామేశ్వరమ్మ రామాయణం, భారతం మొదలైన ఇతిహాస, పౌరాణిక గ్రంథాలని బాగా చదువుతుంది. పితామహులు విశ్వనాథ శాస్త్రిగారు మంచి పండితుడు. మతామహులు మహీధర గోపాలకృష్ణ ప్రబంధ ప్రక్రియలో మంచి కవిత్వ సృజన చేశారు. అజంతాకు ఇద్దరు చెల్లెలు, ఒక తమ్ముడు. అజంతా ఇంటివద్దే పెద్ద బాలశిక్ష నేర్చుకున్నాడు. తల్లి ద్వారా భారతం, రామాయణం, భగవద్గీత, పంచ కావ్యాలు మొదలైన వాటిల్లోని విషయసారం గ్రహించాడు. ఇంటి పరిసరాలు ఆయనలో భాషాజ్ఞానాన్ని, సాహిత్యాభిరుచిని పెంచాయి.

అజంతా ప్రాథమిక విద్య దాదాపుగా గృహ వాతావరణంలో పూర్తయింది. నర్సాపూర్లో టైలర్ హైస్కూలులో ఎస్.ఎస్.ఎల్.సి. విజయనగరం మహారాజా కళాశాలలో ఎఫ్.ఏ. పూర్తి చేశాడు. ఆంధ్ర విశ్వవిద్యాలయం వాల్తేరులో బి.కాం. కోర్సులో చేరాడు. విద్యార్థి దశలో అజంతాను బాగా ప్రభావితం చేసినవారు ఇద్దరు. ఒకరు విశ్వనాథ కవిరాజు కాగా, మరొకరు కొత్తపల్లి వీరభద్రరావుగారు. ఈ అధ్యాపకుల నుంచి అజంతా సాహిత్యపు పోకడలను తెలుసుకున్నాడు.

అజంతా వాల్తేరులో బి.కాం చదువుతూ ఎన్నో ఒడిదుడుకులకు లోనయ్యాడు. క్లాసులోనూ, కోర్సులోనూ బాగా చొరవ, మంచి పరిజ్ఞానం ఉన్నా తెల్లారితే పరీక్షలనగా ఆయన వాల్తేరు నుంచి మాయమయ్యాడు. విజయవాడ, విజయనగరంలో కొన్ని రోజులుండి మద్రాసుకు చేరాడు. కొడుకు ఏమయ్యాడో తల్లిదండ్రులకు దశాబ్ద కాలం అర్థం కాలేని స్థితి మద్రాసులో అజంతాకు మొట్టమొదట

పరిచయమైన వ్యక్తి ఆరుద్ర. వీరు ఆనందవాణి పత్రికకు అప్పట్లో ఎడిటర్గా  పనిచేస్తున్నారు. అజంతాను చేరదీసి అసిస్టెంట్ ఎడిటర్గా  నియమించారు. అప్పట్నించి మొదలై చివరిదాకా జర్నలిస్టుగానే అజంతా జీవితం కొనసాగించాడు. ఆనందవాణి మొదలుకొని ఆంధ్రప్రభ దాకా ఆయన పత్రికా రచన చేశాడు. 1948 నుంచి 1953 దాకా ఆనందవాణిలో ఆ తర్వాత జై భారత్ పత్రికలో న్యాపతి సుబ్బారావుగారి కింద కొన్నాళ్ళు పనిచేశాడు. 1953  నుండి 1960  దాకా తెలుగుదేశం పత్రికలోనూ, ఆంధ్రజనత పత్రికలోనూ పనిచేశాడు. 1960 నుండి 1966 దాకా ఆంధ్రప్రభ (విజయవాడ ఎడిషన్) లో ఎడిటర్గా  పనిచేశాడు. 1984 నుండి 1986 వరకు ఆంధ్రప్రభ విజయనగరంలో, 1986 నుండి 1988 దాకా ఇదే పత్రికలో హైదరాబాద్లో  పనిచేసి ఉద్యోగ విరమణ చేశాడు. పత్రికా జీవితంతో పాటు అజంతా 1962 లో వివాహానంతరం సంసార జీవితం ప్రారంభించాడు. వీరికి ఇద్దరు మగపిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు, స్వల్పాదాయంతో పిల్లలందర్నీ పోస్టుగ్రాడ్యుయేషన్ చదివించాడు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం వదిలి నిరుద్యోగిగా మద్రాసు చేరిన అజంతాకు అక్కడ ఆధునిక ప్రపంచం స్పష్టంగా కనిపించింది. అప్పట్లో మద్రాసు మహానగరం ఆధునిక జీవితానికి అద్దం పట్టేది. వ్యాపార జీవితం, వ్యాపార కళలు, అక్కడి దుర్భరమైన పేదవాళ్ళ బతుకులు ఆయన్ను కలవరపెట్టాయి. ఒక్కోసారి కాందిశీకుడైన ఆయన కూడా మద్రాసులో నాలుగైదు రోజులు పస్తుండేవాడు. ఎక్కడికి వెళ్ళాల్సి వచ్చినా కాలి నడకనే వెళ్ళేవాడు. దాదాపుగా అజంతా దుర్భరమైన దారిద్ర్యాన్ని మద్రాసులో గడుపుతూ వచ్చాడు. వృత్తిరీత్యా ఆనందవాణిలో పనిచేస్తూ ప్రవృత్తిరీత్యా సాహిత్య జీవితం గడపడానికి మద్రాసు నగరం దోహదం చేసింది. శ్రీశ్రీ, ఆరుద్ర మొదలైన వారితో సహచర్యం లభించింది. అభ్యుదయ కవిత్వం అనేక సమస్యలవైపు ఆయన దృష్టిని మళ్ళించింది.

**రచనలు:**

అజంతా కవిత్వం రాస్తున్న ప్రాథమిక దశలో హాసన్, విశ్వనాథ మొదలైన పేర్లతో ఎన్నో కవితల్ని రాస్తుండేవాడు. సమకాలీన కవిత్వాన్ని బాగా చదువుకున్నాడు. గ్రంథాలయాల్లో టి.ఎస్. ఇలియట్, చార్లెస్ డికెన్స్, డిలాన్ థామస్ మొదలైన పాశ్చాత్య సాహిత్యవేత్తలను అధ్యయనం చేశాడు. కవిత్వంగా దేన్ని చెప్పాలి అనే దానికంటే ఎలా చెప్పాలి అనే విషయాన్ని సాహిత్యాధ్యయనం ద్వారా ప్రస్ఫుటపరచుకున్నాడు.

అజంతా కవితా రచన చేసే రోజుల్లో శ్రీశ్రీ అభ్యుదయ కవితా సారథిగా వెలుగొందుతున్నాడు. ఆనాటి కవుల్లో చాలా మంది ఆయన అనుయాయులుగా ఉన్నారు. ఆ కాలంలో అజంతా తనదైన కవితా ముద్రను, శైలిని, శిల్పాన్ని రూపొందించి ఆధునిక తెలుగు కవిత్వంలో తన స్థానాన్ని శాశ్వతం చేసుకున్నారు.

అజంతా 'హాసన్', 'విశ్వనాథ' మొదలైన పేర్లతో అభ్యుదయ కవితా యుగంలో తన కవితా యాత్రను ప్రారంభించాడు. ఈయన నిరాశావాదిగా చివరి వరకు కవితా యాత్ర కొనసాగించారు. ఇతని 'స్వప్నలిపి' అన్న కవితా సంపుటికి 1997లో కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు లభించింది.

## స్వప్నలిపి – అనుశీలన:

ఈ 'స్వప్నలిపి'లోని రహస్యాన్ని తెలియజేస్తూ అజంతా ఇలా వివరించారు. ''అన్నిటికీ కారకుడు మనిషి కనుక ప్రతి మనిషిలోనున్న చూసుకోవడం నాకెంతో ఇష్టం. మనిషి ఎక్కడ వున్నా ఒకడే. పృథ్వీ తలంపై మనిషి అడుగుల చప్పుడు వినపడిన తొలి క్షణం నుంచి మనిషి అంతరాత్మ ఒక్కటే. నేను ప్రతి మనిషిలో వుంటాను. ప్రతి మనిషి స్వప్నంలో వుంటాను. స్వప్న సౌందర్యంలో వుంటాను. బాధలో, దు:ఖంలో, మండుతున్న గాయాలలో వుంటాను. ఎడారిలో మనిషి ఆక్రందనలో వుంటాను. అధ:పతితుడైన మనిషిని ఆప్యాయంగా లేవనెత్తుతున్న కారుణ్య హస్తాలలో వుంటాను. అక్షరాలకు సంకెళ్లులేవు. భూగోళంపై సరిహద్దులు లేవు. మనిషి ఆత్మ ప్రకంపన ఒక్కటే. అతడు మాట్లాడే భాషకు ఆయువుపట్టు. ప్రతి అక్షరం ఒక మనిషి, ప్రతి మనిషి ఒక అక్షరం. మనిషి ముఖ కవళికలవలెనే, మనిషి అవయవ నిర్మాణం వలెనే అక్షరాలకు కూడా ఒక ఆకారం, ఒక భంగిమ, భావానుగుణ్యమైన ఒక కదలిక, ఒక లయ, ఒక విన్యాసం, రంగు, రుచి ఉంటాయని నేను విశ్వసిస్తాను. స్వప్నలిపి రహస్యం ఇదే. దైనందిన జీవన భీభత్సంలో నేను చేస్తున్న విచిత్ర విన్యాసాలే నా కొత్త ఛందస్సు''[1]. ప్రాణులకుండే గుణాల్ని అక్షరాలకు చెప్పిన దీనిలో అజంతా మనసులోని నైజగుణం తెలుస్తుంది. ఈ విధమైన పోలిక ఏ కవి చెప్పలేదంటే అతిశయోక్తికాదు. ఇవే భావాలు తన కవితల్లో ప్రస్ఫుటమవుతాయి.

ప్రస్తుత సమాజంలోని స్థితిగతుల్ని ఎంతో హృద్యంగా వర్ణించారు ''చీకటి చిత్రశాల'' కవితలో-

> ''నా నివాసం ఎక్కడో శూన్యంలో చీకటి పాషాణాలపై
> స్వప్న శృంఖలాలలో కావచ్చు గాక
> కాని, శూన్యంలో చీకటి ప్రజ్వలనం నేను చూశాను

... ... ... ... ...
శూన్యంలో నడుస్తున్నాను

చీకటి అగాధాలలో నడుస్తున్నాను

చీకటి మృత్యుశిలలపై స్వప్నధూళిలో నడుస్తున్నాను

నేను సజీవంగానే ఉన్నానా

మరో జీవన ద్వారం తెరుచుకోవడమే నా మృత్యువు అంటే

ధ్యాన నిమగ్న స్థితిలో ఉన్న అగ్ని సర్ప మళ్ళీ ఎప్పుడు

కన్ను తెరుస్తుందో మరి

నా శిరస్సు పై"[2]

మృత్యువును ఒక్కొక్కరు ఒక్కో విధంగా ఆధునికులు చెప్పారు. మృత్యువుని మరో జన్మకి తోరణంగా చెప్పిన అజంతా ఒక జన్మనుండి మరో జన్మకి వాహకంగా పరిణమిస్తున్న నిరాశని ధ్వనిగా ఆవిష్కరించారు దీనిలో. దీని వెనుక మనిషిని మటుమాయం చేసే రోడ్లు, నిటారుగా నిలబడి తలవంచుకున్న జెండాలన్న ప్రభుత్వ భవనాలు, పోస్టర్లు కప్పుకున్న బిచ్చగాళ్ళు, ఫుట్పాత్లు , క్రిమికీటకాల అద్దె ఇల్లు, నరవాసన వెదజల్లే మృత్యుజిహ్వాగ్రాలు, మాఫియా ముష్కర ముఠాలు, నెత్తుటి వార్తలు మోసుకొచ్చే వార్తాపత్రికలు-టీ.వీ.లు, సేఫ్టీ లాకర్లు దర్శనమిచ్చే రాక్షస నగరీకరణ ఉంది. నగర వాతావరణంలో జీవిస్తున్న అజంతా కవిత్వం భయానికి పర్యాయపదంగా వర్ణింపబడింది. నగర జీవిత యధార్థ దృశ్యాల్ని పొందుపరిచారిక్కడ.

ముక్త కవితను లేదా వచన పద్యాన్ని శక్తివంతం చేయాలనేది ఆయన పట్టుదల. ముక్త కవిత కావ్యంలో భాగమే అయినా ఒక్కొక్క ముక్తకం ఒక్కో ఖండకావ్య శక్తినీ, తాత్పర్యాన్నీ కలిగి ఉంటుంది.

"చెప్పలేదా నేను చెప్పలేదా అంతా ఒకే శబ్దం అని

సర్వవ్యాప్తమైన శబ్దవలయంలో

... ... ... ... ...
మృత్యువు ఒక్క హెచ్చరిక మాత్రమే అని

ఆకురాలుతున్న శబ్దం ఒక ఆహ్వానం మాత్రమే అని

... ... ... ... ...
భయకంపితమైన శబ్దం మీద

ఒక గవాక్షం తెరుచుకోగా

నేను, నా శరీరం ఒకేసారి నిలువునా బ్రద్దలై రెండు ముఖాలతో నేను
మరో గవాక్షంలో అడుగుపెడుతున్నప్పుడు
అంతా ఒక కదలిక మాత్రమే అని
మరణానంతరం కూడా మనిషి మాట్లాడుతూనే ఉంటాడని
... ... ... ... ...
శరీరాన్ని యించిన ఒక జీవితం అట్టడగున
శబ్ద పేటికలో ఒక అస్థిక వికసిస్తున్న శబ్దం నేనే
అంతా ఒక చిత్కళ''[3]

ఈ కవిత కొన్ని భాగాలుగా విడగొట్టి చెప్పడానికి అనువైన రీతిలో ఉంటుంది. ఏ భాగానికాభాగం ఒక సంపూర్ణమైన అర్థాన్ని, భావాన్ని కలిగి ఉంది. ఇదే అజంతా కవితా శైలిలోని ప్రత్యేకత, మృత్యువు కూడా ప్రకృతిలో సర్వసాధారణమేనని రుజువు చేస్తున్నాడు. ప్రతీ చెట్టు కాలం పూర్తి అయి ఆకుల్ని ఎలా పోగొట్టుకుంటుందో, మనిషి కూడా కాలం నిండిన తర్వాత రాలిపోవడమేనని వెల్లడిస్తున్నాడు. పద్య కవిత్వంకోసం సత్కవులను తలంచుకోవడం వలన పూర్వ కవులంటే ఆయనకున్న మమకారం, గౌరవం తెలుస్తుంది. అప్పుడప్పుడు పద్యాలు రాసినా వాటిని తన తీపిగుర్తులుగా నెమరు వేసుకుంటున్నాడు.

ప్రపంచ సాహిత్యాన్ని విస్తృతంగా అధ్యయనం చేసి, అనేక కవితా ధోరణుల్ని ఆకళింపు చేసుకొని తెలుగులో కవితా రచన చేసిన అతికొద్ది మందిలో అజంతా ఒకరు. తొలి రోజుల్లో అజంతాపై ''శ్రీశ్రీ ప్రభావం ఎక్కువగా ఉన్నట్టు కనిపిస్తుంది. శ్రీశ్రీకి ముందూ వెనకా అంతా శూన్యం'' అని అజంతా విశ్వాసం.

1946-47 లలో అభ్యుదయంలో వెలువడ్డ 'విప్లవం', 'ప్రతీకారం' మొదలైన కవితల్లో శ్రీశ్రీ అభ్యుదయ కవితా ప్రభావం అజంతా మీద స్పష్టంగా కనిపిస్తుంది. కనుకనే బి.వి. రామకృష్ణగారు 'శ్రీశ్రీ జీవన భీభత్సాలను అజంతా తన మూడో కంటితో దర్శించి సఫలీకృతుడై ద్రష్టగా మిగిలాడు'[4] అని కితాబిచ్చినాడు.

శ్రీశ్రీ అంటే ఎంత అభిమానమో అజంతా చెప్పిన 'శ్రీశ్రీ' అనే కవితలోనే గమనించవచ్చు.

''శ్రీశ్రీ
రెండు అక్షరాలు
భూమ్యాకాశాల మధ్య రెండు ఖడ్గ ప్రహారాలు
ఒకవైపు ఖడ్గకాంతులు వెదజల్లుతున్న కన్ను

మరోవైపు వెన్నెల విలక్షణకాంతులు వెదజల్లుతున్న కన్ను
ఎడారి అంచులపై ఉషస్విని రహస్య విన్యాసాలను ఆవిష్కరిస్తున్న చేతులలో
అక్షరాకృతి ధరిస్తున్న అరుణారుణ కిరణాలు – అతడే మహాకవి శ్రీశ్రీ
అశాంతి, ఆవేదన మనిషిని విహ్వాలితం చేస్తున్న వేళ
మహాకవి శ్రీశ్రీని ఒకసారి తలుచుకుంటే చాలు
వాగ్దేవి ఆలయ ప్రాంగణంలో అక్షర మహోత్సవం చూడవచ్చు
చీకటి పర్వత శ్రేణులలో అర్ధరాత్రి సూర్యోదయం చూడవచ్చు.
… … … … …
శ్రీశ్రీ శబ్దశక్తి సోకిన చోట
రాళ్ళు అక్షరాలుగా మారినా చెట్లు నాట్యం చేసినా ఆశ్చర్యం లేదు
శ్రీశ్రీ పేరు వింటే చాలు
జడప్రాయుడైనా నిద్ర మేల్కొంటాడు
జీవన సంగ్రామంలో క్షతగాత్రులు సైతం ఒళ్లు విరుచుకుని
ముందుకు దూకుతారు
శిరస్సు తెగిన మనిషి మళ్ళీ కళ్ళు తెరుస్తాడు"[5]

శ్రీశ్రీ గురించి వారి అనుయాయుల్లోగాని శిష్యప్రాయుల్లోగాని, ఇంతటి సత్యసన్నిహితంగా, ఆర్ద్రతతో చెప్పిన వాళ్లు అరుదు. శైలిలోగాని, రచనా విధానంలోగాని శ్రీశ్రీ తర్వాత స్థానం అజంతాకే దక్కుతుంది. దానికనుగుణంగానే శ్రీశ్రీ కూడా 'నా కవిత్వ వారసుడు అజంతా' అని ప్రకటించడం గమనించవచ్చు.

శ్రీశ్రీ పేరులోగల రెండక్షరాల్లో ఎంత శక్తి వుందో వివరిస్తూ అది కవిత్వపరంగానేకాక, ధైర్యసాహసాల్లోను చివరికి రాళ్ళు సైతం అక్షరాకృతి ధరిస్తుందట. చెట్లు కూడా నాట్యం చేస్తాయట. ఎప్పుడూ మృతప్రాయుడుగా వుండేవాడు కూడా చైతన్యవంతుడవుతాడు. అందుకే శ్రీశ్రీ కవిత్వం అపూర్వం, అనన్యంగా వుంటుంది. శ్రీశ్రీ కవిత్వంలో ఆకలి, దారిద్ర్యం, అన్యాయాలు, అత్యాచారాల మీద, మనిషిని మనిషి దోచుకునే సాంఘిక వ్యవస్థ మీద ఇంకా ఎన్నో సంఘటనల్ని తెలుసుకోవచ్చని నిరూపిస్తున్నాడు.

అజంతా అభ్యుదయ కవితా స్రవంతిలో భాగమై కవిత్వం రాస్తున్నాడు. ఆయా కాలాల్లో వచ్చే మార్పుల్ని బాగా ఆకళింపు చేసుకున్నాడు. వైరుధ్యాల మధ్య నిలిచి చెట్లు కూలుతున్న దృశ్యాలు మొదలు

కంప్యూటర్ చిత్రాలదాకా తన 'స్వప్న లిపి' పరిభాషలో ఆధునిక జీవితాన్ని రూపు కట్టించాడు. మనిషికి పరిచయంలేని ఆధునికాంశాల్ని, ఆల్లకల్లోలాల్ని తన కవిత్వం ద్వారా విశదపరిచాడు. అక్షర హింస కవిత్వం కాదని చెప్పాడు. అజంతాను అధివాస్తవికుడుగానో, మృత్యు ఆరాధకుడుగానో భావిస్తున్నారు కొందరు. ఇది వాస్తవంకాదు. తన 'స్వప్న లిపి' నేటి కాలంలో దేశంలోని యధార్థ సంఘటనలు. 'ఇండియా! ఇండియా!' కవితలో ఈ విధానం కనిపిస్తుంది.

> "నగర శరీరం మీద తెరజారుతున్నదా?
> ఆరోజు న్యూస్ పేపర్ ముట్టుకున్నావో లేదో
> అంతా నెత్తురు మయం!
> ఒకే మృత్తిక నుంచి
> ఒకే శరీరం నుంచి
> ఒకే ఆత్మ నుంచి
> ఒకే గాయం నుంచి
> స్రవిస్తున్న నెత్తురు!
> ఒకసారి నా చేతులవైపు చూసుకున్నాను,
> హెడ్లైన్   క్రింద ప్రముఖంగా ప్రచురించిన చిత్రంలో
> ఒకవైపు :
> విజ్ఞాన సర్వస్వం పై కూర్చుని తాత్విక వృక్షాలపై
> రాళ్ళు రువ్వుతున్న ఉన్మత్తులు
> మరొకవైపు :
> రాక్షస ధూళిలో కొట్టుకొనిపోతున్న ఒక యువతి భగ్నదేహాన్ని
> రెండు చేతులా పట్టుకొని
> ప్రపంచాన్ని భయంకరంగా శపిస్తున్న శిలా విగ్రహాలు!"[6]

పత్రికలు ప్రజల్లో మంచి చైతన్యం తెచ్చాయి. ఎక్కడ ఏ విషయం జరిగినా అందరికీ తెలిసే రీతిలో కళ్లముందుంచుతున్నాయి. అందుకే దేశంలోని ఏ నగరాన్ని చూసినా జరుగుతున్న భయంకర దృశ్యాల్ని

వర్ణించారిక్కడ ఇలాంటి యదార్థ సంఘటనల్ని చెప్పడానికి ధైర్యంకావాలి. కవితా రూపంలో ఆకట్టుకునేటట్లు చెప్పడం ఒక కళే. అది అజంతాలో బాగా ఉందని నిరూపించే కవిత ఇది.

తన కవిత్వానికి ఏవేవి అక్షరాలుగా నిలిచాయో తెలిపినాడు. 'నాపై రువ్విన రాళ్ళు నా అక్షరాలు' కవితలో -

"ఉరితాళ్ళు నా ఊహలు
సంకెళ్ళు నా మాటలు
నాపై రువ్విన రాళ్ళు నా అక్షరాలు
నాకు నిలయం లేదు
నాకు విలయం లేదు
అశాంతిని ఆక్రమిస్తాను
అడవిలో వెన్నెలను దుస్తులుగా ధరిస్తాను
అర్ధరాత్రి భీభత్సం మేలుకొనేటప్పుడు
శూన్యం మీద శూన్యంగా కూర్చుని
రాలుతున్న నక్షత్రాల మీద నా గీతం రచిస్తాను
ఆకాశం కనబడని చోట
చీకటి ఉరికంబంలా నిలబడిన చోట
నిశ్శబ్దం మీద నిశ్శబ్దంగా కూర్చుని
గాలిలో దీపాల మీద నా గీతం రచిస్తాను
నాకు రూపం లేదు
నా రూపం నా గీతం"[7]

కవితా వస్తువులుగా, హృదయాహ్లాదకరమైన పోలికల్ని, సౌందర్యాపాదకమైన వాటిని సహజంగా అందరు గ్రహిస్తారు. దానికి భిన్నంగా అజంతా ఉరితాళ్ళు, సంకెళ్ళు, రాళ్ళు, ఊహల్ని అక్షరాలుగా భావించారు. అంటే భాధామయ జీవితాలనే కవితా వస్తువులుగా చెబుతానని వారి అభిప్రాయం. అదే పద్ధతిలో వారి స్వప్న లిపిలోని కవితలు కొనసాగాయి. ఇదే అభిప్రాయాన్ని 'స్వప్న లిపి' పీఠికలో ఇలా పేర్కొన్నారు.

"మనిషిలో అంతర్భూతమై ఉన్న స్వప్నశక్తిని, స్వప్నశక్తి సార్వభౌమాధికారాన్ని వినిర్గతం చేయడం ద్వారా అతడు ఆశిస్తున్న కొత్త ప్రపంచాన్ని ఆవిష్కృతం చేయగలగాలన్నదే నా కవిత్వ పంథా. కవిత్వం తప్ప నాకు మరో జీవితం లేదు. అందుకోసమే నేను కవిత్వం రాస్తున్నాను. కలం, కాగితం పట్టుకుని మాత్రం కాదు. అక్షరాలు వాటంతట అవి ప్రత్యక్షమైతేనే ఏదైనా, ఆ రహస్యం నాకు తెలుసు. స్వప్న విద్య నాకు పుట్టుకతో వచ్చినదే. అక్షరం తర్వాత మరో అక్షరం, చీకటి అవయవాలపై తెల్లని అక్షరాలు. ఒక అక్షరాన్ని చుట్టుకొని ఎన్నో అక్షరాలు, వాక్యం తర్వాత మరో వాక్యం. అంతా ఒక 'చిత్కళ'. చిత్ర, విచిత్ర వాక్య సముదాయం. నేను అక్కడే ఉంటాను. అక్షరం విచ్చుకొని స్వప్న ధూళిలో ఆవిర్భవించిన కొత్త అక్షరంలో నేను వుంటాను. 'స్వప్నలిపి' అంటే ఇదే. 'వరమాన జీవితం ఆగమ్యం, అస్పష్టం, అగోచరం, అర్థరహితం....., అజేయంగా వున్నదల్లా స్వప్నశక్తి సార్వభౌమాధికారం ఒక్కటే అది అప్రతిహతం'[8].

స్వప్న కవిత గురించి విమర్శించే వారికి హృదయానికి తాకేటట్లు తన మనోగత భావాన్ని వారి ముందుంచాడు. ఎవరో అనుకుంటున్నట్లు స్వప్నంలో విహరించనని, అది పుట్టుకతో తనకు వచ్చిందని తెలియజేశాడు. స్వప్నశక్తి స్వచ్ఛమైన సమాజాన్ని నిర్మించే స్పృహను మనిషికి కలగజేస్తుందనీ, అలాంటి ఆలోచనలతో అజంతా తన హృదయంలో పుట్టిన స్వప్న కవితను ప్రారంభిస్తూ చెప్పిన ఈ మాటలు సత్యసన్నిహితాలు.

## పాదసూచికలు

1. స్వప్నలిపి – అజంతా – ఇంట్రో – పుట : 3.
2. స్వప్నలిపి – అజంతా – ఇంట్రో – పుట : 5, 6.
3. అక్షరశిల్పి అజంతా – తెలుగు విద్యార్థి – జనవరి 1993 – పుట : 9.
4. స్వప్నలిపి – అజంతా – ఇంట్రో – పుట : 61, 62.
5. స్వప్నలిపి – అజంతా – ఇంట్రో – పుట : 43.
6. స్వప్నలిపి – అజంతా –పుట : 50.
7. స్వప్నలిపి – అజంతా –పుట : 50.
8. స్వప్నలిపి – అజంతా – ఇంట్రో - పుట : 3

కవితా సంపుటి : **కాలాన్ని నిద్రపోనివ్వను** (వచన కవిత)

కవి : **ఎన్. గోపి**

అవార్డు పొందిన సంవత్సరం : **2000**

## కవి జీవిత విశేషాలు :

అసలు పేరు గోపాల్. నల్గొండ జిల్లా భువనగిరి గ్రామంలో 1950, జూన్ 25వ తేదీన జన్మించారు. లక్ష్మమ్మ, చిన్నయ్య తల్లిదండ్రులు. అందరూ గోపి అని పిలుస్తారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన గోపికి అక్క, అన్న, తమ్ముడు, స్వయం కృషితో జీవితంలో పైకి వచ్చారు.

భువనగిరిలో ప్రాథమిక విద్య. కళాశాల విద్య హైదరాబాద్లో , మొదట బి.ఇ.లో చేరి సాహిత్యం పట్ల మక్కువతో బి.ఏ. లో చేరారు. ఆ మార్పు జీవితంలో పెనుమార్పు గావించింది. సినారె గారి శిష్యరికంలో పెరిగారు. ఆయన ద్వారా అటు విద్యా జీవితానికి, ఇటు కవిత్వానికి గట్టి పునాది వేసుకోవడం జరిగింది. 1971లో బి.ఏ.లో 6వ ర్యాంకు (తెలుగు సబ్జెక్టు మొదటి ర్యాంకునూ) ఎమ్.ఏ.లో మొదటి ర్యాంకును పొందారు. తద్వారా నిజాం పేరుతోనున్న బంగారు పతకాన్ని, గురజాడ పేరుతో నున్న బంగారు పతకాన్ని 1973లో కైవసం చేసుకున్నారు.

బాల్యంలో దాశరథి, కాళోజి, సినారె వంటి వారి కవితలు కవితా మార్గంలో పయనింప చేశాయి. అందుకే "మా ఊరి లైబ్రరీలో డా|| సినారె గారి 'నాగార్జున సాగరం', 'స్వప్న భంగం' చదివి ఉండకపోతే కవిని అయ్యేవాడిని కానేమో"[1] అంటారు. బి.ఏ. చదువుతున్న రోజుల్లో 'తంగెడు పూలు' కవిత రాసి వచన కవితాలోకంలోకి అడుగుపెట్టారు. విద్యార్థి దశలో రాసిన 'కత్తి కార్చిన కన్నీరు' కవిత రాష్ట్రస్థాయి కళాశాల పోటీల్లో ప్రత్యేక బహుమతి పొంది 'సృజన' పత్రికలో అచ్చయింది. ఈ కవితే అప్పటి ప్రముఖ కవులకు గోపిని పరిచయం చేసింది.

తన 8వ తరగతి నుంచే పద్యాలతో కవిత్వ రచనకు శ్రీకారం చుట్టి అనేక పద్యాలు రాశారు. వాటిలో కొన్ని 'నేత' పత్రికలో 'శశి శతకం' పేరుతో, 'కృష్ణా పత్రిక'లోను అచ్చయ్యాయి.

మొదట మహబూబ్ నగర్లో నాన్ఫార్మల్ ఎడ్యుకేషన్ ప్రాజెక్టు ఆఫీసరుగా (1974), నానక్ రాంభగవాన్ దాస్ సైన్స్ కళాశాలలో లెక్చరర్గా , కోఠి ఉమెన్స్ కాలేజీలోను, ఆ తరవాత మాతృ సంస్థ

అయిన ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీలో రీడరుగా చేరి అధ్యాపక వృత్తిలో అనేక విజయాలను సాధించారు. 1978లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సభ్యునిగా ఎంపికయ్యారు. 1990లో యూనివర్సిటి లోకల్ యూనిట్ జాయింట్ సెక్రటరీగా ఎన్నికయ్యారు.

1994-96 సంవత్సరాల్లో ఆర్ట్స్ కాలేజీలో తెలుగు శాఖాధిపతిగా కొంతకాలం బాధ్యతలు వహించారు. 1999 నుంచి పొట్టి శ్రీ రాములు తెలుగు విశ్వ విద్యాలయానికి వైస్-ఛాన్సలర్గా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం ఉస్మానియా యూనివర్సిటి కాలేజీలో తెలుగు ప్రొఫెసర్గా ఉంటున్నారు. అంతేగాక వీరు పాఠ్యప్రణాళిక సంఘ అధ్యక్షునిగాను, తెలుగు యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్గాను బాధ్యతలు నిర్వహించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ 'నంది' అవార్డుల కమిటీ సభ్యుడిగా చేశారు. కేంద్ర సాహిత్య అకాడమీ సలహాసంఘ సభ్యుడిగా ఉన్నారు. సుమారు 1976 నుంచి ఇప్పటి వరకు గోపిగారు వెలయించిన కవితా సంపుటాలు, విమర్శలూ, పరిశోధనలు వగైరా అనేకమున్నాయి. ఇటీవలే వీరు 'నానీ' లు అనే కొత్త ప్రక్రియలో కవితలు రాయడం కవిలోకంలో ఒక సంచలనం సృష్టించింది. ఇదే బాణీలో చాలామంది యువకవులు 'నానీ'లు రాసి గోపిగారిని 'నానీ'ల నాన్నని అంటారు.

**రచనలు :**

1. తంగెడు పూలు – 1976
2. మైలురాయి – 1982
3. చిత్రదీపాలు – 1989
4. వంతెన – 1993
5. కాలాన్ని నిద్రపోనివ్వను – 1998
6. నానీలు – 1998
7. చుట్టకుదురు – 2000
8. ఎండపొడ
9. జలగీతం – (హిందీ, ఉర్దూ, మలయాళం, కన్నడ, తమిళ భాషల్లోకి అనువాదమైంది)

## విమర్శలు, పరిశోధనలు, వగైరా:

1. వేమన్న వాదం (వ్యాఖ్యానం) – 1979
2. ప్రజాకవి వేమన (సిద్ధాంత వ్యాసం) – 1980
3. జ్ఞానదేవుడు (అనువాదం) – 1983
4. భిన్నత్వంలో ఏకత్వం (వివిధ మత సూక్తుల అనువాదం) – 1986
5. వ్యాస నవమి (వ్యాస సంపుటి) – 1987
6. వేమన పద్యాలు (సముద్ధరణ) (పారిస్ ప్రతి క్రీ.శ. 1730) – 1990
7. నిలువెత్తు తెలుగు సంతకం సినారె వ్యక్తిత్వం (వ్యాస సంపుటి) – 1991
8. గవాక్షం (వ్యాస సంపుటి) – 1995
9. నేను చూసిన మారిషస్ (యాత్రా చరిత్ర) – 1996
10. సాలోచన (గోపి పీఠికలు) – 1998
11. నా సైప్రస్ యాత్ర (యాత్రా చరిత్ర) – 2001
12. అమెరికాలో తెలుగు యాత్ర (యాత్రా చరిత్ర) – 2002
13. లండన్ యాత్ర (యాత్రా చరిత్ర) – 2004

## కాలాన్ని నిద్రపోనివ్వను – అనుశీలన :

ఈ గ్రంథ నామం అన్వర్థ నామధేయం. కాలం కవిని కొంతకాలం నిద్రపోనివ్వలేదు. కాలంతో పందెం వేసిన గోపి, కాలాన్ని నిద్రపోనివ్వనని శపథం చేశారు. ఈ గ్రంథంలో కూర్చిన చాలా కవితల్లో కాలస్పృహ ఎక్కువగా కనిపిస్తుంది. కాలంతో కవి చేసిన పోరాటం ఈ సంపుటిలో చాలా కవితలకు ప్రధాన ఇతివృత్తం. మృత్యు స్పృహ అభాస సూత్రంగా కనిపిస్తుంది. కాని మృత్యు విజేత స్పృహ ఎక్కువ. తాత్కాలికంగా పరాజయాన్ని అధిగమించే విజేతగా కవి ఇందులో దర్శనమిస్తారు. దాదాపు చాలా కవితా సంపుటాల్లాగే ఒక కవిత పేరు ఈ సంపుటికి పేరుగా పెట్టారు గోపి. ఈ కవితలు చదువుతున్నంతసేపు మనసుకు ఏదో తెలియని హాయి, అర్థంలేని దు:ఖం, అంతుచిక్కని ఆనందం లాంటి ఉద్వేగ భావాలకు లోను చేస్తుందీ కావ్య సంకలనం.

ఈ కవితా సంపుటికి 2000 సంవత్సరంలో కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు లభించింది. దీనిలో అంతర్లీనంగా ఉన్న వస్తువు 'కాలం', కాబట్టి ఈ పేరు కాకతాళీయంగా ఏదో పెట్టాలని పెట్టింది కాకుండా ఒక

సూత్రంతో వున్న వస్తువును దృష్టిలో పెట్టుకుని కవి ఆ పేరు నిర్ణయించినట్లు తెలుస్తుంది. 50 కవితలున్న "ఈ కాలాన్ని నిద్రపోనివ్వను" అన్న సంపుటి కవిగా గోపి పరిణతికి దర్పణం. రొట్టె, రాయి, బ్లో అవుట్, డప్పుకాలం, దీపం, పుష్పం, వాకిలి, బొంత, బాష్పం, రోడ్డు, ముసురు, బస్టాప్ లాంటి వస్తువుల్ని తీసుకుని ఉదాత్త భావుకతను జోడించి రచించిన ఈ కవితలు పాఠకుణ్ణి ఒక విధమైన తాత్త్విక చింతనకు గురిచేస్తాయి. కవితో పాఠకుడు మమేకం పొందుతాడు.

కాలం మీద కవి చేసే పోరాటమే ఈ సంపుటంలో కనిపించే అంతస్సూత్రం.

"పరిగెత్తే కాలాన్ని నమ్మకం,
దానికి కన్నీళ్ళు తాగే అలవాటుంది
కాలి కమురు కంపు కొట్టే శ్మశానంలో
పైశాచిక నృత్యం దాని 'హాబీ'[1] " అంటారు.
'వెలిగే చీకటి' ఖండికలో –
"గోడ గడియారంలో కాలం
మునికాళ్ళపై భళ్లున జారిపడింది"[2]

అంటూ –

"కాలానికి కళ్ళు కనపడవు
దానితో దాగుడుమూతలాడుకోవచ్చు"[3]

అంటారు 'సాఫల్యం' కవితలో –

కాలం కన్నా మనిషి అధికుడని చెబుతూ-
"కాలానికీ మనిషికీ ఒకటే తేడా
కాలం మారదు
మనిషి మారతాడు"[4]

అయితే ఇక్కడ కాలం మారదా? అనే సందేహం వస్తుంది. నిజానికి కాలం అనేది వేరుగా లేదు. పదార్థ చలనాన్నే కాలం అంటాం. అంటే కాలం మారదు. పదార్థమే మారుతుంది. ఆ మార్పు జీవ పదార్థంలో ఇంకాస్త స్పష్టంగా కనిపిస్తుంది. జీవరాశిలో మనిషి బాహ్య అంతశ్శోధన ఉన్న జీవి కనుక ఈ మార్పును గ్రహించే శక్తి ఉన్నవాడు. అందుకే మనిషి మారతాడు. ఈ శాస్త్ర రహస్యాన్ని మామూలు మాటల్లో చెప్పగలగటమే గోపి కవిత్వంలో సాధించిన విజయం.

కాలంతో పోరాడి విజయం సాధించిన మనిషి గాథ ఈ గ్రంథం. కవి తన భయాన్ని పోగొట్టుకొనడానికి కాలం మీద వ్యంగ్యమైన విసుర్లు విసురుతారు.

"క్యాలెండర్లను తిని బలిసిన కాలానికి
గమనమే తప్ప గమ్యం లేదు"[5]

"పరుగెత్తే కాలాన్ని నమ్మకు
దానికి కన్నీళ్ళు తాగే అలవాటుంది"[6]

అంటూ కాలాన్ని అటూ ఇటూ తిప్పి చెబుతూనే –

"కాలంతోపాటు నడవకపోతే
కాళ్ళకింద నేల ముందుకు జారిపోతుంది"[7]

అంటూ కాస్త విధేయతను కూడా ప్రకటిస్తారు. ఇంత చేసి కూడా కాలం కవిత్వంలో తికమక పెడితే విసుక్కుంటారు.

"కవితా రహస్యం ఎవరికీ తెలియదు
తెలిసింది అనుకునే లోపల
కాల గర్భం కొత్త గోళాన్ని ప్రసవిస్తుంది"[8]

అని నిస్సహాయుడవుతారు.

ఈ సంపుటిలో మరొక విశేషం ఉంది. కవి వ్యక్తిగత జీవితంలో ప్రవేశించి వ్యక్తి బాధను సమష్టి బాధగా ఎలా మారుస్తుందో ఈ సంపుటి నిరూపిస్తుంది. ఈ సంపుటిలోని 50 కవితల్లో కనీసం ఇరవై కవితల్లో కన్నీళ్ళను, దు:ఖాన్ని ప్రస్తావిస్తారు కవి.

ఆ బాధలోంచి ఈ కవితలన్నీ పుట్టుకొచ్చాయి. అంత బాధలోను కవి ఒక విధమైన నిర్లిప్త దృష్టిని సారించి, కవిత్వంలోకి ఎంత వరకు ప్రవహించాలి, ఎక్కడ తనను తాను నిలవరించుకుని ఎడంగా తప్పుకోవాలి అన్న వివేచనతో తన వేదనకు అక్షర రూపమిచ్చారు గోపి.

"ఎందుకో తనకీ లోకం నచ్చలేదు
ఎందుకో ఈ పువ్వుల్ని తాను మెచ్చలేదు"[9]

అంటూ అమ్మాయి మరణం గురించి 'గొడుగు లేని దు:ఖంతో కుమిలి పోతూనే' అమ్మాయిలోని 'అంతర్ముఖి'ని అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తారు.

పై వాక్యాలు చదివినప్పుడు ఆ అమ్మాయినే కాదు ఈ లోకంపై నిరసన ప్రకటించి వెళ్ళిపోయే ఎందరో యువతీయువకులు గుర్తుకు వచ్చి మనసంతా ఆర్ద్రమవుతుంది. గోపి ఇతర గ్రంథాల కంటే ఇది విశిష్టమైంది. ఇతర గ్రంథాల్లో కవిత్వం పుష్కలంగా ఉంది. దీనిలో కవిత్వాన్ని ఉన్నతంగా చేసిన వేదన ఉంది. తాత్త్విక చింతన ఉంది.

సృజనాత్మకతచాలా సంక్లిష్టమైంది. అనేక ముఖాలు, కోణాలూ కలిగింది. అగి అన్నిటినీ కలిపేస్తుంది. భూత-భవిష్యత్-వర్తమానాలనూ, వ్యక్తినీ, సమాజాన్నీ, తార్కికతనూ, ఊహనూ, అన్వేషణనూ, ఫలితాలనూ, వాస్తవికతనూ, అద్భుతాన్నీ, ఆనందాన్నీ, దు:ఖాన్నీ అన్నిటినీ కలగలిపి భిన్న రీతుల్లో ఆవిష్కరిస్తుంది[10] ఆ సృజనాత్మకతవల్లనైన, సౌమ్యమైనరూపాన్ని ఈ కవితాసంకలనంలోమనంచూడవచ్చు

## పాదసూచికలు

1. కాలాన్ని నిద్రపోనివ్వదు – గోపి – పుట : 33.
2. కాలాన్ని నిద్రపోనివ్వదు – గోపి – పుట : 39.
3. కాలాన్ని నిద్రపోనివ్వదు – గోపి – పుట : 39.
4. కాలాన్ని నిద్రపోనివ్వదు – గోపి – పుట : 44.
5. కాలాన్ని నిద్రపోనివ్వదు – గోపి – పుట : 25.
6. కాలాన్ని నిద్రపోనివ్వదు – గోపి – పుట : 39.
7. కాలాన్ని నిద్రపోనివ్వదు – గోపి – పుట : 64.
8. కాలాన్ని నిద్రపోనివ్వదు – గోపి – పుట : 73.
9. కాలాన్ని నిద్రపోనివ్వదు – గోపి – పుట : 86.
10. వేమన గోపితో కాసేపు (ఇంటర్వ్యూ) సుధామ ఉదయం దినపత్రిక 28-4-1991.

కావ్యం : **శ్రీ కృష్ణ చంద్రోదయము** (పద్య కావ్యం)

కవి : **ఉత్పల సత్యనారాయణాచార్య**

అవార్డు పొందిన సంవత్సరం : **2003**

**కవి జీవిత విశేషాలు :**

తెలుగు పద్యరచనా వారసత్వాన్ని మరింత మాధురీ ధురీణం చేసిన వారిలో ప్రముఖులుగా పేర్కొనదగినవారు మహాకవి ఉత్పల సత్యనారాయణాచార్యులు. 1927 మార్చి 24 న నేటి ఖమ్మం జిల్లా మధిర తాలూకా చింతకానిలో జన్మించారు. చిన్ననాటి నుంచి తెలుగుపట్ల మక్కువతో విశారద, బి.ఓ.యల్., ఎం.ఏ. తెలుగు వంటి కోర్సులను పూర్తిచేశారు. తెలుగుకు తోడు సంస్కృతం, హిందీ, ఆంగ్లభాషలపై పరిజ్ఞానం సాధించారు.

20 ఏళ్ళ వయసులో మద్రాసు వెళ్ళి పత్రికా రచయితగా సారస్వత జీవితం ప్రారంభించారు. వరుసగా 'మాతృభూమి', 'జైహింద్', 'శుభోదయం', 'తెలుగుదేశం' వంటి పత్రికలలో పనిచేసి పాత్రికేయునిగా రాణించారు. అటు తర్వాత మూడు దశాబ్దాలపాటు తెలుగు అధ్యాపకునిగా సేవలందించి వేలాదిమంది బాలబాలికల మనస్సుల్లో తెలుగుభాషా సాహిత్యాల తియ్యదనాన్ని ముద్రించారు.

అప్పటికే అనేక తరాల మహాకవులు తమ తమ ప్రతిభా వ్యుత్పత్త్యభ్యాసాలతో తెలుగులో పద్యరచనకు తమ తమ ఒరవడి అలది దిద్ది తీర్చారు. ఆ ఒరవడిలో ఉత్పల మరింత ముందుకు పయనించి తనదైన కొత్తదారిని ఏర్పరచుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు, ఉత్తమ అధ్యాపక పురస్కారం, బాలల అకాడమీ వారి బాలబంధు పురస్కారం, తెలుగు విశ్వవిద్యాలయ పురస్కారం, శ్యామప్రసాద్ అవార్డు, పాలకొల్లు వారి సినారె కళాపీఠం అవార్డు, కటికనేని సోదరుల అవార్డు, మైసూరు దత్తపీఠం ఆస్థాన కవి పురస్కారం, రాష్ట్రప్రభుత్వ హంస అవార్డు వంటి బహుమానాలు అనేకం వీరికి లభించాయి. వీరి 'శ్రీ కృష్ణ చంద్రోదయము' కావ్యానికి 2003 లో అత్యున్నత కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు వచ్చింది.

ఉత్పల పద్యం సుందరం, గానం అతి సుందరం... వస్తువు ఆధునికం... శిల్పం అత్యాధునికం... తెలుగుపద్య వైభవం ఎలాంటిదన్న ప్రశ్నకు జవాబు ఉత్పల పద్యం... మాధుర్యం, వ్యంగ్యం, వక్రోక్తి చమత్కారం ఉత్పల పద్యలక్షణం. రచనకు శ్రీకారం చుట్టింది మొదలు గత 60 ఏళ్ళలో 70 రచనలు

అందించిన ఉత్పల కరుణ రసావిష్కరణలో పోతనగా సాక్షాత్కరిస్తే శృంగార రస వర్ణనావరణంలో శ్రీనాథుడై నిలువెత్తు మూర్తిగా దర్శనమిస్తారు. మధుర భక్తి తత్త్వ చిత్రణలో సాక్షాత్తు ఆ శ్రీకృష్ణుడే ఆవహించినట్లుగా అపురూప రస ప్రపూర్ణునిగా తన విశ్వరూపాన్ని ప్రదర్శిస్తారు.

రచనా విధానంలో, విలక్షణ శైలీ విన్యాసంతో తెలుగు కవిత్వాన్ని సమున్నత స్థాయికి తీసుకువెళ్ళారు ఉత్పల సత్యనారాయణాచార్య.

**రచనలు :**

**కావ్యాలు:**

1. చిన్ని కృష్ణుడు
2. పాతబస్తీ విలాసము 1993
3. ఈ జంట నగరాలు – హేమంత శిశిరాలు 1977
4. ఉత్పలమాల 1991
5. శతరూప 1996
6. కచుని వీడుకోలు
7. గాంధారి
8. తపతి
9. శరణాగతి
10. స్వప్నాల దుప్పటి
11. రాస పూర్ణిమ
12. గజేంద్రమోక్షం
13. శ్రీకృష్ణచంద్రోదయం

**వ్యాసాలు:**

1. వ్యాస మంజుష
2. శ్రీమద్భాగవతీయ గోపీగీతం 2003

**పిల్లల పుస్తకాలు :**

1. గంగావతరణం
2. దాస్య విముక్తి
3. క్షీరసాగరమథనం
4. చిన్ని కృష్ణుడు
5. శమంతకమణి

**నవల:**

1. రాజమాత

**వ్యాఖ్యానం :**

1. యశోదానందగేహిని

దాస్య విముక్తికి కేంద్ర ప్రభుత్వం నుంచి బహుమతి అందుకున్నారు.

'ఈ జంటనగరాలు హేమంత శిశిరాలు'లో హైదరాబాద్ నగరాన్ని నిసర్గ రమణీయంగా వర్ణించడంతో, సరికొత్త పద్యశిల్పాన్ని వెలార్చడంతో సాహితీలోకం పరవశించిపోయింది. వెంట వెంటనే 'స్వప్నాల దుప్పటి', 'వ్యాసమంజూష' వంటి రచనలు వెలువరించారు. సృష్ట్యాది స్త్రీ పురుషుల కలయికను కావ్యవస్తువుగా స్వీకరించిన 'శతరూప' కావ్యం సరికొత్తగా భాసించింది. పోతనామాత్యుని పట్ల అపార భక్త్యభిమానాలు కలిగిన ఉత్పల 'పోతన కీర్తి కౌముది' అన్న సంస్థను నెలకొల్పారు. పోతన తన అనువాదంలో స్పృశించని వ్యాస భాగవతంలోని ఆరు శ్లోకాల ఫల వక్రయిణీ వృత్తాంతాన్ని 64 పుటలుగా 'రాసపూర్ణిమ' పేరుతో చంపూ కావ్యాన్ని రచించి కవిపండిత లోకంలో విఖ్యాతి పొందారు. మధ్యలో 'రాజమాత' నవల ఇంకో రకంగా కొత్తదారి చూపింది. ఆ కోవలోనే 'గజేంద్రమోక్షం', 'పాతబస్తీ విలాసం', 'శ్రీ కృష్ణ చంద్రోదయం' కావ్యాలు పరంపరగా వెలువడ్డాయి. ఈ దశ ఉత్పలవారి కావ్యరచనా జీవితాన్ని మహోన్నతంగా ప్రకాశింపజేసింది. ఉత్పల మహాకవిగా అవతరించిన సన్నివేశం ప్రస్ఫుటమైంది.

**శ్రీ కృష్ణ చంద్రోదయము – అనుశీలన :**

ఉత్పలవారి శ్రీకృష్ణభక్తి వారి ఆధ్యాత్మిక ప్రవృత్తికి పరమోదాహరణం. వీరు ఏ ప్రక్రియ రాసినా దానిలో తప్పక శ్రీకృష్ణభక్తితత్త్వం మహనీయంగా దర్శనమిస్తుంది. నవల రాసినా, కవిత చెప్పినా, వ్యాఖ్య వెలియించినా, వ్యాసం కూర్చినా కృష్ణ భక్తిలో వారి ప్రవృత్తి మునకలు వేస్తుంది. లోకానురక్తితోపాటు

శ్రీకృష్ణభక్తిని పెంపొందించుకొనే ఒక ప్రత్యేక మార్గాన్ని వారు ఆవిష్కరించుకున్నారు. దేశంలోని కృష్ణభక్తి తత్త్వాన్ని ఆవిష్కరించే గ్రంథాల్ని ఆపోశన పట్టారు.

వీరి జీవితం ధన్యత పొందినాక అనునిత్యం చేసిన సాహిత్య అధ్యయనం వల్ల కవితా రసోద్గారంగా ఈ 'శ్రీ కృష్ణ చంద్రోదయ' కావ్యం వెలిసింది. కనుకనే –

"భగవదవతార రహస్య దివ్యజ్ఞానంబు గూడ
మోక్షసాధన మగుచున్నది కావున మత్కృతంబగు
శ్రీకృష్ణ చంద్రోదయ కావ్యంబు నవధరింపవేడెదను"[1]

అనే గద్యంతో ప్రారంభమై –

"రాధాకృష్ణుల యుగళరూపంబు జనజీవనంబుల
బాహ్యాభ్యంతరంబుల నమృతమయ రసమయా
నందమయంబుల నొనరింపగలరు"[2]

అనే గద్యంతో ముగించబడింది. ప్రారంభంలో మోక్షసాధన ప్రసక్తి, ముగింపులో మోక్షస్వరూప నిర్ణయం కనిపించడం శ్రీకృష్ణ భక్తి తత్పరులైన ఉత్పల వారికే చెల్లింది. దీనిలో మోక్ష స్వరూపాన్ని తెలియజేయడానికి ఉత్పల మూడు విశిష్టమైన పదాలు ప్రయోగించాడు. అమృతమయ, ధనమయ, ఆనందమయ అనేవి.

ఈ మూడింటిలో రసమయం పరమాత్మ పర్యాయం అది శాంత రసానికి సంబంధించింది. ఈ కావ్యంలో శాంతరసానికి ప్రతీకలుగా శ్రీరాధాకృష్ణులు చిత్రింపబడ్డారు. అంతేగాక ఈ కావ్యం శ్రీకృష్ణునితో మొదలై రాధతో ముగుస్తుంది.

ప్రథమాశ్వాసంలో శ్రీకృష్ణుణ్ణి ఒక అవతారంగా కాక అవతారిగా నిరూపించడానికి ప్రయత్నం జరిగింది.

"అఖిల లోక సర్వావతారావతారి
శ్రీహరి స్వయముగ నవతరించినాడు
నిఖిల తారణోద్యుక్తుడై నిజ పదార
విందు జీవాతు బృంద మానందమొంద"[3]

అని శ్రీకృష్ణుడి జన్మకథ కొత్త అయిన వారికోసం రచింపబడిందీ కావ్యం. అందులోని రహస్యాలను అందించడం కోసం వెలసిందిది. ఆ రహస్యాల్లోని ఒక ముఖ్యమైన దానిని ప్రథమాశ్వాసంలో అందించాడు.

శ్రీకృష్ణుడు గర్భసంభూతుడు మాత్రమే కాదు, యశోదాగర్భ సంభవుడు అని కూడా. ఈ విషయం పోతన భాగవతంలో కాని, సంస్కృత భాగవతంలోకాని లేదు. గోపాలతాపిన్యాద్యుపనిషత్తులు, శ్రీకృష్ణయామలం, వైష్ణవతోషిణీ, వంశీధరాది వ్యాఖ్యలు దీనిని ప్రస్తావించాయని ఉత్పలవారి అభిభాషణ.

యశోదాపుత్రుడు, సచ్చిదానంద శ్రీకృష్ణుడనీ, దేవకీనందనుడు, ఈశ్వర స్వరూప శ్రీకృష్ణుడనీ, వీరిలో దేవకీనందనుడు యశోదా తనయుడిలో లీనమయ్యాడని మరో విశేషాంశం ఈ కావ్యంలో వెల్లడించబడింది.

ప్రథమాశ్వాసంలో కవిత్వతత్వం కంటే తాత్త్వికత అధికమనే విషయాన్ని బోధిస్తుంది. ద్వితీయాశ్వాసంలో కవిలోని అభినివేశం అనేక రూపాలుగా ప్రదర్శింపబడింది.

"ప్రజరాజ్ఞీ మనోజ్ఞవ పురపరాజిత లతా వికసిత సుందరతమ ప్రసూనంబై విలసిల్లు శిశువును"[4]

"లక్ష్మీ కరభాసురాబ్జ మసృణ
ఛ్ఛాయా చురా చక్షువున్"5

మొదలైన సమాస పదబంధురాలు అక్కడక్కడ కూర్చినారు.

తృతీయాశ్వాసంలో ముఖ్యమైంది ఆదిభిక్షు భిక్షాఘట్టం. ఇది ఈ కావ్యానికి ఆయువుపట్టు లాంటిది.

"స్రష్ట శ్యాముడు సృష్టియు శ్యామలమ్మ
జగము నందున శ్యాముడు, శ్యామునందు
జగము కలదు మీశ్యాముని శ్యామలతను
పొడగనిన వారు శ్యాములైపోదు రమ్మ!"[6]

దీనిలో కవిత్వానికీ, తత్వానికీ అభేదభావం చెప్పబడింది. తర్వాత ఆదిభిక్షువు-

"అంత వట కిట నుండి ఒక్కడుగు కదల
కదల నోతల్లి! నీదు ప్రాంగణము నందు
స్థాణుపై యుందు గోకులేశ్వరుని నెన్ని
నాళ్ళకైనను గాంచి ధన్యత గడింతు"[7]

అనే పద్యంలో కావ్య పరమార్థాన్ని స్పష్ట ప్రతిపార్థ గావించారు.

చతుర్థాశ్వాసంలో బాలకృష్ణుని శృంగారం కథావస్తువు. దీనిలో శృంగారం కావ్యాల్లో వర్ణింపబడ్డ శృంగారం కాదని, ''శృంగం ఇయర్తీతి శృంగారః'' అనే నిర్వచనానికి లక్ష్యభూతమైనదే దీనిలోని శృంగారమని కవితామయంగా నిరూపించాడు.

ఈ ఘట్టంలో ప్రతి పద్యం ఒక రసగుళిక. శృంగారాన్ని అతిగా వర్ణించి, చివరికి –

''కుసుమ గత రజమ్మది రజోగుణము కాదు
మరి తమిస్రమందలిది తమస్సు కాదు
కృష్ణ దర్శన మందు లక్షితమునైన
చంచలతకాదు ఇంద్రియ చాపలమ్ము''8

అని ఇంద్రియ చాపలమని ముగింపు పలికాడు.

ఈ కావ్యంలో బాలకృష్ణుడు తెలుగు వారికి ముద్దుబిడ్డ.

''ముద్దుపాదాలకు నిద్దంపు గడియాలు గజ్జెల మొలత్రాడు కటిని మెరయ
కరముల బంగారు కంకణమ్ములు గ్రాలమెడను ముత్తెపు దండ మిసలు గులుక
ఉరమునఁబులిగోరు నొప్పారు పతకమ్ము సందిట బిగిబాజు బందులమర
.... .... .... .... .... .... .... ....
చుబుకమునఁ జూదుచుక్కయు నొబగులీన నలరె శిఖిపింఛమౌళి
పీతాంబరమున''[9]

ఈ పద్యంలో తెలుగువారి సొమ్ములతో వెలుగు నింపుకొనే బాలకృష్ణుడు తెలుగు సాహిత్యంలో వెలుగురేఖలా నిలిచిపోతాడు. కస్తూరీతిలకం, కాళ్ళకడియాలు, గజ్జెల మొలత్రాడు కంకణాలూ, బాజుబందులూ, కళ్ళకుకాటుక మొదలైనవన్నీ సహజాలంకారంగా భాసింపజేశాడు.

ఈ కావ్యం సర్వకవితా చమత్కార విశేషాలన్నీ శ్రీకృష్ణతత్త్వ రసప్రవాహంలో పఠితుల్ని ఓలలాడించడానికి తోడ్పడే ఉజ్జ్వల సాధనాలని ధ్వనిమయంగా తెలియజేశారు.

''సేనొక వీధినానుకొని నిల్చిన చెట్టును చైత్ర శోభలన్
కానరు నన్ను నాపువ్వులు కాయలుఁజూడరు ధూళి ధూసరం
బైన మొగంబు తేటపడు నట్లభిషేక మహాంబొనర్చి ఆ
స్థాన పరస్థ గౌరవ మొసంగితి వెంత దయామయుండవో''[10]

ఉత్పలవారిని గణపతి సచ్చిదానంద స్వామివారు ఆస్థాన కవులుగా నియమించారు. దానికి కృతజ్ఞతగా ఇది చెప్పారు. దీనిలో అలంకారంతో కూడిన చమత్కారం ఉంది. ఉత్పలవారు వీధినానుకొని నిలబడ్డ చెట్టు ఎల్లవేళలా వసంత శోభల్ని విరజిమ్ముతూ ఉంది. పూలు పూస్తాయి. కాయలు కాస్తాయి. అయితే దారిపక్క ఉన్నందువల్ల దుమ్ముపడి వాటి శోభ మరుగున పడిందట.

అందువల్ల ప్రజలు వాటిని గమనించేవారు కాదు. వారి దృష్టి చెట్టు మీద నిలవాలంటే ధూళితో కూడిన చెట్టును అభిషేకించాలి. ఈ పద్యం ఒక అద్భుత చమత్కార కవితా కల్పకం.

ఈ కావ్యంలో శ్రీకృష్ణుని కన్న తల్లిదండ్రులు దేవకీ వసుదేవులు, పెంచిన తల్లిదండ్రులు. యశోదానందులుచిత్రింపబడ్డారు ఈ నలుగురేకాక మరి నలుగురువిశిష్టపాత్రలున్నారు వారు గోకులాచార్యుడు శాండిల్య మహాముని భిక్షుకాకృతిలో వచ్చిన శివుడు యదువంశాచార్యుడు గర్గమహాముని వృషభానుడు వీరంతా జ్ఞానులు. వీరు క్రమంగా శ్రీకృష్ణుని యొక్క రూప, గుణ, నామ, తత్త్వ విభూతులను ఆవిష్కరించి వాసుదేవతత్త్వ దర్శనాచార్యులుగానా కవితానికితత్త్వానందసాంద్రతనుకల్పించారు

ఈ కావ్యంలో మరో నాలుగు స్త్రీ ప్రవృత్తులు కూడా పాత్రల రూపంలో పోషింపబడ్డాయి. వారు యమున, రోహిణి, గోపికలు, రాధ. ఈ నలుగురూ భగవద్భక్తిలో కనబడే నాలుగు ప్రవృత్తులకు ప్రతినిధులుగా భాసిస్తున్నారు. యమున సేవాభక్తికి, రోహిణి వాత్సల్యభక్తికి, గోపికలు స్నేహామృత భక్తికి, ప్రతీకలు. ఈ ప్రవృత్తుల ప్రత్యక్ష చిత్రీకరణమే ఈ స్త్రీ పాత్రల ప్రయోజనం.

చెరసాలలో చతుర్భుజ రూపుడై విష్ణువు అవతరించాడు. అందరూ అతని రూపవైభవాన్ని చూచి ఆశ్చర్యపోతారు.

''జలతత్త్వంబది శంఖమై ప్రబల తేజస్సత్త్వమే చక్రమై
అలఘు శ్రీభువనాంశకంబు కమలంబై యొప్పవాయ్వంశసం
కలనంబే గదయై చతుర్భుజములున్ చైతన్య రూపంబులై
విలసిల్లన్ చెరసాలలోన హరి యావిర్భావ మొందెన్ కృపన్''[11]

పంచభూతాత్మకమైన ప్రకృతినుండి స్వీయ రూపాన్ని సృష్టించుకొన్న జగత్ సృష్టికర్త మహత్వశక్తిని వ్యాఖ్యానించే ప్రతిభను ప్రదర్శించారు ఉత్పలవారు.

పాత్రలలో లీనమై వర్ణించినా అక్కడక్కడా తన ప్రౌఢపండిత కవి వ్యక్తిత్వాన్ని ప్రదర్శిస్తూ ----- ప్రకటించడం ఉత్పలవారి నైజగుణం. వ్రజభూమి యందు నందనందనునితోపాటు నవవిధులూ జన్మమెత్తాయని చేసిన అలంకార చమత్కృతి ప్రబంధ విలాసం.

> "వదనంబుగా మహాపద్మనిధి భజించె పద్మనిధి నయన ద్వయమునయ్యె
> మకరనిధి భజించె ముక్కు దొప్పలై యొప్పి గమాశ్రయించె శంఖంబు నిధియు
> .... .... .... .... .... .... .... ....
> నందనందనుతోడ జన్మంబు నొంది పుణ్యమును బొందె శ్రీ వ్రజ భూమియందు"[12]

చివరికి ఈ కావ్యంలో ఒక విచిత్ర చమత్కారముంది. ఈ కావ్య నాయకుడు శ్రీకృష్ణుడు. నాయిక రాధ. కాని వారిద్దరూ పసికూనలు. చంద్రబింబాలవలె నవ్వుతారు కాని మాట్లాడరు. ఆవఙ్మానస గోచరమైన దివ్యానుభూతులువారు. నవ్వు వెన్నెలలు చిమ్మే శ్రీకృష్ణుడు ఈ కావ్యంలో చంద్రుడయ్యాడు.

నవవిధ రసాలలో శాంత శృంగారాలే ప్రధాన రసాలు కాగలవని భావించే రూపగోస్వామి ప్రతిపాదించిన పంచవిధభక్తి ప్రస్థానాలలో శాంతభక్తి ఒక ఒడ్డు. మధురభక్తి మరొక ఒడ్డు. ఈ ఒడ్డు నుండి ఆ ఒడ్డుకు చేరటమే ఉజ్జ్వల రసప్రస్థానం. ఈ కావ్యంలో ప్రథమ చతుర్థాశ్వాసాలు రెండు ఒడ్లు. మధ్యపారే నీటిలో రెండు మూడు ఆశ్వాసాలు తరంగాలు. మధ్య తరించవలసిన భక్తి తరంగాలు ప్రీతి, వత్సల రసాలు. ఈ ప్రస్థానాన్ని కావ్య కళాసుందరంగా ఆవిష్కరించిన కృతి శ్రీకృష్ణచంద్రోదయం.

## పాదసూచికలు

1. శ్రీకృష్ణ చంద్రోదయము – పుట : 9
2. " పైదే " - పుట : 81
3. " పైదే " - పుట : 11
4. " పైదే " - పుట : 35
5. " పైదే " - పుట : 36
6. " పైదే " - పుట : 51
7. " పైదే " - పుట : 59
8. " పైదే " - పుట : 73
9. " పైదే " - పుట : 60
10. " పైదే నివేదిన - పుట : 4
11. " పైదే " - పుట : 12
12. " పైదే " - పుట : 33

# నాల్గో అధ్యాయం

## కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు పొందిన

### తెలుగు కథ

పుస్తకం పేరు : **స్వర్ణ కమలాలు** (కథల సంపుటి)

రచయిత్రి : **డా|| ఇల్లిందల సరస్వతీ దేవి**

అవార్డు పొందిన సంవత్సరం : **1982**

### రచయిత్రి జీవిత విశేషాలు :

ఇల్లిందల సరస్వతీదేవి 15-6-1918 లో నరసాపురంలో జన్మించారు. తనకు 14వ సంవత్సరంలో వివాహమైంది. ఆ తర్వాత హైదరాబాద్లో స్థిరపడ్డారు. ఆనాటి హైదరాబాద్ బ్రిటీష్ సామ్రాజ్యవాదాన్ని తలదాల్చిన నైజాం సంస్థానంలో భాగంగా ఉంది. ఆ రోజుల్లో ఆ సంస్థానంలోని ప్రజలంతా అవిద్యతో, అజ్ఞానంతో వాక్ స్వాతంత్ర్యం లేక బతికేవాళ్ళు. అటువంటి వెనుకబాటుతనంతో స్త్రీలు చదవడమనేది వింతగాను, విచిత్రంగాను వుండేది. అలాంటి పరిస్థితుల్లో ఈమె స్కూల్లో చేరి, మెట్రిక్ పాసయ్యారు. తర్వాత ఉస్మానియా యూనివర్శిటీ నుండి 1956లో జర్నలిజం చదివారు.

స్త్రీ సాంఘికాభ్యుదయాన్ని ఆశించి 1936 లో 'ఆంధ్ర యువతీమండలి'ని స్థాపించి, సాంఘిక కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటూ వచ్చారు. తాను చదివిన చదువు వల్ల, సాంఘిక కార్యక్రమాల్లో పాల్గొన్న అనుభవం వల్ల ఆమె పొందిన పరిజ్ఞానం, లోకానుభవం ఆమెనొక సృజనాత్మక రచయిత్రిగా తయారుచేశాయి.

వీరు 1943-1944 సంవత్సరాల్లో రచనావ్యాసంగం చేపట్టారు. ఆ విధంగా వందకు పైగా కథలు రాశారు. అయితే వాటిని సమాజానికందించడానికి వెనకంజ వేశారు. 1949 తర్వాత కీ.శే. కురుగంటి సీతారామయ్యగారి ప్రోత్సాహంతో ఆమె కథలు ఆలిండియా రేడియోలో ప్రసారమవుతూ వచ్చాయి. తర్వాత వాటిని భారతి మాసపత్రికలోను, వివిధ వారపత్రికల్లోను ప్రచురింపబడేటట్లు చేశారు.

కథలేగాక ఈమె ఇరవైకి పైగా నవలలు, నవలికలూ, గాంధీ తదితరుల జీవిత చరిత్రలు, పిల్లల రచనలు చేశారు. ఆంధ్రపత్రిక, కృష్ణాపత్రిక మొదలైన వాటిలో ఎన్నో వినోద వ్యాసాలు రాశారు. సాహితీ

వ్యాసంగంలో ఈమె చేసిన కృషికి గుర్తింపుగా 1964 లో గృహలక్ష్మి స్వర్ణ కంకణం లభించింది. 1974 లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారి ఉత్తమ రచయిత్రి అవార్డు, 1978 లో బాలల అకాడమీ వారి 'బాలబంధు' అవార్డు పొందారు. 1982 లో వీరి 'స్వర్ణకమలాలు' కథా సంపుటికి కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు వచ్చింది. 1983 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవార్డు 'తెలుగు వెలుగు' పొందారు. 1997 లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్తో వీరిని సన్మానించింది.

1958 – 66 సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్లో నామినేటెడ్ సభ్యురాలయ్యారు. 1967-72 సంవత్సరాల్లో ప్రాంతీయ చలనచిత్రాల అవార్డుల కమిటీలో, 1974 లో జాతీయ చలనచిత్రాల అవార్డుల కమిటీలో, 1977 – 78లో ఆంధ్రప్రదేశ్ చలనచిత్రాల అవార్డుల కమిటీ సభ్యురాలుగా పనిచేశారు.

ఈమె మొదటి కథ 'మూగజీవులు' ఆంధ్రప్రభ వారపత్రికలో ప్రచురింపబడింది. రచనలో, భావనలో నిజాయితీ, పట్టుదల ఉండాలని కోరుకుంటారు సరస్వతీదేవిగారు గ్రంథ పఠనం వల్ల, రచనా వ్యాసంగం వల్ల మనసు ఉల్లాసంగా, చురుకుగా ఉంటుందనీ, వీటికి వయసొక అవరోధం కాదనీ – కారాదనీ వీరి ప్రగాఢ విశ్వాసం.

**రచనలు:**

**నవలలు:**

1. వైజయంతి 1972
2. రంగవల్లి 1976
3. మంచు వీడిన మొగ్గ 1980

జీవిత సంగ్రహాలు :

తేజో మూర్తులు 1978

**వ్యాసాలు :**

1. నా యీ జగత్తు
2. వ్యాస తరంగిణి
3. కళ్యాణ కల్పవల్లి

కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు పొందిన 'స్వర్ణకమలాలు'లోని వంద కథలు కింద పేర్కొనడమైంది.

1. కొండ మల్లెలు 2. డైరీ
3. పండుగ చీర 4. గ్రహపాటు
5. బలీయసీ కేవల మీశ్వరాజ్ఞా 6. కాగితప్పూలు
7. ఉదర నిమిత్తం 8. సప్తమ భావం
9. తనదాక వస్తేనే గాని 10. పితృ హృదయం
11. అసమర్థుడు 12. పునర్లబ్ధము
13. సలహా 14. డోలారోహణ
15, బహుమానం 16. అక్కరకు వచ్చిన చుట్టము
17. ప్రత్యక్ష పరిచయము 18. స్వాతంత్ర్య సిద్ధి
19. నవ్వులాట 20. అనాశ్వాసిత
21. వ్యాపారము 22. విజయ గర్వము
23. శలభాలు 24. పరిత్యక్తుడు
25. మాయ ముత్యాలు 26. పై మనిషి
27. కత్తిమీది సాము 28. సహోదరులు
28. ముత్తాలు మనసు 30. సైకాలజి
31. పరోక్షము – సమక్షము 32. ప్రొద్దు వెన్నెల
33. దొరలు 34. గళ్ళ లుంగి
35. నాగరీకము 36. తారతమ్యము
37. సాహిత్యోద్యానము 38. తండ్రి పోలిక
39. వేమూరి వారి కోడలు 40. పచ్చబంగీ
41. మహోన్నతుడు 42. నడచినబాట
43. కథ వెనుక దాగిన నిజం 44. కలసి వీడిన జోడు
45. తోసుకు వచ్చిన ముహూర్తం 46. చీకటిలో చెదరని మనిషి
47. కడసారి వాడు 48. బంధ విముక్తి
49. విచ్చిన మబ్బులు 50. నీ రూపం – నా తెలివి

51. ఆమె తలవంచింది 52. వికసించిన మానవత్వము – ఉద్రేకించిన మనస్సు
53. సాంధ్య కిరణాలు 54 సుత్తి – మతి
55. అంతర్గతము 56. దగాపడ్డ డాక్టరమ్మ
57. ఊహాకందని నిజాలు 58. రక్తపు చుక్కకు నీటిచుక్క
59. మగ్గువ పొలుపు 60. ట్రూత్ సీరమ్ చెప్పిన కథ
61. తీపిలో చేదు 62. అడ్డుతెరలు
63. ఊహల తీగెలు – సిగ్గుల దొంతరలు 64. ఎదిగిన కొడుకు
65. కంటి మెరుపు 66. మెహ్తారానీ
67. మనసులోని ఇజమ్ 68. అమ్మ ఎట్లా ఉంది?
69. కిస్ మి క్విక్ 70. ప్రణయ లేఖలు
71. కాల్పనిక జగత్తు 72. శాంతించిన సముద్రం
73. పాంథుడు 74. బ్రతికి చచ్చిన వాళ్ళు
75. ఈ చీకటి విడదేమి? ఒంగిల్స్ – మింగిల్స్ 76. మ్యారెడ్
77. చేపకన్ను మిలమిలా - బాలయ్య కన్ను వెలవెల 78. బల్లకట్టు భద్రయ్య
79. సూర్యమహల్ యజమానురాలు 80. ఆదర్శాలూ – అనుభవాలు
81. మురుగుల జత 82. దోస్తీ కటీఫ్
83. తల్లి మనస్సు 84. పరకాంత
85. చిరునవ్వు వెల ఎంత 86. జమర్రుద్ మహల్
87. ఆచార్య రామస్వామి 88. పిలవని పేరంటం
89. వడగాడ్పు 90. రజతోత్సవం
91. తలపుల మలుపులు 92. మత్తెక్కించే మందహాసం
93. పసిడి చెక్కిళ్ళు 94. మూగజీవులు
95. ఆ మాటకు ఈ జవాబు 96. ప్రియాగమనం

97. కాని కాలం వస్తే 98. జీవితాని కొక జోడు

99. పరుగెత్తే బొమ్మ 100. స్వర్ణ కమలాలు

## స్వర్ణకమలాలు – అనుశీలన:

'స్వర్ణ కమలాలు' అనే ఈ కథ సంకలనంలో పై నూరు కథలున్నాయి. సంఖ్యలో నూరు కథానికలు కంటే ఎక్కువగా రాసినట్లు రచయిత్రి చెప్పుకున్నారు.

"నా రచనా వ్యాసంగము కథానికలతో ప్రారంభమైంది. 1949 వరకూ కథానికలు వ్రాసుకుంటూ దిద్దుకుంటూ వాటిని భద్రపరచుకోవటమే గాని ఏ పత్రికకూ పంపలేదు.... .... .... .... అప్పటి నుంచీ వ్రాస్తూ వచ్చిన కథానికలు నూటికి మించాయి. కుటుంబ నియంత్రణ మీద వ్రాసిన కథానికలను కొన్నిటిని తొలగించి రాసిలో నుంచి వాసి అనిపించిన నూరు కథానికలను ఎన్నిక చేశాను". దానిని బట్టి ఆమె రాసిన కథల్లో ఉత్తమ కథలను మాత్రమే గ్రహించి ఈ కథా సంపుటిని ముద్రించినట్లు తెలుస్తుంది. ఈ సంపుటిలో నూరవ కథగా 'స్వర్ణ కమలాలు' అనే కథ వుంది. ఆ కథ పేరునే దీనికి పెట్టారు.

కథా రచనలో, నవలానిర్మాణంలో, వ్యాసవిన్యాసంలో ఇల్లిందల సరస్వతీదేవిగారు విజయం సాధించిన రచయిత్రి. మూడు దశాబ్దాలుగా కథారచన చేస్తూ ఒక విశిష్ట స్థానం సంపాదించుకున్నారు. వీరి కథలు ఉత్తమ ఆదర్శాలను, నైతిక విలువల్నీ చాటి చెప్పేవిగా ఉన్నాయి.

'పితృహృదయం' కథలో వెంకట్రామయ్య మధ్యతరగతికి చెందినవాడు. కూతురు శేషమ్మ మూడు నెలల పిల్లగా వున్నప్పుడే తల్లి చనిపోతే, అన్నీ తానై కూతురును పెంచాడు. బి.కాం. పూర్తిచేసిన కూతురుకు మాధవరావుతో వివాహం చేశాడు. అంతా బాగుందనుకున్న దశలో మాధవరావు మరొక పెళ్ళి చేసుకుని కూతురికి అన్యాయంచేశాడనే బాధతో కూతురుదగ్గరకు వెళ్ళాడు. భర్తను గురించి తండ్రి అడిగితే –

"ఇప్పుడు వారి కంపెనీకి మేనేజరుగా తీసుకున్నారు. ఈ పని వచ్చిన దగ్గర్నుంచీ తరచు బొంబాయి, పూనా వెళ్తున్నారు. ఇప్పుడు వాళ్ళ పనిమీదనే పూనా వెళ్ళారు. మొన్న ఎవరో గుమాస్తా కాబోలు వచ్చి, ఒక నెల సెలవు పెట్టారని చెప్పాడు"[1] అని తల ఎత్తకుండానే శేషమ్మ చెప్పడం వలన తండ్రికి అసలు విషయం తెలిస్తే బాధపడతాడని చెప్పకుండా దాచినట్లు తెలుస్తుంది. పుట్టినింటి వారిని బాధలకు

గురి చేయకుండా, మెట్టినింటి వలన ఎన్ని బాధలు వచ్చినా దిగిమింగి శేషమ్మ కాలం గడిపే విధం తెలియజేశారు.

పిల్లలు పుట్టిన తర్వాత కూడా భర్త మరొక స్త్రీని పెళ్ళిచేసుకొని, భార్యాపిల్లల్ని అధోగతి పాలుచేసే మగాళ్ళ ప్రవర్తన హేయమైనదిగా తెలియజేయబడింది దీనిలో. కన్నకూతురు విషమ సమస్య నెదుర్కొంటున్నప్పుడు సర్దుబాటు చేసి వద్దామనుకున్న తండ్రి, కూతురు చెంతనే గుండెపోటుతో కూలబడిపోయాడని వర్ణించడం వలన, తల్లిదండ్రులు తమ కళ్ళ ఎదుట జరుగుతున్న ఘోరాలను చూసి ఓర్చుకేలేరని గుర్తు చేయబడింది. అందుకే కథకు 'పితృ హృదయము' అని పేరు పెట్టడంతో ఎంతో సార్ధక్యముంది.

'సైకాలజీ' కథ భార్యభర్తల మధ్యగల అంతరాన్ని తుడిపేసి అన్యోన్యంగా మెలిగేటట్లు చేసింది. ఈ కథకీ పేరు పెట్టడంలో ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. అది కూడా సైకాలజీ విద్యార్థుల కారణంగా ఎంతో కాలంగా విడిపోయిన దంపతుల్ని కలపడానికి దీనిని కారణంగా చూపారు. చంద్రరేఖ సోమసుందరం భార్యాభర్తలు. భర్త కారణంగా భార్య విడిగా ఉంటుంది. అతని ఆగ్రహానికి తనవారే గాక, విద్యార్థులు కూడా నష్టపోతున్నారు. ఆ విషయాన్ని గ్రహించిన విద్యార్థులు, లోకసహజమైన భార్యాభర్తల మధ్య గొడవలు సమసి పోవాలంటే భార్య మాత్రమే తగునని గుర్తించి ఆమెను ప్రాధేయపడతారు. మీ వల్లే మాకు మంచి భవిష్యత్తు ఉంటుంది. మీరు వచ్చి అక్కడ ఉంటే మాకు మంచి మార్కులు వస్తాయని వేడుకోవడం వలన, ఆ విద్యార్థుల కోసమే, ఎదురయ్యే విషమ సమస్యల్ని భరించడానికి సిద్ధపడింది. అనుకోకుండా కొన్ని రోజుల్లో వారు సుందరానికి ఇష్టమైన ఆహారపదార్థాల్ని సమకూర్చడం కారణంగా మనసు మారి దగ్గరయ్యాడు. దానికి చంద్రరేఖ సంతోషానికి అవధులులేవు. విద్యార్థుల పరీక్షాపత్రాలు ఆ సంతోష సమయంలో మంచి మార్కులు వచ్చేటట్లు దిద్దబడ్డాయి. ఫలితాలు వచ్చాక ఆ నలుగురు సైకాలజీ విద్యార్థులు తమ పేర్లు చెక్కిన ఫోటోఫ్రేమును సోమసుందరం దంపతులకు పంపించారు. ఇదెక్కడిదని భర్త అడిగితే - "ఇదా! ఇది సైకాలజీని అర్థము చేసుకొన్న చిహ్నం"[2] అని సమాధానమిస్తుంది.

విద్యార్థులు తమ స్వార్థం కోసం చేసిన ప్రయత్నం అనుకోకుండా దూరమైన దంపతుల్ని ఏకం చేయడానికి ఉపయోగపడింది. మనిషి సైకాలజీని అర్థం చేసుకొని నడుచుకుంటే ఎలాంటి వారిలోనైనా మార్పు తీసుకురావచ్చని తెలియజేయబడిందీ కథలో.

ఇల్లిందల సరస్వతీదేవి కథల్లో ప్రధానంగా ఆకర్షించే విశేషం అపారమైన వస్తువైవిధ్యం. ఎన్నో తరాల వాళ్ళు, ఎన్నో తరహాలవాళ్ళు కళ్ళముందుమెదులుతారు మూసలో పోసిన అచ్చులుకాక రక్తమాంసాలతో జీవించే స్త్రీ పురుషుల్ని పాత్రలుగా మలచడంలో నైపుణ్యం కనబరిచారు. చాలా కథల్లో సామాన్య మానవుల సుఖదు:ఖాలూ, ఆశానిరాశలూ, విజయ పరాజయాలు, విలాస విలాపాలు సహజ సుందరంగా చిత్రించారు.

ఆర్థిక వ్యత్యాసాలు పసిపిల్లల లేత మనసుల్ని ఏ విధంగా కలచివేస్తాయో కొన్ని కథల్లో ఎంతో జాలిపుట్టేట్లు వర్ణించారు. అధికార దర్పం వల్ల తెచ్చిపెట్టుకునే గొప్పలకీ, విశిష్ట విద్యాసంస్కారాల ద్వారా లభించే ఉన్నతికి ఎంతటి వ్యత్యాసమో 'మహోన్నతుడు' అనే కథలో గొప్పగా మలిచారు.

అభ్యుదయవాదం కవితలో కుమ్మరిస్తూ సాటివారి పట్ల అమానుషంగా ప్రవర్తించే రచయితలను, గతాన్ని విస్మరించి విర్రవీగే కవులనూ 'మనసులోని ఇజమ్' కథలో వారి బండారం బైట పెట్టారు.

'వీడిన మబ్బులు' అనే కథలో భార్యాభర్తల అనురాగానికి అంతరాయం తెచ్చిన ఒక ఉత్తరాల పెట్టెను ప్రవేశపెట్టి అందులో ఏముందో తెలుసుకోవాలనే ఉత్కంఠ చివరిదాకా సడలకుండా దాచిపెట్టారు. తన భార్యను బాల్యంలో ఆదుకున్న ఒక కరుణామయి రాసిన లేఖలను ఆమె ప్రాణప్రదంగా పెట్టెలో పదిలపరుచుకుంటుంది. అగ్ని ప్రమాదం నుంచి ఆ పెట్టెను కాపాడుకోటానికి ప్రాణాలకూ తెగిస్తుంది. పెళ్ళికాక ముందు ఆమెకు ప్రియుడు రాసిన ప్రణయలేఖలు ఆ పెట్టెలో దాచుకుందని భర్త అనుమానిస్తాడు.

'చీకట్లో చెదరని మనిషి' అనే కథలో ఒక రచయిత జీవితంలో ఎంత హాలాహలం వుందో ఆయన, దాన్ని గరళకంఠుడై ఎట్లా భరిస్తున్నాడో, అయినప్పటికీ రచనల్లో సదాశివ స్వరూపాన్ని ఏ విధంగా ఆయన ప్రదర్శిస్తున్నాడో చిత్రించి ఒక ధీరోదాత్త పాత్రను సృష్టించారు. కళాకారులంతా గరళకంఠులేనని జటాజూటంలో జాబిల్లిని మెరిపిస్తూ, గంగాజలం జగత్తు మీద కురిపించే శంకరమూర్తులని స్ఫురింప జేశారు.

'స్వర్ణకమలాలు' కథలో దేవుని పూజకు కులం, ధనం, ఎక్కువ, తక్కువలు అడ్డుకాదని చాటిచెప్పబడింది. బడుగు వర్గాలచేత ఉన్నతులు ఏ విధంగా ఊడిగం చేయించుకుంటారో, అదే బడుగు వర్గాలు కూడా అన్ని పొందాలనుకుంటే, సాధించుకోగలరని దీనిలో వివరించబడింది.

మునసబు రంగారావు దగ్గర పనివాడుగా ఉన్న ఏడుకొండలు తన యజమాని ఆజ్ఞను పాటించేవాడు. మునసబు పెద్దకూతురు ఐదేళ్ళ కొడుకు మొదటిసారిగా వినాయక చవితి పూజ

చేయడానికి పోతున్నాడు. అందుకే ఆ ఊరిలోని చెరువులో ఒక్కచోటే ఎర్ర - తెల్ల కలువలు వుంటాయి. వాటికోసం ఏడుకొండలును ముందు రోజు రాత్రి అక్కడకు వెళ్ళి మరుసటిరోజు ఉదయాన్నే అవి పూజకు తెమ్మన్నాడు. అయితే పూలు కోసిన తర్వాత, బంగారు రంగుతోనున్న ఆ స్వర్ణకమలాన్ని చూడగానే ఏడుకొండలుకు, తానే ఆ పూలతో వినాయకున్ని పూజించాలని ఆశ కలిగి, మట్టితో వినాయకుని తీర్చి పూజిస్తాడు. మునసబు మనవడి పూజకు పూలు రాలేదు. అది రంగారావు ఆగ్రహానికి కారణమైంది. అయినా ఏడుకొండలు లక్ష్య పెట్టక తాను చేయదలచుకున్నది చేశాడు.

ప్రకృతి సిద్ధంగా లభించే పూలు దేవుని పూజకు వినియోగించడంలో తక్కువ ఎక్కువ అనే వ్యత్యాసాలు లేవని, అవసరమైతే ఏడుకొండలు మాదిరిగా, ఎవరికీ భయపడక పూజచేయవచ్చని రమ్యంగా చిత్రించారీ కథలో.

ఈ విధంగా భిన్న వస్తు వైవిధ్యాలతో, రకరకాల సామాజిక నేపథ్యాలతో నేటి సమాజంలోనివే గాక, రాబోవు సమాజానికి అవసరమైన విషయాలతో కూడిన అనేక కథలను ఏరి కూర్చినదే 'స్వర్ణ కమలాలు' కథాసంపుటి. అందుకే ఇది కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు 1982 లో పొందింది. కథా సాహిత్యంలో విలువలు నెలకొల్పిన ఇల్లిందల సరస్వతీదేవి రాబోవు తరాల కథా రచయితలకు రచనా విధానంలో చక్కని మార్గాన్ని ఏర్పాటు చేశారు.

## పాదసూచికలు

1. స్వర్ణకమలాలు – పుట : 90
2. స్వర్ణకమలాలు – పుట : 252

పుస్తకం పేరు : **జీవన సమరం** (కథల సంపుటి)

రచయిత : **డా|| రావూరి భరద్వాజ**

అవార్డు పొందిన సంవత్సరం : **1983**

## రచయిత జీవిత విశేషాలు :

కవి, కథా సాహిత్య స్రష్ట, సుప్రసిద్ధ నవలాకారుడు, నాటకకర్త, వ్యాసరచయిత, బాల సాహితీ నిర్మాత, సుగమ విజ్ఞానశాస్త్ర రచయిత, అనువాదకుడు, రేడియో ప్రయోక్త, స్మృతి సాహిత్య, వినూత్న ప్రక్రియ నిర్మాత, నిరాడంబర జీవి, స్నేహశీలి, తత్త్వవేత్త, మానవతామూర్తి, ఈ శతాబ్ది గొప్ప రచయిత – డాక్టర్ రావూరి భరద్వాజ.

వాన చినుకులోను, గడ్డి పరకలోను, మబ్బు తునకలోను, గాలి తరగలోను, వేకువ చుక్కలోను, పిచ్చి మొక్కలోను, గడ్డి పువ్వులోను, ఒంటరి గువ్వలోను, దిక్కులేని ముసలి అవ్వలోను, బువ్వలోను, చిరు దివ్వెలోను, అనాథ పడకలోను, ఎండిన పుడకలోను, చిన్న విత్తులోను, ఆకులోను, కొమ్మలోను, రెమ్మలోను, కొండలోను, బండలోను, మండె గుండెలోను, మురికి యాచకునిలోను, మట్టి ప్రమిదలోను, పక్షిలోను, పతితలోను, సృష్టికర్తని, మానవతను, కారుణ్యాన్ని దర్శించి పాఠకులకు దర్శింపజేసే మహనీయులు భరద్వాజ.

1927 జులై 5 వ తేదీన హైదరాబాదు సంస్థానం, పరిటాల జాగీరులోని ( ఇప్పటి కృష్ణజిల్లాలోని) మొగలూరు గ్రామంలో రావూరి కోటయ్య, మల్లికాంబ పుణ్యదంపతులకు జన్మించారు భరద్వాజ. కోటీశ్వరమ్మ భారద్వాజగారి పెద్దచెల్లెలు, చిన్నచెల్లెలు సుందరమ్మ, తమ్ముడు నారాయణమూర్తి సరైన వైద్యం చేయించలేకపోవటం వలన చిన్నతనంలోనే చనిపోయారు.

తండ్రి రావూరి కోటయ్యగారు మద్యపాన నిషేధం, అస్పృశ్యతా నివారణ వంటి సంఘ సంస్కరణోద్యమాలలోను, జాతీయోద్యమంలోను తలమునకలయి ఉన్న 20 ఎకరాల భూమిలో 17 ఎకరాలు అమ్మేశారు. పొగాకు వ్యాపారంలో మూడేళ్ళు నష్టాలు రావడం వలన, మిగిలిన మూడు ఎకరాలు కూడా అమ్మేసి, రూపాయికి రూపాయి వడ్డీతో సహా చెల్లించారు. భవిష్యత్తులో తన పిల్లలను ''అప్పులు ఎగవేసిన వాడి పిల్లలు'' అని ఎవరూ అనకుండా ఆ పనిచేశానని ఆయన చెప్పుకొన్నారు. ఫలితంగా దారిద్ర్యం

వారి చుట్టుముట్టింది. సొంత పొలంలోనే కుటుంబమంతా కూలి పని చేసుకొని బతికే దుస్థితి దాపురించింది. భరద్వాజ గారు కొల్లిపర కోటయ్యగారి వద్ద అక్షరాభ్యాసం చేశారు. కానీ చదువు 8వ తరగతితో ఆగిపోయింది. ఇది 1942 వాటి ముచ్చట, అందుకు ప్రత్యక్ష కారణం స్కూలు హెడ్మాస్టర్ అయితే, పరోక్ష కారణం పేదరికం. స్కూలు ఇన్స్పెక్టర్ తనిఖీకి వచ్చిన రోజున కూడా చిరిగిన లాగు, తొడుక్కున్నాడన్న కారణంతో అందరి ముందు భరద్వాజను వంగోబెట్టి, గొడ్డును బాదినట్లు బాదారు హెడ్మాస్టర్ . ఆ దెబ్బలను భరించలేని భరద్వాజ, మాస్టరు చేతిలోని బెత్తాన్ని విరిచేసి, పుస్తకాల సంచి గిరాటేసి, స్కూలు నుండి పారిపోయారు. మళ్ళీ ఆబడిలోనే కాదు తిరిగి ఇంకే బడిలోనూ విద్యార్థిగా అడుగుపెట్టలేదు.

ఆ తరువాత భరద్వాజ చిర్రా రామకోటి రెడ్డిగారి ప్రభావం వల్ల రైతు సంఘాలు, యువజన సంఘాల్లో సభ్యుడై, సోవియట్ రష్యా గురించి, విప్లవాల గురించి తెలుసుకున్నారు. విప్లవాత్మకమైన రాజకీయాల వైపు మనసు మళ్లింది. అప్పుడే సమాజాన్ని శాస్త్రీయ పద్ధతిలో అవగాహన చేసుకోవటం ప్రారంభించారు. కొడుకు 'తిరుగుళ్ళు' చూసి తండ్రి ఇంటికి రావద్దని శాసించినప్పుడు, ఆత్మాభిమానం అధికంగా గల భరద్వాజ 'అలాగే'నని కట్టుగుడ్డలతో ఇంటినుండి వెళ్ళిపోయారు.

తిండికోసం, పిడికెడు మెతుకుల కోసం భరద్వాజ చేయని ఉద్యోగం లేదు. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో మిలటరీ టెక్నీషియన్గా , వ్యవసాయకూలీగా, పశువులకాపరిగా, కోఆపరేటివ్ స్టోర్స్లో సరుకులు అందించే కుర్రాడిగా, పొగాకు బారిన్లో బొగ్గు వేసే కూలీగా, కలప అడితిలో రంపంలాగే కూలీగా, ఓ మిల్లులో ఆయిల్మేన్గా , కమ్మరి దగ్గర తిత్తులూది సమ్మెట వేసే కూలీగా, పేపర్బాయ్గా , ప్రూఫ్రీడర్గా , కంపోజిటర్గా , పత్రికా రిపోర్టరుగా పనిచేశారు.

1945 – 46 సంవత్సరాలు మరీ నరకప్రాయాలు, తండ్రితో రాజకీయ అభిప్రాయ భేదాల కారణంగా, ఊళ్ళోనే ఉన్నప్పటికీ, ఇంటికి వెళ్ళేవారు కాదు. ఎవరింట్లోనో, తిని, ఎక్కడా ముద్ద దొరకనప్పుడు చెరువులో నీళ్ళుతాగి, మెట్ల ప్రక్కనే ఉన్న మంటపంలో నిద్రపోయేవారు. అదీ అప్పటివారి దినచర్య.

'జమీన్రైతు ', 'దీనబంధు', 'జ్యోతి', 'రేరాణి', 'సినిమా', 'సమీక్ష', 'అభిసారిక', 'చిత్రసీమ', 'యువ' మొదలైన అనేక పత్రికల్లోను, ప్రజాసాహిత్య పరిషత్లోను , నలందా ప్రెస్లోను పనిచేశారు. పత్రికల్లో పనిచేస్తున్నప్పుడు, ఎందరో కొత్త కథకులను ఆయన ప్రోత్సహించారు. విలువల కోసం తన ఆశయాలతో, ఆయన ఎక్కడా, ఎప్పుడూ రాజీపడలేదు. చాలా ఉద్యోగాలకు రాజీపడని మనస్తత్వం వలన రాజీనామా చేశారు.

కృష్ణాజిల్లాలోని తోటరావులపాడు గ్రామనివాసి, మునిమాణిక్యంగారి స్నేహితుడు, మేడూరి మల్లయ్యగారి రెండవ కుమార్తె కాంతంతో 1948 మే 28వ తేదీన వివాహమైంది. మునిమాణిక్యంగారి కథలు చదివి, ఆయన కథల్లోని కాంతం పాత్రకు ముగ్ధుడై తన కూతురికి 'కాంతం' అని పేరు పెట్టుకున్నారు మల్లయ్యగారు.

1952 అక్టోబరులో ఒంటినిండా నగలతో లక్ష్మీదేవిలా కాపురానికొచ్చిన కాంతం, తరచూ వచ్చే చుట్టాలకు పెట్టే ఖర్చులవలన నిరాభరణ సుందరిగా మారిపోయింది. 1956 జనవరిలో భార్యతో సహా మద్రాసుకు వెళ్ళారు. అక్కడ పత్రికల్లో ఉద్యోగిగా పనిచేశారు. తరువాత ఒక కలాల కంపెనీలో నెలకు వంద రూపాయలకు పనిచేశారు. ఆ కొద్దిజీతంతోనే కుటుంబమంతా బతికారు. అప్పుడువారు అనుభవించిన బాధలు, పడ్డ క్షోభలు అక్షరాలకు అందవుగాక అందవు. 1959లో ఏప్రిల్లో హైదరాబాదుకు వచ్చి 'యువ' మాసపత్రికలో పనిచేశారు.

తెనాలిలో ఉన్నప్పుడు పరిచయాలు, స్నేహితులు పెరిగినా, జీతం మాత్రం ముప్పయి రూపాయలకు మించి పెరగని కారణంగా, రెండు పూటలా భోంచేస్తే ఖర్చులకు డబ్బులుండవని, ఒకపూట మాత్రమే భోజనం చేస్తూ, తాను పనిచేస్తున్న ప్రెస్లోనే పడుకునేవారు. ఆకలి మంటల్ని బలవంతాన అణచిపెట్టడం వలన, అదీ కుదరనప్పుడు మంచినీళ్లతో ఆ మంటల్ని చల్లార్చడం వలన, ఆరోగ్యం తరచూ పాడయ్యేది. మద్రాసులో వున్న రోజుల్లో ఒకటి, రెండు సినిమాలకు కథలు, మాటలు రాశారు. అయితే నిర్మాతలు మోసం చెయ్యటం వలన చాలా నష్టపోయారు. నాటకాలు రాశారు, తాడికొండలో నాటకాల్లో వేషాలు వేశారు. నాటకాలకు దర్శకత్వం వహించారు.

పొట్టచేత పట్టుకొని, ఊరూరా, వాడవాడా తిరుగుతున్న కాలంలో, ఒకసారి బంధువుల ఇంటికెళ్ళారు. అప్పటికి స్నానం చేసి రెండురోజులవటం వలన వొంటితో పాటు దుస్తులూ మాశాయి. సబ్బు కావాలన్నారు. 'నీ ముఖానికి సబ్బొక్కటే తక్కువయిందేం' అని ఈసడించాడా బంధువు. 1944 లో ఈ సంఘటన జరిగిన నాటినుండి భరద్వాజ స్నానానికి సబ్బును వాడడం మానేశారు. ఒక పట్టు పట్టి ఒక పద్యం వస్తేగాని అన్నం తిననని కూర్చుంటే, అది మూడు రోజులకు వస్తే అప్పుడే అన్నం తినేవాడు. చేయని తప్పు చేశావంటూ మామయ్య మేడూరి మల్లయ్య అపవాదు వేశారు. ఆయన క్షమాపణ చెప్పిందాకా ఆ యింటి గడప తొక్కలేదు. మాట పట్టింపు కారణంగానే అనేక ఉద్యోగాలను వదలి వేశారు. ఆయనగారి పట్టు ఉడుంపట్టులాంటిది. మనసులో ఆలోచన రావాలేగాని అది సాధించే వరకు నిద్రపోరు.

**రచనలు:**

కథ, నవల, నాటకం, బాలసాహిత్యం, స్మృతి సాహిత్యం, జీవితచరిత్ర, విజ్ఞానశాస్త్ర రచన ఇలా అనేక ప్రక్రియలలో భరద్వాజ వాసిలోను, రాశిలోను ఉత్తమ రచనలు ప్రచురించారు. 500 కథలు రాశారు. 43 కథా సంపుటాలు, 19 నవలలు, 7 నవలికలు, 7 వ్యాససంపుటాలు, జీవిత చరిత్రలు, 33 వైజ్ఞానిక వ్యాసాలు మొత్తం 140 గ్రంథాలు వెలియించారు. ఇంకా ప్రచురించాల్సినవి చాలా వున్నాయి.

కొన్ని కథలు దాదాపు అన్ని భారతీయ భాషలలోనూ వచ్చాయి. కొన్ని పుస్తకాలు ఇంగ్లీషు, హిందీ, గుజరాతీ, కన్నడం, తమిళం, మళయాళ భాషలలోనికి అనువాదమయ్యాయి. భరద్వాజను అంతర్జాతీయ పాఠక ప్రపంచానికి తొలిసారిగా పరిచయం చేసినవారు శ్రీవాడ్రేవు పురుషోత్తంగారు, భరద్వాజ కథలను ఇంగ్లీషులోనికి తర్జుమాచేసి 'ఫాంటమి క్వింటెట్' పేరున అచ్చువేశారు. ఈ పుస్తకానికి కె.ఎ. అబ్బాస్ అద్భుతమైన పరిచయ వాక్యాలు రాసి, ఆంగ్ల పాఠకలోకానికి అతనిని పరిచయం చేశారు. అలాగే భరద్వాజ కథలలో 'లవ్స్ లేబర్ లాస్ట్' పుస్తకాన్ని, 'ఇనుపతెర వెనుక' పుస్తకాన్ని ఆంగ్లంలోనికి అనువదించారు.

**కథాసంపుటాలు:**

అన్యథా శరణం నాస్తి, అపశ్రుతులు, అర్ధాంగి, ఆహుతి, భాగేశ్వరి, దావానలం, గాలిపాటు, జాలిగుండె, జయంతి, కల్పన, కిన్నెర మిథునం, కొత్తచిగుళ్ళు, మానవుడు మరణిస్తున్నాడు. మొనలేని శిఖరం, నాకు దేవుని చూడాలనివుంది. నిన్ను గురించిన నిజం, పాలపుంత, పుత్రకామేష్టి, నాగిణి, శ్రీరస్తు, త్రినేత్రుడు, వసుచరిత్ర, విజయవిలాసం.

**నవలలు :**

ఆసావేరి, కరిమింగిన వెలగపండు, కాదంబరి, పాకుడు రాళ్ళు, ఇదం జగత్, చిత్రగ్రహం, జలప్రళయం, శిథిల సంధ్య.

**బాలసాహిత్యం :**

ఆకతాయి, అనగా – అనగా, బంగారులేడి, పద్దు తెచ్చిన ముద్దు తమ్ముడు, తెలివైన దొంగ, పంజరంలో చిలక, కీలుగుర్రం, మణిమందిరం, పరకాయ ప్రవేశం, రతనాల లోయ.

**మనసు విజ్ఞానశాస్త్రం :**

అచ్చుముచ్చట, అద్దంకథ, అవని – ఆకాశం, బొగ్గుకథ, గాలికథ, గ్రహాల గాథలు, లోహాల కథ, మనిషి కథ, నక్షత్రాల చిత్రాలు, నిప్పు కథ, నీటి కథ, పింగాణి కథ, పెన్సిల్ కథ, రబ్బరు కథ, వినిపించని ప్రపంచం, కనిపించని ప్రపంచం.

**నాటికలు :**

ఆత్మగతం, భానుమతి, జీవనది, దూరపు కొండలు.

**స్మృతి సాహిత్యం :**

నాలోని నీవు, అంతరంగిణీ, ఐతరేయం, అయినా ఒక ఏకాంతం, ఒకింత వేకువ కోసం.,

**ప్రయోగాత్మక రచనలు :**

సశేషం, శూన్యం నుండి సృష్టి, నా గురించి నాలుగు మాటలు, వెలుతురు చినుకులు, రవ్వలు, ఏదీనాది కాదు, శిరసా నమామి.

జీవన సమరం కన్నడంలోకి హెచ్.ఎస్. సుజాత అనువదించారు. వీరి స్మృతి సాహిత్యం 5 సంపుటాలు.

కాదంబరి (నవల), కరిమింగిన వెలగపండు (నవల) లను డా||సరితా జ్ఞానానంద్ కన్నడంలోకి అనువదించారు.

1978 మే నెల 10వ తేదీ బుధవారం నాటి 'ఈనాడు' సంచికలో 'జీవన సమరం' శీర్షికన 'ఇంతేలే పేదల బతుకులు' అన్న తొలి రచన ప్రచురితమయింది. ఆనాటి నుంచి మొదలైన ఈ రచన 1979 ఆగస్టు 23వ తేదీ గురువారం నాటి 'ఈనాడు'లో 'భ్రమణం - పరిభ్రమణం' అన్న ఆఖరు జీవిత గాథతో ముగిసింది. అంటే 'ఈనాడు' దిన పత్రికలో 52 జీవితకథలు వచ్చాయి. వీటన్నిటి సంకలనమే ఈ 'జీవన సమరం'. అందులో కథారూపంలో ఉన్న యదార్థ గాథలు ఇవి :

**జీవన సమరం :**

| | |
|---|---|
| 1. అన్నమో రామచంద్రా | 2. మరుగుపడిన మానవత |
| 3. రెక్కాడినా డొక్కాడదు | 4. ఖరీదు కట్టే షరాబు లేడు |
| 5. ఛత్రపాణి | 6. కేశోపనిషత్తు |
| 7. పప్పులోన ఉప్పుకలిపి కుప్పలు పోస్తాడు | 8. భ్రమణం : పరిభ్రమణం |

9. వెలుగుల జడి విరిసేదెప్పుడు 10. గాజు పెంకుల నడుమ బూజు బతుకును చూడు

11. ఒకటికి 15 లక్షలు 12. ఇంతేలే పేదల బతుకులు

13. భయం... భయం... బతుకు భయం 14. రూపాయిస్తే, మెరుపు మెరిస్తే

15. బోడి పెత్తనం బొమ్మలాట 16. గంగి గోవు పాలు...

17. తాజ్మహల్ నిర్మాణానికి... 18. బ్రతుకుపూల బాటకాదు

19. ముందు గతి కానవే చిలకా 20. మిలమిల మెరిసే గాజుల గలగల

21. చచ్చులూ, పుచ్చులూ... 22. పదివేళ్ళూ పనిచేస్తాయి...

23. కాయకల్ప చికిత్స 24. చేదు విషం... జీవిఫలం

25. బతుకు బహుకృత వేషాలు 26. తలకుండు విషము ఫణికిని

27. సారెసారెకున్ 28. మనిషికన్న మృగం నయం

29. కంతి తలగడ కాదు కల నిజంకాదు! 30. మాయ తివాచి

31. ఎరుకోయమ్మ ఎరుక! 32. అంగిటిలో వోచ అటూపోదు ఇటూరాదు

33. కేసరి జీర్ణ తృణంబు మేయునే 34. గడియెక్కినా, గడప గడపెక్కినా

35. గొడ్డుచాకిరి-గుడ్డక్కరువు 36. కుడి ఎడమల దగాదగా

37. నేను సైతం ఇంటి పొయ్యికి.. 38. ఒకసారి, రెండుసార్లు...

39. లేదురా ఇటువంటి భూమి ఇంకెందు 40. వెదురుతో వేయి రకాలు

41. అందరికీ వేడి (తే) నీరు 42. ఎదుగుబొదుగూ లేదు నారాయణా

43. ఏమున్నది గర్వకారణం? 44. హళ్లికి హళ్లి

45. డూడూ బసవన్న 46. ఆడే రెక్క, మాడే డొక్క

47. కాదేదీ శిల్పి కనర్హం 48. చెమ్మగిలు నయనమ్ము లేదు

49. ఊరు ఉండముంటుంది 50. బండబారిన మొండి బతుకులు

51. తప్పెట్లోయ్ తాళాలోయ్ 52. ఆర్చేదెవరు? తీర్చేదెవరు

డాక్టర్ భరద్వాజగారు ఈ రచనలు చేయడానికి ముందు 1977 జూలై నుంచి 1979 ఆగస్టు దాకా సమాజంలోని అట్టడుగు వర్గాల ఆయా వ్యక్తుల దగ్గరకు వెళ్ళి ప్రత్యక్షంగా వారిని కలిసి వారి జీవితంలోని చీకటి కోణాల్లో దాగున్న వాస్తవాలను పరిశోధించి వెలికి తీసి ఒక నేపథ్యాన్ని సమకూర్చుకొని ఈ కథలు రాయడానికి ఒక ఏడాది కాలం పట్టింది.

## ‘జీవనసమరం’ – అనుశీలన

‘జీవనసమరం’ భరద్వాజ జీవితాన్నే కాదు, తెలుగు సాహిత్యాన్నే ఒక మలుపు తిప్పింది. ఆకలితో అనేక వృత్తుల్లో అలమటిస్తున్న అభాగ్యుల కన్నీళ్ళకు భరద్వాజ ఎత్తిన నివాళి ఇది. వేయి సంవత్సరాల సుదీర్ఘచరిత్ర కలిగిన తెలుగు సాహిత్య క్షేత్రంలో అచ్చంగా అట్టడుగు వర్గాలవారి బాధామయ జీవిత యదార్థగాథ సంపుటాన్ని ‘జీవన సమరం’ పేరుతో రాశారు.

చారిత్రక, సామాజిక, రాజకీయ, ఆర్థిక కారణాల వలన, ఈనాటి సాంఘిక జీవితం ఏయే విలువలను కోల్పోయిందో, హృదయాలు ఝల్లుమనేలా ఈ పుస్తకంలో చిత్రించారు. కారుణ్యాన్ని, మానవత్వాన్ని, నైతిక, ధార్మిక విలువలను కోల్పోవడం ద్వారా, మనం ఎంత అధోగతి పతనమయిందీ, కరుణ రసప్లావితంగా చెబుతారు భరద్వాజ. ఒక్క తెలుగులోనే కాదు, మరే ఇతర భాషలోనూ ఇలాంటి పుస్తకం ఇంతవరకు వెలువడలేదని, పండితులు, పత్రికలు, ప్రముఖులు, రాజనీతిజ్ఞులు బహుధా ప్రసంసించిన గ్రంథమిది.

భారద్వాజ సామాజిక దృష్టికి అద్దంపట్టిన ‘జీవన సమరం’లో 52 మంది యదార్థగాథలున్నాయి. ఒక్కో జీవితగాథను ఎన్నుకోవడంలోను, ముగించడంలోను, ఆద్యంతాల నడుమ విషయాన్ని నివేదించడంలోనూ, భరద్వాజ కనబరిచిన రచనా సంవిధానం వినూత్నమైంది. ఈ గ్రంథంలో ఆఫీసు టిఫిన్ కారియర్లు మోసే అంజమ్మ తన ఆకలి డొక్కల అరుపు వినిపిస్తుంది. రోడ్డు పక్కన తాళాలు బాగు చేసుకునే జహంగీరు పలకరిస్తాడు. మిరపకాయ బజ్జీలమ్ముకునే బతికిచెడ్డ సావిత్రమ్మ దర్శనమిస్తుంది. కొలిమి దగ్గర సమ్మెట కొట్టే శ్రీరాములు విధి తన మీద నిర్దయగా వేసిన సమ్మెట పోట్ల గుర్తుల్ని ప్రదర్శిస్తాడు. సవరాలు కట్టే రాములు బతుకు సవరించుకునే తాపత్రయం కనిపిస్తుంది. ఒక వ్యభిచారిణి దయనీయగాథను విన్పిస్తుంది. ఒకరా, ఇద్దరా? బతుకుసమరంలోఅలుపెరగనిఆర్తులెందరినోభరద్వాజసజీవంగాపరిచయంచేసారు.

‘జీవన సమరం’ చదువుతుంటే పఠితల కన్నులు చెమ్మగిల్లుతాయి. నిట్టూర్పులు వస్తాయి. పిడికిళ్ళు బిగుస్తాయి. గుండెల్లో సెగలు రేగుతాయి. సమాజంలో అట్టడగున పడి బతకలేక, చావలేక జీవన్మరణ సమస్యతో, బతుకు కోసమే పోరాడుతున్న కష్టజీవుల దు:ఖం అగ్నిగుండాల్లా మన చుట్టూ మండటం కళ్లకు కట్టినట్లు కన్పిస్తుంది. అగ్నిపర్వతంలా రగులుతున్న ఆవేదనాగ్నికి అద్దంపట్టి మనకు కనువిప్పు కలిగిస్తుంది. అట్టడుగు వర్గాలలోని దీనాతిదీనులు, దరిద్రదేవేరి బిడ్డల సహజ సత్యచరిత్రలు చదువుతుంటే, పఠితల గుండెలు మరిగి, కరిగి, ఆవిరై కన్నీటి బిందువులు కన్నులలో కదలాడుతాయి.

శుష్కమైన, నిరర్థకమైన నినాదాల వల్ల ప్రయోజనం శూన్యమని, అభ్యుదయాత్మకమైన ఆచరణ ముఖ్యమని, 'జీవనసమరం' మహాకావ్యం ద్వారా భరద్వాజ హెచ్చరిస్తారు.

'జీవన సమరం' లోని వ్యక్తులు కొందరు, తరతరాలుగా లేమి, చీకట్ల మధ్యనే మసలుతున్నవారు. మరికొందరు ఉన్నత స్థితి నుండి అట్టడుగు స్థితికి జారిపడినవారు. ఆ రొంపిలోంచి, సుడిగుండాలలోంచి, ఏనాటికైనా బయట పడగలమన్న ఆశ రవ్వంత కూడా లేని నికృష్ట నిర్భాగ్య సోదరీసోదరులు. వీరి బతుకులను పైపైన పరిశీలించడం కాదు, లోతులకు వెళ్ళి వారి అంతరాంతరాలను తాకి అక్కడి స్పందనలకు, సంవేదనలకు అక్షర రూపమిచ్చారు భరద్వాజ. సాహిత్యమనేది సామాన్యుల గుండెలకు దగ్గరగా ఉండాలి. ఆ గుండెల చప్పుళ్ళను వినిపించాలి. అలాంటి సాహిత్యం పదికాలాలపాటు బతుకుతుంది, ప్రజలను బతికిస్తుంది. భరద్వాజ అలాంటి సాహితీ సృజన చేశారు.

అతి సామాన్యుల జీవితాలను, వారి వృత్తుల్ని, చిత్తవృత్తుల్ని, ప్రవృత్తుల్ని, పరమ రమణీయంగా చిత్రీకరించి తాదాత్మ్యం చెందారు. జీవన సమరంలోని వస్తువులో, రచనలో, శైలిలో, భాషలో, భావనలో, తాదాత్మ్యంలో, ప్రకల్పనలో, ప్రకంపనలో, పరిశీలనలో, పరిశోధనలో, పరిచయంలో భరద్వాజ జీవించారనిపిస్తుంది.

రామోజీరావు గారి ప్రేరణతో రాసిన జీవన సమరం 'ఈనాడు' తెలుగు వార్తాపత్రికలో 'జీవన సమరం' శీర్షికతో 1978 మే నెల 10వ తేదీ బుధవారం నుండి 1979 ఆగస్టు 23వ తేదీ గురువారం వరకు ధారావాహికంగా ప్రచురితమయింది. రాష్ట్ర, కేంద్ర సాహిత్య అకాడమీల అవార్డులు పొందిన ఈ పుస్తకం అనేక భారతీయ భాషల్లోకి అనువదించబడింది.

రాష్ట్ర, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డులు పొందిన ఈ 'జీవనసమరం' పుస్తకాన్ని సౌజన్యమూర్తి, సాహితీ ప్రియులు, పార్లమెంటు సభ్యులు శ్రీకట్టా పున్నయ్యగారికి అంకితం చేశారు.

పుస్తకం పేరు : **గాలివాన** (కథల సంపుటి)

రచయిత : **పాలగుమ్మి పద్మరాజు**

అవార్డు పొందిన సంవత్సరం : **1985** (మరణానంతరం)

## రచయిత జీవిత విశేషాలు :

పశ్చిమ గోదావరి జిల్లా తిరుపతిపురంలో 1915 లో జూన్ 24 న జన్మించారు. తండ్రి సాంబమూర్తి, తల్లిసీతమ్మ, సాంబమూర్తి బి.ఏ. ఎల్.టి. పట్టభద్రులై ఉపాధ్యాయులుగా పనిచేశారు.

తండ్రి పద్మరాజుగారి బాల్యంలోనే చనిపోవడం చేత ముగ్గురు తమ్ముళ్ళు, తల్లీ కలిసి మాతామహుల ఇంటికి చేరారు. తాతాది కూడా తిరుపతిపురమే. దురదృష్టవశాత్తు తాత ( పెమ్మరాజు భానుమూర్తి) కొంతకాలానికే మరణించారు. ఆ సమయంలో పెదతల్లి ఆసరా దొరికింది. ఆమె భర్త చెంగల్వ చిట్టిపంతులు కాంగ్రెస్వాది . పశ్చిమ గోదావరి జిల్లా హరిజనోద్యమానికి ఆయన ప్రతినిధి. పద్మరాజుగారు ఎస్.ఎస్.ఎల్.సి. వరకు అత్తిలి, కొవ్వూరులలోను, ఇంటర్, బి.ఎస్.సి. లు రాజమండ్రిలోను చదివారు. ఎమ్.ఎస్సి . కి బెనారస్ వెళ్ళారు.

రసాయనశాస్త్రంలో ఎమ్.ఎస్సి . చేశారు. 1939 లో కాకినాడ పి.ఆర్.కాలేజీలో కెమిస్ట్రీ డెమాన్స్ట్రేటర్ గా చేశారు. ఆ ఏడాదే వారికి 'సత్యానందం' గారితో వివాహమైంది. తర్వాత వెస్టుగోదావరి భీమవరం కాలేజీలో 1945 లో రసాయన శాఖాధిపతిగా చేరారు. పద్మరాజుగారికి కాకినాడలో కృష్ణశాస్త్రి, నండూరి సుబ్బారావు, మునిమాణిక్యం నరసింహారావు మొదలైన వాళ్ళతో పరిచయం ఏర్పడింది.

బి.ఎన్.రెడ్డి, సినీదర్శకులు 'రాజీ' గారి ఆలంబనతో పద్మరాజుగారి సినీ జీవితం ప్రారంభమైంది. 'బంగారు పాప' సినిమాకు కథ రాశారు. 1952 లో లెక్చరర్ పోస్టుకు రాజీనామా చేసి మద్రాసు వెళ్ళారు.

వీరికి 1954 లో సీత, 1959 లో వెంకటరత్నం అనే ఇద్దరు కుమార్తెలు పుట్టారు. కుమారులు లేకపోవుటచే తన తమ్ముడు భానుమూర్తి కుమారుని దత్తత చేసుకున్నారు. అతని పేరు కామేశ్వరరావు. ఆలిండియా రేడియో ఢిల్లీవారు నిర్వహించిన వార్షికపోటీల న్యాయ నిర్ణేతలలో ఒకరుగా వెళ్ళిన

పద్మరాజుగారు అక్కడే కన్నుమూశారు. అది 19-2-1983 వ సంవత్సరం, అప్పటికి ఆయన వయస్సు 68 సంవత్సరాలు.

వీరు చామనచాయలో బక్కపలచగా పొడుగ్గా వుండేవారు. నిరాడంబరత, నిండుదనం, నిర్మలత్వం, నెమ్మది ఆయన సిరిసంపదలు. మౌన ముద్రాలంకారులైన పద్మరాజుగారొక కళాతపస్వి. వారి కలం నుండి జాలువారిన వివిధ రచనలు తెలుగు కళామతల్లికి అమూల్యాభరణాలు.

**రచనలు :**

పద్మరాజుగారు 'పా.ప' అనే పేరుతో రచనలు చేయడం ప్రారంభించారు. మొట్టమొదట వారి తాతగారు మరణించినపుడు వారిమీద కవిత చెప్పారు. అప్పటికి వారి వయస్సు 18 సంవత్సరాలు. ఆ విధంగా ప్రారంభమైన వారి రచనా వ్యాసంగం కన్ను మూసేవరకు భిన్న ప్రక్రియల్లో కొనసాగింది. పాఠశాలలో చదివే రోజుల్లో చాగంటి కామేశ్వరరావు గారితో కలిసి 'రాజేశ్వరులు' అని జంటగా ఏర్పడి కవిత్వం రాశారు. 'మృత-అమృత', 'చరమాంకం' వంటి రచనలు ఆనాటి కృష్ణాపత్రికలో అచ్చయ్యాయి. మిత్రుని అకాలమరణం వలన బాధతో చాలా కాలం కవితా వ్యాసంగం చేయలేదు.

కొన్నాళ్ళ తరువాత రచనా వ్యాసంగం ప్రారంభించారు. 'తపస్సు', 'యజ్ఞము' వంటి కవితా ఖండికలు ముట్నూరి కృష్ణారావుగారి కృష్ణాపత్రికలో అచ్చయ్యాయి. బెనారస్లో చదివే రోజుల్లో అతనిలో ఒకమార్పు వచ్చింది. ఛందోబద్ధ కవిత్వం కంటే సరళమైన వచనరచన మంచిదన్న భావంతో కథారచన చేయడం ప్రారంభించారు. ఆ విధంగా 1938లో 'సుబ్బి' కథ కోలవెన్ను రామకోటేశ్వరరావుగారిసంపాదకత్వంలో వెలువడే 'త్రివేణి' పత్రికలో అచ్చయింది. అది ఇంగ్లీషు అనువాదంతోఅచ్చయిందిపత్రికలో.

ఆ తర్వాత బాల్యం, పంతం, పుల్లి, ఒక సంఘటన, పడవ ప్రయాణం లాంటి కథలు 'భారతి'లో అచ్చయ్యాయి. 1949 భారతి రజతోత్సవ సంచికలో 'ఎదురు చూస్తున్న ముహూర్తం'తో గొప్ప కథా రచయితగా ఎదిగారు. అంతకు ముందే 'వానవచ్చిన రాత్రి' 'వాసన లేని పువ్వులు' మొదలైన గొప్ప కథలు రాశారు. 1951లో న్యూయార్క్ హెరాల్డ్ ట్రిబ్యూన్ వారు నిర్వహించిన ప్రపంచ స్థాయి కథల పోటీలో 'గాలివాన' కథకు బహుమతి వచ్చింది. 1985 లో దీనికి కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు కూడా లభించింది.

నా మొట్టమొదటి కథ 'సుబ్బి' అని 'తనను గురించి తాను' అనే వ్యాసంలో పద్మరాజు వారే చెప్పుకున్నారు. సుబ్బికథ తెలుగులో అచ్చవలేదు. ఆ కారణంగా తానే దానిని ఆంగ్లంలోకి అనువదించి 'త్రివేణి' పత్రికకు పంపగా అచ్చయింది. ఆ తర్వాత 'బాల్యం' కథ రాశారు. ఇది భారతిలో అచ్చయింది.

వీరు మనిషిని మనిషిగా సునిశితంగా పరిశీలనచేసి, తన కథల్లో చూపారు. ఈ కథలు ఏవీ ఒక సూత్రానికి పట్టవు. ఆయన కథల్లో అనాథల ఆవేదనలు తప్ప నినాదాలెక్కడా కనిపించవు. కథానికా వాఙ్మయంలో ఎంతోమంది కథకులకు కార్బన్షీట్ లాంటి శిష్యులున్నారు. కాని పద్మరాజుగారి విషయంలో ఆయన ముద్ర ఆయనదే. ఈయన రాసిన కథలు ఎన్ని అంటే ప్రశ్నార్థకమే. పరిశోధించగా 60 కథలు లభిస్తున్నాయి.

**రచనలు :**

**నవలలు:**

1. రామరాజ్యానికి రహదారి
2. రెండో అశోకుని మూడునాళ్ళ పరిపాలన
3. నల్లరేగడి
4. బ్రతికిన కాలేజి
5. చచ్చి సాధించాడు

**నాటికలు :**

1. ప్రియపుత్రుడు
2. వానకారు కథ
3. డాక్టర్ల వృత్తిధర్మం
4. స్వర్గానికి నిచ్చెనలు
5. ఆత్మహరణం

**కథలు :**

1. పడవ ప్రయాణం
2. కుర్రతనమా
3. కూలిజనం
4. వాసన లేని పూవులు
5. ఎదురు చూస్తున్న ముహూర్తం
6. టెలిఫోన్
7. గాలివాన

ఇవేగాక దాదాపు అరవై కథలు రాసి ఉండవచ్చని చెబుతారు.

ఇవేగాక సినీ పరిశ్రమలో కూడా ప్రవేశముంది.

బంగారుపాప, రంగులరాట్నం సినిమాకు కథ, మాటలు సమకూర్చారు.

**'గాలివాన' – అనుశీలన :**

ఈ సంపుటిలో మొత్తం 18 కథలున్నాయి.

1. హెడ్మాస్టరు
2. చేతికి చిక్కిన పిట్ట
3. ఖండసరి చక్కెర కాశీ మజిలీలు
4. ఫలశ్రుతి
5. తీర్థపుటుద్రేకాలు
6. గాలివాన
7. వాసన లేని పువ్వులు
8. టెలిఫోన్
9. కోర్టు పక్షి
10. కరణం కనకయ్య వీలునామా
11. కుర్రతనమా? మానవ స్వభావమా?
12. పరిహారం
13. వెండి సీసా
14. దారి తప్పని బస్సు
15. మాయాజాలం
16. కొలవరాని దూరం
17. ఉద్వేగాలు
18. కూలిజనం

ఈ సంపుటిలో ఉన్న కథలు వేటికవే ప్రత్యేకత, వైవిధ్యంతో కూడిన కథనం, గొప్ప సందేశం సంతరించుకున్నాయి. వీటిల్లో ఒక కథ అయిన 'గాలివాన' పేరునే ఈ సంపుటికి పెట్టడం జరిగింది.

**గాలివాన :** 1951లో న్యూయార్క్ హెరాల్డ్ ట్రిబ్యున్వారు ప్రపంచ స్థాయిలో కథానికల పోటీ ఏర్పాటుచేసి 24 దేశాలలో 24 పత్రికాధిపతులకు ఆయా భాషల్లోని మంచికథలను పంపించమని అడిగారు. మనదేశంలో 'హిందూస్థాన్ టైమ్స్' పత్రికకు ఈ పని అప్పజెప్పారు. దానిని తెలుగు భాషలో ఆంధ్రపత్రిక వారు నిర్వహించారు. ఆ విధంగా 24 దేశాల నుండి 48 కథలను గ్రహించి 'గాలివాన'కు ద్వితీయ బహుమతినిచ్చారు.

**రావుగారు :** ఇందులో రెండే రెండు పాత్రలు. రావుగారు న్యాయవాది. ఉన్నత కుటుంబీకుడు. మంచి వేదాంతి. అతని వేదాంతంలో జీవ బ్రహ్మైకత్వం లేదు. ఏభై ఏళ్ళు నిండిన వాడు. ఎక్కువ కాలం సభలు, సమావేశాలలో కాలక్షేపం చేస్తుంటాడు.

**ముష్టిది :** తండ్రి తాగుబోతు. ఆయన కారణంగానే తల్లి చచ్చిపోయింది. ఈమెకు పెళ్ళి కాలేదు. ఒకనితో స్నేహం కుదిరింది. అతడు నీచుడు, తాగుబోతు. అతని వలన ఇద్దరు పిల్లల్ని కన్నది. తన కుటుంబాన్ని భిక్షాటనతో పోషిస్తుండటమే కాక, భర్తకు తాగుడుకు కొంత డబ్బు ఇవ్వాలి.

రైలులో ప్రయాణిస్తుంటే గాలివాన వస్తుంది. ఒక స్టేషన్లో ఆగినప్పుడు రావుగారు వున్న గదిలోనే ముష్టిది ఉంటుంది. ఆ సమయంలో ముష్టిదాన్ని అనుభవించాడు. తెల్లారగానే ఆమె చనిపోయి ఉంటుంది. రావుగారు తన మార్గాన తాను పోయాడు. ముష్టిదాని వయస్సు సుమారు ముప్పై వుంటాయి. చతుర సంభాషిణి, స్త్రీ సహజమైన కవ్వింపుతో ఆమె ఎంత వారినైనా లొంగదీసి నాలుగుడబ్బులు సంపాదించుకోగలదు. ఏ వృత్తిలో వున్నవారయినా ఆ వృత్తిధర్మాన్ని బట్టి ఎదుటివారిని తమవైపు తిప్పుకోగలగడం సహజం. ఈ కథలో పేరులేని ముష్టిది అందుకు చక్కని నిదర్శనం.

సామాన్యమైనదిగా కనిపించే కథకు లభించిన విదేశీ పురస్కారం సహజంగానే దేశీయ మేధావులలో ఆలోచన రేకెత్తించింది. కొందరు ఈ కథలో ఒ విలక్షణమైన మానసిక ప్రవృత్తి విశ్లేషణ ఉందన్నారు. మరికొంతమంది ఈ కథాకథన పద్ధతి సోమరసెట్మామ్ బాణి అన్నారు. అందులో కొందరు అసలు ఈ కథమీద మామ్ 'రెయిన్' ప్రభావం ఉందన్నారు. అయితే డి. రామలింగంగారు మాత్రం ఆది నుంచీ అంతం దాకా ఏకబిగిని చదివించేటట్టు చేసి, చదివిన తర్వాత ఎంతటి కులాసా మనిషిని అయినా ఒక్క క్షణం వైరాగ్యం పొంది మానవజీవితాన్ని గురించి దీర్ఘంగా ఆలోచింపజేసే కథ 'గాలివాన' అన్నారు.

ఈ కథలో చివరి వరకు పఠితలకు సమయ సమైక్యం, స్థాన సమైక్యం యథోచితంగా సభలో పాటింపబడ్డ అంశం స్పష్టంగా తెలుస్తుంది. వీటికి తోడు ఈ కథ కథానికా లక్షణాలకు లోబడి సరళశైలిలో నడిచి, పాత్రోచిత భాషకు అద్దంపట్టి పాఠకుని మనస్సును ఆకట్టుకుంటుంది. కాని కథ చివరకు దు:ఖాంతమవుతుంది.

ఈ కథలో ఉన్నత వర్గానికి చెందిన రావుగారు, అట్టడుగు వర్గానికి చెందిన ముష్టిదానితో సమానస్థాయికి చేరాడు. అంతస్తులు కృత్రిమాలు, మానవత్వం, ఇంద్రియ చాపల్యం పరస్పర విరోధకాలు కావు అని ఈ కథలో రచయిత స్పష్టం చేశారు.

**వాసన లేని పువ్వులు :** ఇది మరో గొప్పకథ, ఇందులోని నాయకుడు రాజారావు చిత్రమైన మనస్తత్వం గల మనిషి. అతనికి పెళ్ళవుతుంది. భార్య కమల. ఆమె చాలా అందగత్తె. చక్కని శరీరసౌష్టవం గలది. ఆమెనతడు ప్రేమిస్తున్నాననే అనుకుంటున్నాడు. కాని ఆ ప్రేమని ప్రేమగానే వుంచుకో గలుగుతున్నాడు గాని శారిరకంగా దగ్గరకు రాలేకపోతున్నాడు. ఈ సంఘర్షణ వలన అతన్లోంచి కవితావేదం పుట్టుకువచ్చింది. వాసనలేని పువ్వులు అన్న గేయం రాశాడు. అది అందరకూ నచ్చింది. అతన్లో గొప్ప కవి దాగునివున్నాడన్నారు, ప్రోత్సహించారు.

చాలా తక్కువ వ్యవధిలో ఎన్నో గేయాలు రాశాడు. అతనికి కవిగా మంచి పేరు వచ్చింది. కమల తనకు శారీరకంగా జరుగుతున్న అన్యాయానికి తట్టుకోలేక బావిలోపడి చనిపోయింది. అతన్లో సంఘర్షణ. రాజారావు మళ్ళీ పెళ్ళీ చేసుకోలేదు. చేసుకోకపోవటానికి కారణం కేవలం భార్యమీద ప్రేమే అనుకున్నారు అందరూ. కాని అసలు కారణం తనకు తాను అర్థం కాని అసందిగ్ధతే. అలా సృష్టించుకున్న ఒంటరితనంలోంచి అతన్నుండి వెల్లువగా కవిత్వం పుట్టుకు వచ్చింది. రచయిత కేవలం గొప్పగా రాయటమే కాదు. గొప్ప హృదయంతో జీవించగలగాలి అనే సందేశాన్ని అద్భుతంగా అందజేస్తుందీ కథ.

**ఉద్వేగాలు :** ఈ కథలో ఉద్వేగాలంటే నాకు చాలా అహస్యం. ఏమి కారణం లేకపోయినా ఏడవగలగడం ఒక గొప్పతనమేమోగాని సంఘు మర్యాదకీ, నాగరికతకీ తగింది మాత్రం కాదు. పెద్దవాళ్ళెవరయినా కంటనీరు పెట్టుకుని ఏడ్చారంటే నాకు రోల్ అని చెబుతూ శేషి అనే పాత్ర అయిదేళ్ళ వయసులో ఉన్నపుడు ఎంత చిలిపిగా, ఉండేదో, ప్రౌఢగా మారినప్పుడు శేషుగా రూపొంది జీవిత ఘటనలను ఎలా ఎదుర్కొందో,

భర్తపోయాక, వయసొచ్చాక శేషప్పగా మారి జీవితంలో ఎలా ఎదిగిందో ఆయా సన్నివేశాలను దర్పణంలో చూపించినట్లు రమణీయంగా చిత్రిస్తారు రచయిత.

**కూలిజనం :** అట్టడుగు వర్గాల వారికి చెందినది. పనిపాటలు చేసుకుంటున్నప్పుడు వారు మాట్లాడే సహజమైన యాసతో కూడిన భాష. వాళ్లలో వాళ్ళు పరిహాసాలాడుకోవటం, ఆ పరిహాసాల ఫలితంగా అంతలోనే ఉద్రేకాలు, ముసలయ్య తన భార్య అయిన రత్తిని అనుమానించి చావగొట్టడం, మిగతా వారు అతన్ని శాంతింప జేయటానికి ప్రయత్నించటం. ఆ రోజు రోడ్డు తవ్వకాలు పూర్తయ్యాక అందరూ తాగి, ఆ మత్తులో జోగుతూ లొల్లాయి పదాలు పాడటం రాత్రి అందరూ నిద్రలోకి జారుకోగా ముసలయ్య కోపం మరిచి రత్తి దగ్గరకు చేరటం ఈ సన్నివేశాన్ని చాలా హృద్యంగా చిత్రించారు.

**చేతికి చిక్కిన పిట్ట :** ఇది ఎంతో చిలిపితనంతో, గడుసుతనంతో కూడినట్టిది. అందులో నాయకుడు ఓ నేరస్తుడి కోసం వెతుకుతూ, అతను రైల్లో పారిపోతున్నాడని తెలిసి వెంటాడి కూపెలో ఎక్కి ఆ కూపేలో తనను పేరుపెట్టి సంబోధించిన ప్రయాణికుణ్ణి స్నేహితుడిగా భావించడం, వారిద్దరి మధ్యా చతురమైన సంభాషణ, చివరకు అతను తప్పించుకొని పారిపోయాక అతనే నేరస్థుడని తెలుసుకుని తన అసమర్థతను కప్పిపుచ్చుకోవటానికి ఆ తప్పిదాన్ని యింకొకరి మీద రుద్దటానికి ప్రయత్నించటం చాలా చమత్కారంగా చిత్రీకరించబడింది.

పుస్తకం పేరు : **ఇట్లు మీ విధేయుడు** (కథల సంపుటి)

రచయిత : **భమిడిపాటి రామగోపాలం**

అవార్డు పొందిన సంవత్సరం : **1991**

## రచయిత జీవిత విశేషాలు :

1932 ఫిబ్రవరి 6 వ తేదీన విశాఖజిల్లా విజయనగరం తాలూకా పుష్పగిరి గ్రామంలో సాంప్రదాయ వైదిక బ్రాహ్మణ కుటుంబంలో భరాగో జన్మించారు. తల్లిదండ్రులు సూరమ్మ, సూర్యనారాయణ. ఆ వూరిలో వేణుగోపాలస్వామి ఆలయం దైవమైన గోపాల శబ్దానికి, వారి కులదైవమైన రాముని నుండి రామశబ్దాన్ని తీసుకొని రామగోపాలం అని పేరు పెట్టారు. తండ్రి ఉపాధ్యాయులు కావటంవల్ల తమ పిల్లలకు వారే ఇంటివద్ద విద్యాబోధన చేసేవారు. ఆ విధంగా భరాగోతోపాటు మిగిలిన ఇద్దరు కుమారులైన కనకాద్రి సోమయాజులు, మల్లికార్జునరావులకు తామే గురువులుగా ఐదో తరగతి వరకు బోధించారు.

తండ్రి సంస్కృతాంధ్రాల్లో మంచి పండితుడవడంవల్ల భరాగో తండ్రి వద్ద ప్రాచీన వాఙ్మయాన్ని బాగా నేర్చుకున్నారు. భరాగో తాతగారు ( తల్లి యొక్క తండ్రి) సంస్కృతాంధ్రాల్లో మంచి పండితుడు. స్వయంగా రాసిన కవిత్వాన్ని ముద్రించలేకపోయారు. వారి సాహిత్య సంపద వీరి ఇంటికే చేరింది. ఆ విధంగా కూడా ప్రాచీన సాహిత్యాధ్యయనం అలవడింది.

ఆరవ తరగతినుండి రాజుల అలమండ హయ్యర్ ఎలిమెంటరీ స్కూల్లో చదివారు. ఆరు, ఏడు తరగతులు పూర్తి చేశాక, ఎనిమిదవ తరగతి నుండి విజయనగరం మహారాజా హైస్కూల్లోను , కాలేజీ చదువు మహారాజా కాలేజీలో చదివారు. 1951 లో బి.ఏ. పూర్తి చేశారు. ఎం.ఏ. ఇంగ్లీషు చేయాలని ప్రయత్నించి, కారణాంతరాల వల్ల పరీక్ష రాయలేక పోయారు. 1952 లో ఉద్యోగంలో చేరారు. అప్పటికే తెలుగు సాహిత్య పరిచయం వలన తెలుగు ఎం.ఏ. చేయాలని తలచారు. ఆ విధంగా 1971 లో తెలుగు ఎం.ఏ. పూర్తి చేశారు.

భరాగో 23వ ఏట అంటే 1955లో విశాఖజిల్లా శృంగవరపుకోట రంగరాయపురంఅగ్రహారికుల 'సత్యభామ' తో వివాహంజరిగింది. భరాగోకథాప్రపంచంలోఎక్కువకథలుసంసారజీవితసంబంధమైనవేఉన్నాయి.

భరాగో ఉద్యోగంలో మొదటిమెట్టు సర్వేయర్గా 1951 లో చేశారు. ఉద్యోగం కోసం భరాగో అనేక ప్రాంతాలు తిరిగారు. ఆ విధంగా సంపాదించిన అనుభవమే వారి కథా ప్రపంచానికి మేలు చేసింది. సర్వేయర్ ఉద్యోగం ఎక్కువకాలం చేయడానికి ఆయన కిష్టంలేదు. అందుకే తనకిష్టమైన రచనాపరమైన ఉద్యోగం చేయాలనుకున్నారు. ఆ విధంగా సెలవు పెట్టి ఆంధ్రజ్యోతిలో అసిస్టెంట్ ఎడిటర్గా చేరి కొంతకాలం చేశారు.

తర్వాత సర్వే డిపార్టుమెంటులో ప్రమోషన్ రావడం వల్ల విజయనగరంలో మేనేజర్గా చేరారు. 1985లో 'ఉదయభారతి పత్రికకు చీఫ్గా చేరారు. ఆరునెలలు చేసి, మళ్ళీ తమ డిపార్టుమెంటులోనే చేరారు. 1974లో రాష్ట్రప్రభుత్వ సర్వీసు నుంచి విశాఖ పోర్టుకి బదిలీ అయ్యారు. అక్కడున్నప్పుడేపోర్టు ఉద్యోగులకోసమై 'సాగరిక' పత్రిక నడిపారు. అక్కడదాదాపుపదిసంవత్సరాలుచేశారు. 1990లో ఉద్యోగంనుండి రిటైరయ్యారు.

భరాగోకి సంగీతం మీద ఎక్కువ మక్కువ. ఆ విధంగా వారు కష్టపడి పాడే విధానాన్ని అలవాటు చేసుకున్నారు.

1947 లో తను చదివే కాలేజీ మేగజైన్లో రాసిన 'పిట్టకథ' ఆ తరువాత వారి కథా రచన బాగా పరిణతి చెందడానికి ఉపయోగపడింది. బి.ఏ. పూర్తయిన తర్వాత ఉద్యోగం రాక రాజమండ్రిలో ఉన్నప్పుడు, 'కుండపెంకులు' నవల 1951 లో రాశారు. అదే భరాగో తొలినవల. 1951 లో ప్రభుత్వ ఉద్యోగం వచ్చిన తర్వాత 1963 వరకు 'వాహిని' అనే కలం పేరుతో రచనలు చేశారు. 1963 తర్వాత భరాగో పేరుతోనే కథలు రాశారు. 1959 నుంచి 1962 వరకు ప్రపంచ ప్రసిద్ధ కథకులైన ఆల్టస్ హక్స్లీ , సోమర్సెట్మామ్ , ఆస్కార్ వైల్డ్, టాల్స్టాయ్ , గ్రాహం, గ్రీన్, మొపాసా, ఓ హెన్రీ, బెహెూవ్ మొదలైన వారి కథా సంపుటాలు సంగ్రంగా చదివారు. తమ జీవితంలో మొత్తం 160 కథలు, 3 నవలలు, కొన్ని రేడియోనాటికలు రాశారు.

**రచనలు :**

**నవలలు:**

1. కుండపెంకులు – 1951
2. రాజీ – 1981
3. స్పర్శరేఖ – 1983

**కథలు :**

1. వంటొచ్చిన మొనగాడు (కథల సంపుటి) – 1966. దీనిలో మొత్తం 10 కథలున్నాయి.
2. వెన్నెలనీడలు (కథల సంపుటి) – 1977. దీనిలో 9 కథలున్నాయి.
3. సరదా కథలు (కథల సంపుటి) – 1955. దీనిలో మొత్తం 116 కథలున్నాయి.
4. కులాసా కథలు (కథల సంపుటి)
5. కదన కుతూహలం (కథల సంపుటి) – 1984
6. ఇట్లు మీ విధేయుడు (కథల సంపుటి) – 1990

రేడియో నాటకాలు రాశారు. భద్రబాహుడు ప్రాకృతంలో రాసిన 'దశాశ్రుత స్కంధం'లో ఎనిమిదవ ఆశ్వాసమైన 'కల్పసూత్రాన్ని' తెలుగులోనికి అనువాదం చేశారు. వీరి 'ఇట్లు మీ విధేయుడు' కథల సంపుటికి 1991 లో కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు లభించింది.

## 'ఇట్లు మీ విధేయుడు' – అనుశీలన :

> "భరాగో పదహారణాల కథకుడు
> ఆయన తెలుగు కథాసాహితీ స్వర్ణ
> యుగానికి చెందినవాడు"[1]

అన్నారు ఎన్.ఆర్. నంది. హాస్యంతో కూడిన భావనాశక్తితో కొత్త పోకడలతో చెప్పటం, మానవతా విలువలు కలిగి ఉండటం వల్ల వీరి కథలు ప్రత్యేకతను సంతరించుకున్నాయి.

'ఇట్లు మీ విధేయుడు' కథా సంపుటిలో మొత్తం 39 కథలున్నాయి. పాత్రోచితమైన భాషతో సహజ హాస్యధోరణిలో సున్నితంగా కొన్ని సునిశితంగా పరికిస్తూ పలురకాల పాత్రల్ని 'ఇట్లు మీ విధేయుడు'లో సృష్టించారు. అందుకే ఈ సంకలనంలో శ్యామల, సరళ, కమల, మరో శ్యామల, సులోచన మొదలగు రామగోపాలం గారి అద్భుతమైన జాణలతో పరిచయం కోసమైనా వీరి కథలు చదివితీరాలి"[2] అంటారు పురాణం సుబ్రహ్మణ్యశర్మగారు.

'పనికిరాని కథ' లో ప్రధానపాత్ర రామగోపాలం. రామ శబ్దానికి కలబంద అని సమానార్థక పదం ఒకటుంది. ఇది ఒక మొక్క పేరు. దీనితో చేసిన మందును నెరసిన జుట్టు నల్లగా అవడానికి వాడేలోమా, వాస్మోలా మొదలైన ఆయుర్వేదమందుల తయారీకి వాడతారు. చిన్నవయస్సులోనే జుట్టు తెల్లబడితే ఏర్పడే హాస్య

సంఘటనలన్నీ రామగోపాలం గారే వర్ణించారు. దాని చుట్టూ అల్లిన కథ ఇది. ఈ కథకి 'పనికిరాని కథ' అని పేరు పెట్టడంతో పాటు కథానాయకుడికి రామగోపాలం అని పేరుపెట్టడంలో భరోగాగారి చమత్కార దృష్టి గమనించవచ్చు.

'కథలో రచయితే పాత్ర స్వభావాన్ని, మనస్తత్వాన్ని ఊహించుకుని, ఆ ఊహని పాఠకునికి అందించే ప్రయత్నం చేస్తారు భరాగో. 'కఠినశిక్ష' కథలో ఒక నిజాయితీ గల ఉద్యోగి లంచగొండిగా మారటం కథావస్తువు. దాని చుట్టూ అనేక సన్నివేశాల్ని కల్పించారు. వాసుదేవరావు అనే ఉద్యోగి లంచగొండిగా మారటానికి గల పరిస్థితులు వివరించబడ్డాయి. కథ వ్యక్తిగతంగా కనబడినా సమాజాన్ని పట్టిపీడిస్తున్న సమస్య ఇది. దీనికి ఏదో ఒక పరిష్కారాన్ని చూపవలసిన బాధ్యత ప్రభుత్వానిది. దాన్ని వివరంగా కథారూపంలో చెప్పటానికి రామగోపాలం గారి జీవితానుభవం ఒక కారణం అయితే, అంత చక్కని కథ ఏర్పడటానికి ఆయన శిల్ప సామర్థ్యం కారణం.

ప్రముఖ రచయితలంతా తమ కథల కొసమెరుపులతో పేరుపెట్టి సందేశాన్నందిస్తారు. 'ఇట్లు మీ విధేయుడు' అదే కోవకు చెందిన కథ, తాతయ్యకు ఎల్లవేళలా విధేయుడిగా వున్న మనవడు తన జీవితాన్ని తన కనుకూలంగా ఏర్పరచుకోడానికి ఆ విధేయతను వదులుకుంటాడు. 'ఇట్లు మీ విధేయుడు' అనే పదబంధానికి ఒక చరిత్ర ఉంది. మన దేశాన్ని ఆంగ్లేయులు పరిపాలించిన కాలంలో ప్రభుత్వానికి ఎవరు ఏ విన్నపం, అభ్యర్థన చేసుకున్నా చివర 'ఇట్లు మీ విధేయుడు' అని రాయవలసి వచ్చేది. నిజానికి ఎవరికీ ఎవరూ విధేయులు కారు. అసలు సమస్య వచ్చేసరికి విధేయత కంటే వ్యక్తిత్వమే ముఖ్యమనే భావం ఈ కథలోని కొసమెరుపు ద్వారా తెలుస్తుంది.

ఈ కథకీ పేరు తన మిత్రుడు భమిడిపాటి జగన్నాథరావుగారు పెట్టారనీ, ఆ గూఢార్థ ప్రభావం ఆ పేరును తన కథాసంపుటానికే మకుటంగా పెట్టుకొనేటంత వరకు వెళ్ళిందని రామగోపాలంగారు వివరించారు.

హాస్యాన్ని సన్నివేశాలు, సంభాషణలలోనే కాకుండా శీర్షికల్లో కూడా పొందుపరచడం ఈ రచయిత ప్రత్యేకత. 'తడిసిమోపెడు', 'పనికిరాని కథ', 'ఉత్తర కుమార ప్రజ్ఞ' మొదలైనవి ఈ కోవకు చెందినవి.

అందని ద్రాక్షపళ్ళు పుల్లన అనే మానవ నైజానికి నిలువుటద్దం 'క్షణ భంగురం కథ', 'సద్యోగం' అస్తవ్యస్త సమాజానికి దర్పణం.

భరాగో తనకథలో మధ్యతరగతి దాంపత్య జీవితానికి తగినంత ప్రాముఖ్యమిచ్చారు. దంపతుల మధ్య చెలరేగే చిన్నచిన్న కలహాలు, వారి అనుభూతులు, అభిప్రాయాలు అన్నీ తనవిగా చేసుకుని కథలల్లి స్వీయ జీవితానుభవసారాన్ని, పరిశీలనా చాతుర్యాన్ని, తనదైన చమత్కార హృదయంగమ ధోరణిలో పాఠకుల కందించారు. 'మీకూ కథలే ఇష్టం', 'మనో ధర్మం', 'మీ సంబంధం మాకు నచ్చలేదు', 'త్రివర్ణ చిత్రం', 'వెన్నెల నీడ', 'నీ పద్ధతి మార్చుకో', 'శివాయ విష్ణురూపాయ' మొదలైనవన్నీ నిత్య జీవితంలో నుంచి వచ్చిన కథలు, కనుకనే అత్యంత సహజంగా వుంటాయి.

సంభాషణల ద్వారా కథాకథనం చేయటం భరాగో గారి మరో ప్రత్యేకత. సంభాషణలు లేని కథ లేదు. ఆ సంభాషణల్లో హాస్యం, వ్యంగ్యం, చమత్కారం ఈ మూడూ కనిపిస్తాయి. హాస్య సంభాషణల వల్ల కథపైకి తేలికగా కన్పించినా విషయంలో అంతర్లీనంగా ఉన్న పట్టు ఏ మాత్రం దెబ్బ తినదు. 'పై – శ్వానర - భోగం' కథలో.

జిల్లా కలెక్టరుగారి కుక్క మరణిస్తే జిల్లాలోని ప్రభుత్వ ఆఫీసుల సిబ్బంది అంతా, ప్రముఖ వ్యక్తి చనిపోయినంత బాధను ప్రదర్శించారు. దాని దహన సంస్కార కార్యక్రమంలో పాల్గొనడం కోసం తమ విధులను నిర్లక్ష్యం చెయ్యడం దీనిలోని ఇతివృత్తం. కార్యక్రమంలో మునిగిపోయిన కలెక్టరు సంతకం లేక నిలిచిపోయిన ఉద్యోగుల జీతాల బిల్లులు, కాంట్రాక్టర్ల బిల్లుల గూర్చి వ్యంగంగా చెప్పారు భరాగో.

ఈ విధంగా తెలుగు రచయితలలో కుటుంబ జీవనంలోని ఇతి వృత్తాలను మలచి ఎన్నో కథలుగా రాసి విశిష్ట స్థానాన్ని పొందినవారిలో భరాగో ఒకరు.

## పాద సూచికలు

1. పదహారణాల తెలుగు కథల ఖజానా : ఆంధ్రభూమి, 24– 10-1990
2. వెన్నెల నీడ – కథా సంపుటానికి వెనుకమాట

పుస్తకం పేరు : **మధురాంతకం రాజారాం కథలు**

రచయిత : **మధురాంతకం రాజారాం**

అవార్డు పొందిన సంవత్సరం : **1993**

## రచయిత జీవిత విశేషాలు :

తెలుగు కథకుడిగా మధురాంతకం రాజారాం చిరస్మరణీయులు. నిరాడంబరంగా, నిరలంకారంగా, ఇంగ్లీషు పదాలు దొర్లకుండా తెలుగు కథలు అనేకం ఆయన రాశారు. బక్కచిక్కిన రైతుల వ్యధలు, సామాన్య గ్రామీణ ప్రజల జీవితాలు, రాయలసీమ మధ్యతరగతి జీవితాల్లోని మందహాసాన్ని, మంచిచెడులను గురించి అనేక కోణాల్లో రాజారాం తనకథల్లో అద్భుతంగా ఆవిష్కరించారు. ఆయనది **కథాకథనపద్ధతి** అని, కథకోసమే ఆయన పుట్టాడని, తెలుగు కథ చారిత్రక పరిణామ క్రమాన్ని రాజారాం రికార్డు చేశారని, పలువురు సాహితీవేత్తలు, ఆయన సన్నిహితులు అభిప్రాయపడతారు.

రాయలసీమకు చెందిన ఒక సాధారణ గ్రామీణ రచయితగా – రాజారాం తనను తాను పరిచయం చేసుకుంటారు. మధ్యతరగతి ప్రజలలో సహజంగా కనిపించే వారి ఆశలు, పిచ్చిఊహలు, కోపతాపాలు, ఆప్యాయతలు, బాధలు, ఇవన్నీ సుతిమెత్తని మందహాసంతో రాజారాం తన కథలలో చిత్రించారు. రాజారాం కథలు చదువుతుంటే మధ్యతరగతి కుటుంబాలలోని పిచ్చి ప్రవృత్తులు, వారి అమాయకత్వంతో కూడిన అవివేకం చూసి జాలిపడతాం. అలాగే మనసారా నవ్వుకోగల్గుతాం. ఆయన రాసిన ప్రతికథ ఎంతో విలక్షణమైంది. గంభీరమైన సత్యాన్ని, మహోన్నతమైన ఆదర్శాన్ని, చక్కని వ్యక్తిత్వాన్ని ఆయన కథల్లో నిజజీవిత దృశ్యాలుగా చిత్రిస్తారు. మనిషికీ – మనిషికీ మధ్య నేటి తరుణంలో అవసరమైన ఆప్యాయత, సానుభూతి, మానవత్వపు విలువల గురించి ఆయన కథల్లో ప్రస్ఫుటంగా ఒక సలహాగానో, హెచ్చరికగానో సాక్షాత్కరిస్తుంది. అదే ఆయన ఎన్నుకున్న సాహిత్య మార్గం. వారి కథల్లోని సూక్ష్మాంశం.

రాజారాం తన ఐదు దశాబ్దాల సాహితీ రంగంలో సుమారు ఐదువందల కథలు రాసి ఉంటారు. 'పిచ్చి వెంకట్రావు', 'తాను వెలిగించిన దీపాలు', 'జారుడుమెట్లు', 'మరీచిక', 'చీకటిలో చిరుదివ్వెలు', 'రాత్రిలో తేమ' ఇలా పలు కథలలో ఎన్నో పాత్రలు మన కళ్ళ ముందు కదిలాడతాయి. అనేక సన్నివేశాలు, సంక్షోభాలు సంఘర్షణలు, ఆరాటాలు పోరాటాలు ఆయన కథల్లో మన మనస్సులను ఆకట్టుకొంటాయి.

కథలో ఆయన ప్రధాన కథకుడిగా ఆద్యంతం తన కనుసన్నలతో నడిపించడం – ఆయన నవలలోని ప్రత్యేకత. నిరాడంబరంగా, నిండు గోదావరిలా సాగే ఆయన భాష తెలుగు నాట పాఠకులందరికీ సుపరిచితం. 'కొండాపూర్ అనుభవం', 'సిరివాడ – చిన్న ప్రపంచం' వంటి నవలలు, అనువాద గ్రంథాలు రాజారాం రాశారు. మధురాంతకం రాజారాంకు 1968 లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు, 1993 లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు 'మధురాంతకం రాజారాం కథలు' సంపుటానికి లభించాయి.

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం రాజారాంకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆయన రాసిన 'చిన్ని ప్రపంచం సిరివాడ' అనే నవల రష్యాభాషలోకి అనువాదం పొందింది. ఆ భాషలో కూడా ఆ నవలకు అదే పేరు పెట్టడం గమనార్హం. రాజారాం రాసిన కథలు అనేకం తమిళ, కన్నడ, ఆంగ్ల, హిందీ భాషల్లోకి అనువాదమైనాయి. 'జగన్నాటకం', 'మిస్ మనోరమ', 'మాయామహల్' వంటి సాంఘిక నాటకాలు, 'ధర్మదీక్ష' అనే చారిత్రక నాటకాన్ని ఆయన రాశారు.

చిత్తూరు జిల్లాలోని మొగరాల గ్రామంలో 1930 అక్టోబరు అయిదో తేదీన మధురాంతకం రాజారాం జన్మించారు. అయితే ఆ దరిమిలా మామిడిపళ్ళకు ప్రసిద్ధి చెందిన దామల చెరువులో ఆయన స్థిరనివాసం ఏర్పరచుకున్నారు. 20 సంవత్సరాల వయస్సులో రాజారాం రాసిన 'వక్రగతులు' తొలి రచనను ఎమెస్కో వారు ప్రచురించి ప్రోత్సహించారు.

బుచ్చిబాబు అవార్డులు, రామశాస్త్రి అవార్డులు, అప్పాజోస్యుల – విష్ణుభొట్ల ఫౌండేషన్ వారి ప్రతిభా పురస్కారంతో పాటు అనేక పురస్కారాలు ఆయన అందుకున్నారు. 1999 ఏప్రిల్ ఒకటో తేదీన తిరుపతిలో శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన 'కథ సంధ్య' సాహిత్య సమావేశంలో రాజారాం అధ్యక్షోపన్యాసం చేశారు. అదే ఆయన పాల్గొన్న ఆఖరి సాహిత్య కార్యక్రమం. ఆ రోజు అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో స్వల్ప అస్వస్థతతో శాశ్వతంగా కన్నుమూశారు. తెలుగు కథా దీపంగా, కరువు సీమలో కథాహాలికుడిగా, మరపురాని మధరాంతకంగా ప్రముఖ సాహితీవేత్తలచే కీర్తించబడ్డారాయన. మధురాంతకం కథలు ఎంతో మధురం – సుమధురం.

**రచనలు :**

**కథా సంపుటాలు**

1. వర్షించిన మేఘం 2. ప్రాణదాత

3. తాను వెలిగించిన దీపాలు 4. కళ్యాణ కింకిణి

5. కమ్మ తెమ్మెర 6. వక్రగతులు

7. వగ పేటికి 8. వినోద ప్రదర్శనం

9. రేవతి ప్రపంచం

**నవలలు :**

1. కొండాపూర్ – అనుభవం
2. సిరివాడ – చిన్న ప్రపంచం

పై రెండు నవలలు రష్యన్ భాషలోకి తర్జుమా చేయబడినాయి.

కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు పొందిన 'మధురాంతకం రాజారాం కథలు' లో ఉన్న కథలు:

1. సర్కసు డేరా 2. మానవుడి విజయం

3. నమ్మరాని వాడు 4. వ్రతభంగం

5. చేదు నిజం 6. బ్రతుకు బాట

7. ముగ్గురత్తగార్లు 8. ద్వంద్వ సమాసం

9. అప్పల సరసయ్య 10. త్రిశంకుడి స్వర్గం

11. దాగుడు మూతలు 12. వానకోటు

13. అడవిలో ధర్మదేవత 14. గోదారి

15. రైలు ప్రయాణం 16. గాలి పటాలు – గాజు దీపాలు

17. ఎడారి కోయిల 18. బృందావనం

19. రామారావు చతుర్లోకాలు 20. జీవన ప్రహసనం

21. పొద్దు చాలని మనిషి 22. అడిగి వచ్చిన వరం

23. స్పాట్లైట్ 24. అంబ పలుకు – జగదంబ పలుకూ

25. తలుపులు – తాళాలూ 26. సవతి బిడ్డలు

27. గ్రూప్ ఫోటో 28. నోరు లేని జీవుడు

| | |
|---|---|
| 29. పట్నం మామయ్య 30. | వినోద ప్రదర్శనం |
| 31. జాగరూకుడు 32. | నిజానిజాలు |
| 33. వ్యవస్థ 34. | అజ్ఞాత వాసం |
| 35. ఎమర్జెన్సీ 36. | ట్రంపు చీటి |
| 37. కన్నె చెర 38. | కొత్తనీరు |
| 39. స్వస్థానం 40. | కోరిన కోనలో కురవని వాన |

**మధురాంతకం రాజారాం కథలు – అనుశీలన :**

రాయలసీమను వేదికగా చేసుకొని కథారచన చేసిన వారిలోమధురాంతకం రాజారాంగారు ముఖ్యులు. సామాన్యుల జీవిత సమస్యల్నీ, సమకాలీన సమస్యలను ఈయన కథలు రచించారు. వీరి ఏ కథ తీసుకున్నా అలాంటి ఇతివృత్తాలే కనిపిస్తాయి. తన కథా రచన గురించి రాజారాంగారిలా చెప్పారు.

“నేను రాయలసీమకు చెందిన ఒక గ్రామీణ రచయితని. అక్కడి ఊళ్లు, అక్కడి ప్రజలు, వాళ్ళ ఈతిబాధలు, రాగద్వేషాలు, సుఖదు:ఖాలు, యోగ వియోగాలు మొదలైన వాటిని గురించి నా విద్యా వివేకాలు నియమించినంతలో, నా శక్తియుక్తులు అనుమతించినంతలో కథల ద్వారా వ్యక్తపరుస్తూ వచ్చాను. ... .... ... .... ... .... ... .... ... .... ... .... ... .... ... .... ... .... ... .... ... .... ... .... ... .... ... .... ... .... ... .... ... .... ... .... ... .... వస్తువును యిచ్చేది సమాజం. శిల్పాన్ని తెలిపేది సాహిత్యం. ఏ కళకైనా పరమార్థం లోక కల్యాణం, సమాజాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తూ, సాహిత్యాన్ని శ్రద్ధగా అధ్యయనంచేస్తూ సంఘ శ్రేయస్సే ధ్యేయంగా తన ఉనికిని మనికిని సార్థకం చేసుకోవడం కోసం రచయిత రచన చేయాలనీ, నా అభిప్రాయం”[1].

వీరి మాటల్ని పరిశీలిస్తే ప్రతి రచయితా సమాజాన్ని ఆలంబనగా చేసుకొని రచిస్తేనే ఆ వచన నాలుగు కాలాలపాటు మనుగడ సాగిస్తుందనీ, అది నలుగురికి ఉపయోగపడుతుందని తెలుస్తుంది. అందుకే వీరి ఏ కథ గ్రహించినా ఈ మాటలకు అనుగుణంగా ఉంటాయే గాని, దానికి భిన్నంగా ఉండవు. అందుకే వీరి కథా సంపుటానికి 1993లో కేంద్ర సాహిత్య అకాడమీ వారి అవార్డు లభించింది. ఈ సంపుటిలో నలభై కథలున్నాయి. వాటిలో కొన్ని కథల శిల్ప వైవిధ్యాన్ని, వైశిష్ట్యాన్ని సమీక్షించడమైంది.

'త్రిశంకుడి స్వర్గం' ఇద్దరి మధ్య జరిగిన ఒక విచిత్రమైన కథ. ప్రయాణానికై రైలు స్టేషనుకు వచ్చిన శేఖరానికి కామేశం పరిచయమవుతాడు. వాళ్ళు ప్రయాణం చేసినంత సేపూ కామేశం ఏదో ఒకటి వాగుతూనే వున్నాడు. అన్ని విషయాలు తెలుసునన్నట్లు లోకంలోని దేని గురించైనా అనర్గళంగా మాట్లాడగలడు. అందుకే మొదటిసారి పలకరించినపుడు ఇదిగో శేఖరం నిన్నేనయ్యా శేఖరం! ఏవిటాదూకుడు? నేనూ వస్తున్నానుండు.... వెనక నుంచీ ఈ మాటలు వినిపించినప్పుడే అనుకున్నాను. ఈ ప్రయాణం పూర్తయ్యేలోగా తలనొప్పి తప్పదని!"[2] అన్న మాటల్ని బట్టి కామేశం ప్రవర్తన ఎలాంటిదో తెలుస్తుంది. ఇలాంటి అవకాశం లేకుంటే కొత్త వ్యక్తులైనా సరే కల్పించుకొని, పరిచయాలు పెంచుకొని గ్రామం నుంచి అంతర్జాతీయ విషయాల వరకు మాట్లాడగలడు. అది ఒక విధమైన రుగ్మతగా అనిపిస్తుంది ఎదుటివాళ్ళకు. అందుకే కామేశం గురించి శేఖరం-

"చూచారా! ఇదే కామేశంతో వచ్చిన చిక్కు! కొన్ని ఊళ్లకు రాకపోకలు సల్పడం, కొందరు వ్యక్తులతో పరిచయాలు కలిగి ఉండడం, కొన్నికొన్ని సదుపాయాలు అనుభవించడం- ఇలాంటి వాటికి తాను గుత్తగా లైసెన్స్ పుచ్చుకున్నట్లు వ్యవహరిస్తాడు కామేశం"[3] అని చెప్పినవి అక్షరాలా నిజం. సంఘంలో ఇలాంటి వ్యక్తులు తారసపడుతుంటారని, తనకు చాలామంది పరిచయమనీ, అన్ని వ్యవహారాల్ని నడిపించగలనని చెప్పకుంటూ పబ్బం గడుపుకుంటారు. కనుకనే యం.పిగా పోటీచేసి ఓడిపోయిన 'అప్పల్రాజు', 'శ్రీదేవి సిల్క్ హౌస్' నడిపే మురళీధరం, న్యాయవాదియైన 'బాణావరం పైడిరాజు' గురించి అడగకుండానే తానే చెప్పడం వలన తన పరిచయాలేపాటో తెలియజేశాడు.

సమాజంలో కేవలం గొప్ప వ్యక్తుల పేర్లు చెప్పకుని వారికి ఆంతరంగికుడిననీ ఏవేవో కల్లబొల్లి మాటలతో మోసం చేసే వ్యక్తులనేకులుంటారని ఈ కథలోని కామేశం వలన తెలియజేశారు. అలాంటి వారిని ఒక కంటితో కనిపెట్టి మసులుకోకుంటే అనర్థాలు తప్పవనేది తెలియజేయబడింది.

'ద్వంద్వ సమాసం' కథ కులం, మత భేదాలు తెలియని ఇద్దరు చిన్నపిల్లల మధ్య ఎంతో అన్యోన్యత, అభిమానాలుంటే సంపదలే సర్వస్వమని తలచే ఉన్నతుల మదమాత్సర్యాలకు ఇద్దరు పిల్లలు ఎలా దూరమయ్యారో, వారి విద్యావిధానాన్ని తెలియజేశారిందులో, వ్యాకరణపరంగా ద్వంద్వ సమాసమంటే, ఆ సమాసంలోని రెండు పదాలు ప్రాధాన్యత కలిగి ఉంటాయని భావం. అది అన్యోన్యతకు, కలిసి మెలిసి ఉండటానికి ప్రతీక. అలాంటి ప్రతీకను గ్రహించి రచయిత ఈ కథ అల్లారు.

చిన్నపిల్లలు దేవుడితో సమానమంటారు. ఎక్కువ తక్కువలు, కులమతాలు తెలియని వయసది. వారికి తెలిసిందల్లా అభిమానంతో మెలగడం, తామంతా మనుషులమేనన్న సద్భావన కలిగి ఉండడం.

ఆడపిల్లల పాఠశాలలో అమ్మణ్ణి-అనిత ఒకే తరగతిలో, ఒకే బెంచీలో కూర్చుంటారు. అమ్మణ్ణి తోటమాలిగాను, వాచ్మెన్గాను పనిచేసే నరసయ్య కూతురు. అనిత ఆ వూరికే పెద్ద కాంట్రాక్టర్. కోటీశ్వరుడు చంద్రరావు కూతురు. కాబట్టి వారు అలా కూర్చోవడం ఇష్టంలేక అనిత తల్లి రమాబాయి వారిని వేరే కూర్చోపెట్టమంది. టీచర్ వీలుకాదంది. ఫలితంగా నరసయ్యకు మరో స్కూలుకు ట్రాన్స్ఫర్ అయింది. అమ్మణ్ణి అనిత వేరు పడ్డారు. రమాబాయి కోరిక తీరింది.

అమ్మణ్ణికి అనిత అంటే అత్యంతాభిమానం, అమ్మణ్ణి విద్యలో అగ్రస్థానంలో వుంది. అన్ని బహుమతులు అమ్మణ్ణివే. కొంతకాలం కిందట నరసయ్య భార్య రత్నమ్మ చంద్రారావు ఇంట్లో పని చేసేది. అనిత పుట్టిన 3 నెలలకు తల్లి రమాబాయికి పాలులేక, డబ్బాపాలు పట్టేవారు. అవి పడక అనారోగ్యం పాలైంది. అదే సమయంలో రత్నమ్మకు అమ్మణ్ణి పుట్టి ఆరోనెల. అప్పుడు రత్నమ్మ అనితకు కూడా పాలిచ్చి పెంచింది. అమ్మణ్ణిని ఒకవైపు, అనితను ఒకవైపు పెట్టుకొని పాలిచ్చి సొంత పిల్లల్లాగా పెంచింది. ఆ మమకారంతో అనితను చూడాలని రత్నమ్మ కోరిక. దానికి భిన్నంగా వారిద్దరు కలవకూడదని, తన అంతస్తుకే భంగమని తలచింది రమాబాయి.

ఈ విధంగా రత్నమ్మకు ఇద్దరూ ముఖ్యులే ద్వంద్వ సమాసంలో వలె. ఒకరు కన్నపిల్ల, మరొకరు పాలిచ్చి పెంచిన పిల్ల. అందుకే ఇద్దర్నీ హెచ్చు-తగ్గులు లేకుండా చూసుకున్నది. సంపదలు లేకున్నా ఆప్యాయత, అనురాగాలు కలది రత్నమ్మ. కనీస మానవత్వం లేనిది రమాబాయి. ఇద్దరి గుణగణాల్లో చాలా దూరం, రత్నమ్మకు ద్వంద్వ సమాసం వలె ఇద్దరూ ముఖ్యులేనని చూపడానికే ఈ పేరు పెట్టబడింది.

జూదమనే యజ్ఞంలో పడ్డవాడు అధోగతిపాలవుతాడేగాని, సాధారణ మనుగడకు రాలేడని తెలిపేది 'జీవన ప్రహసనం' కథ. మాటలు చెప్పడం కాదు ఆచరించాలి. అలాంటి ఆచరణ లేకుంటే లోకం అవినీతి మాయమవుతుంది. దోపిడీ సర్వదా రాజ్యమేలుతుంది. వ్యసనాల వల్ల జీవితాలు కూలిపోతాయి అనే సత్యాన్ని వెల్లడించేదే ఈ కథ.

వెంకటాద్రి నాయుడు 'బుగ్గ అగ్రహారం' గ్రామంలో ఊరిపెద్ద. అన్నీ మంచిగా జరగాలంటాడు. ఎవరూ నాశనం కాకూడదని మాటలు చెబుతాడు. కాని ఊరి గుడి ఉత్సవాల్లో రకరకాల జాదాలాడే ఏర్పాటు చేసి, వారి వద్ద నుండి కొంత మొత్తంగా డబ్బు వసూలుచేస్తుంటాడు.

ఉత్సవాలకు 'హరినారాయణ శర్మ' గారిని హరికథా కాలక్షేపం కోసం కుదుర్చుకుంటాడు. ఆయన ఆదర్శాలకుకట్టుబడ్డ మనిషి కనుకనేప్రజల్ని నాశనంచేస్తున్న దానిగురించిఆయనఅభిప్రాయమిలావుంది!

"దేశాన్నిపట్టి పీడిస్తున్న అనర్థాలు చాలా ఉన్నాయనుకో! వీటిలో ఈ జూదగోండి మనస్తత్వానికి మొదటి స్థానం యివ్వాలని నా అభిప్రాయం. మానవుడిలో సహజంగా కొన్ని బలహీనత లుండవచ్చు. వాటిని తొలగించి అతణ్ణి ఉత్తమాదర్శాలతో సత్పౌరునిగా తీర్చిదిద్దవలసిన బాధ్యత కుటుంబం, విద్యాలయం, ప్రభుత్వం లాంటి సంస్థలపైన ఉంటుంది. అలాంటిది కంచే చేను మేస్తుంటే మన గోడు మన మెవరికి చెప్పుకోగలం? ఓరి దౌర్భాగ్యుడా! నువ్వు కష్టపడి, చెమటోడ్చి ఎముకలువిరిచి నీతిగా న్యాయంగా జీవితంలో ఉన్నతికి వెళ్ళడం కలలో నిమాట. నీ చేతనైనంతలో నువ్వందుకోసంఏదైనా అడ్డుదోవలుఅన్వేషించుకో"[4]

ఈ మాటల్నిబట్టి పైకి ఒక రకంగా మాటలు చెప్పేవారంతా, చేసేపనులు మరొక రకంగా వుంటాయని, దానికి ప్రభుత్వాల చేయూత ఇతోధికంగా ఉంటుందని, ప్రజలు కూడా అలాంటి అడ్డగోలుగా సంపాదించడానికి మార్గాలు అన్వేషించుకుంటున్నారని తెలుస్తుంది.

హరినారాయణశర్మ ఇలాంటి చేష్టలు ఇష్టంలేకే, ఎవరికి చెప్పక వేకువజామున లేచి వెళ్ళిపోతాడు. ఆయనకు బదులు 'శ్యామసుందర భాగవతారు' చేత హరికథలు చెప్పిస్తారు. ఇతడు వారి కనుకూలమైన మనస్తత్వం కలవాడవడం వల్ల ఎలాంటి ఇబ్బంది లేకుండా జరిగింది.

'తలుపులు-తాళాలూ' కథలో మానవుడు తనకు, తన ఆస్తికి భద్రతగా ఇంటికి తలుపులు, తాళాలూ ఏర్పాటు చేసుకున్నాడు. కాని అవే తన అస్తిత్వాన్ని ప్రశ్నించేదిగా వుంటే, అవి ఉన్నా లేకున్నా ఒకటేనని అర్థం. తలుపులు, తాళం నుంచి రక్షణగా వేరే మార్గాలు ఏర్పాటు చేసుకుంటే ఎన్ని బాధలో ఈ కథలో తెలియజేయబడింది. ఎంత గట్టి తాళాలు, ధర ఎక్కువ తాళాలూ వేసినా భద్రతకు అనుమానమే. అణువునే బద్దలు చేస్తుండగా, విశ్వరహస్యాలనే ఛేదిస్తుండగా ఈ తాళాలు ఒక లెక్కా. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు వుండనే వున్నాయి అని తెలియజేయబడింది.

రంగనాథం ఒక విచిత్రమైన మనిషి. తనకు సమాజంలో వున్న పరిచయాలు, పలుకుబడి చూస్తే ఎడతెరిపి లేకుండా జనాలు ఏదో ఒక పని మీద వస్తుంటారు. డబ్బు ఖర్చుకు వెనుకాడరు. తన మిత్రుడైన శేఖరాన్ని ఎప్పుడూ సాదరంగా ఆదరిస్తాడు. గౌరవిస్తాడు. హోదా పెరిగింది. దానితో పాటే పరిచయాలు కూడా. ఉన్న సంపద అంతంత మాత్రమే. చూసే వారికి ఏ లోటులేని మనిషిగా కనిపిస్తాడు. జన సంచారాన్ని తగ్గించడానికి ఇన్, ఔట్ బోర్డు కూడా పెట్టాడు. చివరికి తాను అనేక చోట్ల అప్పులు చేసి వాళ్ళ నుండి తప్పించుకోడానికి, ఇంట్లో ఉండి కూడా లేడని చెప్పించడం జరిగింది. దీని కోసం తలుపులు బాగా ఉపయోగపడ్డాయి. కాబట్టి తలుపులు, తాళాలు వలన అనేక రకాల ఉపయోగాలలో అప్పుల వాళ్లనుండి రక్షించుకోవడం ఒకటి ఉన్నట్లు వెల్లడించబడింది.

ఈ విధంగా మధురాంతకం రాజారాంగారి కథల్లో ఎక్కువ భాగం రాయలసీమ వాతావరణానికి సంబంధించిన కథలు ఉన్నాయి. అయితే వాటిలో భిన్న ప్రవృత్తులకు ఆలవాలమైన, వాతావరణం కల్గిన కథలు కనిపిస్తాయి. అయితే సాధారణ జనాల స్థితిగతులకే అధిక ప్రాధాన్యమిచ్చిన కథలే ఇందులో చోటుచేసుకున్నాయి. వారి జీవితమంతా పల్లె వాతావరణంలో గడపడం వల్ల వారి జీవితాలు, వారి సాధకబాధకాలు మొదలైనవాటికి అధిక ప్రాధాన్యమిచ్చారు వారి కథల్లో.

## పాదసూచికలు

1. మధురాంతకం రాజారాం కథలు – నివేదన, పుట : iii
2. మధురాంతకం రాజారాం కథలు – నివేదన, పుట : 93
3. మధురాంతకం రాజారాం కథలు – నివేదన, పుట : 93
4. మధురాంతకం రాజారాం కథలు – నివేదన, పుట : 189

పుస్తకం పేరు : **యజ్ఞంతో తొమ్మిది కథలు** (కథల సంపుటి)

రచయిత : **కాళీపట్నం రామారావు**

అవార్డు పొందిన సంవత్సరం : **1995**

## రచయిత జీవిత విశేషాలు :

కాళీపట్నం రామారావుగారు 1924 నవంబరు 9 వ తారీఖున శ్రీకాకుళం జిల్లాలోని 'పాండూరు' గ్రామంలో జన్మించారు. భ్రమరాంబ, పేర్రాజులు వీరి తల్లిదండ్రులు. ఇతని తండ్రి మడిపాక గ్రామకరణం. నాల్గవ తరగతి వరకు మురపాకలోనే చదువుకున్నారు. అప్పుడు సుమతి శతకం, దాశరథి శతకం, నృసింహ శతకం, భక్త చింతామణి శతకం మొదలైనవి వారి పాఠ్యాంశాలు. 5,6 తరగతులు 'చెట్టు పొదిలాం' అనే గ్రామంలోను, సిగడాం బోర్డ్ ఎలిమెంటరీ స్కూల్లోను భట్టివిక్రమార్క, భోజరాజు, తెనాలి రామలింగడు మొదలైన కథలు, వచన భారతం వంటివి చదివారు. దండకాలు, కందార్థ దరువులతో పరిచయం కలిగింది. కట్టు పద్యాల పోటీలో దాకా ఆసక్తి చూపేవారు.

ఆరవ తరగతిలో రామారావుగారు చిల్లర తిరుగుళ్ళకు అలవాటయ్యి బడి ఎగ్గొట్టి పరీక్షలు తప్పారు. రామారావు గారి తండ్రి అతనిని శ్రీకాకుళం పట్టణంలోని చక్రపాణి వెంకట్రావు అనే హయ్యర్ గ్రేడ్ ఉపాధ్యాయుని వద్దకు పంపారు. అక్కడే ఉంటూ, తింటూ తల్లిదండ్రులకు దూరంగా ఉండి ఒంటరితనానికి లోనయ్యారు.

1939లో 10వ తరగతి చదువుతున్నప్పుడు జబ్బుచేసి ఆరు నెలలపాటు మంచం పట్టారు. 1940లో పదవ తరగతి పాసయ్యారు. 1940-41లో అనారోగ్యం వల్ల డాక్టరు సలహాపై అతని స్వగృహంలోనే ఉన్నారు. ఆ సంవత్సరమే అతని జీవితంలో అత్యంత ప్రాధాన్యత గల సంవత్సరం. వారి ఊరిలోని రామకృష్ణ గ్రంథాలయంలోని ఆంధ్రపత్రిక ఉగాది సంచికలూ, భారతులూ, కలెక్టివ్ నవలలూ, నాటకాలు, మనుచరిత్ర, వసుచరిత్ర వంటి ప్రబంధాలూ, తిరుపతి వేంకటకవుల గ్రంథాలూ, సాక్షి ఉపన్యాసాలూ, వేయిపడగలు, వడ్లగింజలు మొదలైన రచనలు రచించారు. అప్పుడే మొట్టమొదటిసారిగా రాసే ప్రయత్నాలు చేసారు. 14 సంవత్సరాలు ఉన్నప్పుడు ఒక కథ, రెండు పద్యాలు రాసారు. కాని అవి అలభ్యాలు.

1941-42లో ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్ష పాసయ్యారు. 1942 వేసవిలో స్వగ్రామంలో ఉంటూ వేదాంత గ్రంథాలు, గాంధీ రచనలు 'బ్రహ్మచర్యము', 'ఆత్మకథ' చదివారు. అప్పుడు సత్యమంటే ఏమిటి? వంటి చింతనలకు లోనయ్యారు. సత్యమంటే దైవమని భావించారు. సత్యాన్ని తెలుసుకోవడం కోసం ఇల్లువిడిచి వెళ్ళారు. కాని రెండు రోజులలోనే తిరిగి వచ్చేశారు. ఇటువంటి సమయంలో ఆయనకు చిత్రకళపై ఆసక్తి కలిగింది. బొమ్మలు వేశారు. దాదాపు 1950 వరకు బొమ్మలు వేసారు. టైపు నేర్చుకోవాలన్న కోరికతో విజయనగరం వెళ్ళి అక్కడ పిల్లలకు పాఠాలు చెప్తూ, అక్కడ ఉన్న పబ్లిక్ లైబ్రరీలో పుస్తకాలు చదవడం, పార్కులో కథలు వినడం ఆయనకు మరుపురాని విషయాలు.

1943లో రామారావుగారి పెద్దచెల్లెలు పెళ్ళి అయిన తరువాత విశాఖపట్నం వెళ్తే రామారావుగారు వెళ్ళి టైపు నేర్చుకోడానికి ప్రయత్నించారు. అక్కడ కూడా రీడింగ్ రూంకి వెళ్ళి పుస్తకాలు చదివేవారు. ఠాగూర్, శరత్, గోపీచంద్, చలం, విశ్వనాథ, శ్రీపాద, కొడవటిగంటి, జి.వి. కృష్ణారావు మొదలైనవారు ఇతని అభిమాన రచయితలు.

1943లో రామారావుగారి మొట్టమొదటి రచన 'ప్లాటుఫారమో?' తరువాత విశాఖ రచయితల సంఘంవారు 'వధ' అనే కథను 'విశాఖ' పత్రికలో ప్రచురించారు. 'కాళీపట్నపు' అనే వారి యింటిపేరుతో ఆయన కథలు వెలువడేవి. తరువాత సంపాదకులు 'కాళీపట్నం' అనే పేరుని వాడారు. రామారావుగారి పేరులో 'కాళీపట్నం' స్థిరపడి 'కాళీపట్నం రామారావు' గా ప్రసిద్ధులైనారు.

రామారావుగారు అనేక ఉద్యోగాలు చేశారు. డిస్ట్రిక్ట్ కోర్టులో కాపీ సెక్షన్లో రీడర్గా చేరారు. తరువాత కోటపురట్ల రిసీవర్స్ ఆఫీసులో టైపిస్టుగా చేరారు. 1944 లో రేషనింగ్ ఆఫీసులో ఎంక్వయిరీ ఆఫీసరుగా చేరారు. పత్రికలలో ఉద్యోగం సంపాదించాలన్న ఆశతో మద్రాసుకు వెళ్ళారు. అక్కడే శ్రీశ్రీగారిని కలిశారు. ఏ ఉద్యోగం దొరకక మద్రాసు వీధుల్లో అల్లాడుతూ ఉండగా ఒక 'గుంటూరు సజ్జనుడు' అతనికి సహాయం చేసి గుంటూరుకు తిరిగి పంపారు. ఆపదల్లో తనను ఆదుకున్న ఆ వ్యక్తిపేరు గుర్తు లేనందుకు సిగ్గుపడుతూ, 'రాగమయి' అనే పెద్ద కథను అతనికి అంకితం ఇచ్చారు. 'రాగమయి' తప్ప మరి ఏ రచనను ఎవ్వరికి రామారావుగారు అంకితం ఇవ్వలేదు.

1942 నుంచి సత్యాన్వేషణ ప్రయత్నంలో సత్యాన్ని తెలుసుకోలేక పోయానని, విపరీతమయిన అశాంతితో ఆత్మహత్య చేసుకోడానికి ప్రయత్నించారు. ఆ ప్రయత్నం విఫలమయింది. ఈ ప్రయత్నం ఎంత

భయంకరమైనదో తెలిసికొని తన కథల్లో పాత్రలకి ఆత్మహత్య పరిష్కారాలు యివ్వరాదని, ఒకవేళ దాన్ని చిత్రించవలసివస్తే ఆకర్షణీయంగా కాక భయమూ, అసహ్యమూ కలిగేలా రాయాలని ప్రయత్నించారు.

విశాఖపట్నంలో ఇంజనీరింగ్ స్టోర్స్ డిపోలో పనిచేస్తున్నప్పుడు 1946 లో రామారావుగారికి సీతామహాలక్ష్మితో వివాహం జరిగింది. తరువాత తన సాహిత్యాసక్తికి ఉపాధ్యాయ వృత్తి సానుకూలంగా ఉంటుదన్న ఆశతో సెకండరీ గ్రేడ్ టీచర్ ట్రైనింగ్లో చేరారు. 1948 నుంచి 1979 పదవీ విరమణ చేసేవరకు సెయింట్ ఆంథోని స్కూలులో పనిచేశారు.

ఉపాధ్యాయుడుగా చేరాక 1956 వరకు అప్పుడప్పుడు కథలు రాసినా, 1956 నుంచి 1963 వరకు రచనకు విశ్రాంతి ఇచ్చారు. 1964లో 'తీర్పు' కథ వెలువడ్డాక 1972లో 'కుట్ర' వచ్చేవరకు అన్ని రచనలు రాశిలోనే గాక, వాసిలోనూ గొప్పవే. కాని ఆ తర్వాత మళ్ళీ ఆయన కలం స్తంభించిపోయింది.

ప్రస్తుతం కాళీపట్నం రామారావుగారు శ్రీకాకుళంలో 'కథానిలయం' స్థాపించి, తెలుగు కథలన్నీ శక్తివంచన లేకుండా సేకరించారు. ఇంకా సేకరిస్తూనే ఉన్నారు. ఆంధ్రదేశంలోనేగాక, భారతదేశంలోనే ఒక భాషకు సంబంధించిన కథల్ని ఒకేచోట చేర్చి, గ్రంథాలయం ఏర్పాటు చేయడం జరగలేదు. ఇదొక అద్భుతమైన కార్యక్రమం. సాహిత్య పిపాసవున్న ప్రతి ఒక్కరు ఈ విధమైన సాహిత్య సేవచేస్తే భాషా గ్రంథాలకు కొరత వుండదు. దీనివలన కాళీపట్నంవారు లేకున్నా భవిష్యత్తరాలకు కథానిలయం తెలుగువారికి అపూర్వకానుకగా మిగిలిపోతుంది.

**అవార్డులు :**

1. 'యజ్ఞంతో తొమ్మిది కథలు' పుస్తకానికి 1995 లో కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు.
2. 'జనపీఠ' అవార్డు 9-11-1966.
3. 'హంస' ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక మండలివారి అవార్డు 1999.

**రచనలు:**

**కథలు :**

1. కార్డు కథ – 1944 2. నిరవాకాలు – 1948

3. జయప్రద జీవితం – 1948 4. జననిష్టురులు – 1949

5. పెంపకపు మమకారం – 1949 6. రాగమయి – 1950

7. అభిమానాలు – 1952 8. పలాయితుడు – 1953

9. సేనాపతి వీరన్న – 1953 10. అభిశప్తులు – 1954

11. అశిక్ష – అవిద్య – 1955 12. కీర్తికాముడు – 1962

13. తీర్పు – 1962 14. ఇల్లు – 1964

15. వధ – 1965 16. యజ్ఞం – 1966

17. మహదాశీర్వాదం – 1967 18. వీరుడు – మహావీరుడు – 1968

19. ఆదివారం – 1968 20. హింస – 1968

21. నో రూం – 1968 22. స్నేహం – 1969

23. ఆర్తి – 1969 24. భయం – 1970

25. శాంతి – 1971 26. చావు – 1971

27. జీవధార – 1971 28. కుట్ర - 1972

**గ్రంథాలు :**

1. యజ్ఞం (యజ్ఞం, తీర్పు, ఆర్తి) 1974, 1978
2. జీవధార (జీవధార, భయం, నో రూం, హింస, మహదాశీర్వాదం, స్నేహం) 1974
3. రాగమయి (నవల) 1957, 1974
4. కుట్ర - 1977
5. కాళీపట్నం రామారావు కథలు (శాంతి, వీరుడు – మహావీరుడు, చావు) 1972, 1979.

## 'యజ్ఞంతో తొమ్మిది కథలు' – అనుశీలన

కాళీపట్నం రామారావుగారి 'యజ్ఞంతో తొమ్మిదికథలు' పుస్తకానికి 1995 లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వచ్చింది. ఇందులో మొత్తం తొమ్మిది కథలున్నాయి. అవి యజ్ఞం, భయం, కుట్ర, శాంతి, హింస, నో రూం, ఆర్తి, చావు, జీవధార.

తెలుగు సాహిత్యంలో కథలు, నవలలు లెక్కకు మిక్కిలి వెలువడ్డాయి. ఇంకా వెలువడుతున్నాయి. అందులో అట్టడుగు ప్రజల జీవితాల్ని స్పృశించి, వాళ్ళ అనుభూతుల్ని ఆఘ్రాణించి,

వాటికి అక్షర రూపం ఇచ్చిన వారు చాలా తక్కువ మంది వున్నారు. అలాంటి వాళ్ళ బతుకుల్ని నిజాయితీగా, నిశితంగా పరిశీలించి వాటి లోతుల్ని వెతికిన ఘనత కాళీపట్నం వారికే దక్కుతుంది.

**యజ్ఞం :** అవిద్య, అజ్ఞానం, అనారోగ్యం మధ్య బతుకీడుస్తున్న 'సుందరపాలెం' గ్రామంలోని గ్రామ జీవితం పైన, వివిధ, వర్గాల పైన వాటి ప్రభావానికి, పేదరైతాంగం యొక్క సమస్యలకు అద్దుపట్టిన కథ యజ్ఞం.

పాత పెత్తందారీ పద్ధతులు పనికిరావని తెలుసుకోలేని భూస్వాముల బిడ్డలు ------ నాయుడు, అన్నమయ్య. జరుగుబాటు వున్న కుటుంబం కాబట్టి మగ్గాల పనిపోయినా రైసుమిల్లు పెట్టుకుని బలపడ్డవాడు సూర్యంబాబు. వాళ్ళు పాలకవర్గ ప్రతినిధులు, వ్యాపారంలో దెబ్బతిన్న గోపన్న వాళ్ళ అండన వున్నవాడు.

మరోవైపు అప్పల్రాముడు అతని కుటుంబం. అతని లాగే దెబ్బతిన్న చిన్నరైతులు జోగప్పడు లాంటివాళ్ళు.

శ్రీరాములు నాయుడు సూర్యంబాబు, లక్షుంనాయుడు దగ్గర విరాళాలు తీసుకుని పేదల దగ్గర శ్రమదానం సాధించి ఆవూరిలో అభివృద్ధి కార్యక్రమాలు సాగించాడు. ఆయన పెట్టిన పాఠశాల కాలే కడుపుల పేద పిల్లలకు నిరుపయోగమైనాయి. అతను రోడ్లు వేయిస్తే, గోడౌన్లు, నూతులు, కట్టిస్తే, కూలిజనానికి కొన్నాళ్ళు కూడు దొరికింది. ఆ తర్వాత లారీలు, బస్సులు, పంపింగ్ మెషీన్లు, రైసుమిల్లు లొస్తే కలిగినోళ్ళకు మరింత కలిసొచ్చింది. బాడుగ బళ్ళవాళ్ళు, ------ తోలేవాళ్ళకు, ధాన్యం దంచేవాళ్ళకు జీవనాధారాలు పోయాయి. గాంధీయిజానికి ప్రతీకగా శ్రీరాములు నాయుడు తీర్చబడ్డాడు.

ఈ విధంగా రచయిత కథలో గాంధీయిజం ఆచరణలో ఉన్నత వర్గాల ప్రయోజనాల్ని ------ తీర్చిందే తప్ప పేదప్రజలకు ఒరిగిందేమీ లేదు, ఒరిగేది ఏదీ లేదని చెప్పాడు. నిజమైన దేశాభివృద్ధి అట్టడుగు వర్గాలకు, అధిక సంఖ్యాకులకు ప్రయోజనం చేకూర్చేది కఠినమైన సమస్య అయిన భూమి సమస్య పరిష్కరింపబడిననాడు.

చుట్టం చూపుగా వచ్చిన ఎర్రయ్యకి అతని కొడుకులతో జరిగిన సంభాషణలో ఎర్రయ్య మాట్లాడే మాటలు పరిశీలకులకు అమితాశ్చర్యం కలిగిస్తాయి. కారణం అతడు మాట్లాడిన మాటలను బట్టి అతడికి

అక్షర జ్ఞానం కూడా లేదు. జీవిత సత్యాల్ని తెలుసుకునేందుకు చదువులు అవసరం లేదు. అతడు రోజూ చూస్తున్న సత్యం చెప్పాడు. కనుక చదువు లేకపోయినా ఇలాంటి మాటలు మాట్లాడవచ్చు.

శ్రీరాములు నాయుడు పాత్రకు మరొక గొప్పతనం న్యాయమంటప నిర్మాణం వలన వచ్చింది. ఆ వూరి జనం న్యాయం కోసం బయటికి పోకూడదనీ, ఈ మంటపంలో న్యాయం దొరక్క బైటకి పోతే మంటపాన్ని కూలగొట్టేయ్యాలనీ, వూళ్ళో జనంతో శపథం చేయిస్తాడు శ్రీరాములునాయుడు. గ్రామీణ ప్రజల ఆచారాలకు సంబంధించిందిది. తెలంగాణాలో ఇలాంటివి ఇప్పటికీ వున్నాయి. కులపెద్దని కాదని ఎవరైనా వేరే దగ్గరికి పంచాయితీ పరిష్కరించమని వెళ్లితే అతన్ని కులంలోంచి బహిష్కరిస్తారు. దీనివలన మనం ముఖ్యంగా గమనించాల్సింది, దేశంలో ఇంకా ఫ్యూడల్ సంస్కృతి బలంగా వుందని, కాబట్టి గ్రామీణ వాతావరణంలో ఆచార వ్యవహారాలు దానికి తగ్గట్టుగా వుంటున్నాయి.

కథ చివర శ్రీరాములు నాయుడు, అప్పల్రాముడికి శత్రుపక్షంవాడని నిరూపించే కీలక సన్నివేశం కూర్చబడింది. వీరిద్దరు పేద – మధ్య వర్గానికి చెందినవారు. అప్పల్రాముని కుటుంబంలో ఎవరూ వ్యాపారులు కారు. శ్రామికులు, పనిదొరికితే చెయ్యడం, లేకపోతే పస్తులుండటం వాళ్ళు చేయగలిగింది. తగువుకు కారణమైన 'అప్ప' పుట్టినప్పుడు గోపన్న షావుకారు. మధ్యదళారి, అప్పల్రాముడు శ్రమించి బతికే సన్నకారురైతు సీతారాముడు తన కొడుకును నరికేసి, గోనె సంచిలో వేసుకుని తెచ్చినాడు.

ముద్దాయి నేరాన్ని రుజువు చెయ్యడానికి అబద్ధపు సాక్ష్యాన్ని కల్పించడం చిన్నతప్ప అవుతుంది. పెద్దమనుషుల తీర్పును వ్యతిరేకించి, తన భూమిని ఎవరూ ఆక్రమించకుండా సీతారాముడు పోరాటం లేవదీయవలసింది అనడం, ఈ కథా పరిధికి మించిన అంశంగా కనిపిస్తుంది.

'యజ్ఞం' కథలో వున్న అసహజత్వమంతా అనుభవం పాత్రలదీ, ఆ అనుభవ విశ్లేషణ కేవలం రచయితది కావడం. వాళ్ళ అనుభవాన్ని, వాళ్ళు విశ్లేషించుకునే స్థాయి దాకా పాత్రల్ని పెంచలేకపోవడం, అంటే ప్రక్రియాపరంగా 'యజ్ఞం'కథను నవలగా మలచుకోవలసిన అవసరముంది. అప్పుడు రచయిత ప్రాముఖ్యం తగ్గి, పాత్రల ప్రాధాన్యత పెరిగి సహజ పరిణామంగా వికసించేది.

భూస్వామ్య వ్యవస్థ నుంచీ పెట్టుబడిదారీ నాగరికతకు మార్పు చెందుతున్న సమాజాన్ని, ఈ కథకు 'అప్పతగవు' అనే చిన్న ముక్కలో మిగతా సువిశాల భాగాన్ని గురించి విశాలంగా చూపడం జరిగింది. ఆనాడే కాదు, ఈనాడు కూడా సమాజంలో 'యజ్ఞం' కథా ఫలితం కనిపిస్తుందనడంలో అసత్యం లేదు.

**ఆర్తి:** పైడయ్య పట్నంలో కళాసీ, వయస్సు పాతికేళ్ళు. తల్లి అత్తల మధ్య గొడవ, పంతాలు – పట్టింపులు. దానితో కోడల్ని పుట్టింటి నుంచి తీసుకురానంది తల్లి బంగారి. కాని కొన్ని కండీషన్లు పెట్టింది. రెండేళ్ళో మూడేళ్ళో తన మనసుకు నచ్చి, తను ఒప్పుకునే దాక పుట్టింటి గడప తొక్కనని మాటియ్యాలి కోడలు. కోడలు సన్నెమ్మ. ఆమె తల్లి ఎర్రెమ్మ వచ్చి తన వల్ల పొరపాటయిందని లెంపలేసుకోవాలి. తగువంతా ఎక్కడొచ్చిందంటే ఎర్రెమ్మ కూతుర్ని పండక్కి తీసుకుపోవడం దగ్గర.

అట్టడుగు వర్గాల్లో ఆప్యాయతలను, అనురాగాలను పట్టి యిచ్చిన సంఘటనలున్నాయి. కూతురు బతుకుకోసం, ఎర్రెమ్మ భరిస్తున్న అవమానాలు, హింసలు, నిరాదరణలూ, కోసం పెట్టుకున్న తగువులూ, పోట్లాటాలూ, తిట్టినతిట్లూ, వాదించిన వాదనలు – రచయిత ఎర్రమ్మ పాత్ర పోషణలో తీసుకున్న శ్రద్ధ అనితర సాధ్యమయినది.

పేదరికానికి ప్రేమ, పెళ్ళి, సంసారజీవనం, ఆనందం, సుఖం మొదలైనవన్నీ కరువవుతాయి. అలాంటి బతుకు బానిస బతుకు.

సన్నెమ్మని ఒక పనిముట్టుగా వాడుకోటానికి తల్లి ఎర్రెమ్మా, అత్త బంగారీ ఘర్షణపడ్డారు. కూలీ సంపాదించే జంతువును చూసే మాదిరిగా చూపే వ్యవస్థ మనది. మాలపేటేలు మొదట ఎలా వున్నాయో, ఇప్పుడు అలాగే వున్నాయి. బలులూ, హత్యలూ, హింసలూ మాలలపైన ఎక్కువైనాయే కాని తగ్గినట్లు కన్పించలేదు.

భూస్వామ్య వ్యవస్థకు మూలస్థంభాలైన ఆసిర్నాయుడులాంటి వారి నియంతృత్వపు అధికారాలు ఎంత బలంగా సంఘంలో వున్నాయో ఈ కథ ద్వారా తెలుస్తుంది. మాలపేట ప్రజలు పండుగలు మాని, పస్తులతో తీర్పుకోసం అసిర్నాయుడు ఇంటిముందు పడిగాపులు పడ్డారు. ఇది మనదేశంలోని ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్యం, ప్రాథమిక హక్కుల స్వరూపం.

కథలో ఆది నుంచి అంతం వరకు శైలి అనే వేగంతో, ఒకే బరువుతో, ఒకే ధ్వనితో సాగింది. శైలిలోగాని, కథనంలోగాని, మాండలిక యాసలోగాని, పరిశీలనలోగాని, స్పష్టతలోగాని యజ్ఞం కథ కంటె పరిణతి పొందిన కథ ఇది.

**భయం:** భయం అనేది జంతువుల ప్రాథమిక సహజాతుల్లో ఒకటి. ఆహార నిద్రా మైధునాలు వాటి శారీరక అవసరాలైతే, భయం తనను రక్షించుకోడానికి ఏర్పాటు చేసుకున్నది. భయం తక్కువ ప్రమాదాల్ని

పెద్దవిగా అంచనావేసి, కాపాడుకునేటట్లు చేస్తుంది. వాళ్ళని మానసికంగా చచ్చుబడిపోయేటట్లు చేసి భౌతికంగా బలహీనుల్ని చేస్తుంది. అంతేగాక అది ఒకళ్ళ నుంచి ఒకళ్ళకి అంటురోగంగా వ్యాపించి, నిస్పృహని పెంచి సామాజిక క్రియాశీలతని దెబ్బతీస్తుంది.

కాళీపట్నం రామారావు ఈ కథని భయం యొక్క భయంకరమైన రూపాన్ని పాఠకులకు తెలియజేసేందుకు రచించారు. దీనిలో పైకి కనిపించేటట్లు ఇది పాములపై పగబట్టిన సత్తెయ్య కథ మాత్రమే కాదు. పాములు సామాజిక దురన్యాయానికి ప్రతీకలు. వాటిని ఎదిరించడమే  సత్తెయ్య ధ్యేయం. వాటి బారిన పడి అతని తండ్రి బలైపోవడం అతనిలో ఒక సమూలమైన మార్పుని తీసుకుని వస్తుంది.

కోళ్ళు పాములతో పోరాడి వాటిని చంపడం చూసిన సత్తెయ్య ఆ పోరాటం తనదిగా చేసుకున్నాడు. అతనికి పావుల రావులయ్యలాంటి వాళ్ళు వ్యాపింపజేసే మూఢనమ్మకాల మీద నమ్మకం పోయింది. మూలాకారణాల జోలికి పోకుండా, పైపై కారణాల మీద దృష్టి నిలపడం సరైందికాదని అతని చుట్టూ ఉండే వాళ్ళకి తెలియజెప్పేవాడు అలాగే, తాము నిక్షేపంగా వుండి తమ కష్టాలను ఇతరుల ద్వారా తొలగించుకోడానికి ప్రయత్నించే మధ్యతరగతి మనస్తత్వాన్ని అతను అసహ్యించుకున్నాడు ఈరకమైన చైతన్యాన్ని తనలో పెంపొందించుకొని వ్యక్తి చైతన్యం సామాజికచైతన్యానికి దారి తీయడానికి దోహదంచేశాడు.

భయాన్ని పోగొట్టుకోడానికి కాకుండా, లోకమంతా తనది అనుకోవడంలో సత్తెయ్య చైతన్యం ఇమిడి వుంది. అతని వదిన ''నువ్వేపైనా అయితే యీల్ల గతేటౌద్ది?'' అని ప్రశ్నించి ''అలాగే వెళ్లి అగ్గిలో దూకు'' అని కోపంగా మాట్లాడినప్పుడు, అతనిచ్చిన సమాధానం, సౌమ్యంగా ఆలోచనా స్ఫోరకంగా వుంది. ఈ సమాధానం ఈ కథకి ఆయువు పట్టులాంటిది.

''సావుకి బయపణ్ణోడు ఒక్కడే పాఁవుకి బయపడ్డు... .... .... నీపైనా, పాపైనా, సాపైనా నాకొక్కటే! అదెప్పడో కాటేస్తాదో, యెయ్యదో, దాని బయ్యం మనిసిని తినేస్తుంటది పురుగునాగ. ఎదురుతిరిగితే, యేటీ సేయదు. ఎదురు తిరిగితే, నాసెయ్యేపైని, అప్పడు సావూ పాఁవూ కూడా మీవల్లా సన్నమై-పోతాయి - నీముందు'' ఈ రకమైన దృక్పథం వున్నవాడు కాబట్టే అతడు చావుతో కూడా చివరి వరకూ పోరాటం చేస్తాడు.

ఈ విధంగా 'యజ్ఞంతో తొమ్మిది కథలు' గ్రంథంలోని మిగిలిన కథల్లో కూడా వర్గచైతన్యం, వర్గ సంఘర్షణ కళాత్మకంగా చిత్రించి మన గ్రామాలలోను, పట్నాలలోను తొలిదశలో వున్న విప్లవ పరిణామక్రమాన్ని సూచించడం మూలంగా వాస్తవికత మాత్రమే కాకుండా, సోషలిస్టు వాస్తవికత కూడా కనిపిస్తూందని చెప్పవచ్చు. రామారావుగారు తన రచనలన్నింటినీ ఉత్కృష్టమైన ఆశయంతో కళాత్మకంగా సాగించి కృతకృత్యులయ్యారు.

పుస్తకం పేరు : **కేతు విశ్వనాథ రెడ్డి కథలు**

రచయిత : **కేతు విశ్వనాథరెడ్డి**

అవార్డు పొందిన సంవత్సరం : **1996**

## రచయిత జీవిత విశేషాలు :

కేతు విశ్వనాథరెడ్డిగారు 1934 జులై 1 వ తేదీన కడపజిల్లా కమలాపురం తాలూకాలో ఉన్న రంగశాయిపురంలో జన్మించారు. వీరి కుటుంబం ఒక విధంగా సంపన్నరైతు కుటుంబం. వ్యాపార కుటుంబం కూడా. వీరిది పెద్ద సమష్టి కుటుంబం. ఇతను కొంతకాలం తల్లిదండ్రుల దగ్గర, తరువాత మేనమామగారి ఊరిలో, తరువాత వారి తాతగారి ఊరిలో ఉండి తన విద్యాభ్యాసాన్ని చేశారు. వారి ఇంట్లో దళితుల విషయంలో ఏనాడు కులమత తత్వాన్ని చూడలేదు. కేతుగారి తాత భార్య చనిపోయిన తరువాత ఒక బాల వితంతువును పెళ్ళి చేసుకున్నారు. రెండో తాత రాజకీయాల్లో పాల్గొని జైలుకు వెళ్ళారు. వీళ్ల, రాజకీయ ప్రభావం, వ్యక్తిత్వాల ప్రభావం ఇతనిని దాదాపు 1957 వరకు ప్రభావితం చేశాయి.

1959 – 61 మధ్య తిరుపతిలో ఎం.ఏ. చదివారు. పాఠ్య పుస్తకాలంటే ఇతర సాహిత్య గ్రంథాలపట్ల బలమైన ఆకర్షణ కలిగించినవారు వజీర్రెహమన్ . 'తెలుగు స్వతంత్ర'లో వ్యాసాలు రాస్తున్న నల్లపాటి రామన్ననాయుడు రెడ్డిగారిలో రచనపట్ల నిద్రాణంగా వున్న ఆర్తిని వెలిగించాడు. రెహమాన్ కవిత్వం అతన్ని ఎంతో ఆకర్షించేది. కవిత్వం ఎంత చదివినా, కథలూ, నవలలే అతన్ని ఆకట్టుకునేవి. కేతుగారు 'తెలుగు స్వతంత్ర'లోను 'సవ్యసాచి' లోను వ్యాసాలు రాశారు. 'సవ్యసాచి'లో అచ్చయిన వ్యాసాన్ని సంపాదకుడు రాచమల్లు రామచంద్రారెడ్డిగారు చదివి ఇతడు పనికివస్తాడు అని అన్నారట. రామప్పనాయుడు, కేతుగారు అప్పటి సాహిత్యాన్ని గురించి తీవ్రంగా చర్చించుకునేవాళ్ళు. కేతుగారికి అప్పట్లో జీవితం మీద అసంతృప్తి, అప్పట్లో వస్తున్న సాహిత్యం మీదా అసంతృప్తి, అతని మార్గం ఏమిటో అతనికి స్పష్టంగా తెలియని రోజులు. 1967లో కొన్ని నెలలు హైదరాబాద్ 'ఆంధ్రరత్న' దినపత్రికలో పనిచేశారు. రచయితలతో కలిసి, అతి సన్నిహితంగా తిరిగే మనస్తత్వం అతనిలో లేదు. గుంపు చర్చలకన్నా ఆషామాషీగా ముగ్గురు నలుగురు మిత్రుల మధ్య చర్చలు వాగ్వివాదాలు ఇష్టం. వీరికి పద్మావతితో 1926 లో వివాహం జరిగింది. మాధవి, శశికాంత్, శిరీష వీరి సంతానం.

1926 తర్వాతే జీవితాన్ని, సాహిత్యాన్ని గురించి వీరు గాఢంగా పట్టించుకున్నదీ, ఆలోచించినదీ. కేతుగారు కథలకంటే ముందు రేడియో ప్రసారం చేసిన శ్రవ్యనాటిక 'ఏమున్నది గర్వకారణం' అనే నాటకాన్ని ఎం.ఏ. ఫైనల్లో రాశారు. మంచి కథలు రాయాలన్న పోటీ మనస్తత్వం అతనిలో ఉంది. కథ, కథారంగాన్ని ఏలాలనుకున్న అల్పులమీద కోపంతో రచనలోకి దిగారు. అతను కథలు రాయడానికి ఈ పై రెండు ప్రోత్సాహకాలే కావచ్చు. కాని నిజంగా అతనిని సమీపించినది అతని అనుభవ ప్రపంచం. రాజకీయాలు, ఉద్యమాలు కేతుగారికి ప్రేరణ ఇచ్చాయే గాని వాటి దైనందిన నిర్మాణ వ్యవహారాల్లో ఏనాడు ఏకం కాలేకపోయారు. నిర్మాణానికి సులభంగా పొసగని, ప్రశ్నించే స్వభావం ఏదో మొదటి నుంచి అతనిలో ఉంది. అందుకే జీవితానికి సంబంధించిన గత, వర్తమాన, భవిష్యత్తుల్నే పట్టించుకున్నారు. అవే అతనిని కలవర పెట్టాయి. తన చుట్టుపట్లా గమనించిన స్త్రీ పురుష వివక్ష అతనిని తీవ్రంగా బాధించినా దాన్ని గురించి ఎక్కువగా రాయలేకపోయారు. కరువు కాటకాల వల్ల భూమి కోల్పోతూ కార్మికులుగా మారిన గ్రామీణ జీవితాన్ని చూశారు. బతికిచెడ్డ కుటుంబాన్ని చూశారు. ఆ విషయాలే అతను తన కథల్లో చిత్రించారు.

1962 నుంచి 1976 వరకు కడప, కాళహస్తి, కందుకూరు గవర్నమెంటు కళాశాలల్లో లెక్చరర్గా , 1976 నుంచి 1983 వరకు శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోను, 1983 నుంచి 1987 వరకు డా||బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలోను ఉద్యోగనిర్వహణ చేశారు.

కేతుగారి రచనల స్ఫూర్తికి కారణం వారి మాటల్లోనే గమనించవచ్చు. "దళితుల సమస్యల్ని ప్రత్యక్షంగా చూశాను. వాళ్ళ మధ్య తిరిగాను. వాళ్ళ స్నేహాల మధ్య పెరిగాను. కరువులూ, నాటకాల వల్ల భూమి కోల్పోతూ కార్మికులుగా మారిపోతూ వచ్చిన గ్రామీణ జీవితాన్ని చూశాను. గ్రామకక్షల్ని దగ్గిరగా గమనించాను. వ్యాపారంలో చెడిన వ్యవసాయ కుటుంబ ప్రవృత్తి చేత వ్యాపార వాణిజ్యాల్లో ముందుకెళ్ళ లేకపోయిన బతికిచెడ్డ కుటుంబాల్నీ గమనించాను .... .... .... ఇట్లా రకరకాల అనుభవాలు అన్నీ, చరిత్రలో వేళ్ళుండి వర్తమానంలో గిలగిల కొట్టుకుంటూ ఏ సుందర భవిష్యత్తు కోసమో తపించే రకరకాల మనుషులూ, వాళ్ళ సంబంధాలూ – బహుశా అట్లాంటివే నా కథలకు మూలాలేమో"[1]. ఈ నేపథ్యమే వారి రచనల్లో ఆవిర్భవించిందని తెలుస్తుంది.

**రచనలు :**

1. కడప ఊర్ల పేర్లు (పరిశోధన)
2. వాన కురిస్తే : 1970 (ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక)
3. జప్తు : 1974 (అరసం – కడప)
4. విశ్వరూపం : 1978 (స్వాతి మాసపత్రిక)

**కథా సంకలనాలు :**

1. కేతు విశ్వనాథరెడ్డి కథలు : 1991 (కథాసంకలనం : విశాలాంధ్ర ప్రచురణ)
2. ఇచ్ఛాగ్ని : 1996 (విశాలాంధ్ర ప్రచురణ)
3. 20 పైగా కథలు హిందీ, కన్నడం, మలయాళం, బెంగాలీ, మరాఠీ, ఇంగ్లీషు, రష్యన్ భాషల్లోకి అనువాదమయ్యాయి.

**నవలలు :**

1. వేర్లు : 1994 (విశాలాంధ్ర ప్రచురణ)
2. బోధ : 1994 (విశాలాంధ్ర ప్రచురణ)

**అవార్డులు :**

1. తుమ్మల వెంకటరామయ్య బంగారు పతకం.
2. తెలుగు యూనివర్శిటీ అవార్డు : 1993 – 1994 – కేతు విశ్వనాథరెడ్డి కథలు
3. పులుపుల వెంకటశివయ్య అవార్డు : 1995
4. భారతీయ భాషా పరిషత్ (కలకత్తా) అవార్డు : 1994
5. హ్యూమన్ స్కేప్ షార్ట్ స్టోరీ అవార్డు సతికి రెండవస్థానం –
   అనువాదం : జయశ్రీ మొహన్రాజ్ .
6. కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు : 1996
7. శ్రీశారదా సాహిత్య పురస్కారం : మద్రాసు : 1972
8. పరిశోధన గ్రంథానికి శ్రీ ఆలపాటి కృష్ణయ్య – సీతమ్మ పురస్కారం : 1982
9. ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు : 1992 – 93

**సంపాదకత్వం :**

కొడవటి గంటి కుటుంబరావుగారి 13 సంపుటాలు వీరి సంపాదకత్వంలో వెలువడ్డాయి.

**కేతు విశ్వనాథరెడ్డి కథలు – అనుశీలన**

కేతు విశ్వనాథరెడ్డిగారు సాహిత్యానికి, సమాజానికి సంబంధం వుందని నమ్మే రచయిత. "రక్తమాంసాలున్న మనుష్య రక్తాల్నే పాత్రలుగా చిత్రించడానికి ప్రయత్నించాను, పాత్రలు జీవితంతో సంబంధం లేని గాలి కబుర్లాడకుండా చూశాను. వస్తు శిల్పాల మధ్య సామరస్యం కోసం తపించాను"[2] అని చెప్పకున్నారు. అతను రచించిన కథలను చదివిన తరువాత కేతుగారు అనుకున్నది సాధించారని చెప్పవచ్చు. అతను కథల్ని సామాజిక ప్రయోజనం వున్న కథలుగా తీర్చిదిద్దినారు. 1996 లో కేతు విశ్వనాథరెడ్డి కథలకు కేంద్రసాహిత్య అకాడమీ పురస్కారం లభించడం సీమ కథకూ, సీమ కథాచైతన్యానికీ ఒక గుర్తింపు లభించినట్లు అభిప్రాయ పడుతున్నారని చెప్పారు.

వస్తువును బట్టి ఆయన కథల్ని అయిదారు రకాలుగా విభజించి విశ్లేషించవచ్చు. ప్రధానంగా మొదటి రకం కథలు రాయలసీమ జీవితం మీద వచ్చిన కథలు. అనావృష్టి నిత్య కరువు ఒకవైపు, రాజకీయ ముఠాల కక్షలు మరోవైపు, రైతులు, రైతుకూలీల జీవితాన్ని ఎలా బలిగొంటున్నాయో, ఎంతగా అతలాకుతలం చేస్తున్నాయో – ఆ పరిస్థితుల్ని ప్రతిబింబించే కథలు. ప్రజల ఆర్థిక పరిస్థితులో ఎలాంటి మార్పులు వస్తున్నాయో – ఆ పరిస్థితుల్ని ప్రతిబింబించే కథలు. ప్రజల ఆర్థిక పరిస్థితిలో ఎలాంటి మార్పులు వస్తున్నాయో, పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ ప్రవేశం ఒకవైపు, ఇంకా మారని భూస్వామ్య వ్యవస్థ భావజాలం మరోవైపు సామాన్య జనాన్ని స్త్రీలనూ ఎలా అవస్థల పాలు చేస్తున్నాయో ప్రత్యక్షం చేసే కథలివి. ఇవి 'నమ్ముకున్న నేల', 'విశ్వరూపం', 'కూలిన బురుజు', 'మార్పు', 'పీర్లసావిడి', 'తేడా', 'గడ్డి', 'చీకటినాడి-వెలుగు నెత్తురూ', 'శ్రుతి' ఈ కోవకు చెందిన కథలు.

రెండో రకం మధ్యతరగతి జీవితాన్ని, వారి మనస్తత్వాల్ని అందులోని వైరుధ్యాల్ని అబద్ధపు విలువల్నీ ఆర్థిక సమస్యల్ని, దిగజారుడుతనాన్ని ఆ స్త్రీల ప్రత్యేక సమస్యల్ని, ఉద్యోగి వర్గం భాధల్ని చిత్రించే కథలు. 'వెనుకా - ముందూ', 'ఆత్మరక్షణ', 'దూరం', 'దప్పిక' మొదలైనవి ఈ రకం కథలు.

మూడో రకానికి సంబంధించి 'ప్రేమ' కథలను చెప్పవచ్చు. ప్రేమా, పెళ్ళి, కులాలు, కట్నాలు, హెూదాలు, ప్రేమ స్వరూపం, స్వభావం, ప్రేమకూ డబ్బుకూ వున్న లంకే, స్త్రీ పురుష సంబంధాల్లో

పురుషాహంకార ప్రమేయం, డబ్బు ప్రమేయం తప్పనిసరిగా చోటు చేసుకుంటున్న వాస్తవం- ఇవన్నీ వాస్తవికతా దృష్టితో చిత్రించిన కథలు, కొన్ని కథల్లో సినిమాలు, టి.వి.లు సీరియల్స్ నిండా ప్రేమ కారిపోతున్న నేపథ్యంలో ఇలాంటి కథలు చాలా అవసరం. ఆ కథలు 'ప్రేమ రూపం', 'మన ప్రేమ కథలు', 'ఎవరు వీరు' మొదలైనవి.

మరో రకం కథలు స్త్రీల సమస్యల్ని చిత్రించిన కథలు – స్త్రీల అగచాట్ల బతుకుల కథలు. ఒకవైపు డబ్బు సమాజం కింద నలుగుతూ, మరోవైపు పితృస్వామ్య భావజాలం – పురుష దురహంకారం కింద నలుగుతూ, అడకత్తెరలో పోకచెక్కలుగా స్త్రీలు ఈనాడున్నారు. దీనికి ఉదాహరణయే 'రెక్కలు' కథ, మరికొన్ని కథలు 'వస్తువైవిధ్యం' వున్నవీ ఉన్నాయి. విద్యాలయాల్లో కుల రాజకీయాల కుళ్ళు గురించి - 'పద్ధతి' కథ, పోలీసోళ్ళపై అధికార గణానికీ వాళ్ళ 'రాబందుల'కూ హొటళ్ళ వెంటబడి అడుక్కొచ్చి తిండి పెట్టే అవస్థల్ని చిత్రించిన కథ 'నందాకబళం' యూనివర్శిటీల్లో, శాస్త్ర ఆచార్యుల మూఢనమ్మకాల పరాకాష్ఠను చిత్రించిన 'మహిమ' కథ, 1997లో హైదరాబాద్లో జరిగిన మత కలహాల భీభత్సం ఆధారంగా రచించిన '$S_2$భోగి'. విశ్వవిద్యాలయాల్లో ఆచార్యుల లీలలు – పరిశోధన మీద వారికున్న 'గురి'ని చిత్రించిన 'ఖడ్గాలూ కాటుక పిట్టలు' కథలను చెప్పవచ్చు. విశ్వనాథరెడ్డిగారు కడపజిల్లాకు చెందినవారు. కడప ప్రాంతం కరువు కాటుకు గురవుతున్న విషయాన్ని 'నమ్ముకున్న నేల' అనే కథలో వారు చిత్రించిన చిత్రణ చదివే ప్రతి ఒక్కరి హృదయాన్ని కలచివేస్తుంది.

గ్రామాల్ని మార్చి వేస్తున్నది ఒక్క కరువు మాత్రమే కాదు, గ్రామాల్లో పార్టీలూ, రాజకీయం కుట్రలు అన్నీ అగ్నిగుండాలుగా మార్చి వేస్తున్నాయన్న విషయాల్ని కేతుగారి కథల్లో సంఘటనలు ఉండచ్చు. ఉండకపోవచ్చు. కాని సంఘటనా గంధం ఉంటుంది. దాన్ని సృష్టించిన ప్రపంచముంటుంది. ఆ ప్రపంచం చిన్నదైనా, పెద్దదైనా, దాని మూలాల అన్వేషణ ఉంటుంది. అందుచేత విశ్వనాథరెడ్డి కథలు సుఖాన్నివ్వవు. ఆలోచింపచేస్తాయి, ఆత్మవిమర్శ చేసుకునేలా చేస్తాయి. కథానికా కథలను, నవలలాగా విస్తృతంగా రాయడం విశ్వనాథరెడ్డిగారి పద్ధతి. ఇది భావి చరిత్రకారులకు పనికొచ్చే అంశం.

## పాదసూచికలు

1. కేతు వ్యక్తిత్వం-సాహిత్యం: కేతు విశ్వనాథరెడ్డిఅభినందనసంఘం, హైదరాబాదు నేపథ్యం – పుట:6
2. కేతు వ్యక్తిత్వం - సాహిత్యం: కేతు విశ్వనాథరెడ్డి అభినందన సంఘం ముద్రణ.

పుస్తకం పేరు : **బలివాడ కాంతారావు కథలు**

రచయిత : **బలివాడ కాంతారావు**

అవార్డు పొందిన సంవత్సరం : **1998**

## రచయిత జీవిత విశేషాలు

బలివాడ కాంతారావు శ్రీకాకుళం జిల్లా మడపాం గ్రామంలో 1927 జూలై మూడో తేదీన జన్మించారు. రమణమ్మ సూర్యనారాయణ వీరి తల్లిదండ్రులు. వ్యవసాయమే వృత్తిగా జీవనం సాగించేవారు. దానితోపాటు కరణికం కూడా చేశారు. కాంతారావు ప్రాథమిక విద్య మడపాంలోను, హైస్కూలు విద్య విశాఖలో మేనమామ వద్ద ఉంటూ మిసెస్ ఎ.వి.ఎన్. హైస్కూలులో చదివారు. ఎస్.ఎస్.ఎల్.సి. తోనే చదువు ఆపేసి విశాఖలో ఆర్డినెన్స్ ఎక్స్పోర్టు ట్రాన్సిట్ డిపోలో 1944 లో గుమాస్తాగా చేరారు. 1947 ఏప్రిల్లో ఆ డిపార్టుమెంట్ రద్దు చేసిన కారణంగా, ఉద్యోగం పోయింది.

ఆ సమయంలో రచయితగా రూపుదిద్దుకొని 'శారద' అనే మొదటి నవల రాశారు. ఈ నవలను 'చిత్రగుప్త' పత్రికలో 1947 లో ధారావాహికంగా ప్రచురించారు. ఆ కాలంలోనే 'ప్రజాబంధు' పత్రికలో వీరి మొదటి కథ 'పరివర్తన' ప్రచురింపబడింది. వీరు ఉద్యోగం చేసిన ఆఫీసునే 'నేవల్ ఆర్మమెంట్ డిపో (NAD)'గా ఏర్పాటుచేయగా 1947 ఆగస్టు 5 వ తేదీన తిరిగి అందులో గుమాస్తాగా చేరారు. ఉద్యోగరీత్యా వారు బొంబాయి, ఢిల్లీ, గోవాలాంటి పెద్ద పట్టణాల్లో కొంతకాలం నివసించారు. ఆయా పట్టణాల్లోని ప్రజల జీవన స్థితిగతుల్ని, సంస్కృతిని, సంప్రదాయాలను, వారి వృత్తులను, ప్రవృత్తిల్ని, వారి సమస్యల్ని బాగా ఆకళింపు చేసుకున్నారు. వాటిని సందర్భానుసారంగా వారి రచనల్లో ఉపయోగించుకున్నారు.

కాంతారావుగారు నవలా రచన ప్రారంభించిన రోజుల్లో బెంగాలీ నవలా సాహిత్య ప్రభావం బాగావుంది. ఆ కారణంగానే వారి శారద, కావడికుండలు, అన్నపూర్ణ మొదలైన నవలల్లో బెంగాలీ ప్రభావం కనిపిస్తుంది.

1951 ఫిబ్రవరి 11 వ తేదీన శారదగారితో పెళ్ళి అయింది. వీరికి ఉష, సుజాత, కవి అనే ముగ్గురు కుమార్తెలు. ఒక కుమారుడు పేరు అశోక్. 1954 లో మొదటి ప్రయత్నంగా నాటక రచన 'ఈ రోజు' అనే నాటకాన్ని రాస్తే, అది కనిపించలేదు. వీరి నాటకాల్లో 'హరికేన్ లాంట్రిన్' 'మకుటాభిషేకం' తప్ప మిగిలినవి ముద్రించబడలేదు.

1960 నుంచి వీరి మనోవైజ్ఞానిక నవలలు విశేష ప్రాచుర్యం పొందడం విశేషం. చలం, బుచ్చిబాబు, గోపీచంద్ మొదలైన ప్రసిద్ధ నవలాకారుల మనో విశ్లేషణ సిద్ధాంతాల ప్రభావంతో బలివాడ కాంతారావుగారు 'గోడమీద బొమ్మ', 'ప్రవాహం', 'నాలుగు మంచాలు', 'మత్స్యగంధి', 'ఇదే స్వర్గం – ఇదే నరకం' నవలల్ని రచించారు.

1961 లో ఉద్యోగ నిమిత్తమై బొంబాయికి బదిలీ అయ్యారు. అక్కడి వారి ఆచార వ్యవహారాలు, పద్ధతులను ఆకళించుకొని మత్స్యగంధి (1962) రాశారు.

1969 లో ఢిల్లీకి బదిలీ అయ్యారు. అక్కడున్నప్పడే పుట్టుగుడ్డి వాళ్ళ అనుభవాల్ని హృద్యంగా చిత్రిస్తూ 'ఇదే స్వర్గం-ఇదే నరకం' రాశారు. అక్కడున్నప్పడే ఢిల్లీ నగర అనుభవాల్ని, చారిత్రక స్థలాల నేపథ్యాన్ని గ్రహించి ఆ నగర సాంఘిక, ఆర్థిక, రాజకీయ విషయాల్ని యధాతథంగా చిత్రిస్తూ 'ఢిల్లీ మజిలీలు' (1973లో) రాశారు.

ఆ తర్వాత ఒరిస్సాలోని కోరాపుట్కు బదిలీ అయ్యారు. అక్కడి గిరిజనుల జీవన విధానం, సంస్కృతుల్ని ప్రతిబింబిస్తూ 'చైత్ర పర్వం' నవల రాశారు.

1979లో కాంతారావుగారు గోవాకు బదిలీ అయ్యారు. ఆ ప్రాంతాన్ని ప్రతిబింబించేటట్లు 'లవ్-ఇన్-గోవా', 'దేవుళ్ళ దేశం' రాశారు. "కాంతారావుగారి మంచితనం అన్నివైపులకు వ్యాపిస్తూ పరిమళించే మంచి గంధం లాంటిది. మంచివాళ్ళతో మంచిగా ఉంటూ చెడ్డవాళ్ళతో కూడా మంచిగా వుండటానికి ప్రయత్నించే 'గుడ్ సమిరిటన్' కాంతారావుగారు"[1] అంటారు పురాణంవారు.

ఈ విధంగా 1947లో ప్రారంభమైన వీరి నవలా రచన దాదాపు చివరి వరకు కొనసాగింది. దాదాపు 26 నవలలు, 200 దాకా కథలు రచించారు.

వీరి నవలల్లో సామాజిక పరిస్థితుల్ని, కుటుంబ జీవన విధానాన్ని, ఆధునిక యుగంలో సగటు మానవుడు ఎదుర్కొంటున్న దైనందిన సమస్యల్ని వివిధ దృక్కోణాల్లో పరిశీలించి కూలంకషంగా వివరించారు.

**రచనలు:**

**నవలలు:**

1. శారద – 1945 2. కావడికుండలు – 1955
3. బూచీ – 1959 4. సుగుణ – 1966
5. అన్నపూర్ణ – 1968 6. గోడమీద బొమ్మ – 1953
7. ప్రవాహం – 1962 8. సంపంగి – 1970
9. నాలుగు మంచాలు – 1973 10. ఇదేదారి – 1967
11. సుధామధురం – 1986 12. మదనిక – 1986
13. దగాపడిన తమ్ముడు – (1961, 1976) 14. వంశధార – 1982
15. పుణ్యభూమి – 1969 16. జన్మభూమి – 1979
17. కర్మభూమి – 1981 18. మత్స్యగంధి – 1964
19. మన్నుతిన్న మనిషి – 1971 20. ఇదే స్వర్గం – ఇదే నరకం – 1974
21. ఢిల్లీ మజిలీలు – 1984 22. చైత్ర పర్వం – 1977
23. టూరిస్ట్ బస్ – 1977 24. లవ్ – ఇన్ – గోవా – 1985
25. దేవుళ్ళ దేశం – 1985 26. అజంతా – 1986

**కథలు – కథానికలు**

1. పరివర్తన - 1947 2. కమల పెండ్లి - 1948
3. సిల్క్ చీర – 1948 4. అమ్మ – 1948
5. నేరస్తులు – 1948 6. మీనాక్షియలార – 1948-49
7. అర్థభాగాల్లో భిన్న హృదయాలు – 1949 8. నమ్మిన – 1950
9. శ్రామికుడు – 1950 10. పాడులోకం – 1950
11. భజన – 1951 12. ఆనందం – 1951
13. స్త్రీ – 1951 14. సంపంగి – 1951
15. మంచి ముహూర్తం – 1951 16. నిజాయితీ – 1952
17. శిశు విక్రయం – 1952 18. సమస్యలు – 1952
19. నీతి – 1952 20. దొంగలు – 1952

21. తెగిన గాలిపటం – 1953 22. భూతాల పుట్టిల్లు – 1953

23. దొర – దొమ్మరి – 1953 24. గులాబి – 1953

25. గడిచిపోయిన గాథలు – 1953 26. మహాత్ములెప్పుడూ బ్రతికే ఉంటారు – 1954

27. అంతరాత్మ – 1954 28. సభ్యత – 1955

29. కడుపుతీపి – 1955 30. సాంబయ్య చావలేదు – 1958

31. చావుబ్రతుకులు – 1960 32. పోయింది పొల్లు – 1960

33. అభ్యుదయ – 1961 34. ప్రేమ – పెళ్ళి – 1961

35. మమకారం – 1962 36. చెక్కిన చక్కదనం – 1963

37. అంతస్తులు – 1963 38. దేశభక్తి – 1963

39. మారిన మనిషి – 1963 40. ప్రయాణం – 1964

41. సాలెగూడు – 1964 42. పులిబోను – 1964

43. ఈగ – 1964 44. అందనిపూలు – 1964

45. కాకి-పత్తికాయ – 1964 46. దారితప్పిన మనిషి – 1964

47. అన్వేషణ – 1964 48. వెలుగుతున్న వీరుడు – 1964

49. వేడుక – 1965 50. పులి – 1965

51. కుస్తీ 1965 52. దేవాలయం – 1965

53. ఎవరికోసం – 1965 54. మనిషి పశువు – 1966

55. కట్టేవాళ్ళు – 1966 56. అశాంతి – 1966

57. తిరుపతి – 1966 58. నెమలి సింహాసనం – 1967

59. గుడిలో విగ్రహం – 1967 60. ఎందుకు ప్రేమించాలి? 1967

61. వీరులు – ధీరులు – 1967 62. ఆప్యాయత – 1967

63. ఇంటికోసం – 1967 63. ముసలమ్మ మరణం – 1967

65. మెత్తని దొంగలు – 1967 66. జంట – 1967

67. చరిత్రలో నిలిచినది – 1967 68. ప్రేమకథ – 1967

69. పాలు – తేని – 1968 71. అమృత హస్తం – 1968

71. మంచి ముత్యం – 1968 72. రమణి – రాతిబండ - 1968

73. అద్దం చెప్పిన కథ 1968 74. మంటలు 1968
75. మారుతున్న వ్యవస్థ 1968 76. పేకముక్కలు 1968
77. ఏరు 1968 78. ఆశల అంతం 1968
79. మల్లెపొద 1969 80. బేరం 1969
81. ద్రాక్ష 1969 82. లోకం తీరు 1969
83. తియ్యని బతుకు నిచ్చిన బాధ 84. తారాజువ్వ 1969
85. వనజాక్షి వస్త్రాపహరణం 1969 86. వెలుగు 1969
87. దాచిన డబ్బు 1969 88. ముంగిస కథ 1969
89. సమస్యలు 1969 90. నిధి – సన్నిధి 1969
91. సాహసం – 1969 92. మనిషి – మర్కటం 1969
93. ఉన్నత శిఖరాలు 1969 94. పిట్ట 1970
95. గాలివాన 1970 96. గులాబి 1970
97. స్మారక చిహ్నం 1970 98. ప్రతిబింబం 1970
99. మురికిపేట వాసులు 1970 100. కనకపు సింహాసనం 1971
101. తాజమహల్ 1971 102 రాతిలో నీరు 1971
103. ఎంగిలికూడు 1971 104. రెక్కల్లేని పక్షులు 1971
105. యుద్ధం 1972 106. కదలిక 1972
107. కొండను తవ్వి 1972 108. పాలకులు 1972
109. ముళ్ళపొద-మల్లెపొద 1972 110. నిజం 1972
111. ముష్టివాళ్ళు 1972 112. ఎంతెంత దూరం 1972
113. బూడిద కుప్ప 1973 114. నిన్న తెలియని రేపు 1973
115. సమస్య 1974 116. వంతెన 1974
117. ఖూని 1974 118. రూం నెంబరు పదమూడు (ఆకాశవాణి ప్రసారం) 1974
119. జె.జెల బొమ్మ 1974 120. చరిత్ర 1975
121. గులకరాళ్ళు 1975 122. నూరేళ్ళ కాపురం 1975

123. ఆ కాలపు మనిషి 1976 124. సూర్యుడు గెంతినచోటు 1976

125. లంచం 1976 126. నెత్తురు చుక్కలు 1976

127. గీతా 1976 128. ఉన్నదీ, లేనిదీ 1977

129. నైజరు తేనె 1977 130. బాధ్యత 1977

131. సిమాల్లో కుంగిన సూర్యుడు 1977 132. గేటు 1978

133. పట్టబుర్ర పట్టుతలపాగ 1977 134. అల్లుడికి బలుడు 1977

135. సర్కస్ 1977 136. తీర్పు 1978

137. నల్లనగ 1978 138. ప్రకృతి హారం 1978

139. దేవదూతలు – రాజదూతలు 1978 140. మనిషికి – మనిషికి మధ్య 1978

141. వాగ్దానం 1978 142. ఎందుకొచ్చిన చావు 1978

143. గుడ్డిప్రేమ 1978 144. మోక్షం 1978

145. కార్మికులూ – యజమానులూ 1978 146. దివ్యజ్ఞానం 1979

147. అడ్డుదారి 1979 148. బేడాసూట్ మొసలి 1979

149. యథాప్రజా కథా రాజా 1979 150. రుచులు 1979

151. డోనా పేలా 1979 152. బుల్లెమ్మ బస్సు 1979

153. మురికి గుడ్డలు 1979 154. పేరమ్మ ప్రణయం 1980

155. కథానాయకుడు 1979 156. ఆట 1971

157. జీవితానందం 1979 158. నగ్న సుందరి 1979

159. మధుమాసం 1980 160. కేన్సరు కోర్టు 1980

161. రెక్కలు కత్తిరించిన 1980 162. షోవనార 1980

163. ఆరాధన 1980 164. ఖైది 1980

165. ఎడబాటు 1980 166. చైనా – దీపావళి 1980

167. హిప్పీ నాటకం 1981 168. మారే సమాజం 1981

169. అరచేయి 1981 170. ధర్మ సందేహం 1981

171. గాయాలు 1981 172. తెల్ల కలువ 1982

173. హనుమాన్ సాక్షి 1982 174. గాజు బొమ్మ 1983

175. బ్రతుకు పంట 1983 176. మూడు ముళ్ళు ఏడడుగులు 1983

177. శవ పరీక్ష 1983 178. కెంపు 1984

179. రతనాలు 1984 180. అదృష్టవంతుడు 1984

181. ఎవరి దారి వారిది 1984 182. జగన్నాథుని రథచక్రాలు 1984

183. విత్తనాలు 1984 184. దరిద్రులు 1984

185. మాయాబజార్ 1984 186. ఓట్ల సంబరం 1985

187. ప్రేమరాగం 1985 188. వ్యాపారం 1985

189. మలుపు 190. వరద వెల్లువ

191. ఉద్యానవనంలో ఒక రాత్రి 192. అదృష్ట చిహ్నం 1985

193. దానం 1985

## బలివాడ కాంతారావు కథలు – అనుశీలన

ఆధునిక కథా రచయితల్లో బలివాడ కాంతారావుగారికొక ప్రత్యేక స్థానముంది. ఆయన గొప్ప మానవతావాది. అందులో చాలావరకు కృతకృత్యులై ఆ అవగాహనను వారి కథల్లో, నవలల్లో చిత్రించారు. జీవిత వాస్తవాలను చిత్రించడంలో ఆయనకున్న నేర్పరితనం గొప్పది. కాంతారావుగారు సామ్యవాదాని కంటె సామ్యవాదానికి దగ్గర. ఆయకు మన సంస్కృతి, మతం, సాంప్రదాయాలు, జీవన విధానం పట్ల గౌరవం, అభిమానం వున్నాయి.

కాంతారావుగారి కథలకు 1998 కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వచ్చింది. అందులో 33 కథలున్నాయి. ఆ కథల్లో మధ్యతరగతి జీవితకథలు, స్త్రీ సమస్యల కథలు, శ్రామిక కథలు, ప్రేమకథలు, గ్రామీణ జీవిత కథలు ఈ విధంగా అనేక కోణాల్లో వున్నాయి. కాంతారావుగారి కథలు చాలావరకు మధ్యతరగతి మనుషుల కథలే. జీవితంలోని ఎత్తు పల్లాలు అన్నీ వారి పాత్రల్లో ప్రతిబింబిస్తాయి. తన చుట్టూ వున్న సమాజంలోని వ్యక్తుల జీవితాల్ని సంఘర్షణను అనుభవపూర్వకంగా చిత్రించారు.

**చక్రతీర్థ :** ఈ కథలో సుదర్శన్ పండా కొడుకు శ్రీధర్ పండా. జగన్నాథుని ఆలయంలో తండ్రి భక్తులను పీడించి సంపాదించే పద్ధతి నచ్చక తన పేరును శ్రీధర్గా మార్చుకొని పట్టుదలతో చదివి కలెక్టర్ అవుతాడు.

తండ్రికి జబ్బుచేసినప్పటికీ కొడుకుగా తన బాధ్యతను విస్మరిస్తాడు. పేదరికంలోంచి పైకి వచ్చిన వ్యక్తి అయినా తండ్రి దగ్గర పరాయి వ్యక్తిలా ప్రవర్తిస్తాడు. సుదర్శన్ పండా తన మార్పు విషయాన్ని కొడుక్కి తెలియపరచవద్దని చెబుతాడు. కర్మకాండల అనంతరం తండ్రి మరణం విషయాన్ని తెలుసుకుని శ్రీధర్ సిగ్గుపడతాడు.

మధ్యతరగతి జీవితాల కుటుంబాల్లో వ్యక్తుల మధ్య వున్న సెంటిమెంట్లు, పట్టుదలలు, కథలో కనిపిస్తాయి. సుదర్శన్ పండా శ్రీధర్ పండా ఎవరికి వారు తాననుసరించే మార్గాలు గొప్పవనుకుంటారు. తాను సుఖాన్ని వదిలి పిల్లలకోసం ఎలాంటి పనికైనా సిద్ధమయ్యే మనస్తత్వం సుదర్శన్ పండాది. శ్రీధర్ మొదట్లో తండ్రి పంథాను వ్యతిరేకించడం మంచిదే. కాని దాని మూలాన్ని అతడు గమనించలేకపోతాడు. ఈ సమాజంలో మధ్యతరగతి వ్యక్తి కుటుంబ బాధ్యత నిర్వహించడం కత్తిమీద సాములాంటిది. ఇదంతా గమనించక తండ్రిని అసహ్యించుకోవడం శ్రీధర్ పండా యొక్క పలాయన వాదానికి, బాధ్యతా రాహిత్యానికి నిదర్శనం. ఎంత అసహ్యించుకున్నా అతని ఉన్నతికి మూలం కొంతవరకు తండ్రేగదా.

కాంతారావుగారు స్త్రీల సమస్యలకు సంబంధించి కొన్ని కథలు రాశారు. నీతి, నిజాయితీ అనేవి స్త్రీ పురుషులిద్దరిలో సమానంగా వుండాలనే తత్వం ఆయనిది. స్త్రీ పురుషుడి అండలేకుండా బతకగలదని, ఆమెకు స్వేచ్ఛ, స్వతంత్ర ప్రతిపత్తి వుండాలని తన కథల ద్వారా తెలియజేశారు.

**బుల్లెమ్మబస్సు:** ఈ కథలో బుల్లెమ్మ తెలివితేటలతో, చాకచక్యంగా ఆర్థిక పురోభివృద్ధిని సాధిస్తున్న స్త్రీ. ఆమె ఎదుగుదలను లోకం సహించలేక, ఆమెను చెడిపోయిన మనిషిగా చిత్రిస్తుంది. ఈ కథ ఉత్తమ పురుషలో నడుస్తుంది. కథను చెప్పే వ్యక్తి బుల్లెమ్మ ఆధ్వర్యంలోని బస్సును ఎక్కినప్పుడు బస్సులో ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన తగాదా ద్వారా బుల్లెమ్మ గురించి తెలుసుకుంటాడు. తగాదాలో ఒక యువకుడు బుల్లెమ్మ గురించి చెడ్డగా మాట్లాడగా బస్సులో ఒక తాగుతున్న వ్యక్తి భరించలేక అతన్ని కొడతాడు, కథ చెబుతున్న వ్యక్తి బీడీ తాగే మనిషి ద్వారా బుల్లెమ్మ వ్యక్తిత్వాన్ని తెలుసుకుంటాడు.

మగాడి అండలేకుండా స్త్రీ పేరుప్రతిష్టలు సంపాదిస్తే ఆమె మీద ఎలాంటి అపవాదులు పుడతాయో ఈ కథ ద్వారా తెలుస్తుంది. "నవ్వుతూ, గొంతులు కోసేసి ఈనాడు పెద్ద రాణి నాగ యేలుబడి సేస్తంది. ఈ మగవాళ్లంతా దాని యెదర బోర్లాపడ్డారండీ"[2] అంటూ విమర్శించిన యువకుడి గురించి పాఠకుడికి కలగాల్సిన అభిప్రాయాన్ని రచయిత ఆవిష్కరిస్తారు.

“ఒక వైపు లోకానికి ప్రతినిధి ఈ యువకుడు, ఆమె బయటికి శృంగారం చూసి లోన వికారం సృష్టించుకుంటున్న వాళ్ళ ప్రతినిధి”[3] అంటూ బుల్లెమ్మ గురించి పరోక్షంగా సమర్థిస్తారు.

**రాజకీయాలు:** రాజకీయాలంటే కులం, డబ్బు, దౌర్జన్యం, వీటితో ముడిపడిన వ్యవస్థగా చిత్రించబడిందే ‘రాజకీయాలు’ కథ. కథ ఉత్తమ పురుషలో రాశారు. కథ చెప్పే వ్యక్తి తన స్వగ్రామానికి వెళ్తాడు. అక్కడ కిష్టిగాడు ఊరి లీడర్గా పేరుగాంచాడని తెలుసుకుని ఆశ్చర్యపోతాడు. తన వాడికి ఏమైనా నేర్పించాలనుకుంటాడు. కాని కిష్టిగాడు తనకు రాజకీయాల గురించి తెలియజేస్తాడు. రాజకీయాలంటే ఎన్నికల్లో ఓట్ల కోసం వాగ్దానాలను ఇవ్వడమేగాని నెరవేర్చడం కాదని చెబుతాడు. ప్రజలు కూడా అలాంటి అబద్ధాలు చెప్పే నాయకులనే గెలిపిస్తారు. నిజాయితీగా పనులు చేసే నాయకులను నమ్మరని చెప్పి వెళ్ళిపోతాడు.

రాజకీయాలంటే తనకు గల అభిప్రాయాన్ని రచయిత ఈ కథ ద్వారా తెలియజేశారు. తనకు అవసరమైన శిల్పం దీనిలో కన్పించదు. అంతా రాజకీయాల గురించే విశ్లేషణ. కథ చదివిన తర్వాత పాఠకులు చేయాల్సిన విశ్లేషణ ఈ కథలో చెప్పే వ్యక్తి, కిష్టిగాడు వీళ్ళిద్దరే చేస్తారు. రాజకీయాలంటే ఎన్నికల్లో గెలవడం కోసం వాగ్దానాలు చేయడం తప్ప నెరవేర్చడం కాదని నిజాయితీగా వుండే నాయకులు పనికిరారని, నిజాయితీగా ప్రజల కోసం పాటుబడిన నాయకులు తర్వాత ఎన్నికల్లో ఓడిపోతారని, ప్రజలు రాజకీయ నాయకుల్ని గుడ్డిగా నమ్ముతారని ఇలా కథ మొత్తం రాజకీయ సూక్తిముక్తావళిగా వుంటుంది.

గ్రామాల్లో నివసించే ప్రజల అలవాట్లు, నమ్మకాలు, జీవన విధానం అనుభవపూర్వకంగా తెలుసుకుని కాంతారావుగారు కొన్ని కథలు రాశారు. వాటిల్లో ‘తారాజువ్వ’ కథ ఒకటి.

ఈ కథ ఉత్తమ పురుషలో రాశారు. కథ చెప్పే వ్యక్తి తన స్వగ్రామంలో తనతోపాటు పెరిగిన జువ్వాలు అనే వ్యక్తి విషాద జీవితం గురించి తెలుసుకుని కథగా రాశారు. దాలమ్మ కారుకుల్లో జువ్వాలు ఒకడు. జువ్వాలు తల్లిని సక్రమంగా చూడకపోయినా భార్యను మాత్రం ప్రేమగానే చూస్తాడు. వూరిలో వేషాలు వేసి అందరికి ఆనందాన్ని కలిగిస్తాడు. అన్నదమ్ముల మధ్య వచ్చిన గొడవ ఆస్తి వాటాలకు దారి తీస్తుంది. జువ్వాలు ఆస్తినంతా పేకాటలో తగలేస్తాడు. ఇంట్లో భార్యకి తిండి కూడా పెట్టలేకపోతాడు. భార్య పుట్టింటికి వెళ్ళిపోతుంది. అతన్ని ఇల్లరికం ఇమ్మని అడుగుతారు. కాని జువ్వాలు వెళ్ళడు. భార్యమీద బెంగతో జువ్వాలు పూర్తిగా పాడైపోతాడు. చివరిసారిగా వేషంకట్టి భార్య చూస్తుండగా రాళ్ళ మధ్య ఆడతాడు, పట్టు

తప్పి కొండరాయిపై పడి గుండెకు దెబ్బతగిలి రక్తం కక్కుకుంటాడు. అది జబ్బుగా మారి అతి హీనస్థితిలో చనిపోతాడు. అతని వాటా ఇంటిని అన్న వాడుకుంటాడు. భార్య మారు మనువుకు సిద్ధమయిపోతుంది. రాజమ్మ మాత్రం కొడుకుని తల్చుకుంటూ ఏడుస్తూనే ఉంటుంది.

ఈ కథలో గ్రామానికి సంబంధించిన చాలా విషయాలు చోటుచేసుకున్నాయి. అన్నదమ్ముల ఆస్తి తగాదాలు, గ్రామాల్లో యువకులు వ్యసనాల ద్వారా ఆస్తులు తగలెయ్యడం, గ్రామాల్లో తిరునాళ్ళు, పండగలప్పుడు వేషాలు కట్టడం కనబడతాయి. జువ్వాలు జీవితం స్వయం కృతాపరాధ విషాదం. అతనికి తల్లి కంటే భార్యంటేనే ప్రేమ. కొడుకు ఎన్ని తప్పులు చేసినా తల్లి ప్రేమిస్తూనే వుంటుదన్న సెంటిమెంటు కూడా కథ చివరలో కనిపిస్తుంది. ఈ కథలో చాలా విషయాలు ఇతివృత్తాన్ని నడిపిస్తాయి. అయితే ఏ విషయమూ పూర్తి ప్రాధాన్యత కలిగి కథని మలుపు తిప్పేదిగా లేదు. కలగాపులగమైన భావాలతో కూడిన వ్యక్తి నిజగాథ మాదిరిగా వుంటుంది.

ఇట్లా మిగతా కథలన్నీ సమాజంలోని వ్యక్తుల జీవిత గాథలే.

## పాదసూచికలు

1. పీఠిక – వంశధార : పురాణం సుబ్రహ్మణ్య శర్మ – పుట : 6.
2. బలివాడ కాంతారావు కథలు – పుట : 103.
3. బలివాడ కాంతారావు కథలు – పుట : 103.

# ఐదో అధ్యాయం

# కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు పొందిన

# తెలుగు నవల, నాటకం

**అ) నవల**

నవల పేరు : **పండిత పరమేశ్వర శాస్త్రి వీలునామా**

రచయిత : **త్రిపురనేని గోపీచంద్**

అవార్డు పొందిన సంవత్సరం : **1963** (మరణానంతరం)

## రచయిత జీవిత విశేషాలు :

అగ్రశ్రేణికి చెందిన హేతువాది, బ్రాహ్మణేతరులలో చైతన్యాగ్నిని ప్రజ్వలింపచేసిన మేధావి, సంస్కర్త అయిన త్రిపురనేని రామస్వామి చౌదరిగారి జ్యేష్ఠపుత్రుడు గోపీచంద్. గోపీచంద్ తల్లి పున్నమాంబ. ఈమె మహాభక్తురాలు. ఈ దంపతులకు గోపీచంద్ 'తొలి తెలుగు కథానిక' అవతరించిన సంవత్సరం అంటే 1901 సెప్టెంబర్ 8వ తేదీన వినాయక చవితినాడు జన్మించారు.

ఈయన బాల్యం అంగలూరు, చౌటపల్లి, రామాపురం గ్రామాలలో గడిచింది. "విద్యార్థి దశలోనే గోపీచంద్గారిలో స్వతస్సిద్ధంగా వున్న తేజోవికాసం, కుశాగ్ర బుద్ధి, ధారణాశక్తి, ఉపాధ్యాయులను ఆశ్చర్యం చకితులను చేశాయి"[1] అని త్రిపురనేని సుబ్బారావుగారు పేర్కొన్నారు. బాల్యం నుంచీ విశేషంగా అధ్యయనం చేసే అలవాటుండేది గోపీచంద్కి, దానికి కారణం వారి ఇంటి వాతావరణం "వారిల్లొక సూతాశ్రమం, సాహిత్య వాదోపవాదాలతోనూ, సంస్కర్తల పదధ్వనులతోనూ ప్రతిధ్వనిస్తూ వుండేది"[2].

ప్రతి దాన్నీ 'ఎందుకు?' 'ఎలా?' అని ప్రశ్నించే హేతువాద దృష్టితో కూడిన భౌతిక నాస్తిక వాతావరణం గోపీచంద్ మనస్సును ఆనాడు ఆవరించింది. ఆ కాలంలో సూతాశ్రమంలో అనేక విధాలైన చర్చలు జరిగేటప్పుడు రామస్వామిగారు "గోపీ" అంటూ కొడుకును పిలిచి "వారేదో అంటున్నారు చూడు"[3] అంటూ కుమారుడికి ఆ వాద, ప్రతివాదాలలో పాల్గొనేందుకు అవకాశం కల్పించేవారు. ఒకనాడు తండ్రి, "ఒరే గోపీ, నీ మనస్సుకు ఏది మంచిదని తోస్తే అది చెయ్యి. నా మాట వినవలసిన పనిలేదు. వినలేదని నేనేమి అనుకోను. ఒకవేళ అనుకున్నా తొందరపడి మార్చుకోకు"[4] అని చేసిన హెచ్చరిక గోపీచంద్ భావిజీవితానికి కరదీపికగా దారి చూపింది. గోపీచంద్ గుంటూరు ఎ.సి. కాలేజీలో చదివి, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి

బి.ఏ. పట్టభద్రులయ్యారు. తరువాత మద్రాసు విశ్వవిద్యాలయం నుంచి న్యాయవాద పట్టం పుచ్చుకున్నారు. విజయవాడలోని పటమటకు చెందిన కొమ్మా నారయ్యగారి ఏకైక కుమార్తె శకుంతలాదేవిని 1932 మే 25వ తేదీన వివాహం చేసుకున్నారు.

"1937వ సంవత్సరంలో గోపీచంద్గారు తెనాలి పట్టణంలో న్యాయావాదిగా ప్రాక్టీసు ప్రారంభించారు. న్యాయవాది వృత్తిలో డబ్బుకోసం న్యాయాన్యాయాలను తలకిందులు చేయవలసి ఉంటుంది. అందుచేత ఆ నల్లకోటు వృత్తి వారికి నచ్చలేదు"5. అప్పట్లో చిన్నకథ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటూ వుండడంతో ఆ ప్రక్రియ ద్వారానే తన ఆశయసాధనకు పూనుకున్నారాయన. తాను పెరిగిన వాతావరణ ప్రభావంచేత హేతువాది అయిన గోపీచందున్ను మార్క్సిస్టు దృక్పథం బాగా ఆకర్షించింది.

ఆ సిద్ధాంతాన్ని అధ్యయనం చేస్తూ, ఆచరణలో దాని ఫలితాన్ని గమనిస్తూ, రాజకీయ ప్రభావ స్ఫోరకాలైన 'బీద వాళ్ళంతా ఒకటి', 'దేశం ఏమయ్యేట్టు', 'గోడమీది మూడోవాడు'. 'పిరికివాడు' వంటి ఆణిముత్యాల్లాంటి కథలూ, 'మార్క్సిజం అంటే ఏమిటి?', 'పట్టాభిగారి సోషలిజం' వంటి రాజకీయ గ్రంథాలు రాశారు.

గ్రామీణ జీవితం, మధ్య తరగతి సమస్యలు, రాజకీయాలలోని కాలుష్యం, దేశ ప్రజలను పట్టి పీడిస్తున్న భయంకరమైన దారిద్ర్యం, ముసులో దాగిన భావాలు, మానవులలోని అవకాశవాదం – ఒకటేమిటి, అనేకానేక విషయాలు ఆయన కథావస్తువులు. గోపీచంద్గారు కథకలుగా ఆంధ్ర పాఠకలోకాన్ని అలరిస్తున్న రోజుల్లోనే 'ప్రజామిత్ర' పత్రిక నడుపుతున్న కీ.శే. గూడవల్లి రామబ్రహ్మంగారు, గోపీచంద్ గారిని ప్రోత్సహించడంతో ఆయన 1939లో సినిమా రంగంలోకి ప్రవేశం చేశారు. 1953 వరకు గోపీచంద్గారి జీవితం సినిమా రంగంలో మద్రాసులోనే గడిచింది. 'రైతుబిడ్డ', 'గృహప్రవేశం' చిత్రాలకు సంభాషణలు రాశారు. రైతబిడ్డకు సహాయ దర్శకులుగా కూడా పనిచేశారు. 'లక్షమ్మ', 'పేరంటాలు', 'ప్రియురాలు' మొదలైన చిత్రాలకు దర్శకత్వం వహించారు. 'కలిమి లేములు', 'చదువుకున్న అమ్మాయిలు' చిత్రాలకు కూడా మనోరంజకమైన సంభాషణలు రాశారు. వీరు రాసిన 'మాంచాల' నాటకం ఆకాశవాణి మద్రాసు కేంద్రం నుంచి ప్రసారితమై ప్రముఖుల ప్రశంసలు పొందింది.

1941లో వీరు రాసిన 'ఉభయకుశలోపరి', 'లేఖావళి' మద్రాసు రేడియో కేంద్రం నుంచి ప్రసారం చెయ్యబడినాయి. ఆయనకు అశేషఖ్యాతి నార్జించి పెట్టిన ప్రయోగాత్మక, మనోవైజ్ఞానిక నవల 'అసమర్థుని

జీవయాత్ర' ఈ రోజుల్లోనే 'ఆంధ్రప్రభ' వారపత్రికలో ధారావాహికంగా వెలువడింది. అరవింద దర్శనంతో ఆయన జీవిత పదమే మారిపోయింది. అరవిందుని 'Supramental consciousness' (అతీత మానసిక చైతన్య) సిద్ధాంతం గోపీచంద్గారిని పూర్తిగా వశపరచుకుంది. ఈ విధంగా ఆధ్యాత్మిక సిద్ధాంతం చేత ప్రభావితులైన తరువాత సినిమా వాతావరణంలో గోపీచంద్గారు ఇమడ లేకపోయారు. అమరజీవి పొట్టి శ్రీరాములు గారి ఆత్మార్పణకు పర్యవసానంగా 1953 అక్టోబర్ 1 వ తేదీన కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రావతరణం జరిగింది. అప్పుడు గోపీచంద్గారు ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వంలో సమాచార శాఖ డైరెక్టరు పదవి చేపట్టారు.

1-11-1956న విశాలాంధ్ర అవతరించింది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డ తరువాత కూడా కొంతకాలంపాటు సమాచార, పౌర సంబంధాల శాఖ సంయుక్త నియంత్రణాధికారి (Joint Director) గా పనిచేశారు. అనివార్యమైన కారణాలవల్ల ఆ పదవి కూడా వారు పరిత్యజించవలసి వచ్చింది. ఆ తరువాత కొద్దిరోజుల్లోనే ఆకాశవాణి హైదరాబాదు కేంద్రంలో గ్రామస్థుల కార్యక్రమాల ప్రయోక్త (Rurl Programme Producer) గా కన్నుమూసే వరకూ ఆ పదవిలోనే కొనసాగారు.

రేడియో రూపకాలు, రేడియో నాటికలు, అసమర్థుని జీవయాత్ర, పరివర్తన, మెరుపుల మరకలు, పిల్లతెమ్మెర, ప్రేమోపహతులు, శిథిలాలయం, యమపాశం, చీకటి గదులు అనే నవలలు రచించారు. ఈయన రచించిన 'పండిత పరమేశ్వర శాస్త్రి వీలునామా' నవలకు 1960 లో కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి కూడా లభించింది. ఈ విధంగా సాగుతున్న గోపిచంద్ సాహిత్య జైత్రయాత్ర అకస్మాత్తుగా 1962 నవంబరు 2 వ తేదీన ఆయన హృదయ స్పందనం ఆగిపోవడంతో ముగింపుకు వచ్చింది. ఈ వార్త ఆంధ్ర సాహితీ ప్రియులకు ఆశనిపాతమైంది. కాని ఆంధ్ర సాహిత్యావకాశంలో ధ్రువతారగా వెలుగొందే గోపీచంద్ ఆంధ్రపాఠలోకం హృదయాల్లో ఎప్పటికీ చిరంజీవులే.

**రచనలు :**

1943 నుంచి 1962 మధ్య ఈ పందొమ్మిది సంవత్సరాల కాలంలో గోపీచంద్ రచించిన నవలలు పదకొండు.

1. పరివర్తనం (నవల) – 1943
2. అసమర్థుని జీవయాత్ర (నవల) – 1947

3. పిల్లతెమ్మెర (నవలిక) : నవంబర్ 1960 – నుంచి 1961 వరకు 'యువ' మాసపత్రికలో సీరియల్గా వచ్చింది.
4. మెరుపుల మరకలు (నవల) – 6-11-1960 నుంచి 12-3-1961 వరకు ఆంధ్రప్రభ దినపత్రిక ఆదివారం అనుబంధాలలో సీరియల్గా వచ్చింది.
5. గడియపడని తలుపులు (నవలిక) – 1961
6. పండిత పరమేశ్వరశాస్త్రి వీలునామా (నవల) – సెప్టెంబర్ 1961
7. శిథిలాలయం (నవలిక) – నవంబర్ 1962
8. గతించని గతం (నవలిక) – 1962
9. చీకటి గదులు (అసంపూర్ణ నవల) – జనవరి 1960 నుంచి సెప్టెంబర్ 1962 వరకు 'యువ' మాసపత్రికలో సీరియల్గా వచ్చింది.
10. ప్రేమోపహతులు (అసంపూర్ణ నవల) - మే 1962 నుంచి సెప్టెంబర్ 1962 వరకు 'యువ' మాసపత్రికలో సీరియల్గా వచ్చింది.
11. యమపాశం (అసంపూర్ణ నవల) – ప్రథమ ముద్రణ రచయిత మరణానంతరం 1963.

**కథలు :**

1. శంబుక వధ – 1928
2. పట్టాభిగారి సోషలిజం – 1938
3. గీతాపారాయణం (కథ సంపుటి)
4. దేశం ఏమయ్యేట్టు (కథ సంపుటి)
5. భార్యల్లోనే వుంది (కథా సంపుటి)
6. దేవుని జీవితం (కథా సంపుటి)
7. తండ్రులు – కొడుకులు (కథా సంపుటి)
8. సరే కానివ్వండి (కథా సంపుటి)

## పండిత పరమేశ్వరశాస్త్రి వీలునామా – అనుశీలన:

ఈ నవలలో కథానాయకుడు కేశవమూర్తి రచయిత. ఇతడు మధ్యతరగతికి చెందినవాడు. కులం, గోత్రం లేని సుజాతను పెళ్ళి చేసుకుంటాడు. ఇది అతని అభ్యుదయ దృష్టికి నిదర్శనం. అతడు కొత్త నవలను రాయటం ప్రారంభించినప్పుడు ఈ నవల ప్రారంభమై, నవల ముగిసేవాటికి ఈ అసలు నవల కూడా పూర్తి అవుతుంది.

సుజాత పరమేశ్వరశాస్త్రి కూతురు, పరమేశ్వర శాస్త్రి భార్య చాలాకాలం కిందటే చనిపోయింది. వంట మనిషిగా వున్న వితంతువు సుందరమ్మకు శాస్త్రిగారి వల్ల సుజాత పుట్టింది. సుజాత తన కూతురు అనే విషయం పరమేశ్వర శాస్త్రికి తెలియదు. కారణం పిల్ల పుట్టగానే సుందరమ్మ ఒక స్కూలులో విడిచిపెట్టింది. ఆ స్కూలు జవాను నరసయ్య ఆ పిల్లను తీసుకొని పెంచాడు. ఒకసారి శాస్త్రిగారు ఆ పిల్లను చూసి, వాత్సల్యంతో చేరదీసి పెంచిపెద్ద చేశాడు. తన తండ్రి ఇష్టం లేకండా సుజాత కేశవమూర్తిని పెళ్ళిచేసుకుంది. ఆనాటి నుండి శాస్త్రిగారు ఆమెను ఇంట్లో నుంచి వెళ్లగొట్టాడు.

సుజాత అనాథ స్త్రీ కనకనే ఆమెలో కృతజ్ఞతా భావం ఎక్కువగా కనిపిస్తుంది. తనను పరమేశ్వరశాస్త్రి పెంచినారు కాబట్టి వారి యెడల కృతజ్ఞతా భావం వుంది. తనను పెళ్ళి చేసుకున్న కేశవమూర్తి యందు కూడా అలాంటి భావమే వుంది.

కేశవమూర్తి తన మిత్రులకు సహాయం చేయడం వలన వాళ్ళంతా శత్రువులయ్యారు. తన పెంపుడు కుమార్తెను పెళ్ళి చేసుకోవడం చేత కేశవమూర్తిని శత్రువుగా చూస్తున్నాడు పరమేశ్వరశాస్త్రి. అతని మిత్రులు, పరమేశ్వరశాస్త్రితో కలిసి కేశవమూర్తి మీద పగతీర్చుకోవాలని సిద్ధపడ్డారు. వృద్ధాప్యంలో తనను ఒంటరివాణ్ణి చేసి, తోడు – నీడ లేకుండా చేసినందుకు కేశవమూర్తి మీద కోపంగా వున్నాడు.

సీమంతం, శారద్వతుడు, రాధారమణ అనే మిత్రులు అనేక కారణాలవల్ల శత్రువులయ్యారు. ప్రపంచమంతా ఒక్కటై తనను ఒంటరి వాణ్ణి చేసి కక్షసాధించ దలచుకున్నట్లు కేశవమూర్తి భావిస్తాడు. అందుకే భార్యతో –

“ నాలో ఏమన్నా దోషం వుందేమోనని అప్పుడప్పుడు భయంగా వుంటుంది సుజాతా” అన్నాడు కేశవమూర్తి. తన చుట్టూ వున్న వాతావరణాన్ని కలుషితం చేసే లక్షణం కలవాడు కావడంవల్ల.

కేశవమూర్తికి-కన్యకామణి అనే చిన్న వేషాలువేసే నటికి అక్రమ సంబంధాన్ని అంటగడుతూ వ్యాసం రాస్తాడు సీమంతం.

సీమంతానికి డబ్బు మీద మొదట నుంచీ వ్యామోహం వుంది. పరమేశ్వరశాస్త్రి ఆస్తి మీదున్న ఆశతో సుజాతను పెళ్ళి చేసుకోవాలనుకున్నాడు కాని, సుజాత అతణ్ణి తిరస్కరించి కేశవమూర్తిని పెళ్ళిచేసుకుంది. ఈ కారణంగా వాళ్ళ సాంసారిక జీవితాన్ని నాశనం చేయాలనుకుంటాడు. ఇది నవలలోని ముఖ్యమైన సంఘటన. కేశవమూర్తికి లేని అక్రమ సంబంధాలను గూర్చి సుజాతకు ఆకాశ రామన్న ఉత్తరాలు రాస్తాడు. నవలలో సీమంతం ప్రతి నాయకుడు. కేశవమూర్తిని వ్యతిరేకించే వారికి నాయకుడు. సీమంతం వ్యతిరేకత రెండు విధాలుగా కనిపిస్తుంది. రచయితగా కేశవమూర్తిని వ్యతిరేకించటం, వ్యక్తిగతంగా కేశవమూర్తిని వ్యతిరేకించడం.

శాస్త్రిగారిలో పాండిత్యానికి, ఆస్తికి సంబంధించిన అహం తోడుకావటం వల్ల, తన అభిప్రాయాలే సమంజసమని తలంచేవాడు. అయితే కేశవమూర్తి-సుజాతలు అతని ఆస్తి అవసరం లేదనడంతో ప్రేమ విలువ తెలిసింది. సుజాత ద్వారా పెళ్ళి విలువ కూడా తెలిసింది పరమేశ్వరశాస్త్రికి.

“నేను నా ఆస్తి యావత్తూ సంస్కృత కళాశాల స్థాపనకు వ్రాయుదమని నిశ్చయించుకొంటి” నని చెప్పాడు. కాని యావదాస్తిని కేశవమూర్తికి చెందేటట్లు రాసి అందరినీ ఆశ్చర్యపరిచాడు పరమేశ్వరశాస్త్రి. ఈ హఠాత్పరిణామం కేశవమూర్తికి విజయాన్ని, సీమంతం మొదలైన వాళ్ళకు ఘోర పరాజయాన్ని కల్గించినట్లుగా రచయిత చిత్రించాడు. ఆ విధంగా ‘వీలునామా’ నిజమైన  తీర్పుగా చెప్పవచ్చు. పరమేశ్వరశాస్త్రి ఆస్తి మీద కేశవమూర్తి ఆశలేమీ పెట్టుకోలేదు. కాని అనుకోకుండా పరమేశ్వరశాస్త్రి వీలునామా వల్ల అతనికి ఆస్తి సంక్రమించిన తర్వాత కేశవమూర్తి మనస్తత్వం ఎలాగుందో తెలుసుకోవడం అవసరం.

‘వీలునామా’లో స్పష్టంగా రాయకపోయినా, వ్యక్తి స్వార్థానికి కాక సమాజ ప్రయోజనం నిమిత్తమే తన ఆస్తి ఉపయోగపడాలనీ పరమేశ్వరశాస్త్రి ఉద్దేశం. ఈ అవగాహనతోనే కేశవమూర్తిని రచయితగా అభిమానించే సుభాషిణి పరమేశ్వరశాస్త్రి ఆస్తితో ఒక ఆశ్రమాన్ని స్థాపించి, తనలాంటి వాళ్ళ జీవితాలను చరితార్థం చేసుకునే అవకాశం కల్పించమని కోరుతుంది. కాని కేశవమూర్తి దానికి అంగీకరించడు. అందుకు

అతడు చెప్పే ఒక కారణం 'భౌతిక సాన్నిహిత్యం' పెడతోవలు పట్టిస్తుందని. మొత్తం మీద కేశవమూర్తికి ఆశ్రమాన్ని స్థాపించటం ఇష్టం లేదని తెలుస్తుంది.

రచయిత కేశవమూర్తిని పరిణామశీలిగా చిత్రించదలచుకున్నాడు. మొదట్లో కేశవమూర్తిని 'మార్క్సిజం' ఆకర్షించింది. అతడు కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం తీసుకునేవాడే. కాని నాసరయ్యవంటి ఆరాచకవాదితో, ఎదుటి వ్యక్తి పట్ల శత్రుభావం ప్రదర్శించే అవివేకితో పరిచయం కలగటం వల్ల అతడు ఆ పార్టీకి దూరంగా ఉండిపోయాడు.

కేశవమూర్తి సినిమా రచయితగా మద్రాసు వెళ్ళేముందు - "సిద్ధాంత నిర్వచనం, పార్టీ నిర్మాణం అనే గట్లను దాటి జీవితం ప్రవహిస్తూ వుంది. ..మనిషి నీతిగా బ్రతికితే చాలు..." అనే అభిప్రాయం వ్యక్తం చేశాడు. పరమేశ్వరశాస్త్రి వీలునామా ద్వారా ఆస్తి సంక్రమించిన తర్వాత, నవలా ప్రారంభంలో మొదలు పెట్టి 'పురుషోత్తముడు' అన్న నవలకు కేశవమూర్తి ముగింపు వాక్యాలను రాశాడు. ఇవి ఈ నవలకు కూడా ముగింపు వాక్యాలే. ఈ ఘట్టంలో కొంత అరవింద తత్త్వాన్ని కూడా వివరించాడు. అందువల్ల కేశవమూర్తి రచించిన 'పురుషోత్తముడు' గోపీచంద్ రచించిన 'పండిత పరమేశ్వరశాస్త్రి వీలునామా' రెండూ ఒకటేనని కేశవమూర్తే పురుషోత్తముడని సూచన.

## పాదసూచికలు

1. గోపీచంద్ జీవితచరిత్ర – గోపీచంద్ స్మారక సంచిక పుట : 12
2. గోపీచంద్ జీవితచరిత్ర – గోపీచంద్ స్మారక సంచిక పుట : 11
3. గోపీచంద్ జీవితచరిత్ర – త్రిపురనేని సుబ్బారావు, గోపీచంద్ స్మారక సంచిక పుట : 11
4. గోపీచంద్ సాహిత్య జీవిత దృక్పథం – శ్రీ మాదిరాజు రంగారావు, భారతి, మార్చి, 1995.
   గోపీచంద్ సాహిత్యం - త్రిపురనేని సుబ్బారావు, యువభారతి సాహితీ సాంస్కృతిక సంస్థ, 5, కింగ్స్ వే, సికింద్రాబాద్ – 3.

నవల పేరు : **హృదయ నేత్రి**

రచయిత : **మాలతీ చందూర్**

అవార్డు పొందిన సంవత్సరం : **1992**

## రచయిత్రి జీవిత విశేషాలు :

1930 లో కృష్ణాజిల్లా, నూజివీడులో మాలతీ చందూర్ జన్మించారు. తనను, తన కుటుంబాన్ని పరిచయం చేసుకుంటూ "మల్లాది రామకృష్ణశాస్త్రిగారు, 'మాది కృష్ణా జిల్లా, పెద్దపీట వెయ్యండి' అని 'కృష్ణాతీరం' లో ఒకచోట అంటారు. మాది కూడా కృష్ణాజిల్లాయే, కృష్ణా జిల్లాలోని నూజివీడు. ఏలూరికీ-బెజవాడకీ మధ్య వున్న మా వూరికి రైల్వేస్టేషన్ వున్నా అది వూరికి పదమూడు మైళ్ళ దూరంలో వుంది. మాకు నూజివీడు స్టేషన్‌కంటే – అరటిపళ్ళ గెలతోక ముందు వుంచుకుని నిల్చుని వున్న హనుమాన్ జంక్షన్ తోనే ఎక్కువ పరిచయం. మా వూరు వెళ్ళాలంటే హనుమాన్ జంక్షన్ మీదుగానే వెళ్ళాలి. అప్పట్లో అగిరిపల్లి రోడ్డులేదు.మా నాన్నగారు జమీందార్ల దగ్గర పనిచేసేవారట. అదేదో కోటపాడో, వుయ్యూరో... నాకు సరిగ్గా తెలియదు. ఎస్టేటులో పనిచేసే వారట వాళ్ళతోపాటు" [1] అని అంటారు.

వీరి తల్లిదండ్రులకున్న ఆరుగురు సంతానంలో ఈమె చివరి సంతానం. ఈమె పదవ నెలలో తండ్రి చనిపోయారు. భారమంతా తల్లిపై పడింది. కుటుంబ భారమంతా తల్లి ఒక్కతే మోశారు. పిల్లలకు తండ్రిలేని లోటు కనిపించకుండా చూశారు. ఈ పరిస్థితుల ప్రభావంతో వీరి చదువు స్కూలు చదువుకే పరిమితమైంది. నూజివీడు, ఏలూరుల్లోని ఉన్నత పాఠశాల విద్యతో చదువు ఆపేశారు. "నేను కాలేజీలో చేరి ఏ బి.ఏ.నో చదివి వున్నట్లయితే టీచర్గానో , గుమాస్తాగోనో బతికేదాన్ని. కాలేజీ చదువు దక్కలేదు గాబట్టే రచయిత్రినయ్యాను"[2] అనే మాలతి జీవితంలో ముఖ్యమైన మలుపు చందూర్ ప్రవేశంతో చోటుచేసుకుంది మద్రాసులో స్థిరపడ్డాక మూడేళ్ళపాటు ఎక్కడికీ వెళ్ళకుండా సాహిత్య పఠనం చేశారు. మద్రాసు లిటరరీ సొసైటీయే ఆమె యూనివర్సిటీ అప్పుడే విశ్వసాహిత్యంతో పరిచయమయింది ఆ సమయంలోనే రేడియో ప్రసంగాలు చేసే అవకాశం దొరికింది. క్రమంగా కథలు రాయడం ప్రారంభించారు. ఆ విధంగా రూపుదిద్దుకుంది. ఆమె మొదటి కథ. అది 1950లో 'ఆనందవాణి' పత్రికలో అచ్చయిన 'రవ్వల దుద్దులు' కథ.

పద్నాలుగేళ్ళ వయస్సులో చలం, శ్రీశ్రీ, నండూరి, కొనకళ్ళ వంటి వారితో పరిచయం కలిగింది. అప్పటి నుండి ప్రముఖులైన తెలుగు కవుల రచనల్ని, టాల్స్టాయ్ , జేన్‌ఆస్టిన్, ఛార్లెస్ డికెన్స్, సోమర్సెట్

మామ్, పెరల్ ఎస్.బక్, ఠాగూర్ మొదలైన రచయితల గ్రంథాల్ని బాగా చదివారు. వారి స్ఫూర్తితో, తెలుగు కథా సాహిత్యానుభవంతో అనేక కథల్ని రాశారు. ఆ కథలనన్నింటిని ఎనిమిది సంపుటాలుగా ముద్రించారు.

అంతేగాక స్త్రీలు, గృహజీవనానికి సంబంధించి వంటలు-పిండివంటలు, అందాలు-అలంకారాలు, ప్రశ్నలు-జవాబులు, జాబులు-జవాబులు, మహిళలకు మధుర జీవనం మొదలైన పదిహేను పుస్తకాలు రాశారు. ఇవికాక ఎన్నో సాహిత్య వ్యాసాలు, సాహిత్యేతర వ్యాసాలు కూడా రాశారు.

తమిళంలో ప్రసిద్ధ రచయితలైన జయకాంతన్, కరుణానిధి, శివశంకరి, పార్ధసారథి, పుదుమైపిత్తన్, సుజాత వంటి వారి రచనలను తెలుగులోకి అనువదించారు.

ఇంకా దాదాపు 30 సంవత్సరాలుగా 'పాతకెరటాలు' పేరుతో ఆంగ్ల రచనల్ని పరిచయం చేస్తున్నారు.

47 సంవత్సరాలుగా భారతీయ పత్రికారంగంలోనే రికార్డుగా నిలిచిపోయేది ఆమె విశిష్ట శీర్షికా రచన. ఆంధ్రప్రభ వారపత్రికలో, ఆ తర్వాత స్వాతి వారపత్రికలోను వస్తున్నాయి. 12 సంవత్సరాలు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సెన్సార్లో సభ్యులుగా ఉన్నారు.

చాలాకాలం నుంచి దుర్గాబాయ్ దేశ్ముఖ్ మద్రాసులో స్థాపించిన ఆంధ్రమహిళా సభలో క్రియాశీలక పాత్ర నిర్వహిస్తున్నారు. వినియోగదారుల ఫోరం మేనేజింగ్ కమిటీలో సభ్యులుగా ఉన్నారు.

నిర్వాసిత మహిళలకు ఆశ్రమం కల్పించే 'ఆశ్రమ' సంస్థ సలహా సంఘం సభ్యురాలిగా ఉన్నారు. 'ఆంధ్ర మహిళా సభ ఆధ్వర్యంలో వర్కింగ్ గరల్స్ హాస్టల్'కి చైర్పర్సన్గా కూడా ఉన్నారు.

ఆంధ్రరాష్ట్రంలోను, మద్రాసులోను ఉన్న ప్రసిద్ధ అవార్డులన్నీ పొందారు. 1987 లో 'భూమిపుత్రి' నవలకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు పొందారు.

'హృదయనేత్రి' నవలకు 1992లో కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు పొందారు. ఈ నవలకే కర్ణాటక ప్రభుత్వం నుంచి 'అతేమబ్బె' అవార్డును, కొల్కతా నుంచి 'భారతీయ భాషాపరిషత్' అవార్డును స్వీకరించారు.

పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ పొందిన మాలతీచందూర్ ''ఇప్పుడొస్తున్న తెలుగు కథల్లో అద్భుతమైన వైవిధ్యం కనిపిస్తోంది. కుటుంబం బంధాల నుంచి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ దాకా ప్రతీ విషయం కథా వస్తువుగా ఒదిగిపోతోంది. రాజకీయం, ప్రాంతీయత, కులం, పారిశ్రామిక

రంగం, మహిళల, దళితుల, అంతర్జాతీయ సమస్యల్లో ఏవీ రచయితల దృష్టిని దాటి పోవడం లేదు. ముఖ్యంగా ఈ తరం కథకుల్లో కనిపిస్తున్న ఎవేర్నెస్, అభివ్యక్తిలో నిజాయితీ చూస్తే సంతోషంగా వుంది'' అన్న వీరి అభిప్రాయంలో మాలతీ చందూర్ గారి హృదయం ఎంత విశాలమో గ్రహించవచ్చు.

**రచనలు:**

**నవలలు:**

1. చంపకం 2. క్షణికం

3. లావణ్య 4. బ్రతకనేర్చిన జాణ

5. ఆలోచించు 6. సద్యోగం

7. జయలక్ష్మి 8. కృష్ణవేణి

9. కలల వెలుగు 10. ఏది గమ్యం – ఏది మార్గం

11. వైశాఖి 12. రెక్కలు చుక్కలు

13. మనసులోని మనసు 14. శిశిర వసంతం

15. శతాబ్ది సూర్యుడు 16. హృదయనేత్రి

17. చెదపురుగులు 18. కాంచన మృగం

19. ఎన్ని మెట్లెక్కినా 20. భూమి పుత్రి

21. మధురస్మృతులు 22. ఏమిటీ జీవితాలు

23. రాగరక్తిమ్ 24. మేఘమాల మేలిముసుగు మొ||నవి

**కథలు :**

1. రవ్వల దుద్దులు 2. డాబా ఇండ్లు

3. కోజీ కానర్ 4. శుషి

5. శంబుగం

**పత్రికల్లో నిర్వహించిన శీర్షికలు :**

1. వంటలు – పిండి వంటలు
2. అందాలు – అలంకారాలు

3. ప్రశ్నలు – జవాబులు
4. జాబులు – జవాబులు
5. మహిళలకు మధుర జీవనం

## హృదయనేత్రి – అనుశీలన

తెలుగులో వచ్చిన ఉత్తమ నవలల్లో ఇదొకటి. నాలుగు తరాల ఇతివృత్తం ఇందులో చెప్పబడింది. ప్రధాన పాత్ర గోపాలరావు. ఇతనిదొక సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబం. స్వాతంత్ర్యోద్యమం నేపథ్యంగా ఈ నవల రచింపబడింది. ముఖ్యంగా దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారి చీరాల, పేరాల పన్నుల నిరాకరణ ఉద్యమంతో ప్రారంభమైన నవల చివరికి చీరాలతోనే కథ ముగిసేటట్లు కల్పింపబడింది.

ఎవరికైనా బాల్యంలో ఏర్పడ్డ భావాలు మనసుమీద గాఢమైన ముద్రవేస్తాయి. మొక్క దశలో ఎటుకావాలంటే అటు వంచినట్లు, మనిషిని కూడా వంచవచ్చు అనేది గోపాలరావు వలన తెలుసుకోవచ్చు. సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో పుట్టిన గోపాలరావు చిన్నతనంలో అందరిలాగే తల్లిదండ్రుల ప్రభావాల కనుగుణంగా పెరిగాడు.

“రామలక్ష్మమ్మ తమ్ముడు వెంకట్రామయ్యకి అక్కగారంటే భయం, గౌరవం రెండు వున్నాయి. పెద్దలు సంపాయించిన పిత్రార్జితం అనుభవిస్తూ వున్న అతనికి, ఏ విధమైన ఆశయాలూ లేవు. అక్కగారిలా ఏదో చెయ్యాలనే తీవ్రమైన ఆరాటమూ లేదు. బేస్తులు, కుందేళ్ళు ఆడుతూ ఎన్ని రోజులయినా గడిపేయగలడు. మండువాలోగలి చుట్టూ విశాలమయిన పెరడు, దొడ్లో పాడిపశువులు, ఊళ్ళో పొలాలు, కమతగాళ్ళు కూడా అక్కర లేకుండా కౌలుకిచ్చిన పొలాలు, ఏడాది కొకసారి అయివేజు వచ్చేటువంటి మామిడి, కుంకుడుకాయల తోటలు, వడ్డించిన విస్తరిలాంటి జీవితం వెంకట్రామయ్యది. అతనికి ముగ్గురు మగపిల్లలు, ముగ్గురు ఆడపిల్లలు. గోపాలం రెండోవాడు”[3] ఇదీ గోపాలం కుటుంబ నేపథ్యం.

ఇలాంటి వాతావరణంలో పెరిగిన గోపాలరావు జీవితం సహజంగా తండ్రిలాగానే సాగుతుండేది. జీవితంలో అనుకోని విధంగా వచ్చిన మార్పుకు కారణం రాముడత్తయి అనబడే రామలక్ష్మి. ఈమె వెంకట్రామయ్య అక్కగారు. “రామలక్ష్మమ్మ జాతీయోద్యమంలో తిరగటం, భర్తతో కలిసి ఖద్దరు కట్టి, కల్లుదుకాణాల దగ్గర పికెటింగ్ చెయ్యటం, ఆ రోజుల్లో వచ్చేటువంటి కృష్ణాపత్రిక, ఆంధ్రపత్రిక వంటి పత్రికలు చదవడం ఆ ఇంట్లో అందరికీ విడ్డూరంగా, వింతగా, భయంగా వుండేది”[4].

20వ శతాబ్ది ప్రారంభంలో ఆంధ్ర ప్రాంతంలో సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబాల్లో స్త్రీలు ఉండే దానికి భిన్నంగా ఉంది రామలక్ష్మి జీవితం. అందుకే ఆమె ఉద్యమంలో తిరగ గలిగింది. రామలక్ష్మమ్మ భర్త వాసుదేవరావు న్యాయవాది. ఆయన గాంధీ అనుయాయులు, నూలు వడకటం, తను వడికిన నూలుతో నేసిన బట్టలు కట్టుకోటం, విదేశీ వస్తు బహిష్కరణ, ఇలా స్వాతంత్ర్యోద్యమంలో అనేక విధాల పాల్గొంటుంటారు.

ఈ నవలలో బెజవాడ కాంగ్రెస్ సభ, కాకినాడ కాంగ్రెస్ సభ, శారదాబిల్లు, ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య మరణం, సైమన్ కమీషన్ రాక, సర్దార్ భగత్సింగ్ కేసు, లాలా లజపతి రాయ్ మరణం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం, రెండవ ప్రపంచ యుద్ధం, కస్తూరి బాయి మరణం, భారతదేశ స్వాతంత్ర్య సిద్ధి, భారత-పాకిస్తాన్ విభజన, దాని సందర్భంగా మారణహోమం, మహాత్మాగాంధీ మరణం, దేశ ఎన్నికలు, ఎమర్జెన్సీ, ఇందిరాగాంధీ మరణం మొదలైన చారిత్రాత్మక ఘట్టాలను పొందుపరిచారు. ఇన్ని ఘట్టాలను వివరించారేగాని, అవి జరిగిన తేదీలు ఎక్కడా పేర్కొనలేదు. ఈ ఘట్టాలన్నీ చీరాల పన్నుల నిరాకరణ ప్రభావానికి సహకారాలుగా ఉన్నాయి.

ఆనాటి సంప్రదాయ కుటుంబంలో పుట్టిన రామలక్ష్మమ్మ-వాసుదేవరావులు గాంధీగారి ఆశయాల్ని తూ.చ. తప్పక ఆచరించేవారు. అందుకే ఎంతోమందికి వ్యతిరేకమయ్యారు. అంతేగాక హరిజనులంటే అల్లంత దూరాన ఉంచే బ్రాహ్మణ కుటుంబాల్లో, రామలక్ష్మి హరిజన బాలుడిని తోటమాలిగా పెట్టుకుని, వాడికి చదువు స్వయంగా చెబుతూ గాంధేయవాదిగా నిరూపించుకున్నారు.

ఎంతోమంది మగవాళ్ళు చెయ్యలేని ధైర్యం, తెగువ రామలక్ష్మికి ఉన్నాయి. గోపాలంతో "నాన్న అమ్మలాంటి పిరికిపందలు వుండబట్టే.... భారతమాత... సంకెళ్లలో పడి ఏడుస్తోంది.. . .. ఒక్క కాళ్ళూ చేతులకే కాదురా... మన మనసులకి, మాటలకి కూడా సంకెళ్ళు వేశారురా" అనగలిగినది స్త్రీ ఆనాడు సమాజంలో కనిపించడం చాలా అరుదు.

చీరాల – పేరాల పన్నుల నిరాకరణోద్యమం ప్రజలంతా ఐకమత్యంతో చేశారు. ఊరూ వాడా ఏకమై పసిపిల్లల దగ్గర నుండి పండు ముసలి వాళ్ళ వరకు మొత్తం ఊరు ఖాళీచేసి ఊరు చివర రామనగర్లో గుడిసెలు వేసుకుని ఉంటున్నారు. ప్రజలకు ఇష్టం లేని మునిసిపాలిటీని బ్రిటీష్ ప్రభుత్వం వారు వారి మీద బలవంతంగా రుద్ది పన్నులు పెంచి ప్రజల్ని పీక్కుతింటున్నారు.

ఆనాటి ప్రజల పట్టుదల చూస్తే ఎలాంటివారికైనా ఉద్యమ స్ఫూర్తి కలగక మానదు. అయితే ముందుండి నడిపే నాయకుడు కావాలి అలాంటి నాయకుడుగా దుగ్గిరాల వారు దొరికారు. అది ప్రజల అదృష్టం.

"గాంధీజీకి మనం మాట యిచ్చాం. మునిసిపాలిటీ రద్దు అయ్యేదాకా... మనం యిక్కడి నుంచి కదలకూడదు. మనకోసం... గోపాలకృష్ణయ్య గారు జైలుకెళ్ళారు. వారు ఆరంభించిన యీ పన్నుల నిరాకరణ మనం చివరి దాకా సాగించాల్సిందే"[5] అన్న వారి ధోరణి పట్టుదల చూస్తే త్యాగాలకు వెనకడుగు వేసే ప్రసక్తి లేదని నిరూపిస్తున్నారు. అంత నిస్వార్థంగా చేశారు కాబట్టే అనుకున్నది సాధించారు.

చీరాలలో మరొక ప్రముఖ ఉద్యమకారిణి జానకమ్మ. ఈమె ఆ ఊళ్ళో అందరికి తలలో నాలుక వంటిది. పైగా బాల్య వితంతువు. శ్రోత్రియ కుటుంబం కనుక యుక్తవయసు రాగానే జుట్టు తీయించారు. వంట యింటికే పరిమితం చేశారు. కొంతకాలానికి మహాత్ముని బోధనలకు, దుగ్గిరాల వారి ప్రభావానికి లోనై, ఖద్దరు కట్టడం ఆరంభించింది. నెత్తిమీద ఖద్దరు మూట పెట్టుకుని ఇల్లిల్లు తిరిగి అమ్మేది. చీరాల పేరాల గ్రామాల్లో ఆమెకు తెలియని వ్యక్తి లేడంటే అతిశయోక్తి కాదు. మంచికి-చెడుకి అనుకునే కరుణామూర్తి. ఎవరైనా కష్టాల్లో వుంటే, అది కడజాతి – అగ్రజాతి అనే భేదం లేకుండా అందరికీ అన్నివిధాలా సహాయపడేది.

పది నెలలపాటు దుగ్గిరాల వారి ప్రోత్సాహంతో సాగిన పన్నుల నిరాకరణోద్యమం వలన ప్రభుత్వం దిగివచ్చి, వసూళ్ళి తాత్కాలికంగా వాయిదావేస్తే, ప్రజలు రామనగర్ నుండి తిరిగి ఊళ్ళోకి వచ్చారు.

బెజవాడ కాంగ్రెస్ సభలు జరిగేనాటికి గోపాలరావు చిన్నవాడు. అయినా ఆ సమావేశాల్లో గాంధీ ఉపన్యాసానికి ప్రజల జయజయ ధ్వానాలు, మిగిలినవారి ఉపన్యాసాలు విన్నాడు. అవి గోపాలరావు బుర్రలో ఒకరకమైన ఉద్రేకం, ఉత్తేజం కలిగించాయి. ఆ నినాదాలు, వాడి చెవుల్లో గింగురుమన్నాయి. ఆ చిన్ననాటి జ్ఞాపకాలు మనసులో బాగా ముద్రవేశాయి.

కాకినాడ కాంగ్రెస్ సభలకి గోపాలరావు అత్తయ్య వెళ్లలేకపోయింది. అందుకే గోపాలరావు చూడలేకపోయాడు. అయినా జానకమ్మగారి వలన అక్కడి విశేషాలు విన్నాడు. గాంధీగారు ఆ సభలకి రాలేదు. దుగ్గిరాల వారే ఆ సభల్లో పెద్దగా ఆకట్టుకున్నారు. బులుసు సాంబమూర్తిగారు కొడుకు చనిపోయిన

దిగులుతో ఉన్నా, అన్నీ తానై ఆ సభలు దిగ్విజయంగా నిర్వహించారు. ఈ విషయాన్ని సరోజినీ నాయుడు ఆ సభలో తెలియజేస్తుంటే ప్రతి ఒక్కరు సాంబమూర్తిగారిని కొనియాడినారు. గుమ్మడిదల దుర్గాబాయమ్మ పదిహేనేళ్ళ బాలిక వాలంటీరుగా చేస్తూ అందరిని ఆకట్టుకుంది. జవహర్లాల్  నెహ్రూను కూడా గేటు దగ్గర టికెట్ కావాలని ఆటకాయించిన ధైర్యశాలి అనీ, ఈ విషయాలన్నీ జానకమ్మగారు చెబుతుంటే అందరితోపాటు గోపాలరావు వింటున్నాడు. ఇలాంటి ఉత్తేజాన్ని కలిగించే సంఘటనలు భవిష్యత్తులో మహోన్నతుడుగా కాబోయే గోపాలరావు మనస్సులో నాటుకున్నాయి. అవి చెరగని ముద్రవేశాయి.

గాంధీ మహాత్ముడు హిందూ-ముస్లిం ఐక్యత కోసం నిరాహారదీక్ష ప్రారంభించారు. వారి అనారోగ్యం పట్ల దేశమంతా భయంతో, ఆదుర్దాతో కదిలిపోతూ వుంది. ఒక్కోరోజు గడిచేకొద్దీ మహాత్ముని దేహబలం క్షీణించసాగింది. దేశం నలుమూలలా హిందూ-ముస్లింలు ఐక్యత కోసం సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. ఆ విధంగా 20 రోజులు గడిచాయి. దేశం యావత్తూ అన్ని మతాలవారు ఏకోన్ముఖ లక్ష్యంతో సమైక్యతతో కలిసి మెలిసి వుంటారని, ఆయా మతాల నాయకులు మహాత్మునికి మాట ఇచ్చారు. 21వ రోజున గాంధీ అందరి అభిప్రాయాలు తీసుకొని నిమ్మరసం తాగి దీక్షవిరవించారు. అప్పటి వరకు మత మౌఢ్యంతో ఆవేశకావేషాలు పెచ్చు పెరిగిన దేశంలో ఎవరికి వారు హింసా ప్రవృత్తితో చెలరేగి పోతున్నారు. వారందరిని ఏకతాటిపై తీసుకురావడానికి, సోదరులుగా కలిసిమెలిసి ఉంచడానికై గాంధీ చేసిన ప్రయత్నం ఫలించింది. గొప్పవారు చేసిన మంచిపని ఏదీ వృధాకాదని తెలియజేయడానికేనని దీనివలన గ్రహించవచ్చు.

గాంధీ మహాత్ముని ఆశయాలతో సత్యాగ్రహ ఆశ్రమాలు దేశంలో చాలా చోట్ల ఏర్పాటు చేశారు. అనాథలుగా వున్న రోగగ్రస్తులకు ఆశ్రయ మీయడానికై ఏర్పాట్లు చేయబడ్డాయి. అలాంటి ఆశ్రమాల వలన ఇతరులకు, రోగులకు సేవచేసే ఉత్తమ భావాల్ని అలవాటు చేసుకునే పద్ధతి ఏర్పడుతుంది.

ఆ రోజుల్లో స్వాతంత్ర్యోద్యమ నాయకుల్ని జైల్లో పెట్టినప్పుడు దొంగలు, రౌడీలు, ఖూనీకోరులతో పాటు కలిపి పెట్టేవారు. అక్కడ పడే బాధల్ని సహించలేక 'జితేంద్రనాథ దాసు' అనే బెంగాలీ యువకుడు దానికి వ్యతిరేకంగా జైలులోనే నిరాహారదీక్ష చేపట్టాడు. ఆ విధంగా ఇరవై మూడు రోజులు దీక్ష సాగించి, 64వ రోజున అసువులు బాశాడు. అతని మృతదేహాన్ని కలకత్తా తీసుకెళ్ళుతున్నప్పుడు ప్రతి రైల్వే స్టేషనులోను వేలాది మంది ఆ అమరజీవికి అంజలి ఘటించారు. కలకత్తాలో ఆరు లక్షల మంది స్మశానం దాకా వెళ్ళి ఆ

వీరునికి ఆఖరి వీడ్కోలు పలికారు. గాంధీ సిద్ధాంతాలను ఆనాటి యువకులు కూడా నియమ నిష్ఠలతో పాటించే వారనడాని ఇదొక మంచి తార్కాణం.

గోపాలరావుకు చిన్నతనంలో రాముడత్తయ్య, వాసుదేవరావు నాటిన బీజాలు బాగా పనిచేసినాయి. చివరికి అతని కొడుకు బి.ఏ. పూర్తి చేసి ఈ వ్యవస్థ మీద, ప్రభుత్వం మీద వ్యతిరేకతతో విప్లవ కారుల్లో కలిసిపోయాడు. వారిలోనే ఒక అమ్మాయిని పెళ్ళి చేసుకున్నాడు. వారికి పుట్టిన ఆడపిల్లను తన తండ్రి గోపాలరావు దగ్గరికి పంపించాడు. ఆ తర్వాత తాను ఏమైందీ ఆచూకీ తెలియదు.

అలాగే అదేరక్తం నుండి పుట్టిన పిల్ల కాబట్టి స్వరాజ్యం తాతయ్య భావాలతో పెరిగింది. అన్యాయం ఎక్కడ జరిగినా సహించేదికాదు. చివరికి తోటి స్నేహితురాలికి జరిగిన అన్యాయాన్ని నిలదీసినందుకు ఎమర్జెన్సీ రోజులు కనుక జైల్లో వేశారు. అయినా దిగులు పడక తన విధానంలోనే నడిచేది.

'ఎమర్జెన్సీ'ని గోపాలరావు వ్యతిరేకిస్తే మనమరాలు స్వరాజ్యం సమర్థించేది. దేశంలో అన్ని పనులు సక్రమంగా సమయానికి జరుగుతున్నాయని వాదించేది. ప్రారంభం నుంచి కాంగ్రెస్ వారి అయిన గోపాలరావు చివరికి వ్యతిరేకించసాగాడు. ప్రారంభంలో ఎన్నికలప్పుడు అందరి కోరికపై చీరాలలో ఎమ్.ఎల్.ఏగా పోటీ చేశాడు. నిజానికది ఇష్టంలేదు. ఆ పదవిలో ఉన్నా బీదల కోసమై పాటుపడేవాడు. ఆ పదవి పోయాక జీవన భృతికై న్యూస్ పేపర్ లో సబ్-ఎడిటర్గా చేశాడంటే, ఎమ్.ఎల్.ఏగా ఎంత నిజాయితీగా చేశాడో తెలుసుకోవచ్చు. అందుకే ఇందిరాగాంధీ మంచిదేగాని, ఆమె పక్కనున్న సలహాదారులే చాలా దుర్మార్గులు. వారి వలననే ఆమె ఎమర్జెన్సీ పెట్టి అపఖ్యాతి పాలైందని వాదించడంలో అతని అభిప్రాయం గ్రహించవచ్చు.

జానకమ్మగారు చివరి దశలో ఉండి గోపాలరావుకి కబురు చేసింది. అతడు స్వరాజ్యంతోపాటు వస్తే, రామలక్ష్మి చనిపోయే ముందు తనకిచ్చిన ఇంటి కాగితాలిచ్చి, దానితోపాటు తాను సంపాదించిన పదివేలు ఇచ్చి ఏదైనా మంచి పనికి వినియోగించమంది. దీనినిబట్టి గోపాలరావు ఎంత స్వేచ్ఛ మనస్కుడో తెలుసుకోవచ్చు. ఆ డబ్బుతో స్వరాజ్యం వృద్ధులకోసం అనాథశ్రమాన్ని నడపదలచుకుంటే కాదన్నాడేగాని, పూర్తిగా వ్యతిరేకించలేదు. పెళ్ళికాని స్వరాజ్యం జీవితం వృద్ధుల సేవకై త్యాగం చేయడంలోగల ఉదాత్తత ఎంత మందికి ఉంటుంది.

త్యాగధనుల జీవితాలు తమ ఒక్కరి జీవితాలేగాక, వారి కుటుంబమంతా అదే ఆశయాలకు కట్టుబడి ఉంటారనడానికి మంచి తార్కాణమిది. ఇలాంటిది భావితరాల వారికి ఒక ఉపదేశంలాంటిది. గోపాలరావు, రామలక్ష్మి, వాసుదేవరావు, జానకమ్మ, స్వరాజ్యం ఈ పాత్రలన్నీ యువతకు మంచి మార్గదర్శకాన్నందించేవే. అనేక పెడత్రోవలు పడుతున్న నేటి యువత 'హృదయనేత్రి' లాంటి సందేశాత్మక నవలలు చదివి మంచి మార్గాన్ని, దేశం కోసం నిస్వార్థంగా పాటుపడటం, సామాజిక సేవచేయడం లాంటివెన్నో దీనిద్వారా తెలుసుకునే అవకాశం కల్పించారు మాలతీచందూర్గారు . కనుకనే దీనిని కేంద్ర సాహిత్య అకాడమీవారు ఉత్తమ నవలగా గుర్తించి అవార్డు నీయడం సర్వజనాంగీకారమేనని వెల్లడించవచ్చు.

## పాదసూచికలు

1. భూమి పుత్రి నుంచి హృదయనేత్రి వరకు – ఈనాడు, ఫిబ్రవరి 2005
2. భూమి పుత్రి నుంచి హృదయనేత్రి వరకు – ఈనాడు, ఫిబ్రవరి 2005
3. భూమి పుత్రి నుంచి హృదయనేత్రి వరకు – ఈనాడు, ఫిబ్రవరి 2005
4. హృదయనేత్రి – పుట : 9
5. హృదయనేత్రి – పుట : 9
6. హృదయనేత్రి – పుట : 25

నవల పేరు : **కాల లేఖలు**

రచయిత : **నవీన్**

అవార్డు పొందిన సంవత్సరం : **2004**

## రచయిత జీవిత విశేషాలు :

నవీన్గారు పుట్టినతేది 24 డిశెంబరు 1941. పుట్టిన గ్రామం మద్దిరాల తాలూకా, సూర్యాపేట, నల్లగొండ జిల్లా. వరంగల్ జిల్లా వావిలాల తాలుకా జనగాం వీరి స్వగ్రామం. వీరి తల్లిదండ్రులు దొంగరి నారాయణ, పిచ్చమ్మ.

మూడో తరగతి వరకు స్వగ్రామం వావిలాలతో, ఏడో తరగతి వరకు తిర్మలగిరి, సూర్యాపేటలో, పదోతరగతి వరకు ఏ.వి. హైస్కూల్, వరంగల్లో చదివి 1957 లో ప్యాసయ్యారు. కుటుంబ ఆర్థికస్థితి బాగాలేకపోవడం వల్ల ఒక సంవత్సరం విద్యాభ్యాసానికి ఆటంకం కలిగింది. 1958లో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజి వరంగల్లో పి.యు.సి.లో చేరి 1962 లో నుండి 1964 వరకు ఉస్మానియా యూనివర్శిటీ, హైదరాబాద్లో ఎమ్.ఏ. అర్థశాస్త్రం ( ఎకనామిక్స్) ప్యాసయ్యారు. 1962 వ సంవత్సరంలో తన మేనమామ కూతురు అనసూయతో వివాహం జరిగింది.

1964 నవంబర్లో అర్థశాస్త్ర అధ్యాపకునిగా ప్రభుత్వ నాగార్జున డిగ్రీ కళాశాలలో నియామకం పొందారు. అక్కడ నవంబర్ 1964 నుండి డిసెంబర్ 1970 వరకు నల్గొండ ప్రభుత్వం కళాశాలలో పనిచేశారు. జనవరి 1971 నుండి సెప్టెంబర్ 1982 వరకు ప్రభుత్వ ఎస్.ఆర్.ఆర్. డిగ్రీ కాలేజీ, కరీంనగర్లో పనిచేశారు. అక్టోబరు 1982 నుండి జులై 1987 వరకు ప్రభుత్వ పింగళి మహిళా డిగ్రీ కళాశాలలో పనిచేశారు. ఆగస్టు 1987 నుండి జూన్ 1990 వరకు ప్రభుత్వ డిగ్రీ కాలేజి, భద్రాచలంలో పనిచేశారు. జులై 1990 నుండి జనవరి 1993 వరకు మళ్ళీ ప్రభుత్వ పింగళి మహిళ కాలేజిలో పనిచేశాక ఫిబ్రవరి 1993 లో ప్రిన్సిపాల్గా పదోన్నతిని పొంది ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నర్సంపేటలో మే, 1995 వరకు పని చేశారు. మే, 1995 నుండి ప్రభుత్వ పింగళి మహిళా డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్గా పని చేసి అదే కాలేజి నుండి 31 జులై, 1996 లో పదవీ విరమణ చేశారు.

1978 లో కొందరు మిత్రులతో కలిసి కరీంనగర్ ఫిల్మ్ సొసైటీని స్థాపించి ఆ సంస్థకు అధ్యక్షుడిగా 1982 వరకు పనిచేశారు. 1987 నుండి ఇప్పటి వరకు వరంగల్ ఫిల్మ్సొసైటీ అధ్యక్షునిగా పనిచేస్తున్నారు. ఇండో అమెరికన్ సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ స్టడీస్. హైదరాబాద్లోనూ , లోక్సత్తాలోనూ వీరికి శాశ్వత సభ్యత్వం ఉంది. బాల్యం నుండి రచనలు చెయ్యాలన్న తపన ఉండేది. నాల్గోతరగతి చదువుతున్న రోజుల్లోనే 'రత్నాకరుడు' అనే పేరుతో ఓ కథ రాసి చందమామ పత్రికకు పంపించారు. ఏ.వి. హైస్కూల్లో చదువుకుంటున్న రోజుల్లో ఓ లిఖితమాన పత్రికకు ఎడిటర్గా పనిచేశారు. అక్కడే మహాకవి విశ్వనాథ సత్యనారాయణగారి తమ్ముడు విశ్వనాథ వెంకటేశ్వర్లు గారి శిష్యరికం లభించింది. తను రాసిన కథల్ని వారికి చూపిస్తే "కథానికా రచయితగా కృషిచేస్తే నీకు గొప్ప భవిష్యత్తు ఉందిరా!" అన్న ఆయన ఆశీస్సులు లభించాయి.

1958లో వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో నాలుగేళ్ళ చదువుకోవడం రచయితగా నవీన్ జీవితంలో గొప్ప మలుపు తెచ్చింది. ఆచార్యులు ఇరివెంటి కృష్ణమూర్తి జి.వి. సుబ్రహ్మణ్యం, వేటూరి ఆనందమూర్తి, పేర్వారం జగన్నాథం, కె.ఎస్. ఉపాధ్యాయ, టి.జి.వైద్యనాథన్, ఐజాక్ సెక్వేరా లాంటి గొప్ప అధ్యాపకుల శిష్యరికంలో సాహిత్యాన్ని గూర్చి, ఇతర అనేక విషయాలను గూర్చి ఎన్నో కొత్త విషయాల్ని తెలుసుకొని, ఆకళించుకున్నారు.

ఈ కాలేజీలో పియుసి చదువుతున్నప్పుడే 1959 లో తన మొట్టమొదటి కథ 'చితికిన జీవితం' రాశారు. వాస్తవంగా జరిగిన ఓ సంఘటన ఆధారంగా ఈ కథ రాశారు. కళాశాలలో ప్రతి సంవత్సరం జరిగే కథల పోటీలో ఈ కథకు ద్వితీయ బహుమతి లభించింది. ఆ కళాశాల నుండి ప్రతి సంవత్సరం వెలువడే 'జ్యోతి' అనే మ్యాగజైన్లో ఈ కథ ప్రచురించబడి అనేక మంది తోటి విద్యార్థుల ప్రశంసల్ని అందుకుంది.

ఈ కాలేజీలో చదువుతున్న రోజుల్లోనే వరవరరావు, గంట రామారెడ్డి, గీట్ల జనార్ధనరెడ్డి, సి. రాఘవాచారి, పి. శివకుమార్, వి. తిరుపతయ్య, ఎం. సత్యనారాయరెడ్డి, నాగిళ్ళ రామశాస్త్రి, సాయిరెడ్డి, బాసిరి సాంబశివరావు, ఈదారెడ్డి లాంటి సాహిత్యంలో అభినివేశం ఉన్న తోటి విద్యార్థులతో స్నేహం లభించింది.

1959 నుండి 1962 వరకు వరంగల్లో కాళోజీ రామేశ్వరరావు స్థాపించిన 'మిత్రమండలి' అన్న సాహితీ సంస్థకు కన్వీనర్గా పనిచేసే అవకాశం లభించింది. ఈ సంస్థ ద్వారా కాళోజీ సోదరులతోనూ, ఇతర

అనేక మంది సాహితీవేత్తలతోనూ సాన్నిహిత్యం ఏర్పడింది. వరంగల్లో ఈనాటికీ పనిచేస్తున్న 'మిత్రమండలి' రచయితలకు శిక్షణ ఇచ్చే 'రైటర్స్ వర్క్షాపు ' లాంటిది. ఈ సంస్థకు కన్వీనర్గా పనిచేసిన వీరు ఇక్కడే సాహిత్యాన్ని గూర్చి ఎన్నో అమూల్యమైన పాఠాల్ని నేర్చుకున్నారు.

1962 నుండి 1964 మధ్యకాలంలో హైదరాబాద్లో ఎం.ఏ. చదువుతున్న రోజుల్లో తీవ్రమైన మానసిక అశాంతికి గురయ్యారు. ఈ అనుభవాన్నే తర్వాత 'అంపశయ్య' నవలగా మలిచారు. 1969 లో 'అంపశయ్య' నవల ప్రచురణ జరగడంతో వీరికి తెలుగు సాహిత్యంలో శాశ్వతమైన స్థానం లభించింది.

1966 లో వరవరరావు, గంటరామరెడ్డి, వే.నరసింహారెడ్డిలతో 'సృజన' త్రైమాసిక పత్రికను స్థాపించారు. బి.ఏ. చదువుతున్న రోజుల్లోనే కార్ల్మార్క్స్ను , సిగ్మండ్ ఫ్రాయిడ్ను , చార్లెస్ డార్విన్ను , జాన్పాల్ సార్త్రేను , బెట్రాండ్ రస్సెల్ను అధ్యయనం చేశారు. నవీన్ను రచయితగా మలచడంలోనూ, ఆయన జీవిత దృక్పథాన్ని నిర్ణయించడంలోనూ ఈ ఐదుగురు మేధావుల ప్రభావం గాఢంగా పనిచేసింది. తెలుగు రచయితల్లో నవీన్ను అత్యంత గాఢంగా ప్రభావితం చేసిన రచయితలు చలం, శ్రీశ్రీ, బుచ్చిబాబు.

వీరికి 1973 లో 'ఆంధ్రజ్యోతి' వారపత్రిక నిర్వహించిన కథల పోటీలో 'హత్య' కథకు ప్రథమ బహుమతి, 1984 లో 'స్వాతి' మాసపత్రిక నిర్వహించిన కథల పోటీలో 'బలి' కథకు ప్రథమ బహుమతి, 1985లో 'పల్లకి' వారపత్రిక నిర్వహించిన కథల పోటీలో 'దాడి' కథకు ప్రథమ బహుమతి, 1986 లో 'ఆంధ్రజ్యోతి' వారపత్రిక నిర్వహించిన కథల పోటీలో 'చెర' కథకు బహుమతి, 1986 లో 'ఆంధ్రప్రభ' వారపత్రిక నిర్వహించిన కథల పోటీలో 'తెర' కథకు బహుమతి లభించాయి.

వీటితోపాటు ఇంకా 1994 లో 'అంతస్స్రవంతి' నవలకు ఉత్తమ నవలగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంవారి పురస్కారం, 1997 లో కేంద్ర ప్రభుత్వ మానవవనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖలోని సాంస్కృతిక విభాగం నుండి రెండేళ్ళకు (1997-99) సీనియర్ ఫెలోషిప్, 1998లో విశాల సాహిత్య అకాడమీ (జగిత్యాల)వారి లైఫ్టైమ్ ఎచీవ్మెంట్ అవార్డు, 1999 లో జ్యేష్ఠ లిటరరీ ట్రస్టు (విశాఖపట్టణం) వారి ఉత్తమ ఇంగ్లీషు అనువాదకుడిగా అవార్డు, 2001 లో రవిశాస్త్రి స్మారక అవార్డు (హైదరాబాద్), 2002 లో పులికంటి సాహితీ సత్కృతి వారి (తిరుపతి) లైఫ్టైమ్ ఎచీవ్మెంట్ అవార్డులు లభించాయి.

వీరి నవలలు, కథలు ఇతర భాషలలోకి అనువాదమయ్యాయి. 1999 లో అంపశయ్య నవలను 'శరశయ్యప' గా ప్రొఫెసర్ లీలావతి, ఆంధ్రా యూనివర్శిటీ గారిచే హిందీలోకి అనువదించబడి అట్లాంటిక్ పబ్లిషర్స్ అండ్ డిస్ట్రిబ్యూటర్స్, న్యూఢిల్లీ వారిచే ప్రచురితమయింది. నవీన్ రచించిన 11 కథల్ని ఇంగ్లీషులోకి అనువదించి డా||ఎం. రాజేశ్వర్ ఎడిటర్గా అట్లాంటిక్ పబ్లిషర్స్ అండ్ డిస్ట్రిబ్యూటర్స్, న్యూఢిల్లీ వారు 'లైఫ్ స్కేప్స్' పేరుతో ప్రచురించారు. నవీన్ రచించిన 'కరుణ', 'మౌనరాగాలు', నవలల్ని శ్రీశ్రీనివాసన్ కన్నడంలోకి అనువదించి 1980లో పుస్తకాలుగా ప్రచురించారు. నవీన్ రచించిన చాలా కథలు హిందీలోకి, కన్నడంలోకి, తమిళంలోకి అనువదించబడి, ఆయా భాషా పత్రికల్లో ప్రచురించబడ్డాయి. నవీన్ 'ఆంధ్రజ్యోతి' వారపత్రికలో 'చాయ్ - పానీ' పేరుతోనూ, ఆహ్వానం పత్రికలో 'ఓ జీవిత శకలం' పేరుతోనూ, 'వార్త' పత్రికలో 'జీవిత శకలం' పేరుతోనూ కాలమిస్టా రచనలు చేశారు. ప్రస్తుతం 'ప్రజాశక్తి' దినపత్రికలో 'జీవనశైలి' పేరుతో రెండేళ్ళ నుండి శీర్షిక నిర్వహిస్తున్నారు.

సాహిత్యం తర్వాత నవీన్కు అత్యంత అభిమాన విషయం సినిమాలు. ఆర్ట్ సినిమాలను గూర్చిన ఎన్నో వ్యాసాలను నవీన్ అనేక పత్రికల్లో ప్రచురించారు. గత ముప్పై సంవత్సరాలుగా కరీంనగర్ తర్వాత వరంగల్ ఫిల్మ్ సొసైటీల అధ్యక్షునిగా కొన్ని వందల జాతీయ, అంతర్జాతీయ చిత్రాలను తను చూస్తూ ఫిల్మ్ సొసైటీ సభ్యులకు చూపించడంలో ప్రధానపాత్ర నిర్వహించారు. 2000 సంవత్సరానికి ఉత్తమ తెలుగు చలనచిత్రాలకిచ్చే నంది అవార్డులను నిర్ణయించే జూరీలో నవీన్ సభ్యునిగా పనిచేశారు.

**రచనలు :**

నవలలు : అంపశయ్య (1969)

విచలిత (1971)

ముళ్ళపొదలు (1976)

సౌజన్య (1976)

సంకెళ్ళు (1976)

అగాధాలు (1977)

కరుణ (1977)

దాగుడు మూతలు (1978)

చీకటి రోజులు (1979)

మౌనరాగాలు (1979)

తారుమారు (1980)

అనురాగ స్రవంతి (1981)

ప్రత్యూష (1981)

అందమె విషాదం (1982)

తీరని దాహం (1983)

చెమ్మగిల్లని కన్నులు (1984)

చీకటి మూసిన ఏకాతంలో (1985)

ప్రమాదాల్లో ప్రమదలు (1987)

అంతస్స్రవంతి (1991)

మనోరణ్యం (1992)

విమెన్స్ కాలేజీ (1994)

దృక్కోణాలు (1998)

రక్త కాసారం (2000)

బాంధవ్యాలు (2001

కాలరేఖలు (2002)

**కథలు:** వీరు దాదాపు 60 కథల వరకు రచించారు. వీటిల్లో 15 కథలతో 'లైఫ్ ఇన్ ఎ కాలేజ్' అన్న పేరుతో ఒక సంకలనం 1975లో వెలువడింది. అలాగే మరో 20 కథలతో 'ఎనిమిదో అడుగు' అనే పేరుతో 1999లో మరో సంకలనం వెలువడింది.

**వ్యాసాలు:** వీరు యాభైకి పైగా సాహిత్య వ్యాసాలు, వందకు పైగా పుస్తక సమీక్షలు రాశారు. వీటిలో కొన్నింటిని కలిపి 2001లో 'నవీన్ సాహిత్య వ్యాసాలు' అన్న పేరుతో ఒక పుస్తకం ప్రచురించారు.

## కాలరేఖలు – అనుశీలన:

'కాలరేఖలు' నవల నవీన్ అంపశయ్య నవల తరువాతి రచన. పందొమ్మిది వందల నలభైలలో తెలంగాణాలో కరడుగట్టిన ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా సాగిన ప్రజా పోరాటాల్లో ప్రధానమైనది తెలంగాణా

సాయుధ రైతాంగ పోరాటం. ఈ నేపథ్యంతో 'కాలరేఖలు' నవల ప్రారంభమౌతుంది. ఈ నవలను చదువుతూంటే ఓ కల్పిత కథను చదువుతున్నామన్న అభిప్రాయం మనకెక్కడ కలుగదు. నవీన్గారు తాను చిన్ననాటి నుంచీ చూసిన, పెరిగిన వాతావరణాన్ని దీనిలో చిత్రించడానికి ప్రయత్నించారు. జీవితాంశాలకుప్రాధాన్యమిస్తూ దీన్ని రాశారు ఇతర నవలలలాగాదీనిలో కవితాత్మకమైనవర్ణనలూ కనిపించవు ఇతర నవలల మాదిరిగా ఒక కథా వస్తువు, దాని వికాసమూ, ముగింపు అన్నవేమీ దీనిలో లేవు.

కల్లోల కాలానికి చిత్రిక పట్టడం ఎంత ముఖ్యమో ప్రశాంత సమయంలోనూ ప్రజల బతుకులు ఎంత కల్లోలంగా ఉంటాయో చిత్రించడం అంతే ముఖ్యం. ఈ రెండు కీలకమైన అంశాలు ఈ నవలలో మనకు కనిపిస్తాయి. కేవలం పోరాటాలు, ఉద్యమాలు, ఉద్రేకపరిచే సన్నివేశాలే కాక, బతుకుపోరాటం కోసం సామాన్య ప్రజలు పడే ఆరాటం ఈ రెండూ అంశాలు కలిసినది ఈ నవల.

ఈ నవలలో ప్రధానపాత్ర రాజు. ఈ నవల ప్రారంభంలో అతని వయస్సు నాలుగేళ్ళు. నవల పూర్తయ్యేటప్పటికి అతడు పదహారేళ్ళ యువకుడుగా ఎదుగుతాడు. అతడి అక్షరాభ్యాసంతో ప్రారంభమైన ఈ నవల అతడు పదోతరగతి పరీక్ష రాయడంతో పూర్తి అవుతుంది. ఇది ఒక సామాజిక చరిత్ర నవల, ఈ నవలలో కొన్ని వందల పాత్రలున్నాయి. కొన్ని వందల గ్రామాలున్నాయి.

ఈ నవలలోని పాత్రలన్నీ సజీవ పాత్రలే. రాజు, సుశీల, నర్సయ్య, రాధమ్మ, సత్యం, రుక్కమ్మ, సత్తెమ్మత్త, సోవయ్య, శేఖర్ మొదలైన వాళ్ళంతా మన మనసుల్ని ఆకట్టుకుంటారు.

రాజు తండ్రి నర్సయ్య, చిన్న నాయన సత్తెయ్య ఒక సిద్ధాంతానికి సంబంధించిన రెండు పార్శ్వాలకు ప్రతినిధులు. 1944లో జరిగిన భువనగిరి ఆంధ్ర మహాసభలో ఈ ఇరువురూ పాల్గొంటారు. ఆ సభలోనే చీలిక వచ్చి కమ్యూనిస్టు పార్టీ సగంగా ఏర్పడింది. వీరిద్దరి కోసం పోలీసులు వెతుకుతారు. నర్సయ్య దొరను ఆశ్రయించి అరెస్టు నుంచి తప్పించుకుంటాడు. చిన్నాన్న సత్తెయ్య బందూఖ్ చేతబట్టి సాయుధ సమరంలోకి దిగుతాడు. చిన్నాన్న సత్తెయ్య విప్లవం గురించి చెప్పే విషయాలను ఆకళింపుచేసుకుంటూ ఎదిగినవాడు రావు. విప్లవాన్నే సర్వస్వంగా భావించక చదువు పట్ల శ్రద్ధ చూపుతాడు. ఈ విప్లవంలో ఆంధ్రమహాసభ, రజాకార్లు, బందగీసంఘం, ప్రజాకోర్టులు, పోలీసు యాక్షన్, స్వాతంత్ర్యోద్యమం, ముల్కి, ఆంధ్ర రాష్ట్రావతరణం వీటన్నింటిని నవీన్ గారు దీనిలో చిత్రించారు.

ఇది ఒక అద్భుత చారిత్రక చిత్రణం. ఈ నవలలో నైజాం పాలనలో దొరల పీడనకి, అణచివేతకు గురైన తెలంగాణా గ్రామీణ ప్రజల పరిస్థితులు, హైదరాబాదు తప్ప మిగతా తెలంగాణ ఏ అభివృద్ధికి నోచుకోకపోవడం, దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా తెలంగాణకు రాకపోవడం, దొరలు ముందు కాంగ్రెస్లోకి దూకేసి, కమ్యూనిస్టుల విద్వేషాన్ని రెచ్చగొట్టడం, సాయుధ పోరాటాన్ని అణచివేయడం, కాంగ్రెస్ ప్రభంజనాన్ని ఎదుర్కొని కమ్యూనిస్టులు తెలంగాణలో గెలవడం, విశాలాంధ్ర అవతరణవంటి అనేక చారిత్రికాంశాలు ఈ నవలలో వాస్తవికత ఉట్టి పడేలా చిత్రించబడ్డాయి.

ఉమ్మడి కుటుంబాలలోని కలహాలు, కలతలు, ఫలితంగా అవి విచ్ఛిన్నమైపోవడం, పెద్దపెద్ద రైతులు కూడా చిన్నకారు, సన్నకారు రైతులుగా చితికిపోవడం, సాగునీరు కొరతతో వర్షాధారమైన వ్యవసాయం దెబ్బతిని పోవడం ఫలితంగా రైతులు అప్పల భారంతో క్రుంగిపోయి దారిద్ర్యం పాలుకావడం దీనిలో చూస్తాం.

ఆధునిక వైద్యం గురించి తెలీని తెలంగాణా గ్రామీణ ప్రజలు మంత్రాలు, నాటు వైద్యాలతో ప్రాణాలు కోల్పోవడం, సరైన పాఠశాలలు లేకపోవడం, ఉన్నత పాఠశాలల్లో ఉర్దూ మాధ్యమంలోనే బోధనసాగడం, అధిక సంతానం, బాల్య, మేనరిక వివాహాలు, పల్లెల్లోని యువకులు పట్నాలకు వలసపోయి సినిమాలకు, తాగుడుకు, అలవాటు పడి నిర్వీర్యమైపోవడం తదాదిగా గల సామాజిక పతనం కళ్ళమ్మట నీరు తెప్పించే విధంగా అత్యంత దయనీయంగా ఈ నవలలో చిత్రించబడింది. వారం రోజులపాటు అట్టహాసంగా జరిగే పెళ్ళి తంతులు, జాతరలు, తీర్థయాత్రలు, వనభోజనాలు, హిందూ ముస్లింల వైమనస్యం వంటి సాంస్కృతికాంశాల ప్రస్తావన కూడా సందర్భానుసారంగా సాగుతుంది. ఈ నవలలో ఉన్న మరో గొప్ప అంశం ఆనాటికీ ఈనాటికీ మన సమాజాన్ని పట్టి పీడిస్తున్న ఎన్నో మూఢనమ్మకాల్ని చిత్రించడం ఈ నవలలోని కథానాయకుడు రాజు ఆ మూఢనమ్మకాన్ని అనుక్షణం ప్రశ్నిస్తూ వాటిని వ్యతిరేకిస్తూ తనలో శాస్త్రీయ దృక్పథాన్ని ఎలా పెంపొందించుకున్నాడో చూపించడం జరిగింది. ప్రతీదాన్నీ పెద్దలు చెప్పారని గుడ్డిగా నమ్మడం కాకుండా వాటిలోని నిజానిజాల్ని, శాస్త్రీయావగాహనతో తెలుసుకోవాలని ఈ నవలలోని 'రాజు' పాత్ర ద్వారా చెప్పించారు రచయిత.

ఈ నవలలో నవీన్గారు ప్రయోగించిన భాష కూడా గుర్తించదగింది. దీనిలోని పాత్రల నడుమ కొనసాగే సంభాషణలన్నీ తెలంగాణా మాండలికంలో ఉండడం. కథా రచన మాత్రం శిష్ట వ్యావహారికంలో సాగడం కొత్త శైలీ విన్యాసాన్ని ఆవిష్కరించింది. సంభాషణలో కనిపించే తెలంగాణా మాండలికం కూడా

అందరికీ అర్థమయ్యే రీతిలో ఉంటుంది. ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో వినిపించే పలుకుబళ్ళు, పదబంధాలు ఈ నవలలో కనిపించవు. ఇటీవలి కాలంలో పూర్తి తెలంగాణా మాండలికంలోనే వస్తున్న కథలు, నవలలు మనకు అనేకం ఉన్నాయి. కానీ ఈ 'కాలరేఖలు' మాత్రం ఇతివృత్తం తెలంగాణా ప్రాంతానికి చెందినదైనా రచన మొత్తం తెలంగాణా మాండలికంలో కాకుండా అటు పాత్రల చేత ఆ స్థాయిలో మాండలికం, ఇటు రచయిత తన వ్యాఖ్యానాన్ని శిష్టవ్యావహారికంలో నడపడం విశేషం. పాత్రోచిత సంభాషణల వరకే తెలంగాణా మాండలికాన్ని పరిమితం చేశారు నవీన్. ఆ మాండలికం కూడా తెలంగాణా ప్రాంతేతరులకు కూడా అర్థమయ్యే మాండలికాన్నే ఆయన వాడారు.

ఇలా భాషా విషయంలోనూ, పాత్రల చిత్రణ విషయంలోనూ, వస్తువును నిర్వహించే తీరులోను ఒక సమగ్ర ప్రాతిపదికనూ, ఒక నిష్పక్షపాత ధోరణినీ, ఈ నవల ద్వారా ప్రకటించారు నవీన్గారు . అందుకే ఈ నవల కేంద్ర సాహిత్య అకాడమి అవార్డుకు అర్హం కాగలిగింది.

**ఆ) నాటకం**

నాటకం పేరు : **సీత జోస్యం**

రచయిత : **నార్ల వెంకటేశ్వర రావు**

అవార్డు పొందిన సంవత్సరం : **1981**

## రచయిత జీవిత విశేషాలు

నార్ల లక్ష్మణరావు, మహాలక్ష్మమ్మల సంతానం నార్ల వెంకటేశ్వరరావు. నార్ల తాతగారు వ్యాపారరీత్యా రెండవ మైసూరు యుద్ధ సమయంలో మిలటరీ కాంట్రాక్టర్గా పనిచేశారు. ఆ తర్వాత వారు సాగర్లో స్థిరపడ్డారు. నార్ల తాతగారికి 13 మంది సంతానం. వారిలో ఇద్దరు మగపిల్లలు, ఒక ఆడపిల్ల మాత్రమే బతికారు. నార్ల వారి మేనత్త కారణంగా జబల్పూర్లో 1908 డిసెంబర్ 1న జన్మించారు. నార్లవారు పుట్టే సమయానికి వారి కుటుంబం కడు బీద స్థితిలో ఉంది. నార్లకు గౌరీశంకర్ అనే తమ్ముడున్నాడు. వీరి తండ్రి ప్రాథమిక విద్యవరకు మాత్రమే చదివారు.

సాగర్ నుండి నార్ల కుటుంబం 1915 లో కృష్ణాజిల్లా కవుతరం చేరింది. తండ్రికి తెలుగు రాదు. వృత్తులేమీ తెలియవు. కనుక కుటుంబ భారమంతా తల్లి మహాలక్ష్మమ్మపై పడింది. తన దగ్గరున్న

సామాన్లు ఒక్కొక్కటి అమ్ముతూ పిల్లల్ని చదివించింది. కవుతరానికి చేరిన తర్వాత నార్ల తాతారావు, మరొక ఆడపిల్ల పుట్టారు.

నార్లవారి ప్రాథమిక విద్య కవుతరంలో పూర్తి అయింది. కవుతరంలోనే వున్న ఆంధ్ర లక్ష్మి ఎడ్వర్డు మెమోరియల్ స్కూల్లో 7వ తరగతి వరకు చదివారు. 1922 నుండి గుడివాడ బోర్డు హైస్కూలులో 10వ తరగతి వరకు చదివారు. నార్ల వారి బంధువు నార్ల వెంకట రామన్న నార్లవారికి తన సోదరుల చదువుకయ్యే ఖర్చు నిమిత్తం డబ్బు సహాయం చేశారు. జీవితంలో నార్ల సోదరులకు ఈ డబ్బు ఎంతో ఉపయోగపడింది. ఆ సహకారమందించే వెంకటరామన్నగారు 1935 ఫిబ్రవరి 17వ తేదీన చనిపోయారు. కవుతరంలో వున్న చెఱుకువాడ నరసింహం, నార్ల మేనమామ కొల్లి సత్యనారాయణ చౌదరి మొదలైన బ్రహ్మసమాజవాదుల ప్రభావం నార్ల వారి మీద పడింది.

గుడివాడలో మూడేళ్ళు చదువు పూర్తి అయిన తర్వాత, ఆర్థిక ఇబ్బందుల కారణంగా స్కూలు టీచరుగా ఉద్యోగం చేయాలనుకున్నారు. అది కుదరలేదు 1926లో గుంటూరు హిందూ కాలేజీ టీన్ స్కూల్ లో ఎస్.ఎస్.ఎల్.సి. చదివారు. అయితే ఆ క్లాసు పరీక్షలో ఒక్క మార్కు తక్కువతో ఇంగ్లీషు పేపరు తప్పారు. ఆ తర్వాత అది పూర్తి చేశారు. 1928లో కాకినాడ పి.ఆర్.కాలేజీలో ఎఫ్.ఏ. చదివారు. ఆ కాలేజీలో గోపరాజు రామచంద్రారావు ( గోరా) బోటనీ లెక్చరర్తో పరిచయం వల్ల ఆయన నాస్తిక ప్రభావాలకు లోనయ్యారు. అక్కడ కూడా తనకు ఆర్థిక ఇబ్బందులు తప్పలేదు. ఆనాటి రాజకీయ ప్రభావాలతోను, బ్రహ్మసమాజ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం వలన ఎఫ్.ఏ. కూడా తప్పారు. తర్వాత 1932 లో ఆ ఎఫ్.ఏ. పరీక్ష పూర్తి చేశారు. ఈ మధ్య కాలంలో రచనా వ్యాసంగం అలవాటు చేసుకున్నారు. వ్యాసాలు రాసేవారు. తర్వాత మచిలీపట్నంలో బి.ఏ. పూర్తిచేశారు.

నార్ల ఆంధ్రప్రభలో చేరకముందే కృష్ణజిల్లా 'పెరిసేపల్లి' వాస్తవ్యులు చెఱుకూరి పెద సత్యనారాయణగారి కుమార్తె సులోచనగారితో 1938 ఏప్రిల్ 24న మద్రాసులో వివాహం జరిగింది. వీరికి మొదట పుట్టిన ఇద్దరు మగపిల్లలు వైద్య సౌకర్యం సరిగా అందక చనిపోయారు. తర్వాత వీరికి ముగ్గురు అబ్బాయిలు, ఐదుగురు అమ్మాయిలు పుట్టారు. వీరంతా వైద్యవృత్తిలో స్థిరపడ్డారు. నార్ల మద్రాసు జీవితం మొదలు, ఆ తర్వాత విజయవాడ, అటు పిమ్మట హైదరాబాదులో ఉన్నప్పుడు వారు ఏర్పాటు చేసుకున్న పుస్తకాలను భద్రపరిచారు. నార్లకు వున్న అభిప్రాయాల కనుగుణంగా వారి పిల్లలు కూడా వర్ణాంతర

వివాహాలను చేసుకున్నారు. వీరి గ్రంథాలయంలో ఎంతో విలువైన పుస్తకాలున్నాయి. అవి దాదాపు 20 వేలున్నాయి.

నార్లవారు మొదట మచిలీపట్నం నుండి వెలువడే గద్దె లింగయ్యగారి 'ప్రభ' అనే పత్రికలో 1935లో ఉద్యోగంలో చేరారు. అతి తక్కువ కాలమే అక్కడ పని చేశారు. తర్వాత బందరు నుండే వెలువడే 'జ్యోతి' పత్రికలో సంపాదకుడుగా చేరారు. అందులో కూడా ఎక్కువ కాలం వుండలేకపోయారు. దాని తర్వాత బందరు నుండి వెలువడే కృష్ణాపత్రికలో పనిచేశారు. ఇక బందరు కలిసి రాలేదని తలంచిన నార్ల మద్రాసులో ఉద్యోగ ప్రయత్నం చేశారు. కొంతకాలం ఉద్యోగం లేక ప్రజాబంధు, సమదర్శిని, భారతి, వినోదిని పత్రికలకు వ్యాసాలు రాస్తూ దానితో వచ్చే డబ్బుతో జీవితాన్ని గడిపారు.

1935 అక్టోబరు 1వ తేదీన జస్టిస్ పార్టీ పత్రిక 'సమదర్శిని' లో చేరారు. అందులో కూడ ఎక్కువ రోజులు కొనసాగలేకపోయారు. అదే సంవత్సరం సెప్టెంబరులో త్రిపురనేని గోపీచంద్తో పరిచయమైంది. అప్పటి నుండి వారిద్దరు మంచి మిత్రులయ్యారు. ఆ సమయంలోనే ఎస్.జి. ఆచార్య, శ్రీనివాస శిరోమణి, పండితారాధ్యుల నాగేశ్వరరావు, నీలం వెంకట శేషయ్య, కాటూరు వెంకటేశ్వరరావు, బాపిరాజు, గూడవల్లి రామబ్రహ్మం మొదలైనవారితో పరిచయాలేర్పడ్డాయి. 1936 ఫిబ్రవరి 25 న ప్రకాశం పంతులుగారు నిర్వహించే 'స్వరాజ్య' పత్రికలో ఉపసంపాదకులుగా చేరారు. ఖాసా సుబ్బారావు సంపాదకత్వాన నార్ల వివిధ జర్నలిస్టు రంగాల్లో అనుభవం పొందారు.

1936 ఆగస్టు 1 న 'జనవాణి' పత్రికలో చేరారు. దానిలో కూడా మానేసి 'ప్రజామిత్ర' తెలుగు వారపత్రికలో చేరి 1938 జులై వరకు పనిచేశారు. ఆ తర్వాత 'ఆంధ్రప్రభ' దినపత్రిక ప్రారంభించబడింది. అందులో నెలకు 75 రూపాయలతో ఎడిటర్గా చేరారు. 1959 వరకు అదే పత్రికలో వుండి దాని అభివృద్ధికై పాటుపడ్డారు.

1960 లో సొంతంగా 'ఆంధ్రజ్యోతి' పత్రికను కొంతమంది వాటాదురులతో ప్రారంభించారు. దానిని అనేక రకాలుగా అభివృద్ధి చేశారు. దానిలో దాదాపు 16 సంవత్సరాలు సంపాదకీయాలు రాసి అనేక మందికి మార్గదర్శి అయ్యారు. ఈ విధంగా అనేక రంగాల్లో ఎన్నో మార్పులకు ఆద్యుడుగా నిల్చి, ఎందరో ప్రముఖుల్ని తయారు చేసిన ఘనత పొందిన నార్ల వారు 1985 ఫిబ్రవరి 16న మరణించారు.

**రచనలు:**

**అ) తెలుగు:**

1. స్వదేశీ సంస్థానాలు – 1931-32 (వ్యాసాల సంపుటి)
2. నేటిరష్యా – 1934 (వ్యాసాల సంపుటి)
3. ఆస్ట్రియా ఆక్రమణ – 1938
4. జెక్ రాజ్య విచ్ఛేదం – 1939
5. రష్యన్ కథలు – 1940 (అనువాదం)
6. కొత్త గడ్డ – 1954 (16 నాటికల సంపుటి; దీనిలో పైరుపంట, ప్రారబ్ధం, దాంపత్యం, శకునపక్షి, వెలుగునీడలు, కొత్తగడ్డ, ద్రోహం, ఏకాభిప్రాయం, భంగపాటు, ఇంటిగుట్టు, భావకళ, దొంగదారి, ఆడబ్రతుకు, వంతెన, అర్ధాంగి, ఆశాపాతం
7. మాటామంతి – 1951 (వ్యాసాల సంపుటి)
8. పిచ్చాపాటి 1951 (వ్యాసాల సంపుటి)
9. కొత్త-పాత-1975 (వ్యాసాల సంపుటి)
10. ప్రగతి – 1955
11. పాలస్తీనా – 1939
12. నార్లవారి మాట – 1956 (పద్యం సంపుటి)
13. జగన్నాటకం – 1957 (గేయాల సంపుటి)
14. మూడు దశాబ్దాలు – 1974 (సంపాదకీయాల సంపుటి)
15. జాబాలి – 1974 (ఏకాంకిక నాటికల సంపుటి)
16. కన్యాశుల్కం – 1976
17. కదంబం (వ్యాసాలు, కథల సంపుటి)
18. నరకంలో హరిశ్చంద్రుడు (నాటకం)
19. సీతజోస్యం – 1979 (నాటకం)
20. పురాణ వైరాగ్యం – అసంపూర్తి నవల
21. పంచరాత్రులు (పాండవులకు సంబంధించిన నాటిక)

**ఆ) ఆంగ్లం :**

1. వీరేశలింగం – 1968
2. వేమన – 1969
3. పాశ్చాత్యుల దృష్టిలో వేమన – 1969
4. ప్రాచీన భారత సంస్కృతి (Traditional Indian Culture of other essays) (వ్యాసాల సంపుటి)
5. Man and his world – 1982
6. గురజాడ
7. 'Poverty of Intellectualism in India' (వ్యాసాల సంపుటి)
8. 'Indian Culture : Its caste complexion' (వ్యాసాల సంపుటి)
9. 'East and West Myth of Dichotomy : 1982 (వ్యాసాల సంపుటి)
10. గీత

**వివిధ రంగాల్లో కృషి :**

1. 1946 లో ఆంధ్ర రాష్ట్ర జర్నలిస్టుల సంఘానికి అధ్యక్షుడు
2. 1955 ఆంధ్రప్రభుత్వం పాఠ్యగ్రంథ విధాన నిర్ణయ సంఘుసభ్యులు
3. 1958 రాజ్యసభ సభ్యులు
4. 1958 నుండి 1961 వరకు కేంద్ర పురావస్తుశాఖ సలహాసంఘు సభ్యులు
5. 1960 రాష్ట్ర సంగీత నాటక అకాడమీ జనరల్ కౌన్సిల్
6. 1960 ఆర్థిక సంఘంలో సభ్యులు
7. 1961లో సెప్టెంబరు నుండి కేంద్ర లలితకళ అకాడమి సభ్యులు
8. 1983 రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల సలహాదారులు
9. 1981లో 'సీతజోస్యం' గ్రంథానికి కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు

## సీతజోస్యం – అనుశీలన :

నార్ల వెంకటేశ్వరరావుగారు మూడు పౌరాణిక నాటకాలు రాశారు. జాబాలి, సీతజోస్యం, నరకంలో హరిశ్చంద్రుడు. మొదటి రెండు నాటకాలు రామాయణానికి సంబంధించిన. మూడోది హరిశ్చంద్ర కథకు సంబంధించింది. మార్కండేయ పురాణం ఈ నాటకానికి మూలం.

'సీత జోస్యం' రెండంకాల నాటకం. వాల్మీకి రామాయణాన్ని ఆధారంగా చేసికొని రాసిన నాటకం ఇది. నార్ల హేతువాద దృక్పథంతో రచనలు చేయడానికి సంప్రదాయ బద్ధమైన పౌరాణిక ఇతివృత్తాలలో కొన్ని మార్పులు కావించారు. ఇతివృత్తాలలో మార్పులు చేయడానికి కారణం వీరు సంప్రదాయ భావాల్ని వ్యతిరేకించటమే. పౌరాణిక అంశాల్ని, సంప్రదాయ భావాల్ని, మూఢ విశ్వాసాల్ని ప్రశ్నించేటపుడు వీరు కార్యకారణాల్ని ఆశ్రయించారు. హేతువాదానికి కార్యకారణం ప్రాణం. "ఈ భావంతోనే నార్ల మతభావాల్ని నిరాకరించారు. హేతుతత్త్వాన్ని అన్వయిస్తూ, దైవ భావాన్ని హేతుబద్ధంగా తోసిపుచ్చారు. స్వర్గ-నరకాలు, యజ్ఞయాగాదులు, మంత్ర తంత్రాలు మొదలుగా గల మూఢ విశ్వాసాల్ని, హేతుత్వాన్ని ప్రాతిపదిక చేసుకొని నిరాకరించారు. హేతువాదులు మానవతా వాదులు కాబట్టి, తమ నాటకాల్లో మానవతా భావాలకు స్థానం కల్పించి, మానవత పట్ల తమకు గల మమకారాన్ని ఆవిష్కరింపచేసారు"[1]

నార్ల ఈ నాటకానికి మూలం వాల్మీకి రామాయణం అరణ్యకాండ తొమ్మిది, పది స్వర్గల్లోని సీతారాముల సంభాషణలో సీతాదేవి భర్తపట్ల అనురాగంతో, ఆదరణతో జన్మస్థానంలోని ప్రజలను వైరం లేకుండానే వధించడం ఉచితం కాదని అనేక విధాలుగా రాముని అనునయిస్తుంది, హెచ్చరిస్తుంది. ధర్మ ప్రబోధ చేస్తుంది. దానికి ప్రతిగా శ్రీరాముడు సీత పలుకులను తృణీకరిస్తూ, మునుల రక్షణ తన ధ్యేయమనీ, వారికిచ్చిన మాట తప్పవని అంటాడు.

వాల్మీకి రామాయణంలో పై ఇతివృత్తాన్ని తీసికొని నార్ల 'సీతజోస్యం' నాటకాన్ని ఏ విధంగా చిత్రీకరించారో పరిశీలించవచ్చు.

ప్రథమాంకంలోని సీతాదేవి లక్ష్మణునితో రఘువంశ పూర్వీకుల డాంబికాలను, అతిశయోక్తుల్ని, పిచ్చి భ్రమలుగా, కట్టుకథలుగా, పిట్టకథలుగా తోసి పుచ్చుకుంది. తర్వాత ఋషుల స్తోత్ర పాఠాల్ని, క్రౌర్యాన్ని, దివ్యశక్తుల్ని, వారి నాగరికతా విధానాన్ని, వారి దేవతల్ని నిష్కర్షగా నిరాకరిస్తుంది.

సీత హాస్య ప్రవృత్తి కలది. కాబట్టి లక్ష్మణునితో చనువుగా మాట్లాడుతుంది. అంతేకాదు, పరాచికాలు కూడా ఆడుతుంది.

ద్వితీయాంకంలో సీత లక్ష్మణునితో శ్రీరాముడు ఆటవికుల సంహారంలో మునిగిపోయి భార్యాసోదరుల్ని కూడా మర్చిపోయాడనీ, ఆటవికుల్ని వేటాడటం కోసం మన అరణ్యానికి రాలేదని

అంటుంది. పొగడ్తలకు పొంగిపోవడం అయోధ్య రాజులకున్నంతగా మరెవరికీ లేదంటుంది. మునిమ్రుచ్చులు ముఖస్తుతి చేసి మీచే అన్యాయంగా అమాయకుల్ని చంపిస్తున్నారని రాముని తీవ్రంగా నిందిస్తుంది. యజ్ఞాల పేరుతో సాటి స్త్రీలకు మీరు వైధవ్యం కలిగిస్తే హృదయం కలవరం చెందుతుందని అంటుంది.

వనవాసకాలంలో ముని జీవితం గడుపుతానని తండ్రికి వాగ్దానం చేసి, ఇక్కడ అస్త్ర శాస్త్ర శస్త్రాలను ధరించడం, నిరాయుధుల్ని చంపడం, రాక్షసుల్ని వేటాడటం ముని వృత్తికే భంగం మునివేషం మాత్రం దేనికి, మనుషులు పన్నిన పన్నాగం నావలె మీరును తెలిసికోక పోవడం వలన నా మాటలు మీకు విడ్డూరంగా ఉన్నాయి. నా ప్రార్థన మన్నించి ప్రస్తుతానికైనా ఆయుధాలు విసర్జించండి. మీరు చేసేది మహాపాపం అని సీత తీవ్రంగా రాముని కార్యాలను తూలనాడుతుంది. ఆ మాటలు విని రాముడు, చేసిన వాగ్దానం తప్పనని అంటాడు. కావాలంటే నిన్నైనా వదులుకోడానికి సిద్ధమేనంటాడు. అపుడామాటలు విని సీతాదేవి నిరపరాధులైన వారిని చంపి మీ వంశకీర్తి నిలబెట్టుకునే మీరు మీ వంశగౌరవానికి బలిగా నన్ను ఏదో ఒకరోజు ఏ నట్టడవిలోనో దిక్కులేని దానిగా దిగవిడుస్తారని జోస్యం పలుకుతుంది.

ఈ నాటకాన్ని చదివినప్పుడు మన దృష్టిలోని సీతకు భిన్నంగా ఈ నాటకంలోని సీత కనిపిస్తుంది. మనలాగే ఎవరో ఒక మిత్రుడు ఈ నాటకం చదివి 'ఈ సీత మా దృష్టిలోని సీత కాదన్నప్పుడు, నార్ల వారు ఈమె మీ దృష్టిలోని సీతకాకపోవచ్చుగాని, వాల్మీకి దృష్టిలోని సీత అని చెప్పి వాల్మీకి సీతనే యధాతథంగా నేను నాటకంలో ప్రవేశపెట్టాను' అని అంటారు. వాస్తవానికి వాల్మీకి రామాయణాన్ని సవ్యంగా అర్థం చేసుకోలేకపోవటమే దీనికి కారణంగా నార్ల అభిప్రాయపడ్డారు. సీతారాములనగానే ఒక నిర్దుష్టమైన ప్రతిరూపాలు మన మనఃఫలకాలపై గోచరిస్తాయి. కానీ సీత నోట నాలుకలేని పతివ్రతా శిరోమణికాదు. అవసరమైనప్పుడు భర్తతో ఆమె నిష్కర్షగా మాట్లాడేది. గత్యంతరం లేనపుడు పౌరుషంగానైనా మాట్లాడేది, అని నార్ల చెబుతూ ఈ సంఘటనల్ని ఇలా వివరించారు. సీతాదేవి రామునితో-

1. ''ఆయుధమెక్కడ, అరణ్యవాసమెక్కడ (అరణ్యకాండ 10వ సర్గ) అని విభుని సూటిగా ప్రశ్నిస్తుంది.
2. పగలేకనే యొక్కరిని జంపుట మహాపాతకం (అరణ్యకాండ 9వ సర్గ)
3. అరణ్యవాసానికి సీతాదేవిని వద్దన్నప్పుడు ఆమె తన తండ్రి మాటగా 'నా అల్లుడు స్త్రీయే గాని, పురుషుడుకాదు. పురుష వేషమును దాల్చిన స్త్రీయై నన్ను పంపించెను'[2] అని శ్రీరామునితో

పరుషంగా పలుకుతుంది. (అయోధ్యకాండ, 30వ సర్గ) సీత హాస్య ప్రవృత్తి కలది అని నార్ల ఈ విధంగా వివరిస్తారు.

1. సీతాపహరణం తర్వాత రాముడు విలపిస్తూ, 'చెట్టు చాటున దాగి ఉన్న వేళాకోళము పట్టించుగోరుతున్నావటే' (అరణ్యకాండ – 61వ సర్గ)
2. ప్రియురాలా! నీవు పరియాచకము చేయు స్వభావము గల దానివని నేనెరుగుదును (అరణ్యకాండ – 62వ సర్గ)
3. లక్ష్మణా! సీత మునుపు నాతోడ నీ రాతిమీద గూర్చుంది. నీతోడ బెక్కు పరియాచకపు మాటలాడెనుకదా'(అరణ్యకాండ – 63వ సర్గ)

పై విషయాలను అన్నింటినీ క్రోడీకరిస్తూ, "ఈ సాక్ష్యాధారాల తర్వాత వాల్మీకి చిత్రణకు భిన్నంగా నేను సీతకు రూపకల్పన చేసినానంటే అది సబబు కాగలదా? అని నార్ల ప్రశ్నించటంలో ఔచిత్యం కన్పిస్తుంది. కాబట్టి నార్ల వాల్మీకి రామాయణంలోని సీతనే నాటకంలో ముమ్మూర్తులా రూపుదిద్దారని చెప్పవచ్చును."

అంతేకాదు నార్లకు సీత పట్ల ప్రత్యేక గౌరవముంది. రామునికి సీత పట్ల గౌరవం ఏ కోశాన ఉన్నట్లు మూలంలో మనకు కనిపించదు అని నార్ల కొన్ని ఉదాహరణలు చూపించారు. సీతను భరతునికి అప్పగిస్తాననటం ( అయోధ్యకాండ – 19 వ సర్గ), సీతను విడనాడతాననటం ( అరణ్యకాండ – 11 వ సర్గ), సీతతో పని లేదనటం (యుద్ధకాండ-102వ సర్గ), సీత శీలాన్ని శంకించడం (యుద్ధకాండ-118వ సర్గ) ఈ విధంగా సీతను గురించి చులకనగా, నికృష్టంగా రాముడు మాట్లాడినా, ఆదర్శపురుషునిగా, ఆదర్శప్రాయుడైన భర్తగా రాముని ఎందుకు గౌరవిస్తారో నా మట్టుకు నాకు అర్థం కాని విషయము' ని నార్ల ఆవేదనను వ్యక్తం చేస్తూ 'సీతారాములిద్దరిలో' చేయెత్తి నమస్కరించదగు వ్యక్తి రాముడుకాదు 'సీత, ముమ్మాటికీ సీత' అంటూ తదనుగుణంగా సీత పాత్రను చక్కగా రూపకల్పన చేశారు.

ఈ నాటకానికి రాసిన విపులమైన పీఠిక రామాయణ సారన్నంతా నార్ల ఆపోశన పట్టారా అన్నట్లనిపిస్తుంది. వాల్మీకి రామాయణాన్ని పూర్తిగా అవగాహన చేసుకోని పక్షంలో ఇంతటి మహత్తరమైన నాటకం మనకు అందుండేదికాదు. సీత జోస్యంలోని సీత అబలకాదు. భూత భవిష్యత్ వర్తమానాలు తెలిసిన వనితగా గోచరిస్తుంది. ఒక్కోసారి అతి సామాన్య స్త్రీగానూ కనిపిస్తుంది. అతి సాహసోపేతమైన స్త్రీగా

కనిపిస్తుంది. స్త్రీవాదిగా కనిపిస్తుంది. హేతువాదిగా కనిపిస్తుంది. అన్నిటికి మించి మానవతావాదిగా, స్త్రీ మూర్తిగా కనిపిస్తుంది.

## పాద సూచికలు

1. తెలుగు పౌరాణిక నాటకాలు – హేతువాద దృక్పథం – తోటకూర ప్రభాకరరావు, పుట : 182
2. తెలుగు పౌరాణిక నాటకాలు – హేతువాద దృక్పథం – తోటకూర ప్రభాకరరావు, పుట : 236

# ఉప సంహారం

భారతీయ భాషలలోని ఉత్తమ సాహిత్యాన్ని ప్రోత్సహించే నిమిత్తం, ఒక భాషలోని సాహిత్యాన్ని మరొక భాషా సమాజానికి పరిచయం చేసే నిమిత్తం ఏర్పడిన సంస్థ కేంద్ర సాహిత్య అకాడమీ. భారతదేశంలో అనేక భాషాసంస్కృతులు ఉన్నాయి. ప్రతిభాషకు తనదైన ఒక ప్రత్యేకత ఉంది. నాగరికంగా ఎదిగిన భాషలలో సాహిత్యం అభివృద్ధి చెందుతూ వచ్చింది. అయితే ఇన్ని భాషలు కలిగిన ఈ దేశంలో ఒక భాషాసాహిత్యంలోని విశిష్టత మరొక భాషా సాహిత్య సమాజానికి తెలియడానికి వాటి మధ్య ఒక అనుసంధాన సంస్థ, అనువాద ప్రక్రియ ఎంతో అవసరం. అప్పడే ఆయా భాషా సాంస్కృతిక సమాజాల మధ్య ఒక సదవగాహన పెరిగి, సహృద్భావ వాతావరణం ఏర్పడి ఆ ప్రజల మధ్య సౌభ్రాతృత్వం కలిగి జాతీయ సమైక్యతకు తోడ్పడుతుంది.

కాబట్టి ఇటువంటి ఒక మహత్తరమైన కార్యక్రమ నిర్వహణ కోసం ఏర్పడిన సంస్థ కేంద్ర సాహిత్య అకాడమీ. అకాడమీ ఏర్పడిన నాటి నుంచి భారతీయ భాషలలోని ఉత్తమ సాహిత్యాన్ని వెలుగులోకి తీసుకొని రావడానికి అకాడమీ అనేక కార్యక్రమాల ద్వారా కృషి చేస్తూ వస్తోంది. అందులో భాగంగా ప్రతి ఏటా ఆయా భాషాసాహిత్యాలలోని ఉత్తమ రచనలను ఎన్నుకొని వీటికి అవార్డులను ప్రకటించి ప్రోత్సహిస్తోంది. ఇది గత యాభై ఏండ్లుగా జరుగుతూ వస్తోంది. ఆ రకంగా తెలుగులో అవార్డులు వచ్చిన ఉత్తమ రచనలను పరిశీలించినట్లయితే మన సాహిత్యంలోని గొప్పతనం మనవారికి తెలియడమే కాకుండా వీటి పరస్పర అనువాదం ద్వారా ఇతరులకు కూడా తెలిసే అవకాశం కలుగుతుంది. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించడం ఆ రచయిత రచనాపటిమకు ఒక ప్రామాణిక కొలమానం. అందువల్ల అకాడమీ అవార్డులు లభించిన రచనలు ఎంతో విశిష్టమైనవిగా భావించబడతాయి. అకాడమీ తన అవార్డులను ప్రతిఏటా ఆయా భారతీయ భాషలలోని కథ, నవల, నాటకం, కవిత వంటి సృజనాత్మక రచనలకే కాకుండా వ్యాసం, విమర్శ, జీవిత చరిత్ర, యాత్రా చరిత్ర, ఆత్మకథ, అనువాదం, జానపద విజ్ఞానం, చారిత్రక రచన మొదలైన ప్రక్రియలకు కూడా అవార్డులు అందజేస్తుంది.

అయితే నేను ఈ పరిశోధనను 'తెలుగులో కేంద్రసాహిత్య అకాడమి అవార్డు పొందిన సృజనాత్మక రచనల'కే పరిమితం చేసుకున్నాను. నా వృత్తి పరంగా విద్యార్థులకు ప్రతి నిత్యం తెలుగు సాహిత్యాన్ని బోధించడంలో భాగంగా కవిత, కథ, నవల, నాటకం గురించి చెప్పవలసి వస్తుంది. కాబట్టి తెలుగులో

ఉత్తమమైన రచనలను విద్యార్థులకు బోధించాలనే ఉద్దేశంతో మేము మా దేశంలో అందుకు అనువుగా పాఠ్యాంశాలను, పాఠ్య ప్రణాళికలను రూపొందించుకుంటాం. అందుకుగాను తెలుగు సాహిత్య ప్రక్రియలలోని ఉత్తమ రచనలను గురించి తెలుసుకోవడానికి కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు పొందిన రచనలను ప్రామాణికంగా గ్రహించి వాటిని అనుశీలించడానికి చేసిన ప్రయత్నమే ఈ పరిశోధన.

ఈ పరిశోధనాంశాన్ని ఐదు అధ్యాయాలుగా విభజించుకోవడం జరిగింది. మొదటి అధ్యాయం 'కేంద్ర సాహిత్య అకాడమి-ఒక పరిచయం', రెండవ అధ్యాయం 'కేంద్రసాహిత్య అకాడమి అవార్డులు - వివరణ', మూడవ అధ్యాయం 'కేంద్ర సాహిత్య అకాడమి అవార్డులు పొందిన తెలుగు కవిత - అనుశీలల', నాల్గవ అధ్యాయం 'కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు పొందిన తెలుగు కథ - అనుశీలన', ఇక చివరిగా ఐదో అధ్యాయం 'కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు పొందిన నవల, నాటకం - అనుశీలన'.

మొదటి అధ్యాయంలో కేంద్ర సాహిత్య అకాడమి స్థాపన, దానిలోని లక్ష్యాలు, నిర్వహించవలసిన కార్యక్రమాలు గురించి వివరించడం అయింది. వీటితో పాటు అకాడమి నిర్వహణకు కావలసిన ఆర్థిక వనరులు, అవి లభించే మార్గాలు, వాటిని నియంత్రించి వ్యవస్థను నడిపే అధికార వర్గం, దానిని ఎన్నుకొనే విధానం దాని అధికార పరిధి, అకాడమి నిర్వహణకు కావలసిన పాలనావ్యవస్థ మొదలైన విషయాలను దీనిలో చెప్పడం జరిగింది. సుమారు యాభై ఏళ్ళ క్రితం ఏర్పడిన అకాడమి తన కార్య నిర్వహణాక్షేత్రాన్ని విస్తరింపచేసుకొనే క్రమంలో ఏర్పడిన దేశంలోని వివిధ ప్రాంతీయ కార్యాలయాలు, వాటిని అనుసంధానం చేసే ప్రధాన కార్యాలయం గురించి కూడా దీనిలో పేర్కొనడం జరిగింది. అకాడమి గుర్తించిన ప్రధాన భారతీయ భాషలలో ఆయా భాషలు కొన్ని ఆయా ప్రాంతీయ కార్యాలయ పరిధిలోకి చేర్చి వాటికి సంబంధించిన కార్యక్రమాల నిర్వహణ బాధ్యతను వాటికి అప్పగించడం జరిగింది.

అకాడమి లక్ష్యాలను చేరుకోవడానికి వీలుగా అకాడమి తన కార్యక్రమాలను రూపొందించుకుంది. వాటిలో 'వార్షిక ప్రసంగాలు', 'రచయితతో భేటి' 'వ్యక్తులు-గ్రంథాలు', 'నా గవాక్షం నుంచి', 'సంవాద్', 'ములఖత్', 'కవి సంధి', 'కథ సంధి', 'లోక్'. 'అస్మిత', 'ఆవిష్కార్', 'అంతరాళ్', 'సెమినార్'లు 'సాహిత్య అనువాద కార్య గోష్టులు', 'భారతీయ సాహిత్య ప్రాచీన సంగ్రహాలయం', 'ప్రపంచపటం - చలనచిత్రోత్సవం', 'గిరిజన మౌఖిక సాహిత్యం', 'అనువాద కేంద్రాలు', 'రచయితలకు ప్రయాణ భృతి',

'సాంస్కృతిక వినిమయ కార్యక్రమం' మొదలైన పలు రకాల కార్యక్రమాలను అకాడమి నిర్వహిస్తున్నది. వీటిని గురించిన వివరాలను ఈ అధ్యాయంలో ప్రస్తావించడం జరిగింది.

సాహిత్య అకాడమి కేవలం కార్యక్రమ నిర్వహణ ద్వారా, అవార్డుల ప్రకటన ద్వారా మాత్రమే కాక అపూర్వమైన, అపురూపమైన గ్రంథ ప్రచురణ ద్వారా, పత్రికల నిర్వహణ ద్వారా కూడా తన కార్యక్రమాలను నిర్వహిస్తూ, దేశ వ్యాప్తంగానే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా కూడా ఉత్తమ సాహిత్య పరిరక్షణకు, ప్రచారానికి కృషి చేస్తుంది. ఇందులో భాగంగానే భారతీయ సాహిత్య ఔన్నత్యాన్ని చాటి చెప్పే రామాయణాది ఇతిహాసాలను, సంస్కృత కావ్య ప్రబంధాలను, ఖురాన్, ఆదిగ్రంథ్ వంటి ఆయా మతాలలోని కొన్ని విశిష్ట రచనలను, రవీంద్రుని సాహిత్య సంచయాన్ని, కొన్ని పరామర్శ గ్రంథాలను, ప్రాచ్యపాశ్చాత్య భాషలలో ద్విభాష నిఘంటువులను, భారతీయ భాషలలోని సాహిత్య గ్రంథ సూచికలను, భారతీయ రచయితల వివరాలను, సంస్కృత పండితుల విశేష సంకలనాలను, అనువాద గ్రంథ సూచికలను, సాహిత్య చరిత్ర సంపుటాలను, భారతీయ సాహిత్య నిర్మాతలపై లఘు గ్రంథాలను, భారతీయ కథా సంపుటాలను, కవిత్వ సంకలనాలను, జానపద కవిత్వ, కథ రచనలను, భక్తి, తాత్విక కవిత్వ సంపుటాలను, స్వాతంత్రోద్యమ గేయ కవితలను, ప్రసిద్ధ ప్రాచీన గ్రంథాలకు విదేశీ భాషలలో అనువాదాలను, భారతీయ సాహిత్యం, సాహిత్య నిర్మాతల విజ్ఞాన సర్వస్వ సంపుటాలను అకాడమి ఇంత వరకు ప్రచురించింది. ఇంకా ప్రచురిస్తూ ఉంది. కేవలం గ్రంథ ప్రచురణయే కాకుండా కొన్ని వార్షిక, ద్వైమాసిక, త్రైమాసిక పత్రికలను కూడా అకాడమి వెలువరిస్తుంది. ఈ విశేషాలన్నిటిని మొదటి అధ్యాయంలో నాందీ ప్రస్తావనగా వివరించడం జరిగింది.

రెండో అధ్యాయంలో కేంద్రసాహిత్య అకాడమి ఏటా ప్రకటించే వివిధ రకాల అవార్డుల గురించి వివరించడం జరిగింది. కేంద్ర సాహిత్య అకాడమి తాను గుర్తించిన 22 భారతీయ భాషా సాహిత్యాలోని ఉత్తమ రచనలకు ప్రతి ఏటా అవార్డులు ప్రకటిస్తుంది. తద్వారా ఆయా భాషలలోని ఉత్తమ సాహిత్యాన్ని గుర్తించి లోకానికి తెలియజెప్పడం, ఆయా రచయితలను గౌరవించి ప్రోత్సహించడం, ఒక భాషలోని రచనల గొప్పదనాన్ని మరొక భాషారచయితలకు అనువాదాల ద్వారా తెలియజెప్పడం ఈ అవార్డుల ప్రధాన ఉద్దేశం, అయితే కేవలం సృజనాత్మక వచనలైన కవిత, కథ, నవల, నాటకం వంటి ప్రక్రియలే కాకుండా విద్యాత్మక, విమర్శనాత్మక రచనలైన కవిత, కథ, నవల, నాటకం వంటి ప్రక్రియలే కాకుండా విద్యాత్మక, విమర్శనాత్మక వచనలైన వ్యాసం, విమర్శ, జీవితచరిత్ర, యాత్రాచరిత్ర, చారిత్రిక రచన, వ్యాఖ్యాన రచన, జానపద విజ్ఞాన

రచన అనువాదం వంటి వివిధ రచనా ప్రక్రియలలోని ఉత్తమ రచనకు కూడా అకాడమి ఏటా అవార్డులు అందిస్తుంది.

ఈ అవార్డుల ఎంపిక కోసం అకాడమి ఏర్పరచుకున్న కొన్ని నియమ నిబంధనలు, ఎంపిక విధివిధానాలు, నిర్ణాయక సంఘాలు అనుసరించే పద్ధతులు, అవలంబించే అంశాలు మొదలైన వాటి గురించి ఈ అధ్యాయంలో వివరించడం జరిగింది. వీటితో పాటు ఏ అవార్డు కింద ఎంత మొత్తాన్ని అందచేస్తారో దానితో పాటు అందించే ఇతర అంశాలు, వారి రచనల గురించి కూడా దీనిలో ప్రస్తావించడం అయింది.

సృజనాత్మక రచనలకు అవార్డును ఇవ్వండంతోపాటు ప్రతి ఏటా వచ్చిన ఆయా అనువాద వచనలకు కూడా అకాడమీ అవార్డులను ఇస్తుంది. వీటితోపాటు 'భాషాసమ్మాన్' పేరిట, ఆయా బాషల ఆధునికీకరణకు, భాషాప్రచారం కోసం సేవలందించిన రచయితలు, పండితులను గుర్తించి వారిని ఈ అవార్డుతో సత్కరించడం జరుగుతుంది. దీనిద్వారా మరుగున పడి, వెలుగులోనికి రాని ఎన్నోరకాల భాషలలోని సాహిత్యాన్ని, భాషావిశేషాలను ప్రచారంలోకి తీసుకొని వచ్చే అవకాశం ఏర్పడుతుంది.

ఈ రకమైన అవార్డులే కాకుండా విశిష్ట సభ్యులు (Fellows), గౌరవ విశిష్ట సభ్యులు (Honorary Fellows), ఆనంద కుమార ఫెలోషిప్ వంటి ప్రోత్సాహకాలను కూడ అందజేస్తుంది. అకాడమి ఇచ్చే అవార్డులలోకెల్లా ఇవి ఎంతో ఉన్నతమైనవిగా, గౌరవప్రదమైనవిగా భావించబడతాయి. ఈ గౌరవం సాహిత్య రంగంలో అమరులుగా నిలిచిపోయేవారికి మాత్రమే దక్కుతుంది. అయితే ఆనంద కుమారస్వామి ఫెలోషిప్ ఇంతవరకు విదేశీ పండితులకు మాత్రమే ఇవ్వడం జరిగింది.

అకాడమి ఇచ్చే అవార్డుల వివరాలతోపాటు ప్రతి ఏటా ఏయే భారతీయ భాషలకు అవార్డులు ఇస్తుందో, ఏయే రచనాప్రక్రియలకు ఇస్తుందో మొదలైన వివరాలను కూడా ఈ అధ్యాయంలో పేర్కొనడం జరిగింది. వాటితోపాటు అకాడమీ ఏర్పడిన నాటి నుంచి గత యాభై ఏళ్ళుగా అవార్డులు పొందిన ఆయా భాషలలోని ఆయా రచనా ప్రక్రియల రచనల సంఖ్యను తెలియజెప్పడం అయింది. వీటితో పాటు ఇంతవరకు తెలుగులో అకాడమీ అవార్డు పొందిన రచనల వివరాలను గురించి తెలియ చెప్పడం అయింది. దీనిలో ముఖ్యంగా సృజనాత్మక రచనల్లో అవార్డు పొందిన సంవత్సరం, గ్రంథం పేరు, రచయిత మొదలైన అంశాలను వివరించడం అయింది. అంతేకాక అవార్డు పొందిన తెలుగు అనువాద రచనలను కూడా

పేర్కొనడం జరిగింది. దీనిలో సంవత్సరం, గ్రంథం పేరు, అనువాద రచయితను గురించి చెప్పడంతోపాటు మూలభాష, ప్రక్రియ, గ్రంథం, రచయిత పేర్లను కూడా పేర్కొనడం జరిగింది.

ఈ అధ్యాయం ఒకరకంగా నా పరిశోధనకు ఉన్ముఖం వంటిది. అంటే నేను పరిశోధనకు స్వీకరించిన అంశం 'కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందిన తెలుగు సృజనాత్మక రచనలు అనుశీలన' అయినందువలన తెలుగులో ఇంతవరకు అవార్డు పొందిన సృజనాత్మక రచనలేమిటో తెలుసుకొని వాటిని గురించి ముందు ముందు అధ్యాయాలలో అనుశీలన చేయడానికి అనువుగా ఈ అధ్యాయాన్ని ఈ రకంగా ముగించడం అయింది.

నా పరిశోధనలోని మూడవ అధ్యాయం తెలుగు కవితకే పరిమితమైంది. కేంద్ర సాహిత్య అకాడమి ఇంతవరకు తెలుగులో ప్రకటించిన సృజనాత్మక రచనలలోని అవార్డులను పరిశీలిస్తే కవితా ప్రక్రియకే ఎక్కువ అవార్డులు లభించినట్లు తెలుస్తుంది. నా పరిశోధన సృజనాత్మక రచనలకే పరిమితమైనందువల్ల, సృజనాత్మక సాహిత్య రచనలలో కవితాప్రక్రియ అతిప్రాచీనము. అగ్రగణ్యము అయినందువల్లనేమో అకాడమీ అవార్డులు అధికంగా తెలుగులో కవిత్వానికే వచ్చినట్లు కనిపిస్తుంది.

ఇక్కడ ఇంకొక విషయాన్ని స్పష్టం చేయవలసి ఉంది. కేంద్ర సాహిత్య అకాడమీ ప్రతిఏటా ఒక భాషలో ఏదో ఒక ప్రక్రియకు మాత్రమే అవార్డు ఇస్తుందన్న విషయాన్ని గమనించవలసి ఉంది. కొన్ని కొన్ని సంవత్సరాలు కొన్ని కొన్ని భాషల్లో ఏ ప్రక్రియకు అవార్డు రాని సందర్భాలు ఉన్నాయి. ఆ రకంగా తెలుగులో 1958, 1959, 1966, 1967, 1968, 1976, 1980 సంవత్సరాలకు తెలుగులో ఏ రచనకు, ఏ ప్రక్రియకు అవార్డు రాలేదు. అట్లా అప్పడప్పుడు అన్ని భాషలలో ఈ విధంగా జరిగిన సందర్భాలు ఉన్నాయి.

ఈ అధ్యాయంలో ఇంతవరకు తెలుగులో అకాడమీ అవార్డులు పొందిన కావ్యాలను గురించి, ఆ కవుల గురించి వాటిల్లోని రచనావిశేషాలను గురించి, మరి ఇతర రచనలను గురించి తెలుగు కవితారంగంలో వారికి ఉన్న విశేషమైన స్థానాన్ని గురించి పరిశీలించడం జరిగింది. అయితే కవిత్వంలో పద్య కవితా ప్రక్రియ, గేయ కవితాప్రక్రియ, వచన కవితా ప్రక్రియకు చెందిన కావ్యాలు ఉన్నాయి. వీటన్నింటిని ఈ అధ్యాయంలోనే స్వీకరించడమైంది.

నాలుగో అధ్యాయంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందిన సృజనాత్మక రచనలలోని కథాప్రక్రియ గురించి వివరించడం జరిగింది. ఇంతవరకు తెలుగులో అకాడమీ అవార్డు పొందిన కథారచనలు ఎనిమిది మాత్రమే. దీనిలో కూడా ఆయా కథాపుస్తకాల గురించి, అందులోని వస్తువు, నిర్వహణ తీరు తెన్నులు, రచయితల జీవితాల విశేషాలను, వారి ఇతర రచనలను పొందుపరచడం అయింది. ఆ రచనల్లో దాగిఉన్న విశిష్ట అంశాలను, అకాడమీ అవార్డుకు వాటిలో ఉన్న అర్హమైన లక్షణాలను గురించి కూడా దీనిలో విపులంగా చర్చించడం జరిగింది.

ఇక చివరిగా ఐదో అధ్యాయంలో తెలుగులో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందిన నవలలు, నాటకం గురించి అధ్యయనం చేయడం జరిగింది. ఇంత వరకు తెలుగులో మూడు నవలలకు, ఒక నాటకానికి మాత్రమే ఈ అవార్డులు లభించాయి. ఆయా నవలల పేర్లు, వాటి రచయితలు, అవి అవార్డు పొందిన సంవత్సరంతో పాటు ఆ రచనలలోని విశిష్టత, ప్రత్యేకత మొదలైన అంశాలు వివరించడం జరిగింది. ఇంతేకాక ఆయా రచయితల ఇతర రచనలను కూడ పేర్కొనడం జరిగింది.

ఈ విధంగా నా పరిశోధన వ్యాసాన్ని ఐదు అధ్యాయాలుగా వింగడించుకొని దానిలో మొదటి అధ్యాయంలో అకాడమీ పరిచయాన్ని, కార్యక్రమాలను, రెండవ అధ్యాయంలో అకాడమీ ఏటా ప్రకటించే వివిధ రకాల అవార్డులను, వాటి ఎంపికకు పాటించే విధివిధానాలను, ఏయే భారతీయ భాషలకు, వాటిల్లో ఏయే ప్రక్రియలకు అవార్డులు ఇస్తున్నది, అందునా భారతీయ భాషలలో ఇంతవరకు ఏయే భాషలకు, ఏయే ప్రక్రియలకు అవార్డులు వచ్చాయి, అలాగే తెలుగులో ఇంతవరకు అవార్డు వచ్చిన రచనాప్రక్రియలను గురించి, రచనలను గురించి, చెప్పడం జరిగింది. ఇక మూడు, నాలుగు ఐదు అధ్యాయాలను అవార్డు పొందిన ప్రక్రియ పరిమాణం దృష్ట్యా, కవిత్వానికి ప్రత్యేకించి ఒక అధ్యాయాన్ని, కథకు ఒక అధ్యాయాన్ని, ఇక చివరిగా నవల, నాటకానికి కలిపి ఇవి సంఖ్యలో తక్కువగా ఉన్నందువల్ల ఒక అధ్యాయం కింద చేర్చుకొని వీటిని అధ్యయనం చేయడం జరిగింది.

ఈ పరిశోధన సిద్ధాంత గ్రంథం వల్ల తెలుగు వారికి ముఖ్యంగా తెలుగు సాహిత్యాన్ని అధ్యయనం చేసేవారికి ఇంతవరకు తెలుగులోని సృజనాత్మక రచనలకు సాహిత్య అకాడమీ అవార్డులు లభించిన సమాచారాన్ని ఇవ్వడం జరిగింది. దీనితో పాటు ఆయా రచనలోని గొప్పదనం, ఆయా రచయితల ఇతర రచనల వివరాలు, తెలుసుకునే అవకాశం సాహిత్య పఠనం చేసేవారికి ఒకచోట చేర్చి, ఈ సమాచారం అంతా

ఒకచోట ప్రోది చేయడంతోపాటు వాటి పరిశీలనకు కూడా దీని ద్వారా ఒక ఆస్కారం లభించినట్లు నేను భావిస్తున్నాను. అంతేగాక వృత్తిరీత్యా మాదేశంలో నేను పాఠాలు బోధించే విద్యార్థులకు ఉన్న పరిమితమైన సాహిత్య ప్రక్రియలను, పఠనీయ గ్రంథాలను దీని ద్వారా మరింత విస్తృత పరచుకునే అవకాశం కలుగుతుందని నేను భావిస్తున్నాను. ఇది ఏ మాత్రం నెరవేరినట్లయితే నేను ఈ పరిశోధనా కృషిలో కృతకృత్యురాలినయినట్లే.

**అ) అకాడమి తెలుగు ప్రచురణలు :**

**(i) నవల**

మాలపల్లి – ఉన్నవ లక్ష్మీనారాయణ – మరుపూరి కోదండ రామిరెడ్డి

**(ii) కథలు**

1. ఆంధ్ర కథా మంజూష – సంపాదకులు : స్వామి శివశంకర శాస్త్రి
2. ఒక తరం తెలుగు కథ – సంకలనకర్త : డి. రామలింగం
3. తెలుగుకథ – సంపాదకులు : డి. రామలింగం
4. భారతీయ సాహిత్యం : సమకాలీన కథానికలు

   (వర్క్షాప్ డైరక్టర్లు – భద్రిరాజు కృష్ణమూర్తి, బూదరాజు రాధాకృష్ణ

**(iii) నాటకాలు**

1. కన్యాశుల్కం – గురజాడ అప్పారావు - సంక్షిప్తీకరణ: వి.ఆర్ నార్ల
2. నాటికలు – సంకలన కర్త : ఎస్. ముద్దుకృష్ణ

**(iv) కవిత**

1. కావ్యమాల – సంకలన కర్త : దేవులపల్లి రామానుజరావు
2. తెలుగు కావ్యమాల – సంకలనకర్త : కాటూరి వెంకటేశ్వర రావు

**(v) జీవిత చరిత్రలు**

1. అన్నమాచార్యులు : అడపా రామకృష్ణారావు
2. దేవులపల్లి కృష్ణశాస్త్రి : భూసురపల్లి వెంకటేశ్వర్లు

3. ధర్మవరం రామకృష్ణమాచార్యులు : పి.స్.ఆర్. అప్పారావు
4. గిడుగు వేంకట రామమూర్తి : హెచ్.ఎస్. బ్రహ్మానందం
5. గుడిపాటి వెంకటాచలం : ఆర్.ఎస్. సుదర్శనం
6. జాషువా : భాస్కర చౌదరి
7. విశ్వకవి (టూగూర్ జీవిత చరిత్ర) సి.ఎన్. శాస్త్రి 'అమరేంద్ర'

**ఆ) ఇతర భాషలలోకి అనువాదమైన తెలుగు ప్రచురణలు :**

| క్ర.సం. | పుస్తకం పేరు | రచయిత | ప్రక్రియ | అనువాద భాష |
|---|---|---|---|---|
| 1. | వీరేశలింగం | వి.ఆర్. నార్ల | జీవిత చరిత్ర | అస్సామీస్ |
| 2. | వేమన | వి.ఆర్. నార్ల | జీవిత చరిత్ర | అస్సామీస్ |
| 3. | నారాయణరావు | అడవి బాపిరాజు | నవల | బెంగాలి |
| 4. | తెలుగు గల్ప సంకలన్ | సంపాదకత్వం: స్వామి శివశంకర శాస్త్రి | కథానిక | బెంగాలి |
| 5. | వీరేశలింగం | వి.ఆర్. నార్ల | జీవిత చరిత్ర | బెంగాలి |
| 6. | చదువు | కొడవటిగంటి కుటుంబరావు | నవల | ఆంగ్లం |
| 7. | అన్నమాచార్య | అడపా రామకృష్ణారావు | జీవిత చరిత్ర | ఆంగ్లం |
| 8. | చిలకమర్తి లక్ష్మీనరసింహం | వి.వి.ఎల్. నరసింహారావు | జీవిత చరిత్ర | ఆంగ్లం |
| 9. | ధర్మవరం రామకృష్ణమాచార్యులు | పోణంగి శ్రీరామఅప్పారావు | జీవిత చరిత్ర | ఆంగ్లం |
| 10. | గురజాడ | వి.ఆర్. నార్ల | జీవిత చరిత్ర | ఆంగ్లం |
| 11. | క్షేత్రయ్య | బాలాంత్రపు రజనీకాంతరావు | జీవిత చరిత్ర | ఆంగ్లం |
| 12. | పానుగంటి లక్ష్మీనరసింహారావు | ముదిగొండ వీరభద్రశాస్త్రి | జీవిత చరిత్ర | ఆంగ్లం |

| | | | | |
|---|---|---|---|---|
| 13. | సి.ఆర్. రెడ్డి | డి. ఆంజనేయులు | జీవిత చరిత్ర | ఆంగ్లం |
| 14. | పోతన | దివాకర్ల వెంకటావధాని | జీవిత చరిత్ర | ఆంగ్లం |
| 15. | రామదాసు | బాలాంత్రపు రజనీకాంతరావు | జీవిత చరిత్ర | ఆంగ్లం |
| 16. | శ్రీశ్రీ | బూదరాజు రాధాకృష్ణ | జీవిత చరిత్ర | ఆంగ్లం |
| 17. | తిరుపతి వేంకటకవులు | సాళ్వ కృష్ణమూర్తి | జీవిత చరిత్ర | ఆంగ్లం |
| 18. | వేదం వేంకటరాయశాస్త్రి | వేదం వేంకటరాయశాస్త్రి (జూనియర్) | స్వీయచరిత్ర | ఆంగ్లం |
| 19. | వీరేశలింగం | వి.ఆర్.నార్ల | జీవిత చరిత్ర | ఆంగ్లం |
| 20. | వేమన | వి.ఆర్. నార్ల | జీవిత చరిత్ర | ఆంగ్లం |
| 21. | తెలుగుసాహిత్య చరిత్ర | గిడుగు వేంకట సీతాపతి | చరిత్ర | ఆంగ్లం |
| 22. | వీరేశలింగం | వి.ఆర్. నార్ల | జీవిత చరిత్ర | గుజరాతీ |
| 23. | అల్పజీవి | రాచకొండ విశ్వనాథశాస్త్రి | నవల | హిందీ |
| 24. | నారాయణరావు | అడవి బాపిరాజ | నవల | హిందీ |
| 25. | పండిత పరమేశ్వరశాస్త్రి : వీలునామా | త్రిపురనేని గోపీచంద్ | నవల | హిందీ |
| 26. | రుద్రమదేవి | నోరి నరసింహశాస్త్రి | నవల | హిందీ |
| 27. | గాలివాన | పాలగుమ్మి పద్మరాజు | కథానికలు | హిందీ |
| 28. | స్వర్ణకమలాలు | ఇల్లిందలసరస్వతీదేవి | కథానిక | హిందీ |
| 29. | డా.సి. ఆర్.రెడ్డి | ఆంజనేయులు | జీవిత చరిత్ర | హిందీ |
| 30. | ధర్మవరం రామకృష్ణమాచార్య | యస్.ఆర్. అప్పారావు | జీవిత చరిత్ర | హిందీ |

| | | | | |
|---|---|---|---|---|
| 31. | గురజాడ | వి.ఆర్. నార్ల | జీవిత చరిత్ర | హిందీ |
| 32. | క్షేత్రయ్య | బాలాంత్రపు రజనీ కాంతరావు | జీవిత చరిత్ర | హిందీ |
| 33. | పోతన | దివాకర్ల వెంకటావధాని | జీవిత చరిత్ర | హిందీ |
| 34. | రామదాసు | బాలాంత్రపు రజనీ కాంతరావు | జీవిత చరిత్ర | హిందీ |
| 35. | తిరుపతి వేంకటకవులు | సాళ్వ కృష్ణమూర్తి | జీవిత చరిత్ర | హిందీ |
| 36. | వేదం వేంకటరాయశాస్త్రి | వేదం వేంకటరాయశాస్త్రి (జూనియర్) | స్వీయ చరిత్ర | హిందీ |
| 37. | వీరేశలింగం | వి.ఆర్. నార్ల | జీవిత చరిత్ర | హిందీ |
| 38. | వేమన | వి.ఆర్. నార్ల | జీవిత చరిత్ర | హిందీ |
| 39. | ఆంధ్రుల సాంఘికచరిత్రము | సురవరం ప్రతాపరెడ్డి | జీవిత చరిత్ర | హిందీ |
| 40. | తెలుగులో విమర్శ | రాచమల్లు రామచంద్రారెడ్డి | విమర్శ | హిందీ |
| 41. | అల్పజీవి | రాచకొండ విశ్వనాథశాస్త్రి | నవల | కన్నడ |
| 42. | నారాయణరావు | అడవిబాపిరాజు | నవల | కన్నడ |
| 43. | పండితపరమేశ్వరశాస్త్రి: వీలునామా | త్రిపురనేని గోపీచంద్ | నవల | కన్నడ |
| 44. | మాలపల్లి | ఉన్నవ లక్ష్మీనారాయణ | నవల | కన్నడ |
| 45. | ఆంధ్ర కథామంజూష | సంపాదకులు : స్వామి శివశంకర శాస్త్రి | కథానికలు | కన్నడ |
| 46. | తెలుగుకథ | సం॥ డి.రామలింగం | కథానికలు | కన్నడ |
| 47. | తెలుగు నాటికలు | ............. | నాటికలు | కన్నడ |

| | | | | |
|---|---|---|---|---|
| 48. | సి.ఆర్. రెడ్డి | డి. ఆంజనేయులు | జీవిత చరిత్ర | కన్నడ |
| 49. | గురజాడ | వి.ఆర్. నార్ల | జీవిత చరిత్ర | కన్నడ |
| 50. | పోతన | దివాకర్ల వేంకటావధాని | జీవిత చరిత్ర | కన్నడ |
| 51. | వేదం వేంకటరాయశాస్త్రి | వేదం వెంకటరాయశాస్త్రి (జూనియర్) | స్వీయ చరిత్ర | కన్నడ |
| 52. | వీరేశలింగం | వి.ఆర్. నార్ల | జీవిత చరిత్ర | కన్నడ |
| 53. | వేమన | వి.ఆర్. నార్ల | జీవిత చరిత్ర | కన్నడ |
| 54. | వేమన | వి.ఆర్. నార్ల | జీవిత చరిత్ర | మైథిలి |
| 55. | వీరేశలింగం | వి.ఆర్. నార్ల | జీవిత చరిత్ర | మైథిలి |
| 56. | నారాయణరావు | అడవి బాపిరాజు | నవల | మలయాళం |
| 57. | సి.ఆర్. రెడ్డి | డి. ఆంజనేయులు | జీవిత చరిత్ర | మలయాళం |
| 58. | గురజాడ | వి.ఆర్. నార్ల | జీవిత చరిత్ర | మలయాళం |
| 59. | పోతన | దివాకర్ల వేంకటావధఆని | జీవిత చరిత్ర | మలయాళం |
| 60. | వేదం వెంకటరాయశాస్త్రి | వేదం వెంకటరాయశాస్త్రి (జూనియర్) | జీవిత చరిత్ర | మలయాళం |
| 61. | వీరేశలింగం | వి.ఆర్. నార్ల | జీవిత చరిత్ర | మలయాళం |
| 62. | వేమన | వి.ఆర్. నార్ల | జీవిత చరిత్ర | మలయాళం |
| 63. | పండితపరమేశ్వరశాస్త్రి : వీలునామా | త్రిపురనేని గోపీచంద్ | నవల | మరాఠి |
| 64. | వీరేశలింగం | వి.ఆర్. నార్ల | జీవిత చరిత్ర | మరాఠి |
| 65. | వేమన | వి.ఆర్. నార్ల | జీవిత చరిత్ర | మరాఠి |
| 66. | వీరేశలింగం | వి.ఆర్. నార్ల | జీవిత చరిత్ర | ఒరియా |
| 67. | వేమన | వి.ఆర్. నార్ల | జీవిత చరిత్ర | ఒరియా |
| 68. | తెలుగు కథానికలు | సం.స్వామి శివశంకర శాస్త్రి | కథానిక | సంస్కృతం |

| | | | | |
|---|---|---|---|---|
| 69. | మాలపల్లి | ఉన్నవ లక్ష్మీనారాయణ | నవల | తమిళం |
| 70. | నారాయణ రావు | అడవి బాపిరాజు | నవల | తమిళం |
| 71. | రుద్రమదేవి | నోరి నరసింహశాస్త్రి | నవల | తమిళం |
| 72. | తెలుగు కథానికలు | సం.స్వామి శివశంకర శాస్త్రి | కథానికలు | తమిళం |
| 73. | తెలుగు నాటికలు | సం.యస్. ముద్దుకృష్ణ | నాటికలు | తమిళం |
| 74. | అన్నమాచార్య | ............. | జీవిత చరిత్ర | తమిళం |
| 75. | డా.సి. ఆర్.రెడ్డి | డి. ఆంజనేయులు | జీవిత చరిత్ర | తమిళం |
| 76. | గిడుగు వెంకటమూర్తి | హెచ్.యస్. బ్రహ్మానంద | జీవిత చరిత్ర | తమిళం |
| 77. | గుడిపాటి వెంకటాచలం | ఆర్.యస్. సుదర్శనం | జీవిత చరిత్ర | తమిళం |
| 78. | పరవస్తు చిన్నయసూరి | బూదరాజు రాధాకృష్ణ | జీవిత చరిత్ర | తమిళం |
| 79. | పోతన | దివాకర్ల వెంకటావధాని | జీవిత చరిత్ర | తమిళం |
| 80. | తిరుపతి వెంకటకవులు | సాళ్వ కృష్ణమూర్తి | జీవిత చరిత్ర | తమిళం |
| 81. | వేదం వెంకటరాయ శాస్త్రి | వేదం వెంకటరాయశాస్త్రి (జూనియర్) | జీవిత చరిత్ర | తమిళం |
| 82. | వీరేశలింగం | వి.ఆర్. నార్ల | జీవిత చరిత్ర | తమిళం |
| 83. | వేమన | వి.ఆర్. నార్ల | జీవిత చరిత్ర | తమిళం |
| 84. | నారాయణ రావు | అడవి బాపిరాజు | నవల | ఉర్దూ |
| 85. | వేమన | వి.ఆర్. నార్ల | జీవిత చరిత్ర | ఉర్దూ |

**ఇ) తెలుగులోకి అనువాదమైన ఇతర భాషా ప్రచురణలు :**

**(i) నవలలు :**

| | నవల పేరు | మూలం | అనువాదం |
|---|---|---|---|
| 1. | అబల జీవితం | మరాఠీ | పి.వి. నరసింహారావు |
| 2. | అమృత సంతానం | ఒరియా | పురిపండా అప్పలస్వామి |
| 3. | అమృతం | హిందీ | పి. ఆదేశ్వరరావు |
| 4. | ఆరోగ్య నికేతనం | బెంగాలీ | జె.ఎస్.ఎన్. మూర్తి |
| 5. | బాణభట్టుని స్వీయచరిత్రము | హిందీ | ఎ.సి.కామాక్షిరావు |
| 6. | భవిష్యత్తు బహుపరాక్ | పంజాబీ | వి.వి.బి. రామారావు |
| 7. | వినోదిని | బెంగాలీ | విశ్వనాథ సత్యనారాయణ |
| 8. | చిదంబర రహస్యం | కన్నడం | ఆర్వీయస్ సుందరం |
| 9. | గెంజి గాథ | జపనీస్ | నండూరి రామకృష్ణమాచార్య |
| 10. | గోరా | బెంగాలీ | స్వామి శివశంకరశాస్త్రి |
| 11. | జనవాహిని | అస్సామీ | సి.ఎస్.శాస్త్రి ‘అమరేంద్ర’ |
| 12. | కలకత్తాకి దగ్గరిలో | బెంగాలి | మద్దిపట్ల సూరి |
| 13. | కలసిన జీవితాలు | గుజరాతి | వేమూరి ఆంజనేయశర్మ |
| 14. | కొండమీద మంట | ఆంగ్లం | కొత్తపల్లి వీరభద్రరావు |
| 15. | మరలా సేద్యానికి | కన్నడం | తిరుమల రామచంద్ర |
| 16. | మా తాతయ్య కొక ఏనుగుండేది | మలయాళం | చల్లారాధాకృష్ణశర్మ |
| 17. | మట్టి మనుషులు | ఒరియా | పురిపండా అప్పలస్వామి |
| 18. | మట్టిదీపం | తమిళం | వరదరాజన్ |
| 19. | విరిబాల | అస్సామీస్ | బి.హెచ్ మార్కండేయశర్మ |
| 20. | నగరమథనం | డోగ్రి | ఎన్. సి. రామానుజాచార్య |
| 21. | పార్థివ స్వప్నం | తమిళం | ఎన్.సి.వి. నరసింహాచార్య |
| 22. | ప్రభాత వదనం | ఆంగ్లం | ఆర్.ఎ. పద్మనాభరావు |
| 23. | రెండుశేర్లు | మలయాళం | జి. సుబ్బరామయ్య |
| 24. | రొయ్యలు | మలయాళం | జి. సుబ్బరామయ్య |
| 25. | సాంబడు | బెంగాలీ | మద్దిపట్ల సూరి |
| 26. | సమాజపు కోరల్లో | తమిళం | మాలతీ చందూర్ |

| | | | |
|---|---|---|---|
| 27. | శాంతల | కన్నడం | తిరుమల రామచంద్ర |
| 28. | సమయం కాని సమయం | బెంగాలీ | మద్దిపట్ల సూరి |
| 29. | తెగిపోని బంధం | ఉర్దూ | కె. గోపాలకృష్ణరావు |
| 30. | ఉమ్రావ్ జాన్ అదో | ఉర్దూ | డి. రంగాచార్య |
| 31. | ఉచల్యా (జీవితచరిత్ర) | మరాఠి | వసంత్ |
| 32. | వనవాసి | బెంగాలీ | ఎస్. సీతారాం |
| 33. | యోగయాగాలు | బెంగాలీ | ఎస్. సీతారాం |
| 34. | నారు నీరు | తమిళం | మధురాంతకం రాజారాం |
| 35. | ఛాయారేఖలు | ఆంగ్లం | డాక్టర్ రేవనూరి అనంత పద్మనాభరావు |
| 36. | రాలు కరిగే వేళ | కన్నడం | శ్రీ రంగనాథ రామచంద్రరావు |

**(ii) కథలు :**

| | **కథ** | **మూలం** | **అనువాదం** |
|---|---|---|---|
| 1. | బీహారు జానపద గాథలు | బీహార్ | పాలగుమ్మి పద్మరాజు |
| 2. | ఇరవై మూడు హిందీ కథలు | హిందీ | వేమూరి రాధాకృష్ణమూర్తి |
| 3. | కన్నడ కథానికలు | కన్నడం | గడియారం రామకృష్ణ శర్మ |
| 4. | కన్నడ కథానికల సంకలనం | కన్నడం | జి. వెంకట సుబ్బయ్య |
| 5. | మరాఠీ కథా సంగ్రహం | మరాఠీ | సోమంచి యజ్ఞన్న శాస్త్రి |
| 6. | మట్టి బొమ్మలు | హిందీ | కె.ఎస్.ఆర్. శర్మ |
| 7. | రవీంద్ర కథావళి | బెంగాలీ | మద్దిపట్ల సూరి |
| 8. | తమిళ కథామంజరి | తమిళం | వాకాటి పాండురంగారావు |
| 9. | తమిళ సాహిత్య కథలు | తమిళం | చల్లా రాధాకృష్ణశర్మ |
| 10. | ఉత్తర కర్ణాటక జానపద కథలు | కన్నడం | ఎన్.సి. రామానుజాచారి |
| 11. | వెయ్యిన్నొక్క రాత్రులు | అరెబిక్ | ఘండికోట బ్రహ్మాజీరావు |
| 12. | మొదటిరాత్రి వస్తుంది | తమిళం | చల్లా రాధాకృష్ణశర్మ |
| 13. | కన్నడ కథానికలు | కన్నడం | జి.ఎస్. మోహన్ |

**(iii) నాటకాలు:**

| | నాటకం | మూలం | అనువాదం |
|---|---|---|---|
| 1. | దీన్నే నా సభ్యత అంటారు | బెంగాలీ | |
| 2. | ఏకాంక సంగ్రహ | కన్నడం | అయాచితుల హనుమత్ శాస్త్రి |
| 3. | యాంటిగాన్ | ఆంగ్లం | ఎం.ఆర్. అప్పారావు |
| 4. | పోస్ట్, మొదటిభాగం | జర్మనీ | వి.ఎన్. శర్మ |
| 5. | గదాయుద్ధం | కన్నడం | గడియారం రామకృష్ణశర్మ |
| 6. | గలీలియో | జర్మనీ | వి.ఎన్. శర్మ |
| 7. | హామ్లెట్ | ఆంగ్లం | డి. రామమూర్తి |
| 8. | మేక్బెత్ | ఆంగ్లం | జె.సి. నరసింహశాస్త్రి |
| 9. | మథర్ కరేజ్ | జర్మన్ | వి.ఎన్. శర్మ |
| 10. | ఒథెల్లో | ఆంగ్లం | జె. సత్యనారాయణ మూర్తి |
| 11. | రవీంద్రుని నాటకాలు (మొదటి సంపుటి) | బెంగాలీ | బెజవాడ గోపాలరెడ్డి అబ్బూరి రామకృష్ణారావు |
| 12. | రవీంద్రుని నాటకాలు (రెండవ సంపుటి) | బెంగాలీ | అబ్బూరి రామకృష్ణారావు |

**(iv) కవితలు**

| | కవిత | మూలం | అనువాదం |
|---|---|---|---|
| 1. | భారతి వారి మధుర కవితా సంహిత | తమిళం | పి.శ్రీరాములు రెడ్డి |
| 2. | ఏకోత్తర శతి | బెంగాలీ | టి. వీరరాఘవస్వామి |
| 3. | కబీరు వచనావళి | హిందీ | పుట్టపర్తి నారాయణాచార్యులు |
| 4. | విరిగిన విగ్రహం | మరాఠీ | కె.ఎస్.ఆర్. శర్మ |

**(v) జీవితచరిత్రలు :**

| | జీవిత చరిత్ర | మూలం | అనువాదం |
|---|---|---|---|
| 1. | ఎ.ఆర్. రాజరాజవర్మ | మలయాళం | జి. లలిత |
| 2. | బాలాసాహెబ్ అంబేద్కర్ | మరాఠీ | కె.ఆర్.కె. మోహన్ |
| 3. | టి.ఎం. శ్రీకంఠయ్య | కన్నడం | పోరంకి దక్షిణామూర్తి |
| 4. | బాణభట్టు | సంస్కృతం | పుల్లెల శ్రీరామచంద్రుడు |
| 5. | బకించంద్ర ఛటర్జీ | బెంగాలీ | దేవులపల్లిరామానుజరావు |
| 6. | బసవేశ్వరుడు | కన్నడం | బి.వి. సింగారాచార్య |
| 7. | భారతేందు హరిశ్చంద్ర | హిందీ | అమిలినేని లక్ష్మీరమణ |
| 8. | భారతి | తమిళం | ఆర్.ఎన్. సుదర్శనం |
| 9. | భవభూతి | సంస్కృతం | పుల్లెల శ్రీరామచంద్రుడు |
| 10. | బుద్ధదేవ్ బోస్ | బెంగాలీ | అవంత్స సోమసుందర్ |
| 11. | చందు మీనన్ | మలయాళం | కె.కె. రంగనాథాచార్యులు |
| 12. | దత్తకవి | మరాఠీ | వి. మాణిక్యరావు |
| 13. | ఫకీర్ మోహన్ సేనాపతి | ఒరియా | సి. ఆనందారామం |
| 14. | గాలిబ్ | ఉర్దూ | కె.గోపాల కృష్ణారావు |
| 15. | గురజాడ | ఆంగ్లం (వి.ఆర్.నార్ల) | కేతువిశ్వనాథరెడ్డి |
| 16. | హరినారాయణ ఆప్టే | మరాఠీ | వి. రామచంద్ర |
| 17. | ఈశ్వరచంద్ర విద్యాసాగర్ | బెంగాలీ | సత్యనారాయణమూర్తి |
| 18. | జయశంకర్ ప్రసాద్ | హిందీ | ఎ.బి.ప్రసాద్ |
| 19. | జయదేవుడు | సంస్కృతం | బి.వి. శ్రీనివాసాచార్యులు |
| 20. | జిబానానంద దాసు | బెంగాలీ | కె. ఆంజనేయులు |
| 21. | జ్ఞానదేవుడు | మరాఠీ | ఎన్. గోపి |
| 22. | కబీరు | హిందీ | డి. రామలింగం |
| 23. | కల్హణుడు | సంస్కృతం | సంపత్కుమారాచార్య |
| 24. | కంబమహాకవి | తమిళం | మరుపూరికోదండరామిరెడ్డి |
| 25. | ఖాజీనజ్రుల్ ఇస్లాం | మరాఠీ | ఎస్. సదాశివ |
| 26. | కేశవ్సుత్ | మరాఠీ | ఎస్. సదాశివ |
| 27. | కుమరన్ అసన్ | మలయాళం | డి. రామలింగం |

| | | | |
|---|---|---|---|
| 28. | లక్ష్మీనాథ్ బెజ్బారావు | అస్సామీ | ఆర్.ఎస్. సుదర్శనం |
| 29. | మహాకవి ఉళ్ళూర్ | మలయాళం | బి.వి. శ్రీనివాసాచార్యులు |
| 30. | మహర్షి దేవేంద్రనాథ్ టాగూర్ | బెంగాలీ | చంద్రశేఖర రెడ్డి |
| 31. | మాణిక్ బంద్యోపాధ్యాయ్ | బెంగాలీ | జె.జె.కె. బాపూజీ |
| 32. | మాణిక్కవచకర్ | తమిళం | కె. జయచంద్రారెడ్డి |
| 33. | మీరాబాయి | రాజస్థాని | సి. నారాయణరెడ్డి |
| 34. | నామదేవుడు | మరాఠీ | భీంసేన్ నిర్మల్ |
| 35. | నమ్మాళ్వార్ | తమిళం | చల్లా రాధాకృష్ణశర్మ |
| 36. | నానాలాల్ | గుజరాతీ | అక్కిరాజు రమాపతిరావు |
| 37. | నర్మదాశంకర్ | గుజరాతీ | మకురాల రామారెడ్డి |
| 38. | నజీర్ అక్బబరాబాదీ | ఉర్దూ | అక్కిరాజు వెంకట జనార్దనరావు |
| 39. | పంజే మంగేశ్రావు | కన్నడం | ఆర్వీయస్ సుందరం |
| 40. | పొత్తేక్కత్ | మలయాళం | మల్లికార్జునశర్మ |
| 41. | ప్రేంచంద్ | హిందీ | బి.రామరాజు |
| 42. | రాహుల్ సాంకృత్యాయన్ | హిందీ | ఎస్.ఎస్. ప్రభాకరరావు |
| 43. | రాజారామ్మోహన్ రాయ్ | బెంగాలీ | కె. రామలక్ష్మి |
| 44. | రంగయ రాఘవ | హిందీ | జ్వాలాముఖి |
| 45. | సరోజినీ నాయుడు | ఇండో ఇంగ్లీష్ | కె. ఆంజనేయులు |
| 46. | సరళదాస్ | ఒరియా | చాగంటి తులసి |
| 47. | శ్యాంసుందర్ దాస్ | హిందీ | దండమూడి మహీధర్ |
| 48. | శ్రీ అరవిందో | బెంగాలీ | సి.ఎన్. శాస్త్రి, అమరేంద్ర |
| 49. | తారాశంకర్ బంద్యోపాధ్యాయ్ | బెంగాలీ | ఎస్.ఎస్. ప్రభాకర్ రావు |
| 50. | తొరుదత్ | ఇండో ఇంగ్లీష్ | నాయని కృష్ణకుమారి |
| 51. | తిరువళ్ళువర్ | తమిళం | కె.ఆర్.కె. మోహన్ |
| 52. | తుకారాం | మరాఠీ | బాలచంద్ర ఆప్టే |
| 53. | యు.వి. స్వామినాథ్ అయ్యర్ | తమిళం | చల్లా రాధాకృష్ణశర్మ |
| 54. | వళ్ళత్తోళ్ | మలయాళం | అవసరాల రామకృష్ణారావు |
| 55. | విద్యావతి | మైథిలీ | బాలాంత్రపు రజనీకాంతారావు |

**(VI) సాహిత్య చరిత్ర :**

| | సాహిత్య చరిత్ర | మూలం | అనువాదం |
|---|---|---|---|
| 1. | అస్సమీస్ సాహిత్య చరిత్రము | అస్సామీ | మరుపూరి కోదండ రామిరెడ్డి |
| 2. | కన్నడ సాహిత్య చరిత్ర | కన్నడం | ఎం.ఎస్. మహంతయ్య |
| 3. | మలయాళ వాఙ్మయ చరిత్రము | మలయాళం | దివాకర్ల వేంకటావధాని |
| 4. | సింధి సాహిత్య చరిత్ర | సింధీ | వాడ్రేవు పురుషోత్తం |
| 5. | తమిళ వాఙ్మయ చరిత్రము | తమిళం | టి.కె. కోదండరామయ్య |
| 6. | వంగ సాహిత్య చరిత్ర | బెంగాలీ | కొత్తపల్లి వీరభద్రరావు |

**(VII) ఇతరాలు**

| | | మూలం | అనువాదం |
|---|---|---|---|
| 1. | ఆదర్శరాజ్యం | గ్రీక్ | జి.వి. కృష్ణారావు |
| 2. | ఆత్మకథ | హిందీ | కె.ఎస్.ఎన్. శాస్త్రి |
| 3. | బాలసాహిత్యం (రవీంద్రుని) | బెంగాలీ | వేదులసత్యనారాయణశాస్త్రి |
| 4. | భగవాన్ బుద్ధ | మరాఠీ | పుట్టపర్తినారాయణాచార్యులు |
| 5. | భాసుడు | సంస్కృతం | పుల్లెలశ్రీరామచంద్రుడు |
| 6. | బుద్ధ చరితము (అశ్వఘోషుని కావ్యం) | సంస్కృతం | దివాకర్లవేంకటావధాని |
| 7. | కన్ఫ్యూషియస్ సుభాషితములు | చైనీస్ | కె. వెంకట్రావు |
| 8. | జవహర్లాల్ నెహ్రూ జీవితచరిత్ర | ఆంగ్లం | డి. రామలింగం |
| 9. | జీవన లీల | గుజరాతీ | పురాణంసుబ్రహ్మణ్యశర్మ |
| 10. | కన్నడ వ్యాస సంకలనం | కన్నడం | తిరుమలరామచంద్ర |
| 11. | రవీంద్ర కథ | బెంగాలీ | కాటూరివెంకటేశ్వరరావు |
| 12. | మన వాళ్ళందరూ సోదరులు (గాంధీజీ రచనల నుంచి) | గుజరాతీ | పింగళిలక్ష్మీకాంతం |
| 13. | నా చరిత్ర | తమిళం | ఎన్.సి.వి. నరసింహాచార్య |
| 14. | రాజనీతి | ఇటాలియన్ | పురిపండాఅప్పలస్వామి |
| 15. | రవీంద్ర వ్యాసావళి (మొదటి సంపుటి) | బెంగాలీ | ఎం. విశ్వేశ్వరరావు |

| | | | |
|---|---|---|---|
| 16. | రవీంద్ర వ్యాసావళి (రెండవ సంపుటి) | బెంగాలీ | రాయప్రోలుసుబ్బారావు |
| 17. | సమకాలీన భారతీయ సాహిత్యం | బెంగాలీ | కృత్తివాసతీర్థులు |
| 18. | శరత్ చంద్ర ఛటర్జీ వ్యక్తి-రచయిత | బెంగాలీ | డి.రామలింగం |
| 19. | స్వామి వివేకానంద | బెంగాలీ/ఆంగ్లం | రాయప్రోలుసుబ్బారావు |
| 20. | తాయో-తె-చింగ్ | చైనీస్ | జె.ఎస్ఎస్ మూర్తి |
| 21. | తలపుల దుమారం | ఉర్దూ | దేవులపల్లిరామానుజరావు |
| 22. | వక్రోక్తి-జీవితం | సంస్కృతం | పుల్లెలశ్రీరామచంద్రుడు |
| 23. | యుగాంతం | మరాఠీ | బాలచంద్రఆప్టే |
| 24. | భారతి సమకాలీన భావములు | తమిళం | ముదునూరిజగన్నాథరాజు |

**ఈ) అకాడమీ ఏర్పడిన నాటి నుంచి అవార్డులు ప్రకటించిన భారతీయ భాషా రచనల వివరాలు :**

**ASSAMESE**

| YEAR | WRITER | BOOK |
|---|---|---|
| 1955 | Jatendranath Dowerah | Bana Phul (Poetry) |
| 1960 | Benudhar Sharma | Kangrechar Kachiyali Rad' at (Reminiscences) |
| 1961 | Birendra K. Bhattacharya | Iyaruangam (Novel) |
| 1964 | Biranchi Kumar Barua | Assamar Lok-Sanskriti (Study in Folk culture) |
| 1966 | Ambikagiri Roychoudhuri | Bedanar Ulka (Poetry) |
| 1967 | Trailokyanath Goswami | Adhunik Galpa Sahitya (Literary criticism) |
| 1968 | Nalinibala Devi | Alkananda (Poetry) |
| 1969 | Atul Chandra Hazarika | Manchalekha (Study of Assamese theatre) |
| 1970 | Lakshminath Phookan | Mahatmar Pora Rupkonarloi (Reminiscences) |
| 1972 | Syed Abdul Malik | Aghari Atmar Kahani (Novel) |
| 1974 | Saurabh K. Chaliha | Golam (Short stories) |
| 1975 | Navakanta Barua | Kalka Deutar Har (Novel) |
| 1976 | Bhabendra Nath Saikia | Srinkhal (Short stories) |
| 1977 | Anand Chandru Barua | Bakul Banar Kavita (Poetry) |
| 1978 | Homan Borgohain | Pita Putra (Novel) |
| 1979 | Bhaben Barua | Sonali Jahaj (Poetry) |
| 1980 | Jogesh Das | Prathibir Asukh (Short stories) |
| 1981 | Nilmani Phoolan (Jr.) | Kavita (Poetry) |
| 1982 | Indira Goswami | Mamare Dhara Tarowal Aru Dhukhan Upanyasa (Novel) |
| 1983 | Nirmalprabha Bardoloi | Sudirgha Din Aru Ritu (Poetry) |
| 1984 | Davendra Nath Acharya | Jangam (Novel) |
| 1985 | Krishnakanta Handique | Krishna Kanta Sandikoi Rachna-Sambhar (Literary criticism) |
| 1986 | Tirthnath Sarma | Benudhar Sarma (Biography) |

| | | |
|---|---|---|
| 1987 | Harikrishna Deka | Aan Ejan (Poetry) |
| 1988 | Lakshminandan Bora | Patal Bhairabi (Novel) |
| 1989 | Hiran Gohain | Asamiya Jatiya Jivanata Mahapurushiya Parampara (Novel) |
| 1990 | Sneha Devi | Snehadevir Ekuki Galpa (Short stories) |
| 1991 | Ajit Barua | Brahmaputra Ityadi Padya (Poetry) |
| 1992 | Hiren Bhattacharjya | Shaichar Paihar Maguh(Poetry) |
| 1993 | Keshav Mahanta | More Je Khan Nepah(Poetry) |
| 1994 | Sheelabhadra (Rabati Mohan Datta Choudhury) | Madhupur Bahadur (Short stories) |
| 1995 | Chandra Prasad Saikia | Maharathi (Novel) |
| 1996 | Nirupama Borgohain | Abhijatri (Novel) |
| 1997 | Nagen Saikia | Andharat Nijar Mukh (Short stories) |
| 1998 | Arun Sarma | Asirbadar Rang (Novel) |
| 1999 | Medini Choudhury | Biponna Samay (Novel) |
| 2000 | Apurba Sarma | Baghe Tapur Rati (Short stories) |
| 2001 | Mahim Bora | Edhani Mahir Hanhi (Novel) |
| 2002 | Nalinidhar Bhattacharyya | Mahat Oitiyya Criticism) |
| 2003 | Bireswar Barua | Anek Manuh Anek Thai Aru Nirjanata(Poetry) |
| 2004 | Hirendra Nath Datta | Manuh Anukule (Poetry) |

**BENGALI**

| **YEAR** | **WRITER** | **BOOK** |
|---|---|---|
| 1955 | Jibanananda Das | Shreshtra Kavita (Poetry) |
| 1956 | Tarasankar Bandyopadhaya | Arogya Niketan (Novel) |
| 1957 | Premendra Mitra | Sagar Thke Phera (Poetry) |
| 1958 | `Parasuram' Rajasekhar Bose | Anandibai Ityadi Galpa (Short Stories) |
| 1959 | Gajendra Kumar Mitra | Kalkatar Kachhei (Novel) |
| 1961 | Sashi Bhushan Dasgupta | Bharater Sakti-Sadhana O Sakta Sahatya (A Study of the Sakti Cult) |
| 1962 | Ananda Sankar Ray | Japan (Travelogue) |
| 1963 | Amiya Chakravarti | Ghare Pherar Din (Poetry) |
| 1964 | Subhas Mukhopadhyay | Yata Durei Jai (Poetry) |
| 1965 | Bishnu Dey | Smriti Satta Bhabishyat (Poetry) |
| 1966 | Manoj Basu | Nishi Kutumba (Novel) |
| 1967 | Buddhadev Bose | Tapasvi O Tarangini (Verse Play) |
| 1969 | Manindra Ray | Mohini Aaraal (Poetry) |
| 1970 | Abu Sayeed Aayub | Adhunikata O Rabindranath (Literary Criticism) |
| 1971 | Umaparasad Mukhopadhyay | Manimahesh (Travelogue) |
| 1972 | Santosh Kumar Ghosh | Shesh Namaskar (Novel) |
| 1974 | Nirendranath Chakravarti | Ulanga Raja(Poetry) |
| 1975 | Bimal Kar | Asamaya (Novel) |
| 1976 | Maitreyee Devi | Na Hanyate (Novel) |
| 1977 | Shanka Ghosh | Babarer Prarthana (Poetry) |
| 1978 | Sankari Prasad Basu | Vivekananda O Samakalin Bharatvarsha, Vol. I, II and III (Biography and Cultural History) |
| 1979 | Mahasveta Devi | Aranyer Adhikar(Novel) |
| 1980 | Samaresh Basu | Shamba (Novel) |

| | | |
|---|---|---|
| 1981 | Radha Raman Mitra | Kalikata Daroan (Local History and Culture) |
| 1982 | Kamal Das | Amritasya Putree (Novel) |
| 1983 | Sakti Chattopadhyay | Jete Pare Kintu Keno Jabo (Poetry) |
| 1984 | Samaresh Majumdar | Kalbela (Novel) |
| 1985 | Sunil Gangopadhyay | Sei Samay (Novel) |
| 1986 | Amiya Bhusan Majumdar | Raj Nagar (Novel) |
| 1987 | Arun Mitra | Khujte Khujte Eto Dur (Poetry) |
| 1988 | Ramapada Choudhuri | Bari Badle Jai (Novel) |
| 1989 | Sirshendu Mukhopadhyay | Manabjamin (Novel) |
| 1990 | Debes Roy | Tista Parer Brittanta (Novel) |
| 1991 | Mati Nandi | Saua Khan (Novel) |
| 1992 | Alokeranjan Dasgupta | Marnak Karat (Poetry) |
| 1993 | Shyamal Gangopadhyay | Shahjaba Larashuroh (Novel) |
| 1994 | Syed Mustafa Siraj | Aleek Manush (Novel) |
| 1995 | Naresh Guha | Kavita Sangraha (Poetry) |
| 1996 | Ashok Mitra | Tal Betal (Essays) |
| 1997 | Nabarun Bhattacharya | Herbert (Novel) |
| 1998 | Dibyendu Palit | Anubhav (Novel) |
| 1999 | Nabaneeta Deb Sen | Naba – Nita (Prose-Poetry) |
| 2000 | Joy Goswami | Pagli Tomar Sange (Poetry) |
| 2001 | Atin Bandyopadhyay | Panchashati Galpo (Short stories) |
| 2002 | Sandipan Chattopadhyay | Ami (Novel) |
| 2003 | Prafulla Roy | Krantikal (Novel) |
| 2004 | Sudhir Chakravarthi | Baul Fakir Katha (Literary Criticism) |

**DOGRI**

| YEAR | WRITER | BOOK |
|---|---|---|
| 1970 | Narendra Khajuria | Nila Ambar Kale Badal (Short stories) |
| 1971 | Padma Sachdev | Meri Kavita Mere Geet (Poetry) |
| 1972 | Srivats Vikal | Phull Bina Dali (Novel) |
| 1974 | Madan Mohan Sharma | Duddh, Lahoo, Zahar (Short stories) |
| 1975 | Krishna Smailpuri | Mere Dogri Geet (Poetry) |
| 1976 | Ram Nath Shastri | Badnami Di Chhan (Short stories) |
| 1977 | Kehri Singh ‘Madhukar’ | Main Mele Ra Janun(Poetry) |
| 1978 | Narasingh Dev Jamwal | Sanjhi Dharti Bakhle Mahnu (Novel) |
| 1979 | O.P. Sharma ‘Sarathi’ | Nanga Rukh(Novel) |
| 1980 | Kunwar Viyogi | Ghar (Poetry) |
| 1981 | Jitendra Udhampuri | Ek Shehr Yaaden Da (Poetry) |
| 1982 | Deshbandhu Dogra Nutan | Qaidi (Novel) |
| 1983 | Ved Rahi | Aale (Short stories) |
| 1984 | Shiv Ram ‘Deep’ | Gamlen De Cactus (Poetry) |
| 1985 | Dinoo Bhai Pant | Ayodhya(Play) |
| 1986 | Om Goswami | Sunne Di Chiree (Short stories) |
| 1987 | Prakash Premi | Beddan Dharti Di (Epic) |
| 1988 | Ram Lal Sharma | Rattu Da Chanan (Poetry) |
| 1989 | Mohanlal Sapolia | Sodh Samundaren Di (Poetry) |
| 1990 | Tara Smailpuri | Jeevan Lehran (Poetry) |

| | | |
|---|---|---|
| 1991 | Mohan Singh | Apni Daphli Apna Raag (Plays) |
| 1992 | Yash Sharma | Jo Tere Man-Chitta Laggi Ja (Poetry) |
| 1994 | Jitendra Sharma | Buddh Suhagan (Plays) |
| 1995 | Abhishap | Lalsa (Poetry) |
| 1996 | Gianeshwar | Baddali Kalave (Poetry) |
| 1997 | Shiv Dev Singh Sushil | Bakhre Bakhre Sach (Novel) |
| 1999 | Kuldeep Singh Jindhrahia | Mangwi Pashakri (Poetry) |
| 2000 | Bandhu Sharma | Meel Patthar (Short stories) |
| 2001 | Verendir Kesar | Nighe Rang (Poetry) |
| 2002 | Om Vidyarthi | Trip Trip Chete (Travelogue) |
| 2003 | (Late) Ashwani Magotra | Jhull Bada Dea Pattara (Poetry) |
| 2004 | Shivanath | Chetan Di Chit Kabari (Essays) |

**ENGLISH**

| YEAR | WRITER | BOOK |
|---|---|---|
| 1960 | R.K. Narayan | The Guide (Novel) |
| 1963 | Raja Rao | The Serpent and the Rope (Novel) |
| 1965 | Verrier Elwin | The Tribal World of Verrier Elwin (Autobiography) |
| 1967 | Bhabani Bhattacharya | Shadow from Ladakh (Novel) |
| 1969 | Niharranjan Ray | An artist in life (Study of Tagore) |
| 1971 | Mulk Raj Anand | Morning Face(Novel) |
| 1975 | Nirad C. Chaudhuri | Scholar extraordinary (Biography) |
| 1976 | S. Gopal | Jawaharlal Nehru (Biography) |
| 1977 | Chaman Nahal | Azadi (Novel) |
| 1978 | Anita Desai | Fire on the Mountain(Novel) |
| 1979 | Rama Mehta | Inside the Haveli (Novel) |
| 1980 | K.R. Srinivasa Iyengar | On the Mother (Biography) |
| 1981 | Jayanta Mahapatra | Relationship (Poetry) |
| 1982 | Arun Joshi | The last Labyrinth (Novel) |
| 1983 | Nissim Ezekiel | Later-Day Psalms (Poetry) |
| 1984 | Keki N. Daruwalla | The Keeper of the Dead (Poetry) |
| 1985 | Kamala Das | Collected Poems (Poetry) |
| 1986 | Nayantara Sahgal | Rich Like Us(Novel) |
| 1987 | Shiv K. Kumar | Trapfalls in the Sky (Poetry) |
| 1988 | Vikram Seth | The Golden Gate (Novel in verse) |
| 1989 | Amitav Ghosh | The Shadow Lines (Novel) |
| 1990 | Sashi Deshpande | That Long Silence (Novel) |
| 1991 | I. Allam Sealy | The Trotter-Nama (Novel) |
| 1992 | Ruskin Bond | Our Trees still grow in Dehra (Short stories) |
| 1993 | G.N. Devy | After Amnesia: Tradition and Change in Indian Literary Criticism |
| 1994 | Dom Moraes | Serendip (Poetry) |
| 1996 | Sunetra Gupta | Memories of Rain (Novel) |
| 1998 | Mahesh Dattani | Final Solutions and Other Plays (Plays) |
| 1999 | A.K. Ramanujan | The collected poems of A.K. Ramanujan (Poems) |
| 2000 | Kiran Nagarkar | Cuckold (Novel) |

| | | |
|---|---|---|
| 2001 | Rajmohan Gandhi | Rajaji : A Life (Biography) |
| 2002 | Amit Chaudhuri | A New World (Novel) |
| 2003 | Meenakshi Mukherjee | The Perishable Empire: Essays on Indian Writing in English (Essays) |
| 2004 | Upamanyu Chatterjee | Mammaries of the Welfare State (Novel) |

**GUJARATI**

| YEAR | WRITER | BOOK |
|---|---|---|
| 1955 | Mahadev Desai | Mahadev Bhaini Diary (Memories) |
| 1956 | Ramnarayan Pathak | Brihat-Pingal (Treatise on Prosody) |
| 1958 | Pandit Sukhalalji | Darsan ane Chintan (Philosophical essays) |
| 1960 | Rasiklal C. Parek | Sharvilak (Play) |
| 1961 | Ram Singhji Rathod | Kachhnum Sanskriti Darshan (A cultural survey) |
| 1962 | V.R. Trivedi | Upayana (Critical writings) |
| 1963 | Rajendra Shah | Shant Kolahal (Poetry) |
| 1964 | Dolarrai R. Mandad | Naivedya (Essays) |
| 1965 | Kakasaheb Kalekar | Jevan-Vyavastha (Essays) |
| 1967 | P.B. Pandit | Gujarati Bhashanun Dhwani-Swarup ane Dhwane-Parivartan (Linguistic Study) |
| 1968 | Sundaram (Tribhuvandas P. Luhar) | Avalokana (Literary Reviews) |
| 1969 | Swami Anand | Kulkathao (Pen-portraits)) |
| 1970 | Nagindas Parekh | Abhinavano Rasavichar (Literary criticism) |
| 1971 | C.C. Mehta | Natya Shraddha (Travelogue) |
| 1973 | Umashankar Joshi | Kavin Shraddha (Literary criticism) |
| 1974 | Anantrai M. Raval | Tartamya (Literary criticism) |
| 1975 | Manubhai Pancholi 'Darshak' | Socrates (Novel) |
| 1976 | N.K. Pandya 'Ushanas' | Aswattha (Poetry) |
| 1977 | Raghuvir Choudhari | Uparvas Kathatrayi (Novel) |
| 1978 | Harindra DAve | Hayati (Poetry) |
| 1979 | Jagadhish Joshi | Vamal Na Van (Poetry) |
| 1980 | Jayant Pathak | Anunaya (Poetry) |
| 1981 | H.C.Bhayani | Rachana ane Samrachna (Criticism) |
| 1982 | Priyakant Maniar | Lilero Dhal(Poetry) |
| 1983 | Suresh Joshi | Chinthayami Manasa (Essays) |
| 1984 | Ramanll Joshi | Vivechanni Prakriya (Literary criticism) |
| 1985 | Kundanika Kapadia | Sat Paglan Aakashmn (Novel) |
| 1986 | Chandrakant T. Sheth | Dhoolmani Paglio (Reminiscences) |
| 1987 | Sitansu Yashaschandra | Jatayu (Poetry) |
| 1988 | BhagwathiKumar Sharma | Assoryalok (Novel) |
| 1989 | Joseph Macwan | Angaliant (Novel) |
| 1990 | Anil Joshi | Statue (Essays) |
| 1991 | Labhshanker Thaker | Tolan Aawaz Ghunghat (Poetry) |
| 1992 | Bholabhai Patel | Devoni Ghati (Travelogue) |
| 1993 | Narayan Desai | Agnikondaman Ogelon Gulab (Biography) |
| 1994 | Ramesh Parekh | Vetan Sud Beej (Poetry) |
| 1995 | Varsha M. Adalja | Ansar (Novel) |
| 1996 | Himanshi Shelat | Andhari Galima Safed Tapakan (Short |

| | | |
|---|---|---|
| | | Stories) |
| 1997 | Ashokpuri Goswami | Kuvo (Novel) |
| 1998 | Jayant Kothari | Vank-dekham Vivechano (Criticism) |
| 1999 | Niranjan N. Bhagat | Gujarati Sahiyta- Purvardha Uttarardha (Criticism) |
| 2000 | Vinesh antani | Dhundhabhari Khin (Novel) |
| 2001 | Dhiruben Patel | Agantuk (Novel) |
| 2002 | Dhruv Prabodhrai Bhatt | Tattvamasi (Novel) |
| 2003 | Bindu bhatt | Akhepatar (Novel) |
| 2004 | Amrit Lal Vegad | Saundaryani Nadi Narmada (Travelogue) |

**HINDI**

| **YEAR** | **WRITER** | **BOOK** |
|---|---|---|
| 1955 | Makhanlal Charvedi | Him-Tarangini (Poetry) |
| 1956 | Vasudevasaran Agrawala | Padmavat Sanjivini Vyakhya (Commentary) |
| 1957 | Acharya Narendra Dev | Bauddha Dharama Darshan (Philosophy) |
| 1958 | Rahul Sankrityayan | Madhya Asia ka Itihas (History) |
| 1959 | Ramdhari Sinha 'Dinkar' | Sanskrit Ke Char Adhyaya (A survey of Indian Culture) |
| 1960 | Sumitranandan Pant | Khala aur Bhura Chand (poetry) |
| 1961 | Bhagwaticharan Verma | Bhoole Bhisre Chitra (Novel) |
| 1963 | Amrit Rai | Premchand: Kalam ka Sipahi (Biography) |
| 1964 | 'Agyeya'(S.H. Vatsyayan) | Aangan Ke Par Dvar (Poetry) |
| 1965 | Nagendra | Rasa Sidhanta (Treatise on Poetics) |
| 1966 | Jainendra Kumar | Muktibodh (Novelette) |
| 1967 | Amritlal Nagar | Amrit aur Vish (Novel) |
| 1968 | Harivansh Rai Bachchan | Do Chattanen (Poetry) |
| 1969 | Shrilal Shukla | Rag Darbari (Novel) |
| 1970 | Ram Vilas Sharma | Nirala Ki Sahitya Sadhana (Biography) |
| 1971 | Namwar Singh | Kavitha ken aye Pratiman (Literary criticize) |
| 1972 | Bhawani Prasad Mishra | Buni Huyi Rassi (Poetry) |
| 1973 | Hazari Prasad Dwivedi | Alok Parva (Essays) |
| 1974 | Shiv Mangal Singh 'Suman' | Mati Ki Baraat(Poetry) |
| 1975 | Bhisham Sahani | Tamas (Novel) |
| 1976 | Yashpal | Meri Teri Uski Baat (Poetry) |
| 1977 | Shamsher Bahadur Singh | Chuka Bhi Hun Nahin Main (Poetry) |
| 1978 | Bharat Bhushan Agarwal | Utna Vah Suraj Hai (Poetry) |
| 1979 | Dhoomil | Kal Sunana Mujhe (Poetry) |
| 1980 | *Krishna Sobti* | Zindagibana-Zinda Rukh (Novel) |
| 1981 | Trilochan | Tap Ke Taye Hue Din (Poetry) |
| 1982 | Harishankar Parsai | Viklang shraddha Ka Daur (Satire) |
| 1983 | Sarveshwar Dayal Saxena | Khutiyon Par Tange Log (Poetry) |
| 1984 | Raghuvir Sahai | Log Bhool Gaye Hain (Poetry) |
| 1985 | Nirmal Varma | Kavve Aur Kala Pani (Shor Sories) |
| 1986 | Kedarnath Aggarwal | Apurva (Poetry) |
| 1987 | Shrikant Verma | Magadh (Poetry) |
| 1988 | Naresh Mehta | Aranya (Poems) |
| 1989 | Kedarnath Singh | Akaal mein Saras (Poetry) |
| 1990 | Shiv Prasad Singh | Neel chand (Novel) |
| 1991 | Girija Kumar Mathur | Main Vaqt Ke Hun Samne (Poetry) |

| | | |
|---|---|---|
| 1992 | Giriraj Kishore | Dhai ghar (Novel) |
| 1993 | Vishnu Prabhakar | Ardhanarishwar (Novel) |
| 1994 | Ashok Vajpeyi | Kahin Nahi Wahin (Poetry) |
| 1995 | Kunwar Narain | Koi Doosra Nahin (Poetry) |
| 1996 | Surendra Verma | Mujhe Chand Chahiye (Novel) |
| 1997 | Leeladhar Jagoori | Anubhav ke Akash Mein Chand (Poetry) |
| 1998 | Arun Kamal | Naye Ilake mein (Poetry) |
| 1999 | Vinod Kumar Shukla | Deewar Main Ek Khirkee Rahathi Thi (Novel) |
| 2000 | Mangalesh Dabral | Hum Jo Dekhe Hain (Poetry) |
| 2001 | Alka Saraogi | Kali-Katha-Via bypass (Novel) |
| 2002 | Rajesh Joshi | Do Panktiyon Ke Beech (Poems) |
| 2003 | Kamleshwar | Kitne Pakistan (Novel) |
| 2004 | Viren Dangwals | Dushchakra mein Srashta (poetry) |

**KANNADA**

| **YEAR** | **WRITER** | **BOOK** |
|---|---|---|
| 1955 | 'Kuvempu' (K.V. Puttapa) | Sri Ramayana Darsanam (Epic) |
| 1956 | R.S. Mugali | Kannada Sahitya Charitre (History of Literature) |
| 1958 | Dr. Bendre | Aralu – Maralu (Poetry) |
| 1959 | K.S. Karanth | Yakshagana Bayalata (A treatise on folk-drama) |
| 1960 | 'Vinayaka' (V.K. Gokak) | Dyava-Prithvi (Poetry) |
| 1961 | A.R. Krishna Sastri | Bengali Kadambarikara Bankim Chandra (A critical study) |
| 1962 | Devudu Narasimha Sastri | Mahakshatirya (Novel) |
| 1964 | B. Puttaswamayya | Kranti-Kalyana (Novel) |
| 1965 | S.V. Ranganna | Ranga Binnapa (Philosophical reflections) |
| 1966 | P.T. Narasimhachar | Hamsa Damayanti Mattu Itara Rupakagalu (Musical plays) |
| 1967 | D.V. Gundappa | Srimad Bhagavadgita Tatparya Athava Jivanandharmayoga (Philosophical expositions) |
| 1968 | 'Srinivasa' (Masti Venkatesa Iyengar) | Sannakathegalu (12-13) (Short stories) |
| 1969 | H. Tipperudraswamy | Karnataka Samskriti Sameekshe (Cultural study) |
| 1970 | S.B. Joshi | Karnataka Samskritiya Poorva Peethike (Cultural study) |
| 1971 | Adya Rangacharya | Kalidasa (Literary criticism) |
| 1972 | S.S. Bhoosnurmath | Shoonyasampadaneya Paramarshe (Commentary) |
| 1973 | V. Sitaramiah | Aralu Baralu (Poetry) |
| 1974 | Gopalakrishna Adiga | Vardhamaana (Poetry) |
| 1975 | S.L. Bhyrappa | Daatu (Novel) |
| 1976 | M. Shivaram | Mana Manthana (Psychiatric studies) |
| 1977 | K.S. Narasimhaswamy | Tereda Baagilu (Poetry) |
| 1978 | B.G.L. Swamy | Hasuru Honnu (Travelogue) |

| | | |
|---|---|---|
| 1979 | A.N. Moorthy Rao | Chitragalu Patragalu |
| 1980 | Goruru Ramaswami Iyengar | Americadalli Goruru (Travelogue) |
| 1981 | Chennaveera Kanavi | Jeewa Dhwani (Poetry) |
| 1982 | Chanduranga | Vyshakha (Novel) |
| 1983 | Yashwant Chittal | Katheyaadalu Hudugi (Short stories) |
| 1984 | G.S. Sivarudrappa | Kavyartha Chintana (Literary criticism) |
| 1985 | T.R. Subba Rao | Durgaasthamaana (Novel) |
| 1986 | Vyasaraya Ballal | Bandaaya (Novel) |
| 1987 | K.P. Poornachandra Tejaswi | Chidambara Rahasya (Novel) |
| 1988 | Shankar Mokashi Punekar | Avadheshwari (Novel) |
| 1989 | H.M. Nayak | Samprati (Belles Lettres) |
| 1990 | Devanur Mahadeva | Kusuma Bale (Novel) |
| 1991 | Chandrasekhar Kambar | Sirisampige (Play) |
| 1992 | S.R. Ekkundi | Bakulada Hoovugalu (Poetry) |
| 1993 | P. Lankesh | Kallu Karaguva Samaya (Short stories) |
| 1994 | Girish R. Karnad | Tale Danda (Play) |
| 1995 | Kirtinath Kurtkoti | Uriya Nalage (Criticism) |
| 1996 | G.S. Amur | Bhuvanada Bhagya (Literary Criticism) |
| 1997 | M. Chidananda Murthy | Hosatu Hosatu (Criticism) |
| 1998 | B.C. Ramachandra Sharma | Sapthapadi (Poetry) |
| 1999 | D.R. Nagaraj | Sahitya Kathana (Essays) |
| 2000 | Shantinath Kuberappa Desai | Om Namo (Novel) |
| 2001 | L.S. Seshagiri Rao | English Sahitya Charitre (Literary history) |
| 2002 | Sujana (S. Narayana Shetty) | Yugasandhya (Epic) |
| 2003 | K.V. subbanna | Kaviraja Marga Mattu Kannada, Jagattu (Essays) |
| 2004 | Geeta Nagbhushan | Baduku (Novel) |

**KASHMIR**

| YEAR | WRITER | BOOK |
|---|---|---|
| 1956 | Zindal Kaul 'Masterji' | Sumran (Poetry) |
| 1958 | Akhtar Mohiuddin | Sat Sangar (Short stories) |
| 1961 | A. Rahman Rahi | Nauroz-i-Prawah (Poetry) |
| 1967 | Amin Kamil | Lawah Te Prawah (Poetry) |
| 1969 | Abdul Khaliq Tak Zainageri | Ka 'Shri Zab': Ny Hund Alleqavaad Phera (Linguistic study) |
| 1970 | Mohiuddin Hajini | Maqallat (Essays) |
| 1972 | Ali Mohammad Lone | Suyya (Play) |
| 1975 | Ghulam Nabi Khayal | Gaashir Munar (Essays) |
| 1976 | Pushkar Bhan | Machaama (Plays) |
| 1978 | G.R. Santosh | Be Soakh Rooh (Poetry) |
| 1979 | Marghood Banihali | Partavistan (Poetry) |
| 1981 | Moti Lal Saqi | Mansar (Poetry) |
| 1982 | Motilal Kemmu | Natak Truche (Drama) |
| 1984 | Mohd. Zaman Azudah | Essay Essays) |
| 1985 | Mirza G.H. Beg Arif | Loli Vetsar (Poetry) |
| 1986 | Dina Nath Nadim | Shihil Kul (Poetry) |
| 1987 | Mir Ghulam Rasool Nazki | Awaz-i-Dost (Poetry) |
| 1988 | Ghulam Nazi Gauhar | Pun-Te-Pap (Novel) |

| | | |
|---|---|---|
| 1989 | Pran Kishore | Sheen Te Watpod (Novel) |
| 1990 | Fazil Kashmiri | Kashur Sarmaya (Poetry) |
| 1991 | Ghulam Nabi Tak Naazir | Achhre Tsange (Poetry) |
| 1992 | Shafi Shaida | Amaar (Poetry) |
| 1993 | Syed Rasool Pompur | Kenh Hatu Kenh (Essay) |
| 1994 | Sajood Sailani | Kaeji Raath (play) |
| 1995 | M. Farooq Nazki | Naar Hatun Kazal Wanas (Poetry) |
| 1997 | Fafiq Raaz | Nai Che Nallan (Poetry) |
| 1998 | Mohammad Yousuf Taing | Mahjoor Shinasi (Criticism) |
| 1999 | Rashid Nazki | Vahrat (Poetry) |
| 2000 | Harikrishna Kaul | Yath Raaz Danay (Short stories) |
| 2001 | Mohiud-Din-Gowhar | Rikhah (Poetry) |
| 2002 | Naji Munawar | Pursaan (Criticism) |
| 2003 | (Late) Som Nath Zutshi | Yell Phol Gaash (Short stories) |
| 2004 | Ghulam Nabi Firaq | Sada Te Samandar (Poetry) |

**KONKANI**

| YEAR | WRITER | BOOK |
|---|---|---|
| 1977 | Ravindra Kelekar | Himalayant (Travelogue) |
| 1978 | D.K. Sukhthankar | Manni Punav (Humorous essays) |
| 1979 | R.V. Pandit | Dorya Gazota (Poetry) |
| 1980 | Manohar Sardessai | Pissolim (Poetry) |
| 1981 | B.B. Borkar (Bakibab) | Sasaya (Poetry) |
| 1982 | Laxmanrao Sardessai | Khabari (Essays) |
| 1983 | Damodar Mauzo | Karmelin (Novel) |
| 1984 | Pundalik Narayan Naik | Chowrang (One-act play) |
| 1985 | J.B. Moraes | Bhitorlem Tufan (Poetry) |
| 1986 | Prakash Damodar Padgaonkar | Hanv Monis Asvat-Thamo (Poetry) |
| 1987 | Arvind N. Mambro | Panaji Atam Mhatari Zalea (Short stories) |
| 1988 | Chandrakant Keni | Vhonkolpavnni (Short stories) |
| 1989 | C.F.D' Costa | Sonshyache Kan (Poetry) |
| 1990 | Ramesh B. Veluskar | Savul gori (Poetry) |
| 1991 | Meena Kakodkar | Sapan Fulam (Short stories) |
| 1992 | Nagesh Karmali | Vanshakulachen Denen (Poetry) |
| 1993 | Mahabaleshwar Sail | Tarangan (Short stories) |
| 1994 | Gokuldas Prabhu | Antarayami (Short stories) |
| 1995 | Dilip Borkar | Gomanchal Te Himachal (Travelogue) |
| 1996 | Sankar Ramani | Nilem Nilem Braham (Poetry) |
| 1997 | Sheela Kolambkar | Bhuim Chafim (Pen-portraits) |
| 1998 | John Baptist Sequeira | Ashim Asim Lharan (Poetry) |
| 1999 | Saratchandra Shenoi | Antarnad (Poetry) |
| 2000 | Pandurang Rajaram Shenay Bangui | Champhel'li Sanj (Poetry) |
| 2001 | Madhav Borcar | Yaman (Poetry) |
| 2002 | Hema Naik | Bhogadandd (Novel) |
| 2003 | (Late) Shashank Sitaram | Parigh (Short stories) |
| 2004 | Jayanti Nayak | Athang (Short stories) |

## MAITHILI

| YEAR | WRITER | BOOK |
|---|---|---|
| 1966 | Yashodhar Jha | Mithila-Baibhav (Philosophical treatise) |
| 1968 | 'Yatri' (Vaidyanath Mishra) | Patrahin Nagna Gachh (Poetry) |
| 1969 | Upendranath Jha | Du Patra (Novel) |
| 1970 | Kashikant Mishra 'Madhup' | Radha Viraha (Epic Poetry) |
| 1971 | Surendra Jha 'Suman' | Payasvini (Poetry) |
| 1973 | Braj Kishore Verma 'Manipadma' | Naika Banijara (Novel) |
| 1975 | Girindramohan Mishra | Kichhu Dekhal Kichhu Sunal (Reminiscences) |
| 1976 | Vaidyanath Mallik 'Vidhu' | Sitayana (Epic) |
| 1977 | Rajeshwar Jha | Avahatta: Udbhava O Vikas (Literary criticism) |
| 1978 | Upendra Thakur 'Mohan' | Baji Uthal Murali (Poetry) |
| 1979 | Tantranath Jha | Krishna-charit (Poetry) |
| 1980 | Sudhanshu Shekhar Chaudhary | Ee Bataha Sansar (Novel) |
| 1981 | Markandeya Pravasi | Agastyayaini (Epic) |
| 1982 | Lily Ray | Marichika (Novel) |
| 1983 | Chandranath Mishra 'Amar' | Maithili Patrakaritaka Itihas (Treatise) |
| 1984 | Arsi Prasad Singh | Suryamukhi (Poetry) |
| 1985 | Hari Mohan Jha | Jeevan Yatra (Autobiography) |
| 1986 | Subhadra Jha | Natik Patrak Uttar (Belles-lettres) |
| 1987 | Umanath Jha | Atita (Short stories) |
| 1988 | Mayanand Mishra | Mantraputra (Novel) |
| 1989 | Kanchinath Jha 'Kiran' | Parasar (Epic) |
| 1990 | Prabhas Kumar Choudhuri | Prabhasak Katha (Short stories) |
| 1991 | Ramdeo Jha | Pasijhaita Pathar (Play) |
| 1992 | Bhimanath Jha | Vividha (Essays) |
| 1993 | Govinda Jha | Samak Pauti (Short stories) |
| 1994 | Gangesh Gunjan | Uchitavakta (Short stories) |
| 1995 | Jayamanta Mishra | Kavita Kusumanjali (Poetry) |
| 1996 | Raj Mohan Jha | Aai Kaalhi Parsoo (Short stories) |
| 1997 | Keerti Narayan Mishra | Dhwast Hoet Shanti Stoop (Poetry) |
| 1998 | Jeeva Kant | Takait Achhi Chirai (Poetry) |
| 1999 | Saketanand (S.N. Singh) | Gananayak (Short stories) |
| 2000 | Ramanand Renu | Katek Raas Baat (Poetry) |
| 2001 | Babuajee Jha 'Ajnat' | Pratijna Pandav (Epic) |
| 2002 | Somdev | Sahasmukhi Chowk Par (Poems) |
| 2003 | Niraja Renu (Khamakya A Devi) | Ritambhara (Short stories) |
| 2004 | Chandrabhanu Singh | Shakuntala (Epic) |

## MALAYALAM

| YEAR | WRITER | BOOK |
|---|---|---|
| 1955 | R. Narayan Panikkar | Bhasha Sahitya Charitram (History of Literature) |
| 1956 | I.C.Chako | Paniniya Pradyotam (Commentary) |
| 1957 | Thakazhi Shivashankara Pillai | Chemmeen (Novel) |
| 1958 | K.P.Keshava Menon | Kazhinja Kaalam (Autobiography) |
| 1960 | 'Uroob'(P.C.KuttiKrishnan) | Sundaraikalum Sundaranmarum (Novel) |

| | | |
|---|---|---|
| 1963 | G. ShankarKurup | Viswadarsanam (Poetry) |
| 1964 | P.Keshav dev | Ayalkkar (Novel) |
| 1965 | N. Balamani Amma | Muthassi (Poetry) |
| 1966 | K.M.Kuttikrishna Marar | Kala Jeevitham Thanne (Essays) |
| 1967 | P.Kunhiramam Nair | Thamarathoni (Poetry) |
| 1969 | Edasseri Govindan Nair | Kavile Pattu (Poetry) |
| 1970 | M.T.Vasudevan Nair | Kaalam (Novel) |
| 1971 | Vyloppillil Shreedhara Menon | Vida (Poetry) |
| 1972 | S.K.Pottekkatt | Oru Desathinte Katha (Novel) |
| 1973 | Akkitham Achyutan Nambudiri | Balidarsanam (Poetry) |
| 1974 | Vennikkulam Gopala Kurup | Kamasurabhi (Poetry) |
| 1975 | O.N.V.Kurup | Aksharam (Poetry) |
| 1976 | C.Govinda Pisharoti ‘Cherukat’ | Jeevithappatha (Autobiography) |
| 1977 | Lalithambika Anantharajanam | Agnisakshi (Novel) |
| 1978 | Sugatha Kumari | Ratrimazha (Poetry) |
| 1979 | N.V.Krishna Warrior | Vallatholinte Kavyasilpam (Literary criticism) |
| 1980 | Punathil Kunjabdulla | Smaraka Silakal (Novel) |
| 1981 | Vilasini (M.K. Menon) | Avakasikal, Vol. I-IV (Novel) |
| 1982 | V.K.N. (Thiruvilvamala) | Payyan Kathakal (Short stories) |
| 1983 | S. Guptan Nair | Thiranjedutha Prabandhangal (essays) |
| 1984 | K. Ayyappa Paniker | Ayyappa Panikkarud Kritikal (Poetry) |
| 1985 | Sukumar Azhicode | Tatvamasi (Critical study) |
| 1986 | M. Leevathy | Kavithadhwani (Literary criticism) |
| 1987 | N. Krishna Pillai | Prathipathram Bhashanabhedam (Literary criticism) |
| 1988 | C. Radhakrishnan | Spandamapinikale Nandi (Novel) |
| 1989 | Olappamanna Sunrahmanian Nambudiripad | Nizhalana (Poetry) |
| 1990 | O.V. Vijayan | Gurusagaram (Novel) |
| 1991 | M.P. Sankunni Nair | Chhatravum Chamaravum (Criticism) |
| 1992 | M. Mukundan | Daivathinte Vikruthikal (Novel) |
| 1993 | N.P. Mohammed | Daivathinte Kawnu (Novel) |
| 1994 | Vishnu Narayan Namboodiri | Ujjayiniyile Raappa Kalukal (Poetry) |
| 1995 | Thikkodiyan (P.K. Nair) | Arangu Kanatha Natan (Autobiography) |
| 1996 | T. Padmanabhan | Gowri (Short stories) |
| 1997 | Anand (P. Satchidanandan) | Govardhante Yatrakal (Novel) |
| 1998 | Kovilan (V.V. Ayyappan) | Thattakam (Novel) |
| 1999 | C.V. Sreeraman | Sreeramante Kathakal (Short Stories) |
| 2000 | R. Ramachandran | R. Ramachandrante Kavithakal(Poetry) |
| 2001 | Attoor Ravi Varma | Attoor Ravi Varmayute Kavithakal (Poetry) |
| 2002 | K.G. Sankara Pillai | K.G. Sankara Pillayude Kavithakal (Poems) |
| 2003 | Sara Joseph | Alahayude Penmakkal (Novel) |
| 2004 | Paul Zacharia | Zachariyayude Kathakal (Short Stories) |

## MANIPUR

| YEAR | WRITER | BOOK |
|---|---|---|
| 1973 | Pacha Meitai | Imphal Amasung Magi Nungshiki Phibam Ishing (Novel) |
| 1974 | N. Kunjamohan Singh | Ilisa Amagi Mahao (Short stories) |
| 1976 | L. Samarendra Singh | Mamang Leikai Thambal Shatley (Poetry) |
| 1977 | A. Minaketan Singh | Aseibagi Nitaipod (Poetry) |
| 1978 | G.C. Tongbra | Ngabongkhao (Drama) |
| 1979 | M.K. Binodini Devi | Boro Saheb Ongbi Sanatombi (Novel) |
| 1981 | E. Rajanikanta Singh | Kalenthagi Leipaklei (Short stories) |
| 1982 | E. Dinamani Singh | Pistal Ama Kumdallei Ama (Short stories) |
| 1983 | N. Ibobi Singh | Karnagi Mama Amasung Karnagi Aroiba (Drama) |
| 1984 | Lamabam Viramani Singh | Chekla Paikhrabada (Short stories) |
| 1985 | H. Guno Singh | Vir Tikendrajit Road (Novel) |
| 1986 | Khum Lamabam Viramani Singh | Mangi Isei (Short stories) |
| 1987 | E. Nilakanta Singh | Tirtha Yatra (Poetry) |
| 1988 | E. Sonamani Singh | Mamangthong Lollabadi (Short stories) |
| 1989 | Nilabir Sharma Shastri | Tatkhrabha Punshi Leipul (Short stories) |
| 1990 | Nanglohombam Biren Singh | Mapal Naidabasida Ei (Poetry) |
| 1991 | Yumlembam Ibomcha Singh | Numitti Assum Thengjillakali (Short stories) |
| 1992 | A. Chitreshwar Sharma | Tharoshangri (Novel) |
| 1993 | Arambam Biran Singh | Punshigi Earudyan (Novel) |
| 1994 | Raj Kumar Mani Singh | Mayai Karaba Shamu (Short stories) |
| 1995 | Arambam Somorendra Singh | Leipkalei (Play) |
| 1996 | R.K. Madhubir | Praloigi Meiriraktagi (Poetry) |
| 1997 | Thongjam Ibopishak Singh | Praloigi Meiriraktagi (Poetry) |
| 1998 | Keisham Priyokumar | Nongdi Tarak-Khidare (Short stories) |
| 1999 | Sagolsem Lanchenba Meetei | Hi Nangbu Hondeda (Poetry) |
| 2000 | Laieonjam Premchand Singh | Eemagi Phanek Machet (Short stories) |
| 2001 | Ningombam Sunita | Khongji Makhol (Short stories) |
| 2002 | Rajkumar Bhubonsana | Mei Mamgera Budhi Mamgera (Poems) |
| 2003 | Sodhir Naoroibam | Leiyee Khara Punsi Khara (Short stories) |
| 2004 | Naorem Birendrajit Singh | Lanthengnariba Lanmee (Poetry) |

## MARATHI

| YEAR | WRITER | BOOK |
|---|---|---|
| 1955 | Tarkateertha Laxman Shastri Joshi | Vaidik Samskriticha Vikas (Cultural History) |
| 1956 | B.S. Mardhekar | Saundarya ani Sahitya (A study of aesthetics) |
| 1957 | Chintaman Rao Kolhatkar | Bahurupee (Autobiography) |
| 1959 | G.T. Deshpande | Bharatiya Sahityasastra (A treatise on poetics) |
| 1960 | V.S. Khandekar | Yayati (Novel) |
| 1961 | D.N. Gokhale | Dr. Ketkar (**B**iography) |
| 1962 | P.Y. Deshpande | Anamikachi Chintanika (Philosophical reflections) |

| | | |
|---|---|---|
| 1963 | Na. Pendse | Ratha-Chakra (Novel) |
| 1964 | Ranjit Desai | Swami (Novel) |
| 1965 | P.L. Deshpande | Vyakti ani Valli (Sketches) |
| 1966 | T.S. Shejwalkar | Sri Shiv Chhatrapati (Historical research) |
| 1967 | N.G. Kalekar | Bhasha: Itihas ani Bhoogol (Linguistic study) |
| 1968 | Iravati Karve | Yugant (Interpretation of the Mahabharata) |
| 1969 | S.N. Banhatti | Natyacharya Deval (Biography) |
| 1970 | N.R. Phatak | Adarsha Bharat Sevaka (Biography) |
| 1971 | Durga Bhagwat | Pais (Essays) |
| 1972 | Godavari Parulekar | Jevha Manus Jaga Hoto (Autobiography) |
| 1973 | G.A. Kulkarni | Kajalmaya (Short stories) |
| 1974 | V.V. Shirwadkar | Natasamrat (Drama) |
| 1975 | R.B. Patankar | Soundarya Mimansa (Aesthetics) |
| 1976 | G.N. Dandekar | Smaran Gatha (Autobiographical Novel) |
| 1977 | A.R. Despande 'Anil' | Dashpadi (Poetry) |
| 1978 | C.T. Khanolkar (Arati Prabhu) | Nakshtranche Dene (Poetry) |
| 1979 | Saratchandra Muktibodhi | Srishti, Saundarya ani Sahityamulya (Literary criticism) |
| 1980 | Mangesh Padgoankar | Salam (poetry) |
| 1981 | Laxman Mane | Upara (Autobiography) |
| 1982 | Prabhakar Padhya | Saundaryanubhav (Literary criticism) |
| 1983 | Vyankatesh Madgulkar | Sattantar (Novel) |
| 1984 | Indira Sant | Garbharesheem (poetry) |
| 1985 | Vishram Bedekar | Ek Zad Ani Don Pakshi (Autobiography) |
| 1986 | N.G. Deshpande | Khoon Gathee (poetry) |
| 1987 | R.C. Dhere | Shri Vithal: Ek Mahasamanvaya (Literary criticism) |
| 1988 | Laxman Gaikwad | Uchalya (Autobiography) |
| 1989 | Prabhakar Waman Urdhwareshe | Harvlele Diwas (Autobiography) |
| 1990 | Anand Yadav | Zombi (Autobiographical Novel) |
| 1991 | Bhalchandra Nemade | Teeka Svayamvara (Novel) |
| 1992 | Vishwas Patil | Zhada Jhadti (Novel) |
| 1993 | Vijaya Rajadhyaksha | Mardhekaranchi Kavita: Swarup Ani Sandarbha (Literary criticism) |
| 1994 | Dilip Chitra | Ekun Kavita – I (poetry) |
| 1995 | Namdeo Kamble | Raghavavel (Novel) |
| 1996 | Gangadhar Gadgil | Eka Mungiche Mahabharat (Autobiography) |
| 1997 | Madhukar Vasudev Dhond | Jnaneshwaritil Laukik Srishti |
| 1998 | Sadanand Shridhar More | Tukaram Darshan (Criticism) |
| 1999 | Ranganath Pathare | Tamrapat (Novel) |
| 2000 | Namdeo Dhondo Mahanor | Panzad (Poetry) |
| 2001 | Rajan Gavas | Tanakat (Novel) |
| 2002 | Mahesh Elkunchwar | Yugant (Play) |
| 2003 | T.V. Saradeshmukhi | Dangora: Eka Nagaricha (Novel) |
| 2004 | Sadanand Namdeorao Deshmukh | Baromas (Novel) |

## NEPALI

| YEAR | WRITER | BOOK |
|---|---|---|
| 1977 | Indra Bahadur Rai | Nepali Upanyas Ka Adharharu (Literary criticism) |
| 1978 | Shiva Kumar Rai | Khaharey (Short stories) |
| 1979 | Guman Singh Chamling | Maulo (Essays) |
| 1980 | Okima Gwyn | Sunakhari (Novel) |
| 1981 | Asit Rai | Naya Kshitij Ko Khoj (Novel) |
| 1982 | M.M. Gurung | Binsiyako Sanskriti (Essays) |
| 1983 | Indra Sundas | Niyati (Novel) |
| 1984 | Ramchandra Giri | Samaj Darpan (Epic) |
| 1985 | Matsyendra Pradhan | Nilkanth (Novel) |
| 1986 | Sharad Chhetri | Chakrabyuha (Short stories) |
| 1987 | Lil Bahadur Chetri | Brahmaputraka Chheu-Chhau (Novel) |
| 1988 | Pushpalal Upadhyaya | Usha Manjari (Poetry) |
| 1989 | Tulsi Bahadur Chhetri | Karna-Kunti (Epic) |
| 1990 | Tulsiram Sharma ‘Kashyap’ | Aama (Poetry) |
| 1991 | Girmee Sherpa | Hypocret Champ-Gurans Ra Anya Kavita (Poetry) |
| 1992 | R.P. Lama | Indra Dhanush (Essays) |
| 1993 | Sanu lama | Mrigatrishna (Short stories) |
| 1994 | Jiwan Namdung | Paryavekshan (Essays) |
| 1995 | Nagendramani Pradhan | Dr. Parasmani Ko Jiwan Yatra (Biography) |
| 1996 | Mohan Thakuri | Nihsabda (Poetry) |
| 1997 | Mani Prasad Rai | Veer Jatiko Amar Kahani (Biographical essays) |
| 1998 | Man Prasad Subba | Adim Busty (Poetry) |
| 1999 | Bikram Bir Thapa | Bishaun Shatabdi Ki Monalisa (Short stories) |
| 2000 | Ramlal Adhikari | Nisansmaran (Essays) |
| 2001 | Lakhi Devi Sundas | Ashat Anubhuti (Short stories) |
| 2002 | Prem Pradhan | Udasin Rukhharu (Novel) |
| 2003 | Bindya Subba | Athah (Novel) |
| 2004 | Jas Yonjan ‘Pyasi’ | Shaanti Sandeha (Poetry) |

## ORIYA

| YEAR | WRITER | BOOK |
|---|---|---|
| 1955 | Gopinath Mohanty | Amrutara Santan (Novel) |
| 1958 | Kanhucharan Mohanty | Ka (Novel) |
| 1961 | Godavaris Mishra | Ardhasatabdir Odisa O Tanhire Mo Sthan (Autobiography) |
| 1963 | Satchidananda Raut Roy | Kabita-1962 (Poetry) |
| 1964 | Nilkanth Das | Atmajibani (Autobiography) |
| 1965 | Baikunthanath Patnaik | Uttarayana (Poetry) |
| 1966 | *Godavarish Mahapatra | Banka O Sidha (Poetry) |
| 1967 | Suryanarayan Das | Odia Sahityara Itihas (History of Literature) |
| 1969 | Surendra Mohanty | Nila Saila (Novel) |
| 1970 | Binod Chandra Nayak | Sarisrupa (Poetry) |

| | | |
|---|---|---|
| 1971 | Manoranjan Das | Aranya Fasal (Play) |
| 1972 | Manoj Das | Manojdasanak Katha O Kahini (Short stories) |
| 1973 | G.P. Mohanty | Samudra Snana (Poetry) |
| 1974 | Sitakant Mahapatra | Sabdar Akash (Poetry) |
| 1975 | Radha Mohan Gadanayak | Surya O Andhakar (Poetry) |
| 1976 | Kishori Charan Das | Thakura Ghara (Short stories) |
| 1977 | Kali-Charan Patnaik | Kumbhara Chaka (Autobiography) |
| 1978 | Ramakanta Rath | Saptama Ritu (Poetry) |
| 1979 | Kunjabihari Das | Mo Mahani (Autobiography) |
| 1980 | Ananta Patnaik | Abantar (Poetry) |
| 1981 | Akhilmohan Pattanaik | O Andhagali (Short stories) |
| 1982 | Gopal Chhotrai | Hasyarasar Natak (One-act plays) |
| 1983 | Harkrushna Mehtab | Gan Majlis (Vol. III) (Essays) |
| 1984 | Mohapatra Nilamani Sahoo | Abhisapta Gandharba (Short stories) |
| 1985 | Rajendra K. Panda | Saila Kalpa (Poetry) |
| 1986 | Soubhagyakumar Misra | Dwa Suparna (Poetry) |
| 1987 | Nityananda Mahapatra | Gharadiha (Novel) |
| 1988 | Sourindra Barik | Akash Pari Nibida (Poetry) |
| 1989 | Bhanuji Rao | Nai Aarapari (Poetry) |
| 1990 | Binapani Mohanty | Pata Dei (Short stories) |
| 1991 | Jagannath Prasad Das | Ahnika (Poetry) |
| 1992 | Late Rabi Pattnayak | Bichitra Barna (Short stories) |
| 1993 | Santanu Kumar Acharya | Chalanti Thakura (Short stories) |
| 1994 | Guru Charan Pattanaik | Jagata Darshanare Jagannath |
| 1995 | Jatindra Mohan Mohanty | Suryasnata (Criticism) |
| 1996 | Sarat Kumar Mohanty | Gandhi Manisha (Biography) |
| 1997 | Pratibha Satpathy | Tanmaya Dhuli (Poetry) |
| 1998 | Pratibha Ray | Ullanghan (Short stories) |
| 1999 | Haraprasad Das | Garbhagriha (Poetry) |
| 2000 | Chitta Ranjan Das | Biswaku Gabakhya (Criticism) |
| 2001 | Chandrasekhar Rath | Sabutharu Dirgharati (Short stories) |
| 2002 | Satyanarayan Rajaguru | Mo Jeevana Sangrama (Autobiography) |
| 2003 | Govind Chandra Udgata | Kavyasilpi Gangadhara (Criticism) |
| 2004 | Prafulla Kumar Mohanty | Bharatiya Sanskriti O Bhagabadgita (Literary Criticism) |

**PUNJABI**

| YEAR | WRITER | BOOK |
|---|---|---|
| 1955 | Bhai Vir Singh | Mere Sainya Jio (Poetry) |
| 1956 | Amrita Pritam | Sunehure (Poetry) |
| 1959 | Mohan Singh | Wadda Vela (Poetry) |
| 1961 | Nanak Singh | Ik Miyan Do Talwaran (Novel) |
| 1962 | Balwant Gargi | Rangmanch (History and Development of Indian Theatre) |
| 1964 | Prabhijot Kaur | Pabbi (Poetry) |
| 1965 | Kartar Singh Duggad | Ik Chhit Chanan Di (Short stories) |
| 1967 | Shiv Kumar | Loona (Vers-play) |

| | | |
|---|---|---|
| 1968 | Kulwant Singh Virk | Naven Lok (Short stories) |
| 1969 | Harbhajan Singh | Na Dhuppe Na Chhanve (Poetry) |
| 1971 | Dalip Kaur Tiwana | Eho Hamara Jiwana (Novel) |
| 1972 | Sant Singh Sekhon | Mittar Pyara (Play) |
| 1973 | Harcharan Singh | Kal, Aj Te Balak (Drama) |
| 1974 | Sohan Singh Seetal | Jug Badal Gaya (Novel) |
| 1975 | Gurdial Singh | Adh Chanani Raat (Novel) |
| 1976 | Narenderpal Singh | Ba Mulahaza Hoshiar (Novel) |
| 1977 | Sohan Singh Mishra | Kach De Vastar (Poetry) |
| 1978 | Gurmukh Singh Musafir | Urvar Par (Short stories) |
| 1979 | Jaswant Singh Leki | Karuna Di Chho Ton Magron (Poetry) |
| 1980 | Sukhpal Vir Singh 'Hasrat' | Suraj Te Kehkashan |
| 1981 | V.N. Tiwari | Footpath Ton Garaj Tak (Poetry) |
| 1982 | Gulzar Singh Sandhu | Amar Katha (Short stories) |
| 1983 | Pritam Singh Safeer | Anik Bisthar (Poetry) |
| 1984 | Kapur Singh Ghuman | Pagal Lok (Drama) |
| 1985 | Ajit Kour | Khana Badosh (Autobiography) |
| 1986 | S. Sujan Singh | Shahar Te Gran (Short stories) |
| 1987 | Ram Sarup Anakhi | Kothe Kharak Singh (Novel) |
| 1988 | S.S. Wanjara Bedi | Galiey Chikar Dur Ghar (Autobiography) |
| 1989 | Tara Singh Kamil | Kahikashan (Poetry) |
| 1990 | Manjit Tiwana | Uninda Wartman (Poetry) |
| 1991 | Harinder Singh Mehboob | Jhanam Di Rat (Poetry) |
| 1992 | Prem Prakash | Kujh Ankeha Vi (Short stories) |
| 1993 | Surjit Patar | Haneray Vich Sulgadi Varnmala (Poetry) |
| 1994 | Mohinder Singh Sarna | Nawen Yug De Waris (Short stories) |
| 1995 | Jagtar | Jugnoo Deeva Te Darya (Poetry) |
| 1996 | Santosh Singh Dhir | Pakhi (Short stories) |
| 1997 | Jaswant Singh Kanwal | Taushali Di Hanso (Novel) |
| 1998 | Mohan Bhandari | Moon Di Akh (Short stories) |
| 1999 | Niranjan Singh Tasneem | Gawache Arth |
| 2000 | Waryam Singh Sandhu | Chauthi Koot (Short stories) |
| 2001 | Dev | Shabdant (Poetry) |
| 2002 | Harbhajan Singh Halwarvi | Pulaan Ton Paar (Poems) |
| 2003 | Charan Dass Sidhu | Bhagat Singh Shahid: Natak Tikri (Play) |
| 2004 | Sitinder Singh Noor | Kavita Di Bhumika (Literary Criticism) |

## RAJASTHANI

| YEAR | WRITER | BOOK |
|---|---|---|
| 1976 | Kanhaiyalal Sethia | Leeltans (Poetry) |
| 1977 | Satya Prakash Joshi | Bol Bharamli (Poetry) |
| 1978 | Anna Ram 'Sudama' | Mevai Ra Runkh (Novel) |
| 1979 | Chandra Prakash Dewal | Paagi (Poetry) |
| 1980 | Rameshwar Dayal Shrimali | Mharo Gaon (Poetry) |
| 1981 | Narayan Singh Bhati | Barsan Ra Degoda Dungar Langhiyan (Poetry) |
| 1982 | Moolchand 'Pranesh' | Chasmadith Gawah (Short stories) |

| | | |
|---|---|---|
| 1983 | Mohan Alok | Ga-Geet (Poetry) |
| 1984 | Sumer Singh Sekhawat | Maru-Mangal (Poetry) |
| 1985 | Sanwar Daiya | Ek Duniya Mhari (Short stories) |
| 1986 | Bhagwati Lal Vyas | Anahad Naad (Poetry) |
| 1987 | Nain Mal Jain | Saglonri Peeda Swatmegh (Poetry) |
| 1988 | Bhagwati Lal Vyas | Anahad Naad (Poetry) |
| 1989 | Yadavendra Sharma `Chandra' | Jamaro (Short stories) |
| 1990 | Rewatdan Charan `Kalpit' | Uchhalo (Poetry) |
| 1991 | Premji Prem | Mhari Kavitavan (Poetry) |
| 1992 | Arjun Deo Charan | Dharam Judh (Plays) |
| 1993 | Nrisingh Rajpurohit | Adhura Supna (Short stories) |
| 1994 | Karnidan Barhath | Mati Ri Mahak (Short stories) |
| 1995 | Kishore Kalpanakant | Kookh Padyai Ree Peed (Poetry) |
| 1996 | Nem Narayan Joshi | Olun Ri Akhiyatan (Memoirs) |
| 1997 | Malchand Tiwari | Utaryo Hai Abho (Poetry) |
| 1998 | Shanti Baradwaj 'Rakesh' | Ud Ja Re Sua (Novel) |
| 1999 | Vasu Acharya | Seer Ro Ghar (Poetry) |
| 2000 | Jaya Prakash Pandya 'Jyotipunj' | Kankoo Kabandh (Play) |
| 2001 | Abdul Vaheed 'Kamal' | Gharano (Novel) |
| 2002 | Bharat Ola | Jiv Ri Jaat (Short Stories) |
| 2003 | Santosh Mayamohan | Simaran (Poetry) |
| 2004 | Nand Bhardwaj | Samhi Khultou Marag (Novel) |

**SANSKRIT**

| YEAR | WRITER | BOOK |
|---|---|---|
| 1956 | Mm. P.V. Kane | History of Dharma Sastra, Vol. IV (Research) |
| 1961 | Giridhar Sharma Chaturvedi | Vaidik Vijnan aur Bhartiya Sanskriti (A Study in Hindi) (Research) |
| 1963 | B.N. Krishnamurti Sharma | A History of Dvait School of Vedanta and its Literature (Research) |
| 1964 | Mm. Gopinath Kaviraj | Tantrik Vangmaya Men Shaktadrishti (Treatise in Hindi) (Research) |
| 1966 | V. Raghavan | Bhoja's Sringara Prakasa (Aesthetics) |
| 1967 | Ramaroop Pathak | Chitrakavya Kautukam (Poetry) |
| 1968 | Satyavrat Shastri | Srigurugovindasimhacaritam (Poetry) |
| 1970 | V. Subramya Sastri | Shabdatarangini (Treatise on verbal cognition) |
| 1973 | M.S. Aney | Sritilakayasornavah (Epic) |
| 1974 | S.B. Varnekar | Shrishivarajyodayam (Epic Poem) |
| 1977 | Shanti Bhikshu Shastri | Buddhavijayakavyam (Poetry) |
| 1979 | K.N. Ezhuthachan | Keralodayah (Epic) |
| 1980 | P.C. Devassia | Krishtubhagavatam (Epic) |
| 1981 | Jagannath Pathak | Kapishayani (Poetry) |
| 1982 | P.K. Narayana Pillai | Visvabhanu (Epic) |
| 1983 | Pandharinathacharya Galgali | Shri Sambuligeswar Vijaya Campu (Biography) |
| 1984 | Shrinath S. Hasurkar | Sindhu-Kanya (Historical novel) |
| 1985 | Vasant Trimbak Shevde | Vindhyavasini Vijaya Mahakavyam (Epic) |
| 1986 | Kalika Prasad Shukla | Sri Radhacarita Mahakavyam (Epic) |
| 1987 | Biswanarayan Shastri | Avinasi (novel) |

| | | |
|---|---|---|
| 1988 | Rajendra Mishra | Ikshugandha (Short stories) |
| 1989 | Ram Karan Sharma | Sandhya (Poetry) |
| 1990 | Ogeti Parikshit Sharma | Srimat-Pratap Ramayanam Mahakavyam (Poetry) |
| 1991 | Rewa Prasada Dwivedi | Svatantraya Sambhavam (Poetry) |
| 1992 | Hari Narayan Dikshit | Bhishma Caritam (Epic) |
| 1993 | Jaggu Alwar Iyengar | Jayantika (Novel) |
| 1994 | Radhavallabh Tripathi | Sandhanam (Poetry) |
| 1995 | Rasik Vihari Joshi | Sri Radha Panchashati |
| 1996 | Keshab Chandra Dash | Isha (Poetry) |
| 1997 | Shyam Dev Parashar | Triveni(Poetry) |
| 1998 | Bachchoolal Awasthi | Pratanini (Poetry) |
| 1999 | Sriniwas Rath | Tadeva Gaganam Saivadhara (Poetry) |
| 2000 | S. Srinivas Sarma | Jagadguru Sri Chandrasekharendra Saraswati Vijayam (Poetry) |
| 2001 | P. Sri Ramachandrudu | Ko Vai Rasah (Essays) |
| 2002 | Kashinath Mishra | Harsacarita-Manjari (Poetry) |
| 2003 | Bhaskaracharya Tripathi | Nirjharini (Poetry) |
| 2004 | Devarshi Kalanath Shastry | Akhyana Vallari (short stories) |

**SINDHI**

| YEAR | WRITER | BOOK |
|---|---|---|
| 1959 | Tirth Basant | Kanwar (Biography) |
| 1964 | Ram Panjwani | Anokha Azmooda (Reminiscences) |
| 1966 | Lekhraj Kishinchand ‘Aziz | Surahi (Poetry) |
| 1968 | Kalyan B. Advani | Shah Jo Rasalo (Mujamil) (Evaluation) |
| 1969 | M.U. Malkani | Sindhi Nasr Ji Tarikh (History of Sindhi Prose) |
| 1970 | Narayan ‘Shyam’ | Wari-a-Bharyo Palaand (Poetry) |
| 1971 | Krishin Rahi | Kumach (Poetry) |
| 1972 | Guno Samtaney | Aparajita (Short Stories) |
| 1973 | Gobind Malhi | Pyar Ji Pyas (Novel) |
| 1974 | Lal Pushp | Hunaje Atam Jo Maut (Poetry) |
| 1976 | Laxman Bhatia ‘Komal’ | Jee-a-Jharoko (Poetry) |
| 1978 | H.I. Sadarangani | Cheekh (Poetry) |
| 1979 | Hari Daryani ‘Dilgir’ | Pal Pal Parlao (Poetry) |
| 1980 | Krishin Katwani | Yad Hika Pyar Ji (Novel) |
| 1981 | Prabhu ‘Wafa’ | Surkh Gulaab-Suraha Khawaab (Poetry) |
| 1982 | Popati R. Hiranandani | Munhinji Hayati-a-ja-Sona Ropa Warq (Autobiography) |
| 1983 | Arjan Mirchandani ‘Shad’ | Andho Doonhon (Poetry) |
| 1984 | Mohan Kalpana | Uha Shaam (Short stories) |
| 1985 | Arjan ‘Hasid’ | Mero Sij (Poetry) |
| 1986 | Sundri A. Uttamchandani | Vichoro (Short stories) |
| 1987 | Harish Vaswani | Chaliha-Chorasi (Literary criticism) |
| 1988 | Moti Prakash | Se Sab Sandhyam Saah Sen (Travelogue) |
| 1989 | M. Kamal | Bahi Ja Warisa (Poetry) |
| 1990 | Goverdhan Mahboobani | Shishe-Ja-Ghar (Poetry) |
| 1991 | Harikant Jethwani | Soche Joon Sooratoon (Poetry) |

| | | |
|---|---|---|
| 1993 | Tara Mirchandani | Hathayogi (Novel) |
| 1994 | Kala Prakash | Aarsi-A-Aado (Novel) |
| 1995 | Hari Motwani | Ajho (Novel) |
| 1996 | Lakshmi Khilani | Gufa Je Hun Paar (Short stories) |
| 1997 | Ishwar Anchal | Tandana (Andheri Raat Mein) (Poetry) |
| 1998 | Shyam jaisinghani | Zalzalo (plays) |
| 1999 | Vasdev Mohi | Barf Jo Thahiyal (Poetry) |
| 2000 | Param A. Abichandani | Taka Tora (Literary Criticism) |
| 2001 | Prem Prakash | Bhagat (Poetry) |
| 2002 | Hari Himthani | Udamandarh Arman (Short stories) |
| 2003 | Tahqiq Ain Tanqeed | Hiro Thakur (Essays) |
| 2004 | Satish Rohra | Kavita Khan Kavita Tain (Literary Criticism) |

**TAMIL**

| YEAR | WRITER | BOOK |
|---|---|---|
| 1955 | R.P. Sethu Pillai | Tamil Inbam (Essays) |
| 1956 | R. Krishnamurti ‘Kalki’ | Alai Osai (Novel) |
| 1958 | C. Rajagopalachari | Chakravarti Tirumangan (Ramayana retold in prose) |
| 1961 | Mu. Varadarajan | Agal Vilakku (Novel) |
| 1962 | Mi. Pa. Somasundaram | Akkarai Chemaiyil (Travelogue) |
| 1963 | ‘Akilon’ (P.V. Akilandam) | Vangaiyin Maindham (Novel) |
| 1965 | P. Sri Acharya | Sri Ramanujar (Biography) |
| 1966 | M.P. Sivagnanam | Vallalar Kanda Orumaippadu (Biography) |
| 1967 | K.V. Jagannathan | Virar Ulagam |
| 1968 | A. Srinivasa Raghavan | Vellai Puravai (Poetry |
| 1969 | Bharatidasan | Pichirandaiya (Play) |
| 1970 | G. Alagirisami | Anbalippu (Short stories) |
| 1971 | Naa. Parthasarathy | Samudaya Veedhi (Novel) |
| 1972 | D. Jayakanthan | Sila Nerangalil Sila Manitharkal (Novel) |
| 1973 | Rajam Krishnan | Verukku Neer (Novel) |
| 1974 | K.D. Thirunavukkarasu | Thirukkural Nedhi Illakkiyam (Literary criticism) |
| 1975 | R. Dhandayudham | Tharkkalu Tamizh Ilakkiyam (Literary criticism) |
| 1977 | ‘Indira’ Parthasarathi | Kuruthi Punal (novel) |
| 1978 | Vallikannan | Pudukavithaiyin Thottramum Valachiyum (Criticism) |
| 1979 | T. Janakiraman | Sakthi-Vaithiyam (Short stories) |
| 1980 | Kannandasan | Cheraman Kadali (Novel) |
| 1981 | M. Ramalingam | Puthiya Urai Nadai (Criticism) |
| 1982 | B.S. Ramaiya | Manikkodik Kalam (Literary History) |
| 1983 | T.M.C. Raghunathan | Bharathi: Kalamum Karuthum (Literary criticism) |
| 1984 | Thirupurasundari ‘Lakshmi’ | Oru Kaveriyai Pola (Novel) |
| 1985 | A.S. Gnanasambandan | Kamban: Putiya Parvai (Literary criticism) |
| 1986 | Ka. Naa. Subramanyam | Ialkkiyathukku or Iyakkam (Literary criticism) |

| | | |
|---|---|---|
| 1987 | "Aadhavan Sundaram | Mudalil Iravu Varum (Short stories) |
| 1988 | V.C. Kulandaisamy | Vazhum Valluvam (Literary criticism) |
| 1989 | I.S. Ramamirtham | Chintanandi (Autobiographical Essays) |
| 1990 | S. Samuthiram | Veril Pazhutah Pala (Novel) |
| 1991 | Ki. rajanarayanan | Gopallapurathu Makkal (Novel |
| 1992 | Kove. Manisekaran | Kutralakurinji (Historic Novel) |
| 1993 | M.V. Venkataram | Kathukal (Novel) |
| 1994 | Ponneelan (Kandeswara Bhaktavatsalan) | Pudhiya Dharisanangal (Novel) |
| 1995 | Prapanchan | Vanam Vasappadum (Novel) |
| 1996 | Ashokamitran | Appavin Snehidar (Short stories) |
| 1997 | Thoppil Mohamed Miran | Chaivu Narkali (Novel) |
| 1998 | Sa. Kandasamy | Vicharanai Commission (Novel) |
| 1999 | S. Abdul Rahman | Aalapanai (poetry) |
| 2000 | Thi. Ka. Sivasankaran | Vimarsanangal Mathippuraikal Pettikal (Criticism) |
| 2001 | C.S. Chellappa | Sutanthira Daagam (Novel) |
| 2002 | Sirpi Balasubramaniam | Oru Giraamattu Nadi (poems) |
| 2003 | R. Vairamathu | Kallikattu Ithikasam (Novel) |
| 2004 | Erode Tamilanban | Vanakkam Valluva (Poetry) |

## TELUGU

| YEAR | AUTHOR | BOOK |
|---|---|---|
| 1955 | Suravaram Pratap Reddy | Andhrula Sanghike Charitamu (Social History) |
| 1956 | Bulusu Venkateswaralu | Bharatiya Tatva Sastramu (Translation of Dr Radhakrishnan's History of Indian Philosophy) |
| 1957 | Chariantanananda Swami | Sri Ramakrishnuni Jivita Charitra (Biography) |
| 1960 | Ponangi Srirama Apparavu | Natyasastramu (A History of Bharata's Natyasastra) |
| 1961 | Balanthrapu Rajanikantha Rao | Andhra Vaggeyakara Charitramu (A History of Telugu composers and song writers) |
| 1962 | Vishwanadha Satyanarayana | Viswanadha Madhyakarulu (Poetry) |
| 1963 | T. Gopichand | Panditha Parameshwara Sastry Veelunama (Novel) |
| 1964 | G. Joshua | Kreestu Charitra (Poetry) |
| 1965 | Acharya Rayaprolu Subbarao | Misra Manjari (Poetry) |
| 1969 | Thummala Seetaramamurthy | Mahatma Katha (Poetry) |
| 1970 | D. Balagangadhar Tilak | Amrutham Kurisina Rathri (Poetry) |
| 1971 | Thapi Dharma Rao | Vijayavilasamu: Hridayollasavyakhya (Commentary) |
| 1972 | 'Sri Sri' | Sri Sri Sahityamu (Poetry) |
| 1973 | C. Narayana Reddy | Mantalu Manavudu (Poetry) |
| 1974 | Dasarathi | Thimaran Tho Samaran (Poetry) |
| 1975 | Boyi Bhimanna | Gudiselu Kalipotunnai (Poetry) |
| 1977 | Kundurti Anjaneyulu | Kundurti Kritulu (Poetry) |

| | | |
|---|---|---|
| 1978 | D.V. Krishna Sastry | Collected works of Krishna Sastri (6 vols.) |
| 1979 | P. Narayanacharya | Janapriya Ramayana (Poetry) |
| 1981 | V.R. Narala | Seeta Josyam (play) |
| 1982 | I. Saraswati Devi | Swarna Kamalaalu (Short stories) |
| 1983 | R. Bharadwaja | Jeevana Samaram (Sketches) |
| 1984 | Aluri Bairagi | Aagama Geeti (Poetry) |
| 1985 | P. Padmaraju | Gaalivana (short stories) |
| 1986 | G.V. Subramanyam | Andhra Sahitya Vimarsa Angla Prabhavam (Literary criticism) |
| 1987 | Arudra | Gurujada Gurupeetham (essays) |
| 1988 | Rachamallu Ramachandra Reddy | Anuvaada Samasyalu (Criticism) |
| 1989 | S.V. Joga Rao | Mani Pravalamu (essays) |
| 1990 | K. Siva Reddy | Mohana-o-Mohana (Poetry) |
| 1991 | Bhamidipati Ramagopalam | Itlu, Mee Videyudu (Short stories) |
| 1992 | Malati Chandur | Hrudaya Netri (Novel) |
| 1993 | Madhuranthakam Rajaram | Madhuranthakam Rajaram kathalu (short stories) |
| 1994 | Gunturu Seshendra Sharma | Kala Reha (Criticism) |
| 1995 | Kalipatnam Rama Rao | Yagnam To Tommidi (short stories) |
| 1996 | Ketu Viswanatha Reddy | Ketu Viswanatha Reddy kathalu (short stories) |
| 1997 | Ajanta (P.V. Sastry) | Swapna Lipi (poetry) |
| 1998 | Balivada Kantha Rao | Balivada Kantha Rao kathalu (short stories) |
| 1999 | Vallampati Venkata Subbaiah | Katha Silpam (essays) |
| 2000 | N. Gopi | Kalanni Nidra Ponivvanu (poetry) |
| 2001 | Tirumala Ramachandra | Hampi nunchi Harappa Daka (Autobiography) |
| 2002 | Chekuri Ramarao | Smrti Kinankam (essays) |
| 2003 | Utpala Satyanarayanacharya | Sri Krishna Chandrodayamu (poetry) |
| 2004 | D. Naveen | Kala Rekhalu (Novel) |

**URDU**

| YEAR | WRITER | BOOK |
|---|---|---|
| 1955 | Zafar Hussain Khan | Maal aur Mashiyat (Philosophical treatise) |
| 1956 | S. Abid Hussain | Qaumil Tehzib Ka Masala |
| 1957 | K.A. Faruqi | Mir Taqi Mir (Literary criticism) |
| 1958 | 'Jagir Moradabadi' (Ali Sikandar) | Atish-i-Gul (Poetry) |
| 1959 | Syed Musud Hasan Rizvi | Urdu Drama aur Stage (History of Urdu drama and stage) |
| 1960 | 'Firaq Gorakhpuri' (Raghupati Sahay) | Gul-i-Naghma (poetry) |
| 1961 | Imtiaz Ali 'Arshi' | Diwan-i-Ghalib (A critical edition of Ghalib's poetry) |
| 1962 | Akhtar-ul-Imam | Yaden (poetry) |
| 1963 | K.G. Saiyidain | Aandhi Main Chiragh (Sketches) |
| 1964 | Anand Narain Mulla | Meri Hadis-e-Umar-e-Gurezan (poetry) |
| 1965 | Rajinder Singh Bedi | Ek Chadar Maili Si (Novelette) |

| | | |
|---|---|---|
| 1967 | Qurratulain Hyder | Patjhar Ki Awaz (short stories) |
| 1969 | Makhdum Mohiuddin | Bisat-Raqs (poetry) |
| 1970 | Hayatullah Ansari | Lahoo ke Phool (Novel) |
| 1971 | Rasheed Ahmad Siddiqui | Ghalib ki shakhsiya aur shairi (Literary criticism) |
| 1974 | Ali Ahmed Suroor | Nazar aur Nazariya (Literary Criticism) |
| 1975 | Kaifi Azmi | Nzar aur Nazariya (Literary criticism) |
| 1976 | Jan Nisar akhtar | Khak-e-Dil (poetry) |
| 1978 | Yusuf Hussain Khan | Hafiz aur Iqbal (Criticism) |
| 1979 | Gulan Rabbani Taban | Nawa-e-Awara (poetry) |
| 1980 | A.A. Ansari | Iqbal ki terah nazmen (Literary criticism) |
| 1982 | Gian Chand Jain | Zikr-OS-Fikr (Literary criticism) |
| 1983 | Malik Ram | Tazkirah-e-Muasirin (4$^{th}$ play) (Biography) |
| 1984 | Masud Husain Khan | Iqbal Ki Nazari OS Amali Sheriyat (Criticism) |
| 1985 | Balraj Komal | Parindon Bhara Asmaan (Poetry) |
| 1986 | Shamsur Rahman Fafuqi | Tanqidi Afkar (Literary criticism) |
| 1987 | Shahryar | Khwab ka dar band hai (poetry) |
| 1988 | Sheikh Muhammad Abdulla | Aatish-e-Chinar (Autobiography) |
| 1989 | Surendra Prakash | Baaz Goyi (Short stories) |
| 1990 | Abdus Samad | Do Gaq Zameen (Novel) |
| 1991 | Salahuddin Pervez | Identity Card (Novel) |
| 1992 | Mohammed Alvi | Chautha Aasmaan (poetry) |
| 1993 | Ramlal | Pakheru (Short stories) |
| 1994 | Mazhar Imam | Pichhle Mausam ka Phool (poetry) |
| 1995 | Gopi Chand Narang | Sakhtiyat, Pas-Sakhitiyat Aur Mashriqi Sheriyat (Literary criticism) |
| 1996 | Ilyas Ahmad Gaddi | Fire Area (Novel) |
| 1997 | Gian Singh Shatir | Gian Singh Shatir (Novel) |
| 1998 | Nida Fazli | Khoya Hua Sa Kuch (poetry) |
| 1999 | Bashir Badr | Aas (poetry) |
| 2000 | Mohd. Idrees Ambar Bahraichi | Sookhi Tahni Par Hariyal (poetry) |
| 2001 | Naiyer Masud | Taoos Chaman Ki Maina (Short stories) |
| 2002 | Gulzar | Dhuan (Short stories) |
| 2003 | Syed Muhammad Ashraf | Baad-E-Saba Ka Intizar (Short stories) |
| 2004 | Salam Bin Razak | Shikasta Buton ke Darmyan (Short stories) |

# ఉపయుక్త గ్రంథ సూచి

**అ) తెలుగు : కావ్యాలు, విమర్శలు, విమర్శనాగ్రంథాలు :**


1. అడుగు జాడలు, కుందుర్తి కృతులపై సమీక్షా వ్యాస సంకలనం, యువభారతి, 1976
2. అమృతం కురిసిన రాత్రి, బాలగంగాధర్ తిలక్, విశాలాంధ్ర, 1968
3. అక్షర విశ్వనాథ – 'విశ్వనాథ మధ్యాక్కఱల' అనుశీలన, శ్రీరామరాజు నడుపల్లి, వాగ్దేవి ప్రచురణలు, హైదరాబాదు – 28, 1997.
4. ఆగమగీతి, ఆలూరి బైరాగి, రచయిత, 1981
5. ఆధునికాంధ్ర కవిత్వ కావ్యబింబ పరిశీలన, డా.యస్. పద్మావతి, సమన్వయ ప్రచురణలు, హైదరాబాదు.
6. ఆధునికాంధ్ర కవిత్వము, సంప్రదాయములు-ప్రయోగములు, సి. నారాయణరెడ్డి, విశాలాంధ్ర, 1967.
7. ఆధునికాంధ్ర సాహిత్య చరిత్ర, నరసింహం కె.వి.ఆర్., నవోదయ పబ్లిషర్స్, కాచిగూడ, హైదరాబాదు-21, 1967.
8. ఆంధ్ర సాహిత్య చరిత్ర, లక్ష్మీకాంతం, పింగళి, విశాలాంధ్ర, 1974.
9. ఆలోచనాలహరి, యువభారతి, 1980
10. ఇట్లు మీ విధేయుడు, భమిడిపాటి రామగోపాలం, రచయిత, 1990
11. 'కథాయజ్ఞం'-కాళీపట్నం రామారావు (కథలపై 'యజ్ఞం' అనుబంధంగా చర్చా వ్యాసాలు) 1982
12. కథాయాత్ర తెలుగు కథానికా విమర్శలు – పరామర్శలు, మధురాంతకం రాజారాం, అజోవిభో ప్రచురణలు, హైదరాబాదు.
13. కవన కుతూహలం, అబ్బూరి వరదరాజేశ్వరరావు, విశాలాంధ్ర, 1989
14. కవితాలహరి (ఉపన్యాస మంజరి), యువభారతి, 1976.
15. కాల రేఖలు, అంపశయ్య నవీన్, ప్రత్యూష ప్రచురణలు – వరంగల్లు, 2002
16. కాలాన్ని నిద్రపోనివ్వను, యన్.గోపీ, చైతన్య ప్రచురణలు, హైదరాబాదు, 1998,
17. కాళీపట్నం రామారావు కథలు, కాళీపట్నం రామారావు, నవోదయ పబ్లికేషన్స్,
18. కాళీపట్నం రామారావు కథలు – సామాజిక విశ్లేషణ – ఎం.ఫిల్. సిద్ధాంత వ్యాసం, డి. వరప్రసాద్, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, 1989.

19. క్రీస్తు చరిత్ర, జాషువ. గుర్రం, మద్రాసు డయాసిస్, 1963
20. కుందుర్తి కృతులు, కుందుర్తి ఆంజనేయులు, 1975
21. కృష్ణశాస్త్రి గేయ సంహిత-1, అమృతవీణ, దేవులపల్లి సుబ్బరాయశాస్త్రి, రాజహంస ప్రచురణలు-మద్రాసు
22. కేతు వ్యక్తిత్వం-సాహిత్య, పరామర్శ రచనలు, అభిమాన సంఘం, హైదరాబాదు.
23. కేతు విశ్వనాథరెడ్డి కథలు, కేతు విశ్వనాథరెడ్డి, విశాలాంధ్ర
24. కేతు విశ్వనాథరెడ్డి కథలు-ఒక పరిశీలన, ఎం.ఫిల్. సిద్ధాంత వ్యాసం, పి. నాగమల్లీశ్వరి. పొ. శ్రీ. తెలుగు విశ్వవిద్యాలయం, 1993.
25. గాలివాన (కథాసంకలనం-1), పాలగుమ్మి పద్మరాజు, సత్య పబ్లికేషన్స్, మద్రాసు
26. గుడిసెలు కాలిపోతున్నాయి, బోయి భీమన్న, విశాలాంధ్ర, 1973
27. గోపీచంద్ కథానికలు – వ్యాసాలు, డా|| ఉమ్మెత్తల లక్ష్మీనారాయణ, విశాలాంధ్ర
28. గోపీచంద్ గారి కథానికలలో స్త్రీ, పాత్ర చిత్రణ, కె. వేంకట నరసమ్మ, యం.ఫిల్. సిద్ధాంత వ్యాసం, ఆంధ్ర విశ్వకళా పరిషత్, వాల్తేరు.
29. గోపీచంద్ సాహిత్యం, త్రిపురనేని సుబ్బారావు, యువభారతి ప్రచురణ, 1979
30. గోపీచంద్ సాహిత్యదర్శనం, దృక్కోణాలు సమీక్షలు, కె. వేంకట నరసమ్మ, విశాలాంధ్ర, 1998.
31. గోరువంకలు, దేవరకొండ బాలగంగాధర తిలక్, విశాలాంధ్ర
32. జ్ఞానపీఠ్ బహుమతి గ్రహీతలు, డా. మోహన్ సింగ్. టి, 1983 పద్మావతి ఆర్ట్ ప్రింటర్స్, హైదరాబాద్.
33. చైతన్య శిఖరం, మంటలు-మానవుడు కావ్య సమీక్ష, సంపాదకులు – డా|| సుబ్రహ్మణ్యం, జి.వి. 1975.
34. జనప్రియ రామాయణం, కిష్కిందకాండ, సంపాదకులు డా|| పుట్టపర్తి నారాయణాచార్యులు, యస్.జె.కె. పబ్లిషింగ్ హౌస్, హైదరాబాదు – 38
35. జాషువా కథ, ఎండ్లూరి సుధాకర్, మానస ప్రచురణలు, రాజమండ్రి, 1992
36. జాషువా సాహితీ ప్రస్థానం, డా|| సత్యనారాయణ, ఎస్వీ
37. జీవన సమరం-వ్యధార్త జీవుల యథార్థ గాథలు, రావూరి భరద్వాజ
38. తిమిరంతో సమరం, దాశరథి, మహేంద్ర ప్రచురణలు, మద్రాసు, 1975
39. తిలక్ కవితా శిల్పం, చంద్రశేఖర్, ఎస్జీడి, ఎస్జీడి పబ్లికేషన్స్ తిరుపతి-2, 1990
40. తెనుగులెంక తుమ్మల సమగ్ర సాహిత్యము-2-మహాత్మకథ

41. తెలుగు సాహిత్య చరిత్ర, డా||ద్వానాశాస్త్రి, ప్రగతీ పబ్లిషర్స్, హైదరాబాదు-74
42. తెలుగు సాహిత్య సమీక్ష, డా|| జి. నాగయ్య, నవ్య పరిశోధన ప్రచురణలు, తిరుపతి.
43. తొలినాటి సాంఘిక నవలలు-స్త్రీ, డా|| శ్రీభాష్య అనురాధ, పి.హెచ్.డి. సిద్ధాంత గ్రంథం, ఢిల్లీ యూనివర్సిటి, 2005.
44. దాశరథి కవితాదర్శనము, డా|| లలిత కుమారి, డి, రచయిత్రి, విశాఖపట్నం-2, 1981.
45. దాశరథి కవితా దృక్పథం - డా|| మురళీమోహన్ రెడ్డి. టి, రచయిత, 1996.
46. దాశరథి కవితా సమాలోచన, డా|| ఎలవర్తి చంద్రమౌళి, ఎలవర్తి ప్రచురణలు, తిరుపతి, 1988.
47. దేవులపల్లి కృష్ణశాస్త్రి సాహిత్య సౌరభం, డా|| నిర్మలాదేవి. యన్, సుధాంశు ప్రచురణలు, హైదరాబాద్, 1985.
48. నవలా రచయితగా గోపీచంద్, డా|| వేణుగోపాల్, అమ్మంగి, పిహెచ్.డి. సిద్ధాంత గ్రంథం – 1988.
49. నవోదయ లహరి, ఉపన్యాస మంజరి, యువభారతి, 1977.
50. నా కథ, జాషువ, లవణం, విజయవాడ-6, 1992.
51. నార్ల పౌరాణిక నాటకాలు-ఒక పరిశీలన, శ్రీమతి మందపాటి రాజలక్ష్మి, ఆంధ్ర విశ్వవిద్యాలయం-1998.
52. నార్ల రచనలు-3 పౌరాణిక నాటికలు, నార్ల వెంకటేశ్వరరావు, 2004.
53. నారాయణ చక్రం, డా|| ఆవంత్స సోమసుందరం, మనస్విని ప్రచురణలు, 1995.
54. పండిత పరమేశ్వర శాస్త్రి వీలునామా, త్రిపురనేని గోపీచంద్, పల్లవి పబ్లికేషన్, విజయవాడ 1996.
55. ప్రతిభా లహరి, ఉపన్యాసమంజరి, యువభారతి, 1974.
56. పుట్టపర్తి వారి శివతాండవం-నాట్యశాస్త్ర సమన్వయం, వేంకటేశ్వరరావు, ఎం, దర్పణ ప్రచురణలు, హైదరాబాదు-36, 1997.
57. బోయిభీమన్న – ఆంధ్ర సారస్వత పరిషత్, తిలక్ రోడ్, 1998.
58. భారద్వాజ భారతం, కొల్లూరి కోటేశ్వరరావు, తెలుగు విద్యార్థి ప్రచురణలు, మచిలీపట్నం – 1983.
59. భరాగోగారి – 'ఇట్లు మీ విధేయుడు' కథాసంకలనం-సమగ్ర పరిశీలన, ఝాన్సీరాణి, ఎన్.వి.ఎన్.ఎల్, పిహెచ్.డి, సిద్ధాంత వ్యాసం 2003.
60. భీమన్న రసాద్వైతం, గోపాలు.డి, పిహెచ్.డి. సిద్ధాంత గ్రంథం, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం.
61. మంటలూ-మానవుడు-సి. నారాయణరెడ్డి, ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, 1970.

62. మధురాంతకం రాజారాం కథలు – ఎం.ఫిల్; సిద్ధాంత వ్యాసం-ఎస్.రాజవర్ధన్, ఉస్మానియా విశ్వవిద్యాలయం, 1985.

63. మహాకవి కళాప్రపూర్ణ పద్మశ్రీ బోయి భీమన్న (ప్రత్యేక సంచిక) 1973.

64. మహాత్ముని కథ, తుమ్మల సీతారామమూర్తి, రచయిత, 1968.

65. మహాప్రస్థానం, శ్రీశ్రీ, విశాలాంధ్ర., విజయవాడ, 1989.

66. మహోదయం, కె.వి.రమణ, విశాలాంధ్ర

67. మిశ్రమంజరి, రాయప్రోలు సుబ్బారావు, 1986

68. మోహనా! ఓ మోహనా! కె. శివారెడ్డి, విశాలాంధ్ర, 1988.

69. యజ్ఞంతో తొమ్మిది, కాళీపట్నం రామారావు,

70. రాయప్రోలు రచనల పరిశీలన-తత్త్వవివేచన, ఎం. లావణ్య సరస్వతి, ఆంధ్ర సారస్వత పరిషత్, 1988.

71. రాయప్రోలు వారి రూప నవనీతమ్-ఒక పరిశీలన, పద్మావతి కల్లూరి, రచయిత్రి, 1986

72. రావూరి భరద్వాజ, డా|| పట్నాల సుధాకర్, ఎస్.జె. పబ్లికేషన్స్, హైదరాబాదు-20.

73. రావూరి భరద్వాజ, జీవన సమరం – ఒక పరిశీలన-జితేందర్, ఎం.ఫిల్. సిద్ధాంత వ్యాసం కాకతీయ విశ్వవిద్యాలయం, 1986.

74. విశ్వనాథ మధ్యాక్కఱలు-మాస్వామి, విశ్వనాథ సత్యనారాయణ, 1995.

75. విశ్వనాథ మార్గము, ఆచార్య కోవెల సుప్రసన్నాచార్య, శ్రీ వాణి ప్రచురణలు, వరంగల్.

76. విశిష్ట సభ్యుల ప్రశంస, డా||దివాకర్ల వేంకటావధాని, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, 1972.

77. శత నవవసంత సాహితీ మంజీరాలు, ప్రయోగ వేదవతి, నాగసూరి వేణుగోపాల్, విజయవాడ.

78. శివారెడ్డి కవిత్వం పరిణామ వికాసాలు-పెన్నా శివరామకృష్ణ, 2001.

79. శ్రీకృష్ణ చంద్రోదయము, ఉత్పల సత్యనారాయణాచార్య, 2001.

80. శ్రీ మధురాంతకం రాజారాం-కథలు, రాజవర్ధన్, ఎం.ఫిల్., సిద్ధాంత వ్యాసం, 1988.

81. శ్రీ విశ్వనాథ వారి ఖండకావ్యాలు, డా||హరిపద్మనాభ సనత్కుమార్, శ్రీనివాస ప్రచురణలు, వరంగల్.

82. శ్రీశ్రీ కవిత్వం డా||రామకృష్ణ మిరియాల, రచయిత 1980.

83. శ్రీశ్రీ (శ్రీశ్రీ కవిత్వం సాహిత్య సర్వస్వం, సిప్రాలి), విరసం ప్రచురణ.

84. శూన్యం నుంచి సృష్టి, రావూరి భరద్వాజ 1992.

85. సరసవతీ పుత్రునితో సంభాషణ, నాగపద్మిని పుట్టపర్తి 2002.

86. స్వప్న లిపి, జి.వి. శాస్త్రి, నవోదయ పబ్లిషర్స్, 1993.

87. స్వర్ణ కమలాలు, ఇల్లిందల సరస్వతీదేవి, 1981.

88. సాహితీ చైతన్య మూర్తులు, సమితి సాహితి – 1990.

89. హృదయనేత్రి, మాలతీ చందూర్, క్వాలిటీ పబ్లిషర్స్, విజయవాడ, 1998.

**ఆ) ఆంగ్లం**

1. General Information – A Publication of Sahitya Akademi.
2. Jeevana Samaram – Justice Kottapalli Punnayya.
3. Sahitya Akademi Books (A Publication of Sahitya Akademi).

***